C NPROL03390



స్వేచ్ఛాలత

భోపాయా విజ్ఞాన సమితి

వారికి దారి చూపుదాం

గిరిజనుల అజ్ఞానానికి మూలమైన నిరక్షరాస్యతను తొలగించి వారిని విద్యావంతులను చేసే వుద్దేశ్యంతో ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పాగు. నేడు గిరిజన ప్రాంతాలలో యిటువంటి పాఠశాలలు 375 పనిచేస్తూ 22, 120 మంది విద్యార్థులకు విద్యతోబాటు వసతిని కూడా కల్పిస్తున్నాయి. గిరిజన విద్యార్థుల హాస్టళ్ళ సంఖ్య 1974-75 లో వున్న 299 నుండి 1976-77 లో 323 కు పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ పెసూ ్లు తెగల సహకార ఆర్థిక కార్పొరేషన్ 1977 మే మాసాంతం వరకు రు. 56-57 లక్షల పెట్టుబడితో 3:60 మంది గిరిజనులకు లాభం చేకూర్చే పథకాలను జారీచేసింది.

నేడు గిరిజనులు వున్నత లక్ష్యాలవైపు పయనిస్తున్నారు. మనం వారికి దారి చూపిద్దాం.

డైరక్టరు,
సమాచార, పౌరసంబంధాలు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
హైదరాబాదు.

16/77-78

NPR01G390

స్నేహలత

గౌరవసంపాదకులు :

సంజీవదేవ్

సంకలనం :

రావెల సోమయ్య

సురమౌళి

లోహియా విజ్ఞాన సమితి

లోహియా లోగిలి, అమరావతి రోడ్,

గుంటూరు - 522 002

SNEHALATA

(Memorial Volume)

Honorary Editor

Sanjeevadev

Compliers

Ravela Somayya

Suramouli

Rs. 15-00

Sri Printers

Vijayawada-2

Oct. '77

Lohiya Vijnana Samiti

Lohia Logili

Amaravati Rd., GUNTUR-522 002

12

సంస్మరణ

కళావని పూచిన సుందర కుసుమానివి

విప్లవాగ్ని జ్వలించిన జ్వాలా శిఖవు

వచానవతకు మరో పేరు పీవు

మరువలేము నిన్ను స్నేహలతా!

స్నేహలతారెడ్డి సంస్మరణ సంఘం

అధ్యక్షులు : శ్రీ సంజీవదేవ్
ఉపాధ్యక్షులు : శ్రీ వార్ల వెంకటేశ్వరరావు
శ్రీమతి విమలా అప్పారావు
కార్యదర్శి : శ్రీ రావెల సోమయ్య

—: సభ్యులు :—

జి. సురమౌళి
భద్రి. విశాల్‌పిత్తి
ఎ. చక్రధర్
శ్రీమతి మల్లాది వెంకటసుబ్బమ్మ
" యన్. కోమల
శ్రీ ఎ వి. కె. చైతన్య
బి సత్యనారాయణరెడ్డి
కేశవరావ్ జాదవ్
చుండి జగన్నాధం
జొన్నలగడ్డ రామలింగయ్య
నాయని నర్సింహారెడ్డి
ఎమ్. మాధవరెడ్డి
శీతల్‌సింగ్ లస్కారీ
విమ్మగడ్డ మాధవరావు
తుర్లపాటి సత్యనారాయణ
వి. ముకుందరెడ్డి
జె. గౌతమరావు
డి. ఆంజనేయులు
కాళోజీ
పి. జనార్ధనరెడ్డి
మహారధి
మక్కపాటి ప్రసాదరావు
డా॥ యమ్. వారాయణ
డా॥ దారపు లక్ష్మణరావు
వై. టి. హనుమంతరావు
కొమ్మాని లక్ష్మణరావు
మక్కపాటి శాంత
తమ్మా శివరామిరెడ్డి
తూమాటి బాలకోటేశ్వరరావు
శివరావు మన్నే
వి. సుబ్బారావు
సి డి. నాగేశ్వరరావు
తుమ్మల చౌదరి
వడ్డె చంద్రశేఖరరావు
గూడపాటి రామమోహనరావు
కె. వి. రాఘవరావు
గారపాటి కృష్ణమూర్తి
డా॥ వి. వి. గోపాలకృష్ణ
జాన నాగేశ్వరరావు
మెండు నరసింహారావు
శివి రామారావు
తులసీ గంగాధరరామారావు
పాతూరి వెంకటేశ్వరరావు
కాతా జనార్ధనరావు
నాయుడు సాంబశివరావు
కె యస్. తిలక్
శిఖా అప్పలస్వామి
పి. అశోక్ గజపతి
గంట్లాన సూర్యనారాయణ
శ్రీమతి యల్. ఆదిలక్ష్మి
జూపూడి హేమవతి
వై. పీతారెడ్డి
జి వి. యల్. నరసింహారావు
ఇరుగులపాటి గోవిందరావు
లంకా హనుమంతరావు
అట్లూరి చలమారెడ్డి
గద్దే వెంకటేశ్వరరావు
భట్టు వెంకటేశ్వరరావు
డా॥ కొడాలి వీరయ్య
మల్లెల శ్రీనాధ్ చౌదరి
అరిగెపూడి రమేష్
నండికోట వెంకటేశ్వర్లు
డా॥ కె. పాపారావు
డా॥ జంగా వెంకటరెడ్డి
శ్రీరమణ
పల్లపోతు సాంబయ్య
గుంటి ఆదినారాయణ
తోట రామమూర్తి
యస్. ఏ. రవూఫ్
ఖాజా హుస్సేన్
యమ్. మాధవరావు
ఆర్. రాజగోపాల్‌రెడ్డి
జి. సి. కొండయ్య
పి. భుజంగరావు
యమ్. రామచంద్రరావు
బి. వి. ఆర్. రెడ్డి
కర్నూరవు కోటయ్య
గామాగో
కోనేరు కుటుంబరావు
గొరిజాల రామలింగయ్య

మా మాట!

మానవ సంస్కృతి ఆవిర్భావం చెందినప్పటినుండీ స్త్రీ-పురుష సమానత్వ సమస్య ప్రాధాన్యత వహిస్తూనే వున్నది. సంఘంలో సమాన హోదాకోసం, ప్రతిష్టకోసం ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలు ఆందోళనలు జరుపుతూనే వున్నారు. ఆయా దేశాల సంస్కృతుల ఉత్థాన పతన దశలలో— ఆయా సమాజాలలో స్త్రీకి యిచ్చిన ప్రాధాన్యతా ప్రాధాన్యతలకూ అవినాభావ సంబంధం వుండటాన్నికూడా గమనిస్తున్నాం.

సమాజం సుసంగతంగా ఆరోగ్యవంతంగా, నిత్యనూతనంగా సదా పచ్చ పచ్చగా సామరస్య జీవనం గడపడానికి స్త్రీ-పురుష సమానత్వం అత్యంత ఆవశ్యకమన్న సిద్ధాంతాన్ని, ఆచరణలో కాకపోయినా, ఆలోచనలో ఈనాడు ప్రపంచమంతటా అంగీకరిస్తున్నారు. స్త్రీ - పురుష సమానత్వానికి మూలాధారం ఉభయుల మధ్య పరస్పరం పెనవేసుకొనే స్నేహాలతే. ఈ స్నేహాలత ఎంత బలీయంగా పెనవేసుకుంటే ఆ సమాజ జీవనం అంత కమనీయంగా రూపొందగలదనడంలో సందేహంలేదు. స్త్రీ–పురుష సమానత్వ సమస్యలను ప్రతిబింబించే ఈ గ్రంథానికి స్నేహాలత అన్నపేరు ఈ విధంగా సార్థకమయినది.

రామమోహనరాయ్ నుంచీ రామమనోహరలోహియా వరకూ స్త్రీల సమస్యల కోసం పోరాడినదీ, "స్త్రీశక్తి" ఆవిర్భావానికై కృషి సల్పినదీ పురుషులే కావడం విశేషం. అనాదిగా అణచివేతకు గురి అవుతున్న స్త్రీజాతి తలెత్తి తమ హక్కులకోసం పోరాడటానికి ముందుకు రాకపోవడానికి కారణం ఏమిటి? బాగా చదువుకున్న స్త్రీలు, ఉన్నత పదవులను అధిష్టించిన స్త్రీలూ లేకపోలేదు; కాని వారి స్త్రీ సమస్యల పట్ల ఆసక్తిని ప్రదర్శించడం లేదెందుకని? ప్రధానమంత్రి పదవి సైతం పదేళ్ళపాటు ఒక స్త్రీ అధిష్టించిన భారతదేశంలో సమాజంలో స్త్రీకి ప్రతిష్ట ఏమాత్రం పెరిగింది? స్వాతంత్ర్య సమానత్వాలు ఏమాత్రం సమకూరాయి?

ఆంధ్రదేశంలో సంకెళ్ళను త్రెంచుకొని బయటికి రమ్మని స్త్రీలను ప్రేరేపించిన మహా రచయిత చలంగారు ఈనాటి స్త్రీల స్థితిగతుల్ని ఎంతకంత నిరాశ పడవలసి వచ్చింది? ఎంత పెద్ద చదువులు చదువుకున్న స్త్రీ అయినా, తన జీవనం గడుపుకోడానికి ఎవరిమీదా ఆధారపడవలసిరాని స్థితిలోవున్న స్త్రీ అయినా విలువయిన నగలూ, చీరలూ అంటే ఎందుకిలా పడిచస్తోంది? విలువయిన నగలూ చీరలూ, ప్రెషర్ కుక్కర్లూ, గ్యాస్‌స్టౌవులూ, ఫ్రిజ్‌లూ అమర్చగల భర్తే గొప్ప భర్త అనీ, ఈనాటి ఆధునిక స్త్రీలు ఎందుకు భావిస్తున్నారు?

ఆధునిక స్త్రీలు ముఖ్యంగా వుద్యోగాలు చేసుకుంటున్న స్త్రీలు పనికి వెళ్ళేప్పుడు పడకగదికి వెళ్తున్నట్లూ, పడకగదికి వెళ్తున్నప్పుడే మో పనికి వెళ్తున్నట్లూ అలంకరించుకోవడం లోని ఆంతర్యం ఏమిటి?

స్త్రీ అంగాంగ ప్రదర్శనల ద్వారా వ్యాపారాభివృద్ధి జరుపుకునేవాళ్ళకి స్త్రీలు సహాయ నిరాకరణం ఎందుకు చెయ్యరు? పైగా దోహదం చేస్తున్నారెందుకని? "కాబరే" నృత్యాలను స్త్రీలుకూడా ఎలా చూచి ఆనందించ గలుగుతున్నారు?

అణగారిన హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన వర్గాలలో వారిపేరు చెప్పుకొని

ఎవరో ఒకరు పైకివచ్చి ఆ తర్వాత వారినే దోపిడీచేసే వైఖరి మాదిరిగానే స్త్రీలతో సయితం స్త్రీల సమస్యల కోసమంటూ వెలసిన మహిళా సంఘాల నాయకురాండ్రు స్త్రీలను వాడుకొని లాభపడటం ఎందుకు జరుగుతోంది. గ్రామగామాన స్థాపిస్తోన్న మహిళా సంఘాల మహిళలలో సాంఘిక అవగాహనను పెంపొందించడంలో ఎందుకు విఫలమవుతున్నాయి?

సాంఘిక జీవితంలోని ఏ రంగాన్నీ స్త్రీలు ప్రభావితం చెయ్యలేకపోతున్న స్థితి... స్త్రీలలో విద్యావంతుల శాతం, లెజిస్లేటర్ల శాతం పెరుగుతున్న స్థితిలో కూడా ఎందుకు దాపురించినట్లు— జపాన్‌లో మహిళా సంఘాలు ఏదయినా వస్తువు నాణ్యతను గురించి అనుమానం వ్యక్తం చేస్తే చాలు, ఆ వస్తువు గిరాకీ అమాంతం పడిపోతుందట! మనదేశంలో కనీసం మహిళలు నిర్వహిస్తోన్న సూపర్ బజార్లలో సయితం నాణ్యమయిన సరుకు లభించడంలేదే?

దాంపత్య జీవితాలలో సయితం నాగరక స్త్రీలు అమోఘమయిన సుఖసంతోషాలు పొంకుతున్నారా? అంటే అదీ నిస్సంశయంగా చెప్పలేకుండా వున్నాము విడాకుల చట్టాలు, దాంపత్యానికి సంబంధించిన యితర చట్టాలూ వాటికతో ఒకరినొకరు యిబ్బందిపెట్టుకోవడానికీ వేధించుకోవడానికీ తప్ప సుఖమయమయిన దాంపత్య జీవన సాధనకు దోహదకారులు కావడంలేదు.

నవసమాజ నిర్మాణానికి, పేదరికం నిర్మూలనకు సాగే సామూహిక ప్రజాపోరాటాలలో స్త్రీలుకూడా పురుషులతో భుజం భుజం కలిపి ముందుకు సాగినప్పుడు— తమ సంకెలలను త్రెంచుకోవడానికి స్త్రీలు తమకు తాముగా నడుం కట్టినప్పుడు మాత్రమే స్త్రీ విముక్తి సాధ్యపడగలదు. ఈనాడు మనదేశంలో "స్త్రీ" పతనావస్థకు కారణం పురుషాధిక్య సమాజం, పురుష పక్షపాతంతోబాటు— స్త్రీల వైఖరి కూడా దాన్ని సమర్థించడం ప్రధాన కారణం కాదా?

ఈ ప్రశ్నలూ— యింకా యిలాంటి అనేకమయిన ప్రశ్నలకు సమాధానాలను అన్వేషించడానికి ఈ గ్రంథంప్రేరణ మాత్రమన్నా కాగలదని ప్రకాశకుల సంకల్పం.

డాక్టర్ లోహియాగారికి అనుయాయులయిన శ్రీ రావెల సోమయ్యగారికి— స్త్రీ-పురుష సమానత్వంపై— అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఒక గ్రంథాన్ని ఉన్నత ప్రమాణాలతో వెయ్యాలన్న సంకల్పం కలిగింది. దాదాపు రెండు సంవత్సరాల క్రితం శ్రీ సోమయ్యగారు ప్రారంభించిన కృషి ఫలితమే ఈ గ్రంథం.

ఈ గ్రంథంలో స్త్రీ-పురుష సమానత్వం అన్న అంశంమీద భారతదేశంలోని ఆలోచనా పరులయిన దాదాపు అందరు ప్రముఖుల రచనలనూ సేకరించడానికి ప్రయత్నాలు జరిగాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో స్త్రీ-స్వాతంత్ర్యోద్యమాలను గురించిన సంక్షిప్త పరిచయంకూడా యిందులో వున్నది.

ఈ గ్రంథం రెండవ భాగంలో శ్రీమతి స్నేహలతారెడ్డి గారచనలను పొందుపరచడం జరిగింది. డాక్టర్ రామమనోహరలోహియాగారి ప్రభావంలో ఆయన సిద్ధాంతాలలో లీనమయిపోయిన స్నేహలతారెడ్డి సాంస్కృతిక, సాహిత్య, కళారంగాల్లోనూ నవజీవనాన్ని ప్రవేశపెట్టినది. సమగ్రంగా, సంపూర్ణంగా విప్లవవాదుల ఆదర్శాలకు అనుగుణంగా వికసించిన ఆధునిక మహిళ శ్రీమతి స్నేహలత.

ఒక భారతీయ మహిళ రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుని, అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో దేశంలో నియంతృత్వాన్ని అమలుజరిపి— ఆధునిక మహిళా ప్రపంచానికే తలమానికమయిన స్నేహలతారెడ్డి మృత్యువుకు బాధ్యురాలు కావడం, భారతదేశ చరిత్రలో తీరని మచ్చగా నిలిచిపోగలదు. స్నేహలతారెడ్డిని సంస్మరిస్తూ దేశంలోని అనేకమంది ప్రముఖుల శ్రద్ధాంజలులను ఈ గ్రంథం మూడవ భాగంలో పొందుపరిచాం.

ఈ గ్రంథం యిలా రూపుదిద్దుకొనటానికి అమూల్య సహకారాన్ని అందించిన అందరికీ వందనాలు. ఎన్నో వ్యాపకాలతో తల మునకలవుతున్నా అడిగినంతనే తమ వ్యాసాలను అందించిన వ్యాస కర్తలకు కృతజ్ఞులం. అంతకుమునుపే ప్రకటితమైన తమ వ్యాసాలను అనువదించి యింటులో చేర్చుకునేందుకు అనుమతించిన రచయితలకు ధన్యవాదాలు.

ఈ గ్రంథానికి గౌరవ సంపాదకత్వం నెరపి వన్నెలు, చిన్నెలు సమకూర్చిపెట్టిన సంజీవదేవ్ గారికి కృతజ్ఞాంజలి సమర్పిస్తున్నాం.

పెక్కు రచనలను తెలుగు చేయటమేగాక, ప్రకటనలను కూడ సంపాదించిపెట్టి ఎంతగానో సహకరించిన సురమూళికి మేమెంతో ఋణపడివున్నాం.

ముఖచిత్రాన్ని ముచ్చటగా తీర్చిదిద్దిన ప్రముఖ కళాకారులు రాంగోపాల్ గారికి, వ్యంగ్య చిత్రాన్ని వ్రాసి యిచ్చిన పేరెన్నికగన్న వ్యంగ్య చిత్రకారులు ఆబూగారికి కళాభివందనలు.

అడుగడుగునా సలహాలనందించిన మిత్రులు మోహనుల పాపిరెడ్డి, టి శివరామకృష్ణ, సూర్యదేవర హనుమంతరావు, తుమ్మలచౌదరి, అరుణా రావెల గార్లకు, ఉడతాభక్తిగా తమ సహకారాన్నందించిన భారతి, సత్యనారాయణ గార్లకు మా అభివందనలు.

'సీత" నాటికను తెనుగు చేసిన పి. దామోదరస్వామిగారికి, "ప్రిజన్ డైరీ"ని అనువదించిన "కారుణ్య" డా। దక్షిణామూర్తిగారికి, కొన్ని వ్యాసాలను తర్జుమా చేసిన నరసింహారెడ్డిగారికి, చివరి క్షణాలలో అందిన ఆంగ్ల వ్యాసాలను క్షణంలో తెలుగుచేసి యిచ్చిన సాంబశివరావుకూ కృతజ్ఞతలు.

మాకు అడిగిన తోడనే అధిక సహాయం అందించిన శ్రీ రామలింగేశ్వరరావు (నవభారత్), శ్రీభగవ్, డాక్టర్ కె సదాశివరావు, డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు, త్రిపురనేని వెంకటేశ్వరరావు, వి. వి గోపాలకృష్ణారెడ్డి వంటి వదాన్యులకు; ఈ కృషిలో మాతో భుజం కలిసిన గుంటుపల్లి వెంకటేశ్వరరావు, ఆలూరి భాస్కరరావు, పెరుమాళ్ళ వీరాస్వామి, లంకా హనుమంతరావు, పాశం పిచ్చయ్య, డాక్టరు బి. రామారావు, పి. యల్. యస్. ప్రసాద్ (C A యమ్. యస్. కృష్ణయ్య, కె. సింగయ్య, రావూరి చెంచురామయ్య, నాగిరెడ్డి సాంబిరెడ్డి వంటి మిత్రులకు మా హృదయపూర్వక వందనాలు. ప్రకటన కర్తలు మా పట్ల ప్రకటించిన ఔదార్యాన్ని మేమెన్నటికీ మరువలేం.

స్నేహలతి ఛాయాచిత్రాలను భద్రపరచి భద్రంగా మాకందించిన ఛాయాగ్రాహకులు నాగేశ్వరరావుగారికి, సకాలంలో చక్కగా అచ్చుపనులు పూర్తిచేసిన శ్రీ ప్రింటర్స్ యజమాని కె. యల్. ప్రసాద్‌గారికి వారి బృందానికి కృతజ్ఞులం

- లోహియా విజ్ఞాన సమితి.

విజ్ఞాన సమితి ఆశయం

ప్రజలలో భయాన్ని, బలహీనతలను తొలగించటానికి, అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొనటానికి, నిరంతర సత్యాగ్రహం సరియైన మార్గమని ప్రబోధించిన డా॥ రామమనోహర్ లోహియా భారత సోషలిస్టు ఉద్యమ నిర్మాతగా నిరంతర పోరాటానికి మారుపేరుగా నిలచిన సమగ్ర విప్లవవాది. వివరణలేని, స్పష్టత లేని రాజకీయ సిద్ధాంతాలను ఆయన నిరసించారు. స్పష్టమైన కాలబద్ధమైన కార్యక్రమాలను రూపొందించారు.

సమాజంలో సమగ్రమైన మార్పు కొరకు సప్త విప్లవాలను ప్రబోధించారు. 1. స్త్రీ-పురుష సమానత్వం కొరకు, 2. కుల నిర్మూలన కొరకు, 3. ఆర్థిక సమానత్వం కొరకు, ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తి పెంచటం కొరకు, 4. రంగు భేదం వలన ఏర్పడిన అసమానతలకు వ్యతిరేకంగా, 5. పౌర హక్కులపై దాడికి వ్యతిరేకంగా, 6. ఆయుధాలకు వ్యతిరేకంగా, సత్యాగ్రహ సిద్ధాంతానికి అనుగుణంగా, 7. ప్రపంచ ప్రభుత్వ స్థాపన కొరకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా.

డా॥ లోహియా కోరిన సప్త విప్లవాలు, తాను కోరే సంపూర్ణ విప్లవం ఒకటేనని లోకనాయక్ శ్రీ జయప్రకాష్‌నారాయణ్‌గారు అనేకసార్లు చెప్పారు. 1967లో లోహియా ప్రారంభించిన కాంగ్రెసేతర వాద ఉద్యమం 1977లో శ్రీ జయప్రకాష్ నాయకత్వాన జనతాపార్టీ విజయానికి దారితీసింది.

డా॥ లోహియా ఆశయాలను, భావాలను తెలుగునాడులో ప్రచారం చేయటానికి "లోహియా విజ్ఞాన సమితి"ని ఏర్పాటు చేసుకున్నాం. 16. జులై 1977న ప్రముఖ కళా విమర్శకులు సంజీవదేవ్‌గారి అధ్యక్షతన జరిగిన సభలో కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి జార్జిఫెర్నాండిస్ లోహియా విజ్ఞాన సమితిని ప్రారంభించారు.

ఈ సాంస్కృతిక సంస్థకు కార్యవర్గంలో ఈక్రిందివారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు : ఎ. వి. నారాయణరెడ్డి [అడ్వకేట్]


ఉపాధ్యక్షులు : షేక్ ఇమామ్ [అడ్వకేట్]
మోదుగుల పాపిరెడ్డి

ప్రధాన కార్యదర్శి : రావెల సోమయ్య

సహాయ కార్యదర్శులు : వి. వి. రాజు [హిందీ పండిట్]
జి. యస్. రంగనాయకులు

కోశాధికారి : కె. యస్. ఆర్. ఆంజనేయులు

సభ్యులు : కె. తానేశ్వరరావు
ఏలూరి హరినారాయణ
రావెల సాంబశివరావు
ప్రేమన్నారాయణ



జార్జి ఫెర్నాండెస్ గుంటూరులో 16 జులై 1977న లోహియా విజ్ఞానసమితికి ప్రారంభోత్సవం చేస్తూ


లోహియా విజ్ఞానసమితి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ సంజీవదేవ్



వేదికపై ఆసీనులైనవారు : కేశవరావ్ జాదవ్, తూమాటి బాలకోటేశ్వరరావు, మోదుగుల పాపిరెడ్డి, ఎ. వి. నారాయణరెడ్డి, సురమౌళి, మహారథి




దర్శక - నిర్మాత - పతాభి




సంస్కార చిత్రంలో 'చంద్రి'గా



'చండ మారుత' (Wild Wind)లో ప్రచండ భావ ప్రకటన



1961లో తుళ్ళూరులో బహిరంగ సభాధ్యక్షత వహించిన సందర్భంగా మార్క్సోస్తిన్నర్, జొన్నలగడ్డ రామలింగయ్య, రావెల సోమయ్య తదితర సోషలిస్టు కార్యకర్తలతో



అరుణ - సోమయ్యల వివాహ వేడుకలను తిలకిస్తూ

అరుణ - సోమయ్యల పెండ్లి పెద్దగా





మల్లెలు విరిసిన, వెన్నెల గురిసిన నవ్వుల జల్లు

About Contributors...

Sanjeeva Dev : A renowned art critic, poet, painter and a philosopher of life.

Madhu Limaye : Founder Member of Janata Party and one of its Secretaries; Close associate of Dr. Lohia.

Madhu Dandavate : Founder Member of Janata Party, presently Union Minister for Railways

Dr. A. Ramesh Choudhary : A famous Hindi Novelist and a friend of Snehalata's family.

Rabi Ray : Follower of Dr. Lohia; General Secretary of All India Janata Party


C. G .K. Reddy : Victim of the Indira Regime; a journalist.

Dr R. Ramachandar : Research Scholar at Mysore University.

Liela Fernandes . A Courageous lady toured over the western countries voicing against the evils of 'emergency'.

M. R. Appa Rao : Vice-Chancellor, Andhra University.

U. R Ananta Murthy : A wellknown Kannada writer and the novel 'Samskara' was from his pen.



Sanjiva Dev

PROLOGUE

To be is to be free. To be free is to let others be free. Freedom is not a synonym for bondage of others and freedom of oneself. The delight of freedom is to be enjoyed not at the cost of others' bondage but at that of others' freedom, Freedom is not a sadist experience; it is the veritable birthright of all living beings.

Under some peculiar and inevitable circumstances it is found that man builds his own prison and rests satisfied in it under the declusion that it is an abode of freedom; he is a fettered prisoner in it and yet regards himself to be free ! He forgets what freedom looks like and in that gloomy oblivion he mistakes bondage for freedom. But in due course, the radiant moment dawns over him when his transient delusion gets disillusioned and the prisoner beholds the rosy aurora of liberation by breaking the crystalline walls of the self-erected prison. He has now really redeemed himself of the labyrinth of thraldom. Freedom from thraldom has been the eternal ideal of human life.

But since the dawn of civilization man, by dint of his sadist inclinations, has been seeking delight in enjoying freedom at the cost of the bondage of women. But the twentieth century is able to alter the course of the current. The dormant woman has awakened; the woman in bondage has triumphed, to some extent, to liberate herself from the centuries-old fetters. But the modern liberated woman should not try to commit again the same blunder which has her opposite sex done towards her. She should not try to enslave the man. Both woman and man ought to enjoy equal Rights and thus both of them should refrain from enfeebling each other.

What is the cause of the bondage of woman ? There is not cause but there are causes for the bondage of woman. There are economic causes, social causes, educational causes, psychological causes and other causes. All of these causes are equally significant in rendering women svales. Ideological or emotional slavery is the greatest enemy of womankind. Futile trad tional rites and ceremonies,conventional faiths and superstitions, blind adherence to the superior conception of caste, colour and race have been some of the ideological skaveries of women. But of course, these ideological slaveries belong not only to women but also to men. These ideological bondages enslave the entire humanity in one way or another.

But today the status of the modern woman is different; she now enjoys freedom, to some extent, if not to the full extent. The international women's year has brought new light and newer delight in the lives of modern women. In spite of enormous turmoil and tumult it has remained a mere ritual in our country without doing something concrete and constructive. Ideologies have transformed themselves into phraseologies alone without turning into action.

In such circumstances, the young couple Ravela somayya and Aruna, in the days of emergency, thought of bringing out a publication on various aspects of women.

For that purpose, Somayya, while he was underground in the days of emergencey, had managed himself in meeting many a leader including Srimati Snehalata Reddy who was enthusiastic on bringing out the publication. But alas, the intended publication was not avle to be brought out while she was alive mainly owing to the adverse conditions engendered by the emergency.

Later, Snehalata Reddy died of inhuman torture from which she suffered in the jail in the days of emergency and thus the contemplated publication has now appeared as Snehalata's Memorial Volume. It is in the fitness of things that the present volume, which was formerly intended to be brought out as a publication on women, has now appeared as Snehalata 's Memorial Volume, for she was the ideal embodiment of modern womankind not only of India but also of the world at large. She was an ideal international woman in thought, word and deed ! Her life was dedicated to the welfare of the women of the entire world beyond the narrow horizons of nation, race and religion.

Snehalata was a lumihous flame which used to consume whatever was not right and bright. She was a living symbol of life's refinement and human enlightenment; in short, she was the veritable embodiment of living culture. Die one must sooner or later some deaths are more glorious than life; Snehalata's death was a glorious one. She died a martyr's death; she has become an immortal martyr; her martyrdom is a conquest over all that is unjust, all that is fettered, all that is tormented, opressed, repressed and depressed, she was the worst victim of human suffering during her last days, suffering of the body and sorrow of the mind had at last given her eternal freedom from the unbearable shackles of physical as well as psychical thraldom.

Snehalata was born in Aden of inter-provincial and inter-religious parents. Her father was an officer in the British regiment in Aden. Later her education took place at jabalpur and Madras. She was well-versed in all branches of culture. She was both a creative and performing artist. For some time she stayed in spain learning spanish dance. She was wise enough in choosing Pattabhirami Reddy as her life's companion who is a masculine replica of what she was. Snehalata was a writer, a dancer both Indian and Western, an actress, she was a talented actress in the performances of various Shakesperian dramas, she toured Foreign countres demonstrating her histrianic as well as terpsichorean talents. Later she acted in the filims too.

Late Snehalata was a versatile genius. Because she belonged to the sphere of fine arts she was soft and subtle, no doubt, but at the same time she was hard and tough. Persons of such delicate temperaments often refrain from participating in active polities and prefer to escape from life's catastrophes and calamities. But on the contrary Snehalata was inclined to take active part, in the socialist party and sought delight in openly confronting with life's hard naked realities. Artistes are often votaries of hedonism but she was not. Self-sacrifice, self-analysis and self-expansion into selfless service were her delights To wipe the tears of the anguishing men, women and children he hereself had Showered tears. Pain of the flesh and grief of the psyche have been the living realities of life and this truth she never forgot despite her numerous ideological preoccupations !

One of the literary pieces of Snehalata is her two-act play entitled "Sita" written

n English. In writing this play she had ventured to depart from the conventional way of depicting the character of Sita. In the view of Snehalata the conventional writers in their depiction of Sita had done r repairable injustice to Sita by their attempts to over-glorify the character of Rama They delineated sita as a self-mortified, meek, dumb and insipid devoted wife, enduring every injustice done by Rama to her. But here Snehalata's Sita is quite different, she is a blazing rebel against Rama's whims, unjust behaviours and untold tyrannies done both to herself and others alike. Snehalata was a relentless resurgent, a fearless iconoclast in dealing with the way of life as well as the sphere of Cuttre. In Snehalata's play, Sita ultimately declared in the presence of Rama that she was not loving Rama, that she had for ever abandoned him as her husband and was inclined to go her own way—h r own way not towards Rama but towards Ravana, and immediately she clarified tha: she would go towards Ravana not because she loved him, again she said she could not love Ravana, then she walked towards the burning pyre of Ravana. The play con lud s with the appearance of the scenee in wh ch the glow of the burning pyre increases while that of the other lights decreases

Eventually, Snehalata, in addition to her all talents both creative and critical, was a humane human being endowed with the virtues of amity, hospitality, sympathy as well as empathy, philanthropy etc. She was an ideal wife, an ideal mother and also an ideal daughter. She enjoyed the pleasures of life with great z st and gusto and with the same zest and gusto she did suffer from the pains of life. Especially during the last days of her life she under- went unbearable agony and anguish in the prison caused by the inhuman atrocities of the police under the mask of emergency.

The tragic events of Snehalata's last days have now become so well-known that they hardly need re-mention here. Humans are born, humans live and humans die, people would not remember all of them. To remember all of them means to forget few celebrities whose lives are veritable sacrifices at the altar of serving the destitute, the disatrous, the distressed, the helpless, the depressed, the down-trobden, the despondent and the ignorant. People for ever remember Snehalata, for she died for the sake of others' living!

We are delighted we have published in this Memorial volume Telugu renderings of four of her writings. One of them is her two act play "Sita" of which mention was made in the fore-going pages. The titles of the other three writingsr are "The Diary of Srimati Snehalata Reddy", "Samskara Some Creative Reminiscences" and "Struggles for independence of women and its means for propaganda". The last-mentioned article was written by her when Ravela Somayya met her in the prison and asked for the article. Probably it was her last writing. In this last article she had deal with many an interesting aspect of women including the problems of sex, economics, films, morals and immorals. In this article she introduces a new fact that not only women are not independent but also men are not independent. So far as men are not independent women too could not be independent. For the independence of both, new social changes have to make their advent Snehalata had never neglected the independence of men. When there is independence for both of them, then alone men and women could ameliorate the degenerate society by dint of their combined efforts.

In her article on her film "Samskara" she had recorded her interesting reminiscences of producing the film. She herself had acted in that picture. In this article she made mention of many a pain and pleasure she had undergone in producing the picture. One can read in this writing several technical and non-technical experiences of hers. She profoundly admired the talents of the camera-man by name. "Ramekayan". She never hesitated in her life to cordially appreciate whenever she found any talent, whether creative or critical, even in an insignificant person. True appreciation is by itself a creative-cum-critical art.

The fourth writing entitled "The Diary of Srimati Snehalata Reddy" is the unending tragedy of her last days both within and out side the jail. Many an anecdote of her bitter experiences has found its literary expression in the diary. Thus this memorial volume contains four of her interesting writings in addition to numerous other precious writings by other eminent persons.

One can see the reflection of Snehalata in her writings in this volume.

An ideal memorial volume is that which contains not only tributes and articles on the person to whom the memorial volume belongs but also other writings dealing with various aspects of culture. Thus the volume becomes a perennial source of refinement and enlightenment instead of becoming a volume of mere passing topical interest. various illustrations ought to be included in the volume, illustrations, whether in colour or in black and white, increase the charm as well as the utility of the volume.

In the present volume there are writings originally written in telugu as well as those translated into Telugu from those originally written in English. Some writings deal with Snehalata while others do with subjects other than Snehalata. This volume contains not only prose but also a few fine pieces of poetry composed in praise of Snehalata. There is no dearth of illustrations in this volume. Every care is taken to produce this volume in a beautiful form and useful content.

Srimati Kamala Devi Chattopadhyaya has contributed three articles dealing with "Sex and Social Change" and "The Duties of women's Movement." Both of them are enlightening in their themes. She stresses on the significance of socio-economic values rather than on the values of sex. According to her it is not the sex that guides the society but on the contrary, it is the socio-economic values that guide the sex values. Sex is one of the most significant factors in human society, no doubt, but sex alone is not the most significant factor in human society.

This volume contains three articles from the powerful pen of late Dr. Rammanohar Lohia dealing with "Indian woman", "Sin and Virtue" and "The ideal woman". Dr. Lohia's views on any subject are a fine balanced synthesis of the merits and demerits of the ancient and modern times as well as the Oriental and the Occidental lands. Dr. Lohia's is a scholarly and hence a critical approach to whatever he intends to deal with. The same synthetic view-point appears in dealing with the theme of woman in his writings here, his cognition is profound.

Erich Fromm, a psychologist of international repute, appears in this volume with his tiny article dealing with the "Synthesis of the Matriarchical and Patriarchical Institutions". He states that either solely the matriarchical or solely the patriarchical institution is harmful to society, The love and delicacy of the matriarchy and the power and toughness of the patriarchy

would render the human society one-sided and hence the need of a synthesis of the both.

Srimati Indumatl Kelkar deals with "A Very Complicated Struggle". Her emphasis is on the harm caused to the freedom of women by the mythelogical exhortations that women are inferior to men and thus women's slavery alone is their salvation.

Sri Madhu Limaye says in his article "Immediate Problems" that women suffer from the modern amenities in their domestic life and hence the need of improvement of such amenities in addition to other no social outlook.

Sanjiv Dev deals with the significance of psychoanalysis in the lives of women and the part of sex that plays in moulding the biological patterns among women in his article entitled "Psychoanalysis and women".

There is a short poem entitled 'Snehalata' written by 'Volga' which describes life and amity. Suramouli's article "Woman the lovely Doll" expresses the view that man has been regarding woman as a pleasant object of sensual enjoyment. Sri K V. Ramana Reddy approaches his subject "Woman in Marxist view" with diverse Marxist views in a wide historical prospective in a meticulous manner. Srimati Krishna Bai has contributed a critical and interesting article entitled "Woman" In her approach she has touched the subject through various angles of social and historical truths. Her emphasis is on the liberation of woman from the fetters of social and domestic litigations as well as limitations.

In the article "Inequality of Man and Woman" Dr. Usha Mehta states that there exists a wide gap of inequality between man and woman and unless and until this gap is removed one cannot dream of establishing an eqalitarian social system. Sri Kodavatiganti Kutumba Rao describes the evolution of the exploitation of woman by man in its historical perspective, in his article "The past and Future of Woman" In her article "The Freedom Movement of the Woman" Srimati Champa Limaye narrates various movements of women in various countries in various periods with a penetrating eye. Srimati Anasuya Limaye's article "The place of Woman in Society" deals with the various aspects of social life of women including polygamy and polyandry.


Sri Vijaya Kumar Sinha traces the history of the heroic role played by women in Indian revolution in his much informative as well as inspiring article entitled "The Unknown heroic women in Indian Revolution. Sri Madhu Dandavate, Sri Rabi Roy, Sri Madhulimaye, Sri C. G. K. Reddy, Sri Arigapudi Sri G. Venkateswarlu, Sri G. Ramalingaiah Srimati Ravela Aruna and Sri Thummala in their articles have dealt with Srimati Snehalata through their subjective viewpoints bringing out her various life's aspects. Especially Srimati Aruna's reminiscences of Snehalata are much fascinating.

Sri N. R. Thapaswy's poem entitled "Vishadini" is immensely enchanting both in form and content, the poem is addresed to Snehalata. There is also another poem entitled "Agnata vasam". Composed by "Nikhil". This poem too is fascinating in its own way.

Now about the appearance of the volume. Although it is often repeated that appearances are deceptive they are not always and every-where deceptive. Thus apart from the content the appearance has got its own significance.

The cover-page Contains the portrait of Snehalata done by the celebrated artist H. V. Ramgopal, This portrait is fascinating in more than one way. On the back cover page is printed the cartoon of Snehalata done by the renowned cartoonist Abu. Our cordial thanks are due to both of the ar ists.

SNEHALATA REDDY - A TRIBUTE



MADHU LIMAYE

I first met Snehalata Reddy in the middle of 1950 when I had occasion to stay in Madras for a couple of weeks in connection with the national conference of the socialist party. I was instantly drawn towards her. There had ever since been a deep spiritual bond between us.

Snehalata Reddy was an artiste. She was a very sensitive soul. Although she had never experienced personally the pangs of poverty and hunger, she was endowed with a sympathetic imagination. This smpathy enabled her to identify herself with the poor and the exploited. She was acutely aware of the miseries and humiliations the poor and the retarded have to suffer in our unjust and unequal society. Her flaming desire to improve the lot of the poor was the basis of her friendship with Rammanohar Lohia and the rest of us. Snehalata was a great believer in the principle of man-woman equality. She hated distinctions based on birth, and was irreconcilably opposed to the inequities of the caste system. She was profoundly influenced by the ideas of Rammanohar Lohia.

Snehalata's natural habitat was the world of performing arts: drama, film, dancing, and music as well as literature. She was very intelligent and relished discussions and debates. She always had a soft corner for the young. That is the reason why they flocked around her. She gave them encouragement when needed, and solace when they were in mental distress. However, she was not made for the rough and tumble of the market place Political controversies and especially venomous attacks on her socialist friends hurt her deeply.

There was one extremely enduring quality about Snehalata. She never went stale. Her mental growth never came to a stop Inspite of the terrible ailment from which she suffered advanced bronchial asthma-she remained cheerful and always wore a smile on her face. Scince I am myself a victim of this fell disease, I was deeply conscious of the terrible suffering she underwent night after night. She was absolutely reckless in the matter of her health. She would not submit to the strict regimen necessary to control the disease She absorbed large doses of cotizon which slowly shattered her health.

After my arrest in Chhattiagarh (Madhya Pradesh) on 26th June, 1975. I was brought to the Raipur Central Jail. Next day I sent a habeas corpus petition to the Supreme Court, wrote to my wife and also sent a letter to Snehalata Reddy. I said in that letter, this was duskfall and that it was going to be a long night. We had to presevere in our struggle and our faith must remain unshaken. After the night, dawn would come inevitably.

She wrote back to me after some weeks. She was worried all the time about us. Thereafter I neither heard from her nor did I get any news about her. In November 1976, rumour reached me that she had been arrested some time in May 1976

and had not been released till that time. I knew of the delicate condition of her health and was worried about her. But there was no hard news about her. In the middle of November, I was transferred to Bhopal. At Narsinghgarh we had. established a clandestine postnl service. In Bhopal I was kept apart in a separate yard, and I did not get any news from the out side world for some time. In the first week of January 1977 I became very restless. My thoughts often went to her and I worried no end about her. Around 5th or 6th of January, I had a bad dream in the night. I saw some ruffians trying to choke Snehalata. I woke up in fright, and there and then I began to compose a letter to her. I assumed that she was in Bangalore jail. The letter was duly despatched the next morning but it never reached her! There was strict censorship at Bhopal. All my letters both incoming and outgoing were sent to the Bhopal District Magistrate and except the letters to my wife all of them were withheld. In December, I wrote to Piloo Mody, Nandni Satpaty (on her dismissal from office). On the Christmas even I wrote to George Fernandes who was languishing in Tihar Central Jail. I also sent a letter to JP. None of these letters reached its destination. However, I had preserved copies of these letters and after my release I gave them to the persons concerned. Unfortunately, I did not keep a copy of my letter to Snehalata. My wife has asked the Madhya Pradesh Government to ferret out that letter. So far we have not heard from them, Then in the last week of January I read the summary of the resolution of the socialist party's national committee in which the party had condoled the death of Snehalata Reddy. It was a terrible shock. I could not reconcile myself to her loss. I surmised this much that she must have been badly treated by the jail authorities and that her terrible disease must have finally destroyed her. I made a promise to myself that after the elections I would undertake a journey to Bangalore to meet the husband, daughter and son of my dear friend. The trip to Bangalore was for me a sacred pilgrimage. I wanted to pay homage to Snehalata Reddy. At Bangalore, I learnt the horrifying details of her days in prison, the way that sensitive soul was harrassad and tortured.

Snehalata, I learnt at Bangalore, was first charged under Sections 120 and 120-A of the I. P. C. When the police could not find a shred of evidence to sustain the charges, they used the convenient provisions of MISA to detain her. Her only crime was the deep friendship she had with those who were in the van of the anti-authoritarian and anti-emergency struggle. Was that not enough ? Had not Shri V. P. Raman, the Additional Solicitor General of India, maintained in the Supreme Court in 1976 that a citizen had absolutely no recourse to any redress or legal or constitutional remedy during the period of emergency even if he was totally innocent and was illegally and wrongfully detained on wrong and false information or even on non-existent grounds ?

Had not the Attorney General, Shri Niren De, contended in the Supreme court that even if the executive deprived a citizen of his life or personal liberty by way of settling some personal score with him, the citizen would have no remedy so long as the emergency lasted.

It is against the background of this blanket cover provided by the emergency that the harrassment and torture of citizens like Snehalata Reddy has to be viewed.

While in Jail Sneha kept a diary. It relates a heart rending story. It shows how a sensitive person was brought to the brink of death as a result of the cold blooded attitude of the prison authorities. Her health was shattered but they would neither send her to the hospital nor give her proper treatment in the hospital. Her heart, her bones, her muscles, everything was affected by the reckless cortizon treatment administered by the jail doctors. This went on for a long time. The Government was so heartless that they did not even release her on parole. When finally death began to knock at her doors the Government paroled her for a month but lack of congenial company and isolation in prison and the continuous torture had taken their toll Probably the will to live had gone The day of return to jail also drew near. Then came the news that at last she had been released but it was too late. Five days after her release, she had a serious coronary attack and on 20th January she finally passed away. Now I understand why I had become so restless and worried throughout those early weeks of the New Year.

Snehalata Reddy was a true martyr to the cause of freedom She was the most eminent victim of the cruel emergency era. Let us all draw inspiration from her example and dedicate ourselves to the service of the poor, exploited and neglected millions of our land.

The flickering flame snuffed out....

MADHU DANDAVATE

Out of the ashes of emergency has risen our nation's freedom.

But the heavy toll was the matyrdom of precious lives like Snehalata Reddy.

Prior to her tragic and untimely death, for ten dark months, Snehalata had remained locked up in loneliness in the woman's barrack of the Bangalore Central Prison.

As the blooming roses in the gard n outside smiled, her anguished heart wept in silence in the agonising seclusion of the prison barrack.

Her anguish grow not out of her own suffering, but out of her deep concern for millions of citizens whose freedom was stifled during the emergency.

In her barrack, Snehalata was not allowed to have the company of even a single political ditenue and was forced to suffer the pangs of isolation.

Her detention was most irksome, for there could be nothing more bitter than the bitterness of suffering alone.

Snehalata was a patient of asthma with an ailing heart While in the prison barrack, more than any one else she needed, everyday at least for a couple of minutes, a fresh breath of air and a little morning walk in the open space outside the barrack.

But even teese claims of her ill-health were cruelly denied to her and for ten torturous months the sensitive artist in Snehalata suffered great suffocation till at least, immediately on her release, the flickering flame of her life was snuffedout.

On the day of my release from the Bangalore Central Prison I met Snehalata.

She was keen to read the manuscript of the proposed new publication, "Marx and Gandhi,'.

I told Snehalata, "when the book is published I would give the very first copy to you in a silver platter".

My book is out. But, alas, Snehalata is no more with us to receive the same.

To make up for this lost opportunity I have dedicated my book to Snehalata whose sensitive heart has forever ceased to throb.

As I painfully think of the dust of time that is piled up over Snehalata's ashes, I am reminded of Cambell's poetic words :

"Cold is the dust in which this perished heart may lie

But that which warmed it once shall never die".

SNEHA MY FRIEND

Dr. A. Ramesh Ghoudhary
"Aarigapudi"

It is difficult to believe that Sneha is no more and that she had to die in harrowing conditions, tortured by the Minions of the Gov. Sneha who all her life looked to the comforts of others had to die in extreme discomfort when no body was by her side to console her. A companionable woman died all alone. It was all so sudden that she still seems to be alive.

A montage of memories whi ls in my mind, great many vignettes come one after the other.

I see her under a big tamerind tree on the fringe of a park right before her bungalow standing by the side of her car dressed for a party in dark silk saree, beautiful earings dangling from the lobes of her ears, big eyes twinkling, a winsome charming smile a doe eyed beauty indeed. Cold are the dainty dames who are conscious of their charm with their hearts stuck up on their faces like dead meat. One needs a warm heart to wear ones natural charm spontaneously as a gift of God in all humility. Sneha knew how to wear it. That was why there was some thing magnetic about her. Hers was not the charm that sparked up. She generally behaved like a well restrained boy stirring up brotherly affection.

Now that scene goes, I see her commuting between Red Hills and Madras carrying odds and ends in her car to meet the requirements of the inmates of a camp which she along with her husband, Pattabhi was instrumental in organising, for budding socialists. Dr. Lohia was himself there. If she was a magnet to others she gravitated to Dr. Lohia like an iron particle. I could not believe that a woman so charming, so deeply involved in the outgoing life of the upper strata of the society would sponsor a socialist camp. But there she was and remained in theParty right down to her ast breath.

Socialism is a draw. It claims suppor from the most unexpected quarters even from the classes that would be sooner or later bulldozed by it. Sneha by her marriage was wealthy and socialism even of the mildest form is none too kind to the rich. Then why did she join the Socialist Party even of the non-violent brand? Was it out of fashion because fashonable "Socialites" often side socialism to hit head lines? Or was it out of genuine interest in the poor,

Sneha was essentially a warm hearted woman. Her christian up bringing helped her cultivate neighbourly feeling for the entire humanity. Or may be she also nursed? as perceptive and rensative she was, a guilty conscience pricking her to go to the poor who by accepting their poverty made rich not only rich but helped them remain rich.

She was by nature a very helping woman active ond agile, almost restless,

She considered it her duty to serve those who needed service and socialism therefore was a doctrine that offered her an ideolgical base for her innate compassionate temperament.

Socialism is a shibboleth for all and sundry, The rich take it as long as the going is good and when it gets rough, they straggle on to other paths. Sneha once she accepted it kept treading on it rain or sun shine, sleet or storm.

Sincerity is some thing rare among rich who value their interests more than their loaylties, if they have any. They tend to make political investments even in their so called sacrifices. I do not know how many of them would remain in the rough and tumble of politics if they were not rewarded with status and influence. Sneha was sincere. She had deep personal loaylties. Though she began as a chirpling sweet socialite, slowly became a dedicated worker holding her ground with devotion and sincereity-started as an enchantress and ended up as a martyr.

I am going too far. Another picture tugs me back. She is in the office of her magazine-"Focus", a short lived venture, her locks hanging like tassels stooped on at a table scribbling a note for her journal.

This picture dissolves that another emerges. I see her busy in the green room directing artists before they move on to the stage to face the audience. Sneha had many interests, she was creative in many a way. She had so many things to do at a time that one wondered where she got the energy from. She was film star, a stage artist, a costume designer, a music composer....all rolled in to one.

Though not very healthy, she was asthamatic, she would attend as many get togethers as she could manage. She would be in a birth day party here and in a marriage there, stealing time in between to call on friends. She made freinds easily, and what is more important she kept her friendships. Once a friend remained a friend.

Being original and bold she followed her own ways, devised her own ceremonies, had scant respect for useless rituals and customs. The way she arranged her daughter, Nanda's marriage is well worth following by others surely in a secular society we fancy to build.

I have never heard her speak from a platform, but she was an excellent committee woman. She had the knack of organising meetings and committess keeping herself altogether in the background. She had a kind of peculiar humility not generally associated with the persons of fanatic convictions.

I had known her for more than half my life, watched her activities quite closely. There are so many memories that keep crowding into my mind leaving me gloomy. But here is a memory that I particularly cherish.


I was her house guest before she was arrested. Emergency was in full swing. Many of her friends had gone under ground, some had been shoved into the jails. Undaunted by it all she remained active in her party work.

Even then she was a perfect host.... people from all walks of life of all ages and tastes, would come to her house at odd hours, I see her receive them with a smile and affection. She had a reservoir of affection and poured it all for her friends and guests without any reserve.

We miss her, Pattabhi must be missing her most. He has found some one to love and live for, I do not know what this good benevolent soul would do in her absence.

My eyes get blurred. I close my eyes. I do not want to see any more pictures. Sneha would remain deep down in my heart as an abstract painting, several pictures merged in to one.

Snehalata as I know



Rabi Ray

"I have been knowing Snehalata since 1957. I met her at Sihora in Madhya Pradesh the Venue of the All India Socialist Party Conference in 1957. It was the second conference of the All India Socialist Party after it broke away from the Praja party in 1956. Dr. Lohia introduced her to me and we exchanged greetings. Myfirst impression, after I met her, was that she had in her, the makings of a great artist. She was sweet, beautiful, self-confident and above all a good conversationalist. Her interest in the Socialist movement was not so much that of a professional agitator, but of a humanist who cannot stand the abject poverty of the vast masses of the Indian Humanity.

Pattabhi (her husband) and she were the finest couples that I have ever seen. Pattabhi's calmness coupled with the sweet reasonableness of Snehalata presented a spectacle of a happy contented couple Her house in Madras was a confluence of socialists, Humanists, artists and above all the friends of Dr. Lohia. One of the National Executive Meetings took place at her residence in Madras. She was so much dedicated to the Human and egalitarial content of socialism, that Dr. Lohia permitted her to reprint that famous book "Lohia and America meet" written by Harris Wooford He was at one time an adviser to the Late President Kennedy. Mr. Harris Wooford belongs to that School of Lohia's admirers in the USA who almost dedicated themselves to serve both Dr. Lohia's ideals and the person himself. The most fascinating aspect of the book that must have attracted the attention of Snehalata was that Harris Wooford depiced in his own inimitable style, Dr. Lohia's first visit to the United States of America. Dr. Lohia in his capacity as the Chairman of Foreign Affairs Committee of the then Socialist Party, moved the people of America through his powerful elucidation of his concept of a new civilization that would be based on the theory of equal relevance of Capitalism and Communism.

It is in the fitness of things that Doctor Saheb entrusted the responsibility of publishing that book to Snehalata, as the book read like a novel and travellogues.

It would be worthwhile to mention that Snehalata fought against social Ostracism & Conservatism in her own way. Future reformers would do well to remember that Snehalata through her role in the Kannada film ,'SAMSKARA" has used the film media to reform the society with distinction.

The very fact that she is no more in the world is unbelievable, but facts are facts. She died as a result of torture inflicted on her by the authoritarian regime of Mrs. Gandhi, while she was lodged in Bangalore jail during emergency. I consider her as a martyr in the cause of Human rights and Democratic freedom. She lived upto the dictum of Dr. Lohia "Let us burn like a flame than eke out a dull existence". Socialists and Humanists would look upon her as an artist par excellence who risked her life and courted imprisonment so that the younger generation might live in peace.

SNEHALATA REDDY A TRIBUTE

C. G. K. Reddy

I have known Pattabhi and Snehalata for thirty years. I cannot think of another couple who were more closely allied in common interests and common ideals. In personality, however, I do not know of another couple who were so different. Pattabhi is serene and undemonstrative, Sneha was ebullient and demonstrably affectionate. Together they provided a heaven for creative people, young and old, holding different political views. But it was Sneha who gave the hundreds of people who come to her, companionship and understanding.

Sneha was a lady of rare and varied accomplishment. Painting, Poetry, the Theatre — every form of art held her interest and received her participation. She was a dancer of distinction, and she made a name in theatre and films. Those who shared her board, and this was not infrequent among friends, knew how accomplished she was in the culinary art as well.

Sneha was one of the few women I have known, with whom it was possible for a man to be most intimate, without ever a thought of sex. She was all woman, and yet capable of the purest platonic friendship. She was so uninhibited in her relationships that the prude and the gossips were vicious in their judgment of her. But she cared a damn for them and their views. Her capacity for affection was so infinitely genuine and inexhaustic that people of all walks of life, and of all ages flocked to her to drink deeply of her understanding, sympathy and kindness.

She was not an active functionary in any political party, but she was a committed socialist. She deeply believed in Lohia's Philosophy, and was greatly attached to him She was almost as deeply human as Dr. Lohia himself was, and would be aroused at the smallest injustice. She was one of the few followers of Dr. Lohia who remained staunch to his ideals. Sneha's personal loyalty was as steadfast as her political beliefs. Woe to anyone who uttered a single unkind word of any of her friends! She could never see a fault in a friend, and would permit no one to point out one. Such was the friend that Sneha was.

Where can we find one like her, and when, if ever?

—o—

Evils of the Totalitarian System: A Reaction to Snehalatha's 'A Prison Diary'

R. Ramachandra

Fxcerpts from the prison diary of Mrs Snehalatha Reddy were published in leading newspapers and journals throughout India after her death on January 20, 1977 Though she was an artist and an intellectual, her diary is primarily an expression of the innocent suffering of a human being, and there lies its central interest. This becomes clearer when we consider her diary with J P.'s prison diary. Writing as the leader of a movement, J. P. knew well the inhumanity of the totalitarian rule. For all the paternal affection he had for Mas. Gandhi, he notes that she was "not so human . . . . . as the British imperialists!" But consider the helpless utterance of ailing Sneha who is upset because she is not recommended for hospitalisation by the S. P. "No, he cannot be so stupid and mean. He is a father and he should know what despair is and how a woman who is upset will be – no, he cannot bo so small,a person. "This anxious tone communicated itself to a people who were themselves anxions, vaguely aware that their own environment was gradually approaching that of one inside a prison, they feared that they would disintegrate under the regime.


When a totalitarian government goes modern, that is, chooses the technological path (as did the previous government) it becomes an inhuman machine with its monstrously shapeless bureaucracy, and the erie atmosphere of Kafka's novels becomes a reality. Since it is most hateful for such a governmental machine to be reminded of a conscience, all conscience-keeper-artists and men of literature, along with the leaders of opposition – will be claimed as first victims. Also, in order that progress may be achieved rapidly, the poor will be ruthlessly bulldozed, as is now evident from the Turkman Gate Tragedy.

The technologically oriented totalitarian regime assumes, among other things, absolute monopoly of communication, which results in the disintegration of society and the individual. If the common man read with concern about solitary confinement in prison (of which J. P., Sneha, Lawrence Fernandes and otoers complained), it was because he sensed that though outside prison, he was being gradually isolated. Some even tried to find solace – vainly though – in the idea that Mrs. Gandhi herself, isolated from her colleagues and the people, was no better than a prisoner. When communication is systematically snapped, a distrust establishes itself between individuals. J. P in his diary complains, "Here, in one of the best hospitals in India, the doctors and nurses who are uniformly kind, come and go as treatment requires In freedom even doctors and nurses could be company. But here they dare not stay a minute longer than necessary And they would not talk of anything else

b_t the con_i on of my health". Duringf the emergency, a distrust was growing between teachers and students, between colleague·, friends, and ev·n between doctors and patients The final result o_f such a proiess is the destruction of family as an institusion, as distrust would come to prevail even between member of a family, and with this, the disintegration of society would be complete. The effect of loneliness on the individual is no less destructive, physically its effects are disease and premature death mentally despair, and sometimes, even madnes·, The lack of communication to some extent explains the unreasonable behaviour of bureaucrats isolated as they will be from everyone, from their superiors as well as their colleagues and subordinates

Modern totalitarianism refuses to be concerned with the whole of man's being, it exploits the superficial parts of his being, by trying to eliminate his spirit. This uncons rn for the spirit expresses itself in the utter disregard for the arts and the artist. All the recognition of Mrs. Snehalatha Reddy's artistic talents and her nobility did not save her from being crushed, because she merely happened to be a friend of George Fernandes There always lurks in the hearts of the people a secret sympathy for those who fight against such a system, and the very rumours of an underground movement can boost their morale The governmental machine too knows this, and therefore uses terror as an instrument or best results, on the innocent. The innocent man's suffering will be further intensified by the fact that he will be totally unprepaped, unlike a politician who knows that the p lice may lay hands on him Mrs Snehalatha Reddy's diary is representative of the plight of innocent victims of the regime. Imprisoned under MISA, she was frequently humiliated. According to the diary, initially she was kept in a cell large enough to hold one person, and with a hole at one end for a toilet, She was kept in ignoran·e of the MISA ru'es. A chronic asthmatic, she was refused proper medical treatment. Her appeals to higher authorities pleading innocense were in vain, indeed it is doubtful if all her letters were delivered at all - something more than censorship will be needed to explain this, Her health deteriorated in jail At the time of her release she hadcome a heart patient, and the au'horities did not reveal her medical history. She died of heart attack soon after her release. But human spirit cannot be annihilated. In manner Mrs. Reddy's "A prison Diary" is organised' the emphasis falls on her undaunted spirit. The knowledge that She (after her release), instead of speaking of her own suffering in jail, expressed concern about the women convicts, and that she actually had tought with the jail authorities for the improvement of their condition raised her in the eyes of the people to a martyr's stature and helped them accept a challenge.

DARK DAYS



Leily Fernandes

When the thunderclap of Emergency hit the country on 26th June, 1975 little did I realise how profoundly that event was to affect the life of the nation, and also the personal life of my family. By a chance of fate George was with us that day at the fishing village of Gopalpur in Orissa. We were to travel that evening to Calcutta from Berhampur station. The administration planned to arrest him at the station rather than at the village. And so it was that George could slip away that afternoon to begin his saga in the underground fighting for the restoration of democracy until his arrest almost a year later.

For us too my infant son and I—was the beginning of a new chapter. We reached Delhi on the evening of June 30; A frightened young man was waiting at the doorstep with the latest news. Our Hindi newsweekly, Pratipaksha had been sealed two days ago and the editor arrested. As I was the publisher, my arrest was considered immediate, and the young man pleaded for me to leave my house. Hardly a practical suggestion to implement with a young child in tow.

Delhi was a transformed city. A city of whispers, rumours, fear and terror. Old friends melted away. Why not, when the house was watched and the phone tapped. One day the police arrived to look for George. It relieved me that they did not know his whereabouts. At that point even my old and faithful servant took flight. Enveloped in uncerteinity. not knowing when we would see George again; suffocated by the oppressive atmosphere and with the threat of MISA I decided to leave.

Thus began another chapter. In retrospect nightmares lose their horror. Often during those eighteen months abroad I rubbed my eyes to remind myself that what was happening in India was indeed true. It often seemed bizarre and unreal. Hitherto knowledge of dictatorship had been confined to books : The impact of fascism, of authoritarianism on human lives in Russia, in Hitlor's Germany and so on. And now, the unthinkable in terms of descretion of human rights and civil liberties had become the order of the day in India.

The months rolled by. News from home was agonisingly little. One felt cut in a capsule. Bue I did get to see what the Western press has to say, unlike those in India sealed off by censorship from all news.

From the time of George's arrest in June 1976 the tempo accelerated, There was acute concern about his physical safety. Receiving my mother-in-laws letter at that juncture regarding the torture inflicated on my brother-in-law Lawrence multiplied the misgivings. For weeks I did not know about where George was, how he was. Ghastly reports reached us. It was in this mood that I went on a two months inten-

sive compaign in Europe In 1976 autumn. The reception was unprecedented. Press, radio, television, were responsive. Senior leaders of political parties, trade unions, heads of state received me and my son. We criss-crossed Europe. London, Vienna, Genova; Bonn, Paris, Amsterdom, Brussels, Stockholm, Lisbon, were some of the stops. The Indian embassies were on the alert, their news bulletins taking pain to denigrate our efforts.


In some-ways the actions of the Indira regime helped us in the campaign—for instance, the handcuffing of George roused world-wide indignation; the fact that while thousands languished in prisons without trial under MISA, he and a few others were singled out also aroused comment regarding the state of law and justice.

It was heartening during the period of exile to work with groups abroad that kept the flag of dignity and freedom aloft—the Indians for Democracy was a group I worked with fairly close. They published a fortnightly news letter. In Canada there was IPANA—Indian Peoples Association for North America, In England there were several groups—CRIPP: Compaign for the Release of Indian Political Prisoners: then Alliance against fascist Dictatorship in India; then the free JP Committee which later becrme the George Fernandes Defence Committee.

The first reaction to the announcement of the general elections was cynicism. But as the days and weeks went by the tempo mounted, climaxed by the amazing election results which excited the whole world. For two days, American radio stations kept the Indian news as the first story in their hourly bulletins.

Ironically it was in those days of heady excitement that I received the belated news of Snehalata's death. It was a ghastly shock which stabbed me with grief. Even as relief at the election results swept through, rage and shock engulfed me. Snehalata's sacrifice will remain a constant reminder of how fragile and precious life and freedom are; of the monstrous times we lived through; and of the tasks that lie undone.

EVER - GREEN MEMORY



M. R. Appa Row

I know Smt. Snehalata Reddi and Pattabhi for the last thirty years. They were one of our closest family friends. They were an ideal couple. Both of them are forward looking, creative and of sterling character.

They were both good writers. Snehalata was very original in ideas and creative work. She produced outstanding English Dramas. For her Kannada Film 'Samskar' she secured an award. She believed in the political system where there is real equality of opportunities in every aspect. She was one of the most outstanding ladies in our country. The way she sacrificed her life shows that she is also a martyr worthy to be revered by the whole nation.

As far as I am concerned, she was like my own sister who could discuss with me on any subject very well, and freely, though we used to differ often on certain matters. But this was only a difference without dispute, and agreeing to differ. She was one of the most likable persons I have ever met in my life I pay homage to her ever-green memory.

SNEHA : The Moving Spirit

U. R. Anantha Murthy

It is hard to believe that Snehalata is dead at the age of forty four. She will remain a vivid memory of her innumerable admirers among whom are people from all walks of life. Socialist leaders and intellectuals, theatre artists from India and abroad, writers and above all many young people still searching for a meaning and purpose in life. She met them always in her bright and simple drawing room. She had a luminious, fiery personality which could never tolerate injustice and ugliness. Otherwise she would not have found herself in a jail with no charges against her. For many of us who knew why she had to suffer what turned out to be virtually a solitary confinement for eight months that ruined her frail health, she is one of the martyrs of our age. By her manner of life and death she has redeemed us who have had to live in a state of sin, because of our quietism and indifference in the face of evil.

When I met her last on December 25, she was on a parole and felt guilty about it. But those who had worked hard for her parole knew the terror and anxiety of her lonely days and long nights in jail when she got her violent asthma attacks. Yet, what worried her was the plight of the women convicts, mostly prostitutes, whom she had left behind. She had taught them songs and games in jail, and fought with the jail authorities to improve their condition. She did not allow me to talk about her, but asked me what we could all do for those unfortunate women in jail. I could not take my eyes off Sneha's beautiful concerned face which was disfigured by her intense and inhuman suffering in jail.

What killed Sneha? What is the stupid law which forbids a woman prisoner meeting men prisoners?—for only across a wall were of her dear political intellectual friends, also detained under MISA like her. Was it the terror and anxiety of the unpredictable asthma attacks, when she could get no immediate help? Or was it what her sensitive soul saw in the prison—the plight of other women whose cause was most dear to her? She was always deeply agitated by the male cruelty and insensitivity in India, and wrote on the theme a moving play called 'Seetha'.

When I saw her again, it was a mystery, but her face had regained its great beauty and peace. Her agony had come to an end in death. Most of her friends were there; socialists, artists, writers, young-people, working-class men and their leaders and just friends. It was always her endeavour to bring them together—socialist politicians and creative artists. No one went from her house without a meal or at least a cup of tea. And we had our lunch that day too—for pattabhi, Sneha's husband insisted that it would have been her wish also

Sneha was versatile She was a dancer, trained in India and Spain. For me as the author of the novel "Samskara" which

Pattabhi directed and produced and which created a new wave in Kannada films. Sneha's acting in the heroin's role is a memorable experience. Sneha, along with her husband, pattabhi, who is a distinguished Telugu poet planned the film, fought for it when it was banned, and ultimately won for the film the highest Indian award, the President's gold medal, and many international awards.

Sneha was also the moving spirit behind the theatre movement in Madras and become the centre of artistic and political activities when she and her family settled down in Bangalore. She was imaginative in whatever she did—whether it was a play she directed, or a role she played, or a room she decorated, or the way she entertained people without fuss. She could be very frank and critical in her opinions without hurting her adversary. Her daliy life was full of those "little unremembered acts of kindness and love". She had as much time for the personal problems of young people as she had for her concerns in art and politics.

Sneha was a very dear friend and follower of Dr. Ramamanohar Lohia, one of the most creative thinkers of our country. It was said of him that he was one of the few Indian leaders for whom there were some at least who would lay down, their lives. Yes—Sneha died in a cause that was dear to him. She leaves a daughter, Nandana, a charming person and artist, her son Konarak, a musician of great promise, her husband Pattabhi, the most serene person I have known.

And also she leaves a cause that animates them as well as her innumerable friends. (*Courtesy Indian Express*)

ప్రవేశిక

—పంజిపదేవి

జీవించటంలో కష్టాలు పడే వ్యక్తికి మరణం అనేది సుఖంగా తడుతుంది. జీవించటంలో సుఖపడే వ్యక్తికి మరణం కష్టంగా తడుతుంది. అయితే ఎవరి జీవితంకూడ కేవలం కష్టాలతో మాత్రమో, కేవలం సుఖాలతో మాత్రమో విండివుండదు. కష్టసుఖాల చీకటి వెలుగులు రెండూ జీవితంలో వుంటూనే వుంటాయి. కష్టం తట్టినపుడు మరణం మధురంగాను, సుఖం తట్టినపుడు మరణం చేదుగాను తటటం సహజం.

అమరజీవి స్నేహలతలో కూడ కష్టాలూ సుఖాలూ రెండూ వున్నమాట నిజమే. అయితే, ఆమె జీవితంలో కష్టాలూ సుఖాలూ కలిసిలేవు, జీవితకాలంలో అవి విడి విడిగా వుండిపోయాయి. జీవితపు ఎక్కువ భాగంలో ఆమెకు కష్టాలతోకంటే సుఖాలతోనే ఎక్కువ పరిచయం; జీవితపు అంతిమ భాగంలో మాత్రం ఆమెకు కష్టాలే కష్టాలు, భరించరాని కష్టాలు, సహించరాని కష్టాలు, ఊహించరాని శారీరక మానసిక కష్టాలు తప్ప సుఖం అనేదే లేదు. అటువంటప్పుడు మరణమే శరణ్యం!

స్నేహలత అన్ని కష్టాల్లో వున్నాకూడా మరణించి కష్టాలనుంచి బయటపడాలని కోరలేదు; మరణాన్ని తాను తెచ్చుకొన్నదికాదు: అప్పటి ప్రైవేటిక ప్రభుత్వం బలవంతంగా మరణాన్ని ఆమె మీద రుద్దిందే గాని, వీరులు కష్టాల్లోవున్నా మరణాన్ని ఆశించరు, సుఖాల్లో వున్నా మరణాన్ని ద్వేషించరు. స్నేహలత సుఖాల్లో వున్నప్పుడు మరణానికి భయపడనూలేదు, కష్టాల్లో వున్నప్పుడు మరణాన్ని ప్రేమించనూలేదు. పిరికివాళ్ళు మాత్రమే కష్టాల్లో వున్నపుడు మరణాన్ని ప్రేమిస్తారు.

స్నేహలత అభిమానులంతా కలసి ఈ స్మారక సంచికను తేవటం కేవలం ఆచారాన్ని పాటించటానికి కాదు, తమ తమ రక్తాశ్రుతర్పణ నిమిత్తమే. ఈ సంచికలోని రచల్లోని ప్రతి అక్షరంకూడ సిరాతోకాక తమ తమ హృదయాల్లో నుంచి తీసిన రక్తంతో వ్రాయబడినదే! యిందులో రచించిన రచయితలు వర్గభేదాలను దాటిన అన్ని జీవన స్తరాలకూ సంబంధించిన వారున్నారు. కేంద్రమంత్రులూ, వైస్ చాన్సలర్లూ మొదలు ఏ పదవీలేని సామాన్య మానవుల వరకూ వున్నారు.

రచయితల వైయక్తిక వైవిధ్యం యీ రచనల్లోని వైశిష్ట్యం. ప్రతి రచయితకూ తన స్వీయ దృక్పథం వుంటుంది. ఒకే విషయాన్ని అందరూ ఒకేవిధంగా చూడరు; ఎవరి దృక్కోణం వారిదే; విషయం ఒకటైనా రచనల్లో ఒకదానితో మరొకటికి పోలిక వుండదు: యిదే విశిష్టత, యిదే విలక్షణత. యిటువంటి విశిష్టతయే, యిటువంటి విలక్షణతయే యీ సంచికలో గోచరిస్తుంది. ఒక విశిష్ట వ్యక్తిని గురించి వ్రాయాలంటే ఆ వ్యక్తితో వ్యక్తిగత పరిచయం వుండనవసరంలేదు. వ్రాసిన వారంతా ఆ వ్యక్తికి స్నేహితులో సన్నిహితులో అయి

వుండాలసిన అవసరంలేదు. ఒకర్ని తెలిసుండటం వేరు, ఒకర్ని గురించి తెలిసుండటం వేరు. యిటువంటి రచన లకు ఒకర్నిగురించి తెలుసుంటే చాలు.

మనదేశంలో దేశం విమిత్తం ప్రాణాలను బలి యిచ్చిన వీరవనితలకు కొరతలేదు అన్ని కాలాల్లోకూడ. అయితే, మిగతా వీరవనితలకూ మన వీరవనిత స్నేహ లతకూ మధ్య గొప్ప పార్థక్యంవుంది. మిగతా వీరవనితలు ప్రధానంగా వీరవనితలు మాత్రమే; వాంతా వీర వనితలుగా మాత్రిమే ప్రసిద్ధి చెందుతారు. స్నేహలత ఆ విధంగా వీరవనితగా మాత్రమే ప్రసిద్ధి చెందక వీర వనితగా కూడ ప్రసిద్ధి చెందింది. అంటే ఆమె వీరవనిత మాత్రమే కాక యింకా యింకా చాలాకూడ. ఆమె సాహితీపరురాలు, ఆంగ్ల నాటక పరిదర్శనాలలో నటీమణి; యిటు భారతీయ, అటు పాశ్చాత్య రీతుల్లో ఆరితేరిన నర్తకి; సినీరంగంలో ఆరితేరినచేయి; సమాజ సంస్కర్త; రాజకీయరంగంలో సహాజవాది. యింకా ఆమెలో ఎన్నో ప్రతిభలు. వీటన్నిటికీ తోడు ఆమె వీరవనిత అందుకే స్నేహలత వీరవనిత మాత్రమే కాదు, వీరవనితకూడ.

యిటువంటి విభిన్న పరిభలు గల మహా వ్యక్తుల్ని గురించి వ్రాయటంలో కొంత సౌలభ్యమూ వుంటుంది కొంత కాఠిన్యమూ వుంటుంది. మామూలు వ్యక్తులను గురించి గొప్పగా వ్రాయాలంటె కష్టతరం కాని గొప్ప వ్యక్తుల్ని గురించి గొప్పగా వ్రాయాలంటె సులభం. సుందర వస్తువును సుందరంగా ఫోటో తీయటం సులభంకాని సుందరంకాని వస్తువును సుందరంగా ఫోటో తీయటం సులభంకాదు. ఈ అర్థంలో గొప్ప వ్యక్తులను గురించి గొప్పగా వ్రాయటం సులభం కాని యిందులో మరొక యిబ్బంది కూడా వుంది. గొప్ప వ్యక్తుల్ని సక్రమంగా అర్థం చేసుకోటం కష్టం. వారి గొప్పతనాన్ని సక్రమంగా అభివ్యక్తపరచే పదజాలాన్ని వాక్య నిర్మాణాన్ని ఎంచుకోటం కష్టం. ఈ అర్థంలో గొప్పవారిని గురించి గొప్పగా వ్రాయటం సులభం కాదు.

ఈ సంచికలోని రచన లన్నిటినీ పరిశీలిస్తే ఈ రచ యిత లందరూ స్నేహలత గొప్పదనాన్ని సక్రమంగా అర్థం చేసుకొని గొప్పగానే రచించినట్లు తెలుస్తుంది. యిందులోని ప్రతి రచనలోను గోచరించేది ప్రధానంగా ఆమెమీది అభిమానమూ, ఆమె అంతిమ జీవనక్షణాలలో అనుభవించిన కష్టాలమీద సానుభూతి. ఎక్కువమంది తమ ఆలోచనలనూ అనుభూతులనూ గద్యంలో అభివ్యక్త పరిస్తే కొద్దిమంది పద్యంలో అభివ్యక్త పరిచారు. యిందులో కొన్ని వ్యాసాలు సాంస్కృతిక విషయాల మీదకూడ వుండటం ముదావహం.

స్నేహలత జన్మయే కులాంతరం. పుట్టింది అరేబియాలోని ఏడెన్ నగరంలోని ఒక క్రైస్తవ కుటుంబంలో. పెరిగింది మధ్యప్రదేశ్‌లోని జబ్బల్‌పూర్‌లో. విద్యాభ్యాసం మద్రాసులో. పెళ్లాడింది ఆంధ్ర యువకవి అయిన పతాభిని. ఈ విధంగా ఆమె జీవితం అంతా ఒక అంతర్వర్ణ, అంతర్ప్రాంతీయమైన విశాల మానవతకు చెందివుంది. ఆమె సంస్కృతి అంతర్జాతీయ మైన విశ్వమానవతకు చెందింది.


కొందరి స్వభావాలు ఎల్లప్పుడూ మృదువుగానో, ఎల్లప్పుడూ కఠినంగానో వుంటుంటాయి. కాని స్నేహ లత స్వభావం మాత్రం అవసరాన్నిబట్టి మృదువుగానో, కఠోరంగానో మారుతుండేది. ఇటువంటి స్వభావాన్నే అంటారు పూవుకంటే కోమలం వజ్రంకంటె కఠోరం అని. ఆమె పెరిగిన పూవులాంటి జీవితానికి, అంతంలో ఆమె అనుభవించిన చిత్రవధలాంటి జైలు జీవితానికి హద్దులులేని భేదం; బాధ లెరుగని వ్యక్తి అటువంటి బాధను ఎట్లా వోర్చుకొన్నది; ప్రాణం వున్నంత

వరకు పోర్చుకొన్నది, పోర్చుకొనే శక్తి నశించగానే ప్రాణం పోయింది.

అసలు, బాధలను పోర్చుకొనే వాళ్ళు కోమలమైన స్వభావం కలవాళ్లే. కఠోర స్వభావం కలవాళ్ళు ఇతర్లను బాధపెట్టగలరే కాని తాము స్వయంగా బాధలను పోర్చుకో జాలరు. సున్నిత హృదయాలు అవసరం వస్తే ఎంత కఠినంగా అయినా మారగలవు అదివరకే కఠిన స్వభావాలుగా వున్నవాటికంటె కోమలంగా వున్న స్వభావాలే ఎక్కువ కాఠిన్యం తాల్చగలవు. ఇందుకు తార్కాణం అమరజీవి స్నేహలతయే. సాధారణంగా కళాజీవులు ఎంతో కోమల స్వభావులై వుండి భయానక పరిస్థితులకు దూరంగా వుండటానికి యిష్టపడతారు. కాని స్నేహలత గొప్ప కళాజీవి అయివుండికూడ ఉరికంబాన్ని, ఆశయ సాఫల్యంకోసం, ఆలింగనం చేసుకోటానికి కూడ వెనకాడేదికాదు. ఆమె ఒక సజీవ జ్వాల; ఆ జ్వాల తన మేలు నిమిత్తం ఇతరులను దహించివేయక ఇతరుల మేలు నిమిత్తం తనను తానే దహించివేసేది. యిటువంటి ఆత్మదాహక జ్వాలలు దేశానికెన్నో అవసరం. స్నేహలత మరణంతో యిటు వంటి మహాజ్వాల ఒకటి ఆరిపోయింది. కాని ఆ ఆరిపోయిన మహాజ్వాల బూడిదనుంచి తిరిగి ఎన్ని మహాజ్వాలలో ఆవిర్భవిస్తాయి, మానవజాతిలోని మాలిన్యాన్ని దహించి వేస్తాయి, అన్యాయం, అవినీతుల చీకటిని కాల్చివేస్తాయి; ఆ జ్వాలలు తమ వేయిపడగలనెత్తి మానవతారాహిత్యాన్ని రూపుమాపుతాయి.

అటువంటి మహాజ్వాలల ఆవిర్భావానికే యిటువంటి స్నేహలతా స్మారక సంచికల అవతరణ. యిటువంటి సంచికలు ప్రత్యక్షంగా వెంటనే ఏ ఫలితాలనూ సమాజంలో కలిగించ లేకపోవచ్చు. ప్రత్యక్ష ఫలితాలను కలిగించేవి మాత్రమే ప్రభావ వంతమైనవికావు, పరోక్షంగా కలిగించేవికూడ.

స్నేహలత జీవించివుండగా ఆమె మరణంతో ఆ జీవనజ్వాల ఆరిపోయినా, ఆ ఆరిన బూడిదలో మంచి పునరుద్భవిస్తున్న మరెన్నో మహాజ్వాలలు ఆరనిజ్వాలలై మానవజాతిలో శాంతిస్థాపన నిమిత్తం మహా విప్లవాన్ని రగుల్కొల్పుతున్నాయి. అందుకే యిటువంటి స్మారక సంచికలు.



వ్యాసకర్తలు

కమలాదేవి చటోపాధ్యాయ : భారత మహిళా ఉద్యమ నిర్మాత. స్వాతంత్ర సమరయోధులు.

ఇందుమతి కేల్కర్ : మరాఠీ రచయిత్రి. లోహియా జీవితచరిత్ర హిందీలో రచించారు.

పంతీవదేవ్ : ప్రముఖ కళావిమర్శకులు, చిత్రకారులు, సాహితీకర్త, మానవతావాది.

ఓల్గా : విప్లవభావాలుగల యువ కవయిత్రి. తెనాలి వి. యస్. ఆర్. కళాశాలలో ఆంధ్రోపన్యాసకురాలు.

సురమౌళి : రచయిత; విమర్శకుడు; నాస్తి కోద్యమం, కులనిర్మూలనోద్యమాలలో ఘనిష్ఠ సంబంధంగల వ్యక్తి.

కె. వి. రమణారెడ్డి : విప్లవకవి.

కృష్ణాబాయి : విప్లవభావాలు గల వనిత, రచయిత్రి.

డా॥ ఉషామెహతా : క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెసు రేడియో నిర్వహించిన వీరనారి. ప్రస్తుతం బొంబాయి విశ్వవిద్యాలయంలో రాజ్యతంత్ర శాస్త్రంలో ఆచార్యత్వం.

కొడవటిగంటి కుటుంబరావు : ప్రముఖ అభ్యుదయ రచయిత.

చంపాలిమాయె : బొంబాయిలో లెక్చరరుగా పనిచేస్తున్నారు. మధులిమాయె సతీమణి.

అనసూయ లిమాయె : మహారాష్ట్ర మహిళా పంచాయత్ అధ్యక్షురాలు, మహిళాసమస్యల పరిష్కారానికి జీవితం అంకితం చేసిన మహిళ.

ఎన్. కోమల : హైదరాబాద్ కళాశాలలో ఆంగ్లోపన్యాసకురాలు. శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించేందుకు కృషిచేస్తున్న రచయిత్రి.

లిమాసవర కాశ్యప్ : బెంగుళూరులోని నిర్మాన ప్రతికేయ. సంఘసేవకురాలు.

ఓ. చిన్నపరెడ్డి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

ఎన్. ఇన్నయ్య : హైదరాబాద్‌లో ఆంధ్రజ్యోతి చీఫ్ రిపోర్టరు, హేతువాది.

టి. శివరామకృష్ణారెడ్డి : గుంటూరులో యువ జనతా నాయకుడు.

ప్రత్యేకంగా ప్రస్తుతం నివాసిస్తున్న పూర్వపు ఆలోచనలను పంచుకోనిచ్చిన

శ్రీ జనాభ్యుదయ కాముకుడు చలంగారికి హార్దికాభివందనములు

సెక్సు-సమాజ పరివర్తన

పరివర్తనను సంఘంలో తిరుగుబాటునూ వ్యతిరేకించే వారు తప్పని సరిగా నైతిక విలువల గురించి చెబుతూ వుంటారు. విప్లవాల మూలంగా నైతిక విలువలు దెబ్బ తింటాయని వీరుచెబుతుంటారు. ఈ ప్రశ్నవలన లైంగిక విషయాలకూ సాంఘికసంఘర్షణలకూ మధ్యవున్న సంబంధాలను గురించిన సమస్య ఉత్పన్న మవుతుంది.

సెక్సనేది మానవ జీవితంలో ఒక ప్రధాన భాగమే. కాని, అది సామాజిక ఆర్థిక పరిణామాల విషయంలో నిర్ణాయక శక్తి మాత్రంకాదని చరిత్ర చెబుతుంది. సెక్సు విషయమై సామాజిక విలువలు అనాదిగా ఒకే విధంగా వుంటూ వున్నాయనీ, అవి సామాజిక ప్రవర్తనను శాసిస్తున్నా యన్నీ మనల్ని మనము మోసపుచ్చుకో లేము. నిజానికి సాంఘిక, ఆర్థిక వ్యవస్థలో వచ్చే పరిణామాలే సెక్సు విషయంలోకూడా పరిణామాలకు దారి తీస్తుంటాయని రుజువయింది. అందువలన, ఒక యుగంలో నీతి అనిపించుకున్నది. మరొక యుగంలో పతనమై పోయి, నూతనమైన నైతిక విలువలు ఉద్భవిస్తుంటాయి. ఒకనాడు అనైతికమని భావించబడినది, మరొక నాడు నీతిగా భావించబడుతుంది. నైతిక విలువలు దైవ శాసనాలుకాదనీ, సమాజములో వచ్చిన మార్పుల ఫలితంగా అవి మారుతూవుంటాయని సామాజిక ప్రవర్తన ఎప్పుడూ ఆర్థిక సామాజిక పరిస్థితులనే శాసించ బడుతుందనీ అవగాహన చేసుకున్నప్పుడు మాత్రమే దీని రహస్యం అవగతమవుతుంది

ఆదిమ సమాజంలో ఆర్థిక వ్యవస్థ ఏ విధమైన గందరగోళం లేకుండా సూటిగా వుండేది స్త్రీ పురుషుని శ్రమలో భాగం పంచుకొనేది. సమాజంలో ఒక ఖచ్చిత మైన ఆర్థిక భాగస్వామి. వ్యక్తిగత ఆస్తిఅనేది ఏర్పడిన పిదప పరిస్థితి మారింది. క్రమంగా రాజ్యాలు, సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి వాటి ఫలితంగా ప్రస్తుత నాగరికత ఆవిర్భవించింది. పాలకవర్గాలు తమ అలవాట్లలో కాఠిన్యాన్ని తగ్గించు కుంటున్నాయి కాగితాలలో ఏమి వ్రాసుకొని వున్నా ఆచరణలో మెత్తబడక తప్పదం లేదు వారి చేతిలో ఆస్తిసంపదా వున్నది. అందువలన సామాజిక నిబంధనలను, కట్టుబాట్లనూ ఉల్లంఘించినా ఫర్వాలేదనే ధైర్యం కలుగుతుంది. అలా సంపద పెరుగుదల, సెక్సు జీవితంలో విశృంఖలత్వం ఒక దానితో మరొకటి ముడిపడి వుంటాయి. పేదవారు సెక్సు విషయంలోనూ చాలా ఖచ్చితంగా వుండడంవెనుక వారి

కమలాదేవి-చటోపాధ్యాయ

పేదరికము, శ్రమజీవితం, జీవితంలో ఎదుర్కొనే కష్టాలు వుంటాయి. స్త్రీల స్థితిగతులుగూడా దీనిమీదనే ఆధారపడివున్నాయి. ధనికవర్గాలవారు తమ స్త్రీల ఆర్థిక హక్కులను లాగివేసుకోవడం ద్వారా వారిని నిస్సహాయులను చేసారు అదే సమయంలో శ్రామికవర్గాలను మొత్తంగా దోచుకొని, వారిని పేదరికంలో ముంచివేయడం ద్వారా శ్రామికవర్గ స్త్రీలనుకూడా ఎతనంచేశారు అలా పనిలేని తనమూ, పని ఎక్కువగావుండే పరిస్థితీగూడా స్త్రీల పతనానికి దారి తీశాయి.

సాంఘిక సాంప్రదాయాలు నైతిక సూత్రాలమీద కంటే ఆర్థిక పరిస్థితులపైనే ఎక్కువగా ఆధారపడి వుం

టాయి. టర్కీతోసహా తూర్పు దేశాలన్నిటిలోనూ బహు భార్యాత్వం అంగీకరించబడివుంది. కాని ధనవంతులు మాత్రమే ఆ విలాసాన్ని అనుభవించగలిగారు. ఒకడు ఎంత ధనవంతుడయితే వాడి కందరు భార్యలు. సామాన్యుల విషయంలో ఆచరణలో ఒక స్త్రీ – ఒకపురుషుడు పద్ధతే అమలులోవుంది. మరీ పూర్వపురోజులలో బహు భార్యాత్వంవున్నట్లు కనుపించదు. వ్యక్తిగత ఆస్తితోపాటు బహుభార్యాత్వంగూడా వచ్చింది. పురుషుని ఆధిక్యతను అది స్థిరీకరించింది. స్త్రీ వ్యక్తిగత ఆస్తిలో ఒకభాగంగా దిగజారి పోయింది. విడాకుల హక్కు స్త్రీకి నిరాకరించ బడింది. వివాహమనేది అపరిస్థితులలో పరస్పర సంపూర్ణ అంగీకారంమీద ఆధారపడినదిగా లేదు.

ఫ్యూడల్ సామంత వ్యవస్థలో సామాన్యులకు, ముఖ్యంగా దాసులకు వివాహం చేసుకునే హక్కు నిరాకరించబడింది. ఈనాటికీ జాగీర్దారీ స్వాములవద్ద పేదచేసే రైతాంగం తమపిల్లల వివాహాలు చేయడానికి యజమానుల అనుమతి పొందడం ఆవసరమవుతుంది తోటిపనివారిలో గూడా యీ పరిస్థితి చూస్తున్నాము పేదకుల పెక్కు జీవితం స్వాముల దయాధర్మాలపై ఆధారపడివు టుంది. వారి పిల్లలుగూడా ఆ స్వాములకే దాసులు. స్త్రీలు అమ్మ బడతారు, బహుమతిగా యివ్వబడుతుంటారు. బూర్జువా వర్గము పతనోన్ముఖమైన సామంత వ్యవస్థమీద తిరుగు బాటు చేసినప్పుడు పరిస్థితిలోపరివర్తనవచ్చింది. తిరుగు బాటు చేసేవర్గము ఎప్పుడూ క్రమశిక్షణను పాటిస్తుంది. దానిఫలితమే ఇంగ్లాండులో వచ్చిన పవిత్రతా వాదం. సామంతప్రభువులు గ్రంథాలలోమాత్రం వల్లించే స్తూ ఆచరణలోఉల్లంఘిస్తూవుండిన కొన్నినీతిసూత్రాలు యీనూతన మధ్యతరగతి విషయంలో ఆచరణీయమైన వాస్తవాలుగా తయారైనాయి. కొందిమంది ధనవంతుల విలాసమయ జీవితానికి ఆలంబనమైన ప్రణయానికి తిరుగుబాటు చేస్తున్న నూతన వర్గంలో స్థానం లుప్తమయింది. మతము ఎప్పుడూ పాలకవర్గం యొక్క అవసరాలకు అనుగుణంగా మారుతూ వుంటుంది. ఇక్కడగూడా ఈ నూతన పాలక వర్గము ప్రతిపాదించిన నూతనమైన నైతిక విలువల మీదనే మతంయొక్క అధికారముద్ర వేయబడింది.

సామంత, మధ్యతరగతి వర్గాలమధ్య సంఘర్షణ పాశ్చాత్య దేశాలలో చాలా స్పష్టంగానూ, సూటిగాను వుంది. అందువలన అక్కడే పెక్కు నిషేధాలు మరింత ఖచ్చితంగా అమలులోనికి వచ్చాయి. అర్ధఫ్యూడల్ పరిస్థితులున్న తూర్పు దేశాలలో యీ మధ్యతరగతి పవిత్రత అంత ఖచ్చితంగా అమలులో లేదు.

నిరంకుశ ప్రభువులపై తిరుగుబాటుకు ఒక్క రూపం క్రైస్తవ మతము. రోమను సంపన్నవర్గాల విశృంఖలత్వంమీద ఏహ్యభావం క్రైస్తవంలో ఒక భాగము అలాంటి పోరాటంలో ఒక నూత్నమైన నైతికప్రవర్తనా నియమావళి తప్పనిసరి. స్వచ్ఛందంగా బాధపడడం దాని తత్వం. ఆత్మార్పణ దాని విజయం. ఆడంబర రాహిత్యం, వైరాగ్యము, నిగ్రహము — యివి చరిత్రలో పోరాటశీలమైన వర్గాలన్నిటికీ సాధారణ సూత్రాలు. పోరాటము, ఆదర్శముకోసం త్యాగము చేయడం అనేవి తప్పనిసరిగా వున్నతమైన నైతిక ప్రమాణాలను కోరుతాయి.

స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా భారతదేశంలో గూడా యీ రకమైన నైతిక విలువల ప్రభావం మనకీ కనుపిస్తుంది.

మానవుని సహజవాంఛలను బలవంతంగా అణచి వేయడానికి ప్రయత్నించే ఏ విధానమూ ఎక్కువకాలం మనజాలదు. చెప్పవలసిన విషయంగూడా అంతే. వాటి వినాశనానికి హేతువునుగూడా అవే తమలోనే పెంచుకుంటూ వుంటాయి. వైజ్ఞానిక పరిజ్ఞానం, యంత్రాలు పరిశ్రమలు దానిమీద చివరి దెబ్బతీశాయి.

తూర్పు దేశాలలో సామాజిక ఆర్థికవ్యవస్థలో వచ్చిన పరిణామాలు అనేక తాత్విక ధోరణులకు కారణమైనాయి. ప్రకృతి సంపద సమృద్ధంగావున్న భారతదేశంవంటిచోట్ల మానవుడు తన అస్తిత్వంకోసం అట్టే శ్రమపడవలసి

రాలేదు. అందువలన అక్కడ మేధస్సుకు సంబంధించిన ఊహాగానాలకు తగిన తీరిక లభించింది. అక్కడ సెక్సు జీవితంకంటే సన్యాసం వున్నతమైనదిగా భావించబడలేదు. తన జీవితంలో ప్రధాన భాగంలో లైంగిక జీవితాన్ని అనుభవించిన పిదప మాత్రమే పురుషుడు యీ లౌకిక సంబంధాలను వదులుకుంటాడు. భారతదేశంలో సామాజిక నీతి సూత్రాలు ఎలా పరిణామం చెందుతూ వచ్చాయో తెలుసుకోవడానికి మన పురాతన గ్రంధాలలో తగిన సాక్ష్యం కనిపిస్తుంది. బహుభార్యాత్వమూ, బహు భర్తృత్వమూగూడా అందులో వుండేది. వాటి ఛాయలు యీనాటికీ కనిపిస్తాయి. దేవుళ్ళ ప్రవర్తన మొదలు సాధారణ పౌరుల ప్రవర్తనవరకూగూడా అందరి సెక్సు ప్రవర్తనలోనూ చాలా ఆశ్చర్యకరమైన స్వేచ్ఛను మనము చూడవచ్చును. అది వ్యవసాయిక రాజ్యాలు ఆవిర్భవిస్తున్న కాలంనాటి. విస్తరిస్తున్న ఆర్య సామ్రాజ్యాల కాలం అది. బౌద్ధ, జైనమతాలు ఆ విశృంఖలత్వాన్ని అదుపులో ఉంచడానికి ప్రయత్నించాయి. ఈ మతాలు సన్యాసాన్ని ఉన్నత పీఠంమీద వుంచాయి.

విస్తరిస్తున్న ఆర్య సామ్రాజ్యాలు క్రమంగా అన్ని చోట్ల మాదిరిగానే యిక్కడగూడా స్త్రీ యొక్క దాస్యానికి దారితీశాయి. ఆమె పురుషుని వ్యక్తిగత ఆస్తిగా మారిపోయింది. "పాతివ్రత్యం" ఆమె ధర్మం. ఆమె గురించి సమాజం ఏమి భావించడానికి అదే కొలతబద్ద. పురుషుని వదలివేస్తే అమెకు అస్తిత్వమేలేదు.సామ్రాజ్య ప్రయోజనాలకోసం ఎక్కువ సంఖ్యలో పురుషులు కావల్సి వచ్చారు. అందుకు కుటుంబం పెద్దది చేయబడింది. ఎనిమిదిమంది పుత్రులను కనడం స్త్రీయొక్క ఆశయం. కనడంకాదు, ఎగపిల్లలను కనడం స్త్రీయొక్క సామాజిక ప్రయోజనము అపనిచేయలేని స్త్రీ పరిత్యజించబడింది.పిల్లలు పుట్టకపోతే అందుకు స్త్రీ కారణంగా భావించబడింది. ఆ సమాజంలో వితంతువుకు ప్రయోజనమేలేదు. ఈరకంమనస్తత్వాలే ప్రపంచ విజయానికై తయారవుతున్న యీనాటి ఫాసిస్టు సమాజాలలోగూడా బయపడుతున్నాయి.


పారిశ్రామికయుగం ఆవిష్కరణతో సమాజంయొక్క ఆర్థిక పునాదులే పరివర్తన చెందాయి. దానితో సమాజం పూర్తిగా మారిపోయింది. పాత విలువలు చెల్లకుండా పోయాయి. నూతన విలువలు కొత్త నీతులు సెక్సు గురించి నూతన భావాలూ, స్త్రీ పురుషసంబంధాల గురించిన ఆలోచనలలో పూర్తిగామార్పురావడానికి అది నాంది. కాని పాత సమాజపు యధాస్థితి వాదము యింకా బలంగానే వుది. మతం మారడానికి విరాకరిస్తుంది. సమాజం మాత్రం నూతన ఆర్థిక శక్తుల సమ్మెట దెబ్బలక్రింద నూతనరూపం తీసుకొంటుంది. అదొకసంఘర్షణ. స్త్రీలు, పురుషులూ అందరు ఈ సుడి గాలిలో కొట్టుకుపోతున్నారు. అలాంటి యుగంయొక్క రోగలక్షణం తప్పని సరిగా నరాల బలహీనతే.

మానవుడు ఆరోగ్యంగా వుండాలంటే జీవనపరిస్థితులు బాగుండాలి. శారీరక – మానసిక పురోభివృద్ధికి తగిన పరిస్థితులుండాలి, సాంస్కృతిక వ్యక్తీకరణకు అవకాశాలుండాలి. ఆర్థికంగా రక్షణ వుండాలి. కనుక నరాల వ్యాధికి కారణం శరీరంలో అంతర్గతమైనది మాత్రమే కాదు, బాహ్యపరిస్థితులుగూడా అందుకు అంతే కారణం. అవి సెక్సుకంటే లోతైనవి. దాని అర్థం యేమిటంటే సామాజిక నీతి సూత్రాలను శాసించేది ప్రధానంగా ఆర్థిక పరిస్థితులే నన్నమాట.

సెక్సు అణచివేత అనే జబ్బుకు మౌలిక కారణము సామాజికమైనది. దానిని అలాగే చూడాలి. మానసిక శాస్త్ర మనేది కేవలము వ్యక్తికీ పరిశీలించడంతో సరిపుచ్చుకోగూడదు. అది సామాజిక శాస్త్రంగాగూడా మారాలి.

సామాజ వ్యవస్థను శాస్త్రీయమైన పద్ధతులలో పునర్నిర్మించాలి. మానవత్వపు విలువలకు తగిన స్థానంవుండాలి. స్త్రీ పురుషులకు వారి పూర్వతన గౌరవం పునరుద్ధరించబడాలి. అప్పుడే సరియైన నూతన సమాజం ఏర్పడుతుంది.

[కాంగ్రెస్ సోషలిస్టు, ఏప్రిల్ 1936]



మహిళోద్యమకర్తవ్యాలు

కమలాదేవి

నిరంతరం మారుతున్న సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తనను తానుమలచుకోడానికీ ఆ పరివర్తన సాఫీగా వుండేందుకు గానుదానిలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించడానికీ సమాజంలో ఒక భాగమైన నారీలోకానికి అవకాశం కల్పించడమే మహిళోద్యమ లక్ష్యం. ఇది స్త్రీ పురుష జాతుల మధ్య యుద్ధంకాదు. ప్రస్తుతం మహిళోద్యమం ఓటుహక్కు వారసత్వపు హక్కు, వృత్తిఉద్యోగాలలో సమాన అవకాశాల హక్కు మొదలైన వాటిచుట్టు కే ద్రీకృతమై ఉన్నది. ఆ కోరికలన్నిగూడా మానవ సమాజంలో కొన్ని వర్గాలను యీ హక్కులనుండి వంచితులను చేయడానికి వ్యతిరేకంగా సాగే విశాల పోరాటంలో భాగాలే. ఆ విధంగా మహిళా ఉద్యమంగూడా వెనుకబడినతరగతుల దళిత వర్గాల పోరాటాలతో చేయికలిపి కొనసాగుతుంది. మానవుడుకోల్పోయిన అతిపురాతన హక్కుల పునరుద్ధరణ ఈ ఉద్యమాలన్నిటియొక్క ఉమ్మడి లక్ష్యం. అలా కాకుండా మహిళా వుద్యమాన్ని మిగిలిన ప్రజా వుద్యమాలనుండి వేరుచేసిచూడడం అనర్థదాయకం. అదే విధంగా స్త్రీయొక్క యిబ్బందులు అన్నిటికీ పురుషుని నైజమేకారణమని చెబుతూ ఉద్యమాన్ని పురుష వ్యతిరేకోద్యమంగా నిర్వచించ బూనడ గూడా తప్పే అవుతుంది. అసలులోపము సమాజ వ్యవస్థలో వున్నది. మన ప్రయత్నం ఆ వ్యవస్థలో మార్పు తీసుకురావడానికిగాను కొనసాగాలి.

పురుషులతో వివాదపడడంగానీ, పురుషులను అనుకరించడంగానీ మహిళా ఉద్యమ ఆశయం కానేరదు. స్త్రీలలోవున్న శక్తి సామర్థ్యాలను గురించి స్త్రీలు అర్థం చేసుకునేలాగ చేయడం, ఆ విధంగా స్త్రీలను గురించి గౌరవ భావాన్ని పెంపొందించటం అనేవి ఉద్యమాయొక్క ఆశయాలలో ఒకటి ఆ విధంగా మాత్రమే స్త్రీ పురుష సమానతను సమాజం అంగీకరించేలాగ చేయగలం. ఈ కార్య ప్రణాళిక లోనికి స్త్రీలను కే ద్రీకరించాలంటే వారిలోవున్న ప్రాథమిక్యతలను వారు గుర్తించేలాగా చెయ్యాలి, ప్రోత్సహించాలి.

స్త్రీయొక్క ఆర్థిక విలువను గురించి గూడా కొన్ని అపప్రథలున్నాయి. స్త్రీ పురుషునికి సహాయకారిగా గాక, స్వయం వ్యక్తిత్వంగల మనిషి యని గుర్తించాలి. ఇంటిని సరిదిద్దుకోడంలో స్త్రీ పడే శ్రమకు గుర్తింపు వుండడంలేదు. అదిగూడా ఉత్పాదనక్రమంలో

ఒక భాగమే. పారిశ్రామిక దేశాలలో కూడా యిది ఒక పెద్ద పరిశ్రమగా వుంటూనేవున్నది. స్త్రీలలో గృహిణులుగా వున్నవారి సంఖ్యే బహు ఎక్కువ కూడాను ఫ్యాక్టరీలో పని చేసే కార్మిక స్త్రీ ఎంత శ్రమజీవియో, గృహిణిగావున్న స్త్రీకూడా అంతే శ్రమ జీవి

గృహిణి తాను ఏ విధమైన జీతనాతాలనూ తీసుకురావడంలేదు గనుక, ఆమె ఏమీ ఆర్జించడంలేదని, తానే యింటిని పోషిస్తున్నాననీ భావించే భర్తలు సంఘ వ్యతిరేకులు; వారు సమాజంలో సమభావాన్ని, శాంతిని భంగపరచిన వారవుతున్నారు ఇల్లాలు తాను ఏ ఆఫీసులోనో పనిచేయకపోయినా, ఆమె జీవనానికి ఆమె స్వయం శ్రమమీద ఆధారపడే వుంటోంది ఆమె పురుషునిమీద ఆధారపడిన పరాన్నభుక్కుకాదు. పారిశ్రామిక ఆర్థిక సూత్రాల ప్రకారం ఆమె శ్రమకు చాలా విలువ వుండితీరాలి.

ఇంటి బయట కార్యక్రమాలలో స్త్రీలు పాల్గొనడాన్ని మరింతగా ప్రోత్సహించాల్సి వున్నది. ఆ విధంగా స్త్రీ పురుష జాతులమధ్య వైరాన్ని, అంతరాన్ని అంతంచేయవచ్చును; స్త్రీల బాధ్యతల నుండి వారికొక ఆటవిడుపును యిచ్చి, ఆహ్లాదాన్ని కలిగించవచ్చును ఒకవైపునేమో స్త్రీలు పనిచేసి సంపాదించరని అంటూనేవుంటారు, మరొకవైపున స్త్రీలు వుద్యోగం చేయడానికి వస్తేనేమో తమకు పోటీ వచ్చారంటున్నారు.


ప్రాణానికి విలువనూ, శ్రమకు గౌరవాన్ని యివ్వగల సమాజంలో మాత్రమే స్త్రీలకు నిజమైన స్వేచ్ఛ సాధ్యం. ఏ సమాజం అయితే ప్రతి శిశువుయొక్క పురోభివృద్ధికి హామీపడి వుంటుందో, ఏ సమాజం అయితే ప్రతి మానవుని ప్రాథమిక ఆర్థిక, సామాజిక హక్కులకు పూర్తి రక్షణ యిస్తుందో, ఏ సమాజమయితే ప్రతి వ్యక్తికీ శ్రమకుతగిన ఫలితాన్నీ, శాస్త్ర సాంస్కృతిక ప్రగతియొక్క అనుభవాన్నీ యిస్తుందో — ఆ సమాజంలోనే స్త్రీ స్వాతంత్ర్యం అర్థవంతమవుతుంది.

[1944లో అఖిలభారత మహిళా మహాసభ బొంబాయి – అధ్యక్షపీఠం నుండి ప్రసంగంలో భాగం]

కుల నిర్మూలన అనేది కొన్ని దళిత కులాల సమస్య అనుకోవడం పొరబాటు. సమాజంలో ఒక కులం బలంగావుండి, మిగతా కులాలు చచ్చువు, అధికారం, సంపదా లేక నిస్తేజంగా వుండడమంటే మొత్తం సమాజం నిస్తేజంగా వున్నట్లే. ఒక చెయ్యి మాత్రం పనిచేసి మరొక చెయ్యి కుంటిదైపోయిన మనిషి ఎలాగో ఒక కులం బలంగానూ మరొక కులం ఏ అవకాశాలు లేకుండాడున్న సమాజం కూడా అంతే అందువలన కులవ్యవస్థ నిర్మూలన అనేది మొత్తం సమాజం యొక్క సమస్య.

—డా॥ రామమనోహర్ లోహియా

భారతనారి



రామమనోహర్ లోహియా

భారతదేశపు పతనావస్థకు ప్రధాన కారణం ఏమిటని అనేకమంది ప్రశ్నిస్తూవుంటారు వారడిగేది తాత్కాలిక కారణాల గురించికాదు, దీర్ఘకాలికమైన కారణాలను గురించి. కారణాలు చాలా వున్నాయి. అయితే చెట్టుకు కాయలెన్నివున్నా అసలు వేరు వుంటుంది. అలాగే యీ పతన కారణాలలో స్త్రీ గురించి, కులం గురించి భారతీయుల దృక్పథం అతిముఖ్యమైనది. యీ అంశాల గురించి భారతదేశంలో వ్యాపించివున్న భావాల ఫలితంగా దేశం పతనం కావడం తప్పనిసరి. ఆధునికమైన అర్థశాస్త్ర సిద్ధాంతాలద్వారా పేదరికాన్ని నిర్మూలించినట్లయితే, యీ రెండు విషయాలపై వ్యాపించి వున్న భావాల ఫలితంగా వచ్చిన ఫలితాలు వాటంతట అవే సరిదిద్దుకుంటాయని కొందరి విశ్వాసం. కాని ఇది చాలా పొరబాటు.

దేశ రాజకీయరంగంలో వున్న రాజకీయ పార్టీలన్నీ గూడా కొద్దిగొప్ప తేడాలతో యీ రెండు సాంఘిక సమస్యల పట్లా ఉదాసీనంగానే వున్నాయి. శూద్రులనూ, స్త్రీలనూ అణచిపెట్టి. దేశపు ప్రధాన జీవనస్రవంతి నుండి వారిని దూరంగానేవుంచి, నిర్ణయాలలో వారికి తగు భాగస్వామ్యం లేకుండా చేసే విషయంలో వీరందరి మధ్యా ఏకాభిప్రాయం వున్నట్లు కనిపిస్తూవుంటుంది. కొందరు వుద్దేశ్యపూర్వకంగానే యీ వైఖరిని స్వీకరిస్తున్నారు మరికొందరేమో తమకు తెలియకుండానే సాంప్రదాయాల వలయంలో చిక్కుకుని, అలవాటుగా యీ వైఖరిని స్వీకరిస్తున్నారు. అంతే :

పైకి చూడడానికి భారతదేశంలో స్త్రీ యొక్క స్థానం వున్నతంగానే కనిపించవచ్చును. ఆధునిక పాశ్చాత్య దేశాలలో గూడా నేటికీ ఒక స్త్రీ ప్రధానమంత్రిగానీ ప్రభుత్వాధినేత కావడంగానీ చాలా మూహతీతమైనదిగానే వున్నది. కాని భారతదేశంలో అది జరిగిన వాస్తవం. రాయబారులుగానూ, మంత్రులుగానూ, అనేక ముఖ్య పదవులలోనూ అనేకమంది స్త్రీలు వుంటున్నారు. కాని యిదంతా దేశం సాంఘిక రంగంలో సాధించిన ప్రగతికి తార్కాణం మాత్రం కాదు. సమాజంలో స్త్రీ యొక్క స్థానం మాత్రం మారలేదు భారత నారీమణి యిటిలో 'నారి', బయట 'న' గణ్యం. ఆమె స్థానం సాధారణంగా పురుషుని పాదాలచెంత ఎప్పుడైనా తల పైకి ఎక్కవచ్చును. కాని ఎక్కడా ఆమెకు స్వయంగా వ్యక్తిత లేదు.

పశ్చిమాసియా, చైనాలలో గూడా స్త్రీల పరిస్థితి కొన్ని యుగాలుగా యిలాగేవుంది. పశ్చిమాసియాలో స్త్రీ కేవలం ఒక "అందాబొమ్మ". సౌఖ్యంలో ప్రేమ, ఆప్యాయత. ఆ పిదప పాడవేసిన వస్తువుతో సమానం. వేల సంవత్సరాలనుండి పురుషుని మేధస్సు హిందూ

దేశంలో అసమానతల ఆధారంగా చాలా ఘనీభవించి వుంది. మిగతా అన్ని అసమానతలకు స్త్రీ పురుషుల మధ్యనున్న అసమానతే మూలం కాకపోవచ్చును. కాని, అసమానత లన్నిటికి ఆధారమైన పునాదిరాళ్ళలో యిది నిస్సందేహంగా ఒక పెద్ద బండవంటిది.

ఏ యుగంలోనూ గూడా యూరోపులో స్త్రీ పురుష వ్యత్యాసం ఆసియాలో వున్నంత తీవ్రంగా లేదని పిస్తోంది. మహా సంగ్రామాల సమయంలో తప్ప ఒక పురుషుడు ఒకే సమయంలో ఒకరికంటే ఎక్కువ స్త్రీలను పెండ్లాడినట్లు కనుపించడంలేదు, యూరోపు చరిత్రలో. మధ్య యుగాలలో (పశ్చిమాసియాలో) సొలమన్ రాజు తన సేనానుల ఏతంతువులందరినీ ఒకేసారి పెండ్లాడాడు. కాని యూరోపులో బహుపురాతన కాలంనించీ బహు భార్యాత్వం నిషిద్ధ గానే వుండింది. ఈ విషయమై సరియైన పరిశోధన యింకా జరిగి యుండలేదు. పరిశోధన జరిగితే చాలా ఆసక్తికరమైన విషయాలు బయట పడవచ్చును. భారతదేశంలో, అరేబియాలో, చైనాలో పురుషుడు ఏకకాలంలో అనేకమంది స్త్రీలను వివాహమాడడానికీ, అనేకమందిని 'ఉంచుకోవడానికీ' అధికారం ఎందుకు కలిగింది? యీ మొత్తం విషయంమీద అధ్యయనం చేయవలసిందనీ, పరిశోధించవలసిందనీ, పి. హెచ్ డి. చేయవలసిందనీ అనేకమందికి సూచించాను.

శ్వేత ప్రపంచంలో సాధారణ పరిస్థితులలో, పురుషుడు బహుభార్యాత్వ హక్కు పొందకపోవడానికీ, రంగు జాతులలో ఆ యధికారం కలగడానికీ కారణాలు ఏమై వుండవచ్చును?

యూరోపులో మగవారితో పోటీచేయగల అనేకమంది విదుషీమణులు వున్నారు వైజ్ఞానిక రంగంలో వీరు ఏ పురుషునికంటే తక్కువకాదు. మేడం క్యూరీ ఒక ఉదాహరణ. అది వైజ్ఞానిక రంగం. జీవితంలోని అన్ని అంశాలనూ సంపూర్ణంగా పరిశీలించగల దార్శనిక శాస్త్రాలకు సంబంధించి మాత్రం భారతదేశంలో తప్ప మరెక్కడా స్త్రీలు ముందుకు వచ్చినట్లు కనిపించదు. గార్గి, మైత్రేయి భారతదేశంలో పుట్టిన పూర్వకాలపు మహా మేధావులు. పురాతనకాలం ప్రసక్తి రాగానే ఎవరో సతీ అనసూయ గురించి ప్రస్తావిస్తారు. "సతులు" ప్రతి కాలంలోనూ లెక్కలేనంతమంది దొరుకుతారు కాని గార్గి మైత్రేయి, ద్రౌపది వంటివారు మిగతా దేశాల చరిత్రలో గానీ, పురాణాలలోగానీ లభించరు. గణిత శాస్త్రంలో లీలావతి గూడా చాలా గొప్ప వ్యక్తి.

ఆధ్యాత్మిక రంగంలో సమానత్వాన్ని చాటిన మరొక గొప్ప మహిళ వున్నది. ఆమె నాలుగైదు వందల సంవత్సరాలక్రితం కర్నాటక ప్రాంతంలో జన్మించింది. ఆమె పేరు మహాదేవి. హరిద్వార్ ప్రాంతాలలో తిరిగే కొందరు సాధువుల వలెనే ఈమె గూడా పూర్తిగా ఏస్త్రీలను విసర్జించి తిరిగేది. సాధుత్వము, దర్శనము, ధ్యానము మొదలైన విషయాలలో ఎవరిమెట్టు వారిదికొని మగవాడు నిర్మోహి, అనాసక్తుడు, నిర్వికారుడూ కాగలిగినప్పుడు స్త్రీ మాత్రం ఎందుకు కాగూడదనేది మహాదేవి ప్రశ్న. శైవమత ప్రచారం చేస్తూ కర్నాట ప్రాంతంలో నగ్నంగా తిరుగుతూ వుండేదామె. కాని భారతదేశపు పురుషునికి స్త్రీని గౌరవించడం తెలియదు. అందువలన మహాదేవికి అట్టే ప్రచారం గూడా లభించలేదు.

ఝాన్సీరాణి విగ్రహాలను గురించి ఒక విషయం ప్రస్తావిస్తాము. ఝాన్సీలోనూ, పూనాలోనూ గూడా యీ విగ్రహాలు చాలా పెద్దగా, సమగ్రంగా సగర్వంగా వున్నాయి. రాణి గుర్రంమీద వున్నది; ఆమె వీపుమీద బాలుడున్నాడు. ఆ బాలుడిని అన్ని కోణాలనుండీ సానుభూతితో చదవడానికి ప్రయత్నించాను. కాని ఆ బాలుని మూలంగా ఆ విగ్రహాలు కొంత వికృతమైనాయనే నా అభిప్రాయం. రెండుమూడు సంవత్సరాలైన నిండని ఆ బాలునికి తలపాగా, స్వయంగా వాడిపోయినట్లుండా బాలుని ముఖం, కోతిలా కనిపిస్తోంది. ఆ బాలుడు లేకుండావుంటే రాణి విగ్రహం మరింత గొప్పగా వుండేదనే నాకు అనిపించింది. దీనిని ఏ కళాకారుడైనా అంగీకరిస్తాడు. కోట

నుండి పారిపోయేటప్పుడు ఆమె బాలుడిని తన వీపుకు కట్టుకొన్నది. కాని కళాకారుడు ఆ సంఘటనను అలాగే రాతిలో చెక్కాలా? రాణి గుర్రమెక్కిన ఘట్టాలు చాలా వున్నాయిగదా? పురుషుని మనస్సు (ముఖ్యంగా హిందూ దేశంలో) రాణిని బాలునితో సహా చూడదలచుకున్నది. అలా స్త్రీని కట్టివేసి వుంచాలని అతని ఆకాంక్ష. జాన్సీలో వున్న విగ్రహంమీద రాసిన రాతలు మరీ అసభ్యంగా వున్నాయి. "లక్ష్మీబాయి భారతీయ మహిళల గౌరవాన్ని పెంపొందించింది" అని వ్రాశారు. నాకు తెలిసినంతవరకు లక్ష్మీబాయి భారతదేశ గౌరవాన్ని. యావత్తు ప్రజల గౌరవాన్నీ పెంచింది. ఇలా అయితే శివాజీ, నేతాజీల విగ్రహాల దగ్గరకూడా భారత పురుషుల గౌరవాన్ని పెంపొందించారు" అని వ్రాయవలసి వుంటుంది. ఇలా ప్రముఖంగా నెలకొల్పబడే విగ్రహాల గురించిన కమిటీలేమీ లేవా? వుంటే, వాటి సభ్యులంతా మూర్ఖులా?

నిన్నటి పత్రికలో అన్నిటికంటే ముఖ్యమైన ఒక వార్త గురించి ప్రస్తావిస్తాను. భారతదేశంలో మొట్ట మొదటిసారిగా ఒక స్త్రీ గొడుగు సహాయంతో విమానం నించీ క్రిందికి దిగింది.

[1959 జులై 15 తేదీన – అను॥]

ఆమె పేరు గీతా చందా. ఆమె వయస్సు 24–25 సంవత్సరాలు. భారత స్త్రీ పురుషులతో సమానత్వాన్ని సాధించడానికి వేసిన ఒక అంగ యిది. పాఠకులు పెద్ద పెద్ద అక్షరాలలో అచ్చయ్యే వార్తలనే చదువుతారు. ఎవరు వుపన్యసించారు? ఎన్ని తీర్మానాలు చేయబడ్డాయి? యిలాంటి వార్తలు మాత్రం చదువుతారు యివి పదేండ్ల తర్వాత జ్ఞాపకానికి వుంటాయా? ఉండదగినవేనా? విజ్ఞానికి ముఖ్యమైన వార్తలు చదవకుండానే ఎదిలేస్తుంటారు

శరీర పుష్టిగలవారు, క్రీడాకారులూ అయిన స్త్రీలంటే భారతదేశపు హిందూముస్లిములకు గూడా యిష్టమే. మైదానాలలో ఆడుతున్న ఆ స్త్రీల సౌందర్యం వారిని ఆకర్షించి తీరుతుంది కాని వారు తమ కుటుంబాలలో స్త్రీలు ఆటలలో పాల్గొనడం మాత్రం అంగీకరించరు. అందుకే భారత క్రీడాకారులలో మేరీ. డిసౌజా, ఎయిలెట్‌లు కవిపిస్తారుగాని సీతలూ, హమీదాలూ కనిపించరు స్త్రీల విషయంలో మనం చాలా నీచులం, క్రూరులం. మాతృహంత పరశురాముడు మొదలు జాతి హంత నెహ్రూ వరకు వశిష్ట పరంపర యిలాగే వున్నది. రేవేల ఏండ్లనాటి వశిష్టుడు ఆనాటి సీతను అడవులో వుంచడానికి గాను అడుగడుగునా అగ్ని పరీక్షలకు గురిచేశాడు. ఈనాటి వశిష్టుడు ఉదారవాదపు రంగు పులుముకుని సీతకు స్వేచ్ఛనివ్వాలనుకుంటూ వున్నాడు కాని వాసంతి గురించీ, కుశికను గురించీ మాత్రం అతని వైఖరి మారలేదు. వారు వసిష్టుని దృష్టిలో సేవకొరకు సృజింపబడిన భోగ్యవస్తువులే. నయావశిష్టుల ఔదార్యం పైపైన కనుపించేది మాత్రమే. కాని నిజమైన ఉదారవాదులకూ, స్వతాకాంక్షులకూ యిది తృప్తి నివ్వదు.

ఉన్నత వర్గాలకు చెందిన ఒక రకం స్త్రీలు వున్నారు. వారికి రాముడు-సీత గురించి పెదగా తెలియదు. ఆధునిక ప్రపంచం గురించి గూడా సరియైన అవగాహన వుండదు. కాని కొన్ని పై పై మెరుగులు అలవరచుకుంటారు. వారిని గురించి "ఆధునిక స్త్రీలు" అనుకుంటాం. వారు అత్యాధునికులులాగే ప్రవర్తిస్తారు. కాని వీరిని సాంప్రదాయం తన వందలాది త్రాళ్ళతో, గొలుసులతో బంధించివుంచుతోంది. వారిలో నిజానికి ఏమీ శక్తిలేదనే అనిపిస్తోంది.

భారతీయ మహిళ బ దీగానే వున్నది. పేరుకు ఆమె దుర్గ కావచ్చును, భగవతి కావచ్చును. ఆమె రూపాలలో ఒకటి కాళి గూడాను. కాని నిజానికవి పట్టి పదాలే. పార్వతి పరిణయం సమయంలో పార్వతిదేవితో ఆమె తల్లి అంటుందట "కతవిధీ సజీనారీ బగ్‌మాహీ పరాధీన్ సపనేహూఁ సుఖ్‌నాహీ" అని. ఎన్ని అలంకారాలున్నా, జగజ్జనివే అయినా పరాధీనత తప్పదు, సుఖం

వుండదు అని. శైశవావస్తదాటి బాలికావస్త ప్రారంభం అవుతున్నప్పుడే మెల్లగా మాట్లాడే అలవాటు చేస్తారు. తలఎత్తుకు తిరగవద్దంటారు. నిటారుగా నిలవొద్దంటారు. ఒక్కమాటతో గ్రహించుకోవాలంటారు. అంతే స్త్రీ యొక్క తేజస్సు అంతరించిపోతుంది. ఆ తేజోరహిత పరిస్థితిని సతీత్వమని కీర్తిస్తారు. హుందాతనంగా పొగుడుతారు.

ఈ దేశంలో స్త్రీ స్థానం అయితే పాదాల దగ్గర; లేదంటే నెత్తిమీద. దానివలన ఆమెకు ఒరిగేదేమీలేదు. స్త్రీ పురుషులు భుజం భుజం కలిపి సమానంగా సాగగలిగినప్పుడే మానవ సంస్కృతి నిజంగా వికసించగలదు. దానికి భారత మహిళ యింకా చాలా దూరంలో వున్నది. అందువల్లనే భారతదేశంలో విప్లవం నిద్రపోతోంది.

భారతదేశంలో పశువులపై ప్రదర్శింపబడుతున్న క్రౌర్యం మరేదేశంలోనూ కానరాదు. మొత్తం సమాజమే క్రూరమైనదిగా మారిపోయింది. ఈ క్రౌర్యాన్ని ఎదిరించి మనగల శక్తిలేక అనేక కుటుంబాలూ, ఆడపిల్లలూ సాంప్రదాయాల సంకెళ్ళు తగించుకోవడానికే యిష్టపడుతున్నారు.

ఆడపిల్ల పుడితే దుఃఖపడి, పుట్టగానే ఆడపిల్లను హత్యచేసే జాతులింకా భారతావనిలో వున్నాయి. యిలాంటి కన్యాహత్యలకు నిలయమైన దేశంలో న్యాయానికి స్థానం అసంభవం.


ఆచరాళ్ళు దెబ్బలుతినడం ప్రపంచమంతటా వుందనుకుంటాను. కాని భారతదేశంలో వున్నంత అధికంగా మాత్రం మరెక్కడాలేదు. దినమంతా రోడ్డుమీద, పొలంలోనూ, దుకాణంలోనూ, ఆఫీసులోనూ చీత్కారాలనూ, అవమానాలనూ, అనుభవిస్తుంటాడు భారతదేశపు పురుషుడు. అక్కడ ఎదిరించి జవాబు చెప్పలేడు. తిట్లు తింటూ మనస్సులో వుడికిపోతూ వుంటాడు. సాయంత్రం యింటికివచ్చి ఆ కోపమంతా స్త్రీ మీద తీర్చుకుంటాడు, భారతదేశపు పురుషుడు.

ఇక్కడ ముస్లిములలో బహుపత్నీత్వం యింకా సాగుతూనేవున్నది. ముస్లిం స్త్రీలు బురఖాలో తిరుగుతూ వుంటే చూస్తూ వుంటాం. అవి చూసినప్పుడు ఏదో ఒకటి చేసితీరాలనిపిస్తుంది.

భారతదేశపు స్త్రీ సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయానికి తర్వాత మాత్రమే మలవిసర్జనకు వెళ్ళగలదు దుర్గతి; నీటికోసం రోజూ మైళ్ళు నడిచివెళ్ళి బరువు మోసుకుంటూ తేవలసిన అవస్థనుండి యింకా భారతదేశపు గ్రామీణ మహిళకు విముక్తి లభించలేదు.

వరకట్నం తేలేని కన్యను లేగలేని ఆవువలె ఎందుకూ పనికిరాదనే సామెతవుంది. ఈ వరకట్నాల జ్వాలకు అనేకులు అనేక విధంగా కాలి బూడిదయి పోతున్నారు. కాని ఏ స్త్రీ అయినా యీ కట్టుబాట్లను బాహాటంగా ఎదిరించే ప్రయత్నం చేయగలదా? చాటు మాటుగా వందలాదిమంది ఎదిరిస్తూనే వున్నారు కాని సంఘంయొక్క యీ అవినీతి కట్టుబాట్లను మార్చివేయడానికి నాలుగువైపులా దెబ్బతీసే బహిరంగ ప్రయత్నం మాత్రం యింకా జరగలేదు. ఈ సంఘంలో క్రౌర్యాన్ని తట్టుకోలేక గుజరాతులో సగటున రోజుకు యిద్దరు, ముగ్గురు స్త్రీలు నిప్పు అంటించుకుని కాలిపోతున్నారు. కాని వీరు "సమాజ దహనానికి" మాత్రం పూనుకోవడం లేదు. వారు మానసికంగాగూడ కట్టివేయబడివున్నారు.

పాపం-పుణ్యం



రామమనోహర్ లోహియా

స్త్రీని గుప్పెట్లో బిగించిపెట్టుకోవడానికి అన్నిచోట్లా ప్రయత్నాలు జరిగాయి. కాని భారతదేశంలో ఆ ప్రయత్నం చాలా క్రూరంగా జరిగింది. ఆమెను పరిశుద్ధంగా వుంచడంపేరిట అతినీచంగా అవమానించడం జరిగింది.

ప్రతి ప్రాణి వుదరంలోనూ ప్రతిక్షణమూ ఎంతోకొంత మలమూత్రాదులు వుంటూనే వుంటాయి. అయినా పరిశుభ్రతను మనం కోరుకుంటాం. తప్పేమీలేదు. అందువలన యోని యొక్క పరిశుభ్రతను గూడా కోరుకోవడంలో తప్పేమీలేదు కాని దానిని సాధించడం ఎలా గన్నదే ప్రశ్న. యోని పరిశుభ్రత లేదా పరిశుద్ధత అనేది అనేక నియమాలలో ఒకటిగా వున్నంతకాలం ఫర్వాలేదు. అంతేగాని మొత్తం అన్ని నియమాలకూ దీనిని మూలమైనదానిగా చెయ్యగూడదు. ఎప్పుడైనా పొరబాటున నియమ భంగం జరిగితే దానిని సర్దుకుపోవాలి. ఒక పొరబాటు శాశ్వతంగా ఆత్మగ్లానికీ, సంఘ బహిష్కారానికీ దారితీస్తే స్త్రీ కేవలం బందీగానూ, విసర్జితగానూ మాత్రమే మిగిలిపోతుంది

పెండ్లి-యోని, వీటి సంబంధం విషయంలో ప్రజల అభిప్రాయాలు విపరీతంగా కుళ్ళిపోయాయి. మగవాడు స్త్రీ విషయ లో శుచి, శుద్ధి, పవిత్రత వంటి వాటిని గురించి పెద్ద పెద్ద సిద్ధాంతాలు వల్లించుకుంటాడు కాని చివరికి యీ సిద్ధాంతాలన్నీ కేవలం శరీరానికి సంబంధించినవిగా మిగిలిపోయాయి; అదీ శరీరంలోని ఒక చిన్న భాగానికి సంబంధించి, పురుషుని స్పర్శ స్త్రీకి అంటగూడదు. పెళ్ళికిముందు అసలే కూడదు. పెండ్లి తర్వాత భర్త మాత్రమే అంట వచ్చును ఒకసారి ఒకడు పతిగానస్తే యికి ఏ పరిస్థితిలోనూ మరొకడు రావడానికి వీలులేదు. "అపవర్గాత్ భవేత్ కన్యా". ఈ సూత్రాన్ని ఏ మహాబుషీ చెప్పి వుండకపోవచ్చును. కాని-యీనాటి వరకూ చాలా ప్రచారంలో వున్నమాట యిది. వీలయినంత త్వరగా, ఆడపిల్లకు పెళ్ళి చేసిపారేసి ఆమె శుచినీ, పవిత్రతనూ భద్రంగా పరిరక్షించడానికి యీ సూత్రాన్ని గట్టిగా పాటించవలసినదే వివాహ ధూమంతో కన్యను పవిత్రంగా చేసేవరకూ అనంతమైన ఏకాకితనంలో ఆమె తన బ్రతుకును వెళ్ళబుచ్చుకొనక తప్పడంలేదు.

ఏదిపుణ్యం? ఏదిపాపం? ఒక స్త్రీ తన జీవితకాలంమొత్తంలో ఒకేఒక్క సంతానాన్ని-అది వివాహ బంధంలో సంబంధంలేకుండానే-కన్నదనుకోండి; మరొక స్త్రీ చట్టప్రకారం, వివాహం ద్వారా, అరడజనుమంది పిల్లలను కన్నదనుకోండి. ఆ యిద్దరిలో ఎవరు శిష్టులు? ఎవరు నీతివంతులు? ఒక స్త్రీ మూడుసారులు విడాకులిచ్చి, నాలుగోసారి వివాహం చేసుకోబోతున్నది; ఒక

పురుషుడు వరుసగా ముగ్గురు భార్యలు చనిపోతే నాలుగో పెండ్లికి తయారవుతున్నాడు-యిద్దరిలో ఎవరు శిష్టులు ? ఎవరు సీతివంతులు ?

విడాకులు, అనౌరస సంతానం, వివాహంలో నిమిత్తంలేని అనేవి వైఫల్యానికి చిహ్నాలు. స్త్రీ పురుష సంబంధాలలో పరస్పర విశ్వాసం అనేది సాధించవలసిన ఆదర్శం. కాని మిగతా జీవనరంగాలలోనలెనే యీ రంగంలో కూడా,విశ్వాసాలు సడలిపోవచ్చును. అయితే నేను అరడజనుమంది సంతానాన్ని ప్రసవించడంకంటే ఒకఅనౌరస సంతానాన్ని ప్రసవించిన స్త్రీనే ఎక్కువ గౌరవించాలను కుంటాను. అదేవిధంగా వరుసగా భార్యలు చనిపోవడం విషయం. వరుసగా చనిపోవడం యాదృచ్ఛికంకాజాలదు. దానివెనుక పేదరికమో, నిర్లక్ష్యమో, క్రౌర్యమో ఏదో వుండివుంటుంది. ఇది క్షమార్హంకాదు. మూడుసార్లువిడాకులిచ్చేపరిస్థితికన్నా ఇది చుర్మార్గమైనది.

పరిశుద్ధత పేరిట సాధువులు, సన్యాసులు, శరీరాంగాలన్నిటినీ పరిశుద్ధంగా వుంచుకోవడానికి ముక్కులకూ, మూతులకూ గుడ్డలుకట్టుకోవడంవంటి పనులుచేసేవారు. అతిశుచికోసం యిలాంటి వెర్రివేషాలు వేస్తుంటారు. యోనిని శుచిగావుంచాలనే అతి తాపత్రయం వలన చేసేపనుల ఫలితంగా మానసికంగాను, శారీరకంగానూ ఎన్నిదుష్పరిణామాలు, అనారోగ్యాలొస్తాయో వాటినిగురించి-అన్నిటినీ అనుభవించిన స్త్రీ వ్రాయవలసినదే.

సంకుచిత దృష్టితో పరాకాష్టను చేరుకున్న భారతదేశపు పురాతనయుగాల సాహిత్యం నించీ కూడా ఒక ప్రయోజనకరమైనసూత్రం మాత్రం లభించింది. స్త్రీ ప్రతినెలా పవిత్రురాలై పోతుంటని, మానవత్వం సాధిస్తుందనీ ఎవరో రుషిపుంగవుడన్నాడట. ఇందులో ఎంతోసత్యం వున్నది, ఔదార్యం వున్నది.

మూడువేల సంవత్సరాలనాటి "జాబాల" కథచూడండి. ఆమెను కొడుకు ప్రశ్నించాడు: "నాతండ్రివెవరు ?" అని "నిర్దారణగా చెప్పలేను" అని ఆమె సమాధానం. సత్యనిష్ఠగల ఈపురాతన స్త్రీ గురించి మనం తప్పనిసరిగా చెప్పుకోవాలి. దీనిఅర్థం స్త్రీకి అధికసంఖ్యాలో ప్రియులుండాలని కాదు అదిఆదర్శంకానేకాదు. కానియథాలాపంగా పురుషుని సంపర్కంకలిగినాగూడా దానిని తట్టుకొని తనజీవితాన్ని మామూలుగానే కొనసాగించుకోగల పరిస్థితి స్త్రీకి వుండాలి.

భారతదేశం భ్రష్టమైవుంది. అసలు పాపమనేది ఏదైనావుంటే యీనాడు జరుగుతున్న వివాహాలకూ, వివాహానంతర జీవితానికి మించినదేదీలేదంకాదు. పవిత్రత గురించి పెద్ద పెద్ద కబుర్లు చబుతూనే వివాహం గురించీ, లైంగిక సంబంధాల గురించీ చాలాసిచ్చమైన భావాలను పెంపొందించుకొంటున్నారు

శ్రమకంటే కాలుద్వారాన్యాన సాయంలో ఎక్కువ సంపాదిస్తున్న మాదిరిగానే చదువు కున్న పిల్లకంటే, చదువులేని అమ్మాయే మేలవుతున్నది-కట్నంతక్కువగనుక.

కట్నాలపద్ధతి నిషేధించాలి. కాని దానితోపాటు భావాలలో మార్పురావాలి. ఒకఫోటో చూపించో, లేకనణుకుతూకాఫీ తెచ్చియిచ్చేపిల్లను చూపించో వివాహాలు నిర్ణయించ బడుతున్నాయి పూర్వం బ్రాహ్మడిద్వారానో, మంగలిద్వారానో, రాయబారాలద్వారా నిర్ణ

యించబడిన వివాహాలకంటే యివి అధ్వాన్నం. దగ్గరకు తెచ్చి గుర్రాన్ని పళ్ళుపరీక్షచేయకుండా కొనుక్కోవడంకంటే యిది ఎలా మేలు?

కుమార్తె వివాహం తల్లిదండ్రుల బాధ్యతకాదు. మంచిచదువూ, ఆరోగ్యమూ యివ్వడంతో వారిబాధ్యత తీరిపోతుంది. ఒక అమ్మాయి "లేచిపోయినా," వివాహితకాకుండా గర్భధారణజరిగినా అది స్త్రీపురుషులమధ్య సహజమైన సంబంధాలు నెలకొల్పడానికి పడేతాపత్రయంలో భాగమేగాని, వేరుకాదు. దానిని ఆ మెశీలానికి కళంకంగా భావించకూడదు. కాని, సంఘం క్రూరమైనదైతే స్త్రీలు మరింతక్రూరంగావుండగలరు. అవివాహితస్త్రీలు పురుషులతో చనువుగాప్రవర్తించినప్పుడు కొందరు వివాహితస్త్రీలు మాట్లాడేమాటలు, గుసగుసలూ చూస్తే ఒళ్లుమండుతుంది. ఈ క్రూరమైన మనస్సులు మారకుండా స్త్రీ పురుష సమానత్వం ఎలా వస్తుంది?

ఈ పరిస్థితులమీద యువతీ యువకులు తిరుగుబాటుచేయడం తప్పనిసరి. తమనిజాయితీకి ఫలితంగా కొందరు యువతీ యువకులు అప్రతిష్టపాలుకావలసివస్తూవుంటుందిగూడా. నిల్వవున్న ముక్కిసీటిని పారించాలంటే అడ్డుగావున్నమట్టిని తొలగించాల్సిందే. ఆసమయంలో ఆ ముక్కిసి తొలగించే వారిపైనే అదికొంతచింది పడవచ్చును.

బ్రహ్మచర్యం ఒక బాధింపానావంటిది. బందవిముక్తికై పరితపించే మనస్సు చేయూతవ్వని గలవారికోసం ఎదురుచూస్తూ వుంటుంది. ఈ వాస్తవాన్ని ఎలా విస్మరిస్తాము?

లైంగికసంబంధాలలో రెండే క్షమార్హంకాని, అనాగరికమైన నేరాలున్నాయి. అవి బలాత్కారమూ, మోసం. గాయపరచడమనే మూడవ నేరంకూడావుంది. దీనిని వీలయినంత వరకు నివారించాలి.

కులమూ-లైంగిక జీవితమూ: వీటికిసంబంధించిన కొలిచిధానాలను ధ్వంసం చేయడాన్ని మించిన పుణ్యమంటూ మరొకటి వుండదు. స్త్రీ పురుష సంబంధం చాలా సున్నితమైనది. కనుక నీచంగా వుండరాదు, గాయపరచరాదు, బాధలిగేలాగా ప్రవర్తించరాదు. యివిలేకుండా చేయడానికి ప్రయత్నం హృదయపూర్వకంగా చెయ్యాలి.

అన్నిటికంటే మించి ఘోర వాతావరణాన్ని తొలగించండి ; సాహస మయజీవితంలో వుండే ఆనందాన్ని అనుభవించండి సంస్కృతి పేరిట చెలామణీ అవుతున్న యీ బురద నీటిని కాపాడేందుకు మతమూ, రాజకీయాలూ, వ్యాపారమూ, ప్రచారమూకలసికట్టుగా చేస్తున్నాయి తమను వ్యతిరేకించే వారికి అప్రతిష్టనూ, మరణాన్ని బహూకరిస్తూ వుంటాయి. అందుకట్టచేయడంలో యథాస్థితివాదం చాలా శక్తివంత మైనది. నేను వ్రాసే యీ వ్రాతలకూ, మాట్లాడే మాటలకూ తీవ్రమైన ప్రతీకారం (వెంటనే ప్రత్యక్షంగా లేక పోయినా) తప్పదని నాకు తెలుసు.

ఆదర్శమహిళ

రామమనోహర్ లోహియా

భారతదేశపు నారీలోకానికి ఎవరు ఆదర్శం కావాలి? ద్రౌపదా? సావిత్రా?

ఇద్దరూ కాల్పనిక వ్యక్తులే అయి వుండవచ్చును. లేదా, నిజంగా చారిత్రక వ్యక్తులే అయినా, వారిచుట్టూ అనేక కథలు అల్లబడి వుండవచ్చును గూడా. కాని, అది అంత ముఖ్యం కాదు.

మహాభారతంలోని స్త్రీలందరిలో ద్రౌపది నిస్సందేహంగా గొప్పది. మహాభారత కథానాయకుడు కృష్ణుడు. ద్రౌపదికి మరొకపేరు కృష్ణ. కృష్ణ-కృష్ణుడు. ఈనాటి భారతదేశపు పురుషులకు జ్ఞాపకం వున్నది కేవలం ద్రౌపదికి అయిదుగురు భర్తలనే అంశం ఒక్కటే. అంతేగాని ద్రౌపది విశిష్టతలను వీరు పట్టించుకోరు. ఏ స్త్రీకి ఎందరు భర్తలు? ఎందరు ప్రేమికులు? అనే విషయాన్ని ప్రధాన విషయంగా ఆలోచించబూనుకోవడం యీనాటి పతనమైన భారతీయ మనస్తత్వానికి వుదాహరణ. ఆమె "శీలం" గురించి తప్ప వేరే ఆలోచించలేకపోవడం కుళ్ళిపోయిన మనస్సు యొక్క లక్షణం.

సావిత్రి గురించిన ఆలోచన రాగానే హిందూ పురుషులేగాదు, స్త్రీలుగూడా ఓస్మయంలో మునిగిపోతారు. "అబ్బ! ఎంత గొప్పది?". చనిపోయిన భర్తను బ్రతికించి తెచ్చుకోవడానికి యముడిని ఎదిరించడం, చనిపోయిన భర్తను తిరిగి బ్రతికించి తెచ్చుకోవడం వర్ణించే సావిత్రి కథలతోపాటు చనిపోయిన భార్యను యముని చేతులనుండి తిరిగి బ్రతికించి తెచ్చుకున్న మహా పత్నీవ్రతుల కథలు లేవేమి? ఇలాంటి కథలు ఉభయపక్షాలనుండీ వుంటేనే రుచిగా, అందంగా వుంటుంది. కాని, మరి మనకు పత్నీవ్రతుల కథలులేవు. అంటే ఆనాటినుండి యీనాటివరకూ తనభర్త శరీరానికీ, ఆత్మకూ తననుతాను పెనవేసుకొని. అంకిత మయిపోయిన పతివ్రతలకున్న గౌరవస్థానం అలాంటిది. పురుషుడు తన భార్య, లేక ప్రియురాలికి యిలా అంకితం కావడం యీ హిందూదేశంలో జరుగలేదన్నమాట. ఈ జన్మలో దొరికిన భర్తను [ఈ జన్మంతా ఎలాగూ తప్పదు] జన్మజన్మలకూ మరల మరల కోరుకునేదే "ఆదర్శ" భారతనారి. మరి నిజంగా ఆమె పతివ్రతే అయివుంటే క్రితం జన్మలోగూడా యిదే పెనుగిటితో సంసారం చేసివుండాలన్నమాట నాకు పునర్జన్మమీద ఏమీ నమ్మకలేదు. ఇవన్నీ కట్టుకథలు. కాని యీ కట్టు కథలలోనే అక్కడక్కడా మంచి సంగతులు లభిస్తుంటాయి. సృష్టి ప్రారంభంనించీ ఒకే స్త్రీ, పురుషుడు జంట సృష్ట్యాంతందాకా, మహాప్రళయందాకా [ఆమె పతివ్రత అయితే అంతే కావాలిగదా?] కొనసాగాలి. ఇది చాలా

భయంకరమైన విషయం. అంత దీర్ఘకాలం యిలా జోడు విడకుండా వుండడం తప్పని నేను అనను. కాని, తూకం సమంగా వుండాలంటే పురుషుడికీగూడా అంతే బాధ్యత వుండాలిగదా? ద్రౌపది మహోన్నతురాలైన స్త్రీ. యావత్ ప్రపంచ చరిత్రలో, పురాణాలలో, సాహిత్యంలో యామెకు కృష్ణునితోగల సఖీ-సఖ సంబంధం వంటిది మరొకటి కానరాదు. సఖీ సఖ సంబంధం!

సోదరీ సోదరుల, ప్రేయసీ ప్రియుల, తండ్రీ కూతుళ్ళ, తల్లీ కుమారుల.... యీ బాంధవ్యాలన్నీ కలసి వున్నదే సఖీసఖ సంబంధం. వీరిగాథలు చదివితే యీ బాంధవ్యం ఎంతో బాగుంటుందనిపిస్తుంది. ఏ దేశంలోనూ, ఏ స్త్రీ గూడా జ్ఞానం విషయంలోగానీ, సమయస్ఫూర్తి విషయంలోగాని, అవగాహన విషయంలోగానీ, సాహసం విషయంలోగానీ ద్రౌపదిని మించినట్లు కనిపించదు. తన కాలంలోని ప్రతి పురుషుడినీ తన మాటలతో విరుత్తరులను చేయగలిగిన తేజస్విని ద్రౌపది. సమకాలికులైన పురుషులెవ్వరూ యామెతో జ్ఞానలోగానీ, మేధాశక్తిలోగానీ, ప్రతిభలోగానీ ఎదుర్కొనలేకపోయారు. కృష్ణునితోమాత్రం యామెకు ఎన్నడూ పోటీ జరగాల్సిన అవసరంరాలేదు. భారతదేశంలో పురుషుడితో సమానమైన స్థాయి స్త్రీ పెరగడమనేది హస్తినాపుర సమీపంలోని వ్రజభూమిలో మాత్రమే జరిగినట్లు కనుపిస్తున్నది.

భీష్ముని మరణ సమయంలోమాట — మరణశయ్యమీద వుండి పితామహ భీష్ముడు రాజనీతి శాస్త్రాన్ని మనుమళ్ళకు బోధిస్తూ వున్నాడు. ఆ సమయంలో ద్రౌపది పక్కున నవ్వింది. అర్జునుడు కోపంతో ఆమె మీదకు లంఘించబోయాడు. కృష్ణుడు ఆపాడు. అసలెందుకు ఆమె నవ్వింది అడిగి, తెలుసుకొమ్మన్నాడు. ద్రౌపది ఏమి చెప్పిందో తెలుసా? జీవితాంతం యీ కొత్త ప్రవచనాలకు విరుద్ధంగా నడుచుకొని, యిప్పుడు అంతిమ సమయంలో యీ బోధనలు దేనికాయని నవ్విందట. దానికి భీష్ముడు ఏమన్నాడో తెలుసా? "లేదు. ద్రౌపదికి నవ్వే అధికారం వున్నది. ఈ నవ్వు వెనక మీకు మరో విషయం గూడా చెప్పాలనిపిస్తోంది. బుద్ధిమంతుడైన వాడెవడూ ప్రభుత్వంలో అధికార పదవులలో వుండకూడదు" అన్నాడు.

తనను జూదంలో ఒడ్డే అధికారం యుధిష్ఠిరునకు లేదని విందు దర్బారులో ఆమె రుజువుచేసింది. "తన్నొడి నన్నొడెనా? ననొడి తన్నొడెనా?" అని ప్రశ్నించింది. స్వయంగా తనను తాను ఓడిపోయిన వ్యక్తికి మరొకరిని ఓడే అధికారం లేదని ఆమె వాదన. ఇలా ఎన్నో సంఘటనలు.

ద్రౌపది జీవితంనిండా యిలాంటి సంఘటనలు ఎన్నో వున్నాయి. రాజదర్బారులోగానీ, అరణ్యాలలోగానీ ఎక్కడైనా ఆమెకు ఒకటే ప్రతి సందర్భంలోనూ ఆమె సాహసం వ్యక్తమవుతూనే వుంటుంది.

భారతదేశపు ఆదర్శమహిళ సావిత్రి కాదనీ, ద్రౌపదేనని నేను అనుకుంటూ వుంటాను. ద్రౌపదిలో కనుపించే జ్ఞానపరిణతి, అవగాహనాశక్తి, సమయస్ఫూర్తి, సాహసం, విర్భీతివంటి గుణాలవల్లనే నేనిలా భావిస్తున్నాను. కేవలం ఒక్క పాతివ్రత్యం కారణంగా సావిత్రిని పైకెత్తవలసిన పనిలేదు. కాని ఆమెను తలమీద పెట్టుకుంటున్నాము. మన ఆలోచనలు, మెదడులు ఎంత యిరుకుగా వున్నాయో యిది రుజువు చేస్తుంది. మనం కేవలం పురుషుల ప్రయోజనాలను కాపాడే స్వార్థపరులుగా, మూఢులుగా తయారైనామన్నమాట.

మహాభారతంలో ద్రౌపది మరణానికి సంబంధించిన కథ చూడండి. ఈ కథలన్నీ అల్లినవాడు పురుషుడే కావచ్చును. కాని అందరికంటే ముందుగా ద్రౌపదే మరణించడానికి యీ కథలో చెప్పబడిన కారణం మాత్రం గమనార్హం. ఎక్కువమంది ప్రేమికులుండడం ఆమె నేరంగా చూపబడలేదు. కాగా తన భర్తలలో ఒక భర్తపట్ల కొంత ప్రత్యేక శ్రద్ధ కనపరచడమే

ఆమె నేరంగా పేర్కొనబడింది. ఇలా ఎందరు భర్తలనే ప్రశ్న బదులు, అందరివట్ల సమదృష్టి అనే ప్రశ్నను వూహించినంత మేరకు యీ కథను సృష్టించిన వాడు వుత్తముడే!

ఒక స్త్రీకి ఒకరికంటే ఎక్కువమంది భర్తలు, లేదా ప్రియులు వుండాల్సిన అవసరంలేదు. కాని, అదేవిధంగా ఒక పురుషునికి ఒకరికంటే ఎక్కువ ప్రియురాండ్రు, లేదా భార్యలు వుండనవసరంగూడా లేదు. ఒకరికి ఒకరు అనే సూత్రం చాలా మంచిది.

మిథ్యాభిమానం, తప్పుడు ఆదర్శాల వలన భారతీయ మేధస్సు పనికిమాలినదై పోతున్నది. చిత్తోడ్ దుర్గం పతనం కాగానే రాణీ పద్మిని, మిగిలిన అంతఃపుర స్త్రీలూ ఆత్మహత్య చేసుకొని మరణించారు. ఇది భారత దేశంలో పెద్ద ఆదర్శంగా భావించబడుతోంది. దీనికి విరుద్ధమైనది నటాలి కథ. నటాలి అనే ఆమె రెండవ ప్రపంచ యుద్ధకాలంలో రష్యన్ గూఢచారి. ఆమె జర్మన్ సైన్యాధికారి యింట్లో వంటమనిషిగా ప్రవేసించి, యూక్రేనియాలోని 60 వేల జర్మన్ సైనికులను హత మార్చడానికి కారకురాలయింది. చివరకు యిది గమనించిన జర్మన్లు ఆమెను ఉరి తీశారు. భారతదేశానికి కావలసింది పద్మిని కాదు, నటాలి.

ఇటీవల ఆమెరికాకు సంబంధించిన ఒక వార్త చదివాను బ్లేక్ దంపతులు తమ స్వంత విమానంలో ప్రపంచ పర్యటన చేస్తూ వున్నారు. అనుకోకుండా భర్తకు గుండెనొప్పి వచ్చి మరణించాడు. ఆమెకు విమానం నడపడం రాదు ఊహించండి! భారతదేశంలోనైతే ఆమె ఏమి చేసేది? బహుశః ఏడవడంతప్ప మరేమీ చేయగలిగేది కాదేమో. లేకపోతే భూత ప్రేత పిశాచాలకు సంబంధించిన ఆలోచనలు వచ్చేవేమో. కాని శ్రీమతి బ్లాక్ అలా చేయలేదు వెంటనే విమానం నడిపే బాధ్యత తీసుకున్నది. యంత్ర సహాయంతో భూమిపైనున్న విమానాశ్రయం వారితో మాట్లాడింది. వారి ఆదేశాల ప్రకారం మీటలు నొక్కుతూ విమానాన్ని మెల్లగా భూమిపైకి దింపుకున్నది. ఇప్పుడు ఆలోచించండి. నీకు తన సర్వస్వాన్ని సమర్పించి నీ శరీరంతోపాటుగా గానీ, లేక వేరుగాగానీ "సతి" అయి కాలినుసియైపోయే స్త్రీ కావాలా? లేక భౌతికంగా బ్రతికి వున్నంతకాలం నీకు అండదండగా వుండి, నీ తదుపరిగూడా నీ ఆదర్శాలనూ, ఆశయాలనూ, బాధ్యతలనూ నెరవేర్చడం తన స్వంత పనిగా భావించి, తన చావు తాను వేరుగా చచ్చే "సహచరి"యైన స్త్రీ కావాలా?

స్త్రీ అందంగా వుండాలి, తెలివిగలదిగా వుండాలి, అయితే "తనది"గా వుండాలి, తన అదుపులో వుండాలి. ఇది మగవాడి కోరిక. ఈ రెండూ పరస్పర విరుద్ధ భావాలు. ఏది తనది కాగలదు? మేజాబల్ల, గదివంటి జడ పదార్థాలు "తనవి" కాగలవు. బహుశః కుక్క-గూడా కొంతవరకు అలా కాగలదేమో! పిల్లిని తనదాన్ని చేసుకోవడం కష్టమే సుమా! అంతేగాని చైతన్యంగల సంపూర్ణ సజీవ మానవులను స్వంతం చేసుకోవడం సాధ్యంకాదు. మనిషిని స్వంతం చేసికొనే ప్రయత్నం జరిగినప్పుడు ఆ వ్యక్తి తన తేజస్సునూ, మానసిక శక్తినీ, చైతన్యశక్తినీ మేధస్సునూ నిలుపుకోవడం సాధ్యంకాదు. స్త్రీని కేవలం పరతంత్రంగానే, దాసిగానే వుంచదలచుకుంటే అదే నీ లక్ష్యంగా వుంచుకో. కాని, అప్పుడు ఆమెలో చైతన్యం చూడడానికి ప్రయత్నించకు ఆ యాశ వదలుకో. లేదా ఆమె స్వాతంత్ర్యాన్ని అంగీకరించు. అప్పుడు ఆమె పురుషునితో సమానంగా


[తరువాయి 16 పేజీలో]

[15 పేజీ తరువాయి]

ఔన్నత్యాన్ని సాధించగలుగుతుంది. నేను మాత్రం — మరొకరి స్వాధీనంలో, అదుపులో వుండగల చైతన్య రహితమైన శవం వంటి స్త్రీ వలన ఏమీ ప్రయోజనం వుండదనే భావిస్తాను. చైతన్యమూ - అదుపూ పరస్పర విరుద్ధాలు. చైతన్య రహితమైన వస్తువుపై అధికారంలో రుచిలేదు, అందంలేదు. స్త్రీ పురుషుల మధ్య స్నేహ సంబంధాలు సమాన ప్రాతిపదికపైన కొనసాగడంలోనే అందం, ఆనందం వున్నాయి. కాని అలాంటి ఆదర్శ ప్రాయమైన పరిస్థితి యిప్పటివరకూ ఎక్కడా ఏర్పడి వుండలేదు.

శ్రీమతి బ్లాక్ అంత బాధతోనూ విమానం దింపుకున్న తీపు ఆమెయొక్క నిర్భీతికీ, సమయజ్ఞతకూ, భావోద్రేకాలను అదుపులో పెట్టుకోగల శక్తికీ గొప్ప సాక్ష్యం. ఈ లక్షణాలను తెల్లజాతులవారు బాగా అభివృద్ధి పరుచుకున్నారు, కాని యివి వారికి సహజంగా స్వంతంమాత్రం కాదు. రంగుజాతుల స్త్రీలుగూడా యీ స్వభావాన్ని అలవరచుకోవాలి. బ్లాక్ తత్వాన్ని మీరాబాయి తత్వంతో మిళితం చేయగలిగితే చాలా బాగుంటుంది.

పద్మిని కథలు వదలిపెట్టండి. బ్లాక్‌ను అనుసరించండి.




"జీవిత విలువలన్నీ తారుమారై పోయాయి. ఉన్నత కులాలవారు సంస్కారంవున్న ఋతంత్రపరులుగానూ— బడుగు కులాలవారేమో మార్పు నెరుగని జీవశ్చవాలుగానూ తయారయినారు. దేశంలో మేధావులను గుర్తించడానికి కొలతబద్దగా విజ్ఞాన సంపదను తీసుకోవడానికి బదులు, మాటలలోని సొంపులు, సొగసులూ మాత్రమే తీసుకోవడం జరుగుతుంది....

.... దానం చెయ్యడం ద్వారా పరలోకప్రాప్తి పొందవచ్చుననే భావన కొన్ని రకాల యాచనకు దొన్నత్యాన్ని కలుగజేసింది....

నిర్మొహమాటం. నిర్భయం అనే సుగుణాలకంటే చాకచక్యం, బహిరంగ విధేయతా, చాటుమాటు వ్యవహారాలూ అనేవి ఔన్నత్యానికి చిహ్నాలుగా తయారయినాయి. రాజకీయ జీవితంలో బొంకులకు గొప్ప గౌరవస్థానం లభించింది. సంకుచితత్వం స్వార్థపరత, బొంకు— యీ దుర్గుణాలకు గొప్ప ధనంగానూ, మార్పును ప్రతిఘటించే గొప్ప శక్తిగానూ కులవ్యవస్థ తయారయింది. భారతపౌరుషం తమ స్వదేశంలోనే పరాయివారుగా చూడబడుతున్నారు. వారి భాషలు అణచివేయబడ్డాయి...."

—రామమనోహర్ లోహియా

మాతృపితృస్వామ్య వ్యవస్థల సమన్వయం



ఎరిక్‌ఫ్రామ్

మాతృస్వామ్య సహజ వ్యవస్థలో ప్రధానమైనవి చేష్టంతు ప్రేమ, ప్రకృతి సిద్ధమైన సమానత్వం, రక్తసంబంధానికీ – జన్మభూమి బంధానికీ ప్రాధాన్యత కరుణ చయ. పితృస్వామ్య సమాజ వ్యవస్థలో ప్రేమ షరతులతో కూడుకొని వుంటుంది, నిబ్బెనమెట్ల వ్యవస్థ వుంటుంది: భావం నిర్గుణంగా ఉంటుంది: మనిషి చేసిన చట్టాలూ నిబంధనలూ – ప్రభుత్వమూ పాలిస్తుంది.

చరిత్ర గమనంలో ఈ రెండు సిద్ధాంతాలూ ఒకొక్కప్పుడు తీవ్రంగా ఘర్షణ పడినట్లూ, మరొకప్పుడు సమన్వయమై సర్దుకొని పోయినట్లూ కానవస్తుంది. (కాధలిక్ చర్చి నిబంధనల్లోనూ- మార్క్స్ సామ్యవాద కల్పనలోనూ ఈ సమన్వయం కనిపిస్తుంది) ఈ రెండు సిద్ధాంతాలూ పరస్పరం సంఘర్షణ పడినప్పుడు మాతృత్వ ప్రభావం మరీ బలీయమైపోయి. శిశువు శైశవావస్థ ప్రాధాన్యత మరీ పెద్దదై పెరుగుదలకు ఆటంకంగా పరిణమిస్తుంది. పితృ అధికారం కఠినమై లొంగదీసుకునేదిగానూ, శిశువు భయాన్ని, తప్పిదం చేశానన్న భావననూ పెంపొందించి అధికారిదాసుణ్ణి చేస్తుంది. మాతృ-పితృ సంబంధాలలో శిశువుకుండే వ్యక్తిత్వం కుటుంబాలలో ఈ విధంగా పరిణమిస్తూ మాతృస్వామ్య పితృస్వామ్య వ్యవస్థలకు మూలమైన ఆయా వ్యవస్థల కుటుంబాలు రూపొందడంలో దోహదం చేస్తుంది కేవలం మాతృస్వామ్య వ్యవస్థలో వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడానికి అవకాశం వుండదు. ఫలితంగా సాంకేతిక రంగంలోనూ, హేతువాద రంగంలోనూ, కళాత్మక రంగంలోనూ అభివృద్ధి కుంటుపడుతుంది. కేవలం పితృస్వామ్య వ్యవస్థలో సమానత్వానికిగానీ, ప్రేమాదారాలకుగానీ ఏమాత్రం చోటుండదు మనిషి చేసిన చట్టాలు, ప్రభుత్వం, నిర్దుష్టాత్మకమైన సిద్ధాంతాలూ, విధేయతా వీటికి అత్యధిక ప్రాధాన్యత లభిస్తుంది.

మాతృస్వామ్య, పితృస్వామ్య వ్యవస్థలు రెండింటినీ సమన్వయ పరచినప్పుడు ఒకదానొకటి బంగారానికి వెలిగారంలా వన్నెతెచ్చినప్పుడు, న్యాయమూ – హేతువాదపరంగా మాతృప్రేమ – దయా – సమానత్వ ప్రాతిపదికపై పితృప్రేమా వికసిస్తాయి.

యీనాడు పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటలక్ష్యం పితృస్వామ్య సిద్ధాంతాన్ని ద్రిద్ధలుకొట్టడమనీ మాతృస్వామ్య సిద్ధాంతానికి తిరోగమించి, గతితర్కాన్ని తల్లక్రిందులు చేయడంలా కనిపిస్తున్నది. యీ రెండు విరుద్ధ సిద్ధాంతాల సమన్వయంద్వారా, ప్రగతిశీలమైన సామరస్య సాధన ద్వారానే సరిఅయిన పరిష్కార సాధన సంభవం. దయా – న్యాయం యీ రెండింటి మధ్య సంఘర్షణము నివారించి మహోన్నత స్థాయిలో యీ రెండింటినీ సమన్వయ పరచగలిగినప్పుడే అది సాధ్యపడుతుంది.

అతిక్లిష్టమైన పోరాటం

ఇందుమతీ కేల్కర్

సమానత్వంకోసం సాగుతున్న అనేక పోరాటాలలో స్త్రీ పురుష సమానత్వం కోసం సాగుతున్న పోరాటం అతిక్లిష్టమైనది. అసమానతలను అంతం చేయాలన్న కోర్కె చాలామంది స్త్రీ పురుషులలో లేకపోవడమే యిది యింత క్లిష్టం కావడానికి ప్రధాన కారణం. ఇతర అసమానతల గురించి జరిగినంతగా దీనిని గురించి మీమాంస జరగకపోవడం రెండో కారణం అన్ని రంగాలలోనూ గూడా మాటలకూ చేతలకూ మధ్య చాలా అఖాతం వుంటున్నమాట నిజం. కాని స్త్రీ పురుష సమస్య విషయంలో యిది మరింత ఎక్కువ.

భారత చరిత్రలో తిరుగుబాటు కనుపించదు ఇక్కడి దాసిత్వం కేవలం భౌతికమైనదికాదు, మానసికమైనది గూడా. ప్రపంచమీద లెక్కించదగినంతమంది అగ్రవర్ణాల వారు కులవ్యవస్థ భగవత్ శాసనమని చెప్పి నూటికి 80 మందిని దాసులుగా మార్చారు కొందరి దాసిత్వం జన్మసిద్ధమని యీ సమాజం నమ్మిక. అలాంటి దాసులకు దాసులు, స్త్రీలు. అందువలన స్త్రీలు మరింత ఎక్కువగా దాసత్వాన్ని ప్రేమిస్తుంటారు. జైలునుండి బయటకు రావడానికి భయపడే ఖైదీలుంటారు. ఆ విధంగానే దాసత్వ విముక్తి అంటే ఎక్కువగా స్త్రీలే భయపడుతుంటారు. అందువలన స్త్రీ పురుష సమానత్వ సమస్య మరింత జటిలంగానూ, కఠినంగానూ తయారవుతోంది.

కుతర్కాలు :

స్త్రీ పురుష సమానత్వం ప్రస్తావన రాగానే యీ లింగభేదం అడ్డురాదు.

అంతరం ప్రకృతి సిద్ధమైనదికదా అనే వాదన వస్తుంది. సమానత్వమంటే శారీరక సమానత్వం కాదనీ, మానసిక సమానత్వమనీ యీ వాదించేవారికి తెలుసు. ప్రజా జీవితంలో సమానత్వం కావాలి; కాని లింగభేదం ఆధారంగా ఏవో అడ్డువాదనలు చేయడం. స్వప్రయోజనం కోసం అబద్ధాలు ఆడడం వంటిదే స్త్రీలు సున్నితమైనవారు, శీలవతులు. త్యాగమూర్తులు అని పొగుడుతూ వారిని నాలుగు గోడలమధ్య బంధించి వుంచడానికి కావలసిన తర్కాన్ని రూపొందిస్తారు. మహా గొప్పగా ఔదార్యం నటించి ప్రాథమిక పాఠశాల దాకానో. మాధ్యమిక పాఠశాల దాకానో చదివిస్తారు. వర్సింగుతోపాటు మరికొన్ని సివిల్ ఉద్యోగాలలో బిచ్చం వేస్తారు. ఇది ఘోరమైన అన్యాయం.

ఆధునిక యుగంలో పురాణాల మహత్తు క్రమంగా అంతరించిపోతోంది. ఆయుధ బలానికీ, శరీర బలానికీ ప్రాధాన్యత వుండనికాలం రాబోతోంది. ఇకముందు యుద్ధాలు జరుగరాదని [పెద్దయుద్ధాలు] రష్యా అమెరికాలు ఒప్పందానికి వచ్చాయి. తాము సృష్టించుకున్న వాటిపై వాటికి వ్యామోహం పెరిగింది. ఈ స్థితిలో మనోబలమే శక్తివంతమైనది కాబోతోంది. మనోబలం మంచివారికీ, చెడ్డవారికీ గూడా వుండవచ్చును. ముమ్ముందు ఆధిపత్యం మనోబలం అధికంగా వున్నవారికే లభిస్తుంది. వారికి కొత్త కొత్త కార్యక్షేత్రాలూ, నూతన ప్రపంచాలూ సృష్టి అవుతాయి. మనోబలం సాధించడానికి

ఈనాటి వరకూ గూడా కొద్దిమంది అగ్రకులాలవారు శారీరకమైన అశక్తత పేరిట స్త్రీలను తక్కువ శ్రేణిగా పరిగణించారు. నిజానికి ఈ అగ్రకులాల పెద్దలలో బహు సంఖ్యాకులు స్త్రీలకంటె గూడా శారీరకంగా (ముఖ్యంగా పల్లెపడుచులకంటె) బలహీనులే. శరీర బలహీనత కారణంగా స్త్రీని తక్కువ చేసేవారే శారీరకంగా తమకంటె శక్తివంతులైన హరిజన, గిరిజన, శూద్ర జాతులవారివి బుద్ధిబలం లేదంటూ చిన్నచూపు చూస్తారు. ఇవన్నీ మోసపూరితమైన కుతర్కాలు.

ఆధునిక వైజ్ఞానిక యుగంలో ప్రతిరంగంలోనూ స్త్రీలు పురుషులతో సమానంగా తమ ప్రతిభ, శక్తియుక్తులను ప్రదర్శిస్తూ వుండగా యింకా లింగ భేదాన్ని చూపి మానవ గుణదోషాలను లెక్కపెట్టడం పూర్తిగా విరర్థం, అన్యాయం. ప్రేమ, విశ్వాస పాత్రత, దాన్నత్యం, వంటి గుణాలనుగానీ; లేక ఈర్ష్య, బలహీనత, కొంగజపం, దగాకోరుతనం వంటి అవలక్షణాలనుగానీ ప్రత్యేకంగా స్త్రీలకు అంటగట్టడం సరికాదు. అదేవిధంగా శౌర్యం, ఆక్రమణశక్తి, ప్రతిభ, దాక్ష్యం వంటి సుగుణాలనుగానీ; క్రౌర్యం, దౌష్ట్యం, విశ్వాస ఘాతుకత్వం, స్వార్థం మొదలైన అవగుణాలను పురుషులకు అంటగట్టడం గూడా పూర్తిగా అన్యాయం. స్త్రీ పురుషులు కలసి తిరగవలసిన ఈనాటి సమాజంలో యిలాంటి పాతకాలపు బూజు భావాలకు స్థానంలేదు. పురుషులలోనూ స్త్రీలలోనూ గూడా యీ గుణాలు గలవారు వుంటూనే వుంటారు

తప్పుడు అలవాట్లు :

ఆర్థిక అసమానతలకు కారణాలు భౌతికమైనవి. అలాగే సాంఘిక అసమానతలకు కారణాలు మానసిక మైనవి. భౌతిక కారణాలను బద్దలుచేయడంకంటే గూడా మానసిక కారణాలను బద్దలుచేయడం కష్టం. తరతరాల మానసిక సంస్కారాలను రూపుమాపాలంటే మహోగ్ర మైన విప్లవం తప్పనిసరి. భౌతికమైన అసమానతలు స్పష్టంగా వ్యక్తమవుతూ వుంటాయి. కాని సాంఘిక అసమానతలు అస్పష్టంగా వుంటాయి. మానసికమైన అసమానతలను ప్రోత్సహించే చర్యలు అనేకసార్లు, అలవాటు ప్రకారంగా, మనం చేస్తూనేవుంటాము. మనం చేసే పనులను గురించి మనం మెనసుపెట్టి ఆలోచించని కారణంగా యిలా జరుగుతూ వుంటాయి.

స్త్రీలను అక్రమ సంబంధాల ఆరోపణతో వుద్యోగాల నుండి తొలగించడం తేలిక. ఎందువల్లనంటే ఆమె గర్భవతి అవుతుంది, సంతానవతి అవుతుంది. అందుచేత ఆమె "వ్యభిచారం" బయటపడడం తేలిక. మగవాడి పనులకు రుజువులేమి వుండవుగదా? ఆడదాని "శీలం" చెడిందంటారు. కాని అందుకు ఎవరో ఒక మగవాడు గూడా "శీలం" పోగొట్టుకుని వుండాలిగదా? కాని సమాజానికి కావాల్సింది స్త్రీ శీలం మాత్రమే. ఏ యితర ఆయుధం అవసరం లేకుండానే కేవలం మాటలతో స్త్రీని హత్య చేయడానికి "శీలం" ఒక తేలిక మార్గంగా తయారయింది.

సావిత్రి వ్రతం పేరిట స్త్రీలు వటవృక్షానికి పూజలు చేసి ఏడు జన్మలదాకా యీ మొగుడే దొరకాలని ప్రార్థిస్తూ వుంటారు. ఈ వ్రతాలు ఏటా చేస్తూవుంటారు. బుద్ధిహీనతకూ, మూర్ఖత్వానికీ, మూఢనమ్మకాలకూ యీ వ్రతం ఒక గొప్ప ఉదాహరణ అసలు పునర్జన్మను విశ్వసించడమే హేతువాదానికి విరుద్ధం. కాగా ఏడు జన్మలదాకా యీ ఆడజన్మనే కోరుకోవడం ఎంత బుద్ధిహీనత? కావాలని ఏ స్త్రీ అయినా అలా కోరుకుంటుందా? అసలు స్త్రీ గానీ – పురుషుడుగాని ఎవరైనా యీ భర్త, లేక యీ భార్య ఏడుజన్మలదాకా గూడా కావాలని కోరుకోగలరా?

రజస్వల అయితే వేరుగా కూచోబెట్టే దురాచారం ఒకటుంది. ఇది చాలా అశాస్త్రీయమైన అన్యాయం. పదమూడు పదునాలుగు ఏండ్లప్రాయం వచ్చిన బాలికల మనస్సులమీద యీ ఆచారం చాలా చెడ్డ పరిణామాలను కలుగజేస్తుంది. ఈ ఆచారం వలన స్త్రీకి మూడు రోజులు విశ్రాంతి దొరుకుతుందిగదా అంటారు. ఇదితప్పు. నిజా

వికి ఆ మూడురోజులూ స్త్రీ వుండే పరిస్థితిని చూసి పూర్తి విశ్రాంతి యివ్వవలసిందే. కాని వేరుగా కూర్చో బెట్టి అ కిఛారం వేస్తారు. దీనికి కుతర్కాలు అడ్డుపెట్టు కుంటారు.

మనదేశంలో "గౌరవ ప్రతిష్టలు" గల కుటుంబాల వారు [ట్వీజులూ, భూద్రులు గూడా] ఒక మాటను గర్వంగా చెప్పుకోవడం వింటూవుంటాం. "మా యింటి ఆడవాళ్ళు నలుగురి భుజాలమీదుగా [పెళ్ళి పల్లకిలో] ఇంట్లోకి ప్రవేశిస్తే మళ్ళీ నలుగురి భుజాలమీదుగానే [పాడె] బయటకు పోతారు" అని పీట చెప్పుకుంటారు. స్త్రీని పూర్తిగా అవమానించేమాట యిది. కని. దీనిని గర్వంగా చెప్పుకునే పరిస్థితి యింకా వున్నదంటే, శరీ రాలు 20వ శతాబ్ది వుత్తరార్ధంలోవున్నా మనస్సులు మాత్రం పదో శతాబ్దంలో వున్నాయన్నమాట. ఈనాటికీ పల్లెలలో చాలమంది స్త్రీలు "కొట్టకపోతే వాడు మొగు డెట్లాగే!" అంటారు. పట్టణాలలో విద్యావతులైన స్త్రీనేమో మాటలతో మానసికంగా హింసిస్తూ వుండడం నిత్యకృత్యమే. ఎప్పుడైనా కోపం వచ్చే అధికారం మగవాడిదే. "నా యింట్లోనించీ వెళ్ళిపో" అనగలిగేది పురుషుడే. యీ రంగంలో పోరాటం చాలా కఠినమైనది. మిగిలిన అన్నిరంగాల అసమానతలనూ మించేతగా పెంచే అసమానత యిది.

స్త్రీ పురుష సమానత్వంకోసం జరిగే పోరాటం ప్రధానంగా భావాలకు సంబంధించినది. అందువలన యీ పోరాటం ప్రధానంగా తర్కం ద్వారా జరగాల్సి వుంటుంది. హరిజనులూ, గిరిజనులూ తదితర దళిత వర్గాలవారు వేరు వేరు కుల సంఘాల ద్వారా రాజకీయ రంగంలో ప్రాబల్యం కొరకు తంటాలు పడుతున్నారు. ఇది సరికాదు. నిజానికి దళితులందరూ తమ తమ విశ్వా సాల ననుసరించి ఆయా పార్టీలలో చేరి పనిచెయ్యాలి. రాజకీయ రంగంలో స్త్రీలు బహు స్వల్ప సంఖ్యలో వున్నారు. వారిలో మిగతా దళితులలోవలె వర్గదృష్టిలేదనే మాట నిజం. ఇలా వర్గదృష్టి లేకుండా పోవడాన్ని పురు షులు ప్రోత్సహించి వుండవచ్చును. అయినా యిది మాత్రం మండపనే. రాజకీయ రంగంలోనూ, ప్రజా రంగంలోనూ గూడా దళిత వర్గాల వారికి వేరుగా కొంత రుచి చూపిస్తూ తమ నాయకత్వాన్ని మరింత పెంచుకోవ డానికి ఉన్నత కులాలవారు ప్రయత్నిస్తూ వచ్చారు. ఈ వలయాన్ని ఛేదించడానికి మొదటి ప్రయత్నం చేసిన వాడు డా॥ రామ్‌మనోహర్‌లోహియా. ఉన్నత కులాల వారు ఎరువుగా మారి దళితవర్గాల స్థాయి పెరగడానికి తోడ్పడాలని ఆయన చెప్పారు. ఆచరణలో ఉన్నత కులాలవారికి యీ పని పంక్తి భోజనాలకన్నా, వర్ణాంతర వివాహాలకన్నా గూడా కష్టమైంది. ఈ పని చెయ్యాలంటే అహంకారం చంపుకోవాలి, ఆత్మార్పణకు సిద్ధపడాలి. సమభావన, ప్రేమపూరితమైన కర్తవ్యభావన అవసరం. కాని సరిగ్గా యీ రకం భావాలే ఉన్నత కులాలవారి స్వభావానికి విరుద్ధం స్త్రీల విషయంలో ఆచరించవలసి వస్తే యీ భావాలు మరీ కష్టం. భార్య ఉపదేశం వలన సన్యాసం స్వీకరించిన తులసీదాసు సన్యాసి అయిన పిదప స్త్రీలను చాలా హీనంగా వర్ణించాడు. దళిత వర్గాలన్నిటి పట్లా గూడా ఉన్నత వర్గాల కృతఘ్నత ప్రసిద్ధమే కాని స్త్రీలపట్ల అది మరీ దారుణంగా మించిపోంది సమతా పతా కాన్ని చేత ధరించి సమతావాదులుగా గుర్తించబడుతున్న వారి ప్రవర్తన గూడా చాలా విరాశను కలిగించేదిగా వుంటోంది. వారి యిళ్ళలో స్త్రీలపట్లగానీ, వారితో కలసి వుద్యమాలలో పనిచేసే మహిళా కార్యకర్తల విష యంలోగానీ వీరి ప్రవర్తన గూడా ఏమంత మేలుగాలేదు. దీని ఫలితంగా స్త్రీలు ముందుకువచ్చి పనిచేయడం కష్ట సాధ్య మవుతోంది.

సాంఘిక అసమానతకు ముఖ్యంగా స్త్రీలే కారణం. సాంఘిక విప్లవం రావాలంటే ముందు స్త్రీలు మారాలి. పురుషుడు స్త్రీ చాటునదాగి భ్రష్టరాజకీయ చదరంగాలు ఆడుతున్నాడు. జుట్టు, జందెం మొదలు సత్యనారాయణ వ్రతాల వరకూ అన్నీ "ఆడవాళ్ళ బలవంతం" అనే సాకుమాటున సాగిస్తున్నారు. రాజకీయాలలో పనిచేసే

స్త్రీలు దీనిమీద తిరుగుబాటు చెయ్యాలి. ఉద్యమాల సమయంలో కష్టపడి పనిచేసి, ఎన్నికల తరుణంలో శ్రమపడి ప్రచారంచేసి, చివరికి ప్రధాన నిర్ణయాల వద్దకు వచ్చేసరికి పార్టీలలోని మహిళా కార్యకర్తలకు జోక్యం లేకుండాపోవడం చాలా అన్యాయం. సిద్ధాంతాలు రూపొందించడంలోనూ, ఆర్గనైజేషన్‌లోనూ వీరికి భాగస్వామ్యం వుండాలి. ఈ విషయంలో స్త్రీలు పైఖరిలోనే మార్పు రావాలి. వారు దీనిని వ్యతిరేకించుకోకపోవడం తప్పు.

ఏడున్నర వందల సంవత్సరాల క్రితం ఢిల్లీ సింహాసనంమీద ఒక స్త్రీ కూర్చుంది. ఆమె పరదా తొలగించింది. నల్లటి సీగ్రోను అధికారిగా నియమించింది. హిందూ-ముస్లిం విచక్షణ లేకుండా అధికారాన్ని పంచింది. పురుషవేషంలో సామాన్య ప్రజలతో కలసి తిరుగుతూ వుండేది. స్త్రీపురుష సమానత్వం విషయంలో ఒక నూతన విప్లవధారను ఆమె ప్రవహింప జేసింది. ఆమె పేరు రజియాసుల్తానా. ఉన్నత కులీనులైన ముస్లిములు ఆమెను హత్య చేశారు. కాని అదే ఢిల్లీ పీఠంమీద ఆధునికులైన శ్రీమతి ఇందిరాగాంధి అలా చేయలేదు. స్త్రీ పురుషుల సమానత్వం విషయంలో ఈమె తాను పురుషునికన్నా ఎక్కువ అభద్రతా భావగలవని రుజువు చేసింది. పురుషునికన్నా అధికంగా మిత్రద్రోహం చేయగలవని, తెలివిగా వ్యవహరాలు చేయగలవనీ, మగవాళ్ళ రాజ్యంలోకన్నా పెద్దయెత్తున నిరాయుధులైన ప్రజలమీద కాల్పులు జరిపించగలవనీ ఈమె రుజువుచేసింది. కాంగ్రెసు పాలనలో అవినీతి, లంచగొండితనాలకు నాంది పలికిన అనేక రూపాలు చూశాంగాని, శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో, మనిషిని మరింత పతనం చేయగల మానసిక అపనీతిని ప్రారంభించిన నూతన ప్రవాహధారవల్ల రాజకీయ రంగం అంతా తుళ్ళిపోయింది.

రాయబారుల భార్యలు అందంగా వుండాలంటూ వుంటారు. ఉదారవాదులుగా ప్రసిద్ధులైన పెద్దలు గూడా "ఆడవాళ్ళతో మాటలు పడను" అంటూవుంటారు. యూరోపియన్ నాగరికతను గ్రుడ్డిగా అనుకరిస్తూ స్త్రీలను అందలం ఎక్కిస్తున్నట్లు నటిస్తూ వుంటారు. సెగలూ, చీదలూ పంచిపెట్టి స్త్రీను సంతోషపెట్టే ప్రయత్నం జరుగుతూ వుంటుంది. ఇవన్నీ ప్రశ్నలే.


యీ పరిస్థితులలో స్త్రీ పురుష సమానత్వంకోసం పనిచేసే కార్యకర్తలు తమదారిని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఇది మానసిక పరివర్తనకు సంబంధించిన కార్యక్రమం. ఏకాగ్రత, సంఘర్షణకు సిద్ధపడే కార్యదీక్ష ఎంతైనా అవసరం. ఈ పోరాట రంగంలోనికి వచ్చే సైనికులు అధికార కాంక్షనూ, స్వార్థాన్ని, లోభాన్ని, చౌకగా ప్రజాదరణ సంపాదించుకోవాలనే మనస్తత్వాన్ని వదులుకోవాలి. యివన్నీ యీ సైనికులకు తోడ్పడేవి కాదు, పైగా శాపాలుగా పరిణమిస్తాయి. ఇది అమృత పాత్రం కాదు— హాలాహలాన్ని భరించవడమే.

[జన్ మాసపత్రికలో
ఇందుమతీకేల్కర్ వ్యాసం]

"అతి ముఖ్యమైన సైనిక, రాజకీయ, విద్యావకాశాలు భారతదేశంలో అత్యధికులకు లేనేలేవు. ఈ వ్యవస్థ ఫలితంగా హిందూ సమాజంలో కొందరు వీర్యవ్యులుగను, కొందరు తిన్న హాయులుగనూ, మరికొందరు నిష్ప్రయోజకులుగనూ తయారైనారు...."

—డా॥ అంబేద్కర్

తక్షణ సమస్యలు



మధు విమాయే

పాశ్చాత్య దేశములతో పోల్చి చూచి నప్పుడు మన దేశంలోని ముస్లిం, హిందూ స్త్రీల స్థితి నిస్సందేహంగా దయనీయమైనదిగావుంది. వున్నతమైన కుటుంబాలకు చెందిన కొద్ది మందిమినహా మిగతా అసంఖ్యాక సామాన్యమైన స్త్రీలు కేవలం జంతుప్రాయమైన జీవనం గడుపు తున్నారనేది స్పష్టం. పరజాపద్ధతివారిని అణచిపెట్టటానికి వుపయోగ పడుతున్నది. శాస్త్రాలు ఎన్ని సిద్ధాంతాలను చెప్పినా స్త్రీల పరిస్థితి మాత్రం ఇదే. దేశంలో అత్యధిక భాగంలో వారు అర్ధాకలితో వున్నారు. ప్రతి పౌరుడికి అందుబాటులో వుండవలసిన హక్కు విద్య అది వీరికి లేదు.

హిందూ స్త్రీల పరిస్థితిని మెరుగు పరచాలని కొన్ని సాంఘిక సంస్కరణలు జరిగాయి' రాజ్యాంగరీత్యా, స్త్రీ, పురుష భేదాలు నిషేధించబడ్డాయి అలాగే. ఒకేరకమైన పనికి ఒకే రీతం రాజ్యాంగంలో నిర్దేసించ బడింది. కాని యదార్థానికి వ్యవసాయ కూలీలు గానీ కట్టడంపనివారుగాని పని చేస్తున్న స్త్రీల కూలి పురుషులకన్నా చాలా తక్కువ చాలా ఆఫీసుల్లోను, పరిశ్రమలలోను స్త్రీల పట్ల వివక్షత సాగుతూనేవుంది ముఖ్యంగా వివాహిత స్త్రీల విషయంలో ఇది వుంది. రాజ్యాంగ విరుద్ధమైననప్పటికి ఈ వ్యత్యాసాలు కొనసాగు తూనే వున్నాయి.

కేరళ ప్రాంతం మినహాయిస్తే విద్య విషయంలో స్త్రీ వెనుక బడేవుంది. ముఖ్యంగా బిహార్‌లోను ఇంకొన్ని ప్రాంతాల్లోనూ విద్యావంతులైన స్త్రీల సంఖ్య చాలా తక్కువ శాతంలో వున్నది. ఈ ప్రదేశాలు జనసాంద్రం తక్కువగాల ప్రాంతాలు అంటురోగాలు, వ్యాధులు ఎక్కువ పీడిస్తున్నది కూడా ఎక్కువగా వీరినే. వీరిఆహారంలో లోపం ఎక్కువగా వుండటం దీనికి ప్రధానమైన కారణం. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో పరిస్థితి యిందుకు భిన్నంగావుంది. అక్కడ పురుషులకన్న స్త్రీల ఆయుర్దాయ ప్రమాణం అధికంగా వుంటున్నది.

ఒకశతాబ్దం క్రితం మహాత్మా ఫూలే వంటి వారు బాలికల కొరకు పాఠశాలలు స్థాపించారు. కాని, ఆనాటి నుండి జరిగిన అభివృద్ధి మాత్రం ఏమంత ప్రోత్సాహ జనకంగా లేదు. 1901 లో 1, 46, 96, 030 మంది పురుషులు విద్యావంతులైవుండగా 99, 6, 341

మంది స్త్రీలు విద్యావంతులుగా వున్నారు. 1971 లో సుమారు 11 కోట్లమంది పురుషులూ, 5 కోట్లలోపు స్త్రీలూ విద్యావంతులు.

స్వాతంత్ర్యానంతరం అనేక మహిళా సంస్థలు నెలకొల్పబడ్డాయి ఆందోళనలు చేస్తున్నాయి. కాని ఎక్కువగాయివి మధ్యతరగతి ప్రజలకు చెందినవే. వీరిఆందోళనలు మధ్య తరగతి స్త్రీల సమస్యలకు సంబంధించినవిగానే వుంటున్నాయి గ్రామీణ మహిళల, లేదా పట్టణాలలోని పేటలలో వుండే పేదవారి సమస్యల గురించికాదు. వారిపై యీ సంస్థల ప్రభావం ఏమీలేదు, అసలు యీ సంస్థల వునికి తెలియడంలేదు. ఈ సంస్థలు నడుపుతున్న వారికి గ్రామాలలో స్త్రీల సమస్యల స్వరూపమే సరిగా తెలియదు. పల్లెటూరి స్త్రీలకు కావలసిన మరుగుదొడ్లు, పరిశుభ్రమైన నీరు, వంట చేసుకునేందుకు సరియైన చోటు, పొయ్యి, వంటచెరుకు మొదలైనవి లేవని చెప్పినప్పుడు యీ మహిళా సంస్థల మేధావులు ఆశ్చర్యపోవడం నేనుచూచాను ఈ సౌకర్యాలు లేవంటే వారు నమ్మరు కూడాను. ఈ సమస్యలు పరిష్కరించబడితే తప్ప ఈ తమ అభాగ్య సోదరీ మణులస్థితి మెరుగు కాదని వీరికి తెలియదు వారు యదార్థ జీవిత విషయాల నుండి అంత దూరంగా వెళుగా వుండి ఆలోచిస్తున్నారు

కనీసావసరాలు కరువైనవారికి చదువులను గురించిన ఆలోచన ఎలా స్ఫురిస్తుంది ? వెనుకబడిన రాష్ట్రాలలో గ్రామాలు చాలా భాగం బాలికలకు పాఠశాలలు లేనివే. మగపిల్లల బడులకు బాలికలను పంపడానికేమో పెద్దలు అంగీకరించరు. 14 ఏండ్లలోపు బాలబాలికలందరకూ విద్య ఉచితమూ నిర్బంధమూ అయివుండాలని రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తోంది. కాని పల్లెసీమలలో యిది యింకా ఒక కలలాగా మాత్రమే మిగిలివుంది.

మన శాసన సభలలోనో, పార్లమెంటులోనో యీ సాంఘిక సమస్యల గురించిన చర్చఏప్పుడో గాని రాదు ఈ సభలలో మహిళా సభ్యులు నామమాత్రగాం వుంటారు. మాట్లాడటమే తక్కువ. మాట్లాడినప్పుడుగూడా స్త్రీల సమస్యలపట్ల పేరు శ్రద్ధ చూపరు. పార్లమెంటులో ఒత్తిడి లేదుగనుక ప్రభుత్వంగూడా సాంఘిక న్యాయం యొక్క అవసరాన్ని తొందరనూ గుర్తించదు.

స్వాతంత్ర్య పోరాటకాలంలో గాంధీజీ మహిళలను వుద్యమాలలోనికి ఆహ్వానించి ప్రోత్సహించారు. శాంతియుత శాసనోల్లంఘన, నిర్మాణ కార్యక్రమాలూ స్త్రీలకు సహజంగా సరిపోయాయి. గాంధీజీ యొక్క యీ పోరాట విధానంవలన మహిళలలో యీనాడున్న అబలత్వం వారి కార్యక్రమాలకు అడ్డురాకుండా పోయింది, శాసనోల్లంఘన విధానమనేది నిరాయుధులకూ, శారీరికంగా శక్తిలేనివారికి అత్యుత్తమ పోరాట విధానం. రాజ్యాంగంలో సమాన హక్కులు కేవలం గాంధేయవారసత్వమే. ఓటుహక్కు అనేది స్వాతంత్ర్య పోరాటంలో వారు చేసిన త్యాగాలకు ప్రతిఫలంగా వారికి లభించింది.

పాశ్చాత్య దేశాల మహిళల వలే ఓటు హక్కుకోసం వేరుగా పోరాటం జరుపవలసిన అవసరం భారత నారీ లోకానికి లేకపోయింది.

అనేక పెద్దమొత్తాలతో కూడుకొనిఉన్న మన పంచవర్ష ప్రణాళికలు ప్రభుత్వ రంగాలపైన, యితర భారీ పథకాలపైనా కేంద్రీకరించబడి వున్నాయి. ఇది ఫలించడానికి చాలా కాలం పడుతుంది, పైగా వీటికోరకు చేసిన ఖర్చుకు, పడిన శ్రమకూ తగిన ఫలితాలు వుండవు. కాగా ప్రణాళికలు నిజానికి సామాన్యుల కోసరం రూపొందించ బడాలి. సామాన్య ప్రజల అవసరాలు, ముఖ్యంగా స్త్రీల అవసరాలు తీర్చడానికి యివి వుపయోగ పడాలి.


1. త్రాగడానికి మంచినీరు ఏర్పాటు చెయ్యాలి. ఇది బావులద్వారా గానీ పంపుల ద్వారాగాని జరగాలి. అందరూ కలసి వాడుకునే లాగా ఒకే ప్రదేశంలో యివి ఏర్పాటు చేయ బడితే ఇలం పేరిట వుండే సాంఘిక అసమానతల తొలగింపు సైపుగా ఒక చర్చగా గూడా యిది వుపయోగపడుతుంది. ఈనాడు అనేకచోట్ల స్త్రీలు మూడు నాలుగు మైళ్ళ నుండి నీరు తేవాల్సి వస్తున్నది. కొన్నిచోట్ల లోతు బావులనుండి నీరు తోడేసరికి స్త్రీలు అలసి పోతుంటారు. ఈ పరిస్థితి మారాలి.

2. గ్రామాలలో 10 పశువుల ఎరువుతో ఒక గోబర్ గ్యాస్ పొయ్యి ఏర్పాటు చేయ వచ్చును. ఈ పొయ్యిలో పొగరాదు కనుక పొగవలన వచ్చే అనేక బాధలనుండి స్త్రీలకు విముక్తి లభిస్తుంది. దీనిని ఆ సౌకర్యం పొందిన స్త్రీలు ఒక గొప్ప వరంగా భావిస్తున్నారు. ఈ పశువుల ఎరువు వంటచెరకుగానే గాక, పొలాలకు ఎరువుగా గూడా వుపయోగ పడుతుంది.

3. పల్లెలలో చాలా భాగం మరుగుదొడ్ల సౌకర్యం లేదు. ఈ విషయమై మహిళల బాధ చూచిన గాంధీజి వార్ధాతరహా మరుగుదొడ్ల ప్రయోగం చేశాడు. ఇవి అన్ని ట్లో నిర్బంధంగా ఏర్పాటు చెయ్యాలి ఈ సౌకర్యం లేనందువలన స్త్రీలు అనేక శారీరక వ్యాధులకు లోనవుతున్నారు.

ఈ ప్రాథమిక సంస్కరణ చర్యలకు చాలాధనం ఖర్చయ్యేమాట నిజమే. కాని యింత కాలంగా అనేక వ్యర్థపు ఖర్చులు చేసిన పథకాలకంటే యివి మంచి ఫలితాల నిచ్చే అత్యవసర చర్యలు.

మనోవిశ్లేషణ-లక్ష్యాలు



సంజీవదేవ

మనస్సు చాలా విచిత్రమైన శక్తికలది. ఒక్క మాటలో జీవితం అంటే ఏమిటని ప్రశ్నిస్తే దొరికే జవాబు మనస్సు అని. మనస్సు జీవంలోనుంచి ఉద్భవిస్తుంది. జీవం జడంలోనుంచి ఉద్భవిస్తుంది. మరి జడం దేనిలోనుంచి ఉద్భవిస్తుంది? జడం జడంనుంచే ఉద్భవిస్తుంది. జీవానికి జన్మనిచ్చే జడం అచేతనం కావటానికి వీలులేదు; అచేతనం చైతన్యాన్ని ఉద్భవింపచేయలేదు. జీవాన్ని ఉద్భవింపచేసేది నిర్జీవంగా వుండటానికి వీలు లేదు. కనుక జడంకూడ చేతనమే కాని అచేతనం కాదు. మనస్సు, తనకు జన్మనిచ్చిన ప్రాణాన్ని, ప్రాణానికి జన్మనిచ్చిన జడాన్నికూడ తనకు అనుకూలంగా నడప గలదు, వాటన్నిటిమీద అధికారం చేయగలదు. మనస్సు శరీరంలో నివసిస్తుంది. అందుకే శరీరంమీద మానసిక ప్రభావం ఎంతైనా పడుతుంది. అదేవిధంగా శారీరక ప్రభావంకూడ మనస్సుమీద ప్రసరిస్తుంది.

ఇటువంటి మనస్సుకు సంబంధించిన విజ్ఞానమే మనో విజ్ఞానం (Psychology) మనోవిజ్ఞానం శరీరానికీ, నరా లకూ, నరాలకూ మెదడుకూ వున్న సంబంధాన్ని తెలు పుతూ మానసిక వ్యాపారాలనూ, మనస్సు ననుసరించి వర్తించే జీవుల ప్రవర్తననూ, ఇంకా అనేకమైన కను పించునట్టి, కనుపించనట్టి స్థూల, సూక్ష్మసత్యాలనూ తెలుపుతుంది. భౌతిక విజ్ఞానంతో, రసాయన విజ్ఞానంతో, ఖగోళ విజ్ఞానంతో, ఇంకా యిటువంటి అనేక విజ్ఞా లతో పోల్చి చూస్తే మనో విజ్ఞానం వయసులో చాలా లేతది.

మనో విజ్ఞానం వేరు, మనో విశ్లేషణ వేరు. అంటే Psychology వేరు, Psychoanalysis వేరు. మనో విజ్ఞానం మనసుకు సంబంధించిన విజ్ఞానం మాత్రమే; మనో విశ్లేషణ జీవితంతో సంబంధం గల ఒక వైజ్ఞానిక విధానం. ఒక విధంగా చూస్తే మనోవిశ్లేషణ అనేది ఒక చికిత్సా విధానం. మానసిక వ్యాధులకు, మనస్సు ద్వారా కలిగే శారీరక వ్యాధులకు, మనోవిశ్లేషణ ఒక మహౌషధం. నిత్యజీవితంలో మనకు కారణం తెలియ కుండా ప్రత్యక్షమయే అనేక వెలుగునీడలను కనుగొన టానికి మనోవిశ్లేషణ ఒక శక్తివంతమైన సాధన.

మనోవిశ్లేషణ ప్రధానంగా స్త్రీలకు ఎక్కువ సంబంధించిన విషయం. అసలు మనోవిశ్లేషణ ఆవిర్భవించటానికి ఒక స్త్రీయే ప్రధాన కారణమైంది. 1887లో వియన్నా నివాసియైన ప్రఖ్యాత నరాల వైద్యుడు (Neurologit) డాక్టర్ జోసెఫ్ బ్రూయర్ దగ్గర నరాల జబ్బు (Neurosiss) తో బాధపడుతున్న ఒక యువతి చికిత్స పొందుతుండేది. కాని డాక్టర్ బ్రూయర్ తన శక్తినంతా ఉపయోగించి ఎన్ని చికిత్సలు చేస్తున్నప్పటికీ ఆ యువతిలో మంచిమార్పు ఏమీ వస్తున్నట్లు లేదు. ఒకనాడు ఆ యువతికి ఒక ఊహ తట్టింది, తన జీవితంలోని వెలుగునీడలను, ఇష్టాయిష్టాలను, ఆశానిరాశాలను, భేదాలను, మోదాలను, భావాలను, స్వభావాలను తన డాక్టర్‌కు తెలిపితే ఆయన తనకిచ్చే చికిత్సలో కొంత నూతన సదుపాయం కలగవచ్చునేమో అని. అంతటితో తన విషయాలన్నిటినీ ఆమె డాక్టర్ బ్రూయర్‌తో చెప్పి

వేసింది. ఆమె చెప్పేదంతా ఆయన శ్రద్ధగా ఆదరపూర్వకంగా విన్నాడు. ఆమె చెప్పుతూన్న సమయాన ఆయన గ్రహించాడు ఆమె తన విషయాలను సమగ్రంగా చెప్పకొన్నిటిని దాచిందని. అంతటితో ఆయన ఆమెను హిప్నటైజ్ చేసి ఆమె దాచిన విషయాలను కూడ చెప్పించుకొన్నాడు. ప్రతిరోజు ఆమె తన విషయాలను ఈ విధంగా వెల్లడించ సాగింది. విచిత్రం ఏమంటే నిత్యం చేస్తున్న ఈ విధానంవల్ల ఆమె ఆరోగ్యంలో కొన్ని మంచి లక్షణాలు వెలువడసాగినాయి. ఈ విధంగా ఆ డాక్టరుకు నరాల చికిత్సా విధానంలో తాను యిదివరలో ఎరగని ఒక నూతన సత్యాన్ని గ్రహించాడు. తన వృత్తిలో ఆయనకొక నూతన ఆశాకిరణం కనుపించింది.

ఆయన యీ నూతన ప్రయోగాన్ని తన యితర నరాల రోగులమీద కూడ చేసి సత్ఫలితాలను పొందేడు అభిలాషలు ఎక్కడో చేతన పొరలక్రింద అచేతనలో దాగివుండి అవి సఫలీకృతం కానందున మానసిక సంబంధమైనట్టి, శరీర సంబంధమైనట్టి అనేక వ్యాధులు తలలెత్తుతాయి. జీవితంలోని ఎన్నో రహస్యాలు బహిరంగం కావటానికి వీలులేక, లోపల చీకటిలో వూపిరాడక, పైకిరాలేక తాము బాధ అనుభవిస్తూ ఎందరినో బాధ పెడతాయి. ఆ గుప్త విషయాలు వ్యక్తమైతే రోగిలోని కొంత భారం తగ్గుతుంది, కొంత తేలిక చిక్కుతుంది, కొంత వ్యాధి నివారణ జరుగుతుంది.

ఈ విధమైన చికిత్సా విధానంవల్ల సుగుణాలు గోచరిస్తూండటంతో డాక్టర్ బ్రూయర్ ఉత్సాహం ఇనుమడించింది. రోగుల్లోని మనసుల అట్టడుగున దాగివున్న వాటిని బయటికి తీయటంలో చాలా ప్రతిభను ప్రదర్శించసాగేడు ఆయన. ఆయనవద్ద సిగ్మండ్ ఫ్రాయిడ్ అనే యువ వైద్యుడు తర్ఫీదు పొందుతున్నాడు. బ్రూయర్‌కు తీరికలేని వేళల్లో సిగ్మండ్ ఫ్రాయిడ్‌కు అప్పగించేవాడు యీ చికిత్సా విధానాన్ని. ఫ్రాయిడ్ యీ విధానంలో చాలా శ్రద్ధ కనపరుస్తూ తాను స్వయంగా కొన్ని నూతన రీతులను ప్రవేశపెట్టి వాటిలో సఫలత చెందసాగేడు గుప్త రహస్యాలను రోగులద్వారా తమ స్వంత మాటలలోనే వెల్లడించేట్లు చేయ ప్రారంభించాడు. పూర్వం యిటువంటి వాటికి హిప్నటిజం వాడేవాళ్ళు. కాని దాని ఫలితాలు శరీరంమీద చెడ్డగా కనుపించసాగేయి. సిగ్మండ్ ఫ్రాయిడ్ అందుకే ఒక నూతన విధానాన్ని కనుగొని అమలుజరుప ప్రారంభించాడు. దాన్నే ఫ్రీ అసోసియేషన్ విధానం అంటారు.

తన ప్రయోగాల ద్వారా ఫ్రాయిడ్ తేల్చిన మనో విశ్లేషణాత్మక సత్యం ఏమంటే, ప్రతివ్యక్తి జీవితంలోని కామప్రవృత్తి ప్రధానమైందనీ, అది సవ్యంగా సంతృప్తి చెందనందువల్ల తీరని కోరికల రూపంలో అచేతనలో దాగివుండి అవసరం దొరికినపుడల్లా సహజ చేతనలోకి ఆరోహించి మనుషుల్లో మానసిక వ్యాధులను కలుగ జేస్తున్నవనీ, యీ కామప్రవృత్తినే ఆయన "లిబిడో" అన్నాడు. యీ కామప్రవృత్తి వివిధ రూపాల్లో మాతృ ప్రేమగా, పితృప్రేమగా, సోదరప్రేమగా ప్రచ్ఛన్న దశలలో వ్యక్తమవుతూంటుందనీ; Oedipus Complex అనేపేర తల్లిమీద కొడుకుకూ, Electra Complex అనేపేర తండ్రిమీద కూతురుకూ కామవాంఛ కలుగుతాయనీ ఆయన నిర్ధారించాడు. యీ విధంగా ప్రచ్ఛన్న రూపంలో దాగివుండి సఫలంకాని కోరికలు జగత్తులోని చాలా మానసిక, శారీరక వ్యాధులకు మూలమనీ ఫ్రాయిడ్ తేల్చటం జరిగింది. తమ గుప్త అభిలాషలు తీరకపోయినా, తమలో అటువంటివి వున్నట్లు తెలుసు కొన్నాకూడ తమ బాధలు కొంతవరకు ఉపశమన మవుతాయని ఆయన అభిప్రాయం.

ఇక యిటువంటి మనోవిశ్లేషణ స్త్రీలతో ఎంతవరకు సంబద్ధమై వున్నది. దీని ప్రామాణ్యమే ఒక స్త్రీతో జరిగిందని ఇదివరకే తెలుసుకొన్నాం. పురుషుల్లో హిస్టీరియా వ్యాధి అసలు వుండదని అనటం సత్యంకాదు కాని అది అధికంగా స్త్రీలలోనే గోచరిస్తుంది. పురుషుల

నరాలకంటే స్త్రీల నరాలు సుకుమారమైనవి అనటంలో అసత్యంలేదు. మనసులో వారికి ఏమాత్రం ఆందోళన జనించినా అది వారి శరీరంమీద వెంటనే చూపుతుంది. వాడుక ఏమంటే పిల్లలు లేనివాళ్ళలో హిస్టీరియా ఎక్కువగా గోచరిస్తుందని. కాని పిల్లలున్న వాళ్ళలోకూడ గోచరించటం జరుగుతూంది. మనోవిశ్లేషణకు మించిన చికిత్స హిస్టీరియాకు లేదు. హిస్టీరియాకు ప్రధానకారణం స్త్రీలోని కామవాంఛ తీరటంలోని లోపం అని. ఈ తీరని కామవాంఛమూలంగా స్త్రీలలో హిస్టీరియాప్రవేశించి మనో వికారాలను జనింపచేసి వాటిద్వారా శరీరంలోని జీర్ణకోశం మీదా, దానిమూలంగా రక్తప్రసార విధానంలో చెడ్డ పరిణామాలను తెస్తుందని. ఇటువంటి వారి విషయంలో వారిలో అణగివున్న కోరికలు కొన్ని అయినా సఫలం కావటం అవసరం. ఇటువంటి వారి విషయంలో కామ సంతృప్తి మాత్రమే ప్రధానంకాదు; ఇంకా కొన్ని కుటుంబ చిక్కులు మొదలైన మానసికాందోళనలుకూడ కారణాలు. అటువంటి వారికి మానసికమైన దిగుళ్ళు చింతలు తొలగించటానికి ఉపయోగపడే విధంగా పరిసరాల మార్పులు, సంతోషాన్ని కలిగించే ప్రయాణాలు, దృశ్యాలు, స్నేహాలు, పుస్తకాలు, మొదలైన అనేక విధాలయినవి ఉపకరిస్తాయి. ఆంతరంగిక స్నేహితులు అవసరం తమ కష్టనిష్టూరాలు చెప్పుకోటానికి. తెలివి కల భర్తకనుక అయితే, అటువంటి స్నేహితుడుగా తానే ఆమెకు ఉపయోగపడవచ్చు.

జీవితంలో స్త్రీకీ పురుషుడికూకూడ సెక్సు చాలాప్రాధాన్యం కలది, అందులో సందేహంలేదు. అయితే ఇది స్త్రీలలో చాలా సౌకుమార్యాన్ని అనలంటిం వుంటుంది. కొందరు స్త్రీలు సెక్సు సంబంధాన్ని ప్రత్యక్షంగా అనుభవించటానికి శారీరికంగా మానసికంగా కూడ ఇష్టపడరు వారు కామం తీర్చుకోటంలో కంటే మానసికంగా ప్రేమించటంలో, ప్రేమించబడటంలో ఎక్కువ ఆనందం కనపరుస్తారు. తాము ప్రేమించిన వ్యక్తితో సెక్సు సంబంధం లేకుండా కేవలం ప్లేటానిక్ ప్రేమతోనే సంతృప్తిపడి ఆనందించే స్త్రీలు కూడ కొందరున్నారు. అయితే ఇటువంటివారు చాలా తక్కువమంది మాత్రమే వుంటారు. వీరి మనస్తత్వాన్ని అర్థం చేసుకోటం, వీరితో ప్రవర్తించటం చాలా కష్టంసాధ్యం. వీరు శరీరంలో నివసిస్తూకూడ ఎముకలకూ, రక్తానికీ, మాంసానికీ అంటనట్లు అతీతులుగా కేవలం మానసిక జీవులుగా ప్రేమిస్తారు. వీరు ఏ పురుషుని ప్రేమిస్తారో ఆ పురుషుని గాఢంగా ప్రేమిస్తారు. ఆ పురుషుడు కొంచెంసేపు కనుపించకపోతే విషాదిస్తారు; ఎడబాటును సహించలేరు. శారీరకంగా కామ సంతృప్తిని పొందే స్త్రీలలో యింత గాఢమైన మమత గోచరించదు. ఇందుకు ప్రధాన కారణం, వీరిలోని వాంఛ తీరుతుంటుంది. కాని ప్లేటానిక్ ప్రేమలో నిరంతరం జ్వలిస్తూన్న ప్రేమజ్వాల ఆరటం అనేది వుండదు కనుక అది తీరటం అనేది వుండదు. ఈ ప్లేటానిక్ ప్రేమారాధకులైన స్త్రీలు కూడ కేవలం పురుషుని స్పర్శించకుండా పురుషునిచేత స్పర్శించబడకుండా మడికట్టుకొని వుంటారనికాదు, ఆలింగన చుంబనాదులవంటి లలిత శృంగార చేష్టలకు యిష్టపడతారు. వీరిదొకరకం హిస్టీరియా; మనోవిశ్లేషణ ద్వారా వీరి ఈ వింత జీవితాన్ని అర్థం చేసుకొని వారిలోని అసహజత్వాన్ని తొలగించి, సెక్సును సహజంగా అనుభవించే స్త్రీలుగా మార్చవచ్చు.

కొందరు స్త్రీలు మరో విధమైన సెక్సు తత్వానికి చెందుతారు. ఒక వివాహిత యువతి వున్నది ఒక గ్రామంలో. తన భర్త తను పుట్టింటికి వచ్చినపుడు ఆయనతో శయనించటాని కిష్టపడదు తాను తన భర్త యింటికి పోయినప్పుడు కూడ ఆయనతో శయనించటాని కిష్టపడదు. అందుకని ఆమెకు భర్తమీద ప్రేమ లేదనికాని, సెక్సు జీవితంమీది ఇష్టంలేదనికాని చెపితే అది అసత్యమవుతుంది. తానూ తనభర్తా తమ ఉభయుల ఇళ్ళదగ్గరకాక మరొకచోటుకు వెళ్ళినప్పుడు ఆమె తన భర్తతో ఎంతో గాఢంగా, శారీరికంగా, మానసికంగా కూడ కామవాంఛను తీర్చుకోటం జరుగుతుంది. ఆ

మూడో తావున వారెంతో అనురాగం గల దంపతులుగా ప్రవర్తించటానికి ఆమె అత్యంత ఆసక్తిని చూపుతుంది. దీనికి మనోవిశ్లేషణ ద్వారా కారణాలు వ్యక్తమవుతాయి. ఆ వివాహిత యువతికి పుట్టింటకాని, అత్తవారింటకాని ఆదరంలేదు. పుట్టింట తనను తల్లి ద్వేషిస్తుంది, అత్త వారింట అత్త ద్వేషిస్తుంది. ఆ రెండిళ్ళలోకూడ ఆమెకు అనుకూలమైన ఆనందమయ వాతావరణంలేదు. వివాహమైన తరువాత మొదటిరాత్రి తన భర్త దగ్గరకు గదిలోకి వచ్చే సమయంలో తన తల్లిచేత చెడ్డమాట అనిపించుకొని, తన వివాహం మూలంగా కుటుంబం దెబ్బతిని నాశనమైందనే మొదలైన గాయంచేసే ద్వేష వాక్కులను విని, ఆత్మహత్య చేసుకోవాలనుకొని చేసుకోలేక, ఆ దుఃఖాన్నంతా మింగి భర్త దగ్గరకు గదిలోకి వచ్చింది. భర్త తనపట్ల చూపిన ప్రేమ అంతకుముందు ఆమెలో వున్న విషాదాన్ని తగ్గించజాలకపోయింది. ఆ స్థితిలో భర్త తనతో సెక్సు సంబంధాన్ని ఏర్పరచుకొనే ప్రయత్నం ఆమెకు ఎంతో భరించరాని అమానుష చర్యగా తట్టింది. సెక్సు చర్యమీద ఒక విధమైన ద్వేషం ఏర్పడింది. తరువాత ఆమెకు ప్రధమంగా తన అత్త వారింటకూడ యిదే సంకటం ఏర్పడింది. సరైన కట్నం తేలేదని అత్తపోరు ప్రారంభమైంది. దాంతో అత్తవారింట కూడ తన భర్తకు తాను అవకాశం యివ్వలేదు. అటు పుట్టిల్లూ, ఇటు అత్తవారిల్లూ కూడ ఆమెకు మండుతున్న శ్మశానాలుగా గోచరించాయి. కష్టమైన పరిస్థుల్లో ఇష్టాలు అయిష్టాలుగా మారతాయి. కొన్ని మాసాలైనా కూడ భర్తతో ఆమెకు సెక్సు సంబంధమే లేదు ఆ రెండు యిళ్ళలోకూడ. వాళ్ళ బంధువూ సుకు స్నేహితుడూ అయిన ఒక విద్యార్థి ద్వారా ఆ విషయం నా చెవుల వరకు తేబడింది నేనొక చిన్న సలహా యిచ్చాను. వారి ఉభయుల రెండు వూళ్ళూ కాని ఒక మూడవ ఊరులో ఒక ఖాళీ యింటిలో వారి ఉభయుల నివాసం ఏర్పాటు చేయమని. ఆ విధంగా అయిన తరువాత కొన్నాళ్ళకు ఆ యువతి గర్భవతి అయి భర్తతో సంతోషంగా కాపురం చేస్తున్నట్లు తెలిసింది.

ప్రేమించటం స్త్రీకు తెలిసినంత మధురంగా, గాఢంగా పురుషులకు తెలియదేమో. పురుషులకు ఎక్కువ తెలిసింది కామించటం. అసలు ప్రేమించటానికీ, కామించటానికీ భేదం ఏమైనా వున్నదా అని. ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రకారమైతే రెంటికీ భేదం లేదనే. కామించటానికీ మరో మృదువైన, మర్యాదయిన పదం ప్రేమించటమవి. ప్రేమించటం అనే ముసుగులో గుండా ప్రత్యక్షమయేది కామించటం అనే. సరే, మూలం ఒకటే అని మనం ఫ్రాయిడ్‌తో ఏకం అయినప్పటికీ, వ్యక్తం అయే విధానంలో దేనిదారి దానిదిగానే వుంటుంది. ఆ అర్థంలో ప్రేమ వేరు, కామం వేరు అవుతుంది. పురుషుడు ప్రధానంగా శారీరకజీవి, స్త్రీ మానసిక జీవి. కామానికి కూడ మనసు ప్రధానమైనప్పటికీ దాని చర్యమాత్రం శారీరకం. అందువల్ల ప్రధానం శారీరకజీవి అయిన పురుషునికి కామం ప్రధానం అనటంలో అసామంజస్యం ఏంలేదు. అదేవిధంగా ప్రేమ ప్రధానంగా మానసికం కనుక ప్రధానంగా మానసికజీవి అయిన స్త్రీకి ప్రేమ ప్రధానం అనటంలో కూడం బే సబబులేదు దీని అర్థం పురుషుడు ప్రేమ విహీనుడనీ, స్త్రీ కామరహిత అనీ కాదు. స్త్రీలకు ప్రేమ ప్రధానం అనటానికి స్త్రీలకు మాతృత్వం లభించే అర్హత వుండటమే కారణమని కొందరి అభిప్రాయం. స్త్రీలకు ఇతర్లను ప్రేమించటానికంటే ఇతర్లచేత ప్రేమించబడటంలోనే ఎక్కువ ఆనందం అని ఒక మనోవిశ్లేషణాత్మక సిద్ధాంతం. ఏది ఏమైనా, ఎంత స్త్రీ స్వాతంత్ర్యం పృద్ధి పొందిందని నమ్మినాకూడ నేటికి స్త్రీ తగినంత స్వేచ్ఛను పొందలేదు; ఇప్పటికీ చాలామంది స్త్రీలు, వసతి సదుపాయాలన్నీ వున్నాగూడ ఏదో సంకుచితంగా, మానసికంగా చిగజారి ఏదో అయోమయ స్థితిలో వుండటం గోచరిస్తూనే వుంది.

ఇటువంటి మానసిక దైన్యం నుంచి బయటపడటానికి

స్త్రీలకు మనోవిశ్లేషణ ఎంతగానో సహకరిస్తుంది. మనోవిశ్లేషణలోని ప్రధానాంశం మనసులోని మూడుభాగాలమ, అంటే చేతన (Conscious), అధోచేతన (Subconscious), అచేతన (Unconscious) గురించి తెలుసుకోటం. ఇతర్లమీద మనకు అకారణంగా ద్వేషం ఎందుకు కలగుతుంది, అకారణంగా ప్రేమ ఎందుకు కలగుతుంది మొదలైన వాటన్నిటినీ తెలుపుతుంది మనోవిశ్లేషణ. చేతనలో గోచరించేది మాత్రమే నిజంకాదు. ఏది చేతన గుర్తించదో దాన్ని గుర్తిస్తుంది అధోచేతన: ఏది అధోచేతన గుర్తించదో దాన్ని గుర్తిస్తుంది అచేతన పురుషుల్లోకంటే స్త్రీలలో అచేతన ఎక్కువగా పనిచేస్తుంది. అచేతనలో దాగివున్న విషయాలు స్త్రీల జీవితాల్లో చాలా ఎక్కువ వుంటాయి. అందుకే పురుషుడు చెల్లడించినంత సులభంగా స్త్రీ తన రహస్యాన్ని చెల్లడించదు. కాని ఇందులో ఒక విచిత్రం ఏమంటే తాను నమ్మినవారి ఎదట, తనకు ఆత్మీయులైనవారి ఎదుట స్త్రీ తన మనసును విప్పిచెప్పి చెప్పినంతగా పురుషుడు చెప్పడు. తన అధోచేతనలోని, తన అచేతనలోని రహస్యాన్ని తెలుసుకొంటే స్త్రీ తన శక్తిని, తన యుక్తిని, తన అనురక్తిని తాను తెలుసుకొన్నదవుతుంది. తెలుసుకొన్నందున తనలోని శక్తి పెరుగుతుంది, హైన్యభావం తరుగుతుంది చిన్నచిన్న ఆందోళనలకు, బాధలకూ లొంగిపోక ఈ సృష్టిలో తానూ ఒక మానవజీవినే అని తలెత్తుక తిరుగుతుంది అందువల్ల మనోవిశ్లేషణ స్త్రీ జీవితానికెంతో మహోషధి.

మనోవిశ్లేషణలో రెండు పదాలున్నాయి, Sadism, Masochism అని. యివి ప్రధానంగా సెక్సు విషయాల్లో ఒకరిని మరొకరు బాధించటంలో ఆనందం పొందటం, ఒకరిచేత మరొకరు బాధించబడటంలో ఆనందం పొందటం అని పురుషుడు Sadist అనీ, స్త్రీ Masochist అనే అభిప్రాయం వ్యాపించవుంది. ఇది పూర్తిగా కాకపోయినా కొంతవరకు యదార్థమని తడుతుంది. యిందుకు ప్రధాన కారణం స్త్రీలో కామవాంఛ సాధారణంగా తనంత తనకు కలగదు ఆ వాంఛ పురుషునివల్ల కాని జనించదు. పురుషులో స్త్రీ. స్పృహతో పని లేకుండానే కామవాంఛ జనిస్తుంది. అందుల్లా సెక్సు జీవితంలో పురుషుని ప్రధాన పాత్రగా, కర్మణ్య పాత్రగా ఎంచబడుతూ వస్తూంది. పురుషునికి కామవాంఛ జనించినప్పుడు స్త్రీకి యిష్టంవున్నా లేకపోయినా బలవంతంగానైనా ఆమెతో తన కామవాంఛ తీర్చుకోగలడు. కాని స్త్రీ శరీర నిర్మాణం ప్రకారం పురుషునకు ఇచ్ఛాచేనప్పుడు తన కామవాంఛను తీర్చుకోజాలదు. స్త్రీ పురుషుల లైంగిక నిర్మాణాలు విభిన్నమైనవి. అందుకే స్త్రీని పురుషుడు అనుభవించటంలో ఆనందం పొందితే పురుషునిచేత అనుభవించబడటంలో స్త్రీ ఆనందం పొందుతుందని. స్త్రీది Masochism, పురుషునిది Sadism అందుకనే. అయితే, నేటి స్త్రీలు చాలామంది ఈ తత్వాన్ని అంగీకరించరు. తాము కూడ అనుభవించాల్సిన వారమే కాని అనుభవించబడాల్సిన వారంకాదని. కాని మనోవిశ్లేషణ వీరి వాదానికి అనుకూలంగాలేదు.

మనోవిశ్లేషణలో అనేక విధాలైన భయాలనుగురించి చెప్పబడి వున్నది. వాటిలో సున్నితమైన భయాలు Agarophobia Clastrophobia అనేవి, మొదటిది దానికి చెందుతుంది. విశాలమైన బహిరంగ ప్రదేశాలను చూచి భయపడటం; రెండవదానికి చెందుతుంది మూసివున్న యిరుకు ప్రదేశాలను చూచి భయపడటం. మొదటిది ఎక్కువగా స్త్రీలలోను, రెండవది పురుషుల్లోను వుంటుందని. కారణం, ఎక్కువమంది స్త్రీలు నాలుగు గోడలమధ్య వుండటానికి అలవాటుపడివుండి విశాలమైన బహిరంగ స్థలాలను చూడటానికి అలవాటుపడి వుండనందువల్ల విశాలమైన బహిరంగ స్థలాలను చూడటంతో వారిలో ఏస్థిర్ణతను, విముక్త వాతావరణాన్ని భరించలేని ఒక భయం ఏర్పడుతుంది యిక ఎక్కువమంది పురుషులు బహిరంగ స్థలాలకు అలవాటుపడి వుంటారు కనుక వారు మూసి వుంచబడిన యిరుకు ప్రదేశాలను చూచి వూపిరాడ

నట్లు అనుభూతిచెంది జైలులో వున్నట్లు భయపడతారు. కాని మనోవిశ్లేషణ సహాయంతో యధార్థాన్ని తెలుసు కొని ఈ సహజాతమయ (Instinctive) భయాన్ని పోగొట్టుకోవచ్చు.

చాలామందికి తెలియదు నవయువకుల్లో వున్నట్లే నవ యువతుల్లో కూడ హస్తమైధున క్రియ అమల్లో వుంటుం దని. అయితే, యిది నవయువతుల్లో కంటే నవయువ కుల్లోనే విరివిగా వ్యాప్తి చెందివుంది. వ్యతిరేక సెక్సుతో కామ సంతృప్తిని పొందే అవకాశంలేక ఒక విధమైన లేత వయసులోనే హస్తమైధునం అభ్యాసం అవుతుంది స్త్రీ మర్మావయంలో పురుషుని మర్మావయపు సూక్ష్మ చిహ్నం ఒకటి ఇమిడి వుంటుంది. స్త్రీ కామశక్తి ఎక్కువ భాగం ఆ సూక్ష్మావయంలోనే శక్తిగతం అయి వుంటుంది. ఆ సూక్ష్మావయవానికి రాపిడి తగలటలలోనే స్త్రీకి ఆనందానుభూతి జనిస్తుంది. అందుచే అలవాటు పడిన బాలికలు, లేక నవయువతులు ఆ సుఖానికి బానిసలైపోయి ఆ అభ్యాసాన్ని మానలేరు వివాహం అయేంతవరకు. ఈ హస్తమైధునంవల్ల కీడేమిటంటే దీన్ని అమలుపరచ టంలో ఏ అడ్డంకూ వుండక, రెండో వ్యక్తిమీద ఆధార పడాల్సిన అవసరం లేనందున రోజులో అనేక పర్యా యాలు, బుద్ధిపుట్టినపుడల్లా చేయడం మొదలుపెడతారు. దాంతో శారీరకంగా చాలా బలహీనత, ఆకలిమాంద్యం, మానసికంగా నిరుత్సాహం, నీరసం మొదలైన దుర్లక్ష ణాలు ఏర్పడి జీవితం పతనోన్ముఖం అయి జీవితవా స్తవాన్ని ఎదుర్కోలేక తమ కల్పనా జగత్తులో వివ సిస్తారు వీరు. ఈ అలవాటు మొదటనుంచీ వివాహం చేసు కోవాలనే కోరిక కూడ క్రమేణ చచ్చిపోతుంది. సామా జిక జీవితానికి దూరమై వీరు కల్పనా సౌధాల్లోనే కాపురం చేస్తారు.

ఇటువంటి అభ్యాసం నుంచి బయటపడాలంటే ఎవరి హితోపదేశాలుకాని, ఏ సిటిబోధలుకాని, భయపెట్టుటలు కాని సహాయపడవు. ఇందుకు తగిన ఉపాయం మనో విశ్లేషణ మాత్రమే. ఈ హస్తమైధునం అభ్యాసం వున్న వ్యక్తికి తన అచేతనలో దాగివున్న మొదటి కారణం తెలిసేలా చేస్తే ఆ అభ్యాసం సులభంగా దూరమవుతుంది. అంటే ఆ వ్యక్తికి ప్రధమంలో ఈ అభ్యాసం ఎందు కైంది, ఏ యే ప్రలోభనాలవల్ల, ఏ యే ప్రోత్సాహం వల్ల, ఏ ఆకర్షణలకు లోనై తాను ప్రధమంగా ఈ పనికి పాల్పడటం జరిగిందో అది తన అచేతనలోని పొరల అడుగున దాగివుంటుంది. దాన్ని ఫ్రీ అసోసియేషన్ ద్వారా బయటికి రాబట్టవచ్చు. ఆ విధంగా ఆ గుప్త కారణం వ్యక్తమైనపుడు ఆ నవయువతి ఆ వినాశాత్మక అభ్యాసంనుంచి స్వేచ్ఛగా బయట పడుతుంది. ఇటువంటి రోగుల విషయంలో ఒక జాగ్రత్తపడాలి ఈ అభ్యాసం వల్ల జనించే కీడునంతా, దానివల్ల జరిగే విపత్తు లన్ని టినీ ఆ రోగులకు తెలియనీయరాదు. ఆ అభ్యాసంవల్ల పెద్దగా హాని ఏ జరగదు అని వారికి నచ్చచెపితేనే కాని వారికి జీవితంలో ఆశాకిరణాలు కనుపించవు. వారికి ఆశావాదాన్ని అందజేసి ప్రోత్సాహం ఇస్తేనే కాని వారిలో తిరిగి నవజీవనం తలెత్తదు.

కొందరు పురుషుల్లో సజాతీయకామం (Homo-sexuality) వున్నట్లే అరుదుగా స్త్రీలలోకూడ అది గోచ రిస్తుంది. ఇటువంటి వారికి పురుషులతో కామ సంబంధం వుండదనికాదు. అదీ వుంటుంది, ఇదీ వుంటుంది. అయితే, పురుష సంపర్కంలోకంటే స్త్రీలద్వారా లభించే శృంగార చేష్టలలోనే వీరికి ఎక్కువ ఆనందం లభి స్తుంది. పురుషులలోని సజాతీయకామంలో కామ సంతృప్తి కున్నంత అవకాశం స్త్రీల సజాతీయకామంలో వుండటానికి వీలులేదు, కారణం, పురుషులకున్న మర్మావయవం స్త్రీలకుండదు కనుక. కృత్రిమాలైన కొన్ని పనిముట్లను ఉపయోగించి పురుషులిచ్చే సంతృ ప్తినే స్త్రీలకూడ స్త్రీలకిస్తున్నారనే వదంతి కూడ లేకపో లేదు. ఈ సజాతీయ కామకలాపాలున్న స్త్రీల మనస్తత్వం ఒక విచిత్రంగా తయారవుతుంది: వీరు పురుషులను చూసి సిగ్గుపడేదానికంటే స్త్రీలను చూచే ఎక్కువ సిగ్గు

పడతారు. తమ సౌందర్యాన్ని అద్దంలో చూచుకొని తమను తామే ప్రేమించుకొంటున్నట్లు కనపడతారు. పురుషులను అదో విధమైన నిర్లక్ష్య దృష్టితో చూస్తారు. పిల్లలమీద కూడ పీరికంతగా ప్రేమవున్నట్లు కనుపించదు. జీవితంలోనే ఏదో స్వేచ్ఛతో పంచరిస్తున్నట్లు, ఎవరికీ లొంగివుండనట్లు కనుపిస్తారు.

మనోవిశ్లేషణ ఈ సజాతీయ కామాన్ని విశ్లేషించటంలో వ్యక్తుల బాల్యానికి తీసుకపోతుంది. కారణాల నిమిత్తం. స్త్రీల చిన్నతనంలో స్త్రీలచేత తమ మర్మావయవాలకు ఎక్కువ స్పర్శ తగులుతుండటం ఇందుకు ప్రధాన కారణం. ఆడపిల్లల దగ్గర కూచొనో, పడుకొనో మిగతా స్త్రీలు ఆ పిల్లల మర్మావయాలను చేతితో స్పర్శిస్తూ కదిలిస్తూ అభ్యాసం చేస్తే ఆ పిల్లల అచేతనలో ఒక ముద్ర పడిపోతుంది. ఈ అలవాట్లతో, ఈ అచేతనలోని ముద్రలతో పెరిగి పెద్దయేవరకు తమ కామవాంఛన స్త్రీలచేత తీర్పించుకోవాలనే ఆరాటం ఎక్కువవుతుంది. అంతటితో ముగురుతుంది సజాతీయ కామం.

మనోవిశ్లేషణ అంటే కేవలంఅచేతనలో దాగిన తీరని కోరికలను తెలుసుకోటం మాత్రమేకాదు, మానసిక వ్యాధులకు నివారణోపాయం మాత్రమేకాదు, నిత్య జీవితంలో అనేక చిన్నపనికీ, పెద్దపనికీ కూడ ఉపయోగపడే ఒక సాధనకూడ. కొన్ని చిన్న చిన్న విషయాలకు కారణాలను అర్థం చేసుకోనందున పెద్ద పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. చిన్నపిల్లల పోట్లాటలు పెద్దల పట్టుదలలోకి మారి హత్యల వరకు దారితీసిన ఉదాహరణలు కూడ లేకపోలేదు. జీవితంలో చాలా దుష్పరిమాణాలను సృష్టించేది కోపం అనబడే ఒక తీవ్రమైన మానసిక ఆవేశం. ఈ కోపం అనేది పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా వుంటుంది; అది వీరిలో త్వరలో జనించి త్వరలో అంతరిస్తుంది. కోపం అనేది ఒక గొప్ప ఆవేశం కనుక, అన్ని ఆవేశాల్లో హేతువాదం పనిచేయనట్లే కోపంలోకూడ అది పనిచేయదు. మనోవిశ్లేషణ ప్రకారం కోపానికి కారణం ఒక వ్యక్తిలోని అహంకు దెబ్బతగలటమే; తాను భావించినదానికి వ్యతిరేకత జరగటమే; తన ఆనందానికి భంగం కలగటమే. నిత్యం, కుటుంబ జీవితంలో స్త్రీకు ఎన్నెన్నో వ్యతిరేకతలను ఎదుర్కొవలసి ఎస్తుంటుంది. లేచింది మొదలు ఇంటిలో పనిచేసేవాళ్ళతో ప్రారంభించి భర్తతో, కొడుకులతో, కోడళ్ళతో సాయంత్రం వరకు గృహ యజమానురాలి కోపాన్ని కఠిన పదాల్లోనో, సగం కఠిన పదాల్లోనో, లేక అరుదుగా మృదుపదాల్లోనో వ్యక్తపరుస్తూండటం సామాన్య విషయం. కోపం అనేది ఇతర్ల మానసాలను నొప్పించటం మాత్రమే కాక స్వయంగా కోపం వచ్చిన వారికే హాని కలిగిస్తుంది. కోపం, భయం మొదలైన తీవ్రమైన ఆవేశాలు కలిగినప్పుడు మూత్రపిండాలకు పై భాగంలోవున్న అడ్రినల్ గ్లాండ్సులోను, కంఠభాగంలోని థైరాయిడ్ గ్లాండ్సులోను స్రావం అధికం అయి చెడు కలిగిస్తుంది శరీరానికి. అందుకే సాధ్యమైనంత వరకు కోపాన్ని తగ్గించుకోటానికి మనోవిశ్లేషణ ఎంతగానో ఉపయోగపడుతుంది. కోపాన్ని విశ్లేషించి దానికి కారణాన్ని తెలుసుకొంటే కోపావేశం తగ్గి తనకూ తన చుట్టూ వారికే క్షేమం కలుగుతుంది.

మనోవిశ్లేషణ స్త్రీలకు మరో విధంగా ఉపకరిస్తుంది. చాలామంది స్త్రీలు పనిలేనప్పుడు కూర్చొని జరిగిపోయిన విషయాలను జ్ఞాపకం చేసుకొంటూ, ఇంతవరలో చనిపోయిన తమ ఆప్తులను గుర్తు తెచ్చుకొని చింతించటం మొదలైనవి చేస్తుంటారు, ప్రత్యేకించి పల్లెల్లో. జరిగిపోయిన చేదు ల జ్ఞాపకాలు జరుగుతున్న చేదు ల అనుభూతికంటే, రానున్న చేదు ల నిరీక్షణకంటే చాలా తీవ్రతరంగా వుంటాయి అందుకే తకాలంలోకి ప్రవేశించరాదనేది. జ్ఞాపకశక్తి మంచిదేకాని దాని ద్వారా గడచిపోయిన వెలుగు సంఘటనలనుంచికాక చీకటి సంఘటనలను స్మరించటం ప్రారంభిస్తే జీవితమే చీకటి అవుతుంది.

అయితే, యిందులో ఒక తిరుగుడున్నది. కొందరి వర్తమాన జీవితం బాధామయంగాను. భూతకాలపు జీవితం సుఖమయంగా నూ వున్నపుడు బూతకాలపు స్వర్ణ స్మృతులను మనసుకు తెచ్చుకోటంలో కీడుకు బదులు మేలే కలుగుతుంది. వర్తమాన జీవితం వెలగుతోవ్యంది, బూతకాలపు జీవితం చీకటితో వున్నవారు తమ గతాన్ని స్మృతికి తెచ్చుకోటం హానికరం. ఏదైనా, వర్తమాన కాలానికి విలువ యిచ్చి వర్తమాన కాలాన్ని తమకు అనుకూలంగా మార్చుకోటానికి ప్రయత్నించాలి. ఆ విధంగా ఈదరనప్పుడు వర్తమానకాలానికి అనుకూలంగా తాము మారటానికి ప్రయత్నించాలి. యిటువంటి విషయాలను తెలుసుకొని ఆచరించటం కూడ ఆచరణాత్మక మనోవిశ్లేషణ (Applied Psychoanalysis) అవుతుంది.

స్త్రీలు ప్రధానంగా మానసిక జీవులైనందున స్త్రీల జీవితాల్లో జనించే మానసిక సమస్యలు అధికం. అందుకే స్త్రీలకు మనోవిశ్లేషణ ఎంతో అవసరం. ప్రతి వారి జీవితాల్లోను చీకటిరోజులు, వెన్నెలరోజులు వుంటూనే వుంటాయి. చీకటి రోజులను తగ్గించి వెన్నెల రోజులను పెంచటంలో మనోవిశ్లేషణ మహోజ్వలమైంది.

స్నేహలత

ఓల్గా


జీవితం
జీవితాన్ని ప్రేమించినపుడు
స్నేహలతలు చిగురిస్తాయి.

వ్యక్తి జీవితం
సంఘ జీవితాన్ని ద్వేషించినపుడు
స్నేహలతలు వాడిపోతాయి
మాడిపోతాయి.

కానీ స్నేహం వేళ్ళు లోతైనవి
జీవితపు కాండానికి
జీవాన్ని సరఫరాచేసి
లతలను చిగురింపజేస్తూనే వుంటాయి.

అపుడు -
లోకమంతా ఏకమయ్యేది
స్నేహలతల పందిరికిందకే.

ఆడది-అందలబొమ్మ



సురమౌళి

స్త్రీ-పురుష సమానత్వంకోసం ప్రపంచ వ్యాప్తంగా జరుగుచున్న పోరాటం సాంఘిక విప్లవంలో అంతర్భాగం. అన్ని సాంఘిక విప్లవాలవలెనే ఈ విప్లవసాధనకుకూడా మానసిక పరిణతి, మరో మాటలో భావ చైతన్యం ప్రధానమైనది. చట్టాలూ, నిర్బంధాలూ దీనికి పెద్దగా తోడ్పడవు.

సాంఘిక వ్యవస్థలో స్త్రీలకు పురుషులతో సమాన ప్రతిపత్తి సమాన గౌరవ ప్రతిష్ఠలు కలుగజేసే ఈ సమస్య మాబలకూ-రాతలకూ ఎంత ఇంపుగా, మనోజ్ఞంగా ఉన్నప్పటికీ ఆచరణలో అది జటిలమైంది అయినందువల్లనే మొదట అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ఒక సంవత్సరాన్ని మాత్రమే ప్రకటించిన ఐక్యరాజ్యసమితివారు ఇప్పుడొక దశాబ్దాన్ని ఈపేరుతో పిలువాలని సంకల్పించారు. ఈ దశాబ్దమంతా సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించు కోవడం, కొన్ని నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళలకు సమాన గౌరవ ప్రతిపత్తులు సంపాదించడానికి కృషిచేయడం-ప్రపంచ మానవజాతి కొనసాగించవలెనని ఐక్యరాజ్యసమితి ఆకాంక్షిస్తున్నది.

మానవ సమాజం ప్రధానంగా పురుషాధిక్య సమాజం అయినందువల్లనేమో, "స్త్రీ"ని తోటిమనిషిగా కాక వాడకపు వస్తువుగా పరిగణించడం అనేది తరతరాలుగా నస్తూవుండటం ఈ సమస్య జటిలత్వానికంతటికీ మూలమేమోనని నాకనిపిస్తూవుంది. మనదేశం మహిళల స్థితిగతుల పరిశీలనవరకే పరిమితం అవుతూ నా అభిప్రాయాలను వివరించడానికి ప్రయత్నిస్తాను.

"-నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి" అన్నారు మనువు పూర్వీకులు చిన్నతనంలో ఆడది తల్లితండ్రుల చెప్పుచేతల్లో ఉండాలి; యవ్వనంలో భర్త చెప్పుచేతల్లో ఉండాలి; వృద్ధాప్యంలో సంతానం చెప్పుచేతల్లో మెలగాలి. అంటేకాని ఆమె స్వయంగా చొరవ తీసుకొని ఏపనీ చేయకూడదు. ఈ అభిప్రాయం ఛాందసమైనదనీ, సనాతనమైనదనీ, కొట్టిపారేయడానికి వీలులేదు. మన చట్టాలూ శిక్షాస్మృతులూ ఈ అభిప్రాయానికి అండదండలను అందిస్తున్నాయి. ఈనాటి సమాజంలో "స్త్రీ" ఇష్టం అంటే-ఆమె వయస్సును బట్టి తల్లి

దండ్రుల ఇష్టమో, భర్త ఇష్టమో, అయివుంటుందే కాని ఆమె "స్వంత" ఇష్టం అయివుండదు.

భారత శిక్షాస్మృతి 375 వ విభాగం, క్రింద స్త్రీని బలాత్కరించి ఆమెతో సంభోగం పెట్టుకుంటే శిక్షనువిధించే విభాగం విభాగంలో 'రేప్,'అనే నేరాన్ని నిర్వచి చారు. దీనిని అనుసరించి ఎవరైనా వ్యక్తి, ఏ స్త్రీ తోనైనా ఆమెకు ఇష్టం లేకుండా (without her will) ఆమె ఆమోదం లేకుండా ఆమెతో సంభోగిస్తే అది నేరమౌతుంది. అయితే బాలికవయస్సు 16 సంవత్సరాలకంటే పు అయితే. ఆమె ఇష్టం ఉన్నప్పటికి కూడా-భర్తకు గానీ, పెళ్ళికాని పిల్ల అయితే తలిదండ్రులకుగాని ఇష్టంలేకపోతే అదినేరమే. కాని ఆ బాలికకు పెళ్లయి-15 సంవత్సరాల వయస్సు దాటితే, ఆమెకు ఇష్టం లేకపోయినా, భర్త అనబడేవాడు బలవంతంగా సంభోగిస్తే అది 'రేప్' కాదు

మిగతా దేశాలకంటే కూడా 'రేప్' నేరమే. ఇంగ్లండులో 'రేప్' కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తారు 'రేప్' అన్నమాటకు డిక్షనరీ అర్థం చూస్తే-ఆడదానికి ఇష్టంలేకుండా, బలవంతంగా ఆమెను మగవాడు సంభోగించడం. ఈ విషయంలో భర్తలకు మినహాయింపు ఇంగ్లాండు, అమెరికా దేశాలలోకూడా ఉన్నది. ఆదేశాలలో పెళ్ళిళ్లు 'ఆడవాళ్లే' స్వంత ఇష్టాల మీదే జరుగుతాయి. ఇష్టాన్ని తెలిపే వ్యక్తిగారాని ఆడవాళ్లకు పెళ్లిళ్లు జరగడం నిషేధం. పెళ్లికి ఇష్టపడటం అంటే కాబోయే భర్తతో సంభోగానికి ఇష్టపడటమేనని అందువల్ల ఒక్కసారి పడిన ఇష్టాన్ని-పెళ్లి తెగతెంపులు చేసుకునేవరకూ వెనక్కుతీసుకోరాదని ఆదేశాల న్యాయాధీశులు ఈ అంశాన్ని వివరించారు అయితే విడాకుల కేసు పెండింగులో ఉన్నప్పుడు. జుడిషల్ సపరేషన్ పొందిన సందర్భాలలో - మళ్లీపెళ్లి అవకపోయినాసరే, భర్తలు బలవంతం చేసినా ఆదేశాల్లో శిక్షార్హులే. అంతేకాదు, తాను ఏదన్నా అంటుకోగంతో ఉన్నానని తెలిసి-భర్తలయినాసరే భార్యతో ఆమెకు ఇష్టం లేకుండా సంభోగిస్తే అది నేరమే.

మనదేశంలో నూటికి 99 పెళ్లిళ్లు-బాలికలు ఇంకావ్యక్తవయస్సు పొందకుండానే-అంటే 18 సంవత్సరాలు రాకుండానే పెళ్లిళ్లవుతాయి. తలితండ్రులు తమకూతుళ్ళ పక్షాన పెళ్ళికి ఆమోదం తెలుపవచ్చు, ఈ పరిస్థితి ఎంత విచిత్రంగా తయారౌతుందో ఆచరణలో ఒక ఉదాహరణ ద్వారా వివరిస్తాను.

కుల నిర్మూలన సంఘం పక్షానమేం-ప్రేమించుకు పెళ్ళిచేసుకొనే యువతీ యువకులు-ఒక్కకులం వారు కాకపోయినా వారికి అండగా వుండి పెళ్ళిళ్లు జరిపిస్తున్నామని తెలిసి-ఒక పదిహేనేళ్ల యువతి తాను ప్రేమించిన వ్యక్తిని-అతని వయస్సు 21 ఏళ్ళుదాటి ఉన్నా యనే అనుకుందాం-పెళ్ళి చేసుకుంటానని ముందుకు వస్తుంది. ఉన్నతకులంలో ఆమె పుట్టివుండి-ఆమె ప్రేమించిన యువకుడు తక్కువకులం వాడైవుంటే-మాకు, ముఖ్యంగా నాబోటి కార్యకర్తకు చాలా ఉత్సాహం వస్తుంది. కాని ఏంచేయగలం ? పెళ్ళి జరిపిస్తే తలిదండ్రులు మా మీద, ఆ యువకునికి (వరుని) మీదా అబ్జక్షన్, రేప్ ఇత్యాది నేరాలతో క్రిమినల్ కేసు పెట్ట

వచ్చు, నచ్చ చెపితే వినే పరిస్థితులు అసలు ఉండవు ఇలాంటి సందర్భాల్లో , పద్దెనిమిదేళ్ల వయస్సు వచ్చేదాక ఓపికపట్టమనలసిందిగా సలహా చెప్పడం తప్ప మరేమీ చెయ్యలేం. అంటే మరో మూడేళ్ళ నిరీక్షణ. పరిస్థితులు సక్రమంగా ఉంటే నిరీక్షణకు ఆమె అంగీకరించ వచ్చుగాని, మరోమూడేళ్లలో ఆమెను బలవంతంగా ఆమె తలిదండ్రులు పెళ్ళి చేస్తే ? చట్టప్రకారం వారికాధికారం ఉన్నది. అలా బలవంతంగా ఆమె తలిదండ్రులు ఆ మె కు అటగట్టిన భర్తకు ఆయువతిని బలాత్కారం చేసి, చెరచే హక్కుకూడా ఉన్నది.

'మీ అమ్మా నాన్నల ఒత్తిడికి మన ప్రేమ బలైయింది-ఇకనేను ఆత్మహత్యో ఏదో చేసుకుంటాను-నన్నిహ మరచిపో' అని ప్రియుడు చేసిన కబురును పురస్కరించుకొని, ఇష్ట పూర్వకంగా శిల్లు ఎదలి, ప్రియున్ని 'చివరిసారి' అనుకొని కలియడానికి వెళ్తే-ఆ ప్రియున్ని, ఈ భర్తగారు 'రేప్' నేరంమోపి, కారాగారానికి పంపవచ్చు. మరొక విశేషం ఏమిటంటే ఈ నేరంలో ఆడదానికి శిక్షలేదు.

'ఇష్టమున్నా లేకపోయినా బాలిక వయస్సు 16 ఏళ్లలోపుగా వుంటే' అన్న నిబంధనను మన శిక్షాస్మృతిలో చేర్చారు. దీన్ని మూడుసార్లు సవరించారు, మొదట శిక్షాస్మృతిని ప్రవేశ పెట్టినప్పుడు ఈ నిబంధనలో వయఃపరిమితి పదిసంవత్సరాలుండేది ; 1891 లో దిన్ని 12 కు, 1925 లో 14 కు 1949 లో 16 కు పెంచారు. అలాగే భర్తకు మినహాయింపు ఉన్న విభాగంలో వయస్సును 10 నుండి 1925 లో 13 కు 1949 లో 15 కు పెంచారు.

శిక్షాస్మృతిలోని మరో నిబంధనను పరిశీలిద్దాం. ఇది 'అడల్టరీ' అనే నిబంధన. భారత శిక్షాస్మృతి 497వ విభాగం. యిలాంటిది మరేదేశంలోకూడా లేదు ఈ విభాగం క్రింద పెళ్ళయిన ఆడదానితో అతని భర్తకు యిష్టంలేకుండా సంభోగిస్తే - అది 'రేప్' క్రిందికి రాకపోయిన సందర్భాల్లో నేరం. నేరం జరిపే వ్యక్తి పరపురుషుడు. 'స్త్రీ' కాదు 'స్త్రీ'కి వ్యతిరేకంగా కాదీ నేరం, ఆమె భర్తకు వ్యతిరేకంగా. ఫిర్యాదు చేసేవాడు భర్త స్త్రీకి యిష్టమే— పురుషుడికి యిష్టమే, యిద్దరూ సంభోగించుకున్నారు. ఆ స్త్రీ భర్తకు యిష్టంలేకపోతే వీరిద్దరి సంభోగం చట్టప్రకారం శిక్షార్హం. అంటే పెళ్ళయిన ఆడది భర్తగారి ఆస్తి. అంతకన్నా మించి మరేమీకాదు; ఆమె యిష్టాయిష్టాలతో నిమిత్తం లేదు. ఆమె రుచులతో అభిరుచులతో పనిలేదు సంఘం, చట్టం, ఆచారాలూ అన్నీకూడా ఆమెను అలా సర్వాంగాలూ బంధించి "భర్త"గారి సొత్తుగా మారుస్తాయి.

"ప్రాస్టిట్యూషన్" అన్నా, అడల్టరీ అన్నా ఒక్కటికాదన్న సంగతిని యిక్కడ గుర్తించుకోవడం అవసరం. అలవాటుగా, "వృత్తి"గా వ్యభిచరించడం ప్రాస్టిట్యూషన్. భర్తకాని తన కిష్టమైన మరో పురుషునితో సంభోగించడం అడల్టరీ - యిందులోనూ నేరస్తురాలు చట్టప్రకారం స్త్రీ కాదు; పురుషుడు.

ఇంగ్లాండులో యిలాంటి చట్టంలేదు. అమెరికాలో చర్చీలు - మతగురువులు శిక్షించదగు నేరాల్లో వున్నదేకాని ప్రభుత్వం శిక్షించదగు నేరాల్లో యిదిలేదు. చైనాలో పూర్వం యిది

నేరంగా వుండేది. అయితే శిక్షాస్మృల్లో స్త్రీ కూడా వుండేది. యిప్పుడు కమ్యూన్ల జీవితంలో పరిస్థితి ఏమిటో తెలుసుకునే అవకాశం దొరకలేదు.

పెళ్ళిళ్ళలో వున్న కొన్ని ఆచారాలనూ, బహుళ ప్రాచుర్యంలో వున్న మరికొన్ని సామెతలను కూడా పరిశీలిస్తే మనదేశంలో స్త్రీ - భర్తకు "ఆడుకునే అందాలబొమ్మ" తప్ప మరేమీ కాదని ఆమెను ఒక "వస్తువు"గా తప్ప మనిషిగా మన సమాజం భావించడంలేదనీ స్పష్టం అవుతుంది.

భారతదేశంలో ఆచారం ప్రకారం జరిగే పెళ్ళిళ్ళలో వరుడు చేతికి ఒక ఆయుధం యిస్తారు. కొందరు "అడకత్తెర" పట్టుకుంటారు. కొందరు విచ్చుకత్తే పట్టుకొని గుర్రంమీద స్వారీచేస్తూ ఊరేగుతారు. అది విచ్చుకత్తి అయినా చిన్న అడకత్తెర - మొండిదే కావచ్చు. అయినా పెళ్ళాడటం అనేది విజయం సాధించినట్లనడానికి సంకేతమే. అంతవరకు తలిదండ్రుల "ఆస్తి"గా వున్న ఆ "అందాలబొమ్మ"ను తాను గెలుచుకొని స్వాధీనపరచుకొన్నట్లు. ఒకొక్క కులంలో, ఒకొక్క వంశంలో ఈ ఆచారం ఒకొక్క తీరుగా వున్నప్పటికీ - అన్నింటి సారాంశం వరుడు విజేత కావడానికి సంకేతాలే. ఒక్క హిందువుల్లోనేకాదు; మనదేశం ముస్లిముల్లో కూడా ఈ ఆచారం వుండటం విశేషం.

కాళిదాసు శ్లోకం "అనాఘ్రాతం పుష్పం" అన్న దానికి కూడా ఆలోచిస్తే తేలే అర్థం, "ఆడది అందాలబొమ్మ" అనే ఆ బొమ్మను యిదివరకెవరూ తాకకపోవడం దాని విశిష్టత. "అక్షతయోని" అన్నభావం మన సమాజంలో ఎంత బాగా నాటుకొనిపోయిందంటే - మహా మహా సంస్కర్తల మనస్సులూ కూడా, బలహీనతలు ఆవరించిన క్షణాలలో తమ భార్య "యోని" పెళ్ళికాకముందు గానీకాక - "క్షతమైందన్న" అనుమానం వేస్తే కుమిలిపోవడం సహజమైపోయింది. దానినుంచే వచ్చింది "ఎరోలిపూలు" అన్నమాట, వాసన చూసిన పూలు పూజకు పనికిరావన్నమాట.

స్త్రీ యోని పవిత్రతకు - అక్షతత్వానికి మనం యిస్తున్న ప్రాధాన్యత చివరికి నాగరక సమాజానికి సిగ్గుచేటుగా, అనారోగ్యాన్ని పెంచేదిగా పరిణమించింది.

కులీనుల కుటుంబాల్లో, మొదటిరాత్రినాటి తెల్లనారుఝామున, నవదంపతులు అలసి సొలసి నిద్రలో మునిగి తేలుతుండగా, యింటి ముసలమ్మలు దొంగచాటుగా గదిలో ప్రవేశించి, రక్తం మరకలున్న గుడ్డపేలికలకోసం గాలిస్తూవుంటారు. రక్తంమరకవున్న గుడ్డపేలిక దొరికితే ఆ ముసలమ్మ సంతోషం పట్టరానంత. కొత్తకోడలికి ఆ యింట్లో లభించే గౌరవం అపారం. అది దొరకకపోతే - ఆ పిల్లపట్ల అత్తగారింట్లో వ్యవహారం నరకతుల్యం. మొదటిరాత్రి రక్తం రావడం రోగలక్షణం కూడా కావచ్చునని వీరికి తెలియదు. సెక్సు శాస్త్రజ్ఞులు చెప్పినా నమ్మరు పైగా సగర్వంగా చెప్పుకుంటారు - ముసలమ్మలంతా చేరి - నా మొదటిరాత్రి మా అత్తగారికి పడక పడక యీ రక్తమయమై కనిపించిందని.

ఇటి పెద్దలు సగర్వంగా చెప్పుకునే మరో సామెత "మాయింటి కోడళ్ళు నలుగురి భుజాలమీదుగా యింట్లో అడుగుపెడితే (అంటే పెళ్ళి పల్లకిలో) మళ్ళీ నలుగురి భుజాల మీదుగా గడపదాటాల్సిందే (అంటే చావుపాడె) నని.

మహాభారతంలో శ్లోకం అని మరొకటి ప్రచారంలో వున్నది. నిజంగా వ్యాసమహర్షి విరచితమో, ప్రక్షిప్తమో తెలియదు కాని "స్త్రీ"ని చాలావరకు కించపరిచే ఆ శ్లోకం "సుందరం పురుషం దృష్ట్వా - భ్రాతరం, పితరం, సుతం - యోనిద్రవతి నారీణాం" అనే శ్లోకమది. శాస్త్రీయంగా ఈ విషయంలో నిజానిజాలు పరిశోధించాలి; ఏదైనా ఒకవేళ శాస్త్రీయంగా ఈ విషయం నిజమే అయినా - ఒక్క స్త్రీ విషయంలో మాత్రం నిజం అయి పురుషుని విషయంలో నిజం కాకుండా వుండవు.

"స్త్రీ" సమస్య విషయంలో గాంధీజీ - చాలా ప్రగతిశీలి; 1938-39 ప్రాంతంలో గాంధీజీ భౌతిక జీవనం గురించి కొన్ని మరాఠీ పత్రికల్లో నిందాపూర్వకమైన సంగతులు అచ్చు కావడం దానికి ఆయన 1939-జనవరి 4వ తేదీ "హరిజన్" పత్రికలో సుదీర్ఘంగా సమాధానం రాయడం జరిగింది. గాంధీజీ రోజూ అవుషధస్నానం చేసేవారు; గంటా - గంటన్నరదాకా ఈ స్నానం సాగేది డాక్టర్ సుశీలానయ్యర్ అయనకీ స్నానం చేయించేవారు ఒక పురుషుడు - (ఎంత మహాత్ముడైనా). ఒక స్త్రీ (ఎంత పెరిగినా) స్నానాల గదిలో గంటా - గంటన్నరసేపు ఏకాంతంగా గడపడం భారతీయ మన స్తత్వం సహిస్తుందా?

గాంధీజీ తన సమాధానంలో ఎలాంటి స్పర్శ లేకుండా ఆచరించే బ్రహ్మచర్యం తనది కాదని; నకారణ స్పర్శలో నిర్వికారంగా వుండగలగడమే బ్రహ్మచర్యమని రాశారు.

సేవాగ్రామ్ ఆశ్రమంలో బహిష్టురోజుల్లో ఆడవాళ్ళను దూరంగా, అస్పృశ్యంగా వుంచే పద్ధతిని ఏనాడూ పాటించలేదు అనేకమంది ఛాందసులు, ఆయన్నందుకు విమర్శించినా దాన్ని ఆయన పెద్దగా పట్టించుకోలేదు.


"బహిష్టు" కాల లో ఆడవాళ్ళను అస్పృశ్యులుగా చూచే ఆచారం అనాగరకం. అశాస్త్రీయం. ఆ మూడురోజులూ ఆడవాళ్ళకు విశ్రాంతి కావాలన్న వాదం నిజమే అయితే పడక గదిలోనే విశ్రాంతి యివ్వనచు; మగాళ్ళు సెక్సు కోరికలను చంపుకోలేక ఆ మూడు రోజుల్లోనే ఆమెను కష్టపెట్టనచ్చుననన్న అనుమానం వుంటే ఆ మూడురోజులూ మగాళ్ళనే "బయట" వుంచితే పోలా? పైగా యింట్లో ఇల్లాలునే సర్వాధికారిగా ఆరాధిస్తున్నామంటారు గదా, సాంప్రదాయాలను సమర్థించే ఆధునిక ఛాందసులు?

బహిష్టు అనేది "స్త్రీ"కి ఒక వరంలాంటిదని మన పూర్వ ఋషులు సైతం అంగీకరించారు. ప్రతి బహిష్టు తర్వాత స్త్రీ, పవిత్రురాలైపోతుంది; నవల (కొత్తది) అయిపోతుంది శారీరకంగా.

స్త్రీ పురుష సమానత కావాలంటే- కనీసం అదికావాలని వాదించే వారి మనస్సుల వరకైనా—

1. క్షతయోని
2. "స్త్రీ" అందాలబొమ్మ - దానిమీద యాజమాన్య లేదా స్వాధీనపు హక్కు-

ఈ రెండు విషయాల్లో వున్న భావాలు పూర్తిగా మారాలి. ఈ భావాలను బలపరిచే చట్టాలూ మారాలి.



మార్క్సిస్టు దృష్టిలో మహిళ

కె.వి.రమణారెడ్డి

మేరీ వుల్‌స్టన్‌క్రాఫ్ట్ రెండువందలేళ్ళ క్రితం 1789లో రాసిన "విండికేషన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ వుమన్" తో స్త్రీల హక్కుల పోరాటం ప్రారంభమైందని చెప్పవచ్చు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాలలో ఇప్పుడది చాలా పురోగమించి వుంది. ఆస్తి, పెళ్ళి, హోదా, పని, ఆదాయం వంటి అనేక సామాజిక జీవితాంశాలకు సంబంధించింది కావడాన, ప్రస్తుత వ్యవస్థ పరిధిలో ఈ పోరాటం సాగుతూంది. పీటన్నిటిల్లోనూ పురుషునితో స్త్రీకి సమానత చేకూరినా, ఇంకా కొంత మిగిలిపోక తప్పదు. వ్యవస్థను అతిక్రమించితే తప్ప ఈ కొరత తీరదన్నమాట. బూర్జువా సమాజంతోనే స్త్రీ పురుష అసమానత పుట్టినట్లుగా యీ సమాజంలోనే అసమానత తొలగిపోదు. బూర్జువా హక్కులంటేనే అసమానమైన హక్కులని అర్థం. మానవ పరిపూర్ణత, సృజనాత్మకత, యీ రెండూ కమ్యూనిజంలోనే సాధ్యం. అందుకని మహిళ విషయంలో కమ్యూనిజం మహోపాధ్యాయులు చెప్పిపోయినదాన్ని గుర్తు చెయ్యడం అవసరం.

పుట్టీపుట్టగంతోటే మనిషి ఒక కుటుంబంలో పుట్టలేదు. కుటుంబం అనేది తర్వాత్తర్వాత ఏర్పడిందేగాని మొదట్నుంచీలేదు. దానికి మూలాధారమైన దాంపత్యం కూడా అంతే పశు, పక్షి. వ్యగ జాతుల్నుంచి తెచ్చిన పోలికలతో వెస్టర్ మార్క్‌లాంటి వాళ్ళు మానవసమాజ చరిత్రను తారుమారు చేశారు. నిజానికి. ఏ బంధాలూ గుది బండలూ లేనికాలం ఒకటి మానవజాతి శిశుదశలో వుండేది. గుంపులు గుంపులుగా మనుషులు సమిష్టి భద్రతను, ఉదరపోషణను సాధించుకునేవారు. శరీరావసరాలలో ఒకటైన రతి [సెక్స్]ను తీర్చుకొనేందుకు వావి వరసలు అడ్డం వచ్చేవేకావు ఇది పాపం, అది పుణ్యం అనే మతస్పర్శగల భావాలు ఏవీ లేనందుచేత, తల్లయేదీ బిడ్డయేదీ అవసరానికి ఒక్కటే. యిక ఫలానా మగాడు తండ్రని తెలిసే సదుపాయ మెక్కడిది? అంచేత తల్లికీ బిడ్డకీ వున్న సహజానుబంధం తండ్రి కెక్కడుంచి వచ్చేట్టు? ఈ పరిస్థితినే "మాతృస్వామ్యం" [మదర్ - రైట్స్]అని బచోఫెన్ వర్ణించాడు. యిదేదో మహా ఘోరమన్నట్టు ఆ తర్వాత వాళ్ళు కొందరు కాదన్నా, మార్క్స్, ఎంగెల్సులు దీని సంభవనీయతను విరాకరించలేదు సరిగదా, తమ సామాజిక శాస్త్రీవగాహనలో తొలిమెట్టుగా చేసుకున్నారు. మరి, మోర్గన్ రచించిన "ఏన్షియంట్ సొసయిటీ"ని ప్రశంసించారంటే, బాచోఫెన్ స్థాపించిన విషయాలను మోర్గన్ ధృవీకరించడమే కారణం. ప్రాణపోషణకు అవసరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకునే క్రమాన బాహిర ప్రకృతిమీద ఆధిపత్యం సంపాదించిన ఏకైక జంతువుగా మనిషి, అందుకు అనుగుణమైన సామాజిక దశావస్థలను కూడా పొందక తప్పలేదు. యీ అంశాన్ని శాస్త్రీయంగా విరూపించినవాడు మోర్గన్. కిరాతకదశ [శావేజల్], ఆటవిక దశ [బార్బరిజం], నాగరికత [సివిలైజేషన్] అంటూ మూడింటిని, వాటిలో మళ్ళీ విమ్న [లోవర్], మధ్యమ

[మిడిల్], ఉన్నత (అప్పర్) ఉపదశలను పేర్కొని వివరించాడు. ఆహార సంపాదనా క్రమంతో ముడిపడినవే యివన్నీ. వీటితో ముడిబడిన సమాజజీవిత క్రమాన్ని, వ్యవస్థా పరిణామాల్ని కూడా మోర్గన్ వర్ణించాడు ఎంగెల్స్ రచన "ది ఆరిజిన్ ఆఫ్ ది ఫేమిలీ, ప్రైవేట్ ప్రోపర్టీ అండ్ ది స్టేట్; చాలావరకు మోర్గన్ రచన మీద ఆధారపడిందే.

ఆదదాన్ని సొంతం చేసుకుని "క్షేత్రం"గా ఎంచే వ్యక్తి-ఆస్తి భావమేకాదు, చివరికి యీ విషయంలో యీర్ష్యాసూయలు సైతం లేని గణజీవిత దశ మానవజాతి కంతటికీ ప్రారంభంలో వుంటూ వచ్చింది. యీర్ష్యా సూయలనేవి వుండే వుంటే, గణజీవితంలో ఒద్దికే వుండేదికాదు. బృంద వివాహ వ్యవస్థ [గ్రూప్‌మేరేజ్] లోనూ, అనేక భర్తృత్వ పద్ధతి (పోల్యాండ్రీ)లో కూడాను, యీ "స్వ" "పర" భావానికి అవకాశం కొద్ది స్త్రీ పురుషుల మధ్య యధేచ్ఛారతి [promiscuity] తరాల అంతరాన్ని రక్తపాతాన్ని పాటించేదికాదు. ఇవి అటుపిమ్మట ఏర్పడిన పరిణామాలే. క్రమక్రమంగా నియమాయ నిబంధనలు దూరిపచ్చాయి. తలిదండ్రులకూ వారి సంతానానికీ మధ్య, సహోదరులైన స్త్రీ పురుషుల మధ్య, సమీపజ్ఞాతుల మధ్య, ఇలా చివరికి కొన్ని సమాజాల్లో సగోత్రుల మధ్య వివాహాలు నిషేధానికి గురియ్యాయంటే రక్తపాతమే కారణం.

అందుకే సమిష్టి బృందంకూడా మార్పు పొందక తప్పని పరిస్థితి ఏర్పడింది. యిప్పటిలా వేర్వేరు కుటుంబాలు గాకున్నా, నష్టినుంచి వేరుపడ్డ సమిష్టి గృహ బృందాలు తలెత్తాయి. సొంత అన్నదమ్ములు లేక తక్కిన మగవాళ్ళతో, ముఖ్యంగా జ్ఞాతులతో, అప్ప జెల్లెళ్ళ వరసగల ఆడవాళ్లు కలిసి అందరికీ భార్యలుగా ఒకే గృహంలో జీవించేవాళ్ళు. ఒక స్త్రీకి ఆ పురుషుల్లో ప్రతి ఒక్కడూ భర్త అయినట్టుగానే ప్రతి పురుషుడికీ ఆ స్త్రీలకో ప్రతి ఒక్కతే భార్య అయేది. దీన్ని బృంద కుటుంబం [గ్రూప్ ఫేమిలీ] అనవచ్చు. ఇందులోనూ బిడ్డకు తల్లిమాత్రమే తెలుస్తుంది గాని తండ్రి తెలీదు. బిడ్డలందర్నీ తన బిడ్డలుగానే పిలుస్తుందావిడ. తన కడుపున బిడ్డలు తెలీకమాత్రంకాదు. యీ పరిస్థితి మూలాన బిడ్డలు తల్లి వంశాన్నే గుర్తించ గలుగుతారు. యిలాంటి వారందరితోనూ చేరిందాన్నే తర్వాత్తర్వాత "గోత్రం" అన్నారు (జెన్స్) : వంశకర్తృక ఒక్కతే. ఆవిడకు పుట్టిన స్త్రీలూ, వారికి పుట్టిన స్త్రీలూ, ఇలా తరతరాల స్త్రీలంతా ఆవిడ సంతానమే అయినందుచేత పరస్పరం అక్కచెల్లెళ్లుగా లెక్క. వీరి భర్తలు సయితా తమ అన్న దమ్ములు కానందుచేత యీ "గోత్రం"లో లేక్కకు రారుగాని తమకు పుట్టిన బిడ్డలు మాత్రం వస్తారు.

అనేకమంది భార్యల్లో ఎవతెనో ఒకతెను ప్రధాన భార్యగా మగవాడూ, అనేకమంది భర్తల్లో ఎవణ్ణో ఒకణ్ణి ప్రధాన భర్తగా ఆడదీ, భావించడం మొదలైనప్పుడు, ఆ యిద్దరూ ఒకరికొకరు దోస్తులై విడిగా కలిసి బతికేందుకు తగిన పరిస్థితులు సమాజంలో ఎక్కువ కాసాగాయి ఒక తల్లి కడుపున పుట్టిన స్త్రీ పురుషుల మధ్యనేగాక, అన్నదమ్ముల అప్పచెల్లెళ్ళు వరుసగల స్త్రీ పురుషుల మధ్యను కూడా వివాహాలు నిషిద్ధమయేకొద్దికీ, బృంద వివాహాలకు అవకాశం కుంచించుకుపోసాగింది. దానంతటి ఫలితంగానే జిధున కుటుంబం (పేరింగ్ ఫేమిలీ) రూపొందింది. అయితే దీనిలో అడపాదడపా వ్యభిచరించే పీలూ అనేకమంది స్త్రీలను పెళ్ళాడే పీలూ మగవాడికి చేకూరాయి. స్త్రీ గనక అతిచరించిందా, కఠిన దండనే. అయితే మనస్సు కలవదని తేలగానే ఇద్దరిలో ఎవరైనా తన మనువును వదిలించుకుని బయటపడవచ్చు. బిడ్డలమట్టుకు పెనకట్లా లల్లిసొత్తే. నిబంధనలమీద నిబంధనలు, నిషేధాలమీద నిషేధాలు వచ్చిపడి, పెళ్ళాడేందుకు స్త్రీకే కరవయ్యాక, ఇప్పుడు స్త్రీలను ఎత్తుకుపోయి పెళ్ళాడ్డం, కొనుగోలుచేసి పెళ్ళాడ్డం మొదలయ్యాయి. జిధున వివాహ పద్ధతి సమాజానికి ఒక ఉపకారం

చేసింది. వేర్వేరు తెగలకు చెందిన స్త్రీ పురుషులు భార్యా భర్తలు కావడం మూలాన సృష్టిగల సంతు కలగడమే గాక రెండు తెగలనుంచీ వాటి వాటి తెలివితేటల్ని సంపాదించుకోవడం సాధ్యమయిందంటాడు మోర్గన్

ఇంతదాకా కూడాను స్త్రీదే ఆధిక్యత. తాను జనని. జనకుడు ఫలానా అనిలేని భిన్న గోత్రాలనుంచి వచ్చిన భర్తలతో ఏకైక గోత్రానికి చెందిన భార్యలు కలిసి జీవించే సామూహిక గృహంలో యీ పరిస్థితి అనివార్యం. ఆ గృహం స్త్రీది. దానిమీద పెత్తనం. వారిది. అంతమాత్రాన, పనివాటన్నీ భర్తలవి అర్థంకాదు. పని విభజన తప్పదు. ఆడదాని పనులు ఆడదానివి, మగాడి పనులు మగాడివి. బయట మగాడు, ఇంట ఆడది. అందుచేత ఆడదానికి కదులుబాటు (మొబిలిటీ) తగ్గింది. ఆహార సేకరణ, వేట, యుద్ధం వగైరాలు మగాళ్ళవి. వాళ్లు తెచ్చింది ఉడికేసి నోటికందించడం, బిడ్డల్ని కని సాకడం, ఇల్లు చక్కబెట్టడం వగైరాలు ఆడాళ్ళవి. వీటిలో ఏవిముఖ్యం, ఏవికావు అనేదాన్నిబట్టి కూడా ఆధిక్య అనాధిక్యాలు నిర్ణయం కాకపోవు. *

బృంద వివాహ పద్ధతిని వదిలి మిథున వివాహ పద్ధతిని అభిమానించీ, అక్కడితోనూ ఆగకుండా ఏకపత్ని పద్ధతిని కోరుకుందీ పురుషుడికంటె హెచ్చుగా స్త్రీయే పాతపద్ధతులు తనకు సంకట కలిగించడమే యిందుకు కారణం అనేక భర్తలతో కాపురం చెయ్యవలసిరావడం సుఖమేమీకాదు. దీనినుంచి బయటపడేందుకని "కన్నె చెర" వదిలే తరుణాన ఏ అమ్మవారి గుడిలోనో తనకు నచ్చిన పురుషులనేకులతోటి సంభోగించి, అలా ఒక్కొ పూటతో పాతపద్ధతుల్ని పాటించి, ఆ తర్వాత మాత్రం స్వపురుషుడికోసం ఎదురుచూచే మతాచారం కొన్ని జాతులకు ఉండేది. అంటే, అన్యులకు తన "శీలాన్ని" అనుభవయోగ్యం చెయ్యకుండా ఒక్కడికే కట్టబెట్టేందుకు స్త్రీ పూనుకొన్నదని అర్థం. యీపాటికి మానవ సమాజం కిరాతక దశను వదిలి ఆటవిక దశకు వచ్చి చేరుకుంది. వేటస్థానాన్ని పశుపోషణ ఆక్రమించింది. పశుపాలక జాతుల్లో పశు సంపద మొదట్లో గణగోత్రానికంతటికీ చెందినదే కావచ్చుగాని, కాలక్రమాన కుటుంబ ఆస్తిగా మారింది. ఇంటి పెద్దకు చెందింది పశు సంపదతోబాటు లోహంపని, నేతపని, వ్యవసాయం వగైరా కొత్త వృత్తులు వచ్చి, మానవశ్రమకు గిరాకీ హెచ్చించిన కారణంగా, మానవ పశువుల్లాంటి బానిసలచేత చాకిరీ చేయించడం మొదలైంది. తెగల పోట్లాటల్లో ఓడి చేజిక్కిన వాళ్ళను వెనుకటి రోజుల్లోనైతే చంపేవారు; యిప్పుడు ప్రాణాలు దక్కించి పని చేయించుకోసాగారు.

భౌతిక పరిస్థితుల్లో వచ్చిన యీ పెద్ద మార్పు స్త్రీ హోదాలో కూడా మార్పుకు కారణమైంది. మిథున వివాహ పద్ధతిలో జననితోబాటు జనకుడు కూడా ఫలానా అని తెలుసుకునే వీలు కలిగింది. ఆహారోత్పత్తి, దానికి సంబంధించిన సాధనోపకరణాలు మగవాడి పరమైనట్టే, యిల్లూ యింట్లో వస్తువులూ ఆడదాని పరమయ్యాయి. పశువులూ, బానిసలూ మగాడివే. తాను సంపాదించుకున్న ఆస్తిని తన బిడ్డలకే దక్కించాలంటే. పాత పద్ధతులు

---

* "ఫిమేల్ లిబరేషన్ యాస్ ది బేసిస్ ఫర్ సోషల్ రివల్యూషన్" అనే వ్యాసంలో (వాయిసెస్ ఆఫ్ ది న్యూ ఫెమినిజం) రోగ్జానీ డన్బార్ యిలా రాసింది : ఆహారోత్పత్తి, పశువుల మచ్చిక స్త్రీల మూలంగా వృద్ధి చెందాక పురుషులు కాలితిప్పట తగ్గించి ఇంటిపట్టున కుదురుగా వుండిపోసాగారు. అయితే పరిపాలనానుభవం స్త్రీలకే హెచ్చు "సంస్కారం" పురుషులకు తక్కువ కావడానికి కారణం. వేటలోనూ ఇతరత్రా వాడు దౌర్జన్యాన్ని బలప్రయోగాన్ని అలవర్చుకోవడమే. పోటాపోటీ జీవితం వాడికి యితరులతో సర్దుబాటుగానీ యితరులను తనతో సమానంగా చూడడంగానీ నేర్పలేదు. జబర్దస్తీ, ఆధిక్యభావం అణచివెయ్యడం, అలవాటయ్యాయి. (పుట - 47)

ఆటంకం. వాటి ప్రకారమే పోవలసివస్తే, తన బిడ్డల గణగోత్రమూ తన గణగోత్రమూ వేర్వేరు, ఆస్తి తన గణగోత్రం దాటి అన్యులకు చెందకూడదు గనక తన అన్నదమ్ములూ అప్పచెల్లెళ్ళు, అప్పజెళ్ళెళ్ళ బిడ్డలూ, తన పినతల్లి పెనతల్లి బిడ్డలకూ దాని ననుభవించేవాళ్ళు. అంతేగాని, తన బిడ్డలు కాదు. తల్లి గణగోత్రమే వారిదిన్నీ. ఆవిడ ఆస్తిపాస్తులే వారికి దక్కుడు. ఈ పరిస్థితి మగవాడికి సరిపడలేదు. పైగా, యిప్పుడు కొత్త కొత్త రూపాలలో ఆస్తి పెరిగిపోతూ వచ్చింది. దానితోబాటు తన హోదాకూడా. ఈ మార్పుకు తగ్గట్టు ఆస్తి సంబంధాలూ మారాలి. కాబట్టి మాతృస్వామ్యం పోవాలి. తల్లి గణగోత్రానికి చెందినవారు యావన్మందీ తండ్రి గణగోత్రానికి చెందిపోవాలి. వారే తండ్రి ఆస్తికి వారసులు కావాలి. తల్లినిగాక తండ్రినిబట్టి వంశం పేరుండాలి. చిన్నదిగా కనిపించే ఈ మార్పు, పెనువిప్లవమే. ఇది ప్రపంచ చరిత్రనే తారుమారు చేసిందంటాడు ఎంగెల్స్. బయటేగాక యింట్లోనూ మగాడిదే పైత్తనమైంది. ఆడది గృహబానిసైంది. వట్టి "శృంగార" వస్తువుగా, సంతాన సాధనంగా మారింది. పితృస్వామిక కుటుంబమనేది ఇలా రూపొందింది. స్వతంత్రులైన సభ్యులూ అస్వతంత్రులయిన సభ్యులూ యింటి పెద్దయిన "మగ మహారాజు" ఆధిపత్యానికి లోబడివున్న కుటుంబాన్ని పితృస్వామిక కుటుంబమని వర్ణించారు. లాటిన్ భాషలో "ఫేమిలియా" అనే మాటకు "కుటుంబం" అనే అర్థం రూఢిగాక ముందు, మొట్టమొదట్లో ఒక వ్యక్తికి చెందిన బానిసల సమూహమనే అర్థం వుండే:. ఈ బానిసలంతా క్షేత్ర వ్యవసాయానికే పనికివచ్చేవాళ్ళు. ఆడది "క్షేత్రం" అయింకూడా ఇప్పుడే. - అంటే తాము ఆస్తిగా మారిందని అర్థం.

పితృస్వామిక గృహసమాజం యింకా విడి విడి పితృస్వామిక కుటుంబాలుగా చీలిపోలేదు. ఏకపత్ని వివాహ పద్ధతి వెనువెంటనే ఏర్పడలేదు. అనేక తరాలకు చెందిన వాళ్ళంతా కలసి ఒకే యింటిపెద్ద అదుపాజ్ఞలకు లోబడి ఒక్కటిగా, సమిష్టిగా, వుండేవాళ్ళు. వాళ్ళకు చివరికి తమ ప్రాణం దవ్వైతం అధికారంలేదు. యూరపు ఖండంలో రష్యానుంచి ఐర్లాండుదాకా యిలాంటి పితృస్వామిక గ్రహసమాజాలుండేవి. మన దేశంలోనూ వుండేవి. దీని లక్షణమల్లా సమిష్టి భూస్థితి, సమిష్టి సాగుబడి. దీన్నుంచే గ్రామసమాజం రూపొంది, గ్రామ సమూహ దాయ భూములతోబాటు విడివిడి సేద్యనాద్యాలు ఏర్పడ్డాయని అంటారు.

ఏకపత్ని వివాహ పద్ధతి (మోనోగమీ) యీ కొత్త ఆస్తి సంబంధాలకు విహితమైంది. మిథున వివాహ పద్ధతికీ దీనికీ మధ్యగల భేదమల్లా, వివాహబంధం స్త్రీని బంధించినంతగా పురుషుణ్ణి బంధించకపోవడమే. స్త్రీకి పాతివ్రత్యం ఆదర్శం చేయబడింది యిప్పుడే. పురుషుడికెప్పుడూ బహుభార్యా విషేధంలేదు. తన ఆస్తికి వారసులు కాగల బిడ్డలను కనిపెంచడమొక్కటే భార్యా ధర్మం. భర్తతోడిదే భార్య బతుకైనా చావైనా. తనది యింటిఖైదు. అంతఃపురాలూ అభ్యంతర మందిరాలూ ఘోషా పర్దా – యిలాంటివన్నీ అందుమూలంగా చేకూరినవే. దీనికంతటికీ వ్యక్తి ఆస్తి ఒక్కటే మూలం. చరిత్రలో యిది మొట్టమొదటి వర్గవైరుధ్యమని ఎంగెల్స్ అంటాడు. తొలి వర్గదోపిడీ సైతం యిదే – ఆడది యింటి దాసీ.

లోగడ పేర్కొన్న వ్యాసంలో రోగ్డాసీ డంబార్ రాసిన మరికొన్ని మాటల్ని యిక్కడ పేర్కొంటాను :

ప్రకృతిని స్వాధీనం చేసుకోవడంలో మగవాడు స్త్రీని కూడా స్వాధీనం చేసుకున్నాడు. ఆహారోత్పత్తి విషయంలో స్త్రీ ప్రకృతితోటి కలిసి పనిచేస్తూరాగా, పురుషుడు ప్రకృతి కెదురు తిరిగి పనిచేశాడు. (పుట 47)

భూమిపై, స్త్రీలపై ఆధిపత్యంకోసం పురుషులు తమలో తాము పోటీపడుతూ వచ్చిన ఫలితంగా, వారిలో కొందరు తమ వారిమీద ఆధిపత్యం చేకూర్చుకోగలి

గారు. స్త్రీలేగాక తతిమా మగవారు కూడా కొద్దిమంది పురుషుల ఆధిపత్యానికి లోబడవలసి వచ్చింది. కాయ కష్టం చెయ్యకతప్పని రైతాంగం ఏర్పడింది యిలాగే. బూస్వామికేగాని యీ రైతుకు మాత్రం పొలంమీదనే గాక తన స్త్రీలమీద సైతం అంతిమంగా ఏ హక్కూ వుండేదికాదు. ఎప్పుడనంటే వారిని బూస్వామి తీసుకు పోవచ్చు, ఎంతకోసమైనాసరే. (పుట 48)

యీ కొత్త వివాహ పద్ధతికి యావన్మంది స్త్రీలూ తల ఒగ్గలేదు. లేదా, పురుషుడే తన ఆనందంకోసమని స్త్రీలలో కొందరిని యీ పద్ధతినుంచి మినహాయించాడు. వీళ్ళు "స్వీయ"లు కారు, "సామాన్య"లు. గ్రీసులో హేటేరాలని, మనదేశంలో దేవదాసీలని రకరకాల పేర్లు. బృంద వివాహ పద్ధతి తాలూకు సంకటాలనుంచి బయట పడేందుకు, తమ "శీలం" నిలుపుకునేందుకు ఒకప్పుడు పతివ్రతాచార మవిపించేలా స్త్రీలు ఏదో అమ్మవారి గుడిలో ఒకపూట అందరి అనుభవానికి తమని తాము అర్పించు కునే వారన్నామే, అది యిలా కొందరి విషయంలో కొన సాగి చివరికి పడుపువృత్తిగా పరిణమించింది. ఈ కొందరు అందరి పక్షాన తాము కన్యలుగావుండి పురుష లందరికీ ఉపభోగ్యులయ్యేవారు. * ఏకపత్ని వివాహ పద్ధతి ఏర్పడ్డాక గూడా పురుషుల సౌకర్యార్థం బృంద వివాహ పద్ధతి అవశేషం కొనసాగిందన్నమాట. స్త్రీకి వ్యభిచారమే మార్గమైంది. జారిణికి ఘోరమైన దండన. అయినా నిర్బంధ దాంపత్యం నుండి ఆదొక్కటే ఆట విడుపు.

ఏకపత్ని వివాహ పద్ధతికి ఆర్థికావసరాలే కారణం గాని, స్త్రీ పురుషుల అన్యోన్య ప్రణయం మాత్రంకాదు. మైథున వాంఛతోగూడిన ప్రణయం ప్రస్తావనేలేదు. వివాహ బహిర్గతమైన ప్రణయాన్నే మధ్యయుగాల యూరపులో నంపన్నవర్గాలు "షివల్రస్ లవ్"గా నంభావించాయి. మన కృష్ణలీలలకు అవి ఒకలాంటి నకళ్ళు. మన ప్రబంధాల నంభోగ శృంగారానికేమీ తీసిపోవు.

పెట్టుబడిదారీ ధనం వచ్చి స్త్రీని మరీ హీనం చేసింది. యిప్పుడు స్త్రీకీ, బజారు సరుకుకూ తేడాయే లేకుండాపోయింది. బూర్జ్వాస్వామ్య సమాజంనాటి కట్నాలూ కానుకలూ ఏదోరూపాన యిప్పుడూ కొనసాగుతూనే వున్నాయి. కాకుంటే, భారీ పరిశ్రమల పుణ్యమాని అట్టడుగు వర్గాల స్త్రీలు తమ శ్రమశక్తిని యింటి చాకిరీనుంచి ఫాక్టరీ చాకిరీకి మార్చుకోగలిగారు. శ్రామికుల కుటుంబాలలో మగవాడి జీతం ఒగ్గేందుకు కారణం, ఒకొకప్పుడు ఆదదాని సంపాదనమీదనే కుటుంబం ఆధారపడవలసి రావడం. అయితే ఇక్కడ మగవాడి పశుబలానికి దౌర్జన్యానికి యింకా అవకాశం వుంది. సమాన హక్కులు లేకపోవడానికి కారణం ఈనాటిదికాదు. సామాజిక ఉత్పత్తినుంచి స్త్రీని తప్పించడం జరిగినప్పుడే, యింటి దాసీపనికి పరిమితం చేసినప్పుడే అది మొదలయింది. మళ్ళీ సామాజిక ఉత్పత్తిలో భాగస్వామి అయితేగాని, స్త్రీకి పురుషునితో నిజమైన సమానత కలగదు. సామాజిక విప్లవ ఫలితంగానే యీ పరిణామం ఏర్పడుతుంది వ్యక్తి ఆస్తిపోయి, ఉత్పత్తి సాధనాలన్నీ సమాజ పరమైనప్పుడు, స్త్రీ స్థితి గూడా మారుతుంది. అప్పుడిక సమాజానికి విడివిడి కుటుంబాలే ప్రాపకపదికగా వుండవు. గృహనిర్వహణ సామాజిక పరిశ్రమగా పరివర్తన చెందుతుంది. పిలల పెంపకం కూడా సమాజానికే పిడా

---

* మనదేశంలో కూడా కులపాలికలు అనబడేవారు కొందరు "కులటలు" (కులంలో యథేచ్ఛగా సంచరించే స్త్రీలు)గా పరిణమించేవారు. వాళ్ళతా "అంబ" పూజారిణులు. వజ్రీగణంలో "అంబాపాలి" యిలాంటి వ్యక్తే "కింది" కులాలలో యీ ఆచారం యిటీవలిదాకా కొనసాగుతూ వచ్చింది. ప్రతి కుటుంబం నుంచి ఒక కన్యను యిలా కేటాయించేవాళ్ళు.

యక మవుతుంది. కట్టుకున్నవాడికి ప్రేమనిచ్చినా, లేక ఇష్టం వచ్చినవాడికి ప్రేమనిచ్చినా, అని అడగనిరోజున, ఆ రోజున్నే, ఆడది నిజంగా మగవాణ్ణి ప్రేమించి అతనితో స్వేచ్ఛగా ప్రవర్తించే అవకాశం వుంటుంది. అయితే యిది విశృంఖలతకు దారితీయనక్కర్లేదు. దప్పిక గొన్నప్పుడు గానెడు నీళ్ళుతాగి వెళ్లే పద్ధతి బూర్జువా అరాచకమే. యీ గానెడు నీళ్ళ వాదాన్ని లెనిన్ ఖండించాడు.


వ్యక్తిగా స్త్రీ పురుషుల మధ్య ప్రేమకు మొట్ట మొదటి పర్యాయం కమ్యూనిస్టు సమాజంలోనే అవకాశం వుంటుంది. క్రితంలో సమాజం సహించని ప్రేమ కలాపాలు అవశ్యం చాటుమాటుగానో తప్ప సాధ్యమయ్యేవి కావు. "పామరుల" విషయం వేరే. పాత సమాజం క్షీణ దశలో వేశ్యావృత్తికి పూనుకొన్న స్త్రీల విషయం లోనూ ఇవి సాధ్యమే. పరస్పరం ప్రేమ వుండాలన్నప్పుడు, స్త్రీకి పురుషుడితో సమానత వుండాలి. గతంలో అదిలేదు. స్త్రీ ఆమోదంతో ఇష్టంతో నిమిత్తం అంతగా లేకుండానే "శృంగార" కాండ సాగేది. బూస్వామిక సమాజంలోనూ బూర్జువా సమాజంలో కూడానూ స్త్రీ పురుష సంబంధాలను పరస్పర ప్రేమపరంగా పరీక్షించి నిర్ధారణ చెయ్యగల నైతిక మానదండంలాంటిది పేరుకి ఒకటి వుందనుకున్నా, ఆచరణలో అమలుజరగదు. పధ్నాయుగాల్లో వివాహేతరమైన ప్రేమ – "షివల్రస్ లవ్"– సంపన్న వర్గాలకు ఆదరణీయమైంది. పెట్టుబడిదారీ సమాజంలో వివాహ పద్ధతికిగల మత సంబంధమైన కట్టుబాట్లు సడలి, వ్యాపార లావాదేవీల్లోలాగా యిద్దరు వ్యక్తుల ఒప్పందం [కాంట్రాక్టు] పద్ధతి బాపతుగా పరిణమించినా, స్త్రీ పురుషుల మధ్య నిజమైన సమానత లేనందువేత ఏకపక్ష వివాహ వ్యవస్థే కొనసాగుతూ రాసాగింది. ప్రేమ వివాహాలనేవి పేరుకే. వర్గపరిమితులను దాటి మాత్రం అవి జరగవు. వివాహంలో సంపూర్ణ స్వాతంత్ర్యం పెట్టుబడిదారీ విధానం రద్దు తర్వాతనే సాధ్యం. ఏకపత్నీ వివాహ పద్ధతి కొనసాగినా, దానితో ముడిపడిన ఆస్తి సంబంధాలనుంచి ఏ యే అవలక్షణాలైతే పుట్టుకొచ్చాయో అవన్నీ పోతాయి. మగవాడి పెత్తనం పీడాపోతుంది. వివాహబంధ అవిచ్ఛిత్తి కూడా అంతే. వామాజిక విప్లవమే స్త్రీ స్వాతంత్ర్యానికి, సమానతకు, మార్గం.

మానవ హక్కులు అంటే...

"స్వేచ్ఛకూ, న్యాయానికీ శాంతికీ మానవ కుటుంబంలోని సభ్యుల హుందాతనూ, వారి అవిభాజ్యమైన సమానమయిన హక్కులను గౌరవించడం. మానవ హక్కులను అగౌరపరచడం వాటిని ద్వేషించడం వల్లనే చరిత్రలో ఆధునిక చర్యలకు అవకాశం చిక్కింది. ఈ చర్యలు మానవాళి చైతన్యాన్నే దెబ్బతీసింది.... మానవులకు భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాస స్వేచ్ఛ భీతావహస్థితి నుంచి బయటపడగల స్వేచ్ఛ అనివార్యం.... ప్రతివారికీ జీవించేహక్కు, స్వేచ్ఛగా వుండేహక్కు, భద్రత హక్కూ వుంది.... ఎవరినీ చిత్రహింసకుగాని, అమానుషానికిగానీ గురిచేయరాదు. అమానుషంగా ప్రవర్తించరాదు.... రాజ్యాంగం లేదా చట్టం ఆమోదించిన ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వాల చర్యలను ప్రశ్నించే హక్కు, నేషనల్ ట్రిబ్యునల్ ద్వారా న్యాయం పొందే హక్కు ప్రతి ఒక్కరికి వుంది. ఏ వ్యక్తినీ నిరంకుశంగా అరెస్టు చెయరాదు. డిపోర్ట్ చేయరాదు. ప్రవాసం పంపించరాదు...."

(ఇండియాతో సహా అన్నిదేశాలూ ఆమోదించి సంతకాలుచేసి ఐక్యరాజ్యసమితి ఆమోదం పొందిన "విశ్వమానవ హక్కుల ప్రకటన పత్రం" ప్రియాంబుల్, ఆర్టికల్స్ 3, 5, 8, 9)





కృష్ణాబాయి

"సమాజంలో అతి నిస్సహాయస్థితిలో వున్నది ఆడవాళ్ళూ పిల్లలూ" అని చలం ఏనాడో చెప్పాడు, దానికి పేదవాళ్ళని కూడా చేరిస్తే అభాగ్యుల జాబితా పూర్తవుతుంది.

"వేదకాలంలో భారతీయ మహిళ పూజింపబడింది. అన్ని కళల్లో ఆరితేరింది. పాశ్చాత్య స్త్రీలకు మనవాళ్ళకు పోలికా! ఓర్పు, పాతివ్రత్యం మన సీత, సావిత్రుల నుండే నేర్చు కోవాలి". అంటూ 'భారతీయ సంస్కృతి' గురించి ప్రగల్భాలు పలికే మన స్వాములు మనదేశంలో స్త్రీని దేవతగానో, బానిసగానో తప్ప తోటి మనిషిగా చూడలేదనే విషయం చెప్పరు. సావిత్రి, సుమతీ లా భర్తకి కావల్సినవన్నీ అమర్చి పెట్టే త్యాగం స్త్రీకి ఆదర్శమనీ, ఆంజనేయుడిలా యజమానిని కొలిచే స్వామి భక్తి బీద జనానికాదర్శమనీ ఎన్నెనోన్ని హరికథలల్లి జనాన్ని మాయ చేస్తున్నారు.

స్త్రీకి 'తనది' అనేమీ వుండగూడదు. పతిదేవుని పూజలే ఆమెమతం. శ్రావణ మానపు నోములు నోచినా, దేవుళ్ళకు మొక్కినా పతి ఆయుష్షుకోసం. అదేతన 'సౌభాగ్యం'! భర్త బాగు మీదనే తన బాగు ఆధార పడేటట్లుగా యీ సమాజం స్త్రీ చుట్టూ అల్లిక తాళ్ళు బిగించింది.

రాజారాంమోహనరాయ్, వీరేశలింగం లాంటి సంస్కర్తలు స్త్రీ అధోగతికి బాధపడి ఆమెను వుద్ధరించే ప్రయత్నాలు చేశారు. రామమోహనరాయ్ అన్న చనిపోతే వదిన చితి మీద కూర్చోగా రాయ్ ఆవిడను బయటకు లాగబోయాడు. "నన్ను పుణ్య లోకాలకు "పోని మని గోల పెట్టి ఆవిడ మూఢ పాతివ్రత్యంలో నిలువునా కాలి పోయిందట. బండీగా బతుకు తున్నాననే చైతన్య మున్న వ్యక్తి బండిఖానా నుండి బయట బడే వుపాయాలు వెతుకు తాడు గాని, తాను బండీననీ బయట స్వేచ్ఛా ప్రపంచం వుందనీ గ్రహించలేని వ్యక్తి ఆరు బయటకు రావాలని ఎందుకు తహతహ లాడతాడు? పైగా బయట కొస్తే ఏచీకట్లోల్లో ఇరుక్కుంటానోనని భయం. అనేక తరాలపాటు తన ఇల్లు, సంసారం తప్ప బయట ప్రపంచపు నాగరికత, శాస్త్ర విజ్ఞానం ఎరగని మహిళ, అదే మూసలో మలచబడ్డ స్త్రీ సహజంగా వ్యక్తిత్వం సామాజిక స్పృహ కోల్పోతుంది. తనని బంధించి వుంచుతున్న ఆచారాలను, సంప్రదాయాలను తన జీవితాదర్శంగా భావించి, వాటినే అభిమానిస్తుంది. సంప్రదాయపు సంకెళ్లు ఒదులవుతున్నాయేమోనని తనే యింకా బిగిస్తుంది. ఏ స్త్రీ

అయినా వాటిని ఛేదించబోతే ఆమెని దుమ్మెత్తి పోస్తుంది. అందుకే 'స్త్రీ విమోచనానికి తోటి స్త్రీయే అడ్డుగోడ' అనిపిస్తుంది.

ఒకసారి దాహంతో రోడ్డు వారనున్న ఇంటికి పోయి మంచినీళ్ళడగితే, "రోడ్డవతలిళ్ళల్లో అడగ" మన్నారు. "ఏం మీఇంట్లో లేవా" అంటే "అంటరానివాళ్ళం . మీకిస్తే మాకు పాపం చుట్టుకుంటుంది" అన్నారు. తరతరాలుగా జీర్ణమయిన 'పాపభీతి' వల్ల "ఈ జన్మకింతే" "వచ్చే జన్మలోనైనా గొప్పగా పుట్టాలంటే ఈ జన్మలో నోరుమూసుకు పడుండాలి" అనుకుంటూ నూతిలో కప్పల్లా బతుకు తున్నారు!అట్టడుగువాళ్ళూ, ఆడవాళ్ళూను. అందుకే "మగబిడ్డ వాడికేం!" అనీ "మగమహారాజు ఏంచేసినా చెల్లుతుంది" అనీ సరిపెట్టుకుంటారు.

ప్రముఖ ఇంగ్లీష్ రచయిత్రి వర్జీనియా ఉల్ఫ్ అంటుందీ "చరిత్ర పేజీలు తిరగేస్తే ఆడవాళ్ళని గురించి తెలిసేది శూన్యం. మనతాత ముత్తాతలు ఫలానా వుద్యోగాలు చేశారనో, ఇదిగో యిలాంటి సంస్కరణలు చేశారనో వారివారి ప్రత్యేకతల గురించి చరిత్రద్వారా మనకు తెలుస్తుంది. కాని మన అమ్మమ్మలు, ముత్తవ్వలగురించి ఏం తెలుస్తుంది, వాళ్ళ సంప్రదాయాలు తప్ప? ఫలానా ఆవిడ యింతందంగా వుడేది, మరో ఆవిడ జుట్టు యింత పొడవు డేది, ఇద్దరు బిడ్డల్ని కన్నారు... ఇంతేగా! జీవితంలో ప్రత్యేకంగా ఏ శాస్త్రం గురించి స్త్రీకి శూన్యంగా తెలుసు?" అని

అవునుమరి, ఒక్కొక్క శాస్త్రం గురించి దాని మూల పురుషుని గురించి దాని నభివృద్ధి పరచిన మహనీయుల గురించి చెప్పుకోడానికుందిగాని, అలా స్త్రీల గురించి చెప్పుకోడానికుండదుగదా? ఈ దౌర్భాగ్యానికి వెనక స్త్రీ అణగారిన చరిత్ర కనించదూ?

మన దేశంలో ఒక స్త్రీ సంగీతమో, చిత్రలేఖనమో నేర్చుకోవాలని ఎంత కోరుకున్నా తన ఇల్లు వాకిలి అన్నీ నర్దుకుని పతిదేవుని కటాక్షవీక్షణాలు, అత్తగారి ఆదరణ వుంటేనే బయటకు పోగలుగుతుంది-ఎవరైనా ఒక విద్యలో ప్రవీణులు కావాలంటే జీవితం ధారపోస్తేనే గాని సాధ్యం కాదుగదా? స్త్రీ ఒక బాలమురళో, ఒక శంకరశాస్త్రో కాలేక పోవడానికి కారణం సృజనాత్మక శక్తి లేక పోవడమేకాదు, ఎందరో మహాతల్లులకు తమ శక్తిని ఆవిద్యకు అంకితం చేయగల అవకాశాలు లేకపోవడం మాత్రమే. తమున్న అడ్డంకులన్నిటిని అధిగమించి ఏటికెకురీదితేనే గాని స్త్రీ రాణించలేదు.

ఇలాంటి వ్యాపకాలేమీ లేకుండా ఇంటి పట్టున వుండే మధ్యతరగతి స్త్రీలు హాయిగా బ్రతుకుతున్నారని మన భద్ర మహిళలు భ్రమిస్తుంటారు.

"నువెన్ని చెప్పు, మన దేశంలో ఆడది మగవాడి నీడన హాయిగా బతుకుతోంది పాశ్చాత్య దేశాలల్లో యీభద్రత, భరోసా ఏదీ? అని తృప్తిపడే డబుక్ ఎం. ఏ. ని చూసి నవ్వాలో ఏడవాలో అర్థంకాదు ఎవరి వ్యక్తిత్వం వాళ్ళకుంటే వాళ్ళ కష్టసుఖాలకు బాధ్యత వాళ్ళదే ఒకరిమీద మరొకరు పరాన్న భుక్కుల్లా ఆధారపడడ మెందుకు? ఈ

ఆధార పడటాన్నే 'రక్షణ' గా భావించే చైతన్యమే మనకు మిగిలింది.

భార్య తమ ఆస్తి గనక దాన్ని భద్రంగా కాపాడాలని భావిస్తారే గాని ఆమెకూ మనసు అభిరుచులు వుంటాయనీ, వాటికూడా అవకాశమివ్వాలని అనుకోరు. పైగా ఆమె స్వాతంత్రించి ఏమన్నా చేయబోతే "ఇలా చెయ్యడం మా ఇంటావంటా లేదు" అని కస్సుమని చెస్తారు. తనదయా దాక్షిణ్యాలమీద ఆధారపడుతూ "ఈ చీర కొని పెట్టండి", "ఆ గొలుసు చేయించి పెట్టండి" అని దేవిరిస్తుంటే అంచకాలా అవి తీరుస్తూ తమకారునో, కుక్కపిల్లనో ప్రదర్శిస్తునట్లు పిండి బొమ్మలా తయారయిన భార్యని తమవెనుక తీసుకుపోయి అందరికీ పరిచయం చేయడం హుందాగానో, గౌరవంగానో భావిస్తారీరకం మగవారు.

ఎన్నో అవకతవకలున్న యీ వివాహ వ్యవస్థ లో పడుపు వృత్తి చోటు చేసుకొంది. పూర్వం గ్రీకు దేశంలో సముద్ర తీర పట్టణ దేవాలయాల్లో పూజారిణులు దైవ దర్శనార్థం వచ్చే యాత్రికులను సంతృప్తి పరచడమే దైవకార్యంగా భావించి తమశరీరం అర్పించేవారు. 'గుడిచేట' అనే పదం మనదేశంలో కూడా అలాగే పవిత్రంగా భావించ బడింది. కాని ఆ అచారం అవసరంగా మారి, ఆ పదం బూతు పదమయింది. స్త్రీ జీవనాధారానికి అదొక వృత్తి కావడం దౌర్భాగ్యం స్త్రీ చరిత్ర రాయవలసిస్తే యింతటి నికృష్టపు అధ్యాయం మరొకటుండదు స్త్రీ అవయవాల పొందిక మాత్రమే ఆవిడ ఆస్తి, పెట్టుబడి కావడం కన్నా అవమానం వేరేలేదు. మగవాడిని సంతృప్తి పరిచే సాధనంగా మాత్రమే వుంటోంది. అందుకే... కరణేషు దాసీ, శయనేషు రంభా, క్షమయా ధరిత్రి" అని స్త్రీ ఏవేళలో ఎలా వుండాలో చెక్కి పెట్టారు. మరి 'సుకుమారి,' 'అబల' అని వర్ణించబడిన స్త్రీని పురుషుడు ఎంత సున్నితంగా చూచుకోవాలో ఏశాస్త్రమూ బోధించదు.

పూర్వం కొన్ని దేశాల్లో స్త్రీని అర్ధనగ్నంగా నిల్చోబెట్టి అంగాంగాన్ని వర్ణిస్తూ వేలం వేసే వారట. మానవ నాగరికత పెరిగిందనుకుంటున్న యీ రోజుల్లో కూడా స్త్రీ పరిస్థితి యింతకంటే మెరుగ్గా లేదు. సినిమాల్లోను, క్లబ్బుల్లోను, నగ్న ప్రదర్శన లివ్వాల్సిన దౌర్భాగ్యం మాసిపోనంత వరకు, వ్యాపారాభివృద్ధికి స్త్రీ ఒంపు సొంపులు వుపయోగించే శక్తులు నాశనం కానంతవరకు, బజారులో నిల్చుని పావలాకో అర్ధకో శరీరాన్ని అమ్ముకునే స్థితినుండి స్త్రీ బయట పడనంతవరకు స్త్రీ స్వాతంత్ర్యానికర్థంలేదు అందాకా అంతర్జాతీయ ఆడ సదస్సులెన్ని జరిపినా పత్రికలలో వేస్లు పడటమే తప్ప, స్త్రీ విమోచన అరంగుళం ముందుకి జరగదు.

ఉన్నత, మధ్యతరగతి స్త్రీ సమస్యలకు, అట్టడుగు తరగతి స్త్రీ సమస్యలకు చాలా తేడాలుంటాయి. కాని సమాజంలోని సంప్రదాయాలు పాలకజనాన్ని తాకకుండా వూరుకోవు. వాళ్ళని కొంతమేరకు కట్టి పడేస్తూనే వుంటాయి. జీవికకోసం పగలల్లా కష్టపడి పనిచేసి ఇల్లు చేరాక ఇంటిపని తప్పదు కార్మిక స్త్రీకి. ఉద్యోగం చేసి అలసిపోయి ఇంటి కొచ్చిన ఇల్లాలికి సాయం చేయకుండా పేకాడుతూ విశ్రాంతి పొందే మధ్య తరగతి మానిసిలాగే కార్మికుడు సాయంవేళలో తాగి తందనాలాడతాడేగాని ఇల్లు పట్టించుకోడు. అక్కడా

పెళ్ళామంటే లోకువే. బయట ఎంత పనిచేసి వచ్చినా ఇంటి చాకిరి అనే బాధ్యత ఆడడానికి పీటముడి పడ్డ మంగళ సూత్రం లాంటిది.

చట్టాలు ఎన్ని మారినా, ఆస్తి, వారసత్వపు హక్కుల్లో తోడబుట్టిన వాడితో సమంగా నిలోచ్చేడానికవకాశంలేదు స్త్రీకి.

సమాజంలో, నాగరికతలో క్రమంగా ఎన్ని మార్పులొచ్చినా మనిషిని మనిషి దోచుకోవడంలోను, స్త్రీని అన్ని విధాలా అణగదొక్కడం లోను ఏ మార్పు లేదు. వర్గ సంస్కృతిలో రూపాలు మారాయేగాని పునాది మారలేదు. స్త్రీ కన్యగా తండ్రి అధీనంలో, గృహిణిగా భర్త అదుపులో, ఆఖరి దశలో కుమారుని పంచన పడి ఉండటం పవిత్ర ధర్మంగా హిందూ శాస్త్రాలు నిర్దేశించాయి పూర్వం. ఈనాడు నాగరికత పేరిట బహిరంగంగానే ఆ ధర్మాన్ని ఆధునిక స్త్రీ ఆచరిస్తోంది - పెండ్లికాకుంటే తండ్రి పేరుతో "మిస్, లతారావ్" అనో పెండ్లయితే "మిసెస్, లతా భయ్యంకరాచారి" అనో మంగళ సూత్రంలా ఆ పేరు వెంటేసుకు తిరుగుతోంది, సమాజంలో తనదంటూ ఒక స్థానం లేని స్త్రీ యీ కుహనా మార్గాలు వెదుక్కుంటోంది. అందుకే చలం "పూర్వపు ఆడవాళ్ళు పిడకలకీ, పాతివ్రత్యానికీ దాసులైతే నవీన స్త్రీ షోకులకీ, నాదాలకీ లొంగి పోతోంది" అన్నాడు. కాని స్త్రీ యిలా కావడానికి ఆవిడ బాధ్యత ఎంత అనేదే మనం ఆలోచించాలి. స్త్రీని యీ విధంగా నిస్సహాయను చేసి ముళ్ళ తొడుగు యీయగుస్తున్నట్లు, తమ అభివృద్ధికి స్త్రీ యే అడ్డు పడుతోందని వాపోతారు పురుషులు కాని స్త్రీని కూడా పురుషునితో పాటు సమాజాభివృద్ధికి వినియోగించలేని వ్యవస్థలో బతుకుతున్నా, ఏదశలో నయినా కష్టపడడానికే తప్ప, సమాజంలో ఎలాంటి స్థానం హక్కులు పొందేందుకు వీల్లేని స్థితిలో నూటికి తొంభైమంది పురుషులు. స్త్రీలు వున్నారు. సొంత ఆస్తిహక్కు పోనంత వరకు ఎన్నో చట్టాలు, సంస్కరణలు చేసినా యీదౌర్భాగ్య స్థితిలో పెద్ద మార్పుండదు.

మన దేశ జనాభాలో నూటికి 48. 18 శాతం అంటే 26 40 కోట్లమంది స్త్రీలు, ఇందులో ఇందులో 21. 36 కోట్లు గ్రామాల్లోను, 5.04 కోట్లు బస్తీల్లోను వున్నారు. 26 కోట్ల స్త్రీ జనంలో 21 కోట్లమందికి అక్షరజ్ఞానమేలేదు ఈ 26. 40 కోటలో 313 లక్షల స్త్రీలు మాత్రమే పొలాల్లో, కర్మాగారాల్లో కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. మిగిలిన 23 కోట్ల 27 లక్షల స్త్రీలు ఏమీ పనిచేయడం లేదంటే వాళ్ళ శ్రమశక్తి ఎంత న్యాయంగా ఆవృతున్నట్లు? ఏ దేశంలోనైనా సగం జనాభా మాత్రమే పనిచేస్తే ఎన్ని వనరులు, ముడిసరుకువున్నా దరిద్రం తాండవించక తప్పదు. పైగా ఉన్న సంపద కూడా పైపైనేటు వ్యక్తుల చేతులలో చిక్కుడి పోయింది.

మన దేశస్థితి యిలావుంటే యితర దేశాలలో స్త్రీలు ఎలా బతుకుతున్నారో టూకీగా చూద్దాం.

నాజీ కర్మనీలో ఆర్య అహంకారానికి పుగాపాఛిక్యత తోడై స్త్రీలు యిల్లు కదలరాదని హిట్లర్ కట్టడి చేశాడు, కాని ప్రపంచ యుద్ధం వచ్చేసరికి గత్యంతరంలేక ఆడవాళ్ళని కూడా ఫ్యాక్టరీలలోను యుద్ధ రంగం లోను పని చేసేందుకనుమతించాడు. ఫాసిస్ట్‌ల దృష్టిలో స్త్రీ పిల్లల్ని కనే యంత్రం. ఇటలీ ఫాసిస్ట్ నియంత ముసోలినీ "మగాడు మారణ యుద్ధాలు చేసేందుకుఆడది పిల్లల్ని కనేందుకు పుట్టార"న్నాడు.

ఇంగ్లండ్ లాంటి 'నాగరిక' దేశంలోకూడా ఓటు హక్కు కోసం స్త్రీలు ఎన్నో సంవత్సరాలు పోరాడవలసి వచ్చింది. గ్లాడ్‌స్టన్ లాంటి రాజకీయ వేత్తకూడా స్త్రీల ఓటు హక్కుని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ లోగా వచ్చిన మొదటి ప్రపంచ యుద్ధంలో యుద్ధ రంగానికి తినుబండారాలు బట్టలూ సప్లయి చేయడంలోను సైనికులుగా పనిచేయడం లోను స్త్రీలు చాలా చురుగ్గా వుండడంతో వారి సేవా నిరతిని త్యాగాన్ని కన్నకోటివేలు కూడా గుర్తించక తప్పలేదు. అప్పుడు 'దయ'తో ఓటుహక్కు ప్రసాదించారు ! రాజ్యాంగ పరమైన ఓటు విషయంలో కూడా ఇంగ్లండ్ వంటి దేశంలో స్త్రీలు పోరాడక తప్పలేదు.

వేసవి విడిదిగా ప్రసిద్ధికన్న దేశం స్విట్జర్లాండులో స్త్రీకి ఓటుహక్కు నాలుగేళ్ళ క్రితం వరకు లేదంటే. "ఏదేశ చరిత్ర చూసిన స్త్రీ కేమున్నది గర్వకారణ్య" అనిపిస్తుంది,

అమెరికా స్వతంత్రం పొందిన (200 ఏళ్ళ నాడు) మొదట్లో అమెరికన్ అతివకూడా మన వాళ్ళలాగే ఉదయంనుండి రాత్రిదాకా గొడ్డుచాకిరి చేసేది, అమెరికాలో యిప్పటి నడివయసు వాళ్ళు "మా అమ్మ గిన్నెలు తోమడం రొట్టెలు కాల్చడం దగ్గర్నుంచి మా బట్టలు కుట్టడం వరకు అన్నీ తనే తిప్పలు పడేదిల్ల"అంటూంటారు. ఆ తర్వాత వాషింగ్ మిషన్లు అంట్ల గిన్నెలు కడిగే మిషన్లు వచ్చి ఆడదాని పని సులువు చేశాయి అందువల్ల సాంప్రదాయాన్ని కొంతవరకు ఎదిరించగల చొరవ తీరిక దొరికాయి. కాని స్త్రీ విలువ మాత్రం పెరగలేదు. నీగ్రోల పట్ల స్త్రీల పట్ల విచక్షణ చూపడంలో ఏమాత్రం మాగ్పులేదు.

1940 లో అమెరికాలో నీగ్రో బానిసత్వానికి వ్యతిరేకంగా పుద్యమం సాగుతున్నపుడు తోటి మగవారితో పాటు సభలలో ప్రసంగించేందుకూడా స్త్రీలు ఆందోళన చేయవలసి వచ్చింది. అందాకా ఎందుకు 1960 లో కూడా శాంతి ఉద్యమాలలోను ప్రజా సంఘాలలోను మగవాళ్ళు నాయకులుగా చలామణి అయితే వాళ్ళతోపాటే కృషిచేసే స్త్రీలకు మాత్రం వంట పనో క్లైర్ పనో అప్పగించే వారు. ఇప్పటికీ అన్ని పుద్యోగాలలోకి ఆడవాళ్ళని తీసుకోరు తీసుకొన్నా మగవారితోపాటు జీతాలివ్వరు ప్రొఫెసర్లో, సైంటిస్టో అయిన మహిళ కూడా తనతోటి మగవారితో సమంగా జీతమందుకోలేదు. ఆడ మగ తేడా ! నలుపు తెలుపు తేడా ! ఓటుహక్కు అమెరికన్ మహిళకు యీ శతాబ్దంలోనే (1920) వచ్చింది.

చదువు, సంపద అన్ని పుష్కలంగా వున్న అమెరికాలో కూడా స్త్రీ వైజ్ఞానికంగా ఎందుకు వెనక బడివుంది ? అక్కడ కూడా ఆడపిల్లలు పెళ్ళి కాగానే చదువెందుకు మానేస్తారు ? పురుషులతోపాటు సమాన హక్కులు లేకపోగా దుకాణాలలోసేల్స్ గర్ల్స్ గాను విమానా

లలో ఎయిర్ హోస్టెస్ గాను క్లబ్బులలో దిసమొల నాట్యకత్తెలుగాను ఆడవాళ్ళు పుప యోగ పడుతున్నారక్కడ ఆమెరికాలో భోగ భాగ్యల గురించి యిక్కడి జనం కలలు కంటూంటారు. స్త్రీని అర్ధనగ్నంగా నృత్యంచేయించి ఆనందించే సంస్కృతిలో ఆడదాని విలువ ఏపాటిది ! దినిని "వ్యాపార నాగరికత"అని వివేకానందుడు ఎప్పుడో చెప్పాడు. దీనిలో డబ్బు కితప్ప మరిదేనికీ విలువుండదు. అందువల్ల స్త్రీ విలాస వస్తువుగా వుండి తీరుతుంది. ధనస్వామ్య దేశాలన్నిటిలో నిరుపేద వర్గాల స్త్రీ జనాల పరిస్థితి యిలాగే వుంటుంది.

అయితే ప్రపంచమంతట హెచ్చు - తగ్గులుగా అభాగ్యులస్థితి యిలాగే వుంటే యిక బాగుపడే దారే లేదా అంటే ప్రపంచంలో మూడవ వంతు జనాభా యీ పరిస్థితులకు - అతి తంగా బ్రతుకు తున్నారు అదే కమ్యూనిష్టు నాగరికత సమసమాజ వ్యవస్థ.

మార్క్స్ సామ్యవాద సిద్ధాంతాన్ని మొట్ట మొదటి సారి ఆచరణలో పెట్టిన మహా నీయుడు లెనిన్ స్త్రీ బానిసత్వాన్ని గురించి శాస్త్రీయంగా ఆలోచించి పరిష్కారం సోష లిష్ట్ సమాజంలో మాత్రమే సాధ్యమని చాటి చెప్పాడు. లెనిన్ మాటలలో :

"ఇంతకాలం స్త్రీల స్థానం బానిసలతో సమానంగా వుంది. స్త్రీలు యింటికే కట్టివేయ బడుతూతూ వచ్చారు. స్త్రీలు అనుభవిస్తున్న రకరకాల దోపిడీల మూలంలో దెబ్బకొట్టాలని యింతవరకు ఏ వ్యవస్థ ఏ ప్రభుత్వము తలపెట్టలేదు కారణం - ఆ దెబ్బ పవిత్రమైన స్వంత ఆ స్తికి తగులుతుంది గనక. సోషలిజం ఒక్కటే స్త్రీలని అన్ని దోపిడీల నుంచి రక్షించ గలుగుతుంది."

"స్త్రీలు సంపూర్ణంగా విమోచనం పొందాలంటే సమాజంలో స్త్రీ పురుషులు సమాన స్థాయిలో బతకాలంటే 'ఇంటి పను'లన్నీ సమాజ పరం చేసి తీరాలి."

"స్త్రీల శ్రమంతా ఎందుకూ పనికిరాని విలువలేని చిల్లరపనులలో ధ్వంసమై పోతోంది. ఆ శ్రమే సామాజిక వుత్పత్తి కార్యక్రమాలలో వినియోగ పడితే సోషలిష్ట్ సమాజం అత్యధిక బలంతో స్థిరపడుతుంది"

వంట, భోజనం, పిల్లల పెంపకం, చదువు మొదలైన పనులలో ఎవరికివారు వ్యక్తిగత కుటుంబాలలో చేసు కోవడానికి బదులుగా సమాజంలో సమిష్టిగా జరిగే కార్యాలుగా, విధు లుగా మార్చడానికి మా "శ్రామిక పాలన" హృదయ పూర్వకంగా చిత్త శుద్ధితో ప్రయ త్నాలు చేస్తోంది" అని లెనిన్ 1919 లో అన్నాడు అలాగే చేసి చూపాడు.

1917 విప్లవం నాటికి రష్యన్ మహిళలు నూటికి 87 మంది నిరక్ష రాస్యులయితే 1940 నాటికి నిరక్షరాస్యత పూర్తిగా తుడిచి పెట్టగలిగారు. సోవియట్ స్త్రీలు ఆర్థిక రాజకీయ రంగాలన్నిటిలో పురుషులతోపాటు కృషి చేస్తున్నారు, పెళ్ళి దాపత్యం విడాకులు మొదలైన విషయాలలో స్త్రీ పురుషులకు ఒకే నిబంధనలుంటాయి సోవియట్ రాజ్యాంగం ఆడ మగ తేడా లేకుండా అందరికి విద్య పుద్యోగం మొదలైన అన్ని విషయాలలో సమానావకాశాలు

కలిగించింది. బిడ్డల బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటుంది గనుక ఆలు మగల మధ్యకల తలొచ్చినా పిల్లల పెంపకం విషయంలో భయంలేదు.

ప్రతి మనిషికి తన కుటుంబ భద్రత పిల్లల భవిష్యత్తు గురించి భయాం దోళనలుంటాయి ప్రభుత్వమే ఆ బాధ్యత పూర్తిగా తీసుకొన్నపడు సొంత ఆస్తి గురించి ఆరాటం వెంపర్లాట ఎందుకుంటాయి బతకడానికి హామీ ఇచ్చే సామ్యవాద వ్యవస్థలో అందరూ నిస్సంకోచంగా సమాజాభి వృద్ధికి కృషిచేసే వీలుంది.

మన పొరుగునే వున్న చైనాలో కూడా మొదట్లో స్త్రీ గతి చాలా హీనంగా వుండేది. ఆమె మనసునే కాదు పాదాలను కూడా నొక్కి కట్టేసేవారు. మగపిల్లల్ని కనలేని తల్లి ఎందుకూ పనికి రానట్టె లెక్క. చైనాలో పూర్తిళ్ళలో పసివాడిని పడుచుకిచ్చి పెళ్ళి చేస్తారు. "బాలభర్త"ని సాకుతూ అత్తవారింటి చాకిరి చేస్తూ "ఈ పసివాడు ఎప్పటికి ఎదిగి నన్నేలుకుంటాడా" అని ఎదురు చూస్తూండేదామె. అర్ధరాత్రి కలత నిద్రలో పక్కనున్న పసివాడు కొడుకో పెనివిటో ఒక నిముషం పోల్చుకోలేని దౌర్భాగ్యస్థితి, వాడుకాస్తా గుటుక్కుమంటే విధవరాలు అత్తింట్లోనే జీవితాంతం మగ్గేది.

పాత చైనా కథ ఒకటి చదివితే ఆనాటి స్త్రీ దైన్యం కళ్ళకడుతుంది. ఓపేదడు తన ఇల్లాలిని ఓ ఆసామికి అద్దెకిస్తాడు. పిల్లలులేని ఆ ఆసామిలో ఆమె కాపురం చేసి ఓబిడ్డని. యిచ్చేటట్టు ఒప్పంద • తన బిడ్డను భర్తదగ్గరేబిదలేసి పుట్టెడు దిగులుతో కసాయి శాలకు పోయే మేక పిల్లలా ఇల్లాలు ఆసామి ఇల్లు చేరుకుంటు·ది. యంత్రంలాగా అక్కడొ ఏడాది వుండి ఒకపిల్లవాడిని కంటుంది కాని తల్లిపాలు మానేస్తే బిడ్డ బెంగపడతాడని ఆవిడని మరో ఏడాది వుంచుకుంటాడతను మొదటి బిడ్డను తలుచుకుంటూ కుమిలి పోతుందామె. బిడ్డకోసం యీ పేదరాలిని ఎల్లకాలం వుంచుకుంటాడేమోనని ఆసామి భార్య పోరు పెడుతూంటుది గడువుతీరి పోగానే యీ బిడ్డను ఒదిలేసి పేదరాలు తనగుడిసె చేరుకునేసరికి మొదటి బిడ్డ చని పోతాడు. తనని అద్దెకివ్వడం వలన పెనిటి దరిద్రం తీరనూలేదు. ఇద్దరు బిడ్డలకూతల్లి కాలేక పోయిన నోరు లేని గంగగోవు లాంటి ఆ ఇలాలి వలె ఎందరో సాంఘిక దురాచార రధ చక్రాల కింద ఆర్థిక వుక్కు చట్రంలో పడి నలిబిలి అయిపోయేవారు,

బానిసత్వంలో మగ్గి దురాచారాలలో మునిగితేనే చైనాలో విప్లవం ఒచ్చాక కొత్త సమాజానికి పునాదులు లేచాయి.

మన దేశంలో లాగే చైనాలో కూడా ఎందరో అభాగినులు పడుపు కూడు తింటుండే వారు, ఒకొక్క నగరంలో కొన్ని వందల కంపెనీలుండేవి. ఇప్పుడా అభాగ్యు లందరికి వారి అభిరుచులకు తగిన వుద్యోగాలిచ్చి ఆ చీకటి కూపాన్నుండి బయటకు లాగారు. ప్రతి పడుపు కత్తె పునర్జన్మ పొంది సుఖంగా బతుకుతోందిప్పుడు.

1937 లోనే చైనా నాయకుడు మావో "స్త్రీ పురుషులు సమానులే. ప్రతి స్త్రీ పురుషుని వలెనే పనిచేయగ·దు" అన్నాడు,

"స్త్రీలకు న్యాయరీత్యా సమాన హక్కులిస్తే చాలదు... మన ఆలోచనా విధానం సంస్కృతి సంప్రదాయం - వీటన్నిటిలోను మార్పు వస్తేగాని స్త్రీ స్థితిలో మార్పు రాదన్నాడాయన.

ఏ పెత్తనమైనా చేజేతులా ఒదులుకోవడం మాటలతో అయ్యేపనికాదు. అందులోనూ డబ్బుమీదా ఆస్తిమీదా పెత్తనం ఒదులు కోవడం ఆషామాషీ వ్యవహారంకాదు. దానికోసం ఎంతో ప్రయత్నం పోరాటం జరిగి తీరతాయి. అలాగే సోషలిస్ట్ వ్యవస్థలో కూడా 'హుష్ కాకీ' అనగానే తెల్లవారేసరికి ఆడవాళ్ళ అట్టడుగు వాళ్ళు అందలాలెక్కిపోరు. తరతరాలుగా జీర్ణమైన స్వార్థం ఆచారాలు మూఢనమ్మకాలు ఒక్క రోజులోనే పోవు, క్రమ పద్ధతితో వాటన్నిటిని మార్చుకుంటూ పరిస్థితిని మెరుగు పరుస్తున్నారు. పైవేటు ఆస్తి రద్దుచేసి సమాజ పరం చేశారు.

పూర్వం కన్నా తాను మంచి అవకాశాలు పొందుతూకూడా మగవాడు తానే మొనగాడినని ఆడది అబలనీ పాత భావాలతో ప్రవర్తిస్తూనే వున్నారక్కడ అలాంటి బూజుపట్టిన భావాలన్నిటిని సరిచేసు కుంటూ సమానావకాశాలు సద్వినియోగ మయేలా చైనా ప్రభుత్వం కృషిచేస్తోంది.

ఒకప్పుడు చైనా ఇల్లాలు పిల్లల భవిష్యత్ గురించో గ్యాస్‌స్టవ్ గురించో మంచి బట్టల గురించో కలలు కనేది. ఇప్పుడు వాటిగోనే విముక్తి కలగదని గ్రహించి అంతకన్నా ముఖ్యమైన పనులు చేసి సమాజాన్నభివృద్ధి చేస్తున్నారు. కొంతమంది గృహిణులు మిల్లు కార్మికుల బిడ్డలను పెంచే కేంద్రాలలో పనిచేస్తుంటే కొందరు రేడియోలు తయారు చేస్తున్నారు. కొందరు ఆడవాళ్ళు బూట్లు కుడుతుంటే మరి కొందరు ఇళ్ళు కడుతున్నాడు వీధి వీధికి ఏదోఒక వుత్పత్తి కేంద్రం స్త్రీలే నిర్వహిస్తున్నారు, ముసలి ముతక తేడాలేకుండా ప్రతి ఒక్కరు వారి వంతు కర్తవ్యం నిర్వహిస్తున్నారు.

స్త్రీ ఇంటిచాకిరినుడి బయటపడి పురుషునితో సమాన అవకాశాలు కలిగి సమాజాని కవసరమైన వుత్పత్తి కార్యక్రమాలలో పాల్గొన్ననాడే నిజమైన విముక్తి పొందగలుగుతుంది. అలాంటి విమోచన కోసం మనదేశంలోకూడా జరిగే కృషిలో అందరం భాగస్వాములమవుదాం.

మానవ హక్కులు అంటే...

"మంచిపైనా, చెడ్డపైనా చట్టాలను జవ దాటరాన్న భావనే సరికొత్త ఉచ్చు. ఇలాంటి ధోరణి గతంలో లేదు. తమకు నచ్చని చట్టాలను ప్రజలు గౌరవించ లేదు. అవసరమైతే ఉల్లంఘించి బాధలు పడడానికి కూడా సిద్ధ పడ్డారు. మన మనస్సుకు బిద్ధ వ్యతిరేకమైన చట్టాలను శిరసావహించడం మన ఉనికికే విరుద్ధం అలా ప్రతిదాన్ని శిరసావహించి పడి ఉండమని చెప్పే బోధలు ధర్మవిరుద్ధం దానిసత్వం."

—మహాత్మాగాంధీ
("హింద్‌స్వరాజ్")

స్త్రీ-పురుష అసమానత

డా॥ ఉషామెహతా

తులసీదళం, శూద్ర, పశు, నారీ మొదలయిన శబ్దాలకు గురవుతూనే వున్నది. యీనాటికీ అలాగే వున్నది. దోపిడీకి గురవుతూ వున్నందువల్ల అణచబడుతూ వున్నది కూడా.

సాధారణంగా వాడుకలో వుండే అర్థాలే వున్నాయో లేదో కావి, మనస్మృతులు ద్వారా రూపొందిన హిందూ సమాజంలో నయితేనేమి, పురుషునికి నలుగురు భార్యలను చేసుకునే అధికారం యిచ్చిన ముస్లిం సమాజంలో నయితేనేమి "స్త్రీ" రెండవశ్రేణి పౌరసత్వాన్ని మాత్రమే అనుభవిస్తూవున్నదన్న విషయంలో మాత్రం ఎలాంటి సంశయమూలేదు. కేవలం హిందూ ముస్లిం సమాజాల్లోనే కాక యీ పరిస్థితి పురుషాధిక్యతగల అన్ని సమాజాల్లోనూ వున్నది. సభ్యసమాజం ప్రారంభమై నప్పటినుంచీ యీనాటి వరకూ పురుషుడు స్త్రీకి యిచ్చిన స్థానం సురక్షితంగా దాచుకునే వస్తువు కిచ్చిన స్థానం మాత్రమే. స్త్రీపట్ల పురుషుడు యిలా వ్యవహరించడమే కాక - స్త్రీకి పైతం యిదే భావనను గట్టిగా నూరిపోసి, ఆమె నిరంతరం అలాగే భావించేట్లు చేయగలిగాడు. శారీరక బలహీనతా భావాన్ని ఆమెలో మొదట కలుగజేశాడు. తర్వాత యింటి గోడలమధ్య ఆమెను బంధించివేశాడు. అయితే ఈ హద్దులన్నింటినీ అధిగమించి, ఈ బంధాలన్నింటినీ తెంచుకొని స్త్రీ ముందడుగువేసిన సందర్భాలు కూడా చరితలో లేకపోలేదు. మానవ సమాజ చరిత్రపుటల్లో కొన్నింటిలో స్త్రీ మహిమల గుణగానం వున్నమాట నిజమే. అయితే యివన్నీ చాలా కదాచిత్తుగా జరిగిన సంఘటనలు మాత్రమే. తరతరాలుగా యుగయుగాలుగా సాగుతున్న పురుషదోపిడీ సమాజ వ్యవస్థను ఈ సంఘటనలు కూడా రుజువుచేసేవే.

పురుష ప్రధాన సమాజంలో స్త్రీ - సర్వదా దోపిడీకి

భారత రాజ్యాంగ నిర్మాతలు యీ పరిస్థితిని గుర్తించారు. సమానత్వం - స్వాతంత్ర్యం - న్యాయం - సౌభ్రాతృత్వం అనే నాలుగు చక్రాలమీద నిర్మించుకొన్న మన రాజ్యాంగంలో లింగం, కుల, మతాది తేడాల ఆధారంగా ఏ రకమైన భేదభావమూ వుండటానికి వీలులేదని స్పష్టంచేయడం జరిగింది.

అవకాశాలను వినియోగించుకునే అధికారం స్త్రీ - పురుషులకు సమానంగా వున్నది. రాజ్యాంగంలోని యీ రక్షణ సామాన్య జీవితంలో పెద్దగా ఉపయోగపడటం లేదు. సమాజం వికసించినప్పటికీ స్త్రీ - పురుష సంబంధాలలోని మౌలికమైన వైఖరి ఏమాత్రం మారలేదు. ఏదో ఒక రూపంలో భర్త [భరించేవాడు పోషించేవాడు] భార్య [భరించబడేది, పోషించబడేది] అనే వ్యవస్థ యిప్పటికీ సాగుతూనే వున్నది. కేవలం భారతీయ సమాజంలోనేకాదు - ప్రపంచమంతటా యిదే పరిస్థితి కొనసాగుతున్నది. వ్యక్తిగతమైన వ్యవహారాలు ఎలా ఉన్నప్పటికీ - ప్రపంచములోని ఏ సమాజం కూడా, సామాజిక రంగంలో స్త్రీకి పురుషునితో సమానమయిన స్థానం యివ్వడానికి ముందుకు రాలేదన్నది యదార్థం. ఏ మతంలో నైనాసరే స్త్రీకి స్వతంత్ర వ్యక్తిత్వంలేదు. దీనికి కారణాలు ఏమై వుంటాయి?

యీ ప్రశ్నకు సమాధానంగా అనేక కారణాలను చెప్పవచ్చు. అయితే అతి ముఖ్యమైన ఒకే ఒక్క

కారణం – బహుశా మానవసమాజం పునాది హింస అయివుండటం కావచ్చు ననిపిస్తోంది. హింప చేసే పని యంలో పురుషునితో పోలిస్తే స్త్రీ చాలా బలహీనురాలు. యిలా చూచినట్లయితే బలహీనులను అణచడంకూడా హింసే అవుతుంది. ఈ విధంగా బలవంతుడైన పురుషుడు – బలహీనురాలయిన స్త్రీని నిరంతరం అణచిపెట్టడానికి ప్రయత్నించాడు. స్త్రీలపై ఆధిపత్యం స్థిరపరచుకోవడానికి హింస పురుషునికి సహకరించినట్లుగానే, స్త్రీలను పురుషుల దాసులుగా మార్చింది వివాహ వ్యవస్థ. యిక సమాజపు కట్టుబాట్లు, ఆచార సాంప్రదాయాలూ స్త్రీని పురుషాశ్రయురాలుగా మిగిల్చాయి. "స్త్రీ" పురుషుని సంపదగా భావించిదిదేరోజు సైతం వచ్చింది చివరికి.

యీ పరిస్థితి అస్వాభావికం, కృత్రిమమైనది కనుక మారటం స్వాభావికం సహజం. వివిధ సమాజాలలో ఏదో ఒక సమయంలో యీ పరిస్థితిని మార్చడానికి ఏదో ఒక రూపంలో తిరుగుబాట్లు జరిగాయి. పారిశ్రామిక యుగం చరిత్రలో స్త్రీ జాగృతి అధ్యాయం ఒక ప్రతిష్టాయుతమైన అధ్యాయంగా పరిణమించింది. ప్రపంచంలోని అన్నిదేశాల్లో వలెనట్లుగానే భారత దేశంలో కూడా ఈ "సిగ్గుచేటు" పరిస్థితిని మార్చాలన్న సంకల్పం పేరు నాటుకొనాగింది. సాంఘిక రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ, పరిపాలనా రంగంలోనూ కొత్త కొత్త చట్టాలూ, కొత్త కొత్త సాంప్రదాయాలూ రూపొందాయి.

స్త్రీ-పురుషులు సమానులని చట్టం ఘోషించింది. అయితే సమాజం ఇంకా యీ వాస్తవాన్ని అంగీకరించలేదు. చట్టప్రకారంగా అన్నిపీఠాల సంరక్షణలు పున్నప్పటికీ యీ దేశపు స్త్రీ యిప్పటికీ రెండవశ్రేణి పౌరసత్వాన్ని మాత్రమే అనుభవిస్తూ వున్నది. విమర్శనిడిగా పరిశీలించి చూచినట్లు పరిస్థితి ఎంత భయంకరంగా వున్నదో స్పష్టంగా తేలుతుంది. మొదట సామాజిక రంగాన్నే తీసుకుందాం. భారతీయ సమాజం సాంప్రదాయకమైన పురుషాధిక్య సమాజం అని నిస్సందేహంగా చెప్పవచ్చు. యీనాటికీ మన వివాహ వ్యవస్థకు అర్థం– "కొంగుసపాలు – కనుకొలుకుల్లో నీరు" (ఆంచల్ మే దూధ్ ఔర్ ఆంఖోమే పానీ) – అవి స్త్రీ త్యాగానికీ, బలిదానానికీ ప్రతీక మాత్రమే. త్యాగం, బలిదానం వంటి శబ్దాలు యీనాటికీ భారతీయ మహిళను ప్రలోభపెట్టే ఆకర్షణలుగానే వున్నాయి. ఏదో ఒకటి రెండు మినహాయింపులను వదిలేస్తే యీనాటికీ స్త్రీకి పతియే పరమేశ్వరుడు – ఆయన మాట బ్రహ్మవాక్కు. ఆయన ఆజ్ఞ దైవాజ్ఞ. పట్టణ ప్రాంతాలలోని కొన్ని అభివృద్ధి చెందిన కుటుంబాలలో స్త్రీలు – పతులతో సమానంగా వ్యవహరిస్తే వ్యవహరిస్తూ వుండవచ్చుగాక— మొత్తమ్మీద మన సమాజంలో "పత్ని" యొక్క స్థితి "దాసి" స్థితే కాని మరొకటికాదు, దాసీజనం మానవమాత్రులు కారు; వారికి హృదయాలుండవు; మనస్సులుండవు, బుద్ధి వుండదు. దెబ్బలుకొడితే వారి శరీరాలకు తాకవు. చదువుకున్న వారికి బహుశా యీ విషయాన్ని అంగీకరించడంలో లజ్జ ఏమన్నా కలుగుతే కలుగుతుందేమోకాని— యీనాటికీ మనదేశంలో దాదాపు 75 శాతం కుటుంబాలలో స్త్రీలను కొట్టడం మామూలు పరిపాటిగానే కొనసాగుతున్నదన్నది మాత్రం వాస్తవం.

ప్రభుత్వం ప్రగతిశీలమైన అనేక సామాజిక చట్టాలను రూపొందించిన మాట నిజమే. చట్టాలు చేయడం వాటిని అమలు జరిపించడం యీ రెండూ వేర్వేరు విషయాలు. బాల్య వివాహాల ఆచారం కొంతవరకు తగ్గినమాట నిజమే కాని పరిపూర్ణం అన్న ఆచారం మాత్రం ఇప్పటికీ వైవాహిక జీవితాన్ని ఒక ముల్లులా బాధిస్తూనేవున్నది. బొంబాయిలో జరిగిన ఒక పరిశీలనలో తేలిందేమంటే— కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన బాలికలు బొంబాయిలో వుద్యోగాలు చేస్తున్నవారిలో 60 శాతం మంది తమ తమ వివాహాలకు గాను వరకట్నాలకై డబ్బును ప్రోగుచెయ్యడానికే వుద్యోగాలు చేస్తున్నారని. 1967లో యీ పరిశీలన జరిపారు. యీనాడు కూడా అదేస్థితి. తలిదండ్రులు పేదవారు. కట్నాలు ఇచ్చుకోలేరు. అందుకని కూతుళ్ళు

అవివాహితలుగానే వుండిపోతున్నారు. బొంబాయికి వచ్చి వుద్యోగాలు చేసుకొని, కాబోయే భర్తగారికి, కోరుకొనే వరకట్నం సొమ్మును కూడబెట్టి— "ఇకనైనా నాకు శరణు ఇవ్వండి స్వామీ" అని ప్రాధేయ పడుతున్నారు.

ఔను పరిస్థితి యిలాగే వున్నది. స్వతంత్ర జీవనం గురించి యీనాటికీ భారతీయ మహిళ కలకూడా కనలేదు. సమాజంలో స్త్రీకి రెండవశ్రేణి పౌరసత్వం లభించడానికి కారణం ఆమె ఆర్థికంగా పురుషునిపైన ఆధారపడి వుండటమే నన్న వాదాన్నికూడా పై ఉదాహరణ అండిస్తోంది.

స్త్రీలు వుద్యోగాలు చేయడంతో— ఆర్జించే అధికారం, ఆర్జించే శక్తి సామర్థ్యాలు కేవలం పురుషుల సొత్తు మాత్రమే కాదని రుజువైంది. సామూహిక జీవితంలోని అనేక రంగాలలో పురుషులతో బుజం బుజం కలిపి స్త్రీలు సమాన ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శిస్తూ వుండటం ఒక రకంగా శుభప్రదమైన లక్షణం. అయితే అవకాశాలలో వచ్చిన యీ సమానత్వంకూడా ఎందుకూ పనికిరాకుండా పోయింది. పూర్వకాలంలో సమాజం స్త్రీల చేత పని చేయించుకొని వేతనాలు యిచ్చేదికాదు; ఇప్పుడు వేతనాలిస్తూవుంది. అయితే ఈ వేతనాలు పురుషులతో సమానంగా ఇవ్వరు. ముఖ్యంగా శరీర శ్రమకు సంబంధించిన రంగాలలో స్త్రీ పురుషుల వేతనాల మధ్య తేడా సర్వవ్యాపకంగా వుంటోంది. దిండిగిర్నిలో మగ కూలీలకు రోజుకు రూపాయిబేడా నుంచి రెండున్నర రూపాయల దాకా కూలీ ఇస్తే ఆడ కూలీలకు ముప్పావలా నుండి రెండురూపాయల దాకా కూలీ యిస్తారు. అమెరికాలో కూడా ఆడకూలీ సగటు వార్షికాదాయం 4160 డాలర్లదాకా వుంటే మగకూలీ సగటు వార్షికాదాయం 7200 డాలర్లదాకా వుంటుంది.

స్త్రీలు వుద్యోగాలు చేసే విషయంలో యీనాటికీ మన సమాజం ఈ పద్ధతివి చాలా మంచి పద్ధతిగా భావించదు. మధ్యతరగతి కుటుంబాల్లో సంపాదించే బాధ్యత మగాళ్ళది. పత్ని కూడా సంపాదిస్తోందంటే, పురుషుడి సంపదనా శక్తి చాలదనీ, అతడు అంతవరకు బలహీనుడనే భావిస్తారు. ఈ భావనకూ దీనికీ ఎంతవరకు సంబంధం వున్నదో తెలియదుగాని— 1961లో మనదేశంలోని వివిధ కర్మాగారాల్లో పనిచేస్తూ వుండిన ఆడ కార్మికుల సంఖ్య 27.9 శాతం వున్నదల్లా, 1971లో 13.9 శాతానికి తగ్గిపోయింది.

స్త్రీ పురుష సమానత్వం విషయంలో మనదేశం చాలా వెనకబడివున్నది. దాదాపు గత పది సంవత్సరాలుగా, ప్రపంచంలోని అత్యంత సువిశాలమైన ఈ ప్రజాస్వామ్యదేశపు పరిపాలనా యంత్రాంగానికి ఒక మహిళ నాయకత్వం వహిస్తోంది. మరోవైపు దేశంలోని మహిళా ఓటర్లను "మీ ఓటు ఏ పార్టీకి యిస్తారు? లేదా ఎవరికి యిస్తారు" అని అడిగినప్పుడు "వారు" ఎవరికిమ్మంటే వారికే" అని సమాధానం వస్తుంది. (యిక్కడ "వారు" అంటే భర్తగారన్నమాట) రాజ్యాంగంలో స్త్రీ-పురుషులకు రాజకీయాధికారాలు సమానంగా వున్నాయి కాని, యీనాటికీ పాలనాధికారంలో గానీ, రాజకీయపార్టీ కార్యవర్గాలలోగానీ స్త్రీల సంఖ్య అతి స్వల్పం. ఎన్నికల సమయం రాజకీయపార్టీలన్నీ 10 నుంచి 15 శాతం దాకా సీట్లు స్త్రీలకే ఇస్తామని ప్రకటిస్తాయి. అయితే యీనాటి వరకూ ఏ రాజకీయపార్టీకూడా స్త్రీలకు నూటికి ఏడు సీట్లకన్నా ఎక్కువ ఇవ్వలేదనేది వాస్తవం. అయితే రాజకీయ పార్టీలలో క్రియాశీలురైన కార్యకర్తలలో స్త్రీల సంఖ్య చాలా తక్కువగా వుంటున్నదన్న విషయంకూడా యిక్కడ గమనించవలసి వున్నది.

రాజకీయ చైతన్యం విషయంలో స్త్రీలు ఇంతగా వెనుకపడి వుండటానికి ప్రధానకారణం స్త్రీ విద్య తక్కువగా వుండటమే. విద్యాకమిషన్‌వారి నివేదిక ప్రకారం ప్రాథమిక స్థాయిలో 100 మంది బాలురుంటే 55 మంది బాలికలుంటున్నారు. ప్రభుత్వం ఎన్ని విధాలుగా సౌకర్యాలు కలుగజేస్తున్నప్పటికీ బాలబాలికలమధ్య చదువుకునే విషయంలో చాలా పెద్ద అంతరం వున్నదన్నమాట. మాధ్యమిక, వున్నతస్థాయిల విద్యారంగంలో ఈ అంతరం

మరింత పెచ్చు పెరిగింది. విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యాభ్యాసం చేసే బాలబాలికల నిష్పత్తి 4 : 1 గా వున్నది. మన ఆర్థిక సాంఘిక వికాసం అవసరాలకు ఇది బొత్తిగా అనుగుణంగా లేదని యిట్టే చెప్పవచ్చు. తమ నివేదికలో విద్యా కమిషన్‌వారు యిలా అన్నారు. "యీ అవసరాల దృష్ట్యా ఈ రంగంలో విద్యార్థినుల సంఖ్య రాసున్న పది సంవత్సరాలలో 33 శాతందాకా పెరగాల్సిన అవసరం వున్నదని మేం గట్టిగా భావిస్తున్నాం. అలా పెరిగినప్పుడే విభిన్న రంగాలలో చదువుకున్న స్త్రీల ఆవశ్యకతకు సమాధానం లభించగలదు."

మనదేశంలో స్త్రీ-పురుషుల మధ్య వున్న అసమానతలను బయటపెట్టే వాస్తవాలలో కొన్నింటిని పైన వివరించాం. ఈ అసమానత రూపుమాపేవరకూ, సమానత్వ ప్రాతిపదికపైన సామ్యవాద సమాజాన్ని రూపొందించాలన్న మన స్వప్నం సఫలం కాజాలదు. యీనాడు మనం సమాజంలో స్త్రీలస్థానం గురించి మాట్లాడుతున్నామంటే మరో రకంగా మనం స్త్రీల కర్తవ్యాలనూ, విధులనూ, అధికారాలను గురించి కూడా మాట్లాడుతున్నామన్నమాట స్థానం అనండి— ప్రతిష్ఠ అనండి విధులూ— అధికారాల సంయోగ ఫలితమే అవుతుంది. అయితే కర్తవ్యాలను, విధులను సక్రమంగా నిర్వహించడం జరుగుతున్నదా లేదా అన్న పరిశీలన చేయవలసింది; అధికారాలను పూర్తిగా ఉపయోగించుకొనే అవకాశాలను ప్రదానం చేసిన తరువాతనే. భారతనారి ఈ అవకాశాలను ఇప్పుడే సాధించుకోవాలి.

స్త్రీ–పురుష సమానత్వం విషయంలో స్త్రీ పురుషుల-ఉభయుల మానసిక వైఖరుల్లోనూ విప్లవాత్మకమైన మార్పు రావాలి. స్త్రీలపట్ల భేదభావం, వారిని అణిచిపెట్టి వుంచే వ్యవస్థ, వారిని నీచంగా చూసే వైఖరులనునుండి స్త్రీలను విముక్తులను చేయవలసిన కర్తవ్యం తమదేనని పురుషులు భావించాలి. మరోవైపు తమ విముక్తికోసం పురుషులపైన ఆధారపడే వైఖరిని స్త్రీలుకూడా విరమించుకోవాలి. అంతా మహిళా స్వాతంత్ర్య వుద్యమం స్వతంత్ర వుద్యమం కావాలి. స్త్రీ స్వాతంత్ర్య వుద్యమంలో పురుషుల సహకారం— తమ అమానుష వైఖరులనుండి తాము విముక్తులు కావడానికి జరుపుతున్న చర్యగానే పురుషులు భావించాలి. ఈ వుద్యమంలో పురుషుల వైఖరి "రక్షకాంక్ష" కు ప్రతిగాకాక, "స్వయం రక్షణా సంకల్పం"గా వుండాలి.

ఇది జరగాలంటే స్త్రీలు పరంపరాగతంగా వస్తున్న ఆచార సాంప్రదాయాలమీద తిరుగుబాటు చేయడం తప్పనిసరి కాగలదనడంలో సందేహంలేదు. అన్నివిధాల అవకాశాలు లభించినప్పటికీ స్త్రీలు స్వతంత్ర నాగరికురాలు కావడానికి బదులు, ఆజ్ఞలను పాలించే కూతురుగానో, భార్యగానో వుండాలని కోరుకోవడం సర్వసాధారణంగా స్త్రీలలో కనిపించే లక్షణం. తరతరాలుగా "దాసి"గానే వుంటూ వున్నందువల్ల తన అధికారాలను వినియోగించుకోవడానికి బహుశా స్త్రీ ముందుకు రాలేక పోతూవున్నదేమో అనిపిస్తుంది. పురుష ప్రధాన— పురుషాధిక్య సమాజ వ్యవస్థనుంచే కాక, ఆ వ్యవస్థ తనపై ఆరోపించిన అబలా స్వభావం నుంచి విముక్తం కావడానికి కూడా స్త్రీ ప్రయత్నించవలసి వుంటుంది. ఈ స్వాతంత్ర్య సంగ్రామంలో స్త్రీ తనతో తాను పోరాడవలసిన అవసరం కూడా వున్నది. కాంచనం మాయాజాలంలో పడివుండే పురాతన స్వభావాన్ని ఆమె విరమించుకోవాలి.

రాజకీయ రంగంలోనూ, సైనిక రంగంలోనూ, వాణిజ్య రంగంలోనూ, ప్రభుత్వ ఉన్నత పదవుల్లోనూ వెనుకబడిన కులాలవారికి ప్రత్యేక అవకాశాలు కల్పించి, వారిలో మృతప్రాయం అయిపోయిన సమానత్వపు ఆకలిని జాగృతం చేసేవరకు— వేలాది సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న మన జాతీయ రోగాలు నయంకావని డాక్టర్ రామమనోహర్ లోహియాగారి నిశ్చితాభిప్రాయం. డాక్టర్ లోహియాగారి పరిభాషలో వెనుకబడిన కులాలంటే—

అన్ని కులాలకు చెందిన స్త్రీలుకూడానని. భారతదేశం లోని వెనుకబడిన కులాలవారికంటే కూడా, అన్ని కులాలకూ చెందిన స్త్రీలు అధికంగా దోపిడీకీ, అన్యాయాలకూ గురి అయి— పదచ్యుతులై వున్నారని డాక్టర్ లోహియా గారి నిశ్చితాభిప్రాయం. పురుషుడు స్త్రీలను నరకంలో బంధించిపెట్టారు. జాతికేకాదు— మానవత్వానికే కళంకంగా వున్నది ఈ పరిస్థితి. అన్ని రంగాలలో సమానత్వంకోసం పోరాడే సామ్యవాద పార్టీ— సమాజంలోని దళిత వర్గాలలో, వెనుకబడిన వర్గాలలో, స్త్రీలలో సమానత్వపు ఆకలిని జాగృతం చేయకపోయినట్లయితే శుద్ధ దండుగ అని ఆయన అభిమతం.


"ప్రత్యేకావకాశాలు" కలుగజేయాలన్న ఈ విధానం, సమానావకాశాల పద్ధతికి వ్యతిరేకమైనదన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. స్థాయి విషయంలో సమానత్వం లేకుండా అవకాశాల విషయంలో సమానత్వం అన్నవాదం నిరర్థకం. శతాబ్దాల తరబడిగా అణచివుంచిన వారిని ఆలంబన యిచ్చి పైకి తీసుకొని రావలసిందే. ఇలా ఆలంబన యివ్వడమ అంటే సాంఘిక విలువల విషయంలో వైఖరులను మార్చుకోవడం అన్నమాట. స్త్రీ పురుషుల మధ్య స్నేహమయమైన, సుఖసంతోష ప్రదమైన బాంధవ్యం నెలకొన్నప్పుడే— గాంధీజీ కలలుకన్న రామరాజ్యం స్థానాన్ని లోహియా కలలుగన్న సేవా రామరాజ్యం తీసుకోగలదు. స్త్రీ పురుషుల్లో కొద్దిగా వినమ్రత వున్నట్లయితే పరస్పరం గెలుపు – ఓటముల సమస్యే ఉత్పన్నంకాదని— పైగా ప్రేమభావం వికసించగలదని లోహియాగారు ఒకసారి అన్నారుకూడా.

*

"నీవు అన్యాయం చూసినపుడు నీ కళ్ళు ఎర్రబడాలి. పేదరికం, ఆర్థిక వ్యత్యాసాలు చూసినపుడు కన్నీరు రాల్చ గల్గాలి. ఆశియా ఖండం కన్నీరు కార్చడమే కాని, ఎర్రబడిన కళ్ళు లేక కృశించిపోతున్నది. యూరపు క్రోధారుణ నేత్రాలతో— కన్నీరు లేకుండా— కృశించిపోతున్నది. రెండూ శూన్యంవైపు పయనిస్తున్నాయి"

"స్త్రీ, దేవుడు రెండూ జీవిత ప్రధాన లక్ష్యాలు. దేవుడు నాకు అంతుచిక్కకుండా వుంటే, స్త్రీ తత్వం నా కనూహ్యంగావుంది. దేవుడు, మాతృత్వం రెండూ కలసిన గాంధిని చూశాను.

ఆడదాని భూత భవిష్యత్తులు



కొడవటిగంటి కుటుంబరావు

ఆడదాని వర్తమాన స్థితి గురించి అందరికీ తెలిసినదే. కాకపోతే కొందరు ఆ స్థితి సక్రమంగా ఉందను కుంటున్నారు కొందరు అక్రమంగా ఉందను కుంటున్నారు. రెండోరకం వాళ్ళు ఆడదాని పరిస్థితి మెరుగు పరచాలని సదాచారాల మీద తిరగబడి సంస్కారం ప్రచారం చేసారు. బాల వితంతువుల స్థితి ఒక వీరేశలింగం గారికి దారుణంగా తోస్తే లక్షమందికి అందులో మోరం ఏదీ కినిపించలేదు - వాళ్ళకు పెళ్ళి చెయ్యాలన్న అభిప్రాయం మట్టుకు పరమ దారుణంగా కనిపించింది అట్లాగే ఆడవాళ్ళ చదువు గురించి కూడా ప్రజలలో బహుకొద్ది మందికి "అభ్యుదయ" భావాలుంటే అంతకన్న లక్ష రెట్లు మందికి ఆ అభ్యుదయ భావాలు భయంకరంగా కనిపించాయి.

ఇంతకూ మనం వర్తమాన స్థితి ఏదైతే వున్నదో అది అనాదిగా ఉంటూ వస్తున్నదనీ అది ప్రపంచం ఉన్నంతకాలమూ అలాగే ఉండి పోతుందనీ ఒక అపోహకు గురి అవుతాం. కాని యింతకన్నా భ్రమ ఉండదు శాస్త్రీయంగా మనం తెలుసుకోగలిగిన మట్టుకు సమాజంలో ఆడదాని స్థానం చాలా రకాల మార్పులకు లోనయింది.

సాంకేతిక దశలో కూడా వివాహాలున్నట్లు చెబుతారు. కాని ఒక ఆడది తన పిల్లలను ఎవరికి కన్నది ఆమెకే తెలియని కేసు ఉపనిషత్తులలో రికార్డు అయివున్నది. ఆది సత్యకాముజాబాలికేసు. సత్యకాముడు ఉపనయనం చేసుకొని బ్రహ్మచర్యాశ్రమంలో ప్రవేశించే ఉద్దేశంతో తన తల్లిని తన గోత్రం ఏమిటని అడిగితే ఆమె చెప్పలేక పోయింది అతను హారిద్రుమతుడనే గౌతముడి వద్దకు వెళ్ళి తనను బ్రహ్మచర్యంలో ప్రవేశ పెట్టమనీ తన గోత్రం తల్లికి కూడా తెలియదని చెప్పాడు. "ఏడు బ్రాహ్మణుడు కాదనటానికి లేదు" అనుకుని ఆ గౌతముడు సత్యకాముడుకి ఉపనయనం చెయ్యడానికి ఒప్పుకున్నాడు.

అలాగే దైత్యులు ఆదిత్యులు వైనతేయులు కాద్రవేయులు అనే పేర్లు అనేకం తల్లుల నుంచి ఏర్పడినవే. తండ్రులు ఎవరో తెలిసిన సందర్భాలలో కూడా పిల్లలకు తల్లిపేరు చెప్పడమే ఉచితంగా ఉండే సందర్భాలు మనకు తెలుసు. పాండవులనే మాట నిజానికి అబద్ధం. వాళ్ళు కౌంతేయులు, మాద్రేయులు గదా! ధృతరాష్ట్రుణ్ణి వైచిత్ర వీర్యుడనటం పొరపాటే గద.

అవే పురాణాలలో తల్లులను దాచిపెట్టిన సందర్భాలూ కనిపిస్తాయి అంచేతనే "కుంభసంభవులు" కనిపిస్తారు. రెల్లుకు పుట్టిన వాళ్ళు చిలుకకు పుట్టినవాళ్ళు ఇతర బీభత్స

జన్మలూ మనకు పురాణాలలో తగులుతారు. ఒక బ్రాహ్మడి భార్యను ఇంకో బ్రాహ్మడు చెయ్యి పట్టి తీసుకు పోతుంటే ఆమె కొడుకు అసూయ పడతాడు గాని భర్త అందులో తప్పేమీ లేదంటాడు. అది అప్పటికి సదా చారమేనట. వివాహం అంటూ ఏర్పడ్డ తర్వాత కూడా మనకు జుగుప్స కలిగించే పద్ధతులు సదాచారాలుగా ఉండేవన్నమాట.

అందుచేతనే యిప్పుడున్న పరిస్థితులు ఒకప్పుడు లేవనటానికి మన పవిత్ర గ్రంథాలనిండా బోలెడంత సాక్ష్యం ఉన్నది. పురాణాలలో మనం చదివే ఉపకథలు ఏది దేనికన్నా ఎన్ని శతాబ్దాలు ముందో వెనకో మనం తెలుసుకోలేం. కాని శాస్త్రజ్ఞులు మానవ సామాజిక పరిణామ దశలు చాలావరకు నిర్దుష్టంగా నిర్ణయించారు. దాని ఫలితంగా మానవ చరిత్రలు రెండు మూడు దశలు శిలాయుగాలు కాంస్య యుగాలు అయో యుగాలు అనే విభజనలు యేర్పడ్డాయి. అదేవిధంగా మానవుడి "సంస్కృతి" పాశవిక దశగాను మూడు అనాగరిక దశలుగానూ నాగరిక దశలుగానూ విభజించ బడింది. ఈ దశలలో కూడా వైవిధ్యం వుంది.

మనుషులు వేటాడుతూ ఆహారం ఏరుకుంటూ చిన్న చిన్న గుంపులలో జీవించిన దశ గడిచినాక కొన్ని జాతులు పశుపోషణ ప్రధానంగా పెట్టుకుంటే మరికొన్ని వ్యవసాయంలోకి అడుగు పెట్టాయి. రెండూ అనాగరిక దశలే అయినా మన ప్రస్తుత ప్రయోజనానికీ రెంటిలోను చాలా వ్యత్యాసం ఉన్నది. పశుపోషణ ప్రధానంగా గల జాతులలో స్త్రీ చాలా తక్కువ స్థాయిలో ఉంటూ వచ్చింది. వ్యవసాయం ఆరంభ దశలో ఉన్న సమాజాలు ఆర్థికంగా చాలా వరకూ స్త్రీ మీద ఆధార పడి మాతృ స్వామ్యాన్ని అమలు చేసారు సమాజానికి నాయకురాలు స్త్రీ ఆరాధ్య దైవాలు ఆది శక్తి లాంటి స్త్రీ మూర్తులు. అన్ని రకాల ఉత్పత్తికీ ప్రతీక ఆడది పిల్లలు తల్లిగోత్రం చెప్పుకునే వారు. ప్రపంచంలో అనేక ప్రాంతాల ఆర్థిక వ్యవస్థ ఆడదాని పైన ఆధార పడినంత కాలమూ స్త్రీ సమాజాలను ఏలింది. దీనికి కారణం తొలి వ్యవసాయపు పనులు అచ్చుగా ఆడదే చేసేది. వ్యవసాయం ద్వారా మన సంఘాలకు సంచార జీవితం తప్పి స్థిర నివాసం సాధ్య మయింది, ఇది ఆనాటి విప్లవ పరిణామ మనటానికి సందేహం లేదు.

ఆ కారణం చేతనే వ్యవసాయం వచ్చాక సామాజిక పరిణామం మరింత వేగంగా సాగింది. మన్ను పైపైన గిరి కర్రతో మట్టిలో గుంటలు చేసి ఆ గుంటలో విత్తులు వేసే వ్యవసాయం వెనక పడింది. నాగలి వచ్చింది దాన్ని లాగటానికి ఎద్దులూ గుర్రాలు ఉపయోగపడ్డాయి. జనాభా పెరుగుతున్నది. కొత్తభూములు సాగులోకి తేవాలి అరణ్యాలను నరకటమూ కాల్చటమూ చేసేగాని కొత్తభూమి లభ్యంగాదు, ఇది ఆడదాని వ్యవసాయం కానే కాదు. తిరిగి మగవాడిది పైచెయ్యి అయింది. స్థూలంగా ఆడది ఇంటిపనీ మగవాడిది బయటిపని అయింది. ఈ శ్రమ విభజనలోకి అమానుషమైన దోపిడి ప్రవేశించింది.

శ్రమ విభజన స్త్రీ పురుషుల మధ్య ఎప్పుడూ ఉంటూనే వచ్చింది. కాని సమాజంలో ఆర్థికంగా వేరువేరు వర్గాలు ఏర్పడినదాకా "దోపిడి" అన్నది మానవ సంబంధాలలో ప్రవేశించలేదు మన దేశంలో వర్గ సమాజానికి వర్ణ సమాజానికి పునాది వేసినవాళ్ళు బ్రాహ్మణులు. వాళ్ళు నాలుగు వర్గాలను వర్ణాలుగా విభజించి దోపిడి చేసే వర్గాలకూ దోపిడి అయే

వర్ణాలకూ మధ్య ఎలాటి సంబంధాలుండాలో నిర్వచించటానికి అంతులేని ధర్మ శాస్త్రాలు రాశారు. వాటిలో కొన్ని కొన్ని భాగాలు మనుషులు రాసినట్టుండవు. ఏరాక్షసులో రాసినట్టుంటాయి. బ్రాహ్మణ క్షత్రియులకు వైశ్య శూద్రులను చంపే అధికారం కూడా యిచ్చారు. వాళ్ళు - శూద్రులు-చదువరాదు. వేదాలు వినను కూడా వినరాదు. పై వర్ణాలకు సేవ చెయ్యటమే వారి జీవితాదర్శం.

ఈ దోపిడీలో ఆడది అట్టడుగు వర్గమయింది. ఇంచు మించు శూద్రుల స్థానమే స్త్రీది. ఏ వర్ణానికి చెందిన స్త్రీ అయినా సరే, వేదాలు చదువరాదు. భర్తకు సేవ చెయ్యటానికే బతకాలి. వేదకాలంలో స్త్రీలు మహోన్నత దశలో ఉన్నట్లు కొందరు ఏవో ఉదాహరణలు చూపుతారు, అవి ఏమానవ సామాజిక దశకు చెందినవో మనకు తెలియదు. వాటిని బట్టి "ఇంగ్లీషు వాళ్ళు వచ్చేదాక" భారత నారి చాలా పూజనీయగానే ఉండేదనటానికి ఆధారం లేదు. మొగుడితోపాటు బతికున్న పెళ్ళాన్ని కూడా తగలెయ్యమని శాసించినది ముస్లిములు ఇంగ్లీషు వాళ్ళు కాదు. ఆ దురాచారాన్ని మాన్పించిన ఘనత వాళ్ళకు దక్కుతుంది. భర్త పోయిన ఆడదాని బుర్ర గొరిగించి కోరతాను కట్టించి ఒంటిపూట తిండి తినిపించి గొడ్డుచాకిరీ చేయించి కనిపిస్తే అశుభమని తిట్టి పోసిన సంస్కృతి నూటికి నూరుపాళ్ళు భారతీయ సంస్కృతి. స్త్రీ పురుషుల మధ్య యిలాంటి వైషమ్యం సంస్కృతి రూపంలో చలామణి కావడం ప్రపంచ చరిత్రలోనే చాలా అరుదు. ధర్మశాస్త్రాలు ఆడదాన్ని నమ్మరాదనీ ఆమె మూర్తిభవించిన వంచన అని చెప్పుకింద తేలులా ఉంచకపోతే ఉపద్రవాలు తెచ్చిపెడుతుందనీ ప్రచారం చేశాయంటే దోపిడీ చేసే వర్గాలకు దోపిడీ అయే వర్గాలంటే ఎలాటి హడలో మనం ఊహించ వచ్చు.

మనం ఈనాడు ప్రపంచమంతటా వర్గ సమాజాలలో ఆడదాని స్థాయిని చూస్తున్నాం. ఇందులో సహజంగా తేడాలున్నాయి. ఆర్థికంగా పైకి వచ్చిన దేశాలలో స్త్రీలకు ఎక్కువ స్వేచ్ఛా హక్కులు ఉన్నట్లు కనబడతాయి వెనకబడిన దేశాలలో స్త్రీలు వారినిచూసి అసూయ పడటం కూడా జరుగుతుంది, అరబ్బు దేశాలలో స్త్రీల "హీన" స్థితిని చూసి మన దేశపు స్త్రీలు జాలిపడతారు. మన దేశపు స్త్రీల హీన స్థితిని చూసి అమెరికను స్త్రీలు జాలి పడవచ్చు ఇలాటి తార తమ్యాలు జీవితం తాలూకూ అన్ని రంగాలలోనూ ఉన్నపుడు స్త్రీల మధ్య ఉండటంలో ఆశ్చర్యంలేదు. అమెరికాలో రోడ్లు ఉన్నట్టుగా మన దేశంలో రోడ్లులేవు. అక్కడి పత్రికలు రాసినట్టుగా మన పత్రికలు రాయవు. వాళ్ళ ఆరోగ్యము బలమూ ఆయుర్దాయము అన్ని మనకన్నా హెచ్చుగానే ఉంటాయి. అంతమాత్రంచేత అక్కడి స్త్రీలు దోపిడీకి గురికావటం లేదను కోనవసరం లేదు. మధ్య ప్రాచ్య స్త్రీలను చూసిన మీదట మన దేశపు స్త్రీలు తాము చాలా బాగున్నామను కోవటం ఎంత భ్రమో మన స్త్రీ లను చూసి పాశ్చాత్య దేశాల స్త్రీలు తాము చాల బాగున్నామను కోవడం అంతే భ్రమ.

ఈ భ్రమ నుంచి తప్పుకోవటం చేతనే అంతర్జాతీయ మహిళా ఉద్యమం అంటూ ప్రారంభమయింది. పాశ్చాత్య దేశాల స్త్రీల "బాగు" ఏమిటో తెలుస్తూనేవుంది. ఉద్యోగార్హత ఉండి కూడా ఆ దేశాలలో స్త్రీలు ఇంటిపని ఉద్యోగమూ రెండూ చేయలేక ఉద్యోగాలు చెయ్యటం లేదు. బ్రిటన్‌లో పదిమంది ఆడ గ్రాడ్యుయేట్లలో ఒక్కతి మాత్రమే ఉద్యోగం

చేస్తున్నదట అంతటితో కాలేదు ఒకే పనికి మగవాడికిచ్చే జీతాలు ఆడదానికియ్యారు,దో పిడి బుద్ధితప్ప ఇంకుకు వేరే కారణం యేమీలేదు. అమెరికాలో ఒకవిధమైన వర్ణవ్యవస్థ ఉన్నది తెల్లవాళ్ళ కిచ్చే జీతాలు నల్లనాళ్ళకు కొన్నియూరప్ దేశాల వాళ్ళకూ ఇయ్యరు. ఆడ వాళ్ళు కూడా హీనవర్గమే కళ్ళు తెరచి చూస్తే మన "ఆర్య" సంస్కృతే అమెరికాలోనూ కాన వస్తుంది. సంస్కృతి మాటకు వస్తే పాశ్చాత్య దేశాలలో ఆడదాన్ని భోగవస్తువుగానూ వ్యాపార ఆకర్షణగానూ వాడుతున్నారు ఆ గాలేసోకిన మన పత్రికలలో కూడా రేజరు బ్లేడ్ల ద్వారనుంచీ ప్రతి ప్రకటనకూ ఒక ఆడదాని అందాన్ని అనుపానంగా వాడు తున్నాం.

పెట్టబడి దారి వ్యవస్థ ఎక్కడ ఉన్నా అక్కడ ఆడది హీన స్థితిలోనే ఉన్నదన్నది సిద్ధాంత గా పెట్టకోవచ్చు. వర్గ దోపిడీకి సమాజంలో ఆడదాని హీనస్థితికి సూటిగా సంబంధం వున్నది ఆర్థికదృష్ట్యా ఆడవాళ్ళు ఒక వరం అనీ స్త్రీ పురుషుల మధ్య మార్కెట్టును నిర్వ చించే వర్గపోరాటం వున్నదనీ నేను భావించటంలేదు సామాజిక వ్యవస్థ దోపిడి పైన ఆధార పడినప్పుడు ఆ దోపిడి మనస్తత్వం వ్యక్తులకు కూడా సంక్రమిస్తుంది, పేదరైతు తన పిల్లలను బడికి పోయి చదువుకోనియ్యడు. వాళ్ళ చేత పని చేయించటంలో లాభంచూస్తాడు. ఒకరకం అస్పృశ్యుడు మరొకరకం అస్పృశ్యుణ్ణి హీనంగా చూస్తాడు. ఆధునిక సమాజాలలో ఆర్జన శక్తి మగవాడికి వున్నంతగా ఆడదానికి లేదు.

ఆడది తన తక్కువతనాన్ని ఈ ఆర్థిక సూత్రంలాగానే ఆమోదించింది. ఆమె తనకన్న తక్కువ చదువు గలవాణ్ణి పెళ్ళాడదు యావజ్జీవం తనను పోషిస్తాడని భర్తకు కట్నం యిచ్చు కుంటుంది. భర్తను "ఏమండి" అని పిలిచి భర్త చేత "ఏమే" అని పిలిపించు కుంటుంది ; భర్త అవసరాలకు ప్రాముఖ్యం యిచ్చి తన కోరికలను చంపుకొనటానికి కూడా సిద్ధపడుతు ది. ఆర్థిక రంగంలో అసహాయు రాలైన నాటినుంచే ఆడది దోపిడీగురి అవుతున్నది. మొగుణ్ణి సాధించే భార్యలుండవచ్చు పెళ్ళాలను నెత్తిన పెట్టుకొని ఊరేగించే భర్తలుండవచ్చు. కాని . సమాజం లో దాని స్వభావంలో ఆడది పీడనకు గురి అయ్యేదే.

పరిస్థితిని నీతిబోధలతో సరిచెయ్యటం అసంభవం "మీరు మీ భార్యలను మీతో సమం గా చూడండి" అని చెప్పవచ్చు. "మీ డబ్బును కార్మికులతో సమంగా పంచుకోండి" అని పారిశ్రామికులను హెచ్చరిస్తే ఎంత ప్రయోజనం ఉంటుందో మగవాళ్ళను హెచ్చరించినా అంతే ప్రయోజనం ఉటుంది. ముఖ్యం ఆడదాన్ని పురుషులతో సమంగా చూడటంకాదు - ఆడది పురుషుడితో సమం కావటం. దోపిడీ లేని వర్గ విభజన లేని సమాజంలో తప్ప ఆ ప్రక్రియ ప్రారంభం కూడా కాదు. కమ్యూనిష్టు వ్యవస్థలో తప్ప స్త్రీకి నిజమైన స్వేచ్ఛ ఉండవ న్నది రాజకీయ ప్రచారం అనుకునే వాళ్ళు చాలా పొరపాటు పడుతున్నారు.

సామాజిక వ్యవస్థలో మనిషిని మనిషి దోచుకునే అవకాశం లేకుండా చేసిన తరువాత అడవాళ్ళకు విమోచన తప్పక లభిస్తుంది అదొక సామాజిక విప్లవం. ఉత్తరశిలా యుగం లో ఒక విప్లవంలో ఆడది మగవాడికన్న అంతులేని అధికారం సంపాదించింది. మరొక విప్లవం జరిగితేగాని ఆడదానికి పురుషుడితో నిజమైన సమత్వం రాదు,

స్త్రీ-స్వేచ్ఛోద్యమం

శ్రీమతి చంపాలిమాయె

తరతరాలుగా స్త్రీని 24 గంటలూ లభించే బానిసగానే పురుష ప్రపంచం వాడుకుంటూ వున్నది. వంటిల్లు ఆమె సామ్రాజ్యం. పిల్లల పోషణ ఆమె భారం. గృహిణి అనీ— గృహలక్ష్మి అనీ ఆమెను గౌరవించే మాటలు ఎన్ని మాట్లాడినా ఆమె పరిస్థితి పనిమనిషికన్నా హీనమే. పనిమనిషి 24 గంటలూ సేవ చెయ్యటానికి లభించదు గదా; విడిగా స్త్రీకి వ్యక్తిత్వంలేదు; గుర్తింపు లేదు. సహచారిణిగా పురుషుడు ఆమెను ఏనాడూ భావించ లేదు. "గృహిణీ, సచివా, సఖీ, మిథా" అని కాళిదాసు కావ్యంలో పేర్కొన్నా మామూలు భారతీయుడు దీని నెన్నడూ విశ్వవించలేదు. ఒక్క మనదేశంలోనే కాదు ప్రపంచంలో అంతటా పురుషజాతి స్త్రీజాతిని నీచంగానే చూస్తూ వున్నది.

తరతరాలుగా శతాబ్దాల తరబడి మానవజాతిలో ఒక వర్గం మరో వర్గాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఆధిపత్యం వహిస్తోంది. ఈ సంగతిని ఈనాడు స్త్రీలు అర్థం చేసు కున్నారు. శారీరకంగా, మానసికంగా, విద్యా విషయ కంగా, ఆలోచనా పరంగా మగవాడు స్త్రీని బానిసగా మార్చివేసిన విషయాన్ని మహిళలు అర్థంచేసుకున్నారు.

స్త్రీల స్వేచ్ఛా ఉద్యమాల చారిత్రక పరిణామం అమె రికా నుండే ప్రారంభం అయిందనవచ్చు. నీగ్రో బానిసల విముక్తి పోరాటంలో అమెరికా మహిళలు కేవలం దయార్ద్ర హృదయాలు ద్రవించినందువల్ల పాల్గొన్నారు. ఈ ఉద్యమాల్లో పాల్గొంటున్న మహిళలకు అనుభవ రీత్యా రెండు విషయాలు తెలిశాయి; నీగ్రో బానిసలకన్నా తమ పరిస్థితి ఏమంత మెరుగుగా లేదనేది ఒకటి. ఆమె శరీరంపైనా, మనస్సుపైనా, ఆస్తిపైనా, చివరికి సంతానం పైన కూడా సంపూర్ణాధికారం భర్తకే వున్నది ఆస్తి హక్కులేదు; పెంచిన తన సంతానాన్ని తనవద్దనే ఉంచు కునే అధికారంసైతం లేదు. భర్త ఆదేశాలకు అను గుణంగా అడుగులు వేయాల్సిన నర్తకి మాత్రమే తాను.

యిక విముక్తి పోరాట సందర్భంగా సమావేశాలు జరిపి ప్రసంగిస్తూ వుంటే— వారు మహిళలు కావడం మూలాన ఎదుర్కొన్న అనేక అవమానాలు. వారి ఉప న్యాసాలను ఎవరూ వినేవారుకాదు; వెక్కిరించేవారు; వెకిలి చేష్టలతో గేలిచేసేవారు; సమావేశాలను భగ్నం చేసేవారు; చల్లటి మంచినీళ్ళను వారిమీద కుమ్మరించే వారు.

స్త్రీలకు కూడా ఓటు హక్కు కావాలన్న ఉద్యమం అమెరికాలో 1848లో ప్రారంభమయింది. ఓటు హక్కును సాధించుకోవడానికి అమెరికా మహిళలు అనేక త్యాగాలు చేశారు; అవమానాలను భరించారు. యింటాబయటా చిత్రహింసలు సహించారు. జైళ్ళకు వెళ్ళారు; నిరాహారదీక్షలు జరిపారు. చివరికి 1920 లో అమెరికా మహిళ ఓటు హక్కు సంపాదించింది.

అయితే ఈనాటికీ అమెరికన్ జీవితంలో, అమెరికా సంఘంలో మహిళకు— మగవాడితో సమానమైన స్థానం లభించలేదు. ఆడ— మగ కార్మికులకు మధ్య వేతన లలో వున్న తేడాను రద్దుచేస్తూ కెన్నెడీ కాలంలో వచ్చిన

చట్టాలపైన అమలు జరుపలేదు. అమలు జరిపించడానికి మహిళా సంస్థలు న్యాయస్థానాలలో పోరాడి పెద్ద మొత్తాల్లో బకాయిలు చెల్లింప చేసుకున్నారు. అప్పటి నుంచీ ఉద్యోగాల్లో మహిళలను నియమించుకోవడమే తగ్గింది. పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాల్లో ఆడ విద్యార్థుల సంఖ్య, ఆడ లెక్చరర్ల సంఖ్య — చాలా తక్కువ. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినులు 90 శాతం దాకా ఆడవాళ్లే కాని ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయినులు మాత్రం వారుకాదు; మగవాళ్లే. అన్ని రంగాలలోనూ అసమానతలు కొనసాగుతున్నాయి అమెరికా సమాజంలో.

మహిళల పరిస్థితిపై మంచి మంచి పుస్తకాలు వచ్చాయి. ఆ పుస్తకాలన్నీ చదివిన మహిళలు రెచ్చిపోయి అనేక పోరాటాలు సాగించారు. యిప్పటికీ సాగుతున్నాయి. ఆడవాళ్ళ అందాన్ని ఆరాధించడం ఆమెను బానిసను చెయ్యడానికేనని 1792లోనే మేరీ వూల్‌స్టన్‌క్రాఫ్ట్ అనే రచయిత్రి తన పుస్తకంలో రాసింది. అందాన్ని చూసుకొని గర్వించే ఆడది కీలుబొమ్మ. ప్రఖ్యాత లైంగిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ ఒక ఉత్తరంలో "నా అందాల బాలను నాతో పోటీకి ఆహ్వానించాలా! ఛ! ఛ! ఈ పోటీనుండి దూరంగా, ప్రశాంతంగా ఆమెను స్వర్గసీమ అయిన యింట్లోనే ఉట్టిపెడతాను" అని రాశాడు. ఈ వాక్యం కూడా అమెరికా మహిళల్ని బాగా రెచ్చగొట్టింది.

1966లో అమెరికాలో ఎన్. ఓ. డబ్ల్యూ (నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ విమెన్) ఏర్పాటైంది. అసమానతలకు వ్యతిరేకంగా ఈ సంస్థ చాలా పోరాటాలు సాగించింది. 1300 కార్పొరేషన్లపైన యీ సంస్థ దావాలు వేసింది. యింటిపనుల్లో భర్తకూడా చేయూత నివ్వాలని, యీ సంస్థ కోరింది. 1967లో ఓరొక మహాసభ జరిపి ఆడవాళ్ల హక్కులను గురించి ఒక కరపత్రాన్ని అచ్చు వేసి విడుదల చేశారు. 1970 ఆగస్టు 26న దేశమంతటా వీరు ఒక పెద్ద సమ్మె జరిపారు. అనాడు ఏయే చేసిన నినాదాలు "వంట చేయడం మానాలి; బట్టలుతకడం మానాలి; శిశు సంరక్షణ కేంద్రాలు పెట్టాలి" అవి.

స్త్రీ మానవత్వ కార్యాచరణ సంఘం (విమెన్స్ ఈక్వాలిటీ ఆక్షన్ లీడ్) క్లెవ్‌లాండ్‌లో ప్రారంభమైంది. వివిధ విశ్వవిద్యాలయాల్లోనూ, కళాశాలల్లోనూ, యితర విద్యా సంస్థల్లోనూ మహిళలపట్ల సాగుతున్న పక్షపాత వైఖరిని యీ సంస్థ అధ్యయనం చేసింది. 300 కళాశాలమీదా, విశ్వవిద్యాలయాలపైనా వీరు కేసులుపెట్టారు. యీ సంస్థకు చెందిన మార్గరిఫిల్ కాసనమండలిలో హక్కులకోసం పోరాడి సమాన హక్కుల సవరణచట్టం నెగ్గించుకున్నారు. 1968 సెప్టెంబరులో ఎఫ్. ఇ. డబ్ల్యూ [ఫెడరల్లీ ఎంప్లాయిడ్ విమెన్] అనే మరో కొత్త సంస్థ ఏర్పాటైంది. ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, ప్రయివేటు ఉద్యోగాల్లోనూ — స్త్రీ-పురుషుల మధ్య సాగే అసమానతలకు వ్యతిరేకంగా యీ సంస్థ చాలా పోరాటాలు సలిపింది నిర్మాణాత్మకంగా బాలికలకు యీ సంస్థ మున్ముందు ఎలాంటి వుద్యోగం చెయ్యాలో సలహాకూడా యిచ్చేది. ఆడవాళ్లకు మానవ హక్కుల సాధనకు మరో సంస్థను (ఎం. ఆర్. డబ్ల్యూ — హ్యూమన్ రైట్స్ ఫర్ విమెన్) నలుగురు అడ్వొకేట్లు స్థాపించారు ఈ సంస్థ ద్వారా ఆడవాళ్ల హక్కులకోసం న్యాయస్థానాల ద్వారా అనేక పోరాటాలు నిర్వహించారు.

న్యూయార్క్, సాన్‌ఫ్రాన్సిస్కో, బోస్టన్ మొదలయిన చోట్ల, బిచ్, విచ్, బ్రెడ్ అండ్ రోజెస్, రాడికల్ మదర్స్, రెడ్‌స్టాకింగ్స్ మొదలయిన అనేక పేర్లతో అనేక సంస్థలు వెలిశాయి. ఈ సంస్థలన్నీ ఆడా—మగ సంబంధాల విలువలను పూర్తిగా మార్చివేసి, కొత్త విలువలను సృష్టించడానికి తీవ్రంగా కృషి చేశాయి.

వెర్డాక్యులర్ — భాషలో కొన్ని శబ్దాలను సైతం మార్చడానికి పూనుకున్నాడు — ఉదాహరణకు — బాయికాట్‌కు బదులు గరల్‌కాట్ అనీ, హిస్టరీకి బదులు హర్‌స్టరీ అని, వాడటం మొదలుపెట్టారు.

మహిళల స్వాతంత్ర్య పోరాటాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. ఉద్యోగాలు, విద్యారంగం యిలాంటి వాటిల్లో సాగుతున్న వివక్షణకు వ్యతిరేకంగా రాజ్యాంగానికి లోబడిసాగే పోరాటాలు— ఒకరకం. వివాహం, మాతృత్వం, కుటుంబం, అలంకరణ మొదలయిన అన్ని విషయాలనూ ఆమూలాగ్రంగా మార్చాలని పోరాడే సంపూర్ణ విప్లవ పోరాటాలు రెండవరకం, కొత్త విలువలను స్థాపించే పోరాటాలివి.

ఆడవారిని లైంగిక ప్రతీకగా వాడటాన్ని ఈ సంస్థలు వ్యతిరేకిస్తాయి. 1968 సెప్టెంబరు 7వ తేదీన "మిస్ అమెరికా" పోటీలకు విరసనగా ఈ సంస్థలు బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపాయి. ఒక మేకనుతెచ్చి దానికి "మిస్ అమెరికా" అన్న కిరీటం తగిలించి ఊరేగించారు ఆడవాళ్ళ అందాలను వ్యాపార ప్రకటనలకై ప్రదర్శించడానికి వ్యతిరేకంగానూ, వివాహాల్లో వధువుల "దుస్తుల"కు వ్యతిరేకంగానూ ఈ సంస్థలు పెద్ద పెద్ద ప్రదర్శనలు జరిపాయి. 1970 మార్చి 28వ తేదీన, గర్భస్రావ చట్టం కోసం ప్రదర్శనను చేశారు. 1970 ఆగస్టు 26వ మేయర్ కార్యాలయం ముందు శిశురక్షణ కేంద్రాల కోసం [క్రెషేలు] ప్రదర్శన జరిపారు. తమ శిశువుల్ని ఆయన టేబిల్‌మీద పెట్టారు. అలంకరణ సామగ్రిని కుప్పపోసి తగులబెట్టారు.

వివాహం అనేది బానిసత్వమని, బలాత్కారపు సంభోగాన్ని [రేప్] చట్టబద్ధం చేయడమని బ్రిగెన్ అట్కిన్సన్ అభిప్రాయం. పెళ్ళయితే మగాడికేమో జీతం ఇవ్వాల్సిన పనిలేని బానిస లభిస్తుంది; ఆడదని స్వతంత్రం అంతమౌతుంది అని ఆమె అభిప్రాయం.

ఈ విప్లవాదులయిన మహిళలు బొత్తిగా ఆకర్షణలేని దుస్తులు ధరిస్తారు పురుషుల్ని ఆకర్షించాలన్న భావన బానిస భావనేనని వారి అభిమతం— వస్త్రధారణలోనూ, కేశాలంకరణల్లోనూ ఏమాత్రం ఆకర్షణ లేకుండా వీరు జాగ్రత్త పడతారు.

ఈ ఉద్యమాలలో స్త్రీ జీవితానికి మూడు మార్గాలు తేలాయి— 1. మామూలుగా గృహిణిగా ఉండిపోవడం; మేధాశక్తి, ప్రతిభా సంపత్తులను చంపుకోవడం; 2. సామర్థ్య సాధనకు వివాహాన్ని అడ్డంకిగా భావించి, వివాహాన్నే విరసించడం, 3. పెళ్ళయ్యాక ఉద్యోగం చేస్తూ రెండు భారాలనూ మోయ్యడం— ఈ అన్ని ప్రత్యామ్నాయ మార్గాలూ లోపభూయిష్టమైనవేనని స్పష్టం అవుతున్నది.

కుటుంబం అనేది ప్రేమ నివాసమనీ, తృప్తీ, శాంతీ, ఆదరణా కుటుంబంలోనే లభిస్తాయనీ ఈనాటికీ స్త్రీలల్లో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారు. అంటే కుటుంబ జీవితాన్ని త్యజించేందుకు— త్యాగం చేసేందుకు వారు సిద్ధంగా లేరన్నమాట. అయితే చదువుకున్న— తెలివయిన ఆడదానికి, కుటుంబంలో యిరుక్కొని పోయినందువల్ల తెలివితేటలన్నీ వృధా అయిపోతున్నాయేమో నన్నభావం కలుగకపోదు.

ఈ సమస్యకు ఒకటే పరిష్కారం. స్త్రీ–పురుషులు పరస్పరం శత్రుభావనతో, ఆధిక్యతా—న్యూనతా భావనతో కాక సమానత్వ— సహకార భావనతో మెలగాలి. యింట్లో పని కలిసిచేసుకోవాలి; పిల్లల్ని కలిసి పెంచుకోవాలి. స్త్రీ పురుషులిద్దరూ ఈ పనుల్లో పాల్గొనాలి. ఆ తర్వాత బయటి ప్రపంచంలోకూడా బుజం బుజం కలిపి పని చేసుకోవాలి. యీ విషయంలో స్వీడన్ ప్రభుత్వం గొప్ప చర్యలు తీసుకున్నది. బాల బాలికలకు ఒకే రకమయిన విద్యాబోధన వుండటమే కాక, వంతులవారీగా వారిచేత వంటగదుల్లో పని చేయిస్తారు. "యీపూట నేను వండింది ఎంత మధురంగా వుందిరా" అని ఆ దేశంలో ఒక బాలుడు సైతంగా సగర్వంగా ప్రశ్నిస్తాడు. అందుకోసం సిగ్గుపడడు. చిన్నప్పటినుంచే సమానత్వ వాతావరణంలో పెరుగుతాడు. ఆడ కార్మికులకోసం ఆ దేశంలో అనేక సౌకర్యాను సమకూర్చారు. పెద్ద ఎత్తున శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. దంపతులిద్దరూ పనిచేస్తే— యిద్దరు కూడా పిల్లలను చూసుకోవ

డానికి వీలుగా ఉభయుల పని గంటలను సర్దుబాటు చేస్తారు.

కుటుంబసౌఖ్య అనే తీగ పట్టుకుని లాగాలంటే పరస్పరం సంపూర్ణ సహకారం పునాది కావాల్సిందే— ఒకరి ఆధిక్యత మాపుతూ, మరొకరు కోర్కెలన్నింటినీ చంపుకొని, లొంగి పనిచేయాల్సిన పరిస్థితిలో సంతోషం ఎలా వుంటుంది? ఆడవాళ్ళను నాలుగు గోడలమధ్యనే అట్టిపెడితే ఎంత మానవశక్తి— ప్రతిభ, వృధా అయిపోతున్నదో గమనించాలి. చైనా-ఇజ్రాయిల్ దేశాలలో అన్ని విషయాల్లోనూ, అన్ని రంగాల్లోనూ స్త్రీ పురుషులను సమానంగా చూస్తారు. కమ్యూనిస్టు విప్లవాల తర్వాత సంపూర్ణమైన మార్పు వచ్చింది. చైనాలో పాదాలను కర్రబూట్లతో బంధించి ఆడవాళ్ళను యింటి నాలుగు గోడల్లో బంధి చిపెట్టే రోజులు అంతమైనాయి. ఇజ్రాయెల్ మహిళలు యీనాడు యుద్ధరంగంలో విలబడి శత్రువులను ఎదుర్కొంటున్నారు.

పరస్పరం అసహనం, అనుమానాలు, సందేహాలతో స్త్రీ-పురుషులు బ్రతకడం సాధ్యమా? పెళ్ళిచేసుకోకుండా ఎంతకాలం రుచీ పచీలేని బ్రతుకులు బ్రతకడం? అసహజమైన ఈలాంటి ప్రయోగాలు ఎక్కడయినా ఎప్పుడయినా విజయవంతం అయ్యాయా? పశువుల్లో సయితం ఆడ-మగా పశువులమధ్య పరస్పర ఆకర్షణ వుంటుందే? యీ సహజమయిన ఆకర్షణను మానవులు ఎలా అధిగమించగలరు? రాణీప్రమీల రాజ్యంలో స్త్రీ విప్లవం విఫలంకాలేదా? ఫ్రాన్సులో సాగిన పెళ్ళి సమ్మెకు యీ గతే పట్టలేదా? యీ కుత్రిమ ప్రయోగాలు ఎవరిని ఆనందపరుస్తాయి? బ్రతుకు సంపూర్ణం ఎలా అవుతుంది? ఆడ-మగవారి మధ్య సంపూర్ణ సహకారం ఒక్కటే యీ అన్ని సమస్యలకూ పరిష్కారం అని పిస్తోంది. ఉభయుల మధ్య పరస్పరం అవగాహన వుంటే సహకారం సహజంగానే వుంటుంది మాతృత్వం వద్దని ఆడది అన్ననాడు యీ ప్రపంచం అంతటితో ఆగిపోదా?

యూరోపు దేశమంతటా యీ వుద్యమాల ప్రభావం వున్నది. ఐరిష్ పార్లమెంటు సభ్యురాలు బెర్నాడెట్ డెవలిన్ అవివాహిత మాతృత్వాన్ని [అంటే కుంతిత్వాన్ని] అంగీకరిస్తారు. వివాహాన్ని ఆమె తిరస్కరిస్తారు. వివాహం అంటే ఆడది మగవాడికి బానిస అయిపోవడమేనని ఆమె విశ్వాసం. శిశువు తండ్రిపేరును ఆమె రహస్యంగా వుంచుతారు. ఇటీవల యీ సంఘం వారు "సెక్సు సమ్మె" జరిపారు. స్వీడెన్‌లో యిలాంటి పరిస్థితే వున్నది. సమాజం అనుమతించే ఆచారం కనుక, అమెరికా యూరోపు దేశాలలో సెక్సు సమస్యలూ— సంబంధాలూ, విలువలు అనేక మార్పులకు లోనవుతున్నాయి. ముస్లిందేశాల స్త్రీల సరదాలు చంపుకొని బయటికి వస్తున్నారు. రష్యా, చైనా, ఇజ్రాయెల్ దేశాలలో నవజాతి నిర్మాణానికి స్త్రీ-పురుషులు పరస్పర సహకారంతో కృషి చేస్తున్నారు. జపాన్‌లో స్త్రీ స్వాతంత్ర్య పోరాటాలకు "తల్లుల సంఘం" సారధ్యం వహిస్తోంది. యుద్ధానంతరం అనాధ శిశువుల పోషణ భారాన్ని యీ సంఘంవారు చేపట్టారు. నవజపాన్ నిర్మాణానికి దోహదం చేశారు ఇజ్రాయెల్ ప్రభుత్వ నిర్వహణ ఔచిత్యను శ్రీమతి గోల్డామీర్ చేపట్టారు. శ్రీలంకలో శ్రీమతి సిరిమావోబండారనాయకే ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించారు. మనదేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రి పదవిని అధిష్టించడమే కాక సర్వాధికారాలూ గుప్పిట్లో పెట్టుకొని చెలాయించగలిగారు.

అయితే మనదేశంలో స్త్రీ-పురుష సంబంధాలు ఎలా వున్నాయి? యీ దేశంలో స్త్రీ "గృహాధిదేవత" ఇల్లాలు; ఇంటికిదీపం. స్త్రీని పూజించనచోట దేవుడుంటాడు అని సామెత. అయితే యీ అన్ని పుస్తకాల్లో, రాతల్లోనే. వాస్తవం దీనికి పూర్తిగా భిన్నం. క్రూరమైన అనేక మూఢాచారాల బిరుపుకింద భారత స్త్రీ తరతరాలుగా నలిగిపోతోంది. క్రిందటి నూరూ— నూటయాభై సంవత్సరాల్లో ఎన్నో సంస్కరణలు జరిగాయి.

అనేకమంది సంఘ సంస్కర్తలూ, మేధావులూ, మహానుభావులూ స్త్రీ స్వేచ్ఛకోసం కృషి సలిపారు. సతీ సహగమనాన్ని రాజారామ్‌మోహన్‌రాయ్ అంతం చేయ గలిగారు; అన్ని రంగాల్లో స్త్రీలు అభివృద్ధి చెందాలని మహాత్మాపావలే, ఆగర్‌కర్‌లు కృషి సలిపారు. మహర్షి కార్వే తమ జీవితాంతం స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేశారు. యీ మహాపురుషుల కృషి విస్మరించరానిది. మహాత్మాగాంధీ తమ వుద్యమంలో స్త్రీలకు సువిశాల ప్రదేశం చూపించారు. ఆమెలో ప్రచ్ఛన్నంగా వున్న జ్యోతిని గాంధీజీ వెలిగించారు. వీరందరి కృషి ఫలితం గానే మనదేశంలో "స్త్రీ ప్రగతి" సాధ్యం అయింది.

స్త్రీ ప్రగతికి దోహదం చేసిన చట్టాలు శారదాచట్టం; హిందూ వారసత్వ చట్టంలో ఆడవాళ్ళకు ఆస్తి హక్కు కల్పించడం; హిందూ వివాహ చట్టంలో విడాకుల నిబంధన; ఇటీవలి, గర్భస్రావాల చట్టం. భారతీయ విశ్వ విద్యాలయాల్లోనూ, ప్రభుత్వ వుద్యోగాలలోనూ స్త్రీ-పురుషుల మధ్య అమెరికాలో వున్నంత తారతమ్యం మన దేశంలో లేదని చెప్పవచ్చు.

అయితే భారతీయ స్త్రీలల్లో అసంఖ్యాకులు అజ్ఞానాంధకారంలోనే పడి కొట్టుకు మిట్టాడుతున్నారు. ఆ విద్య, పేదరికంతో క్షణక్షణం బాధపడుతూవున్న ఈ మహిళలు "స్త్రీ స్వేచ్ఛా" ఉద్యమాలను గురించి ఆలోచించడానికి సమయమేలేదు. సంపన్న కుటుంబాల ఆడవాళ్ళు కూడా అజ్ఞానాంధకారంలో, గృహాధిపత్యపు చీకటిగదుల్లో, పరదాల వెనుక "జన్మఖైదు" జీవితాలను అనుభవిస్తున్నారు. బానిసలకన్నా నీచమైన బ్రతుకులు యీ దేశం ఆడవాళ్ళు బ్రతుకుతున్నారు. మేలుకొలుపు దీపాలను వీళ్ళ హృదయాల్లో వెలిగించి, స్వేచ్ఛా సమానతలకోసం వీరిలో క్షుదార్తిని పెంచితే తప్ప దేశంలో విప్లవాలు అసంపూర్ణంగానే వుండిపోతాయి. పని చేసుకొని బ్రతికే స్త్రీల బ్రతుకులు క్షణ క్షణం ఉత్కంఠ భయాందోళనల్లో సాగిపోతున్నాయి. అయితే బ్రతుకు కోసం పోరాటం దినదినం తీవ్రం అవుతూవున్నందువల్ల, ఆడవాళ్ళు గడపదాటక తప్పడంలేదు; వుద్యోగాలు చెయ్యకా తప్పడంలేదు. ఉమ్మడికుటుంబం వ్యవస్థ ఏనాడో చిన్నాభిన్నమైపోయింది. ఈనాటికీ— ఆడకూలీలకూ — మగ కూలీలకూ మధ్య కూలిరేటు విషయంలో తేడాలున్నాయి.


ఈ వుద్యమాల గురించి మరొక విషయం చెప్పాలి. వీటిపట్ల సానుభూతి వున్నా లేకపోయినా బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సమస్యలను వివేచన చేసుకుంటున్నారు. స్త్రీ-పురుష సంబంధాలలో కేవలం భావాత్మక బంధాలే కాక ఇతర అంశాలకూడా వుంటాయన్న సంగతిని ప్రజలు గుర్తిస్తున్నారు. విద్యారంగంలోనూ, ఉద్యోగాలలోనూ స్త్రీలకు సౌకర్యాలను పెంపొందిస్తున్నారు. ఆత్మ విశ్వాసం స్త్రీలో ఇప్పుడిప్పుడే అంకురిస్తోంది.

ఈ వుద్యమాలవల్ల స్త్రీ పురుష పాత్రలకు పురాతన ఆచార సంహితల్లో విధించిన విధులు యిప్పుడు మారిపోయాయి. స్త్రీకి స్వేచ్ఛ లభించినట్లయితే, స్వతంత్రాన్ని పొందినట్లయితే మగవాడికి బాధ్యతల బరువు కొంత తగ్గుతుంది. కొంతమంది. పురుషుల తత్త్వం విశిష్టంగా ఉంటుంది; మామూలు మనుషులకన్నా భిన్నంగా వుంటుంది. ప్రాబల్యం వుండాలనిగానీ, తన మాటే చెల్లాలనిగానీ పట్టుదల ఏమాత్రం ఉండదు యిలాంటి వారిలో.

సహజ, సంపూర్ణ సహకారం వుంటే స్త్రీ పురుష సంబంధాలు సహజ జీవనం సౌభ్రాతృత్వ భవనాలకు గట్టి పునాదులు అవుతాయి; లేకపోతే సంఘర్షణలూ, అనుమానాలూ, సందేహాలతో బ్రతుకులు భారమై పోతాయి.

—o—

సమాజంలో స్త్రీ స్థానం



(స్త్రీ-మాతృమూర్తి, మానవతామూర్తి.

మానవుని స్త్రీ పురుషులుగా ప్రకృతి సృష్టించింది. ఉభయులూ కలిస్తేనే సమగ్రమానవ వ్యక్తిత్వం రూపొంది మానవజాతిచిరకాలం మనడానికీ, మానవ సమాజప్రవంతి నిరంతరం ప్రవహించడానికి దోహదం అవుతుంది.

అయినప్పటికీ మానవ సంస్కృతిలో అనాదినుంచీ, స్త్రీల సమస్యలు, సమాజంలో ఆమెస్థానం, పురుషుడితో స్త్రీలకు సమాన గౌరవ ప్రతిష్టలకు సంబంధించిన సమస్యలపై చర్చ కొనసాగుతూనే వున్నది.

సాంఘిక విప్లవం, పారిశ్రామిక విప్లవాల తర్వాత ఈ సమస్యల ప్రాధాన్యత మరింతపెరిగింది. ప్రపంచమంతటా 1975 సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా జరిపారు. మహిళా సంవత్సరమే ఎందుకు జరపాలి? పురుష సంవత్సరం ఎందుకు జరుపరు? పురుషునికి "ఉత్తమార్ధం"అని స్త్రీని ఎందుకు వర్ణిస్తారు? "స్త్రీ" ఉత్తమార్ధుని పురుషుని ఎందుకనరు? సెకండ్ సెక్స్ స్త్రీయే ఎందుకుకావాలి? పురుషుడెందుకు కారాదు?

ఈ ప్రశ్నలకు సమాధానం అతి సులువైంది. స్త్రీకి ప్రకృతిప్రసాదించిన పాత్ర-మాతృమూర్తిగా ఆమె నిర్వహించాల్సిన కర్తవ్యం అత్యంత ప్రధానమైనది.పురుషుడు తండ్రి.

శిశువు జననం - పెరుగుదల మొదలైన విషయాలతో తల్లికి శారీరకంగానూ మానసికంగానూ చాలాకాలంవరకు అతి సన్నిహితమైన సంబంధం వుంటుంది. తన బాధ్య తను స్త్రీ సులభంగా వదులుకోజాలదు. పురుషుడు కేవలం శిశువును సంరక్షించ గలవాడూ ప్రోత్సహించేవాడు మాత్రమే. సంకల్పమాత్రాన తండ్రి ఈబాధ్యతను వదులుకొని శిశువును"పూర్తిగాతల్లిమీదే వదలివేయవచ్చు. ఇదొక రహస్యం. ఈ రహస్యసంతానం విషయంలో తండ్రి ఎవరైనదీ చాలామందికి తెలియడన్న సంగతి మనందరికీ తెలిసిందే. తన రక్త మాంసాలను ఇచ్చి, నవమాసాలూ మోసి నొప్పులుపడి తన్న సంతానాన్ని స్త్రీ వదలుకోవడం సాధ్యమయ్యేది కాదు. అందువల్ల ప్రపంచమంతా స్త్రీని మాతృమూర్తిగా గౌరవిస్తోంది. "పితృదేవోభవ" అన్నమాటకు ముందుగా "మాతృదేవోభవ" అన్న మాట వస్తుంది. స్వర్గంకన్నా కూడా తల్లేగొప్ప—"జనని .. స్వర్గాత్ అపిగరీయసీ". అన్ని మతాలూ మాతృత్వాన్ని ఇలాగే గౌరవిస్తాయి.

మాతృత్వాన్ని గౌరవించడం పదాల్లోనే

అయితే మతాలూ మాతృత్వానికి ఇచ్చే ఈ గౌరవం కేవలం కాగితాలమీద లేదా పెదాలమీద మాత్రమే మిగిలి పోతున్నది. స్త్రీ ప్రతిష్టను పెంచే ఈమాతృత్వమే అనుభవంలో ఆమెకు అనేక ఇక్కట్లకు కారణంఅవుతున్నది ఆమె సమయం, ఆమె శక్తియుక్తులు, ఆమె ప్రతిభ, చివరికి ఆమె జీవితాశయం అన్నీ చాలాకాలంవరకూ సంతానాన్ని కేంద్రం చేసుకొనే రూపొందుతాయి. అందువల్ల ఇతరరంగాలలో ఆమె ప్రతిభ, యోగ్యత, సామర్థ్యం, శ్రద్ధా మొదలైనవన్నీ దెబ్బతినడం సహజమైపోతుంది. కుటుంబ నియంత్రణ లేనప్పుడు స్త్రీల యవ్వనదశ చాలావరకు సంతానాన్ని పెంచడానికే సరిపోతుంది. ఈవిధంగా పురుషుడు మొదటినుంచీ పని విభజన చేశాడు. ఆడది పిల్లలనూ ఇల్లునూ చూడాలి;

సంక్షిప్త చరిత్ర

వ్యవసాయం గురించి మానవజాతికి ఇంకా తెలియని కాలంలో మానవులు అడవుల్లో గుంపులు గుంపులుగా ఉండేవారని చెపుతారు. అడవుల్లోని క్రూరమృగాల బారి నుండి రక్షణకోసం మానవులు గుంపులుగానే బ్రతుకులు సాగించారు. ఈ గుంపులలో స్త్రీలూ - పురుషులూ కూడా ఉండేవారు. ఆకాలంలో స్త్రీని-నీచమైనదిగాగానీ, అబలగా గానీ, పురుషరక్షణ అవసరం వున్నదానిగాగానీ భావించే వారు కాదు, మగాళ్ళు జంతువుల్ని వేటాడేవారు ఆడవాళ్ళు వాటిని తమ శిబిరాలవరకూ లాక్కొనివచ్చి, గుంపులోని వారందరికీ పంచేవారు. కొన్నిసమయాల్లో గుంపుకు పురుషుడు నాయకుడుగా వుంటే మరికొన్ని సమయాల్లో స్త్రీకూడా నాయకత్వం వహించేది. వివాహం - కుటుంబం అనే వ్యవస్థలు అప్పటికి ఏర్పడలేదు. గుంపులో పుట్టిన సంతానం గుంపుకంతటికీ చెందిన సంతానంగా పరిగణించబడేది. తల్లి ఎవరో పిల్లలకు తెలిసేదిగాని తండ్రి ఎవరో తెలిసేదికాదు. మన సంస్కృతి ఆరంభదశలో పురుషుని కన్నా స్త్రీ అత్యంత ప్రముఖపాత్రను నిర్వహించింది. జంతువుల ఎముకలనుండి పాత్రలనూ, గరిటెలనూ స్త్రీలే తయారు చేశారు. అడవిలో దొరికే ఆకులతోనూ, తీగెలతోనూ బుట్టలు అల్లడం మొదలుపెట్టింది స్త్రీలే. మొదటి సారిగా వస్త్రాలను నేసింది ఆమే. "వల్కల"ను నేసింది కనుకనే ఆమెకు "వాయంతి" అన్న పేరుకూడా వున్నది. ఐరోపాకు చెందిన ప్రముఖ సమాజ శాస్త్రవేత్త విక్టూరాంట్ సిద్ధాంతాన్ని అనుసరించి వ్యవసాయ వర్ధతిని కనుగొన్నది మహిళలే. వ్యవసాయం ప్రారంభించిన తర్వాత మానవ సంస్కృతిలో వివాహం - కుటుంబం అనే వ్యవస్థలు రూపొందాయి, మానవ జీవితానికి ఒకమార్గం ఏర్పడి మానవులు తమపొలాల్లో స్థిరనివాసాలు ఏర్పరచుకున్నారు. మన దేశంలో ఆర్యులు గంగా యమునా తీరాలకు ఉత్తరంనుంచి చేరుకున్న తరువాత దేశంలో వేద సంస్కృతికి నాంది జరిగింది. ఆర్యులు తమవెంట ఉన్నత సభ్యతా సంస్కారాలను తీసుకొని వచ్చారు.

పురుషుడేమో సంపాదించడం, సాహసోపేతమైన పనులు చేయడం, సాంఘిక వ్యవస్థను మార్చుకుంటూ ఉండటం వంటి ప్రధానమైన పనుల్ని నిర్వహించాలి. ఈపని విభజనవల్ల సంఘంలో సహజంగానే పురుషునికి ఉన్నత స్థానం లభించింది. స్త్రీ కార్యకలాపాలూ, విధులూ ఇంటి నాలుగు గోడలకే పరిమితం కావడంతో సంఘంలో ఆమెకు అసలు స్థానమే లేకుండా పోయింది.

కుటుంబంలో సైతం పిల్లలను పెంచడం ఆడదాని కార్యత అయినప్పటికీ - వారి భవిష్యత్తును ఎలారూపొందించాలని నిర్ణయించేది పురుషుడే. కుటుంబానికి పెద్ద పురుషుడే పురుషుడిలో స్త్రీకూడా భాగమేనని భావించబడుతుంది. స్త్రీకి విడిగా వ్యక్తిత్వాన్ని గుర్తించడమే లేదు.

స్త్రీలపట్ల మతాల చిన్నచూపు

ప్రతి మతంలోనూ స్త్రీలపట్ల చిన్నచూపు చూస్తారు. పురుషుడు భగవంతుని సేవ చేయడానికి పుట్టాడనీ, స్త్రీ పురుషుని సేవ చేయడానికి పుట్టిందనీ బైబిలు చెపుతున్నది. పురుషునికి ఆరు వెన్నెముక లున్నాయనీ అందులో ఒక దానిలోనుంచి ఆడది పుట్టిందనికూడా బైబిలు కథనం. హిందూమతపు ప్రధాన ఆచార్యుడూ స్మృతికారుడూ అయిన మనువు - స్త్రీ జీవితం పెళ్ళిచేసుకుంటేనే సార్థకం అవుతుందని చెప్పాడు. బాలికగా వున్నప్పుడు తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కుమారుడు స్త్రీనికాపాడుతారనీ,అందుకని స్త్రీకి స్వాతంత్ర్య అర్హత లేదని - మనువు సిద్ధాంతం. అయితే మనువును స్త్రీజాతి శత్రువులని అనలేము. మరోచోట ఆయనే స్త్రీని పూజించినచోటనే సుఖ సంపదలుంటాయని అన్నారు. అయితే స్త్రీపాత్రను గురించి మనుస్మృతిలో చేసిన నిర్ధారణలూ, స్త్రీ శక్తియుక్తులను గురించి మనువుధారణలూ-ఆచరణలో స్త్రీప్రగతిని అపివేసి ఆమెను ఇంటిగోడలలో బంధించివేశాయి.

దాదాపు నాలుగైదువేల సంవత్సరాలక్రితం మాట ఇది. స్త్రీలకు పురుషులతోబాటు అనేక హక్కులు ఉండేవి. విద్యాభ్యాసం చేసేవారు. రెండురకాల స్త్రీలు ఉండేవారు. ఆనాటి సమాజంలో వేదాధ్యయనం చేసి, వయస్సు బాగా మీరిన తర్వాత పెళ్ళిళ్ళు చేసుకోవడమో లేదా బ్రహ్మచారిణులుగా ఉండిపోవడమో చేసే బ్రహ్మవాదినులు ఒక రకం. వైదిక విజ్ఞానంలో, వేదమీమాంసలో మహామహా రుషులను సైతం ఓడించగలిగి ప్రతివాద భయంకరులుగా వెలసిన గార్గి, మైత్రేయి, సులభ, వాచక్నవి మొదలైన వారు బ్రహ్మవాదినులు. మిగతారకం స్త్రీలను సద్యోధవలు అనేవారు. వీరు ప్రధానంగా ఇల్లాండ్రు. అయితే వీరు కూడా విద్యాభ్యాసం చేసేవారు బాలికల వివాహవయస్సు సాధారణంగా 16 సంవత్సరాలుండేది "స్వయంవరం" (తన భర్తను తాను స్వయంగా ఎంచుకునే పద్ధతి) ప్రతిష్టాకరమైన వివాహపద్ధతి. మత విషయాలకు స్త్రీకి అధికారం ఉండేది. యజ్ఞంచేసే "అధికారం"ఆమెకేవుండేది. అయితే అన్ని రంగాల్లోనూ ఆనాడు స్త్రీ పురుషునితో సమాన గౌరవ ప్రతిష్టలు కలిగిఉండేనని చెప్పడానికి వీలులేదు. మొదటినుంచీ పురుషునికి అనేకమంది భార్యలను పెళ్ళాడే హక్కువుండేది. రాజులకూ, సైన్యాధికారులకూ రాణివాసాలు [జనాన్‌ఖానాలు] ఉండేవి. వారివారి సంపన్నతలకు చిహ్నంగా అవి వెలిసేవి. "సీత"ను తప్ప మరొకరిని పెళ్ళి చేసుకోని రామునిపట్ల, సీతపట్ల రామునికుండిన ప్రేమపట్ల సమాజం అతి గౌరవంగా మాసేది. ప్రజావాక్యంపై సీతను రాముడు వదిలినా –సీత కోసం చివరిదాకా తపిస్తూనే వున్నాడు. రాముడు తప్ప-పురాణాలలో ప్రతిమహానుభావునికీ ఒక్కరికన్నాఎక్కువ మంది భార్యలు ఉన్నట్లు వర్ణించారు. ఒక్కరికన్నా ఎక్కువమంది భర్తల్ను పెళ్ళాడిన పురాణ స్త్రీ ఒక్క ద్రౌపదే; దానికీ పేరేకధ ఉన్నది.

వేదకాలం తర్వాత స్త్రీగౌరవం దిగజారడం ప్రారంభమైంది. ఇందుకు కారణాలు అనేకం. మత సంబంధమైన కార్యాల జరిగినప్పుడు సాధారణంగా వేవించే "సోమరసం" అనే మత్తుపానీయం ఆడవాళ్ళకు బాగా ఘాటుగా వుండేదని అందువల్ల వారిని మత కార్యాలకు దూరంగా వుంచారని ఒకకారణం చెపుతారు. ఉన్నతసంస్కారం లేని ఇతరజాతులు దాడిచేయడం, యుద్ధాలలో ఓడిపోయినవారి స్త్రీలను గెలిచినవారు మానభంగాలు చేయగల ప్రమాదం ఉండటాన్ని మరోకారణంగా చెపుతారు. అందువల్ల ఆడవాళ్ళ రక్షణకే ఆడవాళ్ళను ఇంటిగోడల మధ్య బంధించివేశారు. ఆనాటి పరిస్థితులను ఆకళింపు చేసుకొని స్త్రీల స్వాతంత్ర్యం గురించి హిందూమత స్మృతికారుడు మనువు ఈవిధంగా వ్యాఖ్యానం చేశాడు.–

బాలికగా ఉన్నప్పుడు తండ్రి
యవ్వనంలో భర్త
వృద్ధాప్యంలో లేదా
భర్తను కోల్పోయినప్పుడు
కుమారుడు స్త్రీలను కాపాడాలి:
స్త్రీకి స్వాతంత్ర్యార్హత లేదు. అని

ఈ విధంగా స్త్రీని సంరక్షించే వస్తువుగా మనువు భావించాడు. స్త్రీజన్మకు సార్థకత వివాహమేనని మనువు సూత్రీకరించాడు.

దీనితో బాలికల వివాహవయస్సు తగ్గిపోయింది. బాల్య వివాహాలు సంప్రదాయంగా మారాయి. ఆరోజుల్లో రచించిన నియమ నిబంధనలూ, ఆచార సాంప్రదాయాలూ స్త్రీకి అన్యాయంచేసి పురుషపక్షంగా రచించుకోవడం జరిగింది.

ఒకేసారి ఎంతమందినైనా భార్యలను చేసుకునే అధికారం మగవాడికిచ్చారు. మొదటిభర్త మరణించినా సరే మరోపెళ్ళి చేసుకునే అధికారాన్ని స్త్రీకి ఇవ్వలేదు.బాల్య వివాహాలు సంప్రదాయంగా మారగానే బాలిక విద్యాభ్యాసాన్ని నిలిపివేశారు. మత సంబంధమైన కార్యాల్లో సైతం స్త్రీలహక్కులు తొలగించివేశారు. ఈవిధంగాస్త్రీలు తమ సొంత వ్యక్తిత్వాన్ని కోల్పోయి, ఇంట్లోనూ బయటా – సమాజంలోకూడా పురుషులకు బానిసలుగా,

పేవికులుగా మారిపోయారు, ఆడదాని పరిస్థితి ఎంతదయనీయంగా మారిపోయిందంటే ఉన్నత హిందూ కుటుంబాలలో వితంతువులు మంచి వస్త్రాల్నిగానీ, నగలను గానీ ధరించకూడదు పరికడా కడుపునిండా తిననన్నా తిన కూడదు; ఏపవిత్రకార్యంలోనూ పాల్గొనకూడదు. అంటే కాదు మొత్తం గుండు చేయించుకోవాలి. పురుషునిని ఏ విధంగా కూడా ఆకర్షించరాదన్నది ఈ ఆచారం ఉద్దేశం అయివుండవచ్చు. ఈ క్రూరమైన ఆచారంపట్ల హిందువులు నిజానికి సిగ్గుపడాలి ముస్లిముల్లో ఆడవాళ్ళను పరదాలలో, బురఖాలలో బంధించి తాజాగాలి పీల్చుకోవడానికూడా వారు నోచుకోని పరిస్థితి సంకల్పించారు.

సంఘ సంస్కర్తలు

దాదాపు 17 లేదా 18 వందల సంవత్సరాలపాటు స్త్రీలు యిలా దాస్యంలో గడిపారు. ఆత్మ విశ్వాసం కోల్పోయి తమను తాము అబలలుగా భావించ సాగారు. రక్షణ–భద్రత కల్పించవలసిన వస్తువులుగా స్త్రీలను గురించి ప్రజలు సైతం భావించసాగారు. అయితే చరిత్రలో కొంతమంది స్త్రీలు పాలించే అవకాశాన్ని, తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశాలన్ని పొందారు. వీరిలో తారాబాయి, జియాబాయి, పన్నా, లక్ష్మీబాయి మొదలయినవారు పాలనారంగంలో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. అయితే అధికార పీఠానికి వారసత్వం "కుమారుని"కే దక్కేదిగాని "కుమార్తె"కు కాదు. మగ వారసుడు లేనప్పుడు మాత్రమే అధికారపీఠం ఆడవారికి లభించేది. భారతదేశంలో బ్రిటిష్ పాలకుల పరిపాలనా కాలంలో ఆలోచనాసరళి మారినట్లు కనిపిస్తుంది. ఆంగ్ల విద్యాబోధనవల్ల భారతదేశంలో కొత్త ఆలోచనా సరళి ప్రవేశించింది. 1789లో సంభవించిన ఫ్రెంచి విప్లవం ప్రపంచమంతటా స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నూతన భావాలను వ్యాపింపచేసింది. రాజా రామమోహనరాయ్, పండిత ఈశ్వరచంద్ర విద్యాసాగర్, జ్యోతిబాపూలే, అగర్‌కర్, కార్వే, పెరియార్, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి సంఘ సంస్కర్తలు ఫ్రెంచి విప్లవ లక్ష్యాల ద్వారా ప్రభావితులై మన దేశంలో చిన్న కులాలవారిపట్లా, మహిళలపట్లా జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి నడుం కట్టారు. "సతీ సహగమనం" ఆచారాన్ని రాజారామమోహన్ రాయగారు అంతమొందించారు. స్త్రీలు వితంతువులయితే పునర్వివాహం చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరమూ లేదని శ్రుతి వాక్యాలను ఉదహరిస్తూ పండిత ఈశ్వర చంద్ర విద్యాసాగర్ కృషి సలిపి, వితంతువుల పునర్వివాహాన్ని సమర్థించే చట్టాన్ని రూపొందించడంలో కృతకృత్యులయ్యారు. (ఆంధ్రదేశంలో కందుకూరి వీరేశలింగంపంతులుగారు–వితంతువుల పునర్వివాహ సంస్కరణోద్యమంలో అమోఘమైన కృషి సలిపారు) జ్యోతిబాపూలేగారు హరిజన బాలికలకోసం పాఠశాలకు స్థాపించారు. కార్వేగారు ప్రారంభించిన ఆశ్రమంలో యువతులయిన వితంతువులకూ, భర్తలు వదిలివేసినవారికీ, అనాథలకూ ఆశ్రయం కల్పించారు. స్త్రీ స్వాతంత్ర్యం గురించి ఆగర్‌కర్ అనేక వ్యాసాలు రచించారు.

సంఘ సంస్కరణా రంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కృషి అమోఘమయింది. హిందూ ధర్మశాస్త్ర చట్టాలను సమూలంగా సంస్కరించే హిందూకోడ్ బిల్లును ఆయన ప్రవేశపెట్టారు. భారత రాజ్యాంగ రచయితల్లో ప్రముఖులయిన డాక్టర్ అంబేడ్కర్ పురుషులతోబాటు స్త్రీలకుకూడా సమానమయిన హక్కులను కల్పించారు

అయితే స్త్రీలలో నిక్షిప్తమై వున్న మహాశక్తిని జాగృతపరచిన వారు మహాత్మాగాంధీగారు స్త్రీ విధవల పట్ల మహాత్మాగాంధీగారికి అచంచలమయిన విశ్వాసం వుండేది. మాతృమూర్తిగా స్త్రీకి బాధలుపడే శక్తి, ప్రేమించేశక్తి — సేవానిరతి అధికంగా వుంటాయని ఆయన అభిమతం. ఈ శక్తులను యీనాటి సమాజ వ్యవస్థలో స్త్రీలు తమ కుటుంబానికే పరిమితంగా ఉపయోగిస్తున్నారు. స్త్రీలు ముందుకువచ్చి తమ శక్తులను సాంఘిక

పేవకు ఉపయోగించినట్లయితే చాలా మేలు చేకూరు తుందని గాంధీజీ విశ్వసించారు యీనాటి సంఘంలో డబ్బుకూ, యంత్రానికీ, అధికారానికీ వున్న విలువ మనిషికి లేదని మనిషి విలువ పెరగాలంటే ప్రేమ, త్యాగం, సేవలకు ప్రాధాన్యత పెరగాలనీ— స్త్రీ పాలకు రాలయినప్పుడు యిది సాధ్యమనీ గాంధీగారి భావన. అయితే గాంధీజీ ఆశించిన ఆశలు వాస్తవమయినవని మనం భావించలేం. గత కొద్ది సంవత్సరాలుగా భారత దేశంలోనూ మిగతా దేశాల్లోనూ జరిగిన యిటీవలి చరిత్రను పరిశీలిస్తే స్వార్థపరత్వం, క్రౌర్యం, దమనపాలన ఆదవాళ్లకూడా సాధించగలరని రుజువయింది. అయితే భారతీయ మహిళలపట్ల గాంధీజీ వ్యక్తం చేసిన విశ్వాసాన్ని మనం విస్మరించ జాలం సామాన్య భారతీయ మహిళకు అన్ని అవకాశాలూ లభించినట్లయితే గాంధీజీ ఆశయాలను విజయంచేసి చూపించగలరనడంలో సందేహం లేదు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొనవలసిందిగా గాంధీజీ స్త్రీలను సైతం ఆహ్వానించారు. అనేకమంది మహిళలు ముందుకువచ్చి తమ శక్తివంచన లేకుండా స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. గాంధీజీ 14 అంశాల నిర్మాణ కార్యక్రమాన్ని కూడా రూపొందించారు. యిందులో అస్పృశ్యతా నివారణ, జాతీయభాషా ప్రచారం, మద్యనిషేధం, విదేశీవస్తు బహిష్కరణ, ఖాదీ-గ్రామీణ పరిశ్రమలలో తయారయిన వస్తువుల వాడకం మొదలయినవి యీ నిర్మాణ కార్యక్రమాలలో ప్రధానమయినవి. యీ కార్యక్రమాలలో గ్రామాలలోని సామాన్య స్త్రీలుకూడా పాల్గొనవచ్చు.

ఆధునిక మహిళ

ఆధునిక మహిళకు యీనాడు అనేక అవకాశాలున్నాయని మనం అంగీకరించక తప్పదు. విద్యార్జన చేయవచ్చు. రాజ్యాంగం ప్రకారం పురుషునితోబాటు ఆమెకు సమానమయిన పౌరహక్కులు వున్నాయి. స్త్రీ పురుషులకు వారు హిందువులుగానీ, క్రైస్తవులుగానీ, పార్శీలు గానీ, చట్టంలో సమాన ప్రతిపత్తి ప్రదానం చేశారు. ఒక్క- ముస్లిముల విషయంలో మాత్రం సనాతన మత సంప్రదాయాలే అమలు జరుగుతున్నాయి. ఈ నిబంధనలూ, చట్టాలూ స్త్రీలపట్ల చాలా అన్యాయంగా పరిణమిస్తున్నాయి. ముస్లిం పురుషుడు ఒకేసారి ఒక్కరికన్నా ఎక్కువమంది భార్యలను కలిగి వుండవచ్చు. ఎవరి ముందైనా సరే మూడుసార్లు "తలాక్" అని ఉచ్చరించడం ద్వారా చేసుకున్న భార్యను వదలిపెట్టవచ్చు. రాజ్యాంగం ఆదేశిక సూత్రాలలో దేశప్రజలందరికీ వర్తించే సామాన్య సివిల్ కోడును రూపొందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉండగలదని పేర్కొన్నారుగాని 31 ఏళ్ళు గడిచినా ఈ రంగంలో ఎటువంటి కృషీ జరుగలేదు. అయితే ఈ ఒక్క విషయాన్ని విస్మరించినట్లయితే యీనాడు కనీసం కాగితాలపైనయినా స్త్రీలకు పురుషులతో సమానమయిన హక్కులున్నాయని అంగీకరించక తప్పదు.

సంప్రదాయం పాత్ర

స్త్రీ ప్రగతికి యిలా అనేక దారులు తెరచి వున్నప్పటికీ— రాజ్యాంగం, చట్టం ఆమెకు అండగా వున్నప్పటికీ సమాజంలో సంప్రదాయాల పాత్ర బలీయంగా యిప్పటికీ వున్నది. సంప్రదాయాలు పురోగమనానికి అనేకమయిన అడ్డంకులను కలుగజేస్తూ వున్నాయి. గ్రామాలలో యీనాటికీ బాలికలను బాలురకన్నా నీచంగా చూస్తారు. స్త్రీని యిప్పటికీ పురుషుని స్వంత ఆస్తిగా భావిస్తారు. స్త్రీ పట్ల సమాజం వైఖరి పురుషునితో సమానంగా లేదు. పురుషుడు, తన ఆనందానికి, అనుభవానికీ ఉపయోగించుకునే వస్తువుగానే స్త్రీని భావిస్తున్నారు. మన పత్రికల్లో స్త్రీలపట్ల అనేక నీచపు హాస్యోక్తులుండటం మనం గమనించవచ్చు. సెక్సు కథలు బాగా వుండే మన సాహిత్యం విరివిగా అమ్ముడౌతుంది. మన చిత్రాల్లో స్త్రీ అంగాల ప్రదర్శనపు ఆకర్షణ విపరీతంగా వున్నది.

వివాహాల్లో బాలికలు ఎంత విద్యావంతులైన, ఉద్యోగంచేసి సంపాదిస్తున్న వారైనాసరే, బాలికల తలిదండ్రులు వరునికి పెద్దమొత్తాల్లో వరకట్నాలు చెల్లించే దురాచారం కొనసాగుతూనే వున్నది. జయప్రకాశ్ నారాయణగారు అన్నట్లు బాలుర తలిదండ్రులు లంచాలు తీసుకొని, అక్రమ మార్గాలద్వారా ధనార్జన చేయడం వంటిదే.

మహిళలపట్ల మొదట మనవైఖరిమారాలి. స్త్రీలు పురుషుల మాదిరిగా సమాన వ్యక్తిత్వంగల మనుషులేనని, సమాన హక్కులుగల పౌరులేనని, జాతి నిర్మాణంలో సమాన పాత్రవహించగల సమర్థులేనని సమాజం గుర్తించేటట్లు కృషిచెయ్యాలి. స్త్రీకూడామనిషే. పురుషునికుండే లక్షణాలు అనేకం స్త్రీకికూడా ఉన్నాయి. తేడాలు చాలాస్వల్పం. స్త్రీల మెదడు చిన్నగా ఉంటుందనీ, బరువులో కూడా తేలికగా ఉంటుందనీ ఒక పిచ్చి అభిప్రాయం పూర్వకాలంలో కూడా వాడుకలో ఉండేది. ఈ అభిప్రాయం నిరాధార మైనదని విజ్ఞానశాస్త్రం రుజువు చేసింది. స్త్రీ ఎక్కడ అవకాశం దొరికినా తన ప్రతిభనూ, శక్తి సామర్థ్యాలనూ బాగా ప్రదర్శించింది. శారీరకంగా స్త్రీ పురుషునికన్నా బలహీనురాలుకావచ్చు. అయితే ఈనాటి విజ్ఞానశాస్త్రయుగంలో శారీరక బలానికి ఉండే విలువలు అతిస్వల్పం. జీవితంలో విజయసాధనకు తెలివి, ప్రతిభ వ్యవస్థీకరణ శక్తి, యుక్తి, సామర్థ్యం, దీక్ష మొదలయినవి అత్యంతప్రాధాన్యత వహిస్తాయి. అంతేకాదు శారీరకంగా స్త్రీ బలహీన పడడానికి సంప్రదాయమే కారణం. ముఖ్యంగా ఉన్నత కుటుంబాలలో స్త్రీ సౌందర్యానికీ, పాతివ్రత్యానికి ఉన్న ప్రాముఖ్యతయే దీనికికారణం. చెమటోడ్చిపనిచేసే శ్రామికవనితలూ, అడవుల్లో పనిచేసే గిరిజన స్త్రీలు – పట్టణాల్లో విద్యావంతులయిన అనేకమంది నాగరిక స్త్రీలకన్నా చాలా ఆత్మవిశ్వాసం, ఆత్మస్థయిర్యంతో వుంటారు. అందుకని చైతన్యవంతులయిన మహిళా కార్యకర్తలు, సంఘసంస్కర్తలూ ప్రగతిశీలురయిన పురుషులూ స్త్రీలపట్ల సమాజ వైఖరిని సరిదిద్దవలసిన అవసరం ఎంతయినా వున్నది.

పనిచేసే స్త్రీలు

మధ్యతరగతి స్త్రీలూ, ఉన్నత వంశాలలోని స్త్రీలూ తప్ప శ్రామిక కుటుంబాల్లో స్త్రీలు పొలాల్లో చిరకాలంగా పనిచేస్తూనే వున్నారు. కుటీర పరిశ్రమలలో కూడా స్త్రీలు కష్టించి పనిచేయడం అలవాటే. పరిశ్రమల రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విద్యావ్యాప్తివల్ల స్త్రీలు పనిచేసే రంగాలు చాలా విస్తృతం అయ్యాయి. విద్యారంగంలోనూ, వైద్యరంగంలో ముఖ్యంగా నర్సింగులో గుమాస్తాలుగా, మందులు తయారుచేసే సంస్థలలో ఎక్కువమంది యిప్పుడు స్త్రీలే పనిచేస్తున్నారు. పెరుగుతున్న ధరలూ, పెరుగుతున్న జీవన ప్రమాణాలూ స్త్రీలు పనిచేయడాన్ని అనివార్యం చేస్తున్నాయి. అదొక పక్షం. అయితే విద్యార్జనవల్ల, యింటి బయటికెళ్ళి పనిచేయాలన్న కోరికకూడా ఆడవాళ్ళలో బాగా పెరిగింది. కేరీయరు నిర్మించుకోవాలని, గౌరవ ప్రతిష్టలు సంపాదించుకోవాలన్న ఆకాంక్ష స్త్రీలో బాగా పెరిగి వివిధ రంగాలలో పనిచేసి ప్రతిభా ప్రతిష్టలు సంపాదించాలని యీనాటి స్త్రీ తహ తహ పడుతున్నది.

అయితే స్త్రీలు ఉద్యోగంలో చేరే విషయంలో అనేక మతపర అభ్యంతరాలు వున్నాయి. ఉద్యోగంచేసే స్త్రీలు తమ స్త్రీ సహజత్వాన్ని కోల్పోతారని ఒక వాదన. స్త్రీలు కూడా వుద్యోగాలు చేస్తే పురుషుల్లో నిరుద్యోగం పెరుగుతుందని మరో వాదన. యింటి ప్రశాంతతకు భంగం వాటిల్లుతుందని మూడవ వాదన. మొదటి రెండు వాదాలూ పూర్తిగా నిరాధారమయినవి. స్త్రీ పాతివ్రత్యానికి సంబంధించిన పాత భావాలు మారాలి. స్త్రీ సాంఘిక రంగంలో ఎక్కువగా పాల్గొన్నంత మాత్రాన, ఎక్కువగా సాహసం అభ్యసించినంత మాత్రాన ఆమె పాతివ్రత్యాన్ని కోల్పోతుందని భావించడం సరయినదికాదు. సమానత్వం గురించి ఆలోచిస్తున్నప్పుడు పాతివ్రత్యం లేదా పవిత్రత అనే భావనను స్త్రీ-పురుషులకు సమానంగా

ఆపాదించాల్సి వుంటుంది. స్త్రీలుకూడా పనిచేయడం మొదలుపెడితే పురుషులకు పనులు దొరికే అవకాశాలు తగ్గుతాయన్న వాదంలో కూడా పసలేదు. మనదేశంలో విరుద్యోగసమస్య అత్యంత తీవ్రరూపంలో వున్నమాట నిజమే. అయితే దాన్ని కేంద్రంలోనూ, వివిధ స్థాయిల్లోనూ సక్రమమయిన ప్రణాళికలను రూపొందించడం ద్వారా పరిష్కరించాలి. వైతుకుంటుంబాలలో— ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం మంది స్త్రీలు యిండ్లు దాటి బయట పనులు చేస్తూనేవున్నారు. స్త్రీ అయినా— పురుషుడయినా సామర్థ్యం, యోగ్యతా వున్నవారికి పనిచేసే అవకాశం కూడా లభించాలి.

ఆధునిక స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం చాలా అవసరం. అతి ఉన్నత కుటుంబానికి చెందిన స్త్రీ అయినప్పటికీ— భర్త వదిలివేస్తే ఆమెను సమాజం చాలా చిన్నచూపు చూసే అలవాటు ఎనకు తెలసు. ఆమెకు స్వేచ్ఛ వుండదు; ఆత్మవిశ్వాసం ఉండదు: దయనీయమయిన పరిస్థితికి దిగజారుతుంది. వితంతువు పరిస్థితి కూడా అంతే. చిన్నతనంలో అంటే యువతిగా వున్నప్పుడు పనిచేసి వుండకపోతే నడివయస్సులో ఉద్యోగం లభించడం చాలా కష్టం.

ఉద్యోగం చేస్తున్న స్త్రీలకు వైతం స్వేచ్ఛ ఉండటం కదాచితుగానే వుంటుంది. ఓటుంబానికి పెద్ద మగవాడు. కుటుంబాన్ని తీర్చిద్ది అధికారం మగవాడిదే. అయితే స్త్రీ విద్యావంతురాలయి తన స్వంత వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నప్పుడు, తన శక్తిసామర్థ్యాలను గ్రహించుకొని వినియోగించుకున్నప్పుడు కుటుంబ భవిష్యత్తువేకాదు, జాతి భవిష్యత్తును సయితం తీర్చిదిద్దడంలో సక్రియమయిన పాత్ర వహించ గలుగుతుంది. మన సాంఘిక, రాజకీయ, జాతీయ సమస్యలను గురించి స్త్రీలు అవగాహన చేసుకోగలిగినప్పుడు జాతివితరం ఎలా రూపొందుతున్నదో, యువతరం సమస్యలేమిటో ఆలోచించి, విచేచించుకొని సరయిన చర్యలు తీసుకోగలరు. యువతరం యీనాడు అరాచకంవైపు మొగ్గుతున్నదంటే దానికి వారిని మాత్రమే విందిచి ప్రయోజనంలేదు. ఈ యువతరం తలిదండ్రులయిన నడివయస్సులో వున్న వారూ, రాజకీయ నాయకులు కూడా ఇందుకు బాధ్యత వహించవలసి వుంటుంది. స్త్రీకి ఆత్మవిశ్వాసం, స్వయం శక్తి — ఆలోచన పెరగాలన్నా. స్వయం శక్తిసామర్థ్యాలను దేశశ్రేయస్సుకు ఉపయోగించాలన్నా ఆమెకు ముందు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి.

పనిలో— ఉద్యోగాల్లో వుండే స్త్రీలను యిప్పటికీ— పురుషులకన్నా తక్కువగా, అసమానంగా, అన్యాయంగా చూడటం అలవాటు. సాంకేతిక విప్లవం తొలిరోజుల్లో— శ్రమించేవారి అవసరం ఎక్కువగా వున్నందువల్ల నయితేనేమి, పారిశ్రామిక రంగంలో నియమనిబంధనలు అప్పటికి రూపొందకపోవడంవల్ల నయితేనేమి స్త్రీలు ఉద్యోగాల్లో చేరడాన్ని బాగా ప్రోత్సహించారు. స్త్రీలు చౌకగా లభించే శ్రామికులుగా వుండేవారు. క్రమంగా కార్మిక ఉద్యమాలు బలపడ్డాయి. అనేక నిబంధనలూ, పరిమితులూ, రక్షణలూ అమలులోనికి వచ్చాయి. మాతృత్వాన్ని పరిరక్షించాలని రాజ్యాంగం కూడా ప్రకటించింది. అందువల్ల ప్రసవం సమయంలో స్త్రీకి జీతంతో కూడిన సెలవు ఇవ్వవలసి వుంటుంది. స్త్రీ కార్మికుల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లూ, మూత్రశాలలూ మొదలయిన పారిశుధ్య సౌకర్యాలను సమకూర్చవలసి వుంటుంది. పనిచేసే స్త్రీ కార్మికుల సంఖ్య ఒక నిర్ణీత అంకెకు మించినప్పుడు శిశుసంరక్షణకోసం కూడా కర్మాగారాలలో ఏర్పాట్లు చెయ్యవలసి వుంటుంది. సమానమయిన వేతనాలుండాలనే డిమాండు ఇప్పుడిప్పుడే బలం పుంజుకుంటున్నది. కొన్ని రంగాలలో యిది నిబంధన అయి అమలు కూడా జరుగుతున్నది. ఈ కారణాలవల్ల— ఈ నిబంధనల నన్నిటినీ తప్పనిసరిగా పాటించవలసి రావడంవల్ల యజమానులు స్త్రీలను ఉద్యోగాల్లో పెట్టుకునే విషయంలో చాలా అనాసక్తి కనబర

చడం అనుభవంలోకి వస్తున్నది. ఆడవాళ్ళకు ఉద్యోగా లిచ్చినా పెళ్ళయినవాళ్ళకు ఉద్యోగాలివ్వడానికి ్రియజమా నులు వెనకాడతారు. అంటే మాతృత్వానికి రాజ్యాంగం ప్రకారం భద్రత కల్పించినప్పటికీ— ఆచరణలో దీన్ని తరుచుగా పాటించడంలేదని తెలుస్తున్నది.

విద్యా రంగంలోనూ, ప్రభుత్వోద్యోగులలోనూ తప్పిస్తే— అనేక రంగాలలో ఆడవాళ్ళను నిపుణమైన పదవుల్లో నియమించడంలేదని కూడా మనం గ్రహించ వచ్చు. ఆ పదవికి కావలసిన శిక్షణ వారికి లేదని వాదిస్తారు. ఈ వాదన నిజమే అయితే మహిళలకు ఆయా వృత్తులలో శిక్షణ గరిపే అవకాశాలను మనం పెంపొందించవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో కొన్ని సంఘాలకు యావజ్జీవ సభ్యులుగా మహిళలు చేరడానికి అవకాశం లేకపోవడం, ఫలితంగా ఆయా సంస్థల శాఖాధిపతులుగా వారు పదవులను అధిష్టించలేకపోవడాన్ని కూడా మనం గమనించగలం. సమాన పదవికి సమాన వేతనం అన్న సిద్ధాంతాన్ని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికీ అనేక రంగాలలో స్త్రీలకు తక్కువ వేతనాలివ్వడం ఆచరణలో జరుగుతూనే వున్నది. వారిని ముద్దమ్‌లుగా గానీ, సూపర్‌వైజర్లుగాగానీ, అర్హత వున్నప్పటికీ నియమించడం లేదు. అందువల్ల అనేక రంగాలలో— పరిశ్రమలలో స్త్రీ కార్మికుల సంఖ్య తగ్గిపోతున్నది.

సామాజిక సామూహిక బాధ్యత

స్త్రీలు బయటికి వచ్చి పనులు చేయడానికి పూనుకున్నప్పుడు ఎదురయ్యే యదార్థ సమస్య పిల్లలను చూసే సమస్య పారిశ్రామిక విప్లవానంతరం సమిష్టి కుటుంబాల పాత వ్యవస్థ చెల్లాచెదురయిపోయింది. చిన్న కుటుంబాల కొత్త వ్యవస్థ రూపొందింది. స్త్రీ-పురుషులిద్దరూ ఉద్యోగాలు చెయ్యడానికి బయటికి వెళితే— ఇంట్లో పిల్లల్ని చూసేవారు ఎవరూ వుండరు. యీ సమస్య చాలా తీవ్రమయిన సమస్య. అయితే సమాజం సామూహికంగా కృషి చేసినట్లయితే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో శిశు సంరక్షణ కేంద్రాలు, బాలబాలికల విశ్రాంతి కేంద్రాలూ యీ సమస్యకు పరిష్కారాలుగా పైకి వచ్చాయి.

భారతదేశం వంటి మనదేశంలో యీ సమస్యను ఎక్కువ ఖర్చుకాని పద్ధతిలో చౌకగా పరిష్కరించవలసి వుంటుంది. ప్రస్తుతం పెద్ద పెద్ద నగరాల్లో కొన్ని శిశు సంరక్షణ కేంద్రాలు చాలా తక్కువగా వున్నాయి. అన్ని ప్రాంతాలనుండీ ఆడవాళ్ళు వాటిని ఉపయోగించుకొనలేకపోతున్నారు. పైగా అవి చాలా ఖరీదయినవి కూడా. విజ్ఞానికి ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలూ, సాంఘిక కార్యకర్తలూ అందరూ కలిసి సమిష్టిగా ఈ సమస్యను పరిష్కరించవలసి వున్నది. అంతవరకు మహిళా సంఘాలు నిర్వహించే కొన్ని సాంఘిక సంస్థలూ, అవసరమయిన మ్యూనిసిపాలిటీల సహకార కృషివల్ల ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు. అలాగే అవసరమయిన తల్లులకోసం రొట్టెలూ, కూరగాయలూ సరఫరా చేసే కొన్ని కేంద్రాలనుకూడా నెలకొల్పవచ్చు. బట్టలు ఉతుక్కోవడం వంటి కొన్ని పనులను సమిష్టిగా సహకార పద్ధతిలో పరిష్కరించుకోవచ్చు.

ఇంటి బయటికివెళ్ళి ఉద్యోగం చేసే స్త్రీ - కేవలం ఇంటిపనులు మాత్రమే చేసుకునే స్త్రీ కన్నా మాతృమూర్తిగానూ, యిల్లాలుగానూ చాలా శ్రేష్ఠంగా వుండటాన్ని అనుభవంలో మనం చూడగలం. పరిసరాలను చూసి, పిల్లల అవసరాలనూ, ఆకాంక్షలనూ అవగాహన చేసుకొని, ముందు జాగ్రత్తపడే స్వభావాన్ని, వ్యవస్థీకరణ సామర్థ్యాన్ని పెంచుకొనడానికి బయటి పని దోహదం చేస్తుంది. విద్యావంతురాలయిన తల్లిని పిల్లలు అధికంగా గౌరవిస్తారు.

అందువల్ల బయటిపనుల్లో స్త్రీలు పాల్గొనడంవల్ల అనేక ప్రయోజనాలున్నాయి.

రాజకీయ రంగం

రాజకీయ రంగంలో స్త్రీలు యింకా ఎక్కువ శ్రద్ధ సక్తులు చూపవలసివున్నది. రాజకీయాలనుంచి దూరంగా వుండాలనే మన స్తత్వం యీనాడు మహిళల్లో మనకు తరుచుగా కనిపిస్తూ వున్నది. రాజకీయరంగం మగవాళ్ళ సొత్తేనని తరతరాలుగా భావిస్తూ వుండటమే దీనికి కారణం కావచ్చు. వోటర్లుగా స్త్రీలు యీనాడు చాలా సచేతనులై — తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారు. అయితే రాజకీయ పార్టీలలో పనిచేయడానికీ— ఎన్నికలలో పోటీ పార్టీ పార్లమెంటరీ విభాగంలో పనిచేయడానికి ముందుకు వస్తున్న స్త్రీల సంఖ్య అల్పమేనని చెప్పకతప్పదు. బహుశా రాజకీయ రంగంలో పెచ్చు పెరుగుతున్న కాలుష్యాన్ని స్త్రీలు అసహ్యించుకుంటూ వుండవచ్చు. రాజకీయ రంగం పునాదులు అస్థిరంగా వుండటంపట్ల వారిలో భయాందోళనలు కూడా వుండే వుండవచ్చు; ఏమయినప్పటికీ రాజకీయ రంగంలో పెచ్చు పెరుగుతూవున్న కాలుష్యాన్నీ-ధనం ప్రాబల్యాన్ని తగ్గించాలంటే ఎక్కువమంది స్త్రీలు రాజకీయ రంగంలో ప్రవేశించవలసి వుంటుంది. కనీసం స్థానిక సంస్థలనైనా స్త్రీలు సంపూర్ణంగా కైవసం చేసుకొని రాజకీయ రంగాన్ని అట్టడుగునుండి శుభ్రం చెయ్యడానికి పూనుకోవలసి వున్నది. మునిసిపాలిటీలలో, గ్రామ పంచాయితీలలో, జిల్లాపరిషత్తులలో నాయకత్వ పదవులను చేపట్టి తమ శక్తిసామర్థ్యాలను సానబట్టుకోవచ్చు.

క్రిందటి పదకొండు సంవత్సరాలు మన భారత దేశంలో ఒక స్త్రీ ప్రధానిగా పరిపాలించింది. యీ విషయం పట్ల మనమంతా గర్వపడ్డాము. మొదటి కొన్ని సంవత్సరాలపాటు ఆమె తన శక్తిసామర్థ్యాలను ప్రదర్శించింది. ఆ తర్వాత ఆమె నియంతృత్వ పాలన ప్రారంభించి స్వయంగా నియంతగా మారింది. యీ సంఘటనను మనం సరిగ్గా అవగాహన చేసుకోవలసి వుంటుంది. హిట్లర్, ముస్సోలినీ, స్టాలిన్ వంటి పురుషులు తమ శక్తిసామర్థ్యాలను నియంతలుగా, క్రూరులుగా మారడానికి వినియోగించుకున్నంత మాత్రాన పురుషులంతా అంతేనని సిద్ధాంతీకరించడం ఎలా భావ్యంకాదో— అలాగే పరిపాలనాయంత్రాంగం గుప్పిట్లోకి వస్తే ఆడవాళ్ళందరూ నియంతలుగా మారిపోగలరని, శ్రీమతి యిందిరాగాంధీని ఉదహరించి నిర్ణయానికి రావడంకూడా సబబుకాదు. స్త్రీ ప్రధానమంత్రి అయినందుకు గర్వించిన వారి కందరికీ ఆమె నిరుత్సాహాన్ని కలుగజేసింది.

ప్రజాస్వామ్య సోషలిజమే ఏకైకమార్గం

స్త్రీలకు పురుషులతో సమానమయిన అవకాశాలు లభించాలంటే, స్త్రీ వ్యక్తిత్వం సమగ్రంగా, సంపూర్ణంగా వికసించాలంటే— ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజం ఒక్కటే సరైన పరిష్కారమార్గం. ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛ పునాది. అయితే అనవసరమైన అతిస్వేచ్ఛను సోషలిజం అదుపులోపెట్టి, ధనిక వర్గాలనూ, బలహీన వర్గాలనూ ప్రత్యేక సౌకర్యాలు కల్పించే పైకి తీసుకొని వస్తుంది. సమానత్వం — సౌభ్రాతృత్వాలను సోషలిజం విశ్వసిస్తుంది. ప్రతివ్యక్తి తన శక్తి వంచన లేకుండా పనిచెయ్యాలి: ప్రతివ్యక్తి తన శక్తికి మించకుండా అనుభవించాలి.

సోషలిజం ఆలోచనాసరళి అది. అందువల్ల స్త్రీల పరిమితులను సోషలిజం అవగాహన చేసుకొంటుంది. గర్భిణీస్త్రీకి, లేదా చంటిపాప తల్లికి పనిచేసే సామర్థ్యం తగ్గగలదని అయితే, అవసరం మాత్రం పెరుగగలదనీ— తనకే కాక తన గర్భంలో లేదా తన ఒడిలో పెరుగుతున్న మరోప్రాణికి సైతం అవసరాలుంటాయన్న వాస్తవాన్ని సోషలిజం గ్రహిస్తుంది. ఈ పని కేవలం తన స్వంత అవసరమేకాదు స్త్రీకి. మొత్తం సమాజం పక్షాన ఆమె ఈ గురుభారాన్ని మోస్తూవున్నది కనుక తక్కువ పనిచేసి ఎక్కువపొందే హక్కు ఆమెకు ఉంటుంది. స్త్రీలు తమ వ్యక్తిత్వాన్ని వికసించుకోవడానికి వీలు

సోషలిజంలో అనేక సామూహిక సదుపాయాలు రూపొందాలి. సోషలిస్టు దేశాలలో తల్లులకూ— గర్భిణీ స్త్రీలకూ— శ్రమ తక్కువగా వుండే పనులను యిచ్చి ఎక్కువ సౌకర్యాలూ, ఎక్కువ సదుపాయాలూ సమకూరుస్తారు. శిశువులను సక్రమంగా పెంచుకోవడానికి వారికి ప్రత్యేకమైన అలవెన్సులు కూడా యిస్తారు. జనాభా పెచ్చు పెరిగిపోతున్న— వెనుకబడివున్న మన దేశం వంటి దేశంలో యిది సాధ్యపడకపోవచ్చు. యిందులోవున్న సామంజసత్వాన్ని మనం అంగీకరించక తప్పదు.

సోషలిజాన్ని అమలుపరచని ప్రజాస్వామ్య దేశాలలో స్త్రీలకు అన్నిరకాల స్వేచ్ఛలూ వుంటాయి. అయితే పేద స్త్రీలకు— అట్టడుగు మహిళలకు అవకాశాలు లభించవు— ఈ దేశాలలో పేద మగవాళ్ళ పరిస్థితి కూడా అంతే ననుకోండి.

ప్రజాస్వామ్యం లేకుండా కేవలం సోషలిజాన్ని మాత్రమే అనుసరించే దేశాలలో, అంటే కమ్యూనిస్టు దేశాలలో లైంగిక సమానత్వాన్ని విధిగా పాటిస్తారు. అయితే ప్రజాపీకంపైన జాతిపరంగా అనేక రకాలైన ఒత్తిడులు కూడా వుంటాయి. జనాభా పెరుగుదల సమస్యను పరిష్కరించుకోవలసిన అవసరం ప్రతి దేశానికి వున్నదన్నమాట నిజమే. అయితే గర్భనిరోధం ఆవశ్యకతను ప్రజలకు నచ్చచెప్పకుండా బలవంతంగా గర్భనిరోధపు శస్త్రచికిత్సలు చేయడం కమ్యూనిస్టు దేశాల పద్ధతి. ప్రజా సహకారం పొంది, సహకార ప్రాతికదికపై మార్పులు తీసుకొనిరావడం ప్రజాస్వామ్యదేశాల మార్గం. కమ్యూనిస్టు దేశాలలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలూ, సమిష్టి శిశుసంరక్షణ కేంద్రాలు, పిల్లలకు సమిష్టి విశ్రాంతి గృహాలూ ఏర్పాటుచేసి వాటి వాడకాన్ని బలవంతంగా అమలు జరిపించడం తరచుగా జరుగుతుంది. అనేకమంది స్త్రీలు ఈ పద్ధతులను స్వచ్ఛందంగా ఆమోదించరు. ఇస్రాయిల్‌లో కిబుబుగ్ - మాషేన్— రెండూ వున్నాయి. కొన్ని కిబుట్జుగ్‌లు చాలా తీవ్రమైనవి. అయితే బలవంతంలేదు. ప్రజలు తమ జీవన సరళి ఎలా వుండాలో నిర్ణయించుకోవడానికి స్వేచ్ఛ వున్నది. పిల్లలను సామూహికంగా పెంచే— తీవ్రవైఖరి కిబుట్జుగ్‌లు ఎక్కువ ప్రజాదరణను పొందడం లేదు. తమతమ పిల్లలను ఇంటిదగ్గరే పెంచి పెద్దచేసుకోవడాన్ని తల్లులు యిష్టపడుతున్నారు. అక్కడి ప్రజలు సమిష్టి వ్యవసాయాన్ని అంగీకరించారు కాని పిల్లల పెంపకాన్ని సమిష్టిగా సాగించే పద్ధతి అంగీకరించలేదు.

కమ్యూనిస్టు దేశాలలో అధికారపక్షం— శ్రామికుల శక్తి అధికంగా కావాలనుకున్నప్పుడు స్త్రీలుకూడా పని చేయడాన్ని బలవంతంచేస్తారు. కొన్ని సందర్భాలలో అసహ్యకరమైన నిబంధనలు కూడా చూడవచ్చు. భార్యా భర్తలను ఒకేచోట ఉండనివ్వకపోవడం. కొన్ని సందర్భాలలో అందరికీ ఒకే పెద్ద బారకాసులో వేయడం— దంపతులకు ఏకాంతం లేకుండా చేయడం కూడా జరుగుతుంది. దేశానికి స్త్రీ-పురుషులు ఉభయులూ శ్రమించడం అవసరమని చెప్పి, పిల్లల్ని వారినుండి దూరంగా తీసుకొని వెళ్తారు. భయ విముక్తి— వ్యక్తిత్వ వికాసానికి పునాది.

దండనశక్తి— బెదిరింపూ, బలవంతమే పునాదిగాగల కమ్యూనిస్టు దేశాలలో "భయవిముక్తి"కి ఆస్కారమే లేదు. సహకార సంకల్పం లోపిస్తుంది. మానవ మనస్తత్వ శాస్త్రానికీ, శిశుమానసిక శాస్త్రానికీ కమ్యూనిజంలో ఎలాంటి స్థానమూ లేదు. పై రెండూ ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆధునిక శాస్త్రాలని వేరే చెప్పనవసరంలేదు. ప్రజాస్వామ్యంలో మానవ మనస్తత్వ శాస్త్రానికీ, శిశుమానసిక విజ్ఞానానికీ, స్త్రీ మనస్తత్వ శాస్త్రానికీ— అత్యధిక స్థానం వుంటుంది. అంతేకాదు మానవ హక్కులకూ, మానవ జీవితానికీ, మానవుల స్వేచ్ఛకూ, మానవ సంకల్పానికీ నియంత్రత్వ పద్ధతిలో

ఎటువంటి ప్రాధాన్యతాలేదు. సమాజాన్ని మార్చడంలోనూ, పరివర్తనలను తీసుకొనిరావడంలో శక్తి సామర్థ్యాలను వియంత్రృత్వం తాత్కాలికంగా ప్రదర్శించవచ్చు. కాని అవి శాశ్వతం కావు సరికదా— స్వేచ్ఛా స్వాతంత్ర్యాలూ, సమానత్వ సౌభ్రాతృత్వాలనే ప్రాథమిక ఆశయాలను పెంపొందించడానికి వియంత్రృత్వాలు అసలు పనికిరావు.

అందువల్ల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు నిండుగావుండి, ఆరోగ్యప్రదమైన సమాజ వ్యవస్థ స్థాపన జరగాలంటే— స్త్రీలూ, పురుషులూ, సమాజంలోని అన్ని వర్గాలకూ న్యాయం చేకూరి తమ తమ వ్యక్తిత్వాలు వికసించుకోవడానికి సర్వ అవకాశాలూ అందరికీ లభించాలంటే— ప్రజాస్వామ్య సోషలిజమే ఏకైక మార్గం.


*

ఆలోచనా విధానం....

"కార్యక్రమాలు స్పష్టీకరించబడిన సూత్రాలు. సూత్రాలు సర్వసాధారణంగా చెప్పబడిన కార్యక్రమాలు. ఈ పరస్పర సంబంధాలను గమనించకుండా నేటి భారత రాజకీయ ఆలోచన స్పష్టమైన అర్థంలేని సర్వసాధారణమైన సూత్రాల బురదలో అటూ యిటూ పొర్లాడుతూంది. ఈ విధంగా అపార్థం చేసుకోవడంవల్ల ఆలోచన, ఆచరణ తప్పుత్రోవ పడుతున్నాయి. అన్యమార్గాల ననుసరించే, అసలు ఏ మార్గములేని రాజకీయ పార్టీలు సమానత్వ – సమృద్ధి – ప్రజాస్వామ్యం – సోషలిజం అనే సాధారణ సూత్రాలను తమతమ పతకాలపై ధరిస్తున్నారు. అస్పష్టమైన అర్థములేని ఆ సూత్రాలు ఆలోచనను సరిదిద్దలేవు. ఆచరణను ఋజుమార్గమున పెట్టలేవు. అవి ఎటొచ్చి చర్చలలో ఒక విధంగా మాట్లాడుటకు, యుక్తి యుక్తమైన పదజాలాన్ని ఉపయోగించుటకు మాత్రము అవకాశాలు కల్పిస్తాయి భారతీయ మనస్సు స్పష్టంగాలేని సాధారణమైన ఊహాజనితమైన వాటినుంచి ఏర్పడిన కపటస్వాతంత్ర్యం చూచి సాంప్రదాయసిద్ధంగా సుఖిస్తూంది. నేడు భారతదేశంలో ఊహాజనిత సోషలిజం గురించి అర్థరహితమైన చర్చలు జరిపి సంతృప్తి పడుట జరుగుతూంది అట్టి సోషలిజంతోనే అన్ని పార్టీలు సంబంధాలు కలిగియున్నాయి. భారత ప్రజలు వీనిని ఆపుచెయ్యాలి. అస్పష్టమైన సాధారణ సూత్రాలకు స్పష్టమైన అర్థం చెప్పమని తమ తమ రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలి."

— లోహియా

స్త్రీల అసలు సమస్యలు



కమలాదేవి చటోపాధ్యాయ

శ్రీ మొరార్జీ దేశాయి స్త్రీ జాతినే వంచించారని ఈ మధ్య ఓ చిన్న గాలిదుమారం రేపడం జరిగింది. నాకన్నిటికంటే ఆశ్చర్యం వేసింది, ఈ దుమారం బయలుదేరడిసి, నడిపిన వారి యోగ్యతా యోగ్యతల గురించి. నిజానికి వారి లక్ష్యం మంచిదే. ఎందుకంటే ఏ అవమానాన్ని కూడ త్రిప్పి కొట్టకుండా వుండకూడదు. అయితే ఇదే హేతువును ఆధారం జేసుకొని ఆ నాయకులను నేను కొన్ని ప్రశ్నలడుగుతాను. స్త్రీజాతితో సహా మొత్తం దేశ ప్రజలకే తీరని అవమానాలు ఎదురయినప్పుడు మీరంతా ఏంజేస్తున్నారు?

ఎంతోమంది మహిళలను నిర్బంధించి జైళ్ళలో ఉంచారు. కనీసం వారిమీద ఆరోపింపబడిన నిందలేమిటో తెలియ చేయలేదు. కొంతమంది వనితలను వారు అప్పటికే నిర్బంధింపబడిన పురుషుల భార్యల్ని ఆమిషతోనే జైలులో పెట్టారు. ఈ వనితలు ఏవిధమయిన రాజకీయ కార్యకర్తలు కూడా కాదు. సాహితీలోకంలో అత్యున్నత స్థానాన్ని అలంకరించి అనేక అవార్డులను గెలుచుకున్న ఒక విఖ్యాత కవయిత్రిని బొంబాయి రాయల్ ఏసియాటిక్ సొసైటీ గ్రంథాలయంలో తన రచనా వ్యాసంగంలో మునిగి ఉండగా అరెస్టు చేశారు. మూల గ్రంథాల పరిశోధనలోనే గాకుండా గిరిజనుల సంక్షేమ కార్యక్రమాలలో సేవాకర్తగా కూడా దుర్గాభగవత్‌కు మంచి పేరున్నది. ఆమె చేసిన నేరమంటూ ఏమిటంటే నలుగురూ కూర్చుని పిచ్చాపాటీగా మాటాడుకుంటున్న సందర్భంలో తన నిరసన భావాలను వ్యక్తం జేయడమే, అదీ బహిరంగసభలో కాదు సుమా. అంతే టూసా కింద శిక్షాస్మారాలయింది. మన స్త్రీల గౌరవాన్ని కాపాడటమే తమ ఆత్మ ప్రబోధంగా చెప్పుకునే మహిళా మణులంతా ఆనాడేమయ్యారు? పైన ఉదహరించిన చర్యపట్ల తమనిరసనను ఎవరో ఒకరు ఎందుకు వెళ్ళగక్కలేదు. ? ఈమె ఏనాడూ రాజకీయ కార్యకర్తగానూ ఉండలేదు సరిగదా ఏ పక్షంవైపూ తన పాక్షికతను తెలియజేసియుండలేదు.

ఆనాడు స్వాతంత్ర్య సమర పోరాటంలో పాల్గొని ఈనాడు వైద్య వృత్తి చేసుకుంటూ సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న ఒక వయసు మళ్ళిన లేడీ డాక్టరు బజారుకు వెళ్ళి కాఫీపొడి పంచదార కొనుక్కుని తిరిగివస్తూ మధ్యలో వాహనాల రద్దీమూలంగా ఒక

ప్రక్కనుంచి మరోపక్కకు దాటలేక నిలబడి పోవలసి వచ్చింది. అదే సమయంలో కరప త్రాలు వెల్లువలా నెదజల్లగా ఆమె వంగి ఒక కరపత్రాన్ని అందిపుచ్చుకున్నది. అంతే మరు క్షణం ఆమె మరో అరడజనుమందితో సహా గటకటాల వెనుక నున్నారు. మరురోజు వరకు ఆమె కుటుంబ సభ్యులకు కూడా ఎటువంటి సమాచారం అందనివ్వలేదు. ఇంతజేసీ ఆకర పత్రాన్ని ఆమె తరపు న్యాయవాది పరిశీలించగా తేలిందేమిటంటే అహమ్మదాబాదులో పౌర స్వేచ్ఛలకు సంబంధించిన సమావేశంలో శ్రీ యం. సి. చాగ్లా చేసిన ప్రసంగం పూర్తిపాఠం అవి. నిజానికి అందులో కొన్ని అంశాలు అంతకుముందే ప్రచురితమయ్యాయ్. ఈ లేడీ డాక్టరు అమాయకురాలనీ న్యాయరీత్యా కూడా ఆమె పై ఎటువంటి కేసూ లేదని గ్రహించిన ఒక మహిళా మాజిస్ట్రేటు ఆమెను బెయిలుమీద వదలి పెట్టింది. అయినా ఈ వ్యవహారం దాదాపు ఎన్నికల సమయం దాకా లాగబడి అప్పుడు కొట్టివేయబడింది. ఈ మధ్య కాలంలో పూర్తిగా ఆమె కదలికలను కనిపెడుతూ నానా ఇబ్బంది పెట్టటం జరిగింది

ఇవన్నీ స్నేహలతరెడ్డి కేసుల వంటివే. స్నేహలత కేసుకు సంబంధించిన వివరాలు కొన్ని ఇంతకుముందే పత్రికలలో వెలువడ్డాయి స్నేహ చాలా సౌమ్యమయిన సున్నితమయిన తత్వం గలది. ఉన్నతశ్రేణికి చెందిన కళాకారిణి. రాజకీయ రంగంలో తీవ్రమయిన స్థాయిలో ఏనాడూ ఆమె పాల్గొనలేదు. చాలామంది కళాకారులకు మల్లే ఆమెకూడా తన నివాసస్థలాన్ని అన్ని జీవన రంగాలకూ చెందిన ప్రముఖులు సమావేశమయ్యే ఒక కూడలి స్థలంగా నిర్వహించింది. తాను కథానాయికగా నటించనున్న చిత్రం తాలూకు షూటింగ్ మద్రాసులో ప్రారంభించడానికి ఏర్పాట్లు చూసుకుంటూ హడావుడిగా ఉన్న తరుణంలో ఆమెను నిర్బంధించారు. ఆమె కుమార్తెను గంటలతరబడిగా పోలీసులు అడిగిన ప్రశ్నల పరంపరకు తట్టుకోలేక నీరసించి కొంతకాలం అస్వస్థత చెందింది. స్నేహలత గురించి ఇదివరకే కొంతవరకు ప్రచురితమయిఉన్నా ఆమె ఏవిధంగా మరణించిందో ఎవరూ వర్ణించలేదు.

స్నేహలత ఆరోగ్యం బాగా దిగజారి పోవడంతో మొదట్లో పెరోల్ మీద విడుదల జేసారు. కాని కొంత తడవుదాకా జైలును వదిలి పెట్టడానికి ఆమె నిరాకరించింది. తనను ఎనిమిది మాసాలపాటు ఎందుకు నిర్బంధించవలసి వచ్చిందో తనపై ఆరోపింపబడిన నేరాలు ఏమిటో చెప్పవలసిందన్నదే ఆమె పట్టుదల. అదృష్టవశాత్తు ఇదే సమయానికి దేశవ్యాప్తంగా రాజకీయ ఖైదీలను విడుదల జేయడం తటస్థించింది.

స్నేహాలతను ఎరిగినవారందరూ విడుదలానంతరం ఆమెను చూసి విస్మయం పొందారు. తనకు సంబంధించిన విషయాలను చెప్పడానికి ఆమె నిరాకరించింది. జైళ్ళలో స్థితిగతుల గురించీ ఖైదీల సమస్యలు గర్భిణీ స్త్రీలు బిడ్డల తల్లులు పారిశుద్ధ్య పరిస్థితుల గురించి ఎంతో తపన జెందుతూ ఒక గంటకు పైగా మాట్లాడింది. నేనూ ఒకప్పుడు అదే జైలులో చాలా కాలంపాటు గడిపిన దానినే. అయితే ఆనాడు అక్కడి పరిస్థితులు నేనెరిగిన ఇతర జైళ్ళ పరి

స్థితుల కంటే మెరుగుగానే ఉండేవి, తరువాత తరువాత ఈ జైలు పరిస్థితులు ఎంతగా దిగజారి పోయాయో గ్రహించ గలిగాను. వాటి విషయం నేను విచారణ చేస్తానని ఆ మె కు హా మీ ఇచ్చాను. ఆ తదుపరి రెండేరెండు రోజులు గడిచాయి. స్నేహలత మరిలేదు. కొద్దిమంది తారలతోనే వెలుగుతున్న తారాపథంలో శూన్యతను సృష్టించి వెళ్ళి పోయింది,

ఇది సంభవించిన తరువాతనే ఆమె భర్తనుంచి నేను విన్న దేమిటంటే ఉబ్బస వ్యాధికి రోజూ కార్టిజాన్ బిళ్ళలు ఇచ్చేవారట అవి తన శరీరానికి పడవని ఆమె ఎంతగా అభ్యంతర పెట్టినా బలవంతంగా మింగిచేవారట.

నిర్దేశించిన ఔషధాలను ఏఖైదీయైనా స్వీకరించకపోతే తన కుటుంబసభ్యులతో ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంటర్వ్యూలు నిలుపుదల జేయడం ద్వారా ఆఖైదీని శిక్షించవచ్చు. సాధారణంగా యీ బెదిరింపుకు లొంగి పోవడం జరుగుతూంటుంది. అరెస్టుచేసిన కొంతమంది మహిళలను విచక్షణతో విపరీతంగా హింసించడానికి గాను ఒకరినొకరిని వేరు చేస్తుంటారు.

ఈ విధంగా వేరుచేయబడిన వారిలో మృణాల్‌గోరె ఒకరు. సామాన్య మానవుల సంక్షేమంకోసం అవిరాళంగా పాటుపడటమే ఆమె చేసిన నేరము. అత్యవసర వస్తువులు దొరకక అవస్థపడుతున్న గడ్డురోజుల్లో ఆమె ఎంతో వ్యయప్రయాసలతో సరుకులను విడుదల చేయించగలిగింది. అటువంటి సమయంలో సైతం స్త్రీకి ఉన్నత అంతస్థు ఎంతో శ్రేయమైనదిగా భావిస్తున్నామనుకునే మన గౌరవనీయ మహిళామణులు ఢిల్లీలో కూర్చుని పెదవులన్నా కదల్చ లేదు బాధ్యతాయుత మయిన అదికారివద్దకు వెళ్ళి పీడితప్రజలకు అవసరమయిన వస్తువులను సరఫరా చేయమని కనీసం ఒక్క వనిత అయినా ముందుకువచ్చి అడగగలిగిందా ! అసంఖ్యాక మయిన మహిళలు బారులుతీర్చి దుకాణాల ముందు నిస్సహాయంగా నిలబడినప్పుడు గానీ అందులో మళ్ళీ ఎంతోమంది ఖాళీచేతులతో తిరిగివెళ్తున్నప్పుడు వారితట్లు మన గౌరవనీయ మహిళావరేణ్యులకు ఎటువంటి బాధ్యతా ఉన్నట్లు భావించలేదు.


మరీ లజ్జాకరమయిన దేమిటంటే ప్రారంభంలో పేరొక్కన్నటువంటి నిరసన ప్రదర్శనకు నాంది పలికి నాయకత్వం వహించిన స్త్రీ రత్నాలే ఆనాడు ఆత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు దానికీ అది ప్రకటించిన నాయకురాలికీ సమర్థనగా మహిళలను సమీకరించి ఊరేగింపులు జరిపారు మరీ కొంతమంది ఆత్యయిక పరిస్థితిని సమర్థించని వారితో సాంగత్యాన్ని కూడా వదులుకుని దూరంచేసుకునే దాకా వెళ్ళారు అంతటితో సంతుష్టిచెందక ఆనాటి ప్రధానికీ ఆమె ప్రభుత్వానికి తమ మద్దతును బహిరంగంగా వెల్లడించుకోడానికై జన్మదిన శుభాకాంక్షలను పత్రికలలో ప్రకటనల ద్వారా పంపి తమ విధేయతలో ఎటువంటి లోపములేదని

చాటుకున్నారు. ఆమె నాయకత్వం వహిస్తున్న ప్రభుత్వానికి గాకుండా ఆమెకు వ్యక్తిగతంగా పంపినవనడం చమత్కరించడ మనుకోవాలి ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వాన్నీ వ్యక్తినీ విడదీయడానికి వీలు పడనటువంటి వరిస్థితి.

ప్రాథమిక హక్కులను రద్దుచేయడమనేది మహిళల అంతస్థును కాపాడటానికేనా ? ఈ ప్రాథమిక హక్కుల ప్రకారం స్త్రీలకు సమానమయిన హోదా లభిస్తుంది. ఈ హక్కులను 19 1 లో పౌర నిరాకరణోద్యమం (Civil Disobedience) ప్రారంభింపబడినప్పుడు జాతీయ కాంగ్రెసు రూపొందించి ఆమోదించింది, పౌరులకు అత్యంత పవిత్ర మయినవి శుష్కనినా దాలు కావనీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనీ భ్రాంత ప్రజలకు ఇవ్వబడిన వాగ్దానం అది. ప్రాథమిక హక్కులు పౌరస్వేచ్ఛలు లేకుండా మహిళలు ఎక్కడుంటారు ? అయినప్పటికీ ఎవరూ నిరసనను ప్రకటించలేదు ఊరేగింపులు నడుపలేదు. శ్రీ మొరార్జీదేశాయి ప్రకటన తమను అవమాన పరిచినట్లుందనుకొన్న ఏకొద్ది మంది వనితలయినా ఆనాడు బహిరంగంగా నిరసనను తెలిపినా సత్యాగ్రహం చేయడం ద్వారా నిరంభ్దింపబడినా ఆ చర్యలు భారతీయ వనితల గౌరవాన్ని ఘనతను ఇనుమడింప గలిగేవే.

ఆత్యయిక పరిస్థితిని కొనసాగించినంత కాలమూ అదేపనిగా అందుకు బాధ్యులయిన నాయకులను పొగిడిన దానికి బదులు కనీసం ఏకొద్దిమంది అయినా తమ సమాన అంతస్తుకు ప్రాతిపదిక అయిన ప్రాథమిక హక్కును హరించినందుకు గాను ఎందుకు తమ నిరసనను ప్రకటించి ఉండలేదు ? కొంతమంది మేధావులు కలిసి తయారుజేసి విడుదలజేసిన నిరసన పత్రం మీద కనీసం సంతకం పెట్టడానికి సైతం ఈ మహిళా మణులు ముందుకు రాలేదు. ఆ పని జేసి ఉన్నా ఈ మధ్య వీరునడిపిన నిరసన ప్రదర్శనకు కొంత అర్థముండేది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో



లైంగిక సంబంధాలలో స్త్రీకి వివేచన

ఎన్. కోవెల

ప్రేమను గురించి చిరకాలంగా అనేక అపోహలున్నాయ్. కాని శతాబ్దంలో వీటిని ఒక శాస్త్రీయ మార్గంలో పెట్టిన మహానుభావులున్నారు. డాక్టర్ స్పోక్, ఎంక్రాహ్మ్, మస్టర్స్-జాన్సన్‌గారలు యిందులో అగ్రగ్రాములనవచ్చు. ప్రేమ కెవలం అనుబంధానికి, ఉల్లాసానికి పరిమితంకాదని, అదొక కళ అని, అది అవగాహన చేసుకొని, ఆచరణలో పెట్టాలని, ఎరిక్ ఫ్రాహ్మ్ ఎంతో ఆకర్షణీయంగా, వైజ్ఞానికంగా ది ఆర్ట్ ఆఫ్ లవింగ్‌లో పేర్కొని వివరించారు.

లైంగిక సంబంధాలలో పరస్పర అవగాహన లోపించి సంఘటనలు భార్యా-భర్తల మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలు, వాటి పరిష్కారం గురించి మాస్టర్స్-జాన్సన్ పెద్ద పుస్తకాన్నే తెచ్చారనవచ్చు. అమెరికా, ఐరోపాలలో వ్యాపించినంతగా యీ సిద్ధాంతాలు, ఆచరణ తూర్పు దేశాలకు ప్రాకలేదు. స్త్రీ పురోభివృద్ధిలో విప్లవాత్మక మార్పు తీసుకురాగల లైంగిక సంబంధాల గురించి మనం తెలుసుకోవటం చాలా అవసరం.

మనదేశంలో సెక్స్‌పట్ల వున్న అజ్ఞానం మోతాదు మించిపోయింది చదువుకున్న వారిలో అంతెందుకు— చాలామంది డాక్టర్లలో సెక్స్ సమస్యలపట్ల అజ్ఞానం అపారంగా వుంది అంటే "సెక్స్ స్పెషలిస్టు"లకు ప్రాధాన్యత పెరిగి వారి సంపాదన ఎక్కువైంది. కాని అసలు సమస్య ఆలాగే మిగిలిపోతున్నది.

ఆరుగురు పిల్లలున్న తల్లి నైతం లైంగిక సంబంధంలో అంగీకరించే ఏమిటో తెలియకుండానే కాపురం చేస్తున్నది. (రతిలో పరాకాష్టను అంగీకరించటం) అంటే పిల్లలు పుట్టటానికి, లైంగిక సంపర్కానికి సంబంధం లేదన్నమాట! సంసారంలో లైంగిక సంబంధాలు సరిగాలేక అనేక అపోహలు జనిస్తుంటాయ్. ఒకర్ని ఒకరు ఆకర్షించలేకపోవటం, తృప్తిపరచలేకపోవటం తరచు జరిగేదే. ఇది అతి సులభంగా పరిష్కరించ మయ్యేదయినా భార్యా-భర్త లిరువురూ మనస్సు విప్పి యీ విషయాలు ఎన్నడూ మాట్లాడుకోరు. మాట్లాడితే అవతలి వ్యక్తి ఏమనుకుంటారో అనే భావన యిందుకు ప్రధాన కారణం. అదీగాక సెక్సు సంబంధం అంటే పాపమనే మతతత్వం మనలో ప్రబలియున్నది కూడా. కనుక సెక్సు సమస్య రాచుకొని కుమిలిపోతారేగాని, పరిష్కరించటానికి ప్రయత్నించరు. మానవ సంబంధాలలో దీనికిగల ప్రాధాన్యతను గమనించరు.

అయితే జీవితంలో ప్రతివారూ ఏదో ఒక సందర్భంలో లైంగిక సంబంధాల సమస్యల్ని ఎదుర్కొంటూనే వుంటారు. కనుక రానురాను శాస్త్రీయ పరిశోధనల వలన ఈ సమస్యకు ప్రాధాన్యత పెరిగింది పాశ్చాత్య ప్రపంచంలో సైతం లైంగిక సమస్యను సిద్ధాంతపరంగా శాస్త్రీయ ధోరణిలో చర్చించింది ఈ శతాబ్దంలోనే. పరిష్కార మార్గాన్వేషణలు ఈ 20 సంవత్సరాలలోపే జరిగాయంటే, యిక మన వెనుకబడినతనం ఊహించుకోవచ్చు. కనుకనే మనకు వున్నన్ని అపోహలు, వదంతులు, మిడిమిడిజ్ఞానం మరెవరిలో లేవు

భార్యా-భర్తల మధ్య లైంగికమైన సర్దుబాటు సమస్యలు కొన్ని వున్నవి. పురుషులలో నపుంసకత్వం,

అంగ సంబంధమైన వైఫల్యం, రతిలో స్త్రీ బాధ, రతిలో పురుషుడు త్వరగా స్కలనం చేసుకోటం, స్త్రీ బిగుసుకుపోయి సంపర్కానికి విముఖత చూపుట అనేవి ప్రధాన సమస్యలు.

యిలాంటి సమస్యల్ని మాస్టర్స్ జాన్సన్ సులభంగా పరిష్కరిస్తామని పేర్కొంటూ, ప్రకటనలు చేయలేదు. 1959 నుండి పదేళ్ళపాటు. సెయింట్ లూయీలో వీరు మానవులపై పరిశోధన చేశారు. బొత్తిగా ప్రచారం లేకుండా, కేవలం శాస్త్రీయంగా యీ పరిశోధనలు గావించారు. పలితాలు ఆశాజనకంగా వుండటంతో, తమ అనుభవాల్ని గ్రంధస్థం చేశారు వారు వ్రాసిన పుస్తకం కేవలం వైద్య పరిభాషలో వున్నందున, సామాన్యులకు అర్థమయ్యేటట్లు కొందరు వివరణలు వ్రాశారు.

(Human Sexual Inadequacy by Fred Bellivean & Lin Richter).

హెవ్‌లాక్ ఎల్లీస్ తొలుత కేవలం ప్రశ్నావళి ద్వారా లైంగిక సమస్యల్ని విడమరిస్తే ఈ డాక్టరు దంపతులు పరిశోధనల ద్వారా చికిత్స కుపక్రమించారు.

స్త్రీ-పురుషుల సమస్యలు కేవలం పురుష డాక్టరే తీర్చటం కష్టం. అందునా స్త్రీ మనఃప్రవృత్తి స్త్రీకి, పురుషుని తత్వం పురుషునికి తెలిసినంతగా వ్యతిరేక పెక్సుకు తెలియదని చెప్పనక్కరలేదు. ఈ విధంగా చూచినా మాస్టర్స్ - జాన్సన్ చికిత్సలో సఫలత పొందారు.

వారం మొదలు, మూడు వారాల వరకూ వీరి చికిత్సా విధానం వుంటుంది యిది కొంత ఖర్చుతో కూడినదే. కాని భార్యా-భర్తల కాపురాలు సక్రమంగా సాగటానికి ఖర్చు అడ్డు రాకూడదనే వుద్దేశ్యంతో చాలామంది అక్కడకు వెళ్ళారు. యిప్పుడిది బహుళ ప్రచారంలోకి వచ్చింది గనుక అర్హులైన డాక్టర్లు దీన్ని ఆచరించవచ్చు.

మాస్టర్స్-జాన్సన్‌లు భార్యా-భర్తల సమస్యల్ని విడి విడిగా, క్షుణ్ణంగా తెలుసుకుంటారు. అరమరికలు లేకుండా వారి వారి సమస్యలు, పూర్వాపరాలు అన్నీ చెప్పేయాలి. ఆ తరువాత భార్యా-భర్తల్ని ఒకేచోటు అట్టిపెట్టి చికిత్సా విధానం క్రమ పద్ధతిలో చెబుతారు.

లైంగిక సంబంధం లేకుండా తొలిరోజులలో చికిత్స వుంటుంది. అయితే భార్యా-భర్తలు ఒకరి దేహాన్ని మరొకరు చూడటం, స్పృశించటం తద్వారా ఏ భాగంలో తాకితే ఎక్కువ ఆనందానుభూతి కలుగుతుందో గ్రహించటానికి అధిక ప్రాధాన్యత యిస్తారు. యిది వినటానికి సులభంగానే వున్నా, భార్యా-భర్తలు సైతం ఒకరి దేహాన్ని మరొకరు నగ్నంగా చూడనివారు, నూటికి 90 శాతం వుంటారని గుర్తుంచుకుంటే దీని ప్రాధాన్యత అర్థమవుతుంది. సైనందికంగా వారి అనుభూతుల్ని, ఆలోచనల్ని దంపతులు డాక్టర్లకు చెపుతుంటారు. దాన్నిబట్టి డాక్టర్ మరునాడు చేయవలసిన రీతిని వివరిస్తారు. లైంగిక సంబంధంలోవుండే లోపాలు సైహికంగా పైకి కనిపించినా, వాటి వెనుక మానసిక ఆందోళనలు, ఆలోచనలు, అనుమానాలు వున్నాయని డాక్టర్లు కనుగొని, అలాంటి వాటిని తొలగించటానికి ప్రయత్నిస్తారు.

20 సంవత్సరాల మొదలు 75 సంవత్సరాలవారి వరకూ యీ చికిత్స పొందిన వారున్నారు. లైంగిక సమస్యలతో కుంగిపోయి, పైకి మేకపోతు గాంభీర్యంతో ప్రవర్తించే దానికన్నా చికిత్స ద్వారా పరిష్కరించుకొని హాయిగా జీవితం గడపటం మంచిదికదా!

భార్యా-భర్తలకు పెళ్ళిగాక పూర్వంగాని, అయిన తరువాతగాని, యితరులతో లైంగిక సంబంధాలు వుండటం కద్దు పోటీవలన కూడా దంపతులమధ్య సుఖం లేకపోవటానికి ఆస్కారం ఏర్పడుతుంది. అలాగే చిన్న తనపు చేష్టలు, భయాందోళనలు, యిత్యాది కారణాలెన్నో లైంగిక సంబంధాలను సాఫీగా సాగనివ్వవు.

మధ్య వయస్సు వచ్చిదేకొద్దీ లైంగిక సంబంధాలలో చాలా మార్పు వస్తుంది. అసలు విషయం పైకి చెప్పక, దేనిపైనో నెపం నెట్టివేయటంకూడా సర్వసాధారణంగా జరిగేదే. యిలాంటి సామాన్య విషయాలు రాను రాను అసమాన్యాలయి వెర్రితలలు వేస్తాయి. కనుకనే డాక్టర్ల చికిత్స మళ్ళీ యిలాంటివారిని "మనుషుల్ని"గా మార్చటానికి ఉపకరిస్తున్నది.

యిందులో ప్రధానంగా గ్రహించవలసింది ఒకటున్నది. స్త్రీల సమస్యలన్నీ తెలియకపోయినా, తెలిసినట్లు నటించి పురుషుడు కాపురం చేస్తున్నాడు. తన సమస్యల్ని కప్పిపుచ్చుకొని స్త్రీ కుమిలిపోతున్నది. మాష్టర్స్–జాన్సన్‌ల చికిత్స స్త్రీ విమోచన కెంతోగానో తోడ్పడుతున్నది.

పెళ్ళి కానివారికి సైతం డాక్టర్లు యిలాంటి చికిత్సా విధానాన్ని అమలు పరిచారు. యిందుకు కావలసిన స్త్రీ పురుషుల్ని కొందర్ని వారు తరిఫీదు యిచ్చి, పరిశోధనాలయంలో ఆట్టిపెట్టారు. యిది కొంత ఎబ్బెట్టుగా అగుపించినా సమస్య తీవ్రతనుబట్టి చూస్తే ఆవశ్యకత అర్థమౌతుంది.


మాష్టర్స్–జాన్సన్‌ల చికిత్సా విధానం వలన నేడు అనేక వైద్య కళాశాలలో తమ పాఠ్య ప్రణాళికలో వారి పుస్తకాన్ని చేర్చారు. అత్యధిక సంఖ్యాకులయిన డాక్టర్లు లైంగిక సమస్యల పరిష్కారం చదువుకొని చికిత్స చేయటంలేదు. ఆ పరిస్థితి నేడు మారుతున్నది. మనదేశంలో యింకా యీ వెనుకబడినతనం వైద్య రంగంలో కొనసాగుతున్నది. మాష్టర్స్–జాన్సన్‌ల చికిత్సా విధానం వలన కాపురాలు సుఖవంతమౌతున్నాయ్. యిన్నాళ్ళుగా పురుషపరంగానే సాగిన లైంగిక సంబంధం దీనివలన మానవ సంబంధంగా మారుతున్నది. భార్యా–భర్తలు ఒకరిపై ఒకరు పెత్తనం చెలాయించటం లేదా బానిసగా లొంగిపోవటంలో లైంగిక సంబంధాలను ఆనందానుభూతిలో అనుభవిస్తారు. ఎరిక్ ఫ్రామ్ చెప్పినట్లు యిలాంటి ప్రేమ వలన ఒకరిలో ఒకరు లీనంగావటం జరుగుతుంది. యింతకాలంగా పురుషాధిపత్యంలో సాగుతున్న కృత్రిమ లైంగిక సంబంధం క్రమంగా మానవ సంబంధంగా మారుతుంది.

సిద్ధాంతాలు బోధించటం, మాటలు వల్లించటం తేలిక. ప్రేమను మానవతా దృక్పథంతో ఆచరించటం కష్టం. దీనికి ముందు అవగాహన వుండాలి. మన దేహాన్ని గురించి, సహచరుని దేహాన్ని గురించి, అలాగే మనస్సు గురించి అవగాహన వుండాలి. ఆ తరువాత అవగాహనను ఆచరణలో పెట్టాలి. అప్పుడు ప్రేమకు, లైంగిక సంబంధానికి అర్థం పొంటుంది. కృత్రిమత్వానికి, ఆధిపత్యాలకు, అమానుషత్వానికీ అక్కడ తావులేదు.

మానవ హక్కులు అంటే...

"ఒక్క శత్రుదేశాలలో అయితే తప్ప యితరత్రా ఎక్కడ ఏ విధంగా మానవుని హక్కులు తృణీకరింపబడ్డా సంబంధము లేనట్లు ఊరుకోవాలనడం మానవ మనస్సును బంధించడంతప్ప వేరేమికాదు. ఈ సంకుచిత దృష్టి పోయితీరాలి. ఒకరి గొడవలలో ఒకరు ప్రవేశించుకోకూడదనే సూత్రం ప్రభుత్వాల వరకే పరిమితమై వుండాలి. ప్రపంచములో ఎచ్చట మానవ హక్కులకు భిన్నం కలుగుచున్నప్పటికీ అన్ని దేశాల ప్రజలు కలుగజేసుకోవడం నేర్చుకోవాలి. పౌరహక్కును నిర్ణయించుటలో పుట్టుక, నివాసం, వాటి ఉద్దేశాలు, సాంస్కృతీ సంబంధాలు గుర్తించాలి. ప్రతి ఒక్కరు ప్రపంచంలో ఎచ్చటికైనా ప్రయాణం చేయుటకు, ఏ దేశంలోనైనా సరే పనిచేసి జీవించుటకు హక్కు కలిగివుండాలి." —లోహియా

భారతీస్త్రీలు:స్త్రీస్వాతంత్ర్యం



రిమోసవరకాక్స్

(స్త్రీ)-స్వాతంత్ర్య పోరాటాలూ అంటే చాలామంది భారత స్త్రీలకు అర్థమయ్యేది బ్రాస రీలు తగులబెట్టడం అని గట్టిగా మాట్లాడటం అనీ మాత్రమే, అందువల్ల ఈ పోరాటాలకు భారత స్త్రీలకు ఏమాత్రం సంబంధం లేదని. అయితే వాస్తవం అదిఏమాత్రం కాగుగదా! (స్త్రీ) స్వాతంత్ర్య పోరాటం-లేదా జీవితపు అన్నిరంగాలలోను పురుషునితో బాటు సమానహోదా కోసం స్త్రీలు సాగిస్తున్న కృషి భారతీయ మహిళలకు సంబంధం లేకుండా ఎలావుండ గలుగుతుంది? ఈ దిగువ పేర్కొంటున్న కొన్ని పరిస్థితులను అనుభవించని ఆడది ఎవరైనా ఉంటుందా? నీవేయోగ్యురాలివి అని నీకు స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ - విద్య గరపడ లోగాని ఉద్యోగాలివ్వడంలో గాని అవకాశాలు ఇవ్వడంలో గాని రెండవశ్రేణి వాటిని మాత్రమే ఇవ్వడం; కళాశాలలో చదువుకుంటున్న రోజులలో క్రీడారంగంలో అయితేనేమి నాటకరంగంలో అయితేనేమి, ఇతర లలిత కళలలో అయితేనేమి అధ్యయన రంగంలో నైతేనేమి సాధించిన విశిష్టతనూ పొందిన మెప్పునూ పూర్తిగా తుడిచిపెట్టుకొని విస్మరించి పిల్లల్ని చూస్తూ వంట చేస్తూ - ఇళ్లూ - బొళ్ళూ కడుక్కుంటూ కట్టుబడి పోవడం; గ్రహాంతర యానంగురించి చర్చలు జరుగుతూ పుంటే - సబ్బులను గురించీ పిల్లల్ని గురించీ మాత్రమే చర్చలకు పరిమితం కావడం. ఈ సందర్భాలను ఎన్ని విధాలుగా సన్నా గుణించుకొంటూ పోవచ్చు. ఒక (స్త్రీ)కి మరో (స్త్రీ) అంటే ఏమిటి అర్థం? పెళ్ళిళ్ళూ - పేరంటాలూ - పిల్లలూ మహాఅయితే ఇంటి సంపాదనకు వేసీన్ని ళ్ళకు చప్పుళ్లు తోడు అయినట్లు తీరిక సమయాలలో సంపాదనకు పనికివచ్చే - కుట్టుపనులూ అల్లిక పనులూ వంట పనులు. మగవాడికి ఆడదంటే అర్థం ఏమిటి - తన అవసరాలన్నింటినీ చూసే నౌకరు- రాత్రికి మనోరంజనానికి ఉపకరించే సాధనం.

(స్త్రీ) అంటే మనం ఎలా అర్థం చేసుకోవాలి (స్త్రీ) స్వాతంత్ర్య సమరం. అడిగే ప్రశ్న ఇది. అన్నిరకాల స్టీరియో టైపులను (భౌతిక మానసిక భావాత్మక) బ్రద్దలు చేయడానికి ప్రయత్నించడమే ఈ సమరంలో ప్రధానధ్యేయం. మనం ఇన్నాళ్ళూ అలవాటుపడిన - సంఘంలో సభ్యులమంగా దృఢమైన అభిప్రాయాలు ఏర్పరచుకొన్న రకరకాల "స్టీరియోటైపు" ల్ని బ్రద్దలు చేయవలసి ఉంటుంది. తల్లి అంటే భార్య అంటే ఉన్నధోరణులు మారాలి. మనలో

ఉన్న వ్యక్తిత్వం పెరగడానికి దారులు సంగమం కావాలి. ఈ విషయం భారత మహిళలకు ఆసక్తిలేని విషయమని నేను భావించ జాలను.

'స్త్రీ'గా సమాజంలో ఉన్నధారణను మార్చివెయ్యడానికి విదేశాలలో మహిళలు అనేకసార్లు తీవ్రప్రయత్నాలు చేసారు వీటిలో అత్యంత ప్రఖ్యాతి వ'. ంచినది సిమక్‌డి బొవెక్ రచించిన "ది అదర్. సెక్స్." స్త్రీలు తమ తమ జీవితాలలో ఎలాపెరుగుతారో మానసిక జీవశాస్త్ర స.బంధ విషయాలను లోతుగా అధ్యయనం చేసి ఇందులో విపులంగా వివరించారు. తమ స్వంత అనుభవాలనుంచి నేర్చుకున్న అనేక గుణపాఠాలను కూడా ఇందులో ఆమె వివరించారు. వివిధరకాల సమాజాలు స్త్రీ పట్ల ఎలా వ్యవహరిస్తూఉన్నాయో వివరిస్తూ - సహజంగా జీనశాస్త్ర పరంగా స్త్రీ పురుషుని కన్నా అబల అనే సిద్ధాంతాన్ని సమూలంగా కొట్టి వేయడానికి చేసిన ప్రయత్నం ఇందులో అత్యంత ప్రశస్తంగా కనిపిస్తుంది. ఇంతకన్నా కొంచెం చమత్కార ప్రాయంగా రచించిన మరో గ్రంథం జర్మన్ భాషలో వచ్చిన "ఫిమేల్ యూనక్"

సెక్సు స్వాతంత్ర్య రంగంలో ఈ పుస్తకాన్ని చివరి దశగా అభివర్ణించారు. చమత్కార శైలిలో ఈ మె సులభమైన భాషలో రాశారు. స్త్రీకి సంబంధించిన వివిధ అంశాలను ఎలా మార్చి మలచి వికృతంచేసి చివరికి ఆమె బ్రతుకునే అపవిత్రమైన బ్రతుకుగా మార్చడానికి దోహదం చేశారో చక్కగా వివరించారు. అందంగా కనిపించాలని ఆమె శరీరాన్ని వికృతం చేశారు ; ఇది - ప్రతి తరంలో మారుతూ నస్తోంది. మన శరీరాల విషయంలో (ఏముకలు, వంపులు వెంట్రుకలు సెక్సు) వైఖరులను - ఆత్మ విషయంలో (స్టీరోటైపు - పాపాయి అమ్మాయి - మొ. మానసిక ఆత్మ) ప్రేమనుండి మనం ఆశించేది (ఆదర్శప్రేమ పెళ్ళి కుటుంబ భద్రత మొ.) చివరికి అసహనం ఈర్ష్యలలో పడిపోవడం సహజంగానే ఈ పరిస్థితిపట్ల మనలో తిరుగుబాటు వైఖరి ప్రజ్వరిల్లి మనల్ని ఇంత వికృతాకారుల్ని చేసిన ఈవ్యవస్థను విప్లవం ద్వారా అంత మొందించాలన్న పట్టుదల కలగడం ఈ పుస్తకం విశిష్టత.

ఈ నాడు స్త్రీల సమానత్వాన్ని గురించి బాగా ప్రచారం చేసిన గ్ర థం రచించిన రచయిత్రి స్త్రీ స్వాతంత్ర్య సమరంలో అత్య త విప్లవ కరమైన భావాలున్న రచయిత్రికాక మామూలు రచయిత్రి కానడం విశేషం. మధ్యతరగతి స్త్రీలను గురించి అధ్యయనగ్రంథం ఇది. అమెరికన్ విశ్వవిద్యాలయాల నుంచి పట్టభద్రులైన మధ్యతరగతి మహిళలను ఎంచుకొని 'ఫిమినైన్ మిస్టిక్' అనే తన గ్రంథంలో బెట్టీ ఫ్రైడ్‌మన్ - తాను ఇంటర్వ్యూ చేసిన అనేక మంది మధ్య తరగతి మహిళలు జీవితంలో తాము కావాలని కోరుకొన్న సర్వనాశనాగిని పొంది కూడా - ఉదాహరణకు - ఇల్లూ కారు, చెలివిడిన్ సెట్టూ ఇద్దరు పాపలు, రెండు కుక్కలూ, మొదలైన వాటినన్నిటిని పొందినా జీవితంలో అరుచి అర్థహీనతనూ ఎలా అనుభవిస్తున్నారో వివరించారు. ఇదొక రోగమని - ఈరోగానికి ఒక పేరంటూ లేదని రచయిత్రి అభివర్ణిస్తూ అయితే తాను కలుసుకొన్న మహిళలందరూ ఇదేరకమైన లోటునూ, లోపాన్ని, అసహాయతనూ

నిరర్థకతనూ హీనతనూ ప్రేరణారాహిత్యాన్ని అనుభవిస్తున్నట్లుగా కనిపించిదనీ విడివిడిగా వ్యక్తిత్వాలను వికసించుకొన్న ఈ అందరూ ఒకేరకమైన రోగంతో బాధపడుతూ వుండటం విశేషమనీ ఆమె వివరించారు. ఈ వివేచనే అత్యంత ఆసక్తిదాయకమయింది,

స్త్రీ స్వాతంత్ర్య సమరం ప్రగతికి ఈ గ్రంధం చేసిన దోహదం అత్యంతస్పష్టం. ఇలా భావిస్తోన్న ఆడవాళ్ళందరూ కనీసం ఇది తమ ఒక్కరి విశిష్టతేకాదనీ తమలో స్త్రీత్వం కొరవడటమో మానవత్వం లేక పోవడమో తమదైన వేదన్నాలోపం వల్లనో తాములాభావించాల్సిన పరిస్థితి రాలేదని తమలా భావించేవాళ్లు ప్రపంచంలో ఇంకా అనేకమంది ఉన్నారన్న ఆత్మవిశ్వాసాన్నయినా కనీసం ఈ గ్రంధం కలిగించింది.

1960 నుంచీ సంభవిస్తోన్న మరో విచిత్రమైన పరిణామం ఏమిటంటే అమెరికా కళాశాలలలో అనేకమంది మహిళలు ముందుకు వచ్చి వియత్నాం యుద్ధవ్యతిరేక పోరాటంలో పాల్గొనడం ; సంఘంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొనిరావడానికి కృషిచేస్తున్నామని చెపుతున్న ఈ సంఘాలలోనూ. దోపిడీలేని సమాజ వ్యవస్థను రూపొందించడానికి కృషిసలుపుతున్నామని అంటున్న ఈ సంఘాలలో సైతం స్త్రీల పాలిటికి వచ్చేపనులు రెండవ శ్రేణికి చెందినవి కావడాన్ని మహిళలు గ్రహిస్తున్నారు. ఉదాహరణకు కైపు చేసే పని. అతిధులకు కాఫీలు ఇచ్చేపని ఆడవాళ్ళకు అప్పగించి ఉపన్యాసాలు చెప్పడం తీర్మానాలు రాయడం వంటి ప్రధానమైన పనులను మగవాళ్ళే నిర్వహిస్తూవుంటారు. సమాజంలో ఆడవాళ్ళ పట్ల ప్రదర్శిస్తున్న అసమానతల గురించి అవగాహన చేసుకోగలిగిన స్త్రీలలో ఈ భావన దినదినం ఎక్కువవుతూవుండటం ముఖ్యంగా ఈ వ్యవస్థను మార్చగలమని చెప్పుకునే సంఘములలో ఇది కొనసాగడం వారిలో తీవ్రమైన అసంతృప్తికి కారణం అవుతున్నది ఈ సంఘాలలో సాగుతున్న ఈ అసమానతా వ్యవహారానికి వ్యతిరేకంగా పోరాడటానికి మహిళలు సన్నద్ధమవుతున్నారు. విడివిడిగా సమావేశమై చర్చించుకుంటున్నారు. ఇలా మహిళా మండళ్లుగా రూపొందుతున్నారు.

ఈ సంఘములలో అంతర్గతంగా సాగుతున్న అసమానతలను రూపుమాపడానికి ఏం చెయ్యాలని చర్చించుకోవడానికి విడివిడిగా సమావేశాలు జరుపుకోవడంతో ప్రారంభం అయిన ఈ మహిళా సంఘములకు క్రమంగా – తమకు తెలియని మహిళలు కావటాన తమకు తెలుపని సమస్యలు ఇంకా అనేకం వున్నాయని వాటిని మార్చవలసిన అవసరంకూడా చాలా పెద్దదిగా ఎత్తున వున్నదని తెలుసుకోసాగారు. మొట్టమొదటి విషయంగా తమలో సహజంగా ఉన్న బెరుకుతనాన్ని పిరికితనాన్నీ పారద్రోలవలసిన అవసరం; సంఘములలో పదవులను చేపట్టడానికి ముందుకురాకుండా వుండేతత్వం రెండవది ఆడవాళ్ళకు మాత్రమే ప్రత్యేకంగా ఉండేసమస్యలు; ఉదాహరణకు పిల్లల్ని సవరి చాల్సి వున్నందువల్ల వంట చెయ్యాల్సి రావడం వల్ల ఆడవాళ్ళు వైద్య పాఠశాలలకు వెళ్ళడం సాధ్యంకాదు. ఇదిగో ఇక్కడే తమపరిస్థితులకు మూలకారణాలు ఏమిటో మహిళలు గ్రహించసాగారు. వ్యవస్థ అలవాట్లు సమూలంగాన్నూరితేతప్ప - పురు

షులతో బాటు సమాన అవకాశాలను తాము పొందడానికి వీలులేదని వారు గ్రహించ సాగారు. మూడవ విషయం గర్భనిరోధం గర్భ స్రావాలకు సంబంధించిన వ్యవహార. తమ తమ శరీర సౌష్టవాల్ని పరిరక్షించు కొనవలసిన స్త్రీల స్వంతహక్కు ఇది. దీనికోసం ఏసం ఘమూ ఇదివరకు పోరాడలేదు.

సంఘాలు పెరిగాయి ; తమ తమ వ్యక్తిగత సమస్యలను గురించీ-ఇంతకాలం స్త్రీ త్వాసకి భిన్నం అని భావించబడే విడాకుల గర్భస్రావాలు వంటి విషయాలను గురించి చర్చించు కోవడానికీ ఆడవాళ్ళు విడివిడిగా చేరి చర్చించుకోవడం అనుభవాలనూ బాధలనూ ఏకరువు పెట్టుకొని ఈ సమస్యల పట్ల స్పష్టమైన శాస్త్రీయమయిన అవగాహన పెంపొందించుకోవడం ప్రారంభం అయింది. సమాన పనికి సమాన వేతనాలు గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయడం తల్లి శరీర ఆరోగ్యాన్ని భంగపరచని విధంగా గర్భనిరోధ ప్రక్రియలూ మొదలైన వాటికోసం పోరాడే సంఘాలూ ఆడవాళ్ళ పనులకోసం విడిగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు - పిల్లలు సమావేశాల్లో ప్రసంగించడానికి వెళ్ళినప్పుడు పిల్లలను చూడటానికి వంట పనులు చూడటానికి ప్రత్యామ్నాయపు యేర్పాట్లు చేసే సంగాలూ తలెత్తసాగినయి. ఈరకమైన అన్నిరకాల సంఘాల అనుభవాలలో నుంచి సమీకృత యత్నాలనుంచే స్త్రీ స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభమైంది.

జూలియమైఖెల్ రచించిన "విమెన్స ఎస్సెట్" అనే గ్రంథంలో ఈ ఉద్యమాల స్వరూప స్వభావాలను చక్కగా వివరించడం జరిగింది. పశ్చిమ దేశాలలో-వివిధ దేశాలలో సాగుతున్న స్త్రీ స్వాతంత్ర పోరాట స్వరూప స్వభావాలనూ వానిలోని వైరుధ్యాలనూ సామాన్యాలనూ ఈ గ్రంథంలో ఈమె విపులంగా వివరించారు. స్త్రీ స్వాతంత్ర్య సమర సంఘాలు అంతర్గతంగా ఎదురొక్కంటున్న వైరుధ్యాలను కూడా ఆమె వివరించారు.

మహిళా మండలులు అనేక రకాలైనవి ఉన్నాయి. ఇందులో కొన్ని ఇప్పుడు మనం ఉంటున్న సమాజవ్యవస్థ పరిస్థితిలోనూ వివిధ మార్పులను తీసుకొనిరావడానికి కృషిచేస్తున్న సంఘాలున్నాయి ఉదాహరణకు ఆడవాళ్ళకు ఎక్కవ ఉద్యోగాలు ఇప్పించడం; సమానమయిన పనికి సమానమయిన ప్రతిఫలం కోసం కృషిచేయడం ; అసమానతలను విచక్షతలనూ తొలగించడానికి ప్రయత్నించడం ; వంటివి. ఆర్థిక సాంఘిక రంగంలో మౌలికమైన మార్పులు వస్తే తప్ప స్త్రీ సమానత్వం అసాధ్యమని విశ్వసించి కృషిచేసే సంఘాలు కూడా వున్నాయి. ఈ రెండవ రకం సంఘాలలోనే సోషలిస్టు మహిళా సంఘాలు కూడా ఉన్నాయి ; మహిళా ముక్తికి ముందు సామ్యవాద వ్యవస్థ ఏర్పడి తీరాలనీ వీరివాదం. తీవ్రవాద మహిళా సంఘాలను కూడా ఈ శ్రేణిలోనే చేర్చవచ్చు. అన్నిరకాల వ్యవస్థల్లోనూ మహిళలపట్ల అన్యాయం దోపిడీ కొనసాగుతూనే వుంటుందని మహిళలు ముందుకువచ్చి తమ హక్కులనుసరించి గట్టిగా పోరాడితే తప్ప సమానతను సాధించుకోవడం వీలుపడదనీ ఈ సంఘాల అభిప్రాయం.

ఈ విభేదాల పూర్వాపరాలను చర్చించడం ఇక్కడ అనవసరం. ఈ భావనలలో మన

భారతీయ మహిళలకు అవసరమయింది ఆవశ్యకమయిందీ ఏదన్నా ఉన్నదా లేదా అని పరిశీలించడమే మనప్రధాన కర్తవ్యం. వివాహం ద్వారా లభించే సౌకర్య వంతమయిన కప్పును బ్రద్దలు కొట్టి బయటపడటానికి భారత మహిళలు సంసిద్ధంగా లేరు. పెళ్ళి అయిపోతే చాలు మహిళలు ఆ కప్పు లేదా ఆవరణలో ఇరుక్కు పోతారు. నత్తగుల్ల గుల్లను వదలి బయటికి రానట్లు అందులోనే కష్టసుఖాల్ని అనుభవించుకొంటూ అందులోనే బ్రతుకునంతా గడిపేసుకొని సమసి పోతారు. ఒకసారి బైరన్ మహాశయుడు అన్నట్లు - "ఎగవాడికి ప్రేమ - తన జీవితానికి విడిగా ఉండి అనుభవించే పదార్థమయితే ఆడదానికి అదే జీవితసర్వస్వం" ఈ ప్రేమ - వివాహం అనే ఆవరణ లేకుండా భారత మహిళలు నిరాశ్రయులు ; నిరాధారులు. తానూ ఒక వ్యక్తినని కోరికలూ ఆవేశాలూ ఆకాంక్షలు ఉండే వ్యక్తినని మహిళలు పట్టు పట్టి సాధించు కోవాల్సింది ఇంటి ఆవరణలోనే. ఆర్థికంగా మానసికంగా భావాత్మకంగా పురుషుని మీద సర్వదా ఆధారపడే ఈ స్థితివల్లనే భారతీయ మహిళ ఎప్పుడన్నా తప్పనిసరై ఒంటరిగా ఈ ప్రపంచాన్ని ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు నడుములు విరిగి కూలపడి పోయే పరిస్థితి దాపురిస్తుంది.

పెళ్ళికీ - ఉద్యోగానికీ మధ్య పిల్లల పోషణకూ - వృత్తిలో అభివృద్ధి సాధించడానికీ మధ్య సంఘర్షన ఉండవలసిన అవసరంలేదు. భారతీయ మహిళలు విద్యాయుధాన్ని వ్యక్తిగా తాను పెరగాల్సిన సంకల్పాయుధాన్ని చేతబూని శ్రీమతి...గా కాక తనకు తానుగా తనస్వంత వ్యక్తిత్వాన్ని వికసింప చేసుకోవాలని గట్టిగా కృషి చేసినట్టయితే వివాహం. ఇల్లూ భర్తా పిల్లలూ వీటిని కాపాడుకుంటూనే పెరగడానికిఅవకాశం వున్నది. జపాన్‌లో వలె భారత మహిళలు పార్ట్ టైమ్ ఉద్యోగాలు పొందడం సాధ్యం కాదు. చివరి సంతానం కలిగింతర్వాత మూడు నాలుగు సంవత్సరాలకు భారతీయ మహిళ వయస్సు 30 ఏళ్లకన్నా మించదు. ఇంట్లోకొద్దిపాటి సర్దుబాట్లు చేసుకున్నట్లయితే ఆమె ఏదో పని చెయ్యడానికి పూనుకొనవచ్చు. ఇటువంటి పని ఇంటిదగ్గరే ఉండి చేసుకోవచ్చు ; లేదా ఏదన్నా దుకాణంలోనో ఆఫీసులోనో పనికి కుదరవచ్చు అర్థంచేసుకునే భర్త లభించినట్లయితే స్త్రీకి ఇలాంటి జీవితం సులభతరం అవుతుంది కాని అర్థంచేసుకోలేని భర్తను పొందిన భారతీయ మహిళ త్యాగానికి సిద్ధంగా ఉన్నదా ? త్యాగం దేనికి ? కేవలం పొట్టా బట్టా నీడ కోసమేనా ? "ప్రేమ" అనే సిద్ధాంతపు మూలల్లోకి వెళ్ళి కదిలించే ప్రశ్న ఇది.

దృఢ సంకల్పంతో కోరితే - పొందనిదేమి ఉండదు. కోరక పోయినట్లతే స్వతంత్రం కూడా పొందడం కష్టం.

—o—

చట్టము - భారతీయ మహిళ



ఓ. చిన్నప్పరెడ్డి

1975 అంతర్జాతీయ మహిళా సంవత్సరం. అది విశ్వమంతటా మహిళాభ్యున్నతికి అంకితం చేయబడింది. కొందరు తమ భార్యలను మనసావాచా అర్ధాంగులుగా పరిగణించినా యింకొందరు అంతకుమించి గౌరవించినా ఈ పురుష ప్రపంచంలో పురుషుల కున్నన్ని హక్కులు స్త్రీలకు లేవనేది నిర్వివాదాంశం. భారతీయ మహిళాభ్యున్నతికి కృషి చేయాలనుకున్నప్పుడు వివిధ చట్టాలలో భారతీయ మహిళ స్థానాన్ని అవగాహన చేసుకొనవలసి వున్నది.

మనదేశంలోని మహిళల హక్కులు, స్థితిగతులు వారనుకరించే మతములమీద ఆధారపడి ఒక విధమైన ప్రత్యేకతను సంతరించుకున్నాయి. హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ, పారశీక మతాలకు చెందిన స్త్రీల హక్కులు వారి మతసూత్రాలకు అనుగుణంగా భిన్నంగా వుంటాయి. భారతదేశపు కాన్స్టిట్యూషన్‌లోని 44వ ఆర్టికల్ దేశ లోని పౌరులందరికీ ఒకే విధమైన సివిల్ కోడ్ రూపొందించాలని నిర్దేశించినా ఆ విషయంలో యింతవరకూ ఏ ప్రయత్నమూ జరగలేదు. దానికి కారణం మైనారిటీ వర్గాల కోర్కెల, హక్కుల పరిరక్షణకు కావలసిన దానికంటె అధికమైన గౌరవమిస్తున్నట్లు భ్రమింపచేయటమే.

కుమార్తెలకు ఆస్తి హక్కు

ఒక హిందువు పురుషుడైతే తాను జన్మించగానే సమిష్టి కుటుంబంలో ఆస్తికి హక్కుదారుడవుతాడు. అదే స్త్రీ అయితే అలా వీలులేదు. స్త్రీకి కేవలం తన పోషణకి, వివాహానికి సంబంధించిన వరకే హక్కు వున్నది గాని తన సోదరునివలె సమిష్టి కుటుంబపు ఆస్తిలో వాటాకు హక్కులేదు. 1956 నాటి హిందూ వారసత్వ చట్టానికి పూర్వంవున్న చట్టం ప్రకారమైతే కుమార్తె తన సోదరులతోపాటు తన తండ్రి ఆస్తికి కూడ వారసురాలు అయ్యేందుకు వీలులేదు. 1956 నాటి హిందూ వారసత్వం అమల్లోకి రావటంతో ఆ సమస్య కొంత పరిష్కరింపబడి ఒక హిందువు మరణానంతరము విధవ, పిల్లలు [పుత్రులు, పుత్రికలు] అతని ప్రత్యేక ఆస్తిని సమాన వాటాలలో పంచుకుంటారు. యిందులో పైకి కన్పించినంత న్యాయంగా పరిశీలించి చూస్తే కన్పించదు. ఎందుకంటే కుమారునికి పుట్టుకతోనే సమిష్టి కుటుంబంలో ఆస్తి పంచుకునే హక్కు లభిస్తుంది. కుమార్తెకు అది లభించదు. కుమార్తె కేవలం తన తండ్రి వాటాలోనే అదీ తరిగి తన సోదరులు, తల్లితో పాటుగా ఆస్తిని సమానంగా పొందే హక్కును కలిగి వుంటుంది.

ఉదాహరణకు ఒక సమిష్టి కుటుంబంలో ఒక తండ్రి, ఒక తల్లి, యిద్దరు కుమారులు, యిద్దరు కుమార్తెలు వున్నారనుకోండి. వారికి 60 ఎకరాల పొలం వుందనుకోండి ఆ ఆస్తిలో తండ్రికి, కుమారులకు ఒక్కొక్కరికి 20 ఎకరాలపై హక్కుంది తండ్రి మరణానంతరము కుమారులకు తమ వాటా 20 ఎకరాలతో పాటు తమ తండ్రి వాటాలోని 4 ఎకరాలు అదనంగా లభిస్తే కుమార్తెలకు, తల్లికి మాత్రం ఒక్కొక్క-

రికి నాలుగు ఎకరాలు మాత్రమే సంక్రమిస్తుంది. ఈమాత్రపు దానికే ఈ చట్టం అమలులోకి వచ్చినప్పుడు హిందూ న్యాయశాస్త్రంలో స్త్రీ హక్కులు, "స్టేటస్" విషయంలో విప్లవాత్మక మార్పులు తిసుకొని రాబడినట్లు ఎంతగానో కొనియాడబడింది.

హిందూ వారసత్వ చట్టము

హిందూ వారసత్వ చట్టములో పొందినంత గుర్తింపు స్త్రీలు అంతకుముందు పొందలేదన్నది వాస్తవమే. అయినా పైన వివరించిన ఉదాహరణనుబట్టి చూస్తే స్త్రీలకు పురుషులతో హక్కు సమానంగా సంక్రమించ లేదు. సమిష్టి కుటుంబంలోని ఆస్తిపై జన్మరీత్యా కుమార్తె లకు కూడ సమానమైన హక్కు వుండాలని చట్టం చేయ టంలో కొన్ని యిబ్బందులు వున్నమాట వాస్తవమే. ఉదాహరణను కుమార్తె ఆ హక్కు కల్పించినట్లయితే తన ప్రాధమిక హక్కుకు ముప్పు వాటిల్లిందని కుమా రుడు గోల పెట్టవచ్చు. అయినా ఆ గొడవ అంత శక్తి వంతమయినది కాకపోవచ్చు లేదా ఆ యిబ్బంది అధిగ మించ అలవికానిదేంకాదు. పోనీ అది చాలా యిబ్బందిలో కూడుకున్న పని అని భావించినప్పటికీ కనీసం సమిష్టి కుటుంబంలోని తండ్రి వాటా హక్కుదారులు కేవలం విధవభార్య కుమార్తెలేనని తేల్చి వారి హక్కులకు మెరుగులు గిద్దకూడదా? ఈ విధంగా చేస్తే సమిష్టి కుటుంబంలో కుమారులకున్న ఆస్తి హక్కుకు ఏ విధ మైన ముప్పు వాటిల్లదు పైగా ఆమార్పుల్లో కుమార్తె సంక్రమించిన ఆస్తి హక్కు కుమారుల ఆస్తి హక్కుకు మించి ఉండదుకదా? మరి మొదటగా దీనిని ఎందుకు అమలులోకి తీసుకురాకూడదూ? నిజమే నేడు స్వంతంగా తండ్రికి వున్న ఆస్తిపై కుమారుడుకు, కుమార్తెకు సమానమైన హక్కు వున్నది. అయినా వ్యవసాయిక ప్రధానమయిన భారతదేశంలో కుటుంబాలలో ఆస్తి సామా న్యంగా సమిష్టి రూపంలోనే వుంటుంది.

"స్టేటస్"లో కాకున్నా ఆస్తి హక్కు విషయంలో హిందూ స్త్రీలకంటే మహమ్మదీయ స్త్రీలు కొంచెం మిన్న ఒక మహమ్మదీయ పురుషుని మరణానంతరము విధవకు ఆస్తిలో ఎనిమిదవవంతు లభిస్తుంది. మిగతా ఆస్తిని కుమారులు, కుమార్తెలు పంచుకుంటారు ఒక కుమార్తె ఆస్తి ఒక కుమారునికి వచ్చే ఆస్తిలో సగం మాత్రమే వుంటుంది. మొదటగా యిచ్చిన ఉదాహర ణను యిక్కడ అన్వయించుకుంటే విధవకు 7½ ఎక రాలు, ఒక్కొక్క కుమారునికి 17½ ఎకరాలు, ఒక్కొక కుమార్తెకు గరిష్ఠ ఎకరాలు లభిస్తుంది కేంద్రప్రభుత్వాన్ని మహమ్మదీయ స్త్రీ పురుషులకు ఆస్తి సంక్రమించే విష యంలో సమానమయిన హక్కులను కల్పించేందుకు తగిన చట్టాలను విధానసభలో ప్రవేశ పెట్టవలసిందిగా నచ్చచెప్పవలసిన బాధ్యత మహమ్మదీయ సోదర సోదరీ మణులపై వున్నది.

క్రైస్తవుల స్థితి

భారతీయ వారసత్వ చట్టంలో క్రైస్తవులకు పార శీలకు ఆస్తి సంక్రమించే విధం వివరించబడివుంది. ఒక క్రైస్తవ పురుషుని మరణానంతరము అతని ఆస్తిలో మూడవవంతు విధవరాలయిన భార్యకు సంక్రమించగా మిగతా కుమారులు, కుమార్తెలు అందరూ సమాన వాటాలలో పంచుకునే హక్కును కలిగి వుంటారు. చూడగా యిది సముజులసంగానే వుంది. పారసీ పురుషుని మరణానంతరము అతని ఆస్తి విధవరాలయిన భార్య, బిడ్డలు వారసులవుతారు. ఆస్తి పంపకంలో మాత్రం విధవ రాలయిన భార్య, పుత్రుల వాటాను కుమార్తె వాటా కంటే రెట్టింపు వుంటాయి. కాని పారశీ స్త్రీ మరణా నంతరం భర్త, బిడ్డలు ఆస్తిని సమానంగా పంచుకుం టారు. ఈ విధంగా వారసత్వచట్టం పారసీల విషయంలో స్త్రీ పురుషుల మధ్య వివక్షత చూపుతూంది. కినుక వీరి విషయంలో కూడ చట్టంలో మార్పు రావలసిన అవసరం వుంది.

హిందూ, మహమ్మదీయ, పారసీ క్రైస్తవులలో వివాహాలు తిరిగి వివిధ చట్టాలమూలంగా కట్టుదిట్టం చేయబడ్డాయి. క్రైస్తవులలో వివాహం ఎప్పుడూ ఏక పత్నివ్రతమే. హిందువులు, పా సీ విషయంలో పూర్వం బహుభార్యాత్వము కొనసాగినా చట్టంద్వారా ఏకపత్నివ్రతం అ లులోకి వచ్చింది. మహమ్మదీయ వివాహ వ్యవస్థలో యింకా బహుభార్యాత్వమే ప్రత్యేకించి అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో కూడ కొన సాగటం నేల విడిచిన సాము మాత్రమే. మహమ్మదీయుడు నకు నల్గురు భార్యలుండవచ్చు. అవాహన గల్గిన ఏ మహమ్మదీయుడు కూడ మహమ్మదీయ వివాహ వ్యవస్థలో ఏకపత్నివ్రతాన్ని చట్టంద్వారా అమలులోకి తెస్తే కాదనడు మహమ్మదీయ మహిళల హోదాను పెంచ దలిస్తే వెంటనే మన పార్లమెంటు యీ సంస్కరణాయుతమయిన చట్టాన్ని రూపొందించవలసివుంది కొన్ని ఇస్లామిక్ దేశాలలో బహుభార్యాత్వము ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నిషేధింపబడివుంది. అందువలన మన ప్రభుత్వం ఊగిసలాటతో నిమిత్తం లేకుండా ఇస్లామిక్ దేశాల విధానాన్ననుసరించి చట్టాలను రూపొందించవచ్చు.

వధువులకు కనీస వయఃపరిమితి

ఈ విషయంలో హిందూ వివాహచట్టము, ఇండియన్ క్రిస్టియన్ వివాహ చట్టము వధూవరుల మధ్య తారతమ్యాన్ని సృష్టించాయి. వివాహం చేసుకోవాలంటే వరునకు 8 సంవత్సరాలు నిండాలి. వధువుకు 15 సంవత్సరాలు నిండితేచాలు. అప్పటికి వరుడు మేజర్ అవ్వకపోయినా వధువు మేజర్‌కాని పక్షంలో వివాహానికి సంరక్షకుల అనుమతి వుండితీరాలి. మహమ్మదీయులు, పారసీల విషయంలో వధూవరులు లిరువురకూ 15 వంవత్సరాలు నిండితే వివాహం చేసుకోవచ్చు. అయితే మహమ్మదీయ బాలబాలికుల విషయంలో వారికి యుక్తవయస్సు రావి పక్షంలో సంరక్షకుల అనుమతి తీసుకోవలసి వుంది. అదే పారసీల విషయంలో అయితే వధూవరులిరువురకూ 21 సంవత్సరాల వయస్సు వచ్చేవరకూ సంరక్షకుల అనుమతి తీసుకోవలసి వుంది. యీ తారతమ్యాలన్నింటినీ తొలగించి అందరకూ ఒకే విధంగా కనీస వయఃపరిమితిని 18 సంవత్సరాలుగా నిర్ణయించే విషయాన్ని పార్లమెంటు ఆలోచన చేయవలసివుంది. 18 సంవత్సరాలయితే అందరూ తమ వివాహ కాలంనాటికి తప్పక మేజర్లు అవుతారు కదా.

విడాకులచట్టం అందులోనూ ప్రత్యేకించి మహమ్మదీయుల విడాకులకు సంబంధించిన చట్టం ఎంతో సంస్కరింపవలసిన అవసరంవుంది. ముస్లింలా ప్రకారం యుక్తవయస్సు వచ్చిన ఏ పురుషుడయినా తన భార్యకు ఏ కారణము చెప్పనవసరం లేకుండానే విడాకులు ఇవ్వవచ్చును. దానినే వారు "తలాక్" అంటారు. యింతకంటే హేయమయినది మరొకటి వుంటబోదు. చాలా ఇస్లామిక దేశాలలో భర్త ఆ విధంగా "తలాక్" యిచ్చే పద్ధతిని న్యాయశాస్త్రంతో కొన్ని బిగింపులు చేసారు. భారతదేశంలో మహమ్మదీయులకు సంబంధించిన యీ విడాకుల సూత్రాలను సంస్కరింపవలసిన అవసరం ఎంతోవుంది. భర్త తాను కారణం చెప్పకుండా విడాకులిస్తున్నానని ఒక్కమాట చెప్పి విదిలించుకుపోవచ్చుగాని భార్యకు మాత్రం భర్తలా చేసేందుకు అనుమతినిస్తే తప్ప "తలాక్" యివ్వడానికి వీలులేదు.

ఎలాగయితేనేం 1939 ముస్లిం వివాహచట్టం ద్వారా భార్య కూడ యీక్రింద పేర్కొనబడిన కొన్ని సందర్భాలలో విడాకులు యిచ్చేదానికి కోర్టులో దావా వేసుకునేందుకు అవకాశం కల్పించబడింది :

1] నాల్గు సంవత్సరాలకాల భర్త అదృశ్యుడయితే; 2] రెండు సంవత్సరాలపాటు భార్యకొక్క పోషణను అశ్రద్ధ చేసినట్లయితే; 3] ఏడు సంవత్సరాలపాటు భర్త కారాగారము పాలయివుంటే;

4] వైవాహిక బాధ్యతలను నెరవేర్చడంలో భర్త విఫలుడయితే; 6] భర్త నపుంసకుడయితే 6] పిచ్చివాడయితే 7] క్రూరుడయితే— విడాకుల కొరకు దావా వేయవచ్చును. భర్తకు గల "తలాక్" అధికారాన్ని రద్దు చేయవలసినదిగాను, దాని బదులుగా భర్తనుండి విడాకులు పొందడానికి 1939 చట్టంలో భార్యకు ఏ అవకాశాలున్నవో, అలాంటి అవకాశాలనే భార్యకు విడాకులు యివ్వడానికిగాను భర్తకు కల్పించా లని కోరబడింది.

హిందూ వివాహ చట్టం

1955 హిందూ వివాహ చట్టం మొట్టమొదటి సారిగా హిందూ స్త్రీకి విడాకులు కోరే అధికారాన్ని యిచ్చింది. భర్త జారుడయితే, మతాంతరుడుగా మారితే, బాగుచేయ లేని విధంగా మతిచెడినవాడయితే, కుష్టురోగి అయితే, మూడేండ్లపాటు సుఖరోగాలతో బాధపడుతూవుంటే, వన్యాసము స్వీకరించివుంటే, లేదా ఏడు సంవత్సరాల పాటు కానరాకుండాపోతే భార్య భర్తనుండి విడాకులు కోరవచ్చును. వదలివేయడం, లేదా క్రూరత్వం, లేదా పోషణలో అలసత్వమనేది విడాకులకు ఆధారంగా భావించకబడపోవడం గమనార్హం. యివి విడాకులకు గాక ప్రత్యేక గృహంలో జీవించడానికి మాత్రం హిందూ ఎడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ ఆక్టు ద్వారా అర్హ తలుగా గుర్తించబడ్డాయి. అలాగే రెండేండ్లపాటు వదిలి వేయడం జరిగితే, లేదా కలిసి జీవించడం తనకు ప్రమాదకరమని భార్య భావించి విశ్వసించడానికి తగి నంత క్రూరత్వం ప్రదర్శిస్తే— అప్పుడు జుడీషియల్ సెపరేషన్ (చట్టబద్ధమైన వేర్పాటు పొందవచ్చును. అట్టి "వేర్పాటు" పొందిన రెండు సంవత్సరాల పిదప మధ్యకాలంలో యిద్దరూ కలియకపోతే, భార్య, విడాకు లకై అర్జీ పెట్టుకోవచ్చును.

ఒక భార్య తాను నేరుగా వదిలివేయడం, లేదా క్రూరత్వం, లేదా అలసత్వముల కారణంగా విడాకులు పొందడానికి ఆటంకం సహేతుకం కాదు. ముందు చట్ట బద్ధమైన వేర్పాటు, ఆ పిదప రెండేండ్లు వేచి వుండడం, ఆ పిదప విడాకులూ— యీ క్రమం అవసరంలేదు. యీ రెండేండ్లు కాలంలో భర్త తాను మంచి ప్రవర్తన కలిగివున్నట్లు నటించి, మభ్యపెట్టి భార్యతో సమాగ మించి, విడాకులు పొందే అవకాశాన్ని వమ్ము చేయ చేయవచ్చును. పోషణలో వైఫల్యం, వైవాహిక బాధ్య తలు నెరవేర్చకపోవడం, క్రౌర్యమనేవి 1939 ముస్లిం వివాహ రద్దు చట్టం ప్రకారం విడాకులకు తగిన ప్రాతి పదికలు అని పైనే చెప్పివున్నాను. కనుక హిందూ వివాహ చట్టాన్నిగూడా దానితో సమానం చేయ వచ్చును.

క్రైస్తవ లేదా పార్సీ స్త్రీల పరిస్థితి గూడా ఏమంత మేలుగాలేదు. ఒక పార్సీ వనిత క్రౌర్యము, లేదా పోష ణలో అలసత్వములు ఆధారంగా విడాకులు పొంద జాలదు. కాగా క్రౌర్యప్రవర్తన ప్రాతిపదికమీద చట్ట రీత్యా వేర్పాటును మాత్రం కోరవచ్చును. ఒక క్రైస్తవ వనిత క్రౌర్యం, వదిలివేయడం, పోషణలో అలసత్వం-తుదకు వ్యభిచారం— ప్రాతిపదికమీద గూడా విడాకులు పొందజాలదు. ఇండియన్ విడాకుల చట్టం క్రింద ఆమె incestuous వ్యభిచారం చేసినా, బహుభార్యాత్వానికి పాల్పడినా, లేదా వ్యభిచారంతోపాటు క్రౌర్యానికిగానీ, వ్యభిచారంతోపాటు వదలివేయడానికిగానీ పాల్పడినా విడాకులీయవచ్చును. అంతేగాని కేవలంవ్యభిచారం, లేదా క్రౌర్యం లేదా వదలివేయడం అనే నేరాలకు విడాకులు అడిగే వీలు లేదు. కనుక యీ ఇండియన్ విడాకుల చట్టం లోని అంశాలు పూర్తిగా కాలదోషం పట్టినదనడంలో సందేహంలేదు. వానిలో సంస్కరణ జరిగితీరాలి.

మైనరుపిల్లల రక్షణ

మైనరుపిల్లల రక్షణ, గార్డియన్ షిప్ల విషయంలో గూడా చట్టం తల్లికి వ్యతిరేకంగా తండ్రిపట్ల పక్ష

పాతాన్ని ప్రదర్శిస్తోంది. బిడ్డలకు 5 సం॥ వచ్చేవరకూ హైందవమాత రక్షణక్రింద వుంచడానికి ప్రాధాన్యత యివ్వబడింది. ముస్లిము తల్లి తన కుమారునికి 7 సం॥ దాటేవరకూ, కుమార్తె యీడేరేవరకూ సంరక్షణ హక్కులు కలిగివుంటోంది. యిది మినహాగా పిల్లల పోషణ, సంరక్షణ హక్కు హిందూ, ముస్లిం మతాలు రెంటిలోనూ తండ్రుడే. ఈనాడున్న చట్టప్రకారం కుమార్తెయొక్క అవసరం తల్లికి ఎప్పుడు ముఖ్యంగా అవసరమో, పరిగ్గా ఆ సమయానికి కుమార్తె తల్లినుండి వేరు చేయబడుతుంది.

"పర్సనల్‌లా"కు సంబంధించిన వాటిలో యివి కేవలం కొన్ని అంశాలు. కొద్దిపాటి చట్ట సంస్కరణ ద్వారా వీటిని సరిచేయవచ్చును. యివి చాలా మౌలికమైన మార్పులు. అవి జరుగకుండా భారత స్త్రీలకు చట్టరీత్యా యివ్వబడే స్థాయి, హోదాలలో, హక్కులలో మార్పు సాధ్యంకాదు. కనుక యీ దిశగా తగిన చట్టబద్ధమైన సంస్కరణలకు వెంటనే పూనుకోవాలి. ఆ విధంగా రెండు లక్ష్యాల దిశగా సంస్కరణ ప్రారంభమవుతుంది- ఒకే సివిల్ చట్టం నిర్మాణం కావడం, స్త్రీల సంక్షేమం సాధించబడడం.

*

"ఆరోగ్యవంతమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ద్రౌపది తగిన ఉదాహరణ - సీతలో సౌకుమార్యము మూర్తీభవించింది. తాను సుకుమారమైన పుష్పం వంటిది. ద్రౌపది అలాంటిది కాదు. ఆమె వృక్షరాజము వంటిది. మహాబలుడైన భీమునిసైతం ఆమె అభీష్టానికి అనుగుణంగా నడుచుకునేట్లుచేసింది. పరులకు సింహ స్వప్నమయిన భీముడు ద్రౌపది ముందు పరమ సాధువు. పాండవులలోని ఎవరి రక్షణతో ఆమెకు నిమిత్తంలేదు."

"ఆభరణాలు ఒంటినిండా దిగేసుకున్నవాళ్ళను చూస్తే నాకు అమితమయిన పరితాపం కల్గుతుంది. ఆభరణాలు సౌందర్యాన్ని ఇనుమడింపజేసే సాధనాలు కావని వాళ్ళకెలా తెలియజెప్పటం? ఆత్మగతమయిన అందమే నిజమయిన అందం. మరి వాళ్ళ ఆభరణాల వ్యామోహానికి విరుగుడు ఏమిటి? ద్రౌపది వంటి స్థిరచిత్తం కలిగిన మహిళలు ముందుకు వస్తేతప్ప గత్యంతరంలేదు."

—మహాత్మాగాంధీ

ప్రేమ సిద్ధాంతం - ఆచరణ



ఎన్. ఇస్సయ్య

[ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మనోశాస్త్రజ్ఞుడు ఎరిక్ ఫ్రాం ప్రేమను ఒక కళగా చిత్రిస్తూ ది ఆర్ట్ ఆఫ్ లవింగ్ అనే శీర్షికతో చిన్న పుస్తకం వ్రాశాడు. బహుశ యీ విషయాన్ని యింత శాస్త్రీయంగా చర్చించిన వారు లేరేమో. ఆ గ్రంధపు సారాంశమే యీ వ్యాసం]

ప్రేమంటే అందరికీ తెలిసిన విషయంవలె అగుపిస్తుంది. అందులో నేర్చుకునే దేముందంటారు. ఆకర్షణనే ప్రేమగా భ్రమించే వారెక్కువగా వున్నారు. స్త్రీలు అందంగా అలంకరించుకోటం, దుస్తులు ధరించటం, మర్యాదగా మాట్లాడటం, వినయంగా వుండటం యిత్యాదులన్నీ ప్రేమలక్షణా లనుకుంటారు. లైంగిక ఆకర్షణతో పడిమంది దృష్టిని ఆకర్షించటం పధానమై పోయింది. హఠాత్తుగా ఒకరిపట్ల యిష్టం ఏర్పడటం, కొంతకాలం తరువాత ఏదొక కారణాన ఆ యిష్టత తగ్గిపోవటం కద్దు యిష్టతనే ప్రేమ అనుకోటమూ వుంది. అందుకని ముందుగా గ్రహించవలసింది ప్రేమ ఒక కళ అని దీనికి సిద్ధాంత భాగం ముంచుగా తెలుసుకోవాలి. ఏది ఏమిటో తెలుసుకోకుండానే ఆచరించటం సాధ్యం కాదు గదా. అప్పుడు ఆచరణలో పరిపక్వత మాపటానికి అవకాశం వుంది.

మనిషి మనుగడే ఒక కళ. ప్రకృతి, భవిష్యత్తు, తోటివారు, పరిసరాలు యివన్నీ తెలుసుకొని మనిషి ప్రకృతుతున్నాడు. అతను ఏకాకి కాదు. అయితే కొన్ని పర్యాయాలు అతనిలో ఎడబాటు ప్రవేశించి బాధపెడుతుంది. దానికి పరిష్కారమే ప్రేమ. తన వారితో, తన పరిసరాలతో, సమాజంతో కలసి వాటిని ప్రేమిస్తూ తన ఎడబాటును, ఏకాకితనాన్ని తొలగించుకోటం మానవ విశిష్టత. అంటే గుడ్డిగా యితరులు చెప్పింది అంగీకరించడమూ కాదు తన వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా సమానత్వాన్ని గుర్తించటమే గొప్పతనం. గానుగెద్దు వలె గాక తన ప్రతిభకు వన్నెతెచ్చే సృష్టి కార్యంలో విమగ్నుడు కావటం మానవుడికి సంతోషాన్ని, సుఖాన్ని సమకూర్చుతుంది యిలా చేయటంలో యితర వ్యక్తులతో మితంగావటమే ప్రేమలక్షణం. యిది కేవలం అవసరార్థం యిచ్చిపుచ్చుకునేదిగా చూడరాదు.

యిది బాగా ఆచరణలో పెట్టాలంటే శ్రద్ధ, బాధ్యత, జ్ఞానం వుండాలి. ప్రతికుపట్ల శ్రద్ధ, అశ్రద్ధను పెంపొందించటమే ప్రేమ. తల్లి-పిల్లల్ని శ్రద్ధగా చూడటం, భార్య-భర్తను శ్రద్ధగా పట్టించుకోటం. తండ్రి సంతానాన్ని శ్రద్ధగా పెంచటం యిత్యాదులన్నీ ప్రేమ లక్షణాలే ఈ శ్రద్ధవలన బాధ్యత వస్తుంది అందులోనుండే గౌరవం జనిస్తుంది. యివన్నీ జరగాలంటే అవతల వ్యక్తిని తెలుసుకోవాలిగదా. అంటే మనల్ని గురించి మనం తెలుసుకున్నట్లే అవతల వ్యక్తుల్ని గురించి తెలుసుకుంటాం. అప్పుడే ప్రేమించగలుగుతాం. కలసిపోతాం. తాదాత్మ్యం చెందుతాం.

పిల్లలకు 10 ఏళ్ళలోపు ప్రేమ అంటే ఇతరులు తమను తట్టించుకోటం తప్ప యింకేమీ తెలియదు.

వారిలో తృప్తి చూచి ఆ తల్లిదండ్రులు సంతోషిస్తారు. తరువాతనే పిల్లల్లో ప్రేమభావం, లక్షణాలు క్రమంగా వస్తాయి పిల్లల్ని ప్రేమించటంలో తండ్రిప్రేమ, తల్లి ప్రేమకు తేడా వున్నది.

తల్లి అరమరికలు లేకుండా, ఏమీ ఆలోచించకుండా ప్రేమిస్తుంది. తన పిల్లల్లో ఫలానా లక్షణాలు వున్నందున ఆమె ప్రేమించటం జరగదు. వారెలావున్నా తల్లి ప్రేమిస్తుంది.

తండ్రిప్రేమ అలాకాదు. పిల్లలు పెరుగుతుంటే వారిలో క్రమశిక్షణ పెంపొందటానికి, ప్రయోజకులకు, ఆలోచనలు వికసింపజేయటానికి తండ్రిప్రేమ తోడ్పడుతుంది. తల్లిప్రేమ భద్రతను సమకూర్చగా, తండ్రి ప్రేమ నేర్పుతూపోతుంది.

భార్యప్రేమ

పొగుగువాడిని ప్రేమించు అనే సూత్రంలో భార్యప్రేమ వున్నది. సమానుల మధ్య పెంపొందే ప్రేమయిది. యిది విశ్వజనసీమైనది. అందుకే చాలా ప్రముఖమైనది. తల్లి ప్రేమలో సమానత్వంలేదు. పిల్లలు తల్లిపై ఆధారపడతాయి. అలాగే తండ్రిపై కూడా. ఏ ఉద్దేశం లేకుండానే పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమ అందుతుంది. అది అసమానత్వంతో కూడిన ప్రేమ. సోదర ప్రేమలో మానవ సమానత్వం ప్రాతిపదికగా వుంటుంది.

లైంగికప్రేమ వీటికి భిన్నం. యిది వ్యక్తిగతమూ, స్వార్థపూరితమూ యిద్దరు వ్యక్తులకిది పరిమితం. ఆ యిద్దరూ కలసిపోయి, పరస్పరం ఆనందించటంలో ప్రేమ విస్తారమౌతుంది. అలాంటి ప్రేమకు కామ సంబంధం ఒక రూపాన్నిస్తుంది.

పిల్లనిచ్చేటికి ముందు వ్యక్తి తనను తాను ప్రేమించాలి. అంటే అంతా తనకే కావాలి అనే స్వార్థంకాదు. తను, తన బ్రతుకు దాని వికాసం, స్వేచ్ఛ వుండాలని కోరుకోవాలి. ఇలా స్వేచ్ఛతో కూడిన తన జీవితాన్ని తాను అభిలషిస్తే అది ఉత్తమ ప్రేమ. అలాంటి వ్యక్తి యితరులను అర్థంచేసుకొని బాగా ప్రేమించ గలుగుతాడు.

ప్రేమ అంటే ఏమిటో సిద్ధాంతపరంగా చూచాం. యిప్పుడు అది ఆచరణలో పెట్టడం ఎలాగనేది పరిశీలిద్దాం.

మొదటిది క్రమశిక్షణ. ఏ కళగాని అభ్యసించాలన్నా ఆచరించాలన్నా ఆ కళను క్రమశిక్షణతో ఆవరించకపోతే అది ఒంటబట్టదు. ప్రేమకు సంబంధించిన క్రమశిక్షణ జీవితానికి సంబంధించినది. ఏదో కొన్ని మధుర క్షణాల్లో వుండిపోయేదికాదు, కారాదు.

క్రమశిక్షణతో ప్రేమను ఆచరించదలిస్తే మనస్సు లగ్నం చేయటం పరింత అవసరం. ఇది రాను రాను అరుదైపోతున్నది. యిలా ఒకే విషయంపై దృష్టి సారించలేకనే, ఆలోటు తీర్చుకోటానికి పరిపరి విధాల ఆలోచిస్తుంటాం.

క్రమశిక్షణతో దృష్టి కేంద్రీకరించటానికి ఓర్పు ముఖ్యం. ఎంత ఓపిగ్గా ప్రేమ కళను ఆచరిస్తే అంత సత్ఫలితాలు లభిస్తాయి. మనం ప్రేమించిన వ్యక్తిని బాగా పట్టించుకోటం విశిష్ట లక్షణం. ఇవన్నీ చెప్పటానికి ఎంత సులభంగా కనిపిస్తున్నాయో, ఆచరించటం అంత జటిలం. ఆషామాషీగా చేసేవారికి ఇవేమీపట్టవు. అయితే అది ప్రేమ అనిపించుకోదు.

మనం ప్రేమించే వస్తువుపైన, వ్యక్తిపైన, మనమీద మనకు విశ్వాసం వుండాలి. ఇది గుడ్డి విశ్వాసం కాదు. గుడ్డి విశ్వాసంలో కేవలం ఎవరికో ఒకరికి ఒదంబడి వుండటం, ఏంచేస్తున్నామో గ్రహించకపోవటం వుంటుంది.

విచక్షణతో కూడిన విశ్వాసంలో తెలిసి ఆచరించే రీతి, మనపై మనకు ఆత్మవిశ్వాసం వుంటాయి. విజ్ఞాన

కాప్రవేత్తలు నమ్మేదంతా హేతుబద్ధమైన విశ్వాసంతో కూడినదే. ఇట్లా తెలిసి నమ్మటానికి సాహసం కావాలి. అనేక పర్యాయాలు మన హేతుబద్ధ నమ్మకం వలన విరాశ, నిస్పృహలు జనించవచ్చు. ఎందరో వ్యతిరేకించవచ్చు. అయినా మనం దృఢంగా నిలబడుగలుగుతున్నామంటే మన నమ్మకం హేతుబద్ధం కావడమే. అందుకే అలాంటి ప్రేమ నిలబడుతుంది.

ఆర్థిక సిద్ధాంతపరంగా చూస్తే పెట్టుబడిదారీ రీతులు మనం చెప్పుకునే ప్రేమకు చుక్కెదురు. కేవలం సహకార ఆర్థిక పద్ధతులతోనే సరైన ప్రేమభావం వికసిస్తుంది.

సంస్కార పునీత

సంగీత సాహిత్య చిత్రకళా
విలయమైన సంసారం నీది ;
కులమత భాషా ప్రాంతీయ భేదాల
కతీతమైన "సంస్కారం" నీది ;
సంస్కార పునీత స్నేహశీత ప్రవాహిని "సీత"
అది మహిళా లోకానికి "గీత"
"చండమారుతం"లా పోరాడిన ధూస్సీరాణి
మధురంగా వినిపించిన స్నేహవాణి
ఇక కన్పించదు ; ఇక వినిపించదు ;

"రామమనోహర్" అడుగు జాడన నడచిన
గడచిన మధురస్మృతులు
సోషలిస్టు ఉద్యమాన చిరనిధులు ;
ప్రతికూలాన చావులోన
బలహీనుల గురించే తపన
దేశానికి మిగిల్చిపోయావా ;
"కోణార్క్" "నందన" ;;
నందన చిత్రాలలో
"కోణార్క్" గీతాలలో చిరంజీవి వౌతావు ;
హింసా విష జ్వాలలకు ఆహుతైన ఆదర్శనారీ ;
భాష్పాంజలితో నీకిదే జోహారు ;

—డా॥ టి. శివరామకృష్ణారెడ్డి

చివరగా ఒక్కమాట!

ఈ పుస్తకం అంతా చదివి మేము కేవలం గృహిణులమే. యివన్నీ మీకెలా సాధ్యం అని సందేహమా ? ఆ సందేహం మీకనవసరం. మీకు తెలుసో లేదో.... జపాన్ దేశంలో గృహిణుల సమాఖ్య (Shuferen) ఉంది. దానికి ప్రభుత్వ నిధులుగాని, మద్దతుగాని లభించదు. ధనికవర్గపు ప్రోత్సాహమూలేదు. సభ్యత్వం ఐచ్ఛికం. అయినా అది ఎన్నో ఘనకార్యాలను సాధించ గలిగింది. కలర్ టి. వి సెట్ల రేట్లు ఐదవ వంతుకు తగ్గేట్లు చూడగలిగింది. ఆరోగ్యానికి ముప్పుతెచ్చే రంగులు, నిల్వవుంచే రసాయనాల వాడుకను అరికడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసేట్లు చూడ గలిగింది. క్వాలిటీ లోపించిన వస్తువులు కొనకుండా ప్రచారంచేసి, ఉద్యమం నడిపి మార్కెట్లులోకి అవి రాకుండా చూడగలిగింది. దళారీ వ్యవస్థను రూపమాప గలిగింది. కల్తీ నిరోధాన్ని సాధించ గల్గింది. ప్రస్తుతం వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు కృషి చేస్తున్నది. జపాన్‌లోని గృహిణుల సమాఖ్య చేస్తున్న కృషిని, అది పనిచేసే తీరును గమనిస్తూంటే సామాన్య గృహిణులు ఏ దేశంలో నయినా జీవన విధానాన్ని ఎంతగా ప్రభావితం చేయగలరో మనం అంచనా వేయగలం. అంతటి ఘనకార్యాలు సాధించిన జపాన్ గృహిణుల సమాఖ్య ఆవిర్భావం ఎలా జరిగిందో తెలుసా ?

28 సంవత్సరాలక్రితం విసిగి వేసారిన గృహిణులు టోక్యోలో యుద్ధానంతరం నిత్యావసర వస్తువుల కొరతపట్ల, ముఖ్యంగా తక్కువ క్వాలిటీ అగ్గిపెట్టెల సరఫరాను ప్రతిఘటిస్తూ తమ నిరసనను తెలియజేసుటంతో యిదంతా ఆరంభమయ్యింది. నిత్యజీవిత సమస్యలను ప్రజల దృష్టికి తెచ్చేందుకు గృహిణులు తెల్లు ఊజాగ పెట్టుకుని వీధులలో ప్రదర్శనలు జరిపారు. యుద్ధానంతర క్లిష్టసమయాలలో స్త్రీల మధ్య సహోదరానుభూతి కోకొల్లలుగా ఉండటంతో గృహిణుల సంఘానికి మిద్దరు త్వరితగతిని లభించింది. అలాంటి సంఘాలు అన్ని నగరాలలో స్థాపించబడ్డాయి.

నిత్యావసర వస్తువుల క్వాలిటీ అభివృద్ధి కొరకు, ధరల అదుపుకొరకు క్రియాత్మక కార్య క్రమం రూపొందించుకున్నారు. అందులో భాగంగా వారు ప్రతి వార్డులోనూ కొన్ని నమ్మకమైన షాపులను ఎన్నిక చేసుకున్నారు. వాటికి చౌకదుకాణాలు అనే గుర్తింపు బోర్డులు తగిలించారు.

గృహిణులంతా అలాంటి చోట్లే సరుకులు కొనటం చేసారు వినియోగదారుల మద్దతు పెద్ద ఎత్తున లభించటంలో దుకాణదారులు వారికి లభించిన గుర్తింపును కోల్పోకుండా జాగ్రత్త పడ్డారు. అలా ఒకదానివెంట ఒకటి మహిళా సమాఖ్య జపాన్‌లో విజయాలను సాధించుతూ వచ్చింది. ఆ సమాఖ్య కిప్పుడు దేశమంతటా 500 శాఖలున్నాయి. ఒక మిలియన్ పై చిలుకు సభ్యత్వం వుంది. ఆ సమాఖ్య నుండి సరుకు మంచిదికాదనే ప్రకటన వెలువడిందా ఇక ఆ సరుకు ఆ దేశంలో మచ్చుకు కూడా అమ్ముడుపోదు.

మనదేశంలో సాంఘిక ఆర్థిక రాజకీయ వ్యవస్థలలో సమూలమైన మార్పులు రానిదే మహిళల సమస్యలు సంపూర్ణంగా పరిష్కారం కావని మాకు తెలుసు. అది సాధించేవరకు చేతులు కట్టుకుని కూర్చునేకన్నా అందుకు ముందుగా మార్గాన్ని కొంత సుగమం చేసుకునేందుకు.... Shuferen ను ఆదర్శంగా తీసుకుని మెల్లమెల్లగా భారతదేశంలో వర్తమాన సమాజంలోని అవక తవకలు నెన్నింటినయినా భారత గృహిణులు సరిదిద్దవచ్చు. ముందుగా ఆధిక ధరలు, కల్తీల విషయంలో కార్యక్రమాన్ని ఆరంభించకూడదూ. ఇంక ఆలోచిస్తారేకుండి. మీ యిరుగు పొరుగు వారితో, స్నేహితులతో ఈ విషయమై సంప్రదించండి. వాళ్ళెవరూ కాదనరు. భావి భారత భాగ్యోదయానికి బాటలు వేయండి.

"క్రమంగా ఈశ్వరుడినించి దూరమై మానవుడు ఈశ్వరుణ్ణి మరిచి, తన వినోదానికై ఈశ్వరుడు ధరించే ఈ రూపాలపై మమతలో పడిపోయినాడు. నిర్నిద్రమైన ఈశ్వరప్రేమ దీన్ని భరించదు. స్త్రీ తన ప్రియుణ్ణి కోరక, ప్రియుడిచ్చే ఆభరణాలకై ఆశిస్తోంది. పురుషుడిచ్చే చీనాంబరాలు అతని ప్రేమచిన్హం కావడం మాని వాటి పలువలే ప్రధానమై మురిసిపోతోంది. అంతేకాదు. దేహవాంఛాతృప్తే ప్రణయ పరమార్థంగా చూసుకుంటోంది. ఆ దుర్గతినించి, చీకటినించి ఇరుకునించి మేల్కొలపడా తన కాంతని దయామయుడైన ప్రియుడు, అదే లోకంలోని బాధ, దుఃఖం. క్షుద్రవిషయాసక్తమైన మనసుని మేల్కొలిపి, కాంతివైపు తిప్పే శిక్షణే భేదకారణం. బాధ విరహచిన్హం. తన ప్రేమకి ప్రియురాలు అందురాలు కావడం భరించలేడు ఈశ్వరుడు. తన కౌగిలిలో ప్రియురాలు అన్యపనస్కయి తన ప్రణయలీలల కెదురుపలక్కపోతే బాధించి ఐనాసరే, తనలోకి దృష్టి మరల్చుకోడా శృంగార నాయకుడు?"

పేనహలత జీవిత విశేషాలు

జననం : పంపన్న క్రైస్తవ కుటుంబంలో అరేబియా దేశంలో ఏడెన్ నగరం. తండ్రికి రాయల్ ఆర్మీ సర్వీస్ కోర్‌లో మేజర్‌గా ఉద్యోగం.

విద్యాభ్యాసం : ప్రాథమికవిద్య - పబ్లిక్ స్కూల్ జబల్‌పూర్. మద్రాసు విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్‌లో పట్టభద్రురాలు.

కుటుంబం : అభ్యుదయకవి పఠాభితో 1947 లో పరిణయం. నందన, కోనార్క్ లత ప్రసవించిన మల్లె మొగ్గలు.

నాట్యకళ : మణిపూరి, కథక్ నాట్యాలలో ప్రావీణ్యత. భరతనాట్యంలో ప్రత్యేక కృషి. ఐరోపా నృత్యాం పట్ల ఆసక్తి. స్పెయిన్ దేశపు శాస్త్రీయ నృత్యాలలో కృషిచేసి ప్రముఖ స్పెయిన్ నృత్య విద్వాంసుడు రియాలిటో నడుపుతున్న నృత్య అకాడమీ నుండి పట్టం పుచ్చుకొంది. అనేక నృత్య ప్రదర్శనలిచ్చి బహుమతు లందుకుంది.


నాటకరంగం : 1961 లో "మదాస్ ప్లేయర్స్" స్థాపన నటిగానే గాక దర్శకత్వంలో కూడా ప్రతిభావంతురాలు. సింహళంలో ఘనంగా ప్రశంసల నందుకుంది,

రాజకీయరంగం : సోషలిష్టు. మాస్ క్రైండ్ పత్రిక సంపాదకులలో ఒకరు. "ఫోకస్" అనే పత్రికకు సంపాదకత్వం ఎమర్జెన్సీ దమనకాండకు బలి అయిన ఆదర్శజీవి.


సినిమారంగం : పఠాభి దర్శకత్వం వహించి పేనహలత కథానాయికగా నటించిన కన్నడ చిత్రం 'సంస్కారకు' రాష్ట్రపతి స్వర్ణపతకం లభించింది. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో కాధలెక్, ప్రొఫెషనల్ జ్యూరీ లిరువురూ ఈ చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా ఎన్నికచేయటం ఒక విశేషం. ఆ చిత్రానికి ఫిల్మ్ అవార్డు కూడా లభించింది. "చండమారుత" ఆమె నటించిన చివరి కన్నడ చిత్రం.

సాహిత్యరంగం : "సీత" ఆంగ్లరూపకం సృజియించింది. అనేక భావగర్భితమైన వ్యాసాలు వెలువరించింది. స్త్రీ జనాభ్యుదయం ఆమె సాహిత్యరంగానికి ప్రాతిపదిక. మ్యాజిక్ గార్డెన్ అనే బాలల పత్రికకు సంపాదకత్వం.


001




స్నేహలత పతాభి అనురాగపు జంటగా




స్నేహలత, విమలా అప్పారావులతో




స్నేహలత సకుటుంబంగా



1961లో రాష్ట్ర సోషలిస్టుపార్టీ మహాసభలు వేటపాలెంలో జరిగిన సందర్భంగా
వి. ముకుందరెడ్డి, పల్లపోలు సాంబయ్యలతో స్నేహలత




బ్రిటీష్ కౌన్సిల్ సభ్యులతో స్నేహలత




స్నేహలత, ఆమె భర్త, సోదరునితో **M. R.** అప్పారావు



నటిగా




నర్తకిగా



మాతృమూర్తిగా

స్త్రీ స్వాతంత్ర్య పోరాటాలు - ప్రచారసాధనాలు



స్నేహలతా రెడ్డి

(రావెల సోమయ్యగారు ఆమెను జైలులో కలసి ఈ వ్యాసాన్ని కోరారు; బహుశా ఇదే ఆమెచివరి వ్యాసం)

చిరకాలం నుంచీ స్త్రీ సెక్సును ఆకర్షణలకు ఆలవాలంగా వినియోగిస్తున్నారు. మన కాలంలో అది పూర్తి విపరీతంగా పెరిగిపోయింది. 'ఆడది' అంటే మగవాడిని ఆకర్షించడానికీ, ఆనందపరచడానికీ మాత్రమే రూపొందిన పదార్థమని ఆడవాళ్ళు కూడా గట్టిగా విశ్వసించే పరిస్థితికి తెచ్చారు. అందువల్ల ఆడదాన్ని సినిమాల్లోనూ, వ్యాపార ప్రకటనల్లోనూ అడ్వర్టైజుమెంటు పరికరంగా ఉపయోగించుకోవడం మామూలయిపోయింది.

మన నాటి ఆధునిక కాలంలో వైజ్ఞానిక సాహిత్యానికి ఉన్న ఆకర్షణ ప్రేరణ అతి బలీయమైనది. వాణిజ్య రంగంలో సగానికి పైగా అర్ధనగ్న స్వరూపాలను, ఆడ సెక్సును ఉపయోగించుకుంటున్నారు. ఉదాహరణకు అందమైన ఆడపిల్లలు సిగరెట్లనో, కార్లనో అమ్మలూ కనిపిస్తారు. ఇది పూర్తిగా అవిజ్ఞత. జ్ఞానాన్ని శీర్షాసనం వేయించడమే అవుతుంది. నిజానికి అందమైన ఆడపిల్లలను- అందం కోసమే ప్రదర్శించాలిగానీ, బోల్టులూ, నట్లూ నలకల కీలు బొమ్మగానో, లేదా అట్టిపెట్టే కాగితాలూ పొగాకు పొట్లాల దానీగానో ఆమెను ప్రదర్శించకూడదు. కనీస అవగాహన పరచడమిది.

ప్రచార సాధనాలలో ఆడసెక్సును ఉపయోగించేవారు, సెక్సు సాహిత్యంపైన అన్ని రకాల నిర్బంధాలను తొలగించే వారికన్నా జాతికి, దేశానికీ-సమాజానికీ ఎక్కువ నష్టం కలుగజేస్తారు. ఈ అర్ధ ఆకర్షణలూ, అర్ధ నిరాకా నిస్పృహలు కలుగజేసే తత్వం హింసను ప్రేరేపిస్తుంది. ఇలాంటి అడ్వర్టైజుమెంట్లు స్త్రీలను పంచన చేసి చిన్న చూపు చూడటంతోబాటు ప్రతి వ్యక్తికీ-జాతి యావత్తుకూ నష్టం కలుగజేస్తాయి.

అడ్వర్టైజుమెంట్లలో ప్రజలు దేన్ని పొందాలను కుంటారో, దేన్ని తమ స్వాధీనంలో ఉంచుకోవాలను కుంటారో దాన్నే కదా ప్రదర్శించేది. ఒక రిఫ్రిజిరేటరుతో బాటుగానో ప్రెషర్ కుకర్‌తో బాటుగానో ఆడదాన్ని అడ్వర్టైజుమెంటులో ప్రదర్శించడంలోనే-ఆడది కూడా స్వాధీనంలో ఉంచుకోవాలనుకునే వస్తువుల్లో ఒక చిన్న భావాన్ని ప్రచారం చెయ్యడమన్నమాట. అంతే కాదు. అమ్మకానికి అనిపించే వస్తువులలో 'ఆడది' కూడా ఉంటుందన్న భావాన్ని ప్రచారం చేసినట్లు. ఆడదాన్ని ఒకేరకంగా ఒకే పనిలో చూపించడంకూడా తప్పే. ఉదాహరణకు వంటపని చేయటం దర్జీపనిలో నిమగ్నమై ఉండటం, కొనుగోళ్ళ - మొదలైన ఇంటి పనులను మాత్రమే ఆడదాన్ని పరిమితం చేయడం కూడా తప్పే. ఒకే రకమైన పనులను స్త్రీ ఆలవాటు పడినప్పుడే ఈ ఒకే రకం పనిని విభిన్నమయిన పనులను స్త్రీతో చేయించే విషయంలో ఇచ్ఛితమైన పరిమితులున్నా సంగతిని గుర్తించాలి. ప్రచార సాధనాల యజమానులు ఎంత బాగా ఈ ఒకే రకమైన పనిలో స్త్రీలను బంధించి పెట్టినా సెక్సు సాహసంగా ఆమె పనికి భంగం రాకుండా మాత్రం

జాగ్రత్తపడతారు. ఖర్చుచేసే ప్రతిభకు ప్రతీకగా ఆమెను రూపొందించారు కనుక, ఖర్చు చేసేవారిలో కుటుంబంలో ఆమెకే ఎక్కువ అధికారం వుంటుంది కనుక, ప్రపంచంలోని వస్తువుల అమ్మకానికి కూడా ఆమెకే ప్రాధాన్యత లభించింది. ఇదివరకు చేసిన అన్ని పరిశీలనల్లోనూ–ఆకర్షణీయమైన 'స్త్రీ' అనేది అడ్వర్టయిజుమెంట్లకు అత్యంత ప్రభావ వంతమైన సాధనం అనేది తేలింది. ఆమె ఏం చేసినా సరే ఆమె రూపానికి గిరాకీ ఉన్నది. మన సంస్కృతి స్త్రీల సెక్సు ఆకర్షణ చుట్టూ పరిభ్రమిస్తూంది. పరోక్షంగా సెక్సు అంశాన్ని తమ ప్రయోజనాలకు వినియోగించుకోపడమే వస్తుక ప్రపంచం ప్రధాన వైఖరిగా ఉన్నది.

స్త్రీ–పురుషులను ప్రధానంగా ప్రజలుగా పరిగణించాలిగాని విభిన్న–వ్యతిరేక సెక్సు వర్గాల ప్రతినిధులుగా భావించ కూడదు. మానవత్వపు విలువలను వారు ఉభయులూ సమానంగా ఇచ్చే ప్రాధాన్యతలనూ, ఉభయులకూ సమానంగా ఉండే లక్షణాలకు ప్రాధాన్యత ఇవ్వాలిగాని–వారి లైంగిక వైఖరులకు కాదు.

ఉభయుల్లో ఎవరూకూడా ఒకే రకమైన పాత్రలకు పరిమితం కారాదు. ప్రధాన పాత్రలో, రెండవశ్రేణి పాత్రలో ఈ ఉభయుల్లో ఏ ఒక వర్గానికో గుత్తాధిపత్యానికి లోను కారాదు. ఎక్కువ మంది ఆడవాళ్ళు తరతరాలుగా వస్తున్న–స్త్రీవృత్తులుగా వర్గీకరించిన గృహిణి లేదా సెక్రటరి వృత్తులనే ఎంచుకుంటూ రానున్నా–ప్రతి వృత్తిలోనూ–ప్రతి కార్యకలాపంలోనూ స్త్రీలకు పాత్ర కల్పించి చూపించవలసిన బాధ్యత వున్నది.

ఏ వృత్తినీ సెక్సునుబట్టి వర్గీకరించకూడదు. కొన్ని వృత్తులు స్త్రీల స్త్రీ తావానికే తగినవనిగానీ, కొన్ని వృత్తులు పురుషుల పురుషత్వానికే తగినవనిగానీ, వర్గీకరించడం పొరపాటు. స్త్రీలనూ–పురుషులతోబాటు కూడా అకౌంటెంట్లుగా, ఇంజనీర్లుగా, పైలెట్లుగా, టి.వి. రిపోర్టర్లుగా, చిత్రీకరణగా, అంతరిక్షయాత్రికులుగా చూపించాలి. అలాగే పురుషుల్ని కూడా స్త్రీలతోబాటు నర్సులుగా, పంతుళ్ళుగా, సెక్రెటరీలుగా లైబ్రేరియన్లుగా, పిల్లలను ఆడించేవారుగా చూపించాలి. ఇంటి పనుల్లో పంటచేయడం దగ్గరనుంచీ, ఇల్లు శుభ్రం చేయడం బట్టలు ఉతకడం, ఇంట్లో చిన్నచిన్న రిపేర్లు చేయడంలో స్త్రీ పురుషులిద్దరినీ సమానంగా చూపించాలి. పురుషులు వంట చేస్తూ, పిల్లలను ఆడిస్తూ–పాపలకు పాలుపడుతూ వున్నట్లు–అదేసమయంలో స్త్రీలు పుస్తకాల్ని సర్దిపెడుతూ వున్నట్లూ కూడా కొన్నిసార్లు చూపించాలి. పురుషులను వంటకోసం ఆడవాళ్ళమీద ఆధారపడేవాళ్ళుగా చూపించకూడదు.

తిండికోసం ఆడవాళ్ళమీద ఆధారపడి, ఇంటిపనుల్లో ఏమిచెయ్యాలో తోచని అసమర్థులుగా, స్వంతవిషయాలు పట్టించుకోలేని దద్దమ్మలుగా మగవాళ్ళను చూపించకూడదు. స్త్రీలు పురుషులతో భాగస్వాములుగా కనిపించాలిగాని పురుషుల చేతిబొమ్మలుగా కనిపించకూడదు.

పురుషులు స్త్రీలను గౌరవించాలంటే– మొదట స్త్రీలు–స్త్రీలను గౌరవించుకోవడం నేర్చుకోవాలి. తమను తాము కేవలం సెక్సు సాధనాలు మాత్రంగానే స్త్రీలు భావించు కున్నంతకాలం పురుషుల చేతికీలుబొమ్మలుగా, వంచనలకు గురి అవుతూ వారు ఉండవలసిందే. సిగ్గు అవమానంతో నిరంతరం వారు తలవంచుకోవలసిందే.

సినిమాల విషయంలో చాలా కొద్దిమంది మాత్రమే స్త్రీలను వాస్తవంగా, వారి సామాజికస్థితినీ, వారి ఆవేశాల పరిధినీ అవగాహన చేసుకొని ప్రదర్శించారు. సత్యజిత్‌రే, మృణాల్‌సేన్, పూర్వకాలంలో శాంతారామ్ వంటి కొందరు సినిమా దర్శకులు మాత్రమే స్త్రీలను వారి వాస్తవిక లక్షణాలను ప్రదర్శిస్తూ చూపించారు. వారు సైతం స్త్రీ పాత్రలకు సరైన న్యాయం చెయ్యలేదనే నాకనిపిస్తోంది.

మానవసమాజం స్త్రీ సమస్యలకు అన్ని సమస్యలకన్నా అధికప్రాధాన్యత యివ్వాల్సిందికాని–యింతలో నాటికీయత స్వల్పంగా ఉండటంచేత, సమస్యల ఒత్తిడి అంతగా లేకపోవడంచేత మగవాళ్ళ ఆధిక్యతా ఆడంబరాల మధ్య స్త్రీల సమస్యలు అడుగున పడిపోయాయి. ఆమె సమస్యలపట్ల

ఆమెకూ శ్రద్ధలేక, మరెవరికీ శ్రద్ధలేక తన సమస్యలతో తాను సతమతమౌతూనే ఉన్నది. రెండవశ్రేణి పౌరురాలికన్నా స్త్రీ ఈనాడు అధ్వాన్నస్థితిలో ఉన్నది. ఆమె సమస్య కూడా అతి సరళమైనది; సజీవమైన, ఉచ్ఛ్వాసనిశ్వాసాలతో ఉండే మామూలు మనిషిలాగ తన ప్రతిభావ్యుత్పత్తులను శక్తిసామర్థ్యాలను ప్రదర్శించుకునే అవకాశం-తన స్వంత హక్కుగా వాటిని ఉపయోగించుకునే వీలు కలుగుతుందనేదే ఆమె ఏకైక కోరిక.

మైనారిటీవర్గాల సమస్యలను గురించీ, గిరిజనుల సుఖదుఃఖాలనూ-బాధలనూ గాథలనూ ఆనందోత్సాహాలనూ వివరించే సినిమాలు చాలా వచ్చాయిగాని స్త్రీలను గురించి ఒక్క సినిమాకూడా రాలేదంటే అతిశయోక్తి కాదు. వ్యక్తులుగా స్త్రీల ప్రాథమిక అవసరాలను గురించీ, వారి పెరుగుదలనూ, పతనాలనూ గురించి ఒక్క సినిమా కూడా రాలేదు. మిగతా దేశాలలో కూడా-ఇతర సంస్కృతులలో కూడా ఇలాంటి చిత్రాలు చాలా కనాచితనగానే ఉంటాయని నాకు తెలుసు కాని - అయితే ఇక్కడ ఒక మినహాయింపును-ఇంగ్మార్ బెర్గ్‌మన్ గురించి ప్రస్తావించవలసివుంది. స్త్రీ తత్వాన్ని తరచి, లోతుగా పరిశీలించిన ఒకేఒక డైరెక్టరు ఆయన అని నా అభిప్రాయం. అయితే ఆయన దేశంలో చైతన్యవంతులైన స్త్రీలను గురించి మాత్రమే ఆయన అవగాహన చేసుకున్నారు.

భారత చలనచిత్రాలను చూడండి. పాత్రీకరణలు మూసలో పోసినట్లు విసుగుపుట్టించే విధంగా ఒకే మోస్తరుగా ఉంటాయి. స్త్రీ పాత్రలను ఒకేమూసలో చూపించాలన్న నిర్దిష్టమైన సూత్రాలను పాటించే సినిమా రంగం ప్రపంచ మంతటిలోకీ ఒక్క-భారతీయ సినిమారంగమేనని నేనుఘంటాపథంగా చెప్పగలను. ఉత్తమురాలైన తల్లి; పవిత్రురాలైన సోదరి; పతివ్రత అయిన భార్య-ఈ మూడుగిరులు దాటి స్త్రీ ఎదుగదు; వీటికి ఆత్మాహుతి అనే దైవికలక్షణాన్ని జోడిస్తారు. ఈ పరిమిత పాత్రీకరణలో సైతం పెరుగుదల-హృదయానికి మధ్యసాగే సంఘర్షణను గురించి స్పర్శించిన సందర్భాలు అసలు లేనేలేవు. ఇవి కాకపోతే, మరో రకం మూసలో పోసిన స్త్రీ పాత్రలుంటాయి; దుష్టపాత్రలు-పాశ్చాత్య నాగరికత అలవడి పతనమై పోయిన స్త్రీలపాత్రలు. వారి చిత్రీకరణ అత్యంత అసభ్యంగా అసహ్యకరంగా సమ్మతయోగ్యంకానిదిగా ఉంటుంది. మనందరికీ సంబంధించిన మామూలు సమస్యలను గురించి తెలివిగా మాట్లాడినట్లు కూడా ఆమెను చూపించరు. రంగాలంకరణకు ఉపకరించే ఫర్నీచరు వలెనే ఆమెను కూడా వాడుకుంటారు. స్త్రీలను దేవతలుగానన్నా చూపుతారు; లేదా బానిసలుగానన్నా చూపుతారు. పూజాద్రవ్యాలుగానన్నా చిత్రీకరిస్తారు; లేదా కామవాంఛాద్రవ్యాలుగానన్నా చూపెడతారు. నిజమైన మానవమాత్రురాలిగా-పురుషునితో సమానంగా ఆమెను ఎప్పుడూ చూపించరు.

సీత, లేదా సావిత్రిని గురించి కొత్తరకం వ్యాఖ్యానంతో నూతన అవగాహనతో నేను ఒకచిత్రాన్ని నిర్మించాలంటే ప్రభుత్వఅంగం ఒకటి-సెన్సార్ బోర్డు పేరుతో వెంటనే అడ్డు తగులుతుంది. పురాణాలు అతిపవిత్రమైనవనీ మానవమాత్రులు వాటిని వ్యాఖ్యానించడం పాపమని ఈ బోర్డువారికి నిశ్చితాభిప్రాయం.

మద్రాసు రాష్ట్రంలో ఒకపద్ధతిఅమలులో ఉండేది-బహుశా ఇప్పటికీ అమలులో ఉండే ఉంటుందని నా దృఢనమ్మకం-మతసంబంధమైన విషయాలను గురించి చిత్రాలు తీసేవారి స్క్రిప్టులను దేవాదాయ ధర్మాదాయశాఖ వారు ఆమోదించవలసిన షరతు. బహుమతాలనే దుష్టశక్తులను రూపుమాపాలని ఒకవైపున ప్రభుత్వం ప్రబోధిస్తూనే వుంటుంది; మరొకవైపు పౌరాణిక చిత్రాల ద్వారా ఈ అన్యాయాలకు అండదండలు లభిస్తూనే వుంటాయి. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా ఒక చిత్రనిర్మాణం చెయ్యాలని ఎవరన్నా పూనుకుంటే సెన్సారు వారు తమ కత్తెరలతో హాజరవుతున్నారు. సాంఘిక ఆలోచనలు ఎలా ద్వంద్వప్రమాణాలతో కొనసాగు

లున్నా చక్కటి నిదర్శనం మనకు ఇక్కడ ప్రత్యక్షం అవుతుంది. పాలకులేమో ప్రగతి వాదులుగా ప్రజాస్వామ్య ప్రియులుగా ప్రసంగాలు చేస్తారు. వారు నియమించిన అధికారులేమో యథాస్థితిని కొనసాగించడానికి శాయశక్తులా కృషి చేస్తారు. స్త్రీల ప్రగతి గురించి ప్రభుత్వానికి నిజంగానే శ్రద్ధ వున్నట్టయితే, సామాజిక బంధాల నుంచి స్త్రీ నిముక్తికి దోహదం చెయ్యాలన్న సంకల్పమూ, చిత్తశుద్ధి నిజంగానే ప్రభుత్వానికి కించిన్మాత్రమైనా ఉన్నట్టయితే స్త్రీ సమస్యలను గురించి ఉన్నతమైన చిత్రాల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి. స్త్రీతన సర్వప్రతిభలనూవ్యక్తం చేయగల సామర్థ్యాన్ని ప్రోత్సహించే ఫిలిం నిర్మాణాన్ని ప్రోత్సహించాలి. ఫిలిం ఆర్థిక సహాయ సంస్థ ద్వారానైతేనేమీ, సెన్సార్ షిప్ నిబంధనలతో ప్రగతిదాయకమైన మార్పులు చేయడం ద్వారానైతేనేమి, స్త్రీ సమస్యలపై ఉత్తమ చిత్రాలను నిర్మించగలిగిన నిర్మాతలని ఎంచుకొని ప్రోత్సహించాలి.

టున్‌మోరాన్ ప్రధానంగా మగవాళ్ళ నుద్దేశించి చెప్పారు. మగాళ్ళు ఆడాళ్ళ విషయం పట్టించుకొనే విషయంలో త్వరపడాలి; ఆడవాళ్ళపట్ల మగాళ్ళు ఎప్పుడూ గౌరవంగా చూడాలంటే ఆడవాళ్ళు తమను తాము గౌరవించడం అలవరచుకోవాలి. లేనిపోని నైతిక విలువలంటూ కల్పించుకొని మగాళ్ళకు మచ్చిక కావడమే తమ పనిగా భావించుకోకూడదు. అబ్బాను చంపుకొని ప్రేపకోసం ప్రక్కలను మార్చుకుంటూ అన్వేషించకూడదు. చేయదలచుకున్నది స్పష్టంగా, నిర్భయంగా చిగ్గూ, బిడియం అనే కృత్రిమ భావాలకు అతీతంగా చేసి పడెయ్యాలి. భావాత్మకతవంటి బ్లాక్‌మెయిల్‌ను విరమించుకోవాలి.

చరిత్ర పుటల నిండా — ఆ మాటకొస్తే చరిత్ర ప్రారంభం కానప్పటి నుంచీ కూడా మగవాడి చేతిలో కీలు బొమ్మగా ఆడది ఎనేక అవమానాలనూ, అత్యాచారాలనూ పొందుతూనే వున్నది. పూర్వప్రధానమైన సమాజాల్లో కొన్ని మినహాయింపులుంటే ఎండమావులు. అయితే ఈ సమాజాలను ఎక్కువకాలం మనగనివ్వలేదు. దాదాపు చరిత్రయావత్తూ ఆడవాళ్ళను కించపరచి, నిర్లక్ష్యం చేసి-సమాజంలో అట్టడుగున అణచిపెట్టిన మగవాడి చరిత్రే. జీవితప్రధాన వాహిక మార్గనిర్దేశం విషయంలో ఆడదాని మాటకు ఏనాడూ విలువ లభించలేదు.

కేరళలో మాతృప్రధాన సమాజం ఉండేది. దాని సత్ఫలితాలు ఇప్పటికీ కనిపిస్తాయి. ఈనాటికీ దేశమంతటిలోకి బాగా విద్యావంతులైన ప్రజలతో, ఆరోగ్యవంతులైన జనులతో శక్తివంతమైన సమాజంగా కేరళ అలరారుతూ వున్నదన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు. స్త్రీ సమస్యలకు ఈ మాతృప్రధాన సమాజ పద్ధతి ఒక్కటే పరిష్కారమార్గం కాకపోవచ్చు అయితే ఇటువంటి సమాజంలో స్త్రీ-పురుషశక్తులు పరస్పర దోహదకారులై సమాజప్రగతికి కృషి జరిగిందన్న మాట మాత్రం వాస్తవం. ఆక్కడ ఆమలులో వుండిన, లేదా ఇప్పుడు అమలులోవున్న రాజకీయ వ్యవస్థను గురించిగానీ ట్రావెన్‌కూర్-కొచ్చిన్ మహారాజులు కొనసాగించిన కృషిని గురించిగానీ నేను ప్రస్తావించడం లేదు; ఈ అన్నీ మాతృప్రధానమైన సామాజిక వ్యవస్థ సత్ఫలితాలే అయివుండవచ్చు. మాతృప్రధానమైన సామాజిక వ్యవస్థను అభివృద్ధి కానిచ్చినట్టయితే, దాని క్రమక్రమంలోనే క్రమంగా యక పోయినట్టయితే-అధికార దాహంతో పితృ ప్రధాన సామాజిక వ్యవస్థదాన్ని తుదా తునకలు చేయకపోయినట్టయితే ఈ ప్రపంచం ఈనాడు ఎటువంటి నందన వనంగా మారి వుండేదో గదా అని నేను ఊహిస్తున్నాను. అదొక సహకార వ్యవస్థ- స్త్రీ-పురుషుల మధ్య సంతానం మధ్య- ఎటువంటి వత్తిడి-బలాత్కారమూ లేకుండా ఒకటికాని సామరస్యాన్ని ఈ వ్యవస్థ ప్రోత్సహించింది. పితృప్రధానమైన సామాజిక వ్యవస్థకు మూలం సహకారం కాదు; అధికారమూ, సంపాదన. అందువల్ల సమాజంలో పోటీ అనివార్యమైంది. ఈ వ్యవస్థలో హింస సమాజపరిణామంగా ఆవిర్భవించింది. నిజమైన భారతీయసంప్రదాయంలో వైదిక వాఙ్మయంలో స్త్రీని గ్రంథాలలో బాగా పొగిడారు గాని వాస్తవ జీవితంలో ఎముకరాపువస్తువుగానో లేదా గృహోపకరణంగానో మాత్రమే భావించారు. ఆమె లలితకళలనుఅభ్య

సించినా మగవాడిని ఆకర్షించడానికో లేదా తృప్తి పరచడానికో మాత్రమే అభ్యసించేది. సిద్ధాంతాలూ—ఆచరణ, ఆదర్శాలు నడవడీ—సుగుణం—నిర్గుణాల మధ్య ఈ అఖాతం మొదట్నించి చీలిఉండేవున్నది. అర్ధనారీశ్వర రూపం నిజంగా హిందువుల స్త్రీ—పురుష సమానతా భావానికి అపూర్వమైన కల్పన. కాని వాస్తవానికి సమాజంలో ఆడవానికి ఉండిన స్థానం పిల్లలు కనే సాధనానికి ఉండేదే. చిన్నతనంలో తండ్రికి, యవ్వనంలో భర్తకు, వృద్ధాప్యంలో కొడుక్కు—లొంగి ఉండవలసిందేగాని ఆడది స్వతంత్రంగా వ్యవహరించకూడదని ఆమెకు శాస్త్రాలు బోధించారు. ఒకవైపున మాటలలో పొగుడుతూ రెండోవైపు చేతల్లో హింసించే పద్ధతి భయంకరంగా హత్యగావించే పద్ధతిఅన్నమాట. ప్రణయకవిత్వంఇదే కోవకు చెందుతుంది. అనేకమంది కవులు ఆడవాళ్ళను అంగాంగాలూ వర్ణిస్తూ కవితలు రాస్తారు కాని—వారి ఇళ్ళలో భార్యలు మాత్రం వంటయంత్రాలూ, బట్టలు ఉతికే యంత్రాలుగానే ఉంచుతారు. ఈనాడు ఆడది, మాసిపోయినా అత్యంత శక్తివంతమైన మతమౌఢ్యమూ, సాంఘికఆచారాలు పురుషనటనా—అనే ఈ మూడింటి కుట్రల మధ్య నలిగి పోతూ వున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ మూడూ కలిసి ఆచరణలో ఆదర్శాలనే మటు మాయం చేశాయి.

మగవాడికి ఈ అగ్రస్థానాన్ని ప్రసాదించిన పరిస్థితులనూ, కారణాలను పరిశీలిద్దాం.

ఆడదానిపైన పురుషుని అధికార ప్రాబల్యాలు రావడానికి రెండు కారణాలు చెప్తారు; ఒకటి గర్భధారణ; రెండవది బలాత్కారం (రేప్). గర్భధారణ, పిల్లల పోషణా భారం అనేది స్త్రీని చాలా పరిస్థితులలో బానిసని చేస్తాయి; ఈ పరిస్థితిని అతి నీచంగా తనకు అనుకూలంగా పురుషుడు ఉపయోగించుకొని, సర్వాధికారాలూ తన గుప్పిట్లో భద్రపరచుకొని, ఆడదాన్ని నాలుగు గోడల మధ్య బంధించివేయగలిగాడు. తాను స్త్రీని బలాత్కరించి ఆమెను సంభోగించవచ్చునని, ఆమె అలా చేయజాలదని మగవాడు తెలుసుకున్నాడు. ఈ విధంగా నిరంతరం స్త్రీ జాతిని బెదిరిస్తూ తన స్వంత ఆస్తి గామార్చుకున్నాడు. ఎవరో ఒక పురుషుని అండలేకుండా బ్రతకడం భారమనే అభిప్రాయాన్ని స్త్రీమనసులో గట్టిగా నాటాడు. ఈ పరిస్థితిని భద్రపరచడానికి సమాజనియమాలనూ నిబంధనలనూ రూపొందించింది. స్త్రీ—పురుషుని ఆస్థిగా మారడంతో—పాతివ్రత్య వ్యవస్థ, సతీ సహగమనం, విధవాత్వం వంటి ఆచారాలు సహజంగానే ఉత్పన్నమైనాయి. సంతానాన్ని కూడా పురుషాధీనం చేసుకున్నాడు. సంతానం పురుషుని సొంత ఆస్థి; అతని పేరుతోనే—అతని ఇంటిపేరు మీదనే సంతానం పెరిగి పెద్దదౌతుంది. నేనిక్కడ సీత గురించి చెప్పదలచుకొన్నాను; తన పరిస్థితులకు ఎదురు తిరిగిన మొట్టమొదటి మహిళ ఆమేనననిఅభిప్రాయం. ఆమెభర్తశ్రీరాముడు విధించిన పాతివ్రత్యతా పరీక్ష—అనే అగ్ని పరీక్షకు లొంగడానికి ఆమె నిరాకరించింది. పైగా అందుకు కోపగించి, తన తల్లి భూమాతను పిలిచి తన్ను తీసుకుపోవలసిందిగా ప్రార్థించింది. పురాణకథలు చాలా బలమైనవి. మన మనస్సులమీద వాటికి చాలా గట్టిప్రభావం ఉంటుంది. వాటిని తునా తునకలు చేసి మూఢ నమ్మకాలను బ్రద్దలు చేయక పోయినట్లయితే మానవజాతికి అందులోని వైరుధ్యాలను వివరించకపోతే మనం ఏమీ చెయ్యలేం. హిందూ సతిలోని అన్ని మంచి గుణాలూ మూర్తీభవించిన స్త్రీగా సీతను తీర్చిదిద్దారు. ఆచార సాంప్రదాయాలకు ఆమె లొంగిపోవడాన్ని బాగా వివరించారు. అలాంటి సీత సైతం ఎదురు తిరిగింది. ఈ అంశాన్ని పురాణాలలో కావాలని కప్పిపుచ్చారు. పెద్దగాప్రచారం చెయ్యలేదు. అయితే ఆమె ఎదురు తిరిగిన సంగతిని వాల్మీకి రామాయణంలో ఉన్న సంగతిని ఎవరూ కాదనలేరు.

సమాజంలో తమ పరిసరాలను ఎదిరించిన స్త్రీలు లేకపోలేదు. కానీ ఈ ఎదురు తిరిగిన సంఘటనలు విప్లవంగా పరిణమించలేదు. అణగారినవారు ఎదురు తిరిగి, అణచేవారి పద్ధతులనే మళ్ళీ కొనసాగించినందువల్ల విప్లవం రాదు. ఆడవాళ్ళు మగాళ్ళవలె వేషాలు వేసుకోవడం, మగవాళ్ళు ఆడవాళ్ళవలె వేషాలు వేసుకోవడం వల్ల కూడా విప్లవం రాదు.

జాన్ ఆఫ్ ఆర్క్–యూస్సీకిరాణి మొదలైనవారు దేశ భక్తి ప్రపత్తులై ఎదురు తిరిగి–స్త్రీ శక్తి ఎంతటి అపూర్వ మైనదో నిరూపించారు. వారున్న పరిస్థితులు అనుకూల పరిస్థితులు కాకపోయినా– స్త్రీలు ఎదురు తిరుగ గలరని వారు నిరూపించగలిగారు.

పరదేశంలో శాసనోల్లంఘనం, సత్యాగ్రహం, అహింసాయుత పోరాటం అనే ఆయుధాలను ప్రచానంచేసిన గాంధీకి జాతి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో వుంటుంది. ఈ నిధానాల వల్ల అనేకమంది స్త్రీలు రాజకీయరంగంలో ప్రవేశించగలిగారు. ఈ విషయంలో భారతదేశం అపూర్వమైనది. పురుషుల నాయకత్వంలో సాగిన ఉద్యమాలలో ప్రధానపాత్ర వహించిన పురిళలు తమ ప్రత్యేక స్థానాన్ని ఆసరాగా తీసుకొని అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకోవడానికి కుతంత్రాలు పన్నారు. (వీరిలో చాలామంది పెద్ద నాయకులు భార్యలో కూతుళ్లో) ఇలాంటి ఆడవాళ్ల అధికార పదవులు సంపాదించుకున్న తర్వాత తమ జాతి శ్రేయస్సుకై ఏమాత్రం కృషి చేయకపోవడాన్ని పురం గమనించాం. వారు యజమానులైతే తమ సెక్సు వారికే వారు ఉద్యోగాలివ్వలేదు; ఈవివక్షతకు వేరే కారణం ఏదీ లేకపోయినా సరే. మగాళ్ళ మధ్యనే వారికి క్షేమం–సౌకర్యం ఉంటుందని భావించారు; జీవితమంతా సాగించిన కుట్రలు కుతంత్రాల్లో మగాళ్ళ బల హీనతలను వారు బాగాఅవగాహన చేసుకున్నారు గదా!

అందువల్ల చిన్నచిన్న తిరుగుబాట్లు అక్కడక్కడా జరిగినప్పటికీ ఆడదాన్ని అణచిపెట్టి పురుషుళ్ళు సామ్రాజ్యం ఏలే పద్ధతి నిరాటంకంగా, నిస్సంకోచంగా కొనసాగుతూనే వున్నది. సర్వశక్తినీ పురుషుళ్ళు తమ గుప్పిటలో పెట్టుకొని ఆడంబరసహిత శక్తియుక్తులతో పురుషుడు విజృంభ్వంలో సమాజాన్ని ఏలుతూనే ఉన్నాడు.

పురుషుడు సాధించిన ఘనవిజయాలను కొన్నింటిని ఇక్కడ పునం పరిశీలిద్దాం, ఒక్కపూటలో సాధించిన విజయాలనన్నింటిని పురుషుడు సర్వనాశనం చేసున్నాడని నేను గట్టిగా చెప్పగలను:

శాస్త్రీయ విజ్ఞానాన్ని తీసుకుందాం. పురుషుడికి శాస్త్రీయ దృక్పథం పుట్టుందన్న ప్రతీతి ఒకటున్నది. దీని పరిణామం ఆటంబాంబులు–హైడ్రోజన్ బాంబుల తయారీకి దారి తీసింది. ఇది ఎంతగానో పేరుకొనిపోతూ ఒకనాడు ఈ ప్రపంచం యావత్తూ క్షణాలలో ప్రేలిపోగల పరిస్థితి దాపురించింది. రేడియో ధార్మిక ధూళివల్ల గర్భస్థ శిశువులు మరణించి కొన్ని తరాలదాకా మానవజాతిలో జననాలు లేని పరిస్థితి రాగల ప్రమాదం ఉన్నది.

ఈ అణ్వాయుధాల చెడు పరిణామాల గురించి ఇంకా ఎంతైనా రాయవచ్చు కాని పైన చెప్పిన ఒక్క సంగతి చాలదా మానవజాతి సర్వనాశనానికి పురుషుల శాస్త్రవిజ్ఞానం ఎలా దోహదం చేస్తున్నదో వివరించడానికి. అతడు కనుగొన్న పరొక అమోఘమైన వస్తువు స్వయంచలిత యంత్రం. ఈనాడు ప్రపంచంలోవున్న మోటారుకార్ల సంఖ్య గర్వించేంతటిది కాదు. ఒక్క అమెరికాలోనే నిరంతరం కొనసాగే ఉక్కుగొలుసులాగా ఉంటుంది కార్ల ప్రవాహం. దీనివల్ల పెరుగుతున్న వాతావరణ కాలుష్యం భయంకరమైనది. కార్ల ఆక్సిడెంట్లలో మరణించే వారి సంఖ్య యుద్ధాల్లో మరణించేవారి సంఖ్య కన్నా హెచ్చుగా పుంటోంది. పైగా భూమి కోసుకొనిపోతూ వుంది. ఇకవీరు సృష్టించుకున్న సినిమా ప్రపంచం సంగతి సరేసరి!

ప్రతి సినిమాలోనూ రకరకాల పాత్రల్లో–విభిన్న గాధల్లో–ఎక్కడ చూసినా సీతా, సావిత్రులే ఆడ పాత్రలుగా ప్రత్యక్షమౌతుంటాయి–స్త్రీ పాత్రలను రూపొందించడానికి పురాణాలే ఆధారం కావలసివస్తే పౌరాణిక స్త్రీ పాత్రల్లో అతిమహత్తరమైన స్త్రీ పాత్ర ద్రౌపది పాత్రనుఆధారంగాతీసుకొనిఎందుకు స్త్రీపాత్రలను రూపొందించలేదురూహ్యం. ద్రౌపది పాత్రను ఎందుకంత నిర్లక్ష్యం చేస్తారో? ఆమెకు ఐదుగురు భర్తలుండటాన్ని పురుష ప్రకృతి సహించకనా? పురాణగాధలన్నింటిలోకి– తనకాలపు పురుషులందరికన్నా తెలివైన స్త్రీ–సమయస్ఫూర్తి ఉన్నటువంటి స్త్రీ ద్రౌపది ఒకతే.

పురాణాలు నిజానికి పురుషాధిక్యతను పురుష క్రౌర్యాన్ని కొనసాగించడానికి ఆల్లిన బలమైన కథలు. జాతి మానసిక శక్తిపై ఈ గట్టిప్రభావాన్ని పడవేసే ఈ పురాణ కథలను వ్యాపార పద్ధతి డైరెక్టర్లూ నిర్మాతలూ దాగా డబ్బు చేసుకుంటారు.

ఈ పురాణాల ప్రభావాన్ని చెల్లాచెదురు చెయ్యకపోతే ప్రగతి సాధ్యం కాదు. మన సమాజంలో పైపై మెరుగులతో సాగుతున్న క్రౌర్యాన్ని అంతమొందించడం సాధ్యపడదు.

స్త్రీలు తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలి: తమ పక్షాన పురుషులు ముందుకు వచ్చి పోరాడగలరని నిరీక్షిస్తూ కూచోరాదు. స్త్రీ-పురుషుల మధ్య అసమానతలు ఎంత తీవ్రరూపం ధరించాయంటే-మానవ ప్రకృతిలోనే ఒక అంకంగా మారిపోయినయి. ప్రతి జీవితరంగంలో ఈ అసమానతలు ప్రతిబింబిస్తాయి.

ఈనాడు స్త్రీ మానిపోతూవున్నా ఇంకా సమాజంలో బలీయమైన శక్తిగా వున్న మతమౌఢ్య శక్తులకూ-పుగవాడి మోసానికి మధ్యసాగుచున్న బుట్రలో నలిగిపోతున్న నిర్ణయాన్ని మార్చగా కాదు లేదా. ఈ ఉమ్మడి గుప్పిట్లో నుంచి ఆమెను విముక్తంచేయడంలో కేవలంచట్టాలుచేసినంతమాత్రాన సరిపోదని ఈపాటికే రుజువైంది. సంఘటిత ఉద్యమాల శక్తిని స్త్రీలు గమనించేట్లు చేసి, తమకు వ్యతిరేకంగా సాగుతున్న కుట్రలనూ, అన్యాయాలనూ ఎదుర్కోవడానికి ఆ శక్తిని ఉపయోగించుకునే పద్ధతులను స్త్రీలకు నేర్పినట్టయితే తమ విముక్తికై స్త్రీలు లీవ్రమైన కృషిని ప్రారంభించి విజయం సాధించగలరు.

'గరమ్మహావంటి ఉత్తమ చిత్రాన్నే రీసుటుందాం. ఈ చిత్రాన్ని రూపొందించడానికి నాకు ఏ కారణమూ కనిపించదు. చాలా సాహసోపేతంగా చిత్రనిర్మాణం సాగించాడు. అయితే ఈ చిత్రంలో కూడా స్త్రీని చాలా దయనీయమైన పరిస్థితిలో చిత్రీకరించాడు. ఆ నిర్ణయాలన్నీ పురుషుని ఆలోచనలను కేంద్రీకరించుకొని జరుగుతాయి. ఆమె జీవితమే ఆయన వెఖరి మీద ఆధారపడిసాగుతుంది.


మన దేశంలో స్త్రీలు ఆర్థికంగా ఎనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. కుటుంబ బాధ్యతలనూ భారాలనూ, కష్టాలనూ సాంఘిక సాంప్రదాయంగా భరించవలసి వచ్చే స్త్రీ ముఖ్యంగా వేదనకంలో వుండే స్త్రీలు అనుభవిస్తూన్న కష్టాలూ బాధలూ ఈ క్షణం వరకు సాహిత్యంలోగాని-సిని మాల్లోగాని చోటు చేసుకోలేదు.

కొంతవరకు మళయాళీ చిత్రాలను ఈ విషయంలో మినహాయించవచ్చు. సాంప్రదాయకంగా, మాతృప్రధాన సమాజ వ్యవస్థ అమలులో వుండి ఉన్నందువల్ల కేరళ రాష్ట్రంలో సామాజికంగా స్త్రీకి మంచిస్థానం ఉండటం ఇందుకొక కారణం కావచ్చు. ఈ పోరాటాన్ని సమర్థవంతంగా కొనసాగించగల సామర్థ్యమూ హంగులుఉన్న మన మహిళలకు ఈ విషయంలో ఆసక్తి తక్కువ. ఒకవేళ ఆసక్తి వున్నా అది కొంతవరకే. దాగా సంపాదించుకొన్న సినిమా తారలన్నా ముందుకు వచ్చి ఈ మహిళా సమస్యలను గురించి ఒవగాహనను ఆవేదను ప్రచారం చేయడానికి పూనుకోవచ్చు. వారు అలా పూనుకుంటే సామాజికంగా ఇబ్బందులను ఎదుర్కొనవలసిన పరిస్థితి వారికి కలుగదు: కాని వీరు ఇందుకు పూనుకోకపోవడం విచారకరం. సినిమాల్లో పాత్రలు వేయడంతోనే తృప్తిపడతారు. ఒకవేళ వారేదన్నా చిత్రాలను నిర్మించినా, దర్శకత్వం వహించినా-పురుష నిర్మాతల కన్నా మెరుగుగా వుండవు. ఆ మాటకొస్తే అంత కన్నా అధ్వాన్నంగా వుంటాయి.

సినిమా ప్రేక్షకులలో మహిళలే ఎక్కువ శాతం. వీళ్ళు సంఘటితపడి, తమను అవమానపరచి, వంచించే చిత్రాలను చూడటం మానివేస్తే తమ శక్తియుక్తులనూ. ప్రతిభాసంపదలనూ వికసింపజేసే సినిమాలను ప్రోత్సహించడానికి పూనుకున్నట్లయితే చిత్ర నిర్మాణ రంగంలో పరిస్థితి మారిపోగలదు. మహిళా సంఘాలు సక్రమంగా వినియోగించుకున్నట్టయితే ఇంతకన్నా బలమైన ఆయుధం మరొకటి లేదు. ఈ ఆయుధంతో భారతీయ సినిమా రంగాన్ని విప్లవాత్మకం చెయ్యవచ్చు. ఉత్తమ సినిమాలు అప్పుడు రావచ్చు.

ఉజ్వల భవిష్యత్తై పురుషులు సాగిస్తున్న పోరాటాలు విజయమైనప్పుడే స్త్రీ విముక్తి పోరాటాలు విజయవంత మౌతాయి. సంఘంలో పురుషుడు నానిసగా ఉన్నంతకాలం స్త్రీ వ్యక్తిత్వం రూపుదాల్చడం సాధ్యంకాదు. స్త్రీ పురుషులు ఉభయులూ కూడా ఈ సామాజిక క్రౌర్యం నుండి నలిగిపోతున్నారు. క్రౌర్యాన్నీ-అన్యాయాన్నీ-మోసాన్నీ, దోపీని ఎదుర్కొని సాగుచున్న ప్రజా పోరాటాలలో స్త్రీ పురుషులు ఉభయులూ పాల్గొని ఉత్తమ సమాజాన్ని నిర్మించడానికి పూనుకోవాలి.

—o—



సంస్కార

చిత్రనిర్మాణం-సృజనాత్మక అనుభవం

స్నేహలతా రెడ్డి

(ఈ రచన 1970 మార్చి-ఏప్రిల్ 'జన్' హిందీ మాసపత్రిక నించి)

ఏ కొత్త పని ప్రారంభించబోయినా మొదట కొంత భయం వేస్తుంది. సంకల్పం నుంచి భయాన్ని తొలగించుకొని మేం పనికి పూనుకున్నాం. పనిలో నిమగ్నమైపోయాక ఇక అది మరో ప్రపంచం. 'సంస్కార' చిత్ర నిర్మాణంలా మేం ఇలాంటిదే 'మరో ప్రపంచాన్ని' సృష్టించుకున్నాం. అనేక అడ్డంకులు వచ్చాయి; ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాం-అయితే సంకల్పాన్ని మాత్రం విరమించుకోలేదు. మా పనిలో మాకు రోజుకో కొత్త అనుభవం కలిగేది. పనిలో నిమగ్నం అయివుండటం అనేది అన్నిటికంటె పెద్ద అనుభవం. మేం నిజంగా ఆచరణలో ఈ అనుభవాన్ని పొందగలిగాం. అందరి కందరమూ పనిలో పూర్తిగా నిమగ్నమై పోవడంతో అందులోనే ఆనందాన్ని అనుభవించాం.

డాక్టర్ అనంతమూర్తిగారు రచించిన ప్రసిద్ధ కన్నడ నవల 'సంస్కార'. ఈ నవలను గురించి చాలా విస్తృతంగా వివాదం కొనసాగింది. లోహియా సిద్ధాంతాలూ, లోహియా తత్వమూ ఈ నవలా రచనకు ప్రేరణ. ఈ నవలను గురించి మాకు మొట్టమొదటి సారి 1966 లో తెలిసింది. డాక్టర్ లోహియాగారి సమక్షంలో శ్రీ గోపాల్‌గౌడగారు ఈ నవల కథను మాకు వినిపించారు. నాకు బాగా జ్ఞాపకం, లోహియా గారికి ఈ కథ బాగా నచ్చింది. విషయ వస్తువు చాలా గొప్పగా ఉన్నదని ఆయన అన్నాడు. అప్పుడే పతాభిగారు అందుకొని, సాధన సంపత్తులు సమకూరినప్పుడు ఈ నవలను సినిమా తీస్తానని చెప్పారు. అయితే స్వప్నాలు నిజం కావడం కదాచితుగా జరి గేదే; అవి నిజం అయితే కలిగే ఆశ్చర్యానందాలకు అంతుండదు.

దక్షిణ భారతంలో మంచి ఉత్తమ చిత్రాలు ఒక్కటి కూడా తయారుకాలేదు. సంయమనం లోపించడమే చిత్ర నిర్మాతలలో ఉండే ప్రధాన లోపం. దక్షిణ భారత చిత్రాలలో వినోదానికీ-నాటకీయతకూ అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. ఈ రెండూ లేకపోతే సినిమా అనేది ఉండనే ఉండదని వీరి నిశ్చితాభిప్రాయం. దక్షిణ భారత సినిమాలకు పూర్తిగా భిన్నంగా, భావుకత వంటిదేదీ లేకుండా స్వచ్ఛమైన సినిమాగా 'సంస్కార'ను నిర్మించాలని పతాభి సంకల్పించుకున్నాడు. అందుకని ఆదినుంచే పతాభి పని కష్టపూరితం. అసౌకర్యాలతో కూడుకున్నదై పోయింది. దక్షిణ భారతదేశంలో ఎవరు కూడా-ముఖ్యంగా పంపిణీదారులు ఇందుకు అంగీకరించలేదు. పతాభి అనుకున్న ప్రకారం చిత్ర నిర్మాణం జరిపితే మంచి చిత్రం తయారు కాగలదన్న విషయంలో అందరూ అనుమానాలు వ్యక్తం చేశారు. అందరినీ కాదని వారినే ఒప్పుకోవాలని పతాభి సంకల్పం. పాత్రలకు ఏలాంటి 'మేకప్' ఉండకూడదని, పెద్ద పెద్ద సెట్లు వేయరాదని, చిత్రమంతా అవుట్ డోర్‌లోనే నిర్మించాలని ఆయన సంకల్పం.

సంస్కార (దహన సంస్కారం అని అర్థం) నవలలో ఒక విద్రోహి బ్రాహ్మడి కథ ఉన్నది. ఈ విద్రోహి బ్రాహ్మడు జీవితాంతం తన కులాచారాలనూ నియమాలనూ ఉల్లంఘించాడు. మాంసం తినేవాడు, మద్యం తాగేవాడు, ఉంపుడుకత్తెను ఉంచుకున్నాడు, మందిరాలను అపవిత్రం చేసాడు, కులతత్వం మూఢాచారాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. ఈ విద్రోహి హఠాత్తుగా ప్లేగు వచ్చి చచ్చి పోయాడు. ఇలాంటి విద్రోహికి దహన సంస్కారం జరపాలా వద్దా? నిష్ఠాపరులైన బ్రాహ్మణులకు వదిలే ఇతనికి కూడా దహన సంస్కారాలకు అధికారం ఉంటుందా? గ్రామస్థులు ఈ సమస్యలమీద వాద వివాదాలు చేసుకుంటారు. చర్చలు సాగిస్తారు. వారిలో రెండు వర్గాలు ఏర్పడతాయి: గ్రామస్థుల నాయకుడు ప్రాణేశాచార్యులు ఈ సమస్యపైన నిర్ణయం చేసే అధికారాన్ని అప్పగిస్తారు!

ప్రాణేశాచార్య ఆలోచనలు, ఊహాపోహలు, తాత్విక చింతన, మీమాంస, సందేహాలతో ఈ చిత్రమంతా నిండి ఉంటుంది. ఒక మనిషికి మరో మనిషిని గురించి నిర్ణయం చేసే అధికారం ఉంటుందా? మరో మనిషికి దహనసంస్కారం అనే పవిత్ర సంస్కారం దక్కకుండా చేసే అధికారం మనిషికి వుంటుందా? మనలో పాపం చెయ్యనివాడు ఎవడు?

ఫిలిం స్క్రీన్‌ప్లే, సంభాషణలూ-షాట్‌ల విభజన పనికి దాదాపు రెండు సంవత్సరాలు పట్టింది. ప్రధాన పాత్రధారులను మద్రాసు, బెంగుళూరుల్లోని బొత్సాహిర నటక సమూహాలలో నుంచి ఎన్నుకున్నాం. ప్రాణేశాచార్య పాత్రను శ్రీ గిరీశ్ కర్నాడ్‌కు అప్పగించాం. కన్నడ నాటకప్రయోక్త రచయితల్లో గిరీశ్ ప్రముఖుడు: చాలామంది పాత్రధారులు కళాశాలల్లోనూ, దుకాణాల్లోనూ ఫ్యాక్టరీల్లోనూ పనిచేసేవాళ్ళే. అన్ని విషయాల్లోనూ కొత్తదనాన్ని, కొంటెతనాన్ని ప్రదర్శించాలని పతాధి కోరిక. కథా దర్శకుడు దగ్గర్నించి కొత్త వాళ్ళే. మాలో ఎవరూ అంతకు ముందు నాటకాల్లో ముందు నుంచున్న వాళ్ళంకాదు. మా శక్తి పట్ల మాకే భయం భయంగా ఉండేది: అయితే అందరమూ నవల చదువుకున్నాం. ఈ నవలలోని కథ శక్తిమీద మాకందరికీ అచంచల విశ్వాసం ఉండేది. దీంతో మనో సంకల్ప శక్తి దీక్ష పెంపొందాయి.

కెమేరామ్యాన్ లభించడం సమస్య అయింది. స్వయం కల్పనా శక్తిసామర్థ్యాలు ఉండి, తన కల్పనలను చిత్రీకరించ గలిగే వ్యక్తికోసం పతాధి అన్వేషించసాగాడు అదృష్టవశాత్తు ఆ రోజుల్లో డాక్యుమెంటరీ చిత్రాల కేమెరామెన్ శ్రీసుఖదేవ్ మద్రాసుకు వచ్చాడు. నవల కథావస్తువును విని ఆయన చాలా ఉత్సాహం ప్రదర్శించారు. మా చిత్రానికి కేమారామెన్‌గా పని చేయడానికి ఆయన అంగీకరించారు కూడా. అయితే మేం ఏర్పాట్లన్నీ ముగించుకునేసరికి సుఖదేవ్ ఖ్యాతి బాగా పెరిగిపోయింది. మా కోసం పని చెయ్యడానికి అతనికి తీరిక చిక్కలేదు. ఏమీ తోచక, స్థానికులలో నుంచి కెమేరామన్‌ను అన్వేషించ డానికిపతాధి పూనుకున్నారు. మాకు ఒక కెమేరామ్యాన్ గురించి కొందరు సిఫార్సుచేశారు. అతని దృష్టి పూర్తిగా భిన్నమైన దృష్టి అని అతన్ని గురించి చెప్పారు. అతని దృష్టి ఎంత భిన్నమైనదో, ఎంత కొత్తదో చూడటానికని పతాధి, అతన్ని అనంతమూర్తి ఇతర మిత్రులతోబాటు షూటింగ్ స్థలాన్ని పరిశీలించేందుకు మైసూర్‌కు తీసుకొనివెళ్ళారు. ఈ మహానుభావుడు మా ఆశలన్నింటినీ అడియాసలు చేసిపారేశాడు. మేము ఎన్నుకొన్న గ్రామంలో ఆ పాతయిండ్లలోపల-మసకచీకట్లలో షూటింగ్ అసంభవమనీ-రోడ్లు చాలా వంకర టింకరగా ఉన్నందువల్ల షూటింగ్ సాధ్యపడదనీ-మొత్తం చిత్రాన్ని స్టూడియోలోనే తియ్యాలని అతడు అభిప్రాయం వెలిబుచ్చాడు. వీటిని యిలాగే చిత్రీకరిస్తే పరిణామం ఎలా ఉంటుందో చెప్పలేకపోయాడు. మేం మా సంకల్పాన్ని విడనాడకపోతే-అక్కడే తియ్యాలని పట్టుదలగా వుంటే-యిప్పుడు ఎంత ఖర్చుపెట్టాలనుకుంటున్నామో అంతకు మూడింతలు ఖర్చుకాగలదన్నాడు. అనేక విధాలుగా అతనికి మేం నచ్చచెప్పాం. అనేక రకాలుగా మా ఆలోచనలను విపులీకరించాం. అతను ఎంతకూ దొంగి రాలేదు.

పతాధి ఇక ఏదో ఒకటి చెయ్యడానికి సిద్ధం అయ్యాడు. పాత్రధారులు అనేకమంది షూటింగ్ కోసం-నెలపులు

పెట్టారు. అంతా తలక్రిందులయ్యే పరిస్థితి వచ్చింది. కాలం అంతా వృధా అయిపోతోంది. డబ్బంతా నాశనం అయి పోతోంది. యిలాంటి పరిస్థితిలో వుండగా ఒకరోజు వాసు డేవ్ ఒక సంతోషకరమైన వార్తను మోసుకొనివచ్చాడు.

చోళామండల కళాకారుల గ్రామానికి చెందిన కళాకారుడు' మా చిత్రానికి కళా దర్శకుడు వాసుడేవ్. ఆస్ట్రేలియాకు చెందిన ఒక డాక్యుమెంటరీ చిత్రాల కేమేరామన్ తనకు కలి శాడనీ, మాటల సందర్భంలో ఫిలిం నిర్మించే సంకల్పాన్ని గురించి, మాకు ఎదురయిన అతి పెద్దసమస్య అయిన కేమేరా మన్ సమస్యను గురించీ అతనికి చెప్పాననీ-కథ కూడా వివరించాననీ- చిత్రనిర్మాణంవట్ల అతడు చాలా ఆసక్తిని కనపరచాడనీ-అవసరమైతే తాను కూడా పని చేయడానికి సంసిద్ధతను వెల్లడించాడనీ వాసుదేవ్ చెప్పేసరికి మా ప్రాణాలు లేచివచ్చాయి. "శ్రీమ్‌కాయాన్" అనే ఈ కేమేరా మన్ మాకు దొరకడం నిజంగా మా సౌభాగ్యం. మామూలు కేమేరామాన్ కాదాయన. కథలోని అతి సూక్ష్మవిషయా లనూ అవగాహన చేసుకోవడంతోబాటు, ఫిలింను యెలా చిత్రీకరించాలి, యెలా షూట్ చెయ్యాలనే విషయంలో పతాభి ఆలోచనలూ - అతని ఆలోచనలూ బాగా సరి పొయ్యాయి. యెలా షూట్ చెయ్యాలి; షాట్లను ఎలా విభ జించాలి మొదలైన విషయాలను పతాభి, టామ్, సహాయ దర్శకుడు శ్రీరాయ్ నెలరోజులపాటు చర్చలు జరిపి, అన్ని ఏర్పాట్లూ చేసుకున్నారు. ఆ తర్వాత షూటింగ్ ప్రారంభం అయింది. టామ్ వ్యక్తిత్వం అత్యంత సురుచిరమూ, సుంద రమూ వినమ్రతలతో కూడుకున్నది.

గుణాలనుబట్టి చూస్తే జీసస్ ప్రత్యక్షమైనట్లు అనిపిం చేది మాకు. తన పనిలో లీనమైన శ్రద్ధ అమోఘం.

పాత్రధారులకూ, పనివాళ్ళకూ, స్థానికమిత్రులకూ భోజన వసతి సదుపాయాలు సమకూర్చడం మా రెండవ సమస్య. పీరుకాక మా శ్రేయోభిలాషుల సంఖ్యకూడా తక్కువేమీ కాదు. మైసూరులోని పులనాడు జిల్లాలోని శృంగేరిగ్రామంలో మేం వున్న నెలపదిహేనురోజుల్లో అనేకసార్లు రాకపోకలు సాగించేవారు; వీరిలో పత్రికావిలేఖరులతోసహా అనేకమంది వుండేవారు. మైసూరు పత్రికలన్నీ మా చిత్రనిర్మాణం గురించి అత్యంత ఆసక్తి చూపించాయి. ఈ నవల మైసూ రులో అదివరకే అత్యంతవిఖ్యాతమై-ఆ ప్రాంతపు యువ కుల్లో అత్యంత వుత్సాహాన్ని ప్రేరేపించింది. యువకులకు వుండిన అపారవుత్సాహానికి ఒక్క ఉదాహరణ చాలు. మా చిత్రంమీద నిబంధనలు విధించినప్పుడుహఠాత్తుగా మైసూరు లోని ఒక కళాశాలవిద్యార్థులు ఈ ప్రభుత్వనిర్ణయాన్ని ప్రతి ఘటిస్తూ సమ్మెచేశారు. ఫిలింలో కథావస్తువు చాలా ఉత్తేజిత మైనది. కులవ్యవస్థ పునాదుల్ని కూకటివేళ్ళతో పెళ్ళగించేది. ఇలాంటి ఫిలిం తీయవచ్చునని కూడా మొదట ఎవరూ ఊహించలేదు. అందువల్ల మేం మొదటినుంచీ భయంకరమైన కష్టాలను ఎదుర్కొంటూ పని ప్రారంభించాం.

మాకు అందరికన్నా ఎక్కువ సహకరించిన వారు ఆ ప్రాంతపు సోషలిస్టుకార్యకర్తలు. వారి సహకారం లేకపోతే మాపరిస్థితి ఏమయ్యేదో ఊహించలేం. శ్రీ. డి. వి. మూర్తి గారికి మేమెంతో కృతజ్ఞులం. ఆయన ఋణాన్ని తీర్చడం- అసంభవం. మాకోసం ఎన్ని సహకరించారో ఆయన లెక్క- లేదు. పులనాడు జిల్లాలోని మారుమూలగ్రామాలకు వెళ్ళి ఆయన మాకోసం షూటింగ్ స్థలాలను ఏర్పాటుచేసిపెట్టారు. చాలా చోట్లకు కాలినడకన వెళ్ళారు.

పతాభికి కష్టసాధ్యమైనపని పంపిణీదారుల ఏర్పాటు. పతాభి ప్లానును పంపిణీదారులు గట్టిగా వ్యతిరేకించారు. పంపిణీదారులను ఒప్పించడం అతి కష్టసాధ్యమైనపని-చివరి దాకా వారిని మేం ఒప్పించలేక పదలివేశాం- అంతిమ ఘట్టంలో వారిని ఒప్పించగలిగాం. ప్రారంభంలో సంప్రదిం పులూ-మాటామంచట్లూ-ఏర్పాట్లూ జరుగుతున్నప్పుడు ఒక దశలో పతాభి పూర్తిగా హతాశుడై పోయిన స్థితివచ్చింది. లక్షలపెట్టి వదులు కున్నాడాయన. ఆ స్థితిలో ఒక అసాధారణ సంఘటన జరిగింది. ఆ సంఘటనలో వున్న ప్రాధాన్యత నాకు చాలాకాలం తర్వాత తెలిసివచ్చింది. అంతకుముందు మా ఇంటికి వచ్చినప్పుడు లోహియాగారుమా యింట్లోఆయన షర్టునిపరిచిపోయారు.ఈషర్టుధరిస్తేలోహియాషర్టుస్పర్శవల్ల ఆయనధైర్యంతనకుకూడాకొంతన్నావస్తుందేమో చూద్దామని

వతాభికిఅనిపించింది. షర్టుపేసుకునిపంపిణీదారులతోమాట్లాడ టానికి వెళ్ళాడు; ఆనాటి చర్చల్లో ఆశించని వారు, అనుకోని వారు ముందుకువచ్చి పతాధిని సమర్థించారు. ఇది కేవలం కాకతాళీయం కావచ్చునేమోకాని—నాకైతే ఆలా అనిపించ డం లేదు. దీని తర్వాత ఎన్ని ఇబ్బందులు వచ్చినా—ఎన్ని చిక్కులు వచ్చినా—ప్రశాంతంగా దృఢచిత్తంతో తన పను అను పతాధి చేసుకుంటూ పోయాడు.

చిత్రాన్నంతటినీ మైసూరులో మలనాడు జిల్లాలోని మనో హర వాతావరణంలో తీశాం. 12 బ్రాహ్మణ కుటుంబాలు నివసించే వైకుంఠపురం అనే చిన్నగ్రామాన్ని ప్రధాన కథాక్షేత్రంగా నిర్ణయించుకున్నాం.

గుండ్రటి—చక్రంపంటి ఒక కొండ మీద ఆ గ్రామం ఉన్నది. దాని దిగువ నుంచి తుంగానది ప్రవహిస్తుంటుంది. ఇండ్లు ఒకే వరుసలో ఎదురుబొదురుగా ఉన్నాయి. అతి మనో హరమైన దృశ్యం. ఇండ్ల మధ్యలో ఒకసందు. పురాతన శిల్పి శిల్పానికి ఇండ్లు నిదర్శనాలుగా ఉండేవి. పరండాలలో చల్లగా ఉండేషి. ఇండ్ల లోపల ఇంకా చల్లగా ఉండేది. సందు చివరలో ఒక పురాతన దేవాలయం. నది లోపలికి దిగటానికి రాతి మెట్లుండేవి; పెదపెద చెట శీతల ఛాయల్లో ఆ మెట్లు ఎప్పుడూ చల్లగా ఉండేవి. మొట్టమొదటిసారిగా ఆ దృశ్యాన్ని చూచినప్పుడు మాకు ప్రాణాలు లేచి వచ్చాయి. పడ్డ కష్టాలన్నీ మరచిపోయి పర వశులమైనాం. లోహియాగారికి ఆ ప్రదేశం ఎంత బాగా నచ్చి ఉండేదో!

ఈ ప్రాంతంలో షూటింగ్ జరుపుకోడానికి శంకరాచార్య నుండి అనుమతిని కూడా సంపాదించాం. మా షూటింగ్ కోసం మేం ఎంచుకున్న ప్రదేశంమూఢాచారాలకు కేంద్రం. మాకు ఎలాంటి స్వాగతం లభిస్తుందో కూడా మాకు తెలి యదు. అనుమానాలూ గుంజేహాలతోనే పనికి పూనుకున్నాం. అయితే మా అనుమానాల్ని పటాపేసని తేలిపోయింది; వైకుంఠపురవాసులు చాలా అద్భుతమైన వాళ్ళు. తమ ఔదార్యం, ఆదరణలతో మా మనస్సుల్ని మురిపించి వేశారు.

టూమ్ విషయంలో మాకు అనుమానాలు ఎక్కువగా వుండేవి; విదేశీయుడు కావడంవల్ల అతనిని ఇండ్ల లోకి రానివ్వరేమోనని మాకు అనుమానంగా వుండేది. అయితే వైకుంఠపురంలో ఒక్కరు కూడా అతనిని విదేశీయుడుగా భావించలేదు. ఆయన చర్మవర్ణం భేదం కూడా ఎవరూ పట్టించుకోలేదు, మా అందరి కన్నా అతనికే ఎక్కువ ఆద రణ లభించేది. ప్రతిరోజూ వంపుల వారీగా ప్రతి యింట్లో రోజుకొక్కరు చొప్పున మాకు పానకం ఇచ్చే ఏర్పాటు జరిగింది. మళ్ళాళి 'అజ్జీ'—(వృద్ధవితంపు) మా శ్రేయో భిలాషి అయింది. ఆమె చాలా మంచిది. ఫిలిం కోసం తన గ్రామాన్ని ఎంచుకున్నందుకు ఆమె చాలా గర్వపడుతూ వుండేది. ఆమె కొడుకు నవల చదివాడు; ఆమెకు ఈ నవల లోని కథ తెలుసు. మేం చేస్తున్నది చాలా మంచిపని అని ఆమె నమ్మకం. ఈ ఏర్పాట్ల వ్యవస్థ ఏమిటి? మనమంతా మను షులం కాదా—మన శరీరాల్లోవున్న మాంసమూ, ఎముకలూ ఒకేరకంగా లేవా? అని తపనగా అంటూ వుండేది.

టూమెనయితే ఆమె చాలా ఆదరంగా చూసేది; 'అజ్జీ' అమ్మ భాష అయితే టూమ్‌కు తెలిసేది కాదు. కాని, ఇద్దరూ పరస్పరంగా బాగా అర్థం చేసుకునే వారు. టూమ్ మంచం పట్టినపుడు అతని కోసం 'అజ్జీ' ఏమేమి చేసి తినిపిం చిందో ఎంతసేవ చేసిందో లెక్కలేదు. తరుచుగా ఆమె అతనిని తన పంటింటిలోకి తీసుకొనిపోయి, తన చేతులతో కలిపి తినిపించేది.

మా ప్రధాన కార్యస్థానం శృంగేరి. రెండు పాతఇండ్లను సుందర భవనాలను చేయడానికి అద్దెకు తీసుకున్నాం. భవ నాలు సుందరంగా వున్నా బోడెన్ని అసౌకర్యాలుండేవి. శృంగేరి గ్రామంలో రోళ్ళాయి నీళ్ళు దొరికేవి కావు. పారి శుద్ధ్యం ఏర్పాట్లు బొత్తిగా లేవు. తుంగానది నీళ్ళే అన్నిం టికి వాడుకోవలసి వచ్చేది. మేం తీసుకున్న ఇండ్ల లో ఒకటి పూర్తిగా పాడబడి శిధిలావస్థలోవున్న డాక్ బంగళా. కొండ మీద వున్నదిది. తుంగానదికి నాలుగుమైళ్ళదూరం. శృంగేరి కళాశాల ప్రిన్సిపాల్‌గారు మాకీ భవనాన్ని ఇచ్చారు. మా బృందానికి ఒకట్రక్కును అద్దెకుతెచ్చుకున్నాం. ఆట్రక్కుతో

తుంగానది నుండి నీళ్ళు మోసుకుని వచ్చేవాళ్ళం. ఈ ట్రక్కు-కాక-మా బృందం సభ్యుల రాకపోకలకు మా దగ్గర మరో మూడు బండ్లు కూడా వుండేవి.

శృంగేరిలో పెట్రోలు దొరికేది కాదు. పెట్రోలు కోసం ప్రతి రెండోరోజు 20 మైళ్ళ దూరంలో ఉన్న మరో పెద్ద గ్రామానికి వెళ్ళవలసి వచ్చేది. విద్యుచ్ఛక్తి సరఫరా కూడా చాలా స్వల్పంగా ఉండేది. పదేపదే ఆగిపోతూ వుండేది. విద్యుచ్ఛక్తి ఆగిపోవడంవల్ల గంటల తరబడి షూటింగ్‌ను మధ్యలో ఆపవలసి వచ్చేది. మరో సమస్య ముడిఫిలింది. మాకు కోటా దొరికింది కాని ముడిఫిలిం సరఫరా స్వల్పంగా వున్నందువల్ల కొద్దికొద్దిగానే లభిస్తూ వుండేది. ముడిఫిలిం కోసం పదేపదే మేం మద్రాసుకు మనిషిని పంపవలసి వచ్చేది. మద్రాసుకు వెళ్ళే మనిషి ఎప్పుడు చూసినా ఊరుకులు పరుగుల్లో ఉండవలసి వచ్చేది. మొత్తం షూటింగ్ కాలమంతా ఇలాగే సాగింది. కొన్ని సందర్భాల్లో ముడిఫిలిం కోసం నిరీక్షిస్తూ షూటింగ్ నిలుపుకొని ఎదుట తెన్నులు కాస్తూ ఉండాల్సివచ్చేది. శృంగేరిలో ఒకే హోటలు వుండేది. మేమంతా అందులోనే తినే వాళ్ళం. హోటలు యజమాని 'పక్కా సోషలిస్టు' లోహియాగారి జ్ఞాపకాలు చెపుతూ వుండేవాడు. భోజనం చాలా నిరాడంబరంగా ఉండేది. మేమందరం వరుసగాపుంచాలు పట్టాం. పట్టణంలో ఒక సోషలిస్టు కార్యకర్త డాక్టరు కూడా వుండేవాడు. ఇది వలనే ఆయన స్థానిక ఎన్నికల్లో కూడా పోటీ చేశాడు. ఆ దయాహృదయుడైన డాక్టరుగారు దివారాత్రాలు మాకు సేవా శుశ్రూషలు చేశారు.

అనేక శారీరక కష్టాలు, పదే పదే పస్తున్న అడ్డంకులూ-జాప్యాలూ, బాధలూ మానసికంగా వ్యథలూ ఉన్నా మేమంతా ఆ నెల పదిహేను రోజులూ చాలా సంతోషంగా గడిపాం. శృంగేరిలో మాకు చాలామంది స్నేహితులయ్యారు. కథ పూర్తిగా తెలుసుకొని శృంగేరిలోని అనేకమంది బ్రాహ్మణులు అందులో చిన్న చిన్న వేషాలు కూడా వేశారు. సినిమాలో కనిపించే చిన్నపిల్లలందరూ శృంగేరివాళ్ళే. అనంత మూర్తిగారి భార్యనుకూడా మేం చిన్న వేషానికి ఒప్పించాం. ఫిలిం వాస్తవికంగా ఉండాలన్నది మా కోరిక. దానికోసమని ఏదన్నా చేయడానికి మేం సిద్ధంగా ఉండేవాళ్ళం. సినిమాలో బ్రాహ్మణుల వేషాలు వేసినవాళ్ళందరూ-బోడితలల టోపీలు ధరించడానికి బదులు నిజంగానే గుండ్లు చేయించుకున్నారు. గిరీశ్ కర్నాడ్, జయదేవ్ (శ్రీపతి పాత్రధారి)లు కూడా గుండ్లు చేయించుకున్నారు. మా అందరికీ పాత్ర పెద్దదా-చిన్నదా అనేదానితో నిమిత్తం లేకుండా ప్రతిఫలం క్రింద కొంత మొత్తాన్ని సమానంగా యిచ్చారు. ప్రతివ్యక్తీ అత్యంత ఉత్సాహంతో శ్రద్ధతో పనిచేశాడు. డబ్బుతో మాకు నిమిత్తం లేదు. అది పతాభి తలనొప్పి. తక్కువ బడ్జెటులో తియ్యాలి మొదలైన సంగతులన్నీ ఆయనే చూసుకునేవాడు. పెట్టుబడికి తక్కువ ఖర్చు కావాలన్న ఆయన సంకల్పానికి మేమందరమూ దోహదం చేశాం. లేకపోతే 29 రోజుల్లో ఈ ఫిలిం నిర్మాణం పూర్తయ్యేది కాదు.

ఇప్పటికి ఒక సంవత్సరం క్రితం మార్చినెలలో మేం షూటింగ్ మొదలుపెట్టాం. ఆ లోగా ఫిలింపైన నిషేధం విధించారు. సెన్సారు బోర్డువారితో మా పోరాటం యిప్పటికీ సాగుతూనే వున్నది. నిషేధం త్వరలోనే తొలగిస్తారనీ-ఈ చిత్రాన్ని మేం ప్రదర్శించగలమనీ ఆశిస్తున్నాము. దీన్ని హిందీలోకి కూడా డబ్ చెయ్యాలనుకుంటున్నాం. ప్రజలకు సినిమా ఎలా సహాయపడుతుందో తెలియదు కాని-పతాభి-మాకు అందరికీ కూడా ఈ అనుభవం నిష్ఠతో అనుభవించిన ఆనందానుభవం. ఒక కలను నిజం చేసుకుంటున్న అనుభవం.

లోహియాగారు ఈ చిత్రాన్ని చూడలేక పొయ్యారేననే విచారం ఒక్కటే మాకు మిగిలింది.

—o—

సీత

(రెండు అంకాల నాటకం)

ఇంగ్లీషు మూలం :

స్నేహలతారెడ్డి

తెలుగు అనువాదం :

పి. దామోదరస్వామి

తొలిపలుకు

రామాయణంలో సీతాదేవి దుఃఖాన్ని, జాలిలేకుండా నిర్లక్ష్యంచేసినట్లు భావిస్తూనాను. ఏఒక్కరామాయణంకూడా ఆమె దుఃఖానికి న్యాయం చేకూర్చలేదు. అగ్నిప్రవేశం చేయడాన్ని నిరాకరించక పోవటానికి గల కారణాలను సీత వివరించడంలో విఫలమైందని నాకనిపించింది. డా. రాం మనోహర్ లోహియా అద్భుతంగా వ్రాసిన "రాముడు, కృష్ణుడు, మరియు శివుడు" అన్న వ్యాసంలో రాముని వ్యక్తిత్వాన్ని విశ్లేషించిన తీరు, నన్ను ఈ నాటకం వ్రాయటానికి ప్రోత్సహించింది;

డా. లోహియా యిలా అన్నాడు "....రాముడు పరిమిత వ్యక్తిత్వంలో పరిపూర్ణుడు. నియమ నిబంధనలకు కట్టుబడిన వాడు. అతని జీవితంలో సంభవించిన ఒకానొక సంఘటన వల్ల ఈ కట్టుబాట్లు ఏర్పరచుకున్నాడు. లేనిచో అతని గుణశీలతకు దోషం వాటిల్లేది. రాజ్యపరిత్యాగం చేసి సీతతో బాటు మళ్ళీ వనవాసానికి పోయి ఉండేవాడు. బహుశః అతను దీనిని ప్రజలకు సూచనగా చెప్పి వుండవచ్చును. కాని, ప్రజలు అంగీకరించలేదు. రాముడు ఒత్తిడి చేయవలసి వుండెను. అప్పుడు ప్రజలు– ఆ కట్టుబాట్లను సవరించటమో, త్రోసిపుచ్చటమో– నిర్ణయించేవారు. అయితే, పరిమితమైన వ్యక్తిత్వముగల వారెవ్వరూ కట్టుబాట్లను త్రోసిపుచ్చటానికి అంగీకరించరు. కట్టుబాట్లను విధిగా పాటించటమనే స్వభావం కలవారు పరిమితమైన వ్యక్తిత్వం గలవారై యుంటారు."

చలం నాటికలు, సి. రాజగోపాలాచారి 'సీత' పాత్రపై చేసిన వ్యాఖ్యానం ఈ రచనకు పరింత ప్రోత్సాహం కల్గించింది.

రాజగోపాలాచారి అనువదించిన రామాయణంలో ఇలా అన్నారు. "....రామాయణం ఉత్తరకాండలో అనిర్వచనీయమైన సౌందర్యం ఉన్నా, నా మనస్సు దానికి ఎదురు తిరిగింది. ఈ ప్రాచీన గాధను అగ్నిప్రవేశ ఘట్టంతో ముగించారు. ఇది రాముని గుణశీలతకు పటుత్వం కలిగించుట లేదు. ఇది చదవడానికి బాధాకరం...."

నా యీ నాటకంలో సీతాదేవి నిస్పృహను ప్రధానంగా తీసుకొని, ఈ ఘట్టాన్ని పలిచాను.

—స్నేహలతారెడ్డి.

సీత

పాత్రలు-ప్రవేశించే వరుసక్రమము

మొదటి, రెండవ సైనికులు: రాముని సైన్యములోనివారు.
హనుమంతుడు: రాముని సర్వసైన్యాధిపతి.
మొదటి, రెండవ, మూడవ, నాల్గవ అధికారులు: రాముని సైన్యములోనివారు.
కజకుడు; శ్రీలంకకు చెందినవాడు.
సీత: అయోధ్యరాణి; రాముని భార్య.
రంజని, వసంతి: చెలికత్తెలు.

రాముడు: అయోధ్యరాజు.
లక్ష్మణుడు: రాముని సోదరుడు.
మల్లిక, సుందరి: చెలికత్తెలు.
రావణుడు; శ్రీలంకరాజు.
రజకుని భార్య: శ్రీలంకకు చెందినది.
వసిష్ఠుడు: రాముని కులగురువు.

[తెరలేవక ముందే నేపథ్యంనుంచి ఈ క్రింది శ్లోకం వినిపిస్తుంది]

రామ రామ రఘురామ పరాత్పర
రావణ సంహార రణధీరా:
రథంగ ధర ఘన పతంగ వాహన
రమా రమణ నారాయణా:

సాహసశీల సురలోక నిరంజన
సత్యపరాయణ సువిధానా:
సరోజ లోచన సురేశపాలన
శరణ్యమని బృందావనా:

ప్రథమాంకం - ఒకటవ దృశ్యం

(లంకా నగరంలో రాముని స్కంధావారము. తెర తీస్తుంది. అది యుద్ధరంగం. నేపథ్యంలో నిరంతరం ప్రజ్వరిల్లే కాష్ఠం ఉంటుంది. విరిగిపోయిన రథాలతో, ఆయుధాలతో, మృతకళేబరాలతో, చిరిగిపోయిన గుడారాలతో, చెల్లాచెదురుగా ఉంటుంది.)

(రంగస్థలానికి ఎడమవైపు ఒక గుడారం. దాని ముందు యిద్దరు సైనికులు విశ్రాంతిగా కూర్చుని వుంటారు. వారి చేతుల్లో పానపాత్రలుంటాయి. అది సంధ్యాసమయం.)

మొదటి సైనికుడు:- (నిట్టూర్పుతో) అమ్మయ్య! ఈ రక్తపాతం ముగిసింది. ఇక మనం ఇళ్ళకు పోవచ్చు. ఈ ప్రాంతమంటేనే అసహ్యంగా వుంది.

రెండవ సైనికుడు:- (ఉత్సాహంగా) ఏదీ! మరొక్కసారి ఆ మాటను, అను!

మొ. సై :- (చిరాకుతో) ఈ చుట్టుప్రక్కల గాలిసైతం కుళ్ళిన కంపు కొడుతోంది.

రెం. సై :- (దుష్టబుద్ధితో) అయితే స్త్రీల విషయంలో ఆ విధంగా చెప్పుకోలేము. ఆహా! నీవు చెప్పగలవా అని, (వికటాట్టహాసం చేస్తాడు).

(మొదటి సైనికుడు తప్పదన్నట్లు చిరునవ్వు నవ్వుతాడు)

(కొంత వ్యవధి)

మొ. సై :- చాలా ఆశ్చర్యంగా వుంది. ఆ కాష్ఠం చుండుతున్న తీరు చూస్తుంటే ఏళ్ళ తరబడి మండేట్లుగా ఉంది.

రెం. సై :-శ్రీలంకలోని ప్రతిపురుషుడు, స్త్రీ పిల్లలు దానికి ఆజ్యం పోస్తున్నట్లున్నది.

మొ. సై :- (కొంత వ్యవధి తరువాత, అలసిపోయినట్లుగా) ఏ ఉద్దేశ్యమేమిటో తెలియకుండా వుంది. యుద్ధరంగంలోనే రాణిని కలుసుకోవాలని రాజు ఎందుకు పట్టుపడుతున్నాడో!? నేనైతే నా, నా భార్య ఇక్కడికి వచ్చేంతవరకు లేచి ఉండేవాణ్ణి కాదు.

రెం. సై :- (తుంటరిగా) మరి నేనా, అమోఘ్యను పోదాం అని ఆవిడ అనకముందే, ఆవిడతో దుప్పటి క్రింద చేరేవాణ్ణి!

మొ. సై :-ఆహా! అతనెలాంటి వాడో మనందరికీ తెలుసు. ఈ తతంగమంతా వెంటనే జరుపుటకు అతనెంత మొండివాడో! ఎంత కఠినుడో!

రెం. సై :-(అనాలోచితంగా) ఆహా! అతనెవర్ని మూర్ఖులను చేద్దామనుకుంటున్నాడో. రావణుడు ఆమెను లొంగదీసుకోలేదన్న మాట నేను నమ్మను.

మొ. సై :- (తీవ్రంగా) బహుశః బలవంతంగానైనా కావచ్చు కాని, ఆమె అంగీకారంతో మాత్రం కాదు.

రెం. సై :- (ఆశ్చర్యంతో) అంత అమాయకంగా మాట్లాడకు. నిజంగా రాణి గురించి నీకేమైనా తెలుసా!! ఆహా! తెలుసా అని!

మొ. సై :- (తీవ్రంగా) ఆమె దేవత! నిజంగా ఆమె దేవతే!

రెం. సై :- ఆకాశం నుంచి దిగి వచ్చిన దేవతలైనా లొంగిపోతారు.

మొ. సై :- (కోపంతో) కాని, ఆమె అలాంటిది కాదు.

రెం. సై :-(రెట్టించి) ఏమీ!! ఆమె ఆలాంటిది కాదా!!

మొ. సై :- (చాలా దూరంగా చూస్తూ, ఏదో జ్ఞాపకం చేసుకుంటూ) ఈమె అందరిలాంటిది కాదు. విభిన్నం. ఈమె వంటిదాన్ని ఎక్కడా చూడలేదు. మొట్టమొదటిసారి చూసి

వప్పడే ఆమె పట్ల గౌరవ భావం కలిగింది. నాకు ఇంకా జ్ఞాపకం.... రాముడు ఆమెను భార్యగా స్వీకరించిన నాటి నించి ఈనాటి వరకు, ఆమె కన్నులు కేవలం అతని మీదనే ఉన్నాయి!

రెం. సై: (చిరచిరలాడుతూ)అందులోప్రత్యేకతేముంది? అది సహజం దానివల్ల ఆమె సౌశీల్యం ఏమాత్రం నిరూపణ కాదు.

మొ. సై:- (ఆవేశముతో).నీకో చిన్నవిషయం చెబుతాను గతరాత్రి ఆమె చెలిక త్తెలలో ఒకదాన్ని కలుసుకున్నాను. చెలిక తె చెప్పిన విషయాలు నాఅభిప్రాయం నిజమని నిరూపిస్తాయి.

రెం. సై: నిజంగానా! చెలిక త్తె ఏమి చెప్పిందేమిటి?

మొ సై: రావణునికి మన రాణిపట్ల గౌరవభావం ఉంది. ఆమెతో గంటల తరబడి కూర్చున్నా, ఎంతో భయభక్తులతో మెదులుతాడు. ఒక్కసారి కూడా రావణుడు ఆమెను తాక లేదట! చెలిక త్తె ఒట్టుపేసి చెప్పింది. రావణునిలో ఏదైనా పొరపాటుండొచ్చు అన్నాను నేను. లేదు. అతనికి భార్య. పిల్లలు ఉన్నారని చెలిక త్తె స్పష్టం చేసింది. అంతేకాదు, పరికించి చూస్తే పురుషుడేయని తెలుస్తుంది! సందేహంలేదు.

రెం. సై: (తత్తరపాటుతో) అంతేనా! ఒక స్త్రీతో కేవలం మాట్లాడి ప్రయోజనం ఏముంది? అయినా ఆమెతో మాట్లాడటానికేముంది? నన్నడుగుతే కేవలం కాలం వృధా చేయటమే!

మొ. సై: ఇలాంటి విషయాలు వివరించిచెప్పటం చాలా కష్టం. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు ఆమెలో అనిర్వచనీయమైన పవిత్రత ఉంది. ఆమె నాపై అలాంటి ప్రభావమే కలుగజేసింది. ఆమె సమీపంలో ఉన్నంతసేపూ, అపురూప మైన వస్తువు మన దగ్గరే ఉన్నదన్నంత అనుభూతి కలుగుతుంది. నా భావం అర్థమైందనుకుంటా!

రెం. సై: నిజంగా అర్థం కాలేదు. (కావాలని యిబ్బంది పడినట్లు నటిస్తాడు.)

మొ. సై (కలవరంతో) సరే. కొందరు స్త్రీలవద్ద చెప్పలేనంత ఆకర్షణ ఉంటుంది. వారిని చూస్తే మంత్ర ముగ్ధులమవుతాము. (కొంత వ్యవధి తరువాత మండుతున్న కాష్ఠంవైపు చూస్తూ) బహుశః అతని పట్ల ఉన్న ప్రేమాదరాలవల్లనే శ్రీలంక ప్రజలు ఆ కాష్ఠాన్ని రాత్రింబవళ్ళు మండనిస్తున్నారు. (మరికొంత విరామం). మానవుల్లో అతను ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా కనబడుతాడు. (మరికొంత విరామం). అంత పెద్ద మొత్తంలో చందనం చెక్క, పరిమళభరితమైన పూలదండలు ఎక్కడినుంచి తెస్తున్నారో?! అంతు లేకుండా వస్తున్నాయి. శ్రీలంక అడవిలోని ప్రతి చందనం చెట్టూ నరికి తెస్తుండవచ్చు, ప్రతి చెట్టు కొమ్మనుంచీ పూలు ఏరుకొని తెస్తుండవచ్చును. (ఆలోచనలో నిమగ్నమైనట్లుగా, భాధతో) పాపం! మహారాణి ఈ ప్రమస్సమాగమన ఘట్టాన్ని ఎలా ఎదుర్కొంటుందో! అది ఆమెకు తీవ్ర మనస్తాపం కలుగజేస్తుంది. (నిశ్శబ్దంలో) నిజంగా నాకర్థం కావటంలేదు. సుదీర్ఘమైన ఎడబాటు తరువాత, ఈ సమాగమాన్ని బాహాటంగా జరపటంలోని పరమార్థమేమిటో!?

రెం. సై : (విసుగుతో) ఆహా: ఆమె అంత అమాయకురాలు కాదు. వీటిలో ఒక్క మాటనూ నమ్మలేను. రావణుడు ఆమెను అనుభవించలేదన్నమాట పట్టి బూటకం. కేవలం ఆమెను కన్నులారా చూచేందుకే ఎత్తుకుపోయా డన్నమాట. నమ్మశక్యం కాకుండా వుంది. అంతేకాదు. నేను చెబుతున్నాను విను. స్త్రీలందరూ యింతే!

మొ. సై : (సంగస్థలం వెనుకనుంచి అడుగుల చప్పుడు వినవస్తుంది). ఉష్! అదుగో సర్వసైన్యాధిపతి వస్తున్నాడు. (వారిద్దరు లేచి నిలబడగా, హనుమంతుడు, నలుగురు సైన్యాధికారులు ప్రవేశిస్తారు).

హనుమ : (సైనికుల నుద్దేశించి) విశ్రాంతిగా ఉండండి. విశ్రాంతిగా ఉండండి. మహారాణి దొడ్డగుణి రమ్మనమని మాకు ఆదేశాలొచ్చాయి. మీరు కూడ నా వెంట రండి!

మొ. సై : అయ్యా! మీరు కాస్సేపు విశ్రమిస్తారా? (గుడారంలోనికి వెళ్ళి, ఆసనం తెచ్చుటకు సిద్ధమవుతాడు)

హనుమ : వద్దొద్దు. విశ్రమించేంత సమయం లేదు. కాని గ్రుక్కెడు పానీయం తీసుకుంటాను. మనం చాలా దూరం వెళ్ళవలసి ఉంది. (సైనికులిద్దరూ, లోపలికి పరుగెత్తుకు పోయి పానపాత్రలు తీసుకువస్తారు. అందులో నిండుగా పానీయం ఉంటుంది. వారందరూ పానపాత్రలు చేతులో పట్టుకొని)

హనుమ : మన ఘన విజయానికి చిహ్నంగా....

అందరూ కలిసి : జయము! జయము

(ఒక రజకుడు ప్రవేశించి వారి సమీపన భయ భక్తులతో నిలబడుతాడు.)

రజకుడు : అయ్యా!

హనుమ : ఏమి ? ఓ (గుర్తుపట్టినట్లుగా) ఒహో! నీవా! ఏమి కావాలి ?:

రజకుడు: అయ్యా.....

హనుమ : ఊహు! మాట్లాడు, ఏమిటి విషయం.

రజకుడు : అయ్యా ! మీనుంచి ఒక సహాయం కావాలండీ!

హనుమ : ఏమిటది? (అతనికి దగ్గరగా వస్తూ)

రజకుడు : నేను మీ వెంట అయోధ్యకు వస్తానండీ!

హనుమ : అయోధ్యకా ? నీవు నీ దేశాన్ని వదిలి మా వెంట వస్తానంటావా ?

రజకుడు : అవునండీ! సాధ్యమంటారా ?

హనుమ : సాధ్యం ఎందుకు కాదు? అయోధ్యలో కూడా మాకు రజకుని అవసరం వుంది. నీవూ నీ భార్య మాతో సుఖంగా ప్రయాణం చేయవచ్చు. నీవు నీ మేలు కోరే దేశాన్ని వదులుతున్నావా ? నీ భార్య అభిప్రాయం ఏమిటి ?

రజకుడు : (మౌనంగా ఉంటాడు)

హనుమ : మాట్లాడవేమిటి ?

రజకుడు:- (సంశయంతో) నా భార్యను వెంటతీసుకు రావటం లేదండీ!

(హనుమంతుడు, ఏదో గ్రహించినట్లుగా రజకుని భుజంపై చేయివేస్తాడు)

హనుమ:- (అనునయంతో) నీ యిబ్బందేమిటి? నాతో చెప్పు!

రజకుడు:- (బాధతో) ఆమె పరపురుషుని ద్వారా గర్భం ధరించింది. అయ్యా! ఆమెతో యిక నాకెట్టి సంబంధంలేదు!

హనుమ:- ఇది చాలా తీవ్రమైన విషయం. ఆ వ్యక్తి ఎవరు? వాడిపేరు చెప్పు. తగిన శిక్ష విధిస్తాను.

రజకుడు:- (నిరుత్సాహంగా) అతను చనిపోయాడు.

హనుమ:- (ఆశ్చర్యతతో) నీవేనా.... హత్యచేసింది?!

రజకుడు:- (వెంటనే) లేదండీ! బాగాత్రాగటంవల్ల చని పోయాడు.

హనుమ:- (వాస్తవము తెలుసుకొనునట్లు) చూడు! భార్యను విడిచిపెట్టాలని ఆలోచించకు. భార్య కష్టాల్లో ఉన్నప్పుడు విడిచిపెట్టకూడదు! ఆమెకు నీతోడిదే లోకము! యుద్ధ కాలంలో యిలాంటివి జరుగుతుంటాయి. నీకు తెలుసు. సైనికుల ప్రవర్తన యేలాంటిదో! ఆమెను క్షమించాలి.

(రజకుడు సమాధానం చెప్పడు)

హనుమ:- ఆమె దురదృష్టానికిఆమెను వదిలిపెట్టి, నీవెలా పారిపోతావు?!

(రజకుడు మౌనంగా ఉంటాడు)

హనుమ:- వివాహమై యెంతకాలమైంది?

రజకుడు:- పదిసంవత్సరాలండీ!

హనుమ:- పిల్లలేమైనా....!

రజకుడు:- లేరండీ!

హనుమ:- నీకు పిల్లలు వద్దా?

రజకుడు:- (ఎంతో బాధతో) కావాలండీ!

(అవగతమైనట్లు, హనుమంతుడు రజకుని భుజంచుట్టూ చేయి వేస్తాడు)

హనుమ:– ఏమాత్రం తొందరపడకు. యిప్పుడే నిర్ణయం తీసుకోకు. ఇంటికి వెళ్ళు. నేను చెప్పింది ఆలోచించు. అయినా, భార్యను విడిచిపెట్టాలనుకుంటే నేను నిన్ను తప్పని సరిగా తీసుకుపోతాను!

(రజకుడు సంశయంతో)

హనుమ:– (అనునయిస్తూ) సరే మంచిది. యింటికి వెళ్ళు. జ్ఞాపకం పెట్టుకో! యుద్ధకాలంలో యిలాంటివి జరుగుతాయని. అప్పుడే ప్రపంచం మునిగిపోయిందనుకోకు. ఇంటికెళ్ళు. బాగా ఆలోచించుకో!

రజకుడు:– (మౌనంగా, చేతులు కట్టుకొని, వంగి నమస్కరించి వెళ్ళిపోతాడు.)

(హనుమంతుడు తోటి సేనానులను సమీపిస్తాడు. వారు మెల్లిగా మాట్లాడుకుంటుంటారు)

మొదటి అధికారి:– (చిరునవ్వుతో) పనమందరం ఇంటికెళ్ళే సమయమాసన్నమైందని ఓరు భావించటంలేదా?

హనుమ:– ఓహో! అవునవును: ఇకొంచెంకాలం పట్టదు. మహారాజుగారు చాలా ఉదారంగా ఉన్నారు: విభీషణునికి శ్రీలంకకు పట్టంకడుతున్నారు. కొన్నిరోజులలో పనమిక గృహోన్ముఖులం కావచ్చును;

రెండవ అధికారి:– చాలాసంతోషం, ప్రత్యేకంగా అత నికి! పాపం! భార్యకొరకు బెంగపెట్టుకున్నాడు (మొదటి అధికారిని చూపుతూ)

హనుమ:– (మొదటి అధికారి వైపు తిరుగుతూ) అంత తొందరా? అంతగా ప్రేమిస్తున్నావా?!

(మొ. అ. కాస్త ఇబ్బంది పడగా, మూడవ అధికారి వెంటనే అందుకొని)

మూ. అ:– ఆమె చాలా అందమైనది.

హనుమ:– అయ్యో పాపం! ఈ యుద్ధంవల్ల మీకెడబాటు కలిగింది.

(అందరూ నవ్వుతారు)

నాల్గవ అధికారి:– అతడు భయపడుతున్నాడండీ! ఇంటికి పోయేసరికి యెన్ని వింత సంఘటనలు జరుగుతాయోనని.

(హనుమంతునితోసహా, అందరూ హాస్యంగా నవ్వుతారు. మొ. అ. మాత్రం ఇబ్బందిగా తల క్రిందికి వంచుతాడు)

హనుమ:– నేను అదృష్టజాతకుణ్ణి. నాకలాంటి భయాలు లేవు.

(అందరూ ముసి, ముసిగా నవ్వుతారు)

మంచిది! అందరం బయలుదేరుదాం. కాలాతీతమైంది.

(పానపాత్రలు ఒక్కొక్కరే, క్రిందపెట్టి, వెళ్ళిపోతుండగా లైట్ల కాంతి తగ్గుతుంది.)

(తెర వాలుతుంది)

రెండవ దృశ్యం

(శ్రీలంకలోని అశోకవనం. సీత. అశోక వృక్షం క్రింద కూర్చునుంటుంది. చెలిక లైతే రంజని వాసంతి ఉంటారు. ఒకతి సీతకు దువ్వుతుండగా, మరొకతి ఎదురుగా అద్దంపట్టుకొని నిలబడి ఉంటుంది.)

సీత:– త్వరగా కానీయండ! నన్ను తీసుకొని పోయేందుకు ఆర్యపుత్రులు ఇక్కడికే వస్తారు.

రంజని:ఉ! కొన్ని క్షణాలు మహారాణీ! అందమైన చీర, ఆభరణాలు తెమ్మని మల్లిక, సుందరిని అంతఃపురానికి పంపాను.

సీత:– ఎందుకు? ఎవరికొరకు?!

రంజని:– యువరాజులు విభీషణుల వారి రాజ మహారాణీ!

సీత:– అయ్యో! వద్దు! వారిని పంపించవలసింది కాదు, పాపం! మహారాణి పుండోదరి ఏమనుకుంటుంది?! ఆమె దుఃఖసమయంలో నేను సంతోషంగా అలంకరించుకోనా?!

అయ్యో! వద్దు! ఆమె దుఃఖానికి నేనే కారణం. అంతేకాదు. పర్ణశాల నుంచి యివే వస్త్రాలతో వచ్చాను. వీటితోనే వారికి స్వాగతం పలుకుతాను. (విషాదం కూడిన నవ్వుతో) కానిఈ ఒక్క లతోకపుష్పాన్ని మాత్రమే వెంటతీసుకుపోతాను. (పళ్ళెరం నుంచి ఒక పుష్పాన్ని తీసుకుంటుంది). ఈ వృక్షం నా స్నేహితురాలు. ఇంతకాలం కలిసి వున్నాం, నా కన్నీటిని చూచి, అది కూడా పుష్పాలను జలజలా రాల్చింది. తన సువాసనలతో ఎన్నో గంటలు గడిచేట్లు చేసింది. (ఒక పుష్పాన్ని సిగలో అలంకరించుకుంటుంది). మిమ్మల్నందర్నీ గుర్తు పెట్టుకొనుటకు ఈ ఒక్క పుష్పమే చాలు.

(రంజని బాధతో చూస్తూ సీత కన్నీటిని తుడుస్తుంది)

సీత:— బాధపడకు రంజనీ! మీరు నాయందు యెంతో దయ చూపారు. కృతజ్ఞురాలను. మీ ఆదరణ నుంచి దూర పడుతున్నాను. నావల్ల మీకెన్నో యిక్కట్లు వచ్చాయి. నా హృదయం భారంతో నిండిపోయింది. మీ మహారాజు రామ ఇడు నన్నెంతో దయతో, గౌరవంతో చూచాడు— మీపట్ల అతనిపట్ల నాకు ప్రశంసాభావమే వుంది. ఈ హత్యా కాండను, ఈ వినాశనాన్ని ఆపలేకపోయాను. నిస్సహాయు రాలను. స్త్రీలమైన మనము యుద్ధాలకు కారణభూతులమ వుతాం. పైగా మనమే బాధలకు గురవుతాం. అయినా మన మేమి చేయగలం! పురుషులకున్న న్యాయశాస్త్రాలు, గౌరవాద రాలు మనకు. నేను మిమ్మల్ని క్షమించినట్లు నన్ను మీరు క్షమిం చండి!

(చెలికత్తె సీత చేతులు ముద్దు పెట్టుకుంటుంది. ఆమెను సీత కౌగిలించుకుంటుంది. ఆ సమయంలోనే హనుమంతుడు, సైనికాధికారులు, సైనికులతో ప్రవేశిస్తాడు)

సీత:— (ఆశ్చర్యంగా) హనుమంతుడా!

హనుమ:— (ఎంతో గౌరవభావంతో) మహారాణీ!

సీత:— (వాత్సల్యంతో) ఆర్యపుత్రులు ఏరీ? వారు రాలేదా?

హనుమ:— ఓ మహారాణీ! మహారాజుల వారు విభీషణులను శ్రీలంకకు పట్టాభిషిక్తుల్ని చేసే కార్యక్రమంలో నిమగ్నులయ్యారు. అందువల్ల మిమ్మల్ని తోడ్కొని రమ్మని పంపారు!

సీత:— (నిస్పృహతో) ఆహా!

హనుమ:— మహారాణీ! విభీషణుల వారు మీకు చెలికత్తెలను బహూమతిగా ఇచ్చారు. లంకేకాదు శ్రీలంక నుండి మీరు కోరుకున్నది తీసుకుపోవచ్చు. మీరేదడిగినా వారు నిర్వర్తిస్తారు.

సీత:— (పిచ్చిగా నవ్వుతూ) లేదు. నా వెంట నేనేమి తీసుకుపోలేను. స్వదేశాన్ని వదలటం యెంత దారుణమో నాకు తెలుసు! వారు నాయందు చూపిన అభిమానానికి కృతజ్ఞు రాలిని. వారు పడిన బాధలిక చాలు. (హనుమంతుణ్ణి పరి వీక్షణంగా చూస్తూ) నన్ను వెతుకుతూ వచ్చినప్పుడే తీసుకు పోతే బాగుండేది. ఈ భయంకరమైన, వ్యర్థమైన యుద్ధాన్ని నివారించే వారిమి. ఎంతమంది మృతి చెందారో! యెంత హృదయాలు రగిలాయో! (విచారంతో) ఈ హత్యా కాండకు నేను కారకురాలను. ఓ హనుమంతుడా! ఈ విషయం మా స్త్రీలకు బాగా తెలుసు. మేమే విజ్ఞానవంతులమైతే, మేము ధైర్యవంతులమైన యువకాంక్షపరులైన విజేతలను గౌరవిం చటం మానే వారిమి. దీనివల్ల పురుషులకు యుద్ధవాంఛ తగ్గు తుంది. మనం విజేతలను ఆరాధిస్తాం. అందలమెక్కిస్తాం. ఇది పొరబాటుగా పరిణమించింది. ఓ హనుమంతుడా! యిక యిలాంటివి ఎన్నడూ జరుగకూడదని కోరుకున్నాను. మీ నుండి దూరంగా తప్పించుకుపోయినా బాగుండేది. నేనెంత ఘోరం చేశాను!! దీనికంతటికీ నేనే కారణం. అప్పుడే నేను నీ వెంట వస్తే ఈ చేశాన్ని కాపాడే వారిమి. ఈ రాజా వ్రతికేవాడు.

హనుమ:— కాదు మహారాణీ! అది సరైన పద్ధతికాదు. మిమ్మల్ని సులభంగా, సుఖంగాతీసుకుపోయేవాడినే! కాని, అదిన రాముని ప్రతాపానికి పన్నెతెచ్చేదికాదు. రాముడే స్వయంగా రావాలి. యుద్ధంచేయాలి. రావణుని హతమార్చాలి. యుద్ధ విజయంగా నిన్ను స్వీకరించాలి. అదే సుక్షత్రియ ధర్మం, గౌరవప్రదం. రావణుడు ఎత్తుకు పోయినట్లు, రాముడు కూడా

ఎక్కడపోతే క్షేత్రం అనిపించుకోదు; ఓసీతా మహారాణీ! అది అవాంఛనీయం. ఆలోచనీయంకాదు.

సీత:- (విషణ్ణవదనయై, చెలికత్తెలతో సెలవు తీసుకుంటుంది. కొందరు చెలికత్తెలు పళ్ళెరాలలో నూతనవస్త్రాలు, ఆభరణాలు తీసుకవస్తుంటారు.....)

(రంగస్థలంపై లైట్లకాంతి తగ్గుతుంది)

(తెర వాలుతుంది)

— మూడవ దృశ్యం —

(యుద్ధరంగదృశ్యం. కాష్ఠం కాలుతుంటుంది. రాముడు పచార్లు చేస్తుంటాడు. సైనికులు, అధికారులు గుంపులుగా నిలబడి ఉంటారు. శిబిరం ముందు కూర్చునేందుకు ఆసనం ఉంటుంది. దానికిరువైపులా సైనికులు సావధానంతో నిలబడి ఉంటారు. లక్ష్మణుడు లోపలికి పరుగెత్తినట్లు వస్తాడు. కాళ్ళు, చేతులకు కలిగిన గాయాలకు కట్టు కట్టుకొని ఉంటాడు.)

లక్ష్మణుడు:- ఆమె యేది?! మా మహారాణి యేది?!

రాముడు:- ఆమె కొరకు హనుమంతుని పంపాను.

లక్ష్మణ:- హనుమంతుని పంపారా? మీరెందుకెళ్ళ లేదన్నా!

(రాముడు ఇబ్బందిగా ఎటో చూస్తుంటాడు)

రాముడు:- ఇందులో పొరపాటేముంది? కొన్ని క్షణాల్లో ఆమే యిక్కడికి వస్తుందికదా?!

లక్ష్మణ:- మిమ్మల్ని చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. ఇంతకాలం తరువాత, ఆమెను చూడాలన్న ఆతృత మీకు లేదా! ఇక్కడే ఎదురుచూస్తూ ఎలా ఉండగలుగుతున్నారు?

రాముడు:- ప్రశాంతంగా ఉండు లక్ష్మణా! నేను రాజు నన్న విషయం మరిచిపోకు. కామాంధుడు, మూఢునిలాగా, నాలోని భావాలను, అనుభూతులను అందరిముందూ బహిర్గత పరచలేను.

(బాకాలధ్వనిత వినవస్తుంది. అడుగుల చప్పుడు వినవస్తుంది. హనుమంతుడు, సైనికులతోబాటు సీత ప్రవేశిస్తుంది. ఆమె చూపులు కేవలం రామునివైపే ఉంటాయి.)

సీత:- ప్రభూ!

(రామునివైపు పరుగెత్తుతుంది. రాముడు ఒక అడుగు ముందుకువేసి, మళ్ళీ నిగ్రహించుకొంటాడు. సీత రాముని బిగ్గరగా కౌగలించుకుంటుంది.)

సీత:- రామా! రామా! మీరు క్షేమంగా ఉన్నారా? ఈ ఎడబాటును ఎలా సహించగలిగారు? నేను మీ కొరకు ఎంతగా పరితపించానో!

(కౌగిలిలో రాముని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. కౌగిలి విడిపించుకోవాలని రాముడు ప్రయత్నిస్తుంటాడు. సీత గమనించదు.)

సీత:- నాతో మాట్లాడరూ?! మాట్లాడరూ?! నన్నప్పుడే మరిచిపోయారా? చెప్పండి!

రాముడు:- .... సీతా! ఏమిటా తొందర! ఇక్కడ కాదు. కాస్త అదుపులోకి రా! మనమిక్కడే కాంతంలోలేము!

సీత:- (ఇంకా అర్థం చేసుకోనట్లు, ఆనందం పట్టలేనట్లు) మీరేమంటున్నారు. నన్ను చూస్తుంటే మీకానందం కలగటంలేదా?! ఇంతకాలం తరువాత జరుగుతున్న ఈ సమావేశం మీకు సంతోషం కలిగించటంలేదా?, ప్రస్తుతం మన విషయం కాకుండా అన్యవిషయాలెలా ఆలోచించగలుగుతున్నారు? నా యెడబాటు మీకు బాధగాలేదా? చెప్పండి!

రాముడు:- సీతా! దయచేసి కాస్త వినుః నిన్ను జూడటం చాలా సంతోషంగా ఉంది. నేను రాజునన్న విషయం మరిచిపోతున్నాను. ప్రజల గురించి కూడా ఆలోచించాలి.

సీత:– (అకస్మాత్తుగా, అంతా అర్థమయినట్లు, నమ్మనట్లు, మెల్లిగా వెనుకకు అడుగులువేస్తుంది.) మీరేం మాట్లాడుతున్నారు? ఈ ఎడబాటు మీకు బాధను కలిగించలేదా?! మీ భార్యను మీరు కలుసుకోవటం పాపమా?! వారు నా ప్రజలు కాదా? ప్రేమలోని పరమార్థం వారికి తెలియదా?!

రాముడు:– సీతా! చాలా ప్రశాంతంగా ఉండు. నీవిప్పుడే వచ్చావు. యిక్కడి పరిస్థితిలోని తీవ్రతను గమనించటం లేదు. నిన్ను రక్షించటానికి మేము పడిన ఇబ్బందులు గమనించటంలేదు.

సీత;– (నిష్ఠురంగా) అవును! మీకొరకు నేను క్రుంగి, కృశించిపోయాను. నేనెలా జీవించను?! నేను చూపిన సహనాన్ని, నేను పడిన బాధలను తెలుసుకొనటంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. యుద్ధమైన తరువాత కూడా, నన్ను కలుసుకొనటంలో ఆలస్యంచేశారు?!

రాముడు:– సీతా! అది నిజంకాదు! నేను చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. పరిష్కరించవలసిన సమస్యలెన్నో ఉన్నాయి. మన విషయాలు తరువాత చర్చించుకుందాం. ఇది సమయమూకాదు స్థలమూకాదు. ఏకాంతంలో ఉన్నప్పుడు మనం మాట్లాడుకుందాం.

సీత!– (కోపాన్ని దిగమ్రింగుకుంటూ) కాదు! మనం యిప్పుడే మాట్లాడుకోవాలి. నేను మీ నుంచి ప్రేమను, ఆదరాన్ని, అనునయాన్ని కోరుతున్నాను. ఇన్ని మాసాలుగా నేను పడిన బాధలు మరిచిపోవాలి! నన్ను చూచుటకు నీవు చేసిన జాప్యాన్ని మరచిపోవాలి! మన పునస్సమాగమన సమయంలో కూడా ప్రజల గురించే ఆలోచించటమా? నేనేవీ లెక్కపెట్టను!

రాముడు;– సీతా! దయచేసిఅంతఅన్యాయంగామాట్లాడకు! నీగురించి నేను పడుతున్న తపన మనిద్దరికీ సంబంధించినది మాత్రమే! ఒకరాజు తన అంతరంగ భావాలను, బలహీనతలను ప్రజల ముందు వ్యక్తం చేయకూడదు!

సీత;– అయితే, నీవే నా కొరకెందుకు రాలేదు? నన్ను ఏకాంతంలో కలుసుకునే ప్రయత్నమెందుకు చేయలేదు? నాలాగే నీవు కూడా, సుదీర్ఘమైన యెడబాటుకు వ్యథ చెందటం లేదా?

(రాముడు దూరంగా చూస్తూ సమాధానమివ్వడు)

సీత;– ఎందుకు?! చెప్పండీ !!

రాముడు:– (సంశయిస్తూ) మన ఈ సమావేశం ప్రజలు చూడాలని భావించాను. ఒకరాజుగా, వారిలోని అనుమానాలు నివృతం కానిదే నిన్ను స్వీకరించకూడదనుకున్నాను. నీవు పరపురుషుని యింట ఉన్నావు. ప్రజలకేం తెలుసు. నీవు పూర్వపు సీతవేనని?!

సీత;– (మెల్లిగా, ఇబ్బందితో, నమ్మలేనట్లు) ఏమిటి? ....మీరు చెప్పదలుచుకున్నదీ–?

రాముడు;– (తత్తరపాటుతో) నేను.... చెప్పదలుచున్నది....వారికి అనుమానం....నీ....నీ శీలం మీద....వారికి నేను రాజుగా అభయమిచ్చాను. వీలైనంత త్వరలో నీకు పరీక్ష పెడుతానని....అందువల్ల ....అందువల్ల ....(ఇక ఏమీ చెప్పలేక గద్గద స్వరంతో)

సీత;– అంటే....మీరు నన్నవమానించుటకై ప్రజలకు వాగ్దానం చేశారన్న మాట! నేను పరీక్షకు నిలబడితేనే స్వీకరిస్తారన్న మాట!

రాముడు;– లేదు! నీవు అర్థం చేసుకోలేకుండావున్నావు. (ఎంతో బాధతో)

సీత;– (కోపంతో) ఎంత ధైర్యం మీకు?! నా ప్రేమను శంకించటంలో ఎంత సాహసం మీకు! నన్నింత నీచంగా చూస్తున్నారా?!

రాముడు;– సీతా! చాలా శాంతించు. నీవు అలిసిపోయివున్నావు. పరీక్ష చాలా అవసరమని గ్రహించు. ప్రజల రాజుగా నేనిది నిర్వహించక తప్పదు. అందులోనే నా గౌరవం యిమిడి ఉంది. నా కర్తవ్యం నిర్వర్తించటమే నా ధర్మం! దయచేసి నీవు వెళ్ళి విశ్రాంతి తీసుకో! నీకు ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేశాను!

(సీత బాధతో, వెనుదిరిగి, అక్కడినుంచి పారిపోతుంది. హనుమంతుడు ఆమెను అనుసరిస్తాడు. సైనికులు నెమ్మదిగా వెళ్ళిపోతారు. లక్ష్మణుడు, రాముని వద్దకు పరుగెత్తుకు వస్తాడు!)

లక్ష్మణ;– అగ్రజా! మీకేమైంది?! ఆమెను అంతగా ఎలా బాధించగలిగారు?: ఆమెనెలా అవమానించగలిగారు?! మీరామెను ప్రేమించారనుకున్నా! ఆమెపడినకష్టాలుచాలవా?! దయ చేసి ఆమె దగ్గరికి వెళ్ళండి! ఊరడించండి!

రాముడు;– అపును....నిజమే....కాని ఆమె ప్రజల ముందు నిలవాలి. అందుకే ఈ సహవేశం. దీని ప్రాధాన్యతను గుర్తించలేదా లక్ష్మణా!

లక్ష్మణ;– లేదు. మిమ్మల్నర్థం చేసుకోలేకపోతున్నాను.

రాముడు;– లక్ష్మణా! ఈ క్లిష్టపరిస్థితిలో నాకు సహాయం చేయి. నన్ను దృఢచిత్తునిగా వుండనీయి. నాకుగా ఆమెను స్వీకరించాలనుకున్నా, ప్రజల అనుమాన నివృత్తి కానిదే స్వీకరించలేను. నేనిక్ష్వాకుప్రభువైన రఘువంశ పరంపరకు చెందిన వాడిని! రాజును!

లక్ష్మణ:– (రాముని నిందిస్తున్నట్లు చూస్తూ వెళ్ళిపోతుండగా, అర్థం చేసుకోమన్నట్లు రాముడు చూస్తుంటాడు)

(లైట్లకాంతి తగ్గుతుంది) (తెర వాలుతుంది)

—నాల్గవ దృశ్యం—

(సీత, ఆమె శిబిరంలో ఒక్కతే వుంటుంది. ఏడుస్తుంటుంది)

సీత;– ఓ రావణా! అతను నన్ను ప్రేమించలేదు! అతనికిక నా యవసరం లేదు. నీ మృతి వ్యర్థమైనది. అయ్యో! నీవు నన్నెందుకు కలుసుకున్నావు? నీవల్ల నేను మారిపోయాను. యిక నుంచి నేను నేను కాదు. నాపై నీకున్న ప్రేమ యిలా చేసింది.

(రావణుడు తెర వెనుక నుంచి ప్రవేశిస్తాడు. మృత్యువాత పడిన నాటి దుస్తులే వేసుకుంటాడు)

రావణ;– (మృదువుగా, అనునయంతో) అది నిజం కాదు సీతా!....నిజంకాదు. నీవెప్పుడూ ఒకరిచేత ప్రేమించబడాలి. నీ నిర్భయమైన ఆత్మశక్తి–నిన్నెంతో కాలమిక అణిగి మణిగి ఉండనీయదు. ఒకవేళ నేను నిన్ను కలుసుకోలేకపోయినా, ఎప్పుడో ఒకప్పుడు ఈ అధిక్యత నుంచి విముక్తి కొరకు నీకు నీవే ప్రయత్నించే దానివి. అవసరమైతే ఎదురు తిరిగేదానివి. అది నీ స్వతఃస్వభావం.

సీత;– కానీ! అతడి ప్రపంచంలో రాజ్యాధికారం కన్న మిన్నగా మరేదీ కోరడు రావణా! అతనికి ఆతనౌన్నత్యమే మిన్నయైనది. అతన్నధికారాన్నే ప్రేమిస్తాడు. (గద్గద స్వరంతో) యిప్పుడు నేనేం చేయాలి?!

రావణ:– (అనునయంతో) నిన్నోదార్చుటకు నాకు మాటలు రావడం లేదు. నిన్ను నా వెంట తీసుకుపోవాలనీ వున్నది. కాని తీసుకుపోలేను. నేను కూడా లేనుగా!

సీత;– అయ్యో! నన్ను క్షమించు. నేనెంత స్వార్థపరురాలనో!? నీకింత ద్రోహం తలపెట్టి కూడ, నేను నా గురించే ఆలోచించుకుంటున్నాను.

రావణ;– (బాధను భరించలేనట్టు) వద్దు బాధపడకు సీతా! బాధపడకు! నా కొరకెప్పుడూ విచారించకు. నీపై ప్రేమ లేనిచో ఈ జీవితాన్ని భరించటం శక్యం కాదు. నన్ను నమ్ము. నీకై మొట్టమొదటిసారిగా నా హృదయం ద్రవించింది. నీవే నా తొలిసహచరివి. నిన్ను చూచిన తరువాతనే ప్రేమలోని ఔన్నత్యాన్ని తొలిసారిగా తెలుసుకున్నాను.

సీత;– స్త్రీకి యెప్పుడూ శాంతి లభించదా?! పరిపూర్ణ జీవితాన్ని స్త్రీ ఎప్పుడూ తెలుసుకోలేదా?! ఎప్పుడూ ఆమె అణగారి పోవాల్సిందేనా?! స్త్రీ పురుషుల మధ్య ఉండవలసిన నిజమైన సంబంధాలాంటివో తెలుసుకోకుండానే మరణించాల్సిందేనా?....! ఆ సంబంధాలలోని మధురిమను కొంత రుచి

చూపించావు. ఒకవేళ....(బాధతో) ఒకవేళ....ఒకవేళ మళ్ళీ నేను ప్రతిగా ప్రేమిస్తే....!

(మంద్రంగా ఏడుస్తుంది)

రావణ:— ఏడవకు సీతా! ఏడవకు! (వాగా చలించిపోయి) మనం ప్రేమికులమను ఎన్నుకోం—ప్రేమిస్తాం అంతే!

సీత:— (కొంత విరామం తరువాత. మరి ప్రేమ ఫలితమేమి? తనవరనే మరొకరు జీవిస్తారని, భావిస్తారనీ, అనుభూతులు పొందుతారనీ, అతనెందు కనుకోడు? నా గురించి పరితపించ డెందుకని?

రావణ:— అతనికి తెలిసిన మార్గంలోనే నిన్ను ప్రేమించాడు. అతనికి క్షత్రియధర్మమే బలీయమైనది. అతను మరొక విధంగా ఆలోచించలేడు! అతనొక ప్రాణి మాత్రమే! మనస్సు, శరీరం ప్రవర్తన అతను చెప్పినట్లు నడుచుకుంటాయి. అతను మహారాజు. అందువల్ల సాంప్రదాయకంగా పుచ్చలేనివాడిగా ఉండాలని కోరుకుంటాము. అంచేత అతన్ని క్షమించు. ఆతను, అతని స్వభావానికి విరుద్ధంగా నడుచుకోలేడు.

సీత:— అయితే, నీ విషయంలో ఏమని చెప్పుకుంటావు? నీవు కూడా ఆ హిందూధర్మంలోంచి వచ్చినవాడివే! పురుషాధిక్య కనుగుణంగా పెరిగినవాడివే! మరి! నీవెలా గ్రహించగలగావీ యద్భుతమైన మానవతా ప్రేమను?!

రావణ:— ఆ ప్రేమ ప్రతివారిలోను నిబిడీకృతమై ఉంటుంది. కొందరిలో అది నిద్రావస్థలో వుంటుంది! మరి కొందరిలో జాగురూకతమై ఉంటుంది. నాలోని యీ మానవ ప్రేమను నీవు మేల్కొల్పావు. రాముడు కూడా దీన్ని గ్రహిస్తాడనే నమ్మకముంది. కాస్త ఓపికపట్టు. మానవుడుగా వుండటం అంత సులభంకాదు.

(రావణుడు మెల్లిగా చీకట్లోకి వెళ్ళిపోయి అదృశ్యమవుతాడు. సీత అలాగే ఏడుస్తూంటుంది. ఆ దృశ్యమంతా మసకవెలుతురులోనే జరుగుతుంది. రావణుడు వెళ్ళిపోయిన తరువాత క్రమంగా కాంతి పెరుగుతుంది. సీత అదేవిధంగా అదేస్థానంలో కూర్చొని యుంటుంది. రాముడు ప్రవేశిస్తాడు.)

రాముడు:— (బాధపడుతున్నట్లు) క్షమించు సీతా! నన్ను క్షమించు. నాకు తెలుసు. ఈ అగ్నిపరీక్ష యెంత బాధాకరమైందో! దీనివల్ల నేను ఆనందిస్తున్నానని ఒక్కక్షణంపాటు కూడా ఊహించుకోవద్దు—ఇది నా రాజరికానికే ఒక సమస్యగా పరిణమించింది. దానిని ఒక క్షత్రియునిగా ఎదుర్కొనక తప్పదు. నీవు నన్ను నమ్ము. ఎంత వ్యథతో దీని నిర్వహిస్తున్నానో గ్రహించు.

(సీత శూన్యంలోకి చూస్తూ సమాధానమేమీ చెప్పదు)

రాముడు:— (బుజ్జగిస్తూ) సీతా! నాతో మాట్లాడు. క్షమించానని....క్షమించానని ఒక్కమాట చెప్పు!

సీత:— (తనలో తాను గొణుక్కుంటున్నట్లు) మనయిర్వురి మధ్య యేదో ప్రత్యేకత వున్నదనుకున్నా....యిలా జరుగుతుందని కలలో సైతం వూహించలేదు. ఎందుకంటే నేను మిమ్ము మనస్ఫూర్తిగా ప్రేమించాను. మనలో యింత అంతరం ఉందనుకోలేదు. నేను మీ ప్రేమనెప్పుడూ శంకించలేదు.

రాముడు:— (ఉచ్ఛస్వరంతో) నా ప్రేమనెందుకు శంకిస్తావు? నిన్ను ప్రేమించానన్న విషయం నీకు తెలియదా? నా వ్యక్తిగత అనుభూతులకన్నా రాజుగా నా బాధ్యతలు బలీయమైనవని నీవు గమనించలేవా!?

(సీత రాముని వైపు చూస్తుంది)

సీత:— కాని ప్రేమ ఉన్నతమైంది. అది ఇద్దరి మధ్యనే ఉండవలసినంత ఉత్కృష్టమైంది. ప్రేమ—ఏకపక్షంగా స్వీకరించునదికాదు. ఎదుటివారికి యివ్వవలసింది. ప్రేమ—ఒక విశ్వాసానికి చిహ్నం. ప్రేమ—ఒక క్రమశిక్షణ. అది మన ఆత్మలను అభివ్యక్తం చేస్తుంది. అదిమనలోలీనమైపోతుంది.

(సీత, రాముని వైపు సానుభూతిగా చూస్తూ)

ప్రజలను యెందుకు నిందిస్తావు?! వారు నిజంగా నన్ను త్రోసిపుచ్చలేదు. కాని రామా! మీరు త్రోసిపుచ్చారు. యిది

నిజం కాదా? ఒక్కసారి ఆత్మావలోకన చేసుకోండి! (నింది స్తున్నట్లుగా) ఎవరో నన్ను తాకారన్నపూటను కూడా విని భరించలేరు (కసిగా) నేను మృత్తికను. కల్మషిని!....మహా రాజైన రాముడు అపవిత్రుడయ్యాడు. అందువల్ల మన యీ వ్యవస్థ సర్వనాశనంకావాలి! (రాముడు ఆమెను చూడలేక ముఖం ప్రక్కకు త్రిప్పుకుంటాడు)

రాముడు:- సీతా! నీవు పొరబడుతున్నావ.

సీత:- (కోపంతో) నన్ను స్వీకరించకపోవటం బాధాకరం కాకపోగా, అదీ మీ గొప్పతనమేనా? రావణుడు నన్ను అపహరించటం వాస్తవమైనా, మీరు నన్ను నిజంగా ప్రేమిస్తే, గతంకన్నా మిన్నగా ప్రేమించవలసిన అవసరం లేదా?! మీరే నన్ను ప్రేమిస్తే, ఆ ప్రేమ—నాకు జరిగిన అవమానాలను, కలిగిన బాధలను-పుడిచిపెట్టదా?! (బాధతో) అసలు మీ ప్రేమ దేనిపీద చెప్పండీ!!

రాముడు:- (చిరాపుపడుతూ) సీతా! నీకేమాపేశించింది? నీవు నీ ధర్మాన్ని మరిచిపోతున్నావ. ఒకరి జీవితంలో స్త్రీ ప్రేమే ఉత్కృష్టమైనట్లుగా వాదిస్తున్నావ?!

సీత:- అవునవను. రావణుడుసన్ను ప్రేమించాడు. నాలోని ప్రాముఖ్యతను గుర్తింపచేశాడు. నేను చెప్పింది ఎంతో అభిమానంతో విన్నాడు. నా మాటలకు విలువ యిచ్చాడు. స్పందించాడు. నాలో నేను ఎదిగాను. ప్రేమంటే త్యాగం. ఒకరికి యిచ్చేది స్వతంత్రమైంది. ప్రేమంటే కేవలం శరీరాన్ని కాదు, వ్యక్తిని గౌరవించటం. ఇది నీపు అర్థం చేసుకోగలవా?! (కాస్త మృదుస్వరంతో) మనమెంతో హాయిగా ఉండేవాళ్ళము. మీరు మరిచి పోయారా? నేను మిమ్మల్ని ప్రేమించానన్న విషయం కూడా మరిచిపోయారా?! నేనతన్ని ప్రేమించనప్పుడు, అతను నన్ను స్పృశించుటకు అంగీకరిస్తానని ఎలా ఊహించుకున్నారు? ఒకవేళ బలాత్కారం జరిగినా మీరు నన్ను క్షమించాల్సి వుంటుంది. క్షమాశక్తి లేకపోతే మీరు ప్రేమకు అనర్హులు. ఒకరి పొరపాట్లను ఒకరు అర్థం చేసుకోవటమే ప్రేమికుల లక్షణం. భౌతికంగా క్షమించి, కాసేపకంగా ఏకమై పరిపూర్ణత్వాన్ని సాధించాలి. ఇది ప్రేమ లక్షణం. మీరు నన్ను ప్రేమించారనుకున్నాను. మన ప్రేమతో స్వర్గద్వారాలను సైతం బ్రద్దలు కొట్టాలనుకున్నాను. ఆశ నిరాశయింది. కాని, అసాధ్యమేమీ కాదు. మనం హద్దులు లేనంతగా ఏకమైపోయి, ప్రతిష్ఠితులమయామనుకున్నాను. మనకు ఎవరి పట్లా ఈర్ష్య లేదు. ఎందుకంటే, ఎవరికీ సాధ్యం కానిది మనం సాధించామనుకున్నాను. పరస్పర ప్రేమ ఉందనుకున్నాను! పొరపడ్డాను. ప్రేమ ఏకపక్షమైంది.

రాముడు:- (స్నేహభావంతో) ఓ ప్రియమైన సీతా! నిన్ను ప్రేమించాను. మనం కలసి ఉందాం. అయోధ్య నీ కొరకు ఎదురు చూస్తోంది, నీవు మహారాణివి!.... నీపు వారి దేవతవు. ఆ విషయం నీకు తెలియదా?!

సీత:- (కఠినంగా) అపను నిజమే! అయితే దేవతలం-కాకపోతే దానిపలం.... భోగవస్తువులమో లేక యిల్లాళ్ళమో శృంగారానికి చిహ్నాలం. అంతకు మించి మేమేమీ కాము. మమ్మల్ని మానవతా దృష్టితో ఎందుకు చూడరు. మీ వలెనే మేము కూడా స్పందిస్తామని, అనుభూతులు పొందుతామని ఎందుకు గ్రహించరు?

రాముడు:- (చిరాపుతో) నాపు చేతనైనంతగా నిన్ను ప్రేమించాను. కాని ఇక్ష్వాకుల రాజుగా, సూర్య వంశస్థునిగా మాకు ఉన్నతమైన బాధ్యతలున్నాయి. దేశానికీ బాధ్యత వహించవలసి ఉంటుంది, నా ప్రజలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. రామరాజ్యంలో సుఖ, శాంతులు న్యాయం, ధర్మం కలిగిస్తానని వారికి వాగ్దానం చేశాను. వారిని పభ్యపరచలేను. నా రాజరికం దైవదత్తమైన హక్కు. అది నాకు గర్వకారణం కూడా! నా ఈ బాధ్యతలను నిర్వర్తించటంలో పట్టపురాణిగా నాతో సహకరించటమే నీ కర్తవ్యం. ఇదిమన లక్ష్యం. కాని నీపు ఆటంకాలు కల్పిస్తున్నావు.

సీత!- మీరు మీ లక్ష్యాలను సాధించుటకు నా సుఖాలను పణంగా పెట్టుమని కోరుతున్నారా?!

రాముడు : (కోపంతో) ఎలాంటి ఆనందం గురించి నీవు మాట్లాడుతున్నావు? నా సహధర్మచారిణివిగా నీ ఆనందం

మరొక విధంగా ఉండదు. నా ఆనందమే నీ ఆనందంగా ఉండాలి.

సీత :– మానిస వస్త్రాన్ని విడిచేసినట్లుగా నన్ను విడిచి పెట్టటమే మీ ఆనందమా ? నన్నొక కులటగా భావించి నన్ను తగలబెట్టడమే మీ ఆనందమా ? ఇదేనా మీరు కోరుకునే ఆనందం ?!

రాముడు :– (అనునయంతో) ఏం మాట్లాడుతున్నావు సీతా?! ఎందుకిలా మాట్లాడగలుగుతున్నావు. మహారాణీ! నా మణిమయ కిరీటంలోని అమూల్యరత్నానివి. నా కొరకు నీ అమాయకత్వాన్ని, నీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోనక్కర లేదు. ప్రజలను సంతృప్తి పరుచుటకే యిది జరగాలి. వారిలో సమ్మకం కలగాలి! రాజులు కేవలం నిమిత్త మాత్రులు కారాదు. ఆ ధర్మ సూక్ష్మం నీకు తెలియందికాదు. రాజుగా వ్యవహరించవలసిన రీతి ముఖ్యం. ఈ భరత వంశానికి రాజయ్యే సదవకాశం లభించటం అదృష్టమని గ్రహించటం లేదా?! (ఆమెను తన చెంతల్లోకి తీసుకుంటూ) ఈ ప్రపంచమంతా సీతారాముల పట్ల హర్షం ప్రకటిస్తుంది. తరతరాలుగా మనల్ని భవిష్యద్వాణీగా ఆదర్శదంపతులంగా పరిగణిస్తారు. నా వైభవంతో పూర్వపు రాజుల కీర్తికి గ్రహణం పడుతుంది! సీతా! విశ్రాంతి తీసుకో! కిరాతకుల చేతుల్లో నరకయాతనపడ్డావు. రేపు ఉదయంలోగా అన్ని సుస్పష్టమవుతాయి.

సీత:– (రాముణ్ణి పూర్తిగా ఆక్రమించుకుంటూ) నన్ని లాగే ఉండనీయి రామా! నీవు నన్ను ప్రేమిస్తున్నావని చెప్పు. ఈ పీడకల నీవు కోరుకున్నట్టిది కాదని ఒక్కమాట చెప్పు! (సీత నిస్సహాయంతో అతనిని విడువకుండా పట్టుకుంటుంది, దుఃఖంవల్ల వణుకుతుంది)

రాముడు:– ఇక విశ్రాంతి తీసుకో! ఏడవకు....అన్నీ పరిష్కారమవుతాయి. నీవే చూడు. అన్నీ సక్రమంగాజరుగుతాయి. (సీతను కూర్చుండబెట్టి, వెళ్ళిపోవేందుకు వెనక్కి తిరుగుతాడు).

సీత;– (గొంతెత్తి ఏడుస్తూ) ఆర్యపుత్రా!

రాముడు:– (నిగ్రహంతో) ఏమిటి?!

సీత:– (పూర్తిగా నిస్సహాయముగా) ఏమీలేదు!

రాముడు:– (మృదువుగా) ఇక సెలవు

(వెళ్ళిపోతాడు)

(సీత ఒక్కతే నిస్సహాయస్థితిలో వలలో చిక్కిన జంతువువలె వుంటుంది)

సీత:– అయ్యో దేవుడా! నన్ను రక్షించు! నాకు సహాయం చేయి! అమ్మా! నన్ను ఓదార్చు! నాకు శక్తినివ్వు! నాకు భయమేస్తోంది! అమ్మా! నేనేం పాపం చేశానని ఈ గతి పట్టింది? నేను రాముణ్ణి ప్రేమించటంవల్ల, ఈ ప్రపంచంలోని స్త్రీలందరికన్నా అదృష్టవంతురాలననుకున్నాను. పున స్సమాగమానికై ఎన్నో రోజులుగా కలలుగన్నాను. వీరి చేతుల్లో చావటానికే ఈ రోజు వరకు బ్రతికివున్నానా? (గద్గదస్వరంతో) ఓ రామా! నేనెన్ని మధురస్వప్నాలు కన్నానో! ఇవ్వాళ్ళ మనకేమైంది? నీవు నన్ను ప్రేమించావన్నావు. నా యీ చేతులు మన పిల్లల్ని ఎత్తుకునేందుకు తహతహలాడుతున్నాయి. రామా! నీవు ఎందుకు త్రోసిపుచ్చుతున్నావు? కారణం ఏమిటి? నేను నిన్ను ప్రేమించాను. ఆ విషయం నీకు తెలుసు. రావణుడు మృతి చెందాడు. ఒకవేళ అతనే బ్రతికి ఉంటే, నేను మిమ్మల్ని ప్రేస్తున్నా నన్న మాట నమ్మేవారు కాదా!? మీకుకావలసింది అధికారం. పరిపాలించే అధికారం. నేను మీకు ఏమీ కాను. కేవలం ఆభరణాన్ని మాత్రమే! అవసరం తీరిన బహుమతి వస్తువును-కాంతి విహీనమైందని పారవేయటమేనా?! కేవలం దీని కొరకే ఇంతవరకు జీవించి ఉన్నానా! నన్ను వాడుకున్నారు. తరువాత మోసం చేశారు. మీచేత వంచితురాలనయ్యాను. మీరు నన్ను హత్య చేశారు...మీరే...మరెవరూ కాదు.,. మీరే! మీరు నన్ను ప్రేమించలేదు, ప్రేమిస్తే ఈ ప్రపంచమంతా మీ వశమయ్యేది కాదు. మీరు జీవితాన్నే ప్రేమించారు. మీరు నన్ను ప్రేమించలేదు! ఎలా ప్రేమిస్తారు?! పెంటకుప్పపై సులభంగా విసిరేశారు. (తనకుతాను ధైర్యం తెచ్చుకుంటూ) కాను! నేను మహారాణిని! జనక చక్రవర్తి

సుతను: మీరు నిన్నేమీ చేయలేరు: (జాలితో) ఏమీ చేయ లేరు: మీకంత ధైర్యం లేదు: (ఎలుగెత్తి ఏడుస్తూ) అయ్యో: దేవుడా: నాకు సహాయం చేయి. ఏం చేయాలన్నా భయమేస్తోంది: దయచేసి సహాయం చేయవూ....: (పసిపిల్ల వలె యేడుస్తూ) నేనితనికేమీ కాను: ఏమీ కాను: నా మనస్సు, నా ప్రేమ అతనికీ వృధా: అతనికీ కావలసింది కేవలం నా జీవితం మాత్రమే: అతను జీవించటానికి నేను మరణించటమే అతనికి కావల్సింది: అతనొక గొప్ప మహా రాజు: ఎంత హాస్యాస్పదం?: అతను నా ప్రభువు: ఏమి న్యాయం?: నాబాధలు, నానిరీక్షణలు, నాత్యాగం మృత్యువుతో అంతం కావల్సిందేనా?: ఇంకేమీ లేదూ?:... ఒక్కమాట కూడా లేదు. కనీసం మామేకాంతంలో వున్నప్పుడైనా?: ఒక్క కౌగిలింత, ఒక్క ప్రేమమయ దృష్టిలేదు: నీత అంటే నీకెంత అయిష్టత యేర్పడిందీ?: నేను నీ నుంచి అపహరించబడ్డాను: ఆ విషయం నీకు తెలుసు. నన్ను బలాత్కారంగా ఎత్తుకపోవటం కూడా నా నేరమేనా? రావణుడు నన్ను ప్రేమించటం నా తప్పా: ప్రజలనెందుకు నిందిస్తావు?: అప్పుడేమో వారి మాటలు వినలేదు. ఇప్పుడేమో వారే నీకాప్తులెలా అయ్యారు? నేను నీకు ఆప్తురాలనుకానా?: కేవలం ప్రేమవల నే ప్రజలాప్తులౌతారు—అయితే నీవు నన్ను ప్రేమించలేదన్న మాట: నీవు నాతో సుఖించావు: నన్ను మోసగించావు: యిప్పుడూ నీ స్వార్థానికే నన్ను బలి చేస్తున్నావు: ఎంత క్రూరుడివి: (తీవ్రస్వరంతో) పైగా నీవు నీవే రాజుగా ప్రకటించుకుంటున్నావు: (దుఃఖిస్తూ) ఓ రామా: కొన్ని క్షణాల క్రితమే వాగ్దానాలు చేశావు: సూర్యోదయం కొరకు నిరీక్షిస్తూ ఈ రాత్రంతా మేల్కొని వుంటాను. నీ హస్తాలతో దగ్గరకు తీసుకొని, ముద్దు పెట్టుకొని ఆదరిస్తావనుకున్నాను, ఎప్పుడూ గెంటెయ్యవని భావించాను. కానీ,:..నా యీ కన్నీరు ఆనందదాష్పాలవుతాయని భావించాను. కాని, శాశ్వతంగా అన్నీ పోగొట్టుకున్నాను. మీరు నా జీవితంలోని ఆనందాన్ని అపహరించారు. తొలిసారిగా చూసిన క్షణంలోనే మీరు నన్ను మరిచిపోతే మొత

బాగుండేది:? లేదు: లేదు: ఇది వాస్తవం కాకూడదు: ఇదొక పీడకలగా పరిణమించాలి: నేను నవయవ్వనిని: ఆశలు చావ లేదు, నేను చావకూడదు. మీరెక్కడికి పోయినా, మిమ్మల్ని అనుసరించాను: నన్ను నేను మీకప్పగించుకున్నాను. ఒక మానవునికి, మరొక మానవుడు యివ్వవలసినంత గొప్ప బహుమానం యింతకన్నా ఏమున్నది: ప్రేమ ప్రేమను జనింపజేస్తుందనుకున్నాను...కేవలం ప్రేమను ప్రేమకొరకే యిచ్చి పుచ్చుకున్నారనుకున్నాను:... కాని నేను పొర బడ్డాను:...పొరపడ్డాను:... (ఒక పసిపాపతో మాట్లాడుతున్నట్లు) వచ్చేయ్ రామా: వచ్చేయ్: ఈ రాజరికాన్ని వదులుకొని వచ్చేయ్: ఈ వ్యర్థమైన దాన్ని వదులుకొని వచ్చేయ్: మళ్ళీ అడవులకు పోదాం:::...నీకు మళ్ళీ ప్రేమను నేర్పిస్తాను. ప్రేమలోని అద్భుతాలను చవిచూపిస్తాను. (ఏడుస్తూ) నీవింత త్వరగా ఏలా మరిచిపోగలిగావు: మన మింత త్వరగా క్రొత్తవారిమెలా అయ్యాం? మనమంత గాఢంగా ప్రేమించుకున్న వాళ్ళమేనా?: (నిస్పృహతో) లేదు, లేదు. ఈ ప్రపంచంలో యింకా ఎన్నో అద్భుతాలున్నాయి:: (ఊహలలో) ఉషఃకాల మలయ సమీరం, అశోకపుష్పాల సుగంధ పరిమళాలు, మీ మృదుస్పర్శకై నా ఆరాటం: యింత త్వరగా అంతం కావలసిందేనా?: (నిస్పృహతో) లేదు, లేదు, నేను మిమ్మల్ని ప్రేమించాను. కాని, మీరు ప్రేమించలేదు:—ఎప్పుడూ ప్రేమించలేదు: కాని మీరు చెసించొక్కటే: ఈ బలిదానానికై సర్వం సిద్ధం చేశారు:— అయ్యో: ఎంత క్రూరత్వం: మీరెంత క్రూరులు: ఎంత భయంకరం:—అయ్యో: ఓ దేవుడా: నాకు సహాయం చేయి, నన్ను రక్షించు. (బిగ్గరగా ఏడుస్తూ) అమ్మా: ఓ అమ్మా: నన్ను పట్టుకో: నీ ఒళ్ళోకి తీసుకో: నాకు శక్తిని ప్రసాదించు. నేను భయకంపితురాలనయ్యాను: అమ్మా: దయచేసి నాకు సహాయపడు....:

(తెర వాలుతుంది)

— అయిదవ దృశ్యం —

(రజకుని గుడారం-ప్రక్కనే కొన్ని మురికిబట్టలు మూటలుగా కట్టివుంటాయి. కొన్ని తివాచీలుంటాయి. తెరతీస్తూనే గుడారం ముందు రజకుని భార్య విచారంతో కూర్చొని యుంటుంది. శ్రీలంక దుస్తులు (Sarong And Blouse) ధరించియుంటుంది. ఆమె గర్భవతి కూడ! రజకుడు ప్రవేశిస్తాడు. ఆమెను చూచిఆగిపోతాడు. ఆమె లేచినిలబడుతుంది. తత్తరపాటుతోను, నిరాశతోను, అతనిని చూచి, చూపులు మరల్చి, శూన్యంలోకి చూస్తుంటుంది. వారు మాట్లాడుకోరు! — కొంత సేపు, — తుదకు ఆమె ధైర్యం తెచ్చుకొని)

భార్య:- (ఆత్రుతతో) యిది నిజమేనా?! శ్రీలంకను శాశ్వతంగా వదిలిపెడుతున్నావట?! ....నిజమేనా?!....

(రజకుడు దేదో మాట్లాడబోయి, మాటలు దిగమ్రింగుతాడు.)

భార్య:- (బాధపడుతూ) దయచేసి లంకను విడిచిపెట్టకు. నేను వేడుకుంటున్నాను....నేనే వెళ్ళిపోతాను, నీవు వెళ్ళిపోవక్కరలేదు! ఇది నీ జన్మభూమి ఇక్కడ నీ స్నేహితులున్నారు-చేతినిండా పనిపుంది-నేనే వెళ్ళిపోతాను, నేనెప్పటికైనా నా గ్రామానికి వెళ్ళిపోవలసిన దానినే-కాని, నీవు మాత్రం శ్రీలంకను వదిలిపెట్టిపోకు!

రజకుడు:- (ఆమెవైపు చూడకుండానే పొడి, పొడిగా) లేదు. నేను వదిలిపోవటంలేదు.

భార్య:- (బాధతో) నా ....పు, ఎటూ తోచటంలేదు. క్షమించమనెలా కోరాలి? అది చాలా భయంకరమైంది! .... నా కళ్ళముందే అతను చావటం చూశాను. వాళ్ళు నా కొరకు పిచ్చికుక్కల్లాగా పోట్లాడుకున్నారు. నా యిష్టానికి వ్యతిరేకంగా బలాత్కారం జరిగింది. — అరడెంతో బలిష్ఠుడు, పైగా త్రాగినమైకంలో ఉన్నాడు. దయచేసి నన్ను నమ్ము! ఇందులో నా తప్పులేదు! ఎతనినుంచి తప్పించుకోలేక పోయాను—వారందరూ నా చుట్టూ చేరి నివ్వటం మొదలెట్టారు. (బాధతో, కోపంతో) వాళ్ళు పశువులు! కేవలం పశువులు! - వారు ఒకరితోఒకరు పోట్లాడుకున్నారు. అతడు హతుడయ్యాడు! దేవుడా! అది ఎంతో అసహ్యంగా వుంది! .... ఏదో విధంగా తప్పించుకొని పరుగెత్తాను .... నాకేమి తెలియలేదు....కొంతమంది వైద్యులు చేరదీసి, యిన్ని ప్రశ్నలుగా నాపై నేరచేశారు....ఆత్మహత్య చేసుకోవాలను కొన్నాను -కాని వారు అడ్డుతగిలారు,— ఎన్నోసార్లు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. నాలో మరొక జీవి ప్రాణం పోసుకుంటుందని తెలియటంవల్ల, అది సాధ్యంకాలేదు-! లేకపోతేనా, ప్రతికీయుండేదాన్నికాదు-ఇది నిజం. నేను నదిరో దూకవలసింది! నిన్నపహసించాను—! దయచేసి నన్ను క్షమించు! (బిగ్గరగా ఏడుస్తూంటుంది. రజకుడు మొదట తటపటాయించి తరువాత దగ్గరకు వస్తాడు. భుజం మీద చేయి వేస్తాడు. ఆమె అతని చేయి తీసుకొని ముఖానికి అడ్డంగా పెట్టుకుంటుంది. కాస్సేపయిన తరువాత కన్నీరు తుడుచుకొని)

భార్య:- తినటానికేమైనా తెస్తాను. (అంటూ లోపలికి పోతుంది.)

(రజకుడు మాటలు రాక నిలబడుతాడు. భార్య పళ్ళెంలో భోజనం, చెంబులో నీళ్ళతో వచ్చి, చాపముందు పెడుతుంది. రజకుడు చేతులు కడుక్కొని వచ్చి, అన్నం ముందు కూర్చుంటాడు. భార్య ప్రక్కనే కూర్చుని మెల్లిగా విసురుతుంది. అతడు భోజనం చేయటం ప్రారంభిస్తాడు. కాస్సేపు నిశ్శబ్దం.)

భార్య:- (తడబడుతూ) నీవు కోరుతున్నట్లయితే వైద్యుని దగ్గరకుపోయి గర్భం తీయించుకుంటాను. (కాసేపు విరామం) నిజంగా, దానివల్ల ప్రమాదంలేదు.

రజకుడు:- (హఠాత్తుగా) వద్దు (మెల్లగా) వద్దు. గర్భం తీయించుకునే అవసరంలేదు.

భార్య:– (తీవ్రంగా చలించిపోయి, అతనివైపు కృతజ్ఞతా భావంతోను, ప్రేమతోనూ చూస్తుంది. అతనికి విసురుతూనే ఉంటుంది. చాలాసేపు విరామం.)

భార్య:– (పసివాని అమాయకత్వంతో) నాకీవిషయం తెలుస్తూనే, నేనూహించాను. గర్భస్థశిశువు మనదేనని—మని ద్దరిదని!

(రజకుడు భోజనంచేస్తూనే, ఇక లపు అన్నట్లు చెయ్యి ఊపుతాడు. తనలోని ఆవేశాన్ని అదుపులో వుంచుకునే ప్రయత్నం చేస్తుంటాడు—భార్య కొన్నిక్షణాలసేపు అతన్ని భయంతో చూస్తుంది. ఆ తరువాత భయపడనవసరంలేనట్లు చూస్తుంది. రజకుడు భోజనం చేస్తూనేవుంటాడు. మరికాసేపు విరామం తరువాత)

భార్య:– అంతఃపురం నుంచి ఎవరో మనిషి వచ్చాడు. రేపు జరుగనున్న సభకు హాజరగుటకు కావలసిన చలవ దుస్తులు కావాలట!

రజకుడు:– అయ్యో దేవుడా! ఉతకడమే మరిచిపోయాను (లేవబోతూ)

భార్య:– (నివారిస్తూ) విచారపడకు! ఆ బట్టలన్నీ ఉతికేశాను, మీకు చూపుతా నుండండి. (లోపలికి పోయి, ఒక వస్త్రాన్ని తీసుకొచ్చి చూపుతుంది.)

భార్య:– ఇది చాలా, తెల్లబడిందా?

రజకుడు:– (మొదటిసారిగా చిరునవ్వుతో) చాలాబాగుంది. యింత తెల్లగా నేను కూడా ఉతకలేను!

భార్య:– (సంతోషంతో) బట్టలు మూటకట్టటంలో సహాయపడుతాను.

రజకుడు:– (లేస్తూ) వద్దు! వద్దు! నీ విదివరకే బాగా పని చేసావు. నీకు విశ్రాంతి అవసరం. ఈ క్షణం నుంచి, నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటుండు. (శిబిరంలోకి పోతాడు) (భార్య నాజూగ్గా ఒక వస్త్రాన్ని పట్టుకొని నవ్వుతుంది)

(తెర వాలుతుంది)

(ప్రథమాంకం సమాప్తం)

విరామసమయం

- ద్వితీయాంకం -

(అది మహాసభ. దూరంగా మండుతున్న కాష్ఠం కనిపిస్తుంటుంది. రాముడు సమస్త రాజ చిహ్నాల నలంకరించుకొని యుంటాడు. సైనికులు, సభ్యులు, పురోహితులు – కూర్చొని యుంటారు – బాకా ప్రమోగుతుంటుంది.)

జనఘోష:– జయము! జయము! సీతాదేవికి! జయము! జయము! లుంటారు. సభలోకి ప్రవేశించగానే అందరినీ ఒక్కమారు జయము! శ్రీరామచంద్రుని పట్టపురాణీకి జయము! జయము! కలియజూస్తుంది. ఆమెలో మహారాణీత్వం ఉట్టిపడుతుంది)

చక్రవర్తి జనకసుతకు జయము! జయము! అయోధ్య మహా రాణికి జయము! జయము!

(అభిమానుల మధ్యనుంచి సీత నడుచుకుంటూ వస్తుంది. ఆమె, రాగవర్ణపు దుస్తులు ధరించి, భువనేకమోహనంగా–నవవధువువలె అలంకరించుకుంటుంది. వెంట సైనిక

సభికులు:– మహారాణికి జయము! జయము!

సీత:– (రామునుద్దేశించి) నన్నెందుకు పిలిపించారు ప్రభూ!

(రాముడు సమాధానం చెప్పడు)

వసిష్ఠుడు:– (గంభీరంగా) ఓ మహారాణీ! ఈ మహాసభ చేసిన ధర్మనిర్ణయం ప్రకారం, ఈ రోజు, సూర్యుడు తులా లగ్నంలో, ప్రవేశించిన శుభఘడియలలో మిమ్ము పునీతులనుచేసే కార్యక్రమం నిర్వహించవలసివుంది.

సీత:– (స్పష్టంగా రామునుద్దేశించి) ఎందుకు ప్రభూ?!

(అందరూ ఆశ్చర్యంతో గుసగుసలాడుతుంటారు రాముడు యిబ్బందిగా చూస్తుంటాడు)

వసిష్ఠుడు:– మీకు తెలుసు మహారాజా! దుర్మార్గుల రాజ్యంలో కొంతకాలం మీరు బంధితులైవున్నారు. ఆ దేశపు రాజు నలుదిక్కులా శాసితమైన ధర్మశాసనాలను, నైతిక విలువలను ఉల్లంఘించాడు! మీ పాతివ్రత్యాన్ని నిరూపించుటకు ఈ పునీతయజ్ఞం నిర్వహించటం ధర్మశాస్త్ర సమ్మతం! అంతేకాదు, మీరు అయోధ్యకు మహారాణి అయినందున మరీ అవసరం.

సీత:– (స్థిరంగా) మీరు పొరపడుతున్నారు. నేను నిష్కల్మషురాలను.

(నమ్మలేం అన్నట్లుగా గుసగుసలు)

రాముడు:– (మాటలు కూడదీసుకుంటూ) మమ్మల్ని మీరు తప్పుపట్టవచ్చు మహారాణీ! కాని, మా రాచరికం పట్ల పూర్తి విశ్వాసం ఉంది. మేమలాంటి పొరపాట్లు చేయమని!

సీత:– (మెల్లిగా) శాస్త్రాలలో ఎలాంటి శాసనాలున్నట్లు మాకు తెలియదే!?

వసిష్ఠుడు:– (మృదువుగా) ఓ మహారాణీ! మనం శాస్త్రాలను సంశయించకూడదు!

సీత:– (వసిష్ఠునివైపు తిరిగి) ఎందుకు కూడదు?! నేను స్త్రీని కావున ప్రశ్నించే హక్కు లేదా? స్త్రీ ద్వితీయశ్రేణికి చెందిన పౌరురాలా? నా లత్మసంరక్షణకు నాకు నేనే వాదించుకునే హక్కులేదా?! (రామునివైపు తిరిగి) ఓ ప్రభూ! మానవవిలువలను అసహ్యించుకుంటున్నారు, వాటి అర్థాలు మారేవిధంగా మీరు వ్యవహరిస్తున్నారు!

వసిష్ఠుడు:– ఓ మహారాణీ! నీ భర్త, నీ యజమాని కోరి నటు నచుకోవటమే నీ ధర్మం, నీ బాధ్యత. ఆతని ధర్మాన్ని పాటించటమే నీ కర్తవ్యం!

సీత:– (రామునుద్దేశించి) నా యజమాని ధర్మనిర్వహణకై నేను కేవలం ఉపకరణాన్ని మాత్రమేనా?! నాకు స్వంతధర్మమంటూ లేదా?

వసిష్ఠుడు:– భర్తయే సతికిదైవం, యజమాని. ఇది వేద నిర్దిష్టం.... ఓ మహారాణీ!

సీత:– భర్తే దేవుడవ్వతే భార్య దేవతవుతుంది. ఇప్పుడు మీ ఉద్దేశ్యమే తారుమారయింది. వసిష్ఠా! యిలాంటి వాదనలింక కట్టిపెట్టు!

వసిష్ఠుడు:– (కూడదీసుకొని) ఓ బిడ్డా! నిన్ను నీవు విస్మరించుకుంటున్నావు! — మేము ధర్మవిరుద్ధంగా మాట్లాడము. నీ సద్గుణాలపట్ల ప్రజలు నీపై పూర్తి విశ్వాసముంచారు. నీ వంశానికి మచ్చ తెచ్చుకోకు.

సీత:– మీ మహారాజు నన్ను మోసగించటం సమంజసమేనా?!

వసిష్ఠుడు:– రామునికీ రాజరికం దైవసంకల్పంవల్ల వచ్చింది. రాముడు స్థాపించిన రామరాజ్యం చరిత్ర పుటలలో అందరి ప్రశంసలు చూరగొంటుంది. శ్రీరామచంద్రుడు గొప్ప అద్వితీయుడైన చక్రవర్తి. ఓ మహారాణీ! నీ గుణగణాలను తరతరాలుగా ప్రజలు కీర్తిస్తారు. చరిత్రతో మహాపతివ్రతగా నిలుస్తావు.

సీత:– కానీ, వారు నేను పడిన బాధగురించి, నాకు జరిగిన అవమానాల గురించీ చెప్పుకుంటారా?! (విచారంతో) చెప్పుకోరు. (కొంచెం కంఠస్వరమెత్తి) ఎందుకంటే మీ ధర్మశాస్త్రాలు, వాల్మీకి రామాయణం మీరు చెప్పినట్లుగానే తిరిగిరాస్తారు. మిగతా విషయాలన్నీ తొలగిస్తారు.

(సభలో గుసగుసలు, రాముడు కుపితుడౌతాడు. వసిష్ఠుడు వెంటనే తేరుకొని, గుసగుసలను మాన్పే ప్రయత్నం చేస్తుంటాడు.)

వసిష్ఠుడు:– ఓ మహారాణీ! శ్రీరామచంద్రుని పట్టపుదేవి అన్ని సంశయాలకు అతీతురాలు, అందువల్ల....

సీత:– చెప్పండీ తప్పును దాచటంవల్ల మీ మహారాజుకు కీర్తి యినుమడిస్తుందా?

వసిష్ఠుడు:– ఓ మహారాణీ!

(సీతాదేవి వసిష్ఠుని పెదచెవినిపెట్టి రామునివైపు తిరిగి)

సీత:– (నిరాశా, నిస్పృహలతో కూడిన కంఠంతో) ఓ ప్రభూ! నా మాటలను విశ్వసించక, మన్నించక, నేను పతితురాలనని భావిస్తే మీరీ భయంకర యుద్ధాన్ని ఎందుకు చేసినట్లు? నేనెక్కడున్నానో, అక్కడే నన్ను పడిలేస్తే సరిపోయేదికదా?

రాముడు:– (ఆమెవైపు చూచి, తీవ్రకోపంతో) ఎందుకంటే నేను క్షత్రియ పీఠాన్ని గాబట్టి, సదాచారభ్రష్టుడైన ఒక రాక్షసుడు నా భార్యను అపహరించటాన్ని సహించలేక, వాడిని శిక్షించటానికీ యుద్ధం చేసానన్నవిషయం మరిచిపోకు, నా సహధర్మచారిణిగా నీవు నీ బాధ్యతలను విస్మరిస్తున్నావు. నీవీ పరీక్షకు నిలవకపోతే నిన్ను నా భార్యగా స్వీకరించజాలను.

సీత:– (చల్లగా) ఈఅగ్నిపరీక్షలో నేను నెగ్గకపోతే, ఆ అపజయం నాదికాదు మీది. ఓ ప్రభూ! మన వివాహంలో, సప్తపదులలో చేసుకున్న వాగ్దానాలేమైనాయి? (రాముడు సమాధానం చెప్పడు) (వ్యంగ్యంగా) నా కన్నుల్లోని చిరు వవ్వువలే ఆ వాగ్దానాలు కూడా అదృశ్యమయ్యాయా? (రాముడు ఇంకా మౌనంగానే ఉంటాడు) వాగ్దానాలంటే నన్ను బహిరంగంగా అవమానించటమేనా? (రాముడు దూరంగా చూస్తుంటాడు) జీవితాంతం సహచరులంగా వుంటామని వాగ్దానాలు చేసుకున్నాం.

వసిష్ఠుడు:– కాని, నీవు నీ ప్రభుపుకు భాగస్వామివి. రామని నీడవు మాత్రమే! మహారాణీ!

సీత:– (రామునివైపు తిరిగి) నీవే నన్ను ప్రేమిస్తే, వాలాగే స్పందించేవాడివి. నా పరిస్థితుల్లోనే వుండేవాడివి. మీ అపసరానికి అక్కరకు వచ్చే, ఉపకరణాన్నికాదు!

వసిష్ఠుడు:– మహారాణీ! మీరు చేసుకున్న వాగ్దానాల నొక్కసారి జ్ఞాపకం తెచ్చుకోండి.

సీత:– (ఎదురొక్కంటూ) ఓ మహర్షీ! నన్ను బలి పశువును చేయాలని చూస్తున్నారా?

రాముడు:– (అసహనంతో) పరిస్థితులు మితిమీరుతున్నాయి. అగ్నిపరీక్ష జరగాల్సిందే! పురోహితులను పిలిపించండి!

లక్ష్మణుడు:– (రామునివైపు త్వరగా వచ్చి) ఓ మహారాజా! నన్ను క్షమించండి. పునరాలోచన చేయండి. మీ దౌన్నత్యాన్ని, మీ కోపాన్ని, వృధా చేయకండి., మహారాణిపట్ల కఠినవైఖరి వహించకండి! అంతగా అయితే తిరిగి అడవికి పంపించండి! లేదా యెవరి అండనైనా బ్రతకనీయండి! లేదా ఆమె కిష్టమైన బంధువులవద్ద వుండనీయండి. కానీ భయంకర నిర్ణయం తీసుకోకండి!

రాముడు:– (అసహనంతో, కోపంతో) మహారాణిపై వున్న అనుమానం లమె చుట్టూ కాపుమబ్బు లలుముకున్నట్టున్నది. అడవికి పంపించినంత మాత్రాన, అవి తొలగిపోవు! రామరాజ్యలక్ష్యమే శాశ్వతంగా దెబ్బతింటుంది.

సీత:– (ప్రశాంతంగా) లక్ష్మణా! నేను మృత్యువుకు వెరవడం లేదు. కాని రామరాజ్యం పేరుతో, ధర్మం పేరుతో జరుగుతున్న మోసానికి పరితపిస్తున్నాను. ఈ పురుషాధిక్యత వల్ల స్త్రీలు దయనీయస్థితికి పచ్చి నిస్సహాయులై ప్రాణత్యాగాలు చేసే పరిస్థితులొస్తున్నందుకు భయపడుతున్నాను.

వసిష్ఠుడు:– ఓ మహారాణీ! కాస్త పునరాలోచన చేయండి!

రాముడు:– (కోపంతో) సీతా! నిన్ను నీవే మరచిపోతున్నావు!

(సీత ప్రజలవైపు తిరిగి)

సీత:– మీరు పూజించే యీ మహారాజు పరమక్రూరుడు. హృదయం లేనివాడు, ప్రజాకంటకుడు!.... అతని వైభవం

కొరకు మీ మహారాణిని బలి చేస్తున్నాడు. నా జీవితాన్ని ఫణంగా పెట్టి, తన కీర్తిని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు.

(ప్రజల నుంచి, సమ్మతిక్యం కానట్లు గుసగుసలు. 'రాజద్రోహం' అన్నకేకలు)

లక్ష్మణుడు:- (ఆతృతతో రామునివైపు తిరిగి) యిది సీతను మోసగించటమే; మీకు మీరుగా ప్రవర్తించటం లేదు. మీకు వాస్తవం తెలిసి కూడా యిలా ప్రవర్తించటం వల్ల, మిమ్ము నేరస్తులుగా పిలుస్తారు.

సీత:- లక్ష్మణా; అందులో విశేషమేమీ లేదు. న్యాయం పేరుతో అన్యాయం జరగడం సర్వసాధారణమే; ఒక్కొక్కసారి అమాయకత్వం కూడా కీర్తి పతాకాలను ఎగుర వేయిస్తుంది. దిగజారిపోవటం కూడా ఒక్కొక్కసారు దొన్న త్యంగా భాసిస్తుంది.

లక్ష్మణుడు- (వెటనే) సీతా: నావెంట రా, మిమ్ము మిథిలకు తీసుకెళుతాను. మీకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని మీ మీ తలిదండ్రులిక యెంత మాత్రం సాగనివ్వరు.

సీత:- దానిపల్ల ఫలితమేమిటి లక్ష్మణా?; యిలాంటి దైవఘటనను స్త్రీ తప్పించుకోలేని అశక్తురాలు. తన భర్తకు ఆనందం కలిగించటంలోనే స్త్రీ సాధించవలసిన ఘనకార్యా లిమిడి యున్నట్లున్నది. వివిధ ప్రయోజనాలను సాధించుటకు స్త్రీ కేవలం ఉపకరణ మాత్రమే కాని సహచరిగా పనికి రాదు. పురుషునికేదైనా దుష్పు వాటిల్లితే దానికి స్త్రీయే కారణం. భర్త చనిపోతే (పాపం చేయించుగాక) గృహంలో సంభవించే యీతి బాధలకు కూడా స్త్రీయే కారణం....దానికావిడ సతీసహగమనం ద్వారా నష్టాన్ని భరించవలసి యుంటుంది. ఆమె యెంత మంచిపని చేసినా, దానికి విలువ గాని, గౌరవం గాని యివ్వకపోగా, ఏదో చేసిందిలే యని ఉపేక్షిస్తారు. అదే పురుషుడైతేనా, ఏ చిన్న ఘనకార్యం చేసినా కీర్తించబడతారు. అంతేకాదు, శారీరకంగా తన ఇష్టం వచ్చిన ఏ స్త్రీతోనైనా సంబంధం పెట్టుకున్నా, అది చెల్లిపోతుంది. పైగా లతడామెను అనుగ్రహించాడు అంటారు. ఆమె తన కోరికలను, అనుభూతులను వ్యక్తం చేసే అవకాశం కల్పించరు. ఆమెను ఒక మానవతిగా కాకుండా, కేవలంశృంగారవతిగాపరిగణిస్తున్నారు. కేవలం పిల్లల్నిగనే యంత్రంగానే భావిస్తున్నారు. స్త్రీ పుట్టుక నుంచి గిట్టుట వరకు ఆధిపత్యం చేస్తూనే వున్నాడు, ప్రథమంలో తండ్రి, ఆ తరువాత భర్త, తుదకు కుమారులు స్త్రీపై ఆధిపత్యం వహిస్తారు. మీ దృష్టిలో స్త్రీ ఆలోచనలే తప్పు. మమ్మల్ని పురుషులతో సరిసమానంగా పెంచి పోషిస్తే, మమ్మల్ని సమదృష్టితో చూస్తే యిప్పుడెంత బాగుండేది; నాకిలా జరిగేది కాదు (ఏడుస్తూ). నా స్త్రీత్వాన్ని నేను నిందించాలి. ఎందుకంటే మాను మాట్లాడకుండా అర్పణ చేసుకున్నాను. యుగయుగాలుగా మమ్మల్ని పిరికివాళ్ళను చేశారు. పురుషాధిక్యతను, మోసంగా, అంతరంగంలో భరిస్తూనే, బాధపడుతూనే అంగీకరించవలసివస్తుంది. (వలలో చిక్కిన జంతువువలె యేడుస్తూ) కాని మీరు పొరబడ్డారు.... నేను మాత్రం .... మీరనుకున్నట్లుగా లొంగిరాను. నేను నా యిష్టం వచ్చిన మార్గాన్ని, అవసరమయితే ఎదురుతిరిగే మార్గాన్ననుసరించే స్వతంత్రురాలను. (సభలో భయం, ఆశ్చర్యం, గందరగోళం అలుముకుంటుంది.)

లక్ష్మణుడు:- శ్రీరామచంద్రా; నీ ఈ నిర్ణయాన్ని మార్చుకో; మనం చేస్తున్న ఈ పాపం మీనెత్తిపోద తరతరాలుగా వుంటుంది.

రాముడు;- ధర్మాన్ని అనుసరించకపోవటంవల్ల, ఆ పాపం ఆమెదే అవుతుంది.

పసిష్ఠుడు:- (భయకంపితుడై) ఆమె దైవధిక్కారం చేస్తున్నది. (కోపంతో) నీవన్న మాటలు ఆత్మావమానం; వాస్తవాన్ని హత్యచేయడమే; అనాలోచితంగా మాట్లాడే అధికారం మీకెపరిచ్చారు; జీవితానికీ, మృత్యువుకూ మధ్యవున్న భయంకరమైన దుష్టత్వాన్ని రెచ్చగొట్టేందుకే అలా మాట్లాడుతున్నావా?;

(జనంలో ఆవేశం, ఉద్రేకం)

సీత:- (ప్రజలవైపు తిరిగి) ఈ అన్యాయానికి లొంగిపోకుండా ప్రతిఘటించవలసిందిగా మీకు మనవి చేస్తున్నాను;

ధర్మం పేరిట యుగయుగాలుగా మా స్త్రీలను అణచివేశారు. వస్తువుగా కాకుండా నిస్సహాయురాలైన స్త్రీగా గుర్తించు కోండి! ఆత్మగౌరవానికై పోరాడుతున్న స్త్రీగా గుర్తు పెట్టు కోండి! వాస్తవాలు చరిత్రలో పూర్తిగా వ్రాయబడవు! అధికారంలో వున్నవారిగురించే వ్రాస్తారు! గ్రీది తరగతులవారి గురించి ప్రస్తావన వుండదు. ఎప్పుడూ అధికారానిదే పై చేయి. జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం సల్పేవారిని చరిత్ర నిర్లక్ష్యం చేస్తుంది! — అందువల్ల స్వయం వ్యక్తిత్వం లేని యిలాంటి పతివ్రతా మహారాజులపట్ల జాగ్రత్తగా వుండండి. నేను పడిన బాధలను, వారు దుర్వ్యాఖ్యానించేసి, నా అణుకువను, నా నిశ్చలత్వాన్ని ఆసరాగా తీసుకొని, వారి పాపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు. (సీత రామునివైపు తిరిగి) ఆర్యపుత్రా! మన యీ ఎడబాటు భవిష్యత్తులోనైనా మనిద్దరినీ ఏకం చేస్తుందని ఆశిస్తున్నాను. దీనిపల్ల-మానవులంగా ఒకరినొకరం అర్థం చేసుకోగలుగుతాం. నేనిక్కడకు వచ్చిన క్షణంలోనే, నిన్నటి వరకు మనమధ్య యేర్పడిన అడ్డంకులు తొలిగిపోతాయని భావించాను. మిమ్మల్ని ప్రేమించిన స్త్రీగా నన్ను గౌరవిస్తారను కున్నాను. (రాముని వైపు కళ్ళల్లో గుండెలు పెట్టుకొని చూస్తున్నట్లు) కానీ నేను పొరపడ్డాను...., నేను పొర బడ్డాను. (విషాదంతో) నా ప్రేమకన్నా మీకు రాజ్యరికం ముఖ్యం!....నా జీవితం కన్నా, అదే మీకు ముఖ్యం.

రాముడు:- సీతా! కాస్త మెలకువతో మాట్లాడు, ధర్మాన్నంగీకరించి సక్రమంగా ప్రవర్తించు.

సీత:- (అలసటతో) అంతేనా?! లొంగిపోవటమే సక్రమంగా ప్రవర్తించడమన్న మాట!

రాముడు:- నీవు నా భార్యవు. నా రాజవంశాన్ని పెంపొందించుటకు, స్వర్ణయుగ నిర్మాణానికై నాతో సహకరించటం నీ పవిత్ర కర్తవ్యం!....

సీత:- అంతేనా?....నా నుంచి మీకు కావల్సిందింతేనా? మీ కోరిక విపరీతంగా వుంది. మొదట మీ వెంట రావాలి, ఆ తరువాత మీకు లొంగిపోండు, మీ దయాదాక్షిణ్యాలపై జీవించాలి! మీ అవసరంగానే బ్రతకాలి?! అంతేనా!....

వశిష్ఠుడు:- బిడ్డా! ధిక్కరించటం వ్యర్థమని సరి! మా ధర్మాలను మీరు మార్చలేరు!

సీత:- (విచారంలో) అవును! ఒక్కరాత్రిలో ప్రపంచం మారిపోతుంది! తనకు తాను రక్షించుకొనుటకు స్త్రీకి ధైర్యం లేదు. మూలో కొండరైనా ఎదురు తిరగనిదే మాకు విముక్తి రాదు- ఒకటి మాత్రం నిశ్చయం. నేనిప్పుడు ధైర్యం చేస్తాను. నా యీ ప్రయత్నంవల్ల నాకు ఫలితం వ్రండక పోవచ్చు-కాని ఈ భయంకర సన్నివేశాన్ని బట్టబయలు చేస్తాను. మీ పురుషాధిక్యతను, ఈ అన్యాయాన్ని, ఈ అవివేక చర్యలను బహిర్గతం చేస్తాను! విప్లవబీజాలు నాటే తొలిస్త్రీని నేనే ఎందుకు కాకూడదు! (బిగ్గరగా గుసగుసలు) మా స్త్రీలకు నాలుకే ఆయుధం! ప్రపంచంలో సాటి స్త్రీలు ఈ వాస్తవాన్ని వ్యాపింపజేయుటకు ఈ ఆయుధాన్ని వాడుకుంటారు. మెతకగా మాట్లాడటం, బుజ్జగింపులతో మాట్లాడటం బానిసత్వపు లక్షణం. అవి మాకు స్వయంగా వేసుకున్న సంకెళ్ళవంటివి. మా నిస్సహాయత నుంచి, మా అవసరాల నుంచి మమ్మల్ని మేము విముక్తి చేసుకోవాలి. ఈ ప్రపంచంలో సగర్వంగా తల ఎత్తుక తిరిగే రోజువస్తుంది. అది ప్రతి మానవని జన్మహక్కు. (రాముడు ఆమెవైపు కోపంగా చూస్తాడు)

రాముడు:- సీతా! సీతా! కాస్త స్వ్రహలోకి రా! నేను నిర్మించిన ధార్మిక సౌధాన్ని కూల్చివేయకు. నా వాక్కులే శాసనం. ఉపసంహరించుకోలేను. నీ విధ్యుక్త ధర్మాన్ని నీవు నిర్వర్తించకపోతే నిన్ను స్వీకరించటం సాధ్యం కాదు.

సీత:- (ఆగ్రహంతో) మీకెంత ధైర్యం! నేనే మిమ్మల్ని విడిచిపెట్టాను. మిమ్మల్ని నా భర్తగా విడిచిపెట్టాను. ఒక ప్రేమికురాలిగా విడిచిపెట్టాను. పుట్టబోయే పిల్లలకు తండ్రిగా వదిలిపెట్టాను. నా హృదయోన్నత్యములో సంతోషంగా నా త్రోవన నేను పోతున్నాను. కాని మీకోసరం కాదు. రావణుని కొరకు! (ఆశ్చర్యంతో సభికులందరూ నిలబడుతారు. అంతటా నిశ్శబ్దం) నేనతనిని చేరుకుంటాను. నేనతనిని ప్రేమించానని కాదు. కానీ, (ఏడుస్తూ) నేను ప్రేమించలేదు....నేను ప్రేమించలేను....(మెల్లగా వెనక్కు తిరుగుతుంది. ఆమెకు కన్నీరు జలజలారాలుతాయి. రావణుని కొరకు వైపు మెల్లగా కదులుతుంది.)

(లైట్లకాంతి తగ్గిపోతుండగా కాషం కాంతి పెరుగుతుంటుంది....“రామనామ సత్యమే” అన్న కీర్తన, శంఖం వూదిన చప్పుడు —‘రామనామ సత్యమే’....) అంటుండగా తెర వాలుతుంది.

(ప్రేక్షకులు లేచిపోతుండగా, మొదట పాడిన “రామ రామ రఘు రామ పరాత్పర” అన్న కీర్తన నేపధ్యం నుంచి వినవస్తూంటుంది)

(సమాప్తం)

శ్రీమతి స్నేహలతా రెడ్డి డైరీ

1976 మే 1 వ తేదీన రాజకీయాలతో సంబంధం వున్నదని అనుమానించి శ్రీమతి స్నేహలతారెడ్డిని బెంగుళూరు సెంట్రల్ జైలులోనిర్బంధించారు. ఆమెపై ఎటువంటి నిర్దిష్టమైన ఆరోపణలను చేయలేదు. పోలీసువారు ఎటువంటి ప్రశ్నలను అడుగలేదు.

అనేక జాతీయ, అంతర్జాతీయ బహుమతులను పొందిన ఉత్తమ కన్నడ చలన చిత్రం "సంస్కార" కథానాయికగా సినిమా ప్రేక్షకులకు శ్రీమతి స్నేహలత సుపరిచితురాలే. ఆ చిత్రానికి దర్శకుడు నిర్మాత అయిన ఆమె భర్త "పట్టాభి" రామిరెడ్డి ప్రచయిత గా తెలుగు వారికి చిరపరిచితుడే. బెంగుళూరు నాటకరంగంలోను, కళారంగంలోను స్నేహలత సుప్రసిద్ధురాలు. వీటన్నిటి కంటే ముఖ్యమైన విషయమేమిటంటే–సమాజంలోని వివిధరంగాలలోని వ్యక్తులకు ఆమె మిత్రురాలు. సోషలిస్టు నాయకులు, మేధావులు, భారతీయ విదేశీయ రంగస్థల నటులు, రచయితలు, చిత్రకారులు, గాయకులు, జీవితంలో ఒకఅర్థం పరమార్థం కోసం అన్వేషించే అనేకమంది యువతీ యువకులు ఆమె మిత్ర కోటిలో ఉన్నారు. ఆమె వారిని తరచు తన తేజోపంతమైన నిరాడంబరమైన డ్రాయింగ్‌రూంలో కలుసుకుంటుండే వారు. ఎలాంటి అన్యాయాన్ని, అక్రమాన్ని కూడ సహించలేని దేదీప్యమానమైన ప్రజ్వలిత వ్యక్తిత్వం ఆమెది. అన్ని వేళల్లో స్నేహలత నివాసం స్నేహమయులకు ఆవాసంగా విలసిల్లేది.

ఆత్మీయతతో కూడిన ఆమె స్నేహశీలమే ఆమె నిర్బంధానికి దారి తీసింది. సోషలిస్టు నాయకుడు (నేటి కేంద్ర మంత్రి) శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌తో ఆమెకు చాలాకాలం నుండి స్నేహబంధాలు ఉండేవి. ఆయనతో మైత్రి ఉన్నదనే ఏకైక కారణం వలననే అత్యవసర పరిస్థితి సమయంలో ఆమె పరిస్థితి విషాదాంతమైంది.

తెల్లవారేసరికి ఆమె సౌందర్యలోకం నిర్జీవమైంది. ఆమె జీవితంలో భయోత్పాతం, సందిగ్ధత ప్రవేశించాయి. ఆమె కుమార్తె నందనను రెండుసార్లు నిర్బంధంలోనికి తీసుకొని అనేక ప్రశ్నలు వేశాడు. ఆమె కుటుంబ సభ్యులపై పహరా ఉంచాడు. 1976 ఏప్రిల్ 27న శ్రీపట్టాభి శ్రీమతి స్నేహలత తమ కొత్తచిత్రం షూటింగ్ ఏర్పాటు చేసుకోవటానికి మద్రాసు వెళ్ళవలసి ఉన్నది. తెల్లవారుజామున 4 గంటలకు నందనను ప్రశ్నించడానికి మూడవసారి నిర్బంధంలోనికి, తీసుకొన్నారు. రాత్రి 7 గంటలకు గాని ఆమెను విడిచి పెట్టలేదు. ఆమెను తీసుకు వెళ్ళినట్లు కుటుంబంలోని వారికి తెలియజేయక పోవడంతో అందరూ ఆదుర్దాతో కాలం గడపవలసివచ్చింది. నందన హఠాత్తుగా అదృశ్యం కావడంతో పట్టాభి దంపతుల మద్రాసు ప్రయాణానికి అంతరాయం కలిగింది. ఏమి చెయ్యాలో తెలియక వారు సందిగ్ధావస్థలోపడ్డారు, ఆఖరుకు మద్రాసు వెళ్ళడానికే నిశ్చయించుకుని వారు రాత్రి 9 గం॥లకు బయలుదేరి వెళ్ళారు. ఇంటి దగ్గర కుమారుడు కోనార్క్‌ను ఉంచి వెళ్ళారు.

అర్ధరాత్రి సమయంలో తలుపుతట్టి "టెలిగ్రాం" అని ఎవరో అరిచారు. కోనార్క్ తలుపు తెరవగానే అతని రెండు చేతులను తటాలున పట్టుకొని నిర్బంధించి, పోలీసు బృందం ఇంటిలోకి ప్రవేశించింది. కుటుంబసభ్యులు మద్రాసు వెళ్ళారని తెలుసుకొన్న పోలీసులు కోనార్క్‌ను ఉన్నపాటనే పూర్తిగాదుస్తులుసైతంకోనీయకుండానే, ఎగువన ఉన్న పోలీసుస్టేషనుకు లాక్కొని వెళ్ళారు. పెక్కుమంది పోలీసులు ఇంట్లోనే వుండి ఇల్లంతా గాలిస్తూ 84 సంవత్సరాలకు స్నేహలత తండ్రినీ, నౌకర్లను అనేక ప్రశ్నలతో వేధించి,చివరికిపుర్నాడుఉదయంఆరుగంటలకువెళ్ళిపోయారు.

తన చిన్నకాల మిత్రుడు శ్రీ ఎం. ఎస్. అప్పారావునీ ఆయన కుమార్తె నీ ఆ ఉదయమే అరెస్టు చేశారన్న వార్త మద్రాసులో వున్న రెడ్డి దంపతులకు తెలిసింది. వెంటనే

వాడు బెంగుళూరుకు ఫోను చేయడానికి ప్రయత్నించాడు. అన్యాయంగా వారి ఫోను లీగలు కత్తిరించబడటం వలన ఫోను పనిచేయలేదు. ప్రక్కింటివారికి ఫోనుచేయగా, గత రాత్రి వారింట్లో జరిగిన విషయాలు, కోనార్క్‌ననిర్బంధంలో ఉంచిన విషయం తెలుసుకొన్నారు. బెంగుళూరు తిరిగి వెళ్ళదామని నిశ్చయించుకొని సామాను సర్దుకోవడానికి హోటల్‌కు వెళ్ళారు. అక్కడ అప్పటికే వారికోసం పోలీసులు ఒక కారులో ఎదురు చూస్తున్నాడు. పోలీసులు వెంటరాగా వారు బెంగుళూరు తిరిగివచ్చారు.

బెంగుళూరు చేరుకొన్న తరువాత, వారిని కార్లటన్ భవనం వద్దకు తీసుకువెళ్ళాడు. అక్కడ శ్రీపట్టాభిని, శ్రీమతి స్నేహను నిర్బంధించారు. ఇతర కుటుంబసభ్యులను ఇంటికి తీసుకువెళ్ళి విడిచిపెట్టారు. కోనార్క్ ఎక్కడున్నదీ యింకా ఎవరికీ తెలియదు. అంతకుక్రితం రాత్రే మద్రాసు ప్రయాణం చేసి, మరల ఆ రోజు తిరిగి బెంగుళూరు తిరిగి రావటంచేత, పట్టాభి, స్నేహ బాగా అలసిపోయారు. ఆ రాత్రంతా వారిని ఒక గదిలో కూర్చుండబెట్టారు. డ్యూటీలో వున్న గార్డు "ఆఫీసరుగారు ఇప్పుడు వస్తున్నారు" అని మాత్రం తెలియజేశాడు. కాని ఆ రాత్రి ఎవరూ రాలేదు. ఇద్దరకు ఆ రాత్రి అంతా నిద్ర లేకపోగా, ఆదుర్దాతో క్షణమొక యుగంగా గడపవలసివచ్చింది. కోనార్క్ పరిస్థితిని అతను ఎక్కడ వున్నదీ వారు తెలియజేయలేదు. మరునాటి సాయంత్రానికి కూడా టుమాపని జాడ తెలియకపోవటంతో స్నేహలత విచారం అవధులుదాటి హిస్టీరియా రూపం దాల్చింది.

తరువాత భార్యా భర్తలను ప్రశ్నించడానికి వేరువేరు గదులలోనికి తీసుకువెళ్ళారు; వారు ప్రశ్నలతో వేధించడం వలన స్నేహ విసిగి వేసారింది. వారితో ఇలా అనేది "నా కుమారుని తీసుకొనిరండి. నా భర్తను విడుదలచేయండి. నా కుమార్తెను హింసించబోము వాగ్దానం చేయండి. అప్పుడు నాకు తెలిసినంతవరకు నేను మీకు చెప్పగలను." ఒక రాజకీయ ఆశ్రయాన్వేషితో స్నేహం ఉన్నదన్న ఆరోపణతప్ప మరే ఆరోపణ అంతవరకు వారిమీదలేదు. అసూయకు రాలైన స్నేహ ఇలాంటి రాజకీయపోలీసు వ్యవహారాలకు చాలాక్రొత్త. కుమారుని గురించిన ఆవేదనతోను, నిద్ర లేకపోవటంతోను అలసిపోయిన స్నేహలత నేరారోపణకు దారితీసే స్టేట్‌మెంట్ ఇవ్వవలసివచ్చింది.

ఆమె కుటుంబసభ్యులను తీసుకువచ్చి ఆమెకు చూపించారు. తరువాత అందరినీ ఇంటికి పంపివేసి, ఆమెను ఒంటరిగా నిర్బంధంలో ఉంచారు. తరువాత ఒకవారం పరిస్థితి స్థిమితంగా కనబడింది. స్నేహను తరచు క్రాస్ ఎగ్జామిన్ చేస్తూనేవున్నాడు కాని ఆమె చెప్పడానికి ఏముంది? ఆమెకు బెడ్డింగు, బట్టలు, ఆహారం తీసుకురావడానికి కుటుంబ సభ్యులకు అనుమతి ఇవ్వబడింది. రాజకీయ ఖైదీగా ఆమెను పరిగణించి, కుటుంబసభ్యులకు ఆమెను చూడడానికి అనుమతించారు. ఒకప్పుడు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ నివాసగృహంగా ఉన్న ఆ యింటిలో ప్రతిసాయంత్రం స్నేహలత అతిథులను తన స్వంత ఇంటిలో మాదిరిగా కలుసుకొనేది.

మే 7వ తేదీ సాయంత్రం, పట్టాభి, విద్య ఆమెకు భోజనం తీసువచ్చినప్పుడు, ఆ ఇల్లు నిర్జనంగా ఉండి తాళం వేయబడివుంది. ఆమెను ప్రశ్నించడానికి మరో చోటికి తీసుకువెళ్ళారని భావించి, వారిరువురు అక్కడే ఉండిపోయారు. రాత్రి 10-30గంటలవరకు అక్కడే వుండి ఇంటికి తిరిగివచ్చారు-మళ్ళా అర్ధరాత్రి అక్కడికి వెళితే, ఇంకా తాళం వేసే వుంది. ఇంటికి తిరిగి వచ్చి అనేకసార్లు ఫోన్‌చేశారు; లాభం లేకపోయింది. ఆ రాత్రి వారిందరికీ నిద్రలేదు. మరునాటి ఉదయం ఒక గుర్తు తెలియని వ్యక్తి బహుశా స్నేహలతను జైలుకు తీసికొని వెళ్ళి ఉండవచ్చని ఫోన్‌ద్వారా తెలియజేశాడు.

మొదటిసారి అరెస్టుచేసిన విధంగానే ఈసారి కూడా స్నేహను కుటుంబసభ్యులెవరికీ తెలియజేయకుండానే జైలులో ఉంచారు, ఇక విడుదల చేయబోతున్నామనీ, సామాను సర్దుకోవలసిందిగా ఆ రోజు మధ్యాహ్నం ఆమెకు చెప్పారు. ఆమెను ప్రెజిడ్సీ జైలు కోట్టకు తీసుకువెళ్ళారు.

"నిర్బంధమునకు ఆజ్ఞాపిస్తున్నాను" అని మేజిస్ట్రీటు అనగానే, ఆమెకు అర్థంగాక, ఇదంతా ఏమిటని ఆమె అక్కడ వున్న ఒక పోలీసును అడిగారు. అదంతా లాంఛన ప్రాయంగా జరిగేవిషయమేనని, ఆమె బెయిలుమీద విడుదల కావచ్చునని, అతను తెలియ చేసాడు. బెయిలు కోసం ఆమె కుటుంబసభ్యులు ధనాన్ని సమకూర్చగానే ఆమె విడుదల చేయబడుతుందని మేజిస్ట్రీటు ధృవీకరించాడు. తాను ఎక్కడ ఉన్నదీ తన భర్తకు ఫోనుద్వారా తెలియజేయవలసిందిగా ఆమె ఒక పోలీసును కోరింది. అతడు ఫోనుచేస్తున్నట్లు నటించాడేగాని, ఫోనుచేయడం జరగలేదు. అందువల్ల ఆమె దుస్థితిగురించి మరునాటి ఉదయంవరకు కుటుంబసభ్యులకు తెలియనేలేదు.

ఈ లోగా కాగితాలపై సంతకాలు అవటం, ఆర్డరుసిద్ధం కావటం జరిగాయి. కార్లటన్ భవనం వద్దకు తీసుకువెళ్లున్నట్టుగా, పోలీసు వాను దగ్గరకు ఆమెను తీసుకు వెళ్ళారు. అప్పటికే సాయంత్రం అయింది. ఆ నిరాశాజనకమైన వాతావరణంలో బెంగుటామి సెంట్రల్ జైలుకు తీసుకు వెళ్ళారు. అక్కడకు చేరుకోగానే ఆమెను అవమానించే సంఘటనలు అనేకం జరిగాయి. ఆమె సామానును క్షుణంగా సోదాచేశారు. ఖైదీల రిజిష్టరులో ఆమె సంతకం, వేలుముద్ర పెట్టించుకున్నారు. ఆమె శరీరాన్ని కూడా తనిఖీ చేశారు. ఒక మనిషి మాత్రం పట్టగలిగే గదిలో ఆమెను ఉంచి తాళం పెట్టారు. అదృష్టవశాత్తు, ఆమె ఉపయోగించే పక్కగుడ్డలు ఆమెతో ఉండటంతో, నేలమీద వాటిని పరచుకొని ఆ రాత్రి గడిపింది. తన కుటుంబ సభ్యులు తనను చూడటానికి, విడుదల చేయించడానికి రానందుకు, ఒక ప్రక్క ఆగ్రహము, మరొక ప్రక్క భయాందోళనలతో ఆమె పరితపించింది. వారు ఆమె కోసం పడిగాపులు కాస్తారని, వారికి ఆమెను గురించి ఫోనులో ఎవరూ తెలియచేయలేదని ఆమెకు తెలియదు.

మరునాటి ఉదయం ఆమె జైలులో ఉన్నదని తెలుసుకొన్న కుటుంబ సభ్యులు మేజిస్ట్రీటుగారి నివాసమునకు వెళ్ళి జామీనుకోసం అభ్యర్థించారు. లాయరుద్వారా తగు పద్ధతిలో దరఖాస్తు పెట్టుకొంటే, తప్పక జామీను మంజూరు అవుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈవిషయంలో ఆ లాయరుకు అంత సమ్మకం లేనప్పటికీ తన ప్రయత్నం తాను చేశాడు. ఇది జామీను ఇవ్వటము వీలులేని కేసు అని ఆ లాయరుకు రహస్యంగా తెలియజేయబడింది. నిర్బంధపు కఠిన పరీక్ష ప్రారంభం అయింది. భారత శిక్షా స్మృతి 120, 120ఎ సెక్షనుల క్రింద స్నేహమీద నేరారోపణ చేశారు. ఆ నేరారోపణలను ముజువు పరచలేక, వాటి విరమించారు. అయినా స్నేహలతను జైలులోనే ఉంచారు. 'మీసా' చట్టం క్రింద ఆమెను జైలులో ఉంచారు. క్రమేణా ఖైదులో దుర్భర పరిస్థితులను ఆమె అనుభవింపసాగింది.

రాజకీయ ఖైదీలకు అనుమతించే సౌకర్యాలను కూడా కల్పించకుండా. ఆమెను 'సి' తరగతి ఖైదీలతో పాటు నిర్బంధించారు. పురుషుల విభాగంలో స్త్రీలను ఉంచడానే నిబంధన ఉండటంవలన, ఆమె ఇతర 'మీసా' డిటెన్యూలను కలుసుకోవడానికి వీలులేకుండా, ఒంటరిగా నిర్బంధించారు. వారానికి రెండుసార్లు మాత్రము ఒక్క గంట చొప్పున ఆమె కుటుంబ సభ్యులు కలుసుకోవడానికి అనుమతించారు. దీర్ఘ కాలంగా ఉబ్బసవ్యాధితో బాధ పడుతున్న స్నేహలతకు మాటిమాటికి వ్యాధి ఉధృతంగా రావటం ప్రారంభించింది.

జైలులో ఒంటరిగా తాను గడిపిన దుర్దినాలలో తాను పొందిన వేదనను ఆవేదనను అనుభూతులను, అనుభవాలను ఆమె డెయిరీ రూపంలో వ్రాశారు.

స్నేహలత డైరీ నుండి సంక్షిప్తాంశాలు

1976జులై 22:– మరపురానిరోజు, నిజంగాగడిచిపోయింది. నిమిషాలులాగా దొర్లి పోయింది. నాడి బలహీనంగా ఉన్నది. చాలాసార్లు వెలుతురు కూడా రాకుండా తలుపులు బంధించారు.

1976 జులై 23:– చాలా బలహీనంగా ఉంది. రోజంతా బందిఖానాయే తప్ప వేరే ఏమీ లేదు.

1976 జులై 24:– నీరసంగా ఉంది. పగటి పూట మాత్రం భోజనం చేశాను. రోజంతా ఆయాసంగా ఉన్నది.

1976 జులై 25:– దుర్భరమైనరోజు— మృత్యువుకు అతి

సమీపంలో ఉన్నాను—నన్ను ఇక్కడనుంచి పంపించి వేయాలి లేదా పెరోల్‌మీద విడిచిపెట్టాలి.

1976 జులై 26:– నడుంనొప్పి వలన రాత్రంతా నిద్ర లేదు. నా గుండెనుగాని రక్తపోటునుగాని వారు పరీక్ష చేయ లేదు. ఎవరికీ ఏమీ పట్టనట్లుంది: ఎంత విపరీతం: నిన్నటి నుంచి ఉబ్బసం—మరీ తీవ్రంగా లేదు. ఒక వారం తరువాత డాక్టరు ఒక నెల సెలవుమీద వెడుతున్నాడట. అప్పుడు నా గతేమిటి? అనారోగ్య కారణంమీద నన్ను విడుదల చేయ గూడదా? ఇక్కడి పరిస్థితుల వల్ల నేను దాదాపు మరణించి నంత పని అయింది. నా ఉబ్బస వ్యాధి ఇంత తీవ్రంగా, ఇంత విడవకుండాను అదివరకు ఎప్పుడూ లేదు. ఇక్కడ ఇంజక్షన్లు ఇస్తున్నా నా వ్యాధి మెరుగుకాదు. నరాల బల హీనతతో కృశించబోతున్నాను— నాకు ఇంటికి పోయి, నా కుటుంబసభ్యులతో కలిసి ఉండాలని ఉన్నది. దయచేసి నన్ను త్వరగా విడిపించండి— కోనార్క్‌ను చూడాలి దయ చేసి—

కోనార్క్‌ను అర్ధగంట మాత్రమే చూశాను. ఇక నేనెంత మాత్రం ఇక్కడ ఉండలేను—దయచేసి నన్ను పదలండి! నా మీద అభియోగం లేదని పోలీసులు కూడా అంగీకరిం చారు. నా వ్యాధి తీవ్రదశకు చేరుకోవడానికి జైలు అధి కారులే పూర్తిగా బాధ్యులు—వ్యాధి ప్రాథమిక దశలో ఉండగా ఆస్పత్రికి పోనీయకుండా నన్ను నిరోధించారు. ఆస్పత్రికి పోనివ్వక పోవటం వలనే నేను క్రుంగిపోయి భీతి చెందాను. 3 నెలల పాటు ప్రతిరోజూ ఉబ్బసంతో బాధ పడడంసామాన్యమైన విషయమేమీ కాదు: నేను మృత్యువుకు దరిదాపుల్లో ఉన్నాను—అయినా వారు ఆ విషయాన్ని దాచి ఉంచాలని ప్రయత్నించారు—వారు సిగ్గుపడటం లేదా? వారిలో కొంతమందికైనా మానవత్వం లేదా?

1976 జులై 27:– శతసారి అవసరమైనప్పుడు వైద్య సహాయాన్ని నిరాకరిస్తానని డాక్టరుతో చెప్పాను—నేను మరణించనివ్వండి—అప్పుడైనా వారికి తెలిసి వస్తుంది. ఒక వ్యక్తి ప్రమాదంగా ఉంటే,వారికి చీమ కుట్టినట్లయినా లేదు.

పీడలో ఎడమ ప్రక్కన తీవ్రమైన నొప్పి, ఆయాసం, విపరీతమైన నీరసం. నేనెంత అలసి పోయానో, కృశించి పోయానో కనీసం వారు పరీక్ష కూడా చేయలేదు. నేను పూర్తిగా కృంగిపోయాను. విపరీతమైన అలసటగా, మగతగా ఉన్నాను. వెంటనే పడుకోకపోతే నా గుండె ఆగిపోయేలా వుంది.

మరణం అంత లేతా? అంత అర్థరహితమైనదా? అలా ఒక గంటకంటె ఎక్కువసేపు వేదనను చిత్రహింసను విప రీతమైన ఆయాసాన్ని అనుభవించాను.

ఆరుసార్లు తెలివిలేకుండా పడిపోయాను. ఒక ఇంజక్షన్ తరువాత అలసిపోయి పడుకున్నాను. ఒక క్షణమైనా బాధ నుండి ఉపశమనంగాని, ఏమరుపాటుగాని కలుగలేదు.

మరణం అంటే అలా ఉంటుందా? మృత్యువును సూచన ప్రాయంగా గ్రహించగలిగాననుకొంటాను.

ఆ సాయంత్రమే కదా నేను కోనార్క్‌ను ప్రశాంతంగా కలుసుకొన్నది? ఆ సాయంత్రం నేను కోనార్క్‌ను కలుసుకో గలిగినందుకు ఎంతో ధన్యురాలిని. అతని ముఖాన్ని-ప్రియ మైన ప్రేమపాత్రమైన అతని ముఖాన్ని తిరిగి చూడగలి గాను. అంజలిని రోడ్డ్నెను పచేలును కూడా చూడగలిగాను.

1976 జులై 28:– చెడురాత్రి, తీవ్రమైన బాధ, నీరసము. వీటన్నిటికి విముక్తి ఎప్పుడు? ఇన్‌స్పెక్టర్ జనరల్, సూప రింటెండెంట్ వచ్చారు. నా విషయం సిఫారసు చేయవలసిం దిగా కోరాను–వారు వెళ్ళిపోయారు – వారి ప్రవర్తన — ముఖ్యంగా సూపరింటెండెంట్ తీరు నాకు దిగ్భ్రమ కలిగిం చింది. అతడు నిజంగా ఒక బుద్ధిహీనమైనవ్యక్తి —

ఉదయం 11 గంటలయింది. నేను టీగాని ఉపాహారంగాని ఇంకా తీసుకోలేదు. ఒకక్షణంలో వారు పట్టించుకొంటారు. మరుక్షణంలో ఏమీ పట్టనట్లు ప్రవర్తిస్తారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒకరే దయ, మానవత్వం కలిగిన వ్యక్తిగా కన బడుతున్నారు. ఆయన అక్కడవుంటే పనులు సక్రమంగా జరుగుతాయి. లేకపోతే ఎవరూ పట్టించుకోరు. నేను ఎంత

1976 జులై 29

స్నేహలతారెడ్డి

సెంట్రల్ జైల్ నుండి

రాష్ట్రీవ్యవహారాల కమీషనర్

మరియు ప్రభుత్వ కార్యదర్శిగారికి

రాష్ట్రీవ్యవహారాల శాఖ

విధానసౌధ.

శ్రీకమీషనర్‌గారికి,

నేను ఇప్పటికి మీకు మూడు పత్తరాలు వ్రాశాను. ఇంతవరకు జవాబు రాలేదు. ఆ ఉత్తరాలు మీకు అంద లేదేమోనని సంశయిస్తున్నాను. నా ఆనారోగ్యం గురించి ఈ నెల 15 తేదీన ఆఖరి ఉత్తరం వ్రాశాను.

ఈ నెల 22న ఉబ్బసం తీవ్రంగా వచ్చి గంటకు పైగా ఊపిరి ఆడక సతమతమయ్యాను. సహాయం కోసం పెద బొబ్బలు పెట్టాను. ఒకగంట తరువాత డాక్టరు వచ్చారు. అప్పుడు నేను మృత్యువుకు దరిదాపులలో ఉన్నానని డాక్టరు, అక్కడ వున్న ఇతరులు అభిప్రాయపడ్డారు. 3 నెలల క్రిందట నేను జైలులో ప్రవేశించినప్పుడు నేను, నా కుటుంబసభ్యులు నా ఉబ్బస వ్యాధి తీవ్రతను గురించి అధికారులకు తెలియజేసే ఉన్నాము. జైలులోనికి వచ్చిన దగ్గిర నుంచి నాకు తరచు తీవ్రమైన ఉబ్బసం తెరలు వస్తూనే వున్నాయి. ఉబ్బసం తీవ్రం అవడానికి దోహదం చేసే అంశాలన్ని నా మీద పని చేస్తున్నాయి. నన్ను అన్యాయంగా జైలులో పెట్టడం వలన నేను మానసికంగా కృంగిపోయాను. నాకు దుఃఖపు తెరలు రావటం వలన ఉబ్బసం తీవ్రమవుతున్నది. నన్ను కొన్ని రోజులలో ఆస్పత్రిలో ఉంచమని ప్రాధేయపడ్డాను—వారు వినలేదు. ఒకరాత్రి నాకు ఉబ్బసం తెర వచ్చింది. ఒక గంటకుగాని డాక్టరు రాలేదు. అదృష్ట వశాత్తు డాక్టరు వచ్చే వరకు బాధను ఎలాగో భరించాను. మరునాడు నన్ను పరీక్షించడానికి నలుగురు సర్జన్‌లను తీసుకువచ్చారు. జైలులో ఉన్న అననుకూల

గానో మొఱ పెట్టుకుంటున్నాను. నా గొంతు కండరాలు ఎంతో నొప్పిపెడుతున్నాయి.

1976 జులై 29:- గతరాత్రంతా నిద్రలేదు—దుఃఖిస్తూనే వున్నాను-ఆపుకోలేకపోయాను. గ్లాసు కడగటంవంటి చిన్న పనిక్కూడా బాగా అలిసిపోతున్నాను. ఈ కార్టిసోన్ ఇంజక్షన్‌ల వల్ల నా గుండె దెబ్బ తింటున్నదని నాకు భయంగా ఉన్నది. ఏ మాత్రం పని చేసినా, తీవ్రమైన ఆయాసం, విపరీతమైన చెమటలు-ముఖ్యంగా మెడలోను పీపులోను-వస్తున్నాయి. అప్పుడప్పుడు ఎడమవైపు భయంకరమైన నొప్పి వస్తున్నది.

సాయంత్రం 5-00 గంటలకు కోనార్క, ఇతరులు వస్తారని ఎదురు చూశాను-ఎవరూ రాలేదు. ఆ సాయంత్రం, రాత్రంతా మానసికాందోళనతో సతమతమయ్యాను. ఆహారం బట్టలు వచ్చినాయి-కోనార్క రాలేదు-ఏం జరిగింది? అతనికి దెబ్బలేమైనా తగిలాయా? ఎవరైనా అనారోగ్యంగా ఉన్నారా? భగవానుడు నాకు సాయపడుగాక! జైలు అధికారులు నా మీద కసి తీర్చుకుంటున్నారా? నా విడుదలకు జైలు సూపరింటెండెంట్ సిపారసు చేయనందుకు నేను నిరాశ చెందాను. జైలులో అనారోగ్యంతో ప్రమాదావస్థలో చావు బ్రతుకుల మధ్య నేనుంటే ఆస్పత్రికి నన్ను పంపడానికి తాను సిఫారసు చేయలేనంటాడు.

అతను అంత బుద్ధిహీనుడు. నీచబుద్ధి కలవాడు అయి వుండడు. అతనూ ఒక తండ్రేకదా? నిరాశ, నిస్పృహ అంటే ఏమిటో, కృంగిపోయిన స్త్రీ ఎలా వుంటుందో అతనికి తెలిసే వుండాలి. మరీ అంత తక్కువ మనిషి అయివుండడు. మంచివాడిలాగానే ఉన్నాడు కాని బెదిరిపోయే మనిషని నేన నుకుంటున్నాను. ఓ భగవంతుడా! వాళ్ళు ఎందుకు రాలేదో తెలియడం లేదు.

వాతావరణం వల్ల ఉబ్బసం తగ్గుముఖం పట్టదనీ, నన్ను వెంటనే ఆస్పత్రికి పంపవలెనని ఆ సర్జన్‌లు నిర్ధారణ చేశారు. నన్ను ఆస్పత్రికి చేర్చవలసిందిగా ఏ డాక్టరు సిఫారసు చేయలేదని 20 రోజుల తరువాత నాకు తెలియజేశారు. ఔట్ పేషంట్‌గా విక్టోరియా ఆస్పత్రికి తీసుకువెళ్ళారు అక్కడ జరిగిన సంఘటనలునాకు నిస్పృహను కలగించాయి. నన్ను ఆస్పత్రిలో చేర్చడానికి అనేక అడ్డంకులు చెప్పబడినాయి. ఉబ్బసం తెరలు తరచుగా రాకుండా ఉండాలనే నేను అప్పుడు కోరుకున్నది. నన్ను కారణం లేకుండా జైలులో పెట్టటం వలన కలిగిన మనోవేదన వల్లనే ఉబ్బసం తెరలు తరచు వస్తున్నాయి. ఉబ్బసానికి ఉపకరించేవి అయినా, శరీరానికి, చర్మానికి హాని కలిగించే కార్టిసోన్ ఇంజక్షన్లు ఎక్కువగా చేయటంవలన నా పరిస్థితి మరింత విషమించింది.

22వ తేదీన జరిగిన సంఘటన తీవ్రమైనదని జైలు అధికారులు గుర్తించకపోయినా, కనీసం ప్రభుత్వమైనా గుర్తించవలసి ఉంటుంది. ఈ సారి నేను జీవించకపోవచ్చు. ఇప్పుడు తరచుగా వస్తున్న ఉబ్బసం తెరలకు ఎట్టుకునే శక్తి నాకు లేదు. జైలులో ఉండవలసిన అగత్యం లేనందున, తరచు మానసికాందోళనకు గురవుతున్నాను. నాకున్న ఒకేకుమారుడు వచ్చేనెల అమెరికా వెళ్ళిపోతున్నాడు. నామీద ఎలాంటి ఆరోపణా లేనందున, నన్ను విడుదల చేస్తారని ఆశిస్తున్నాను. నన్ను విడుదల చేసే సూచనలు ఏమీ లేవు కాబట్టి, అబ్బాయి అమెరికా వెళ్ళేముందు కొద్దిరోజులైనా అతనితో గడపాలని ఉన్నది. ఒక మాతృ హృదయం పడే క్షోభ మీకు అర్థమవుతుందనుకుంటాను. నా జీవితం ఎటువంటిదో అందరికీ తెలిసిందే. నన్ను ఇక ఎంత మాత్రం నిర్బంధంలో ఉంచవలసిన అవసరం లేదు. నన్ను నిర్బంధంలో ఉంచడానికి ఏదైనా తప్పు చేసి ఉంటే బాగుండేదనిపిస్తుంది.

ఇతరత్రా సాధ్యం కాకపోతే, నన్ను పెరోల్ మీదైనా విడుదల చేయండి. కొంతకాలం నా కుటుంబంతోను, కుమారునితోను గడపాలని ఉంది. మానసికావేదన నన్ను కృంగదీస్తున్నది. నేను చాలా అనారోగ్యంగా ఉన్నాను. దయచేసి నాకు సాయపడండి.

భవదీయురాలు

స్నేహలతారెడ్డి.

1976 జులై 30:– వారెందుకు రాలేదని మాటిమాటికి అడిగాను—జవాబు లేదు. చాలాసేపు నిరీక్షించాను. డాక్టరు వచ్చి, నేను బాధలో ఉండటం చూచాడు–కాని ఏమీ చేయలేదు. బంధువుల ఇంటర్వ్యూలను జైలు సూపరింటెండెంట్ రద్దు చేశాడని డాక్టరు నాతో చెప్పారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ముందునేనుసూపరింటెండెంట్‌తోదురుసుగా ప్రవర్తించానట.

1976 జులై 31:– ఆహారం తీసుకోవలసిందిగా నన్ను కోరుతూ హెచ్. జె. పటేల్ వ్రాసిన ఉత్తరాన్ని వేణుగోపాల్, నంజగౌడ, పాటిల్ తీసుకు వచ్చారు. పట్టాభికోసం కబురు చేశామని చెప్పారు. పట్టాభి ఎప్పుడు వస్తున్నాడని నే నడిగాను. ఆదివారం వస్తాడని వారు చెప్పారు. నా నిరాహార దీక్షను విరమించుకోవడానికి అంగీకరించాను.

1976 ఆగష్టు 1:– పట్టాభి రాలేదు. నన్ను చూడడానికి ఎవరూ రాలేదు. కావలావారిని అటు ఇటు పంపించాను. వాళ్ళు తిరిగివచ్చి "ఇవాళ ఆదివారం–నీ భర్త రేపు సోమవారం వస్తాడు" అని చెప్పారు.

1976 ఆగష్టు 2:– చాలాసేపు నిరీక్షించాను—కానిఆయన రాలేదు. రాత్రినుంచి నేను ఆహారం తీసుకోలేదు. మళ్ళీ కబురు చేశాను—రేపు మంగళవారం ఆయన వస్తాడని జవాబు వచ్చింది. నేను ఆహారం తినను—డాక్టర్‌కు కబురు చేయనక్కరలేదు—నా కుటుంబ సభ్యులను చూడటానికి అనుమతి అడగను. నన్ను చంపనివ్వండి.... నేను సిద్ధంగా ఉన్నాను. వారిని ఎంత ఘోరమైనా చేయనివ్వండి.

1976 ఆగష్టు 3:– ఇది నైతిక సంబంధమైన విషయం– ఇన్‌స్పెక్టర్ జనరల్, పట్టాభిల సమక్షంలో జైలు సూపరింటెండెంట్ నాకు క్షమాపణ చెపితేతప్ప నేను ఏమీ తినను–మంచినీళ్ళు కూడా ముట్టను. నా పట్ల అతడు ఎలా ప్రవర్తించిందీ విచారణ జరగాలని నేను కోరుకుంటున్నాను.

1976 ఆగస్టు 28

1976 ఆగస్టు 29

1976 ఆగస్టు 30

ఘోరమైన రోజులు

ఆ చీకటి రాత్రులలో నిద్ర కాస్త పట్టేసరికి రోజూ తెల్ల వారు మూడవుతోంది. ఈ రోజుల్లోనే నేను మరణించాలని, తప్పక మరణించాలని కోరుకున్నాను.

1976 ఆగస్టు 1:– జైలు సూపరింటెండెంట్ చబలానీ ఇతరులు బాధ పడుతుంటే సంతోషించే "సాడిస్ట్" మనస్తత్వం కలవాడు. అతడు పిరికివాడు, అబద్ధాలకోరు. అటువంటి వ్యక్తిని నేనెప్పుడూ చూడలేదు. అతడు దుష్టుడు, మోటుమనిషి, వక్రబుద్ధి కలవాడు—పరుష పదాల్నే ఉపయోగిస్తున్నాను—కాని అక్షరాల నిజం. అతని వల్లనే నేను మృత్యుద్వారానికి సమీపంలో ఉన్నాను. అతని వల్లనే ముందుకు సాగలేకపోయాను.— ఆలోచనలన్నీ స్తంభింప జేసుకున్నాను.–నిస్సహాయురాలనైనాను.

బుద్ధిపూర్వకంగా నిర్లక్ష్యం జరిగింది— గతించిన విస్మృత గీతంలాగా నేనిక్కడ మరణిస్తాను. నేను మరణించడానికి వీరంతా ఎందుకు దోహదం చేస్తున్నారు?

1976 ఆగస్టు 4:– ఎవరూ రాలేదు. గతరాత్రి ఒంటిగంటకు తీవ్రంగా ఉబ్బసం తెరవచ్చింది. ఒక ఇంజక్షన్ యిచ్చాక మూడుగంటలకు నిద్రపట్టింది. ఐదుగంటలకే మెలుకవ వచ్చింది. చాలా దుర్దినం!

1976 ఆగస్టు 5:– బాధాకరమైన వీర్యవిడుపు– తీవ్రమైన ఉబ్బసం—రెండు "కాంపోస్" మాత్రలను పంపటం తప్పించి ఎవరూ రాలేదు. "నా డాక్టరు పేరు ఏమిటో ప్రభుత్వానికి కావాలట" అని ఆ సాయంత్రం వేణుగోపాల్ చెప్పాడు. ప్రాతఃపూర్వకంగా వస్తేతప్ప నేనేమీ నమ్మటంలేదు.

1976 ఆగస్టు 6:– ఆస్పత్రికి పంపలేదనే నెపంతో నేను ఆహారం మానివేసినట్లు పబ్లాభికి తెలియజేయవలసిందిగా కొంతమంది 'మీసా' డెటినూల్తో జైలుసూపరింటెండెంట్ చెప్పాడట– అసంగతం–తెలివితక్కువతనం ... అని ఎంత అబద్ధం!– తెలివిమాలిన అబద్ధం! నిరాహారదీక్షను ఆఖరు గత్యంతరంగా మాత్రమే ఉపయోగించాలని 'మీసా'డిటెన్యూ మిత్రులు నాలో చెప్పటంలో మూర్ఖం ఆశ్చర్యం లేదు. నన్ను ఎన్ని బాధలు పెట్టారో వాళ్ళకి తెలియదు. నాకు 'మీసా' నిబంధనలను కూడా తెలియనీయకుండా చేశారు. 'సి' తరగతి ఖైదీలతో పాటు, నన్ను కిటికీలు రెండు గదుల్లో బంధించవలసిన అవసరంలేదు, 'మీసా' డిటెన్యూలతో పాటు 'ఎ' లేక 'బి' వార్డులలో నాకొక గదిని ఏర్పాటు చేసి ఉండపలసింది. ఇక్కడ నాతో మాట్లాడడానికి పురాకవస్తువు లేదు. కాస్త బయటి యిటు ఎడపటానికిగాని మంచి గాలి పీల్చుకోవడానికి గాని, ఉత్తర ప్రత్యుత్తరాలుగాని అవకాశం లేదు.

'మీసా' నిబంధనలు కొంత న్యాయంగాను ఉదారంగానున్నాయని నాకు తెలుసు. కాని వీటిని బాధించడానికి, ఖర్చులు తగ్గించడానికి ఈ వ్యక్తి నాపై కొత్త నిబంధనలు అమలు పరిచాడు. నన్ను బాధలు పెట్టడానికి వీలుగా నాకున్న హక్కులను గురించి నాకు తెలియనివ్వకుండా చేశాడు. 'మీసా' డెటినూల ప్రకారమే నన్ను ఉంచితే తన ఆటలు సాగవని గ్రహించాడు. 'మీసా' డెటినూలందరూ సహృదయులు—నన్ను ఆదరంగా చూచేవారు. నాకప్పుడు ఒంటరితనం ఉండేది కాదు. బహుశా వక్రబుద్ధి కలవాడు కాబట్టే, కావాలని ఇక్కడ నిర్బంధించి బాధలు గురిచేశాడు. భగవంతుడా! చెల్లాంతే ఏమీ జరుగకుండా అని భీతిల్లుతున్నాను. ఏ కొద్ది వర్గతిలో అతడు (జైలు సూపరెంటెండెంట్) హింసిస్తాడో కదా!

ఒక ఉత్తరాన్ని అర్జంటుగా ఇన్స్పెక్టర్ జనరల్‌కు ఇవ్వవలసించిగా పటేల్ అనే జైలరును అడిగాను. నా నుంచి ఒక ఉత్తరం తీసుకువెళ్ళినట్లు అదను సంతకం పెట్టాలని కూడా అన్నాను.

పటేలు వచ్చి "మీరు వ్రాసిన ఉత్తరాలు ఎప్పుడూ ఎక్కడికీ పంపటం జరగలేదనేది యదార్థం" అని చెప్పాడు.

1976 ఆగస్టు 7:– క్రితంరాత్రి మళ్ళీ ఉబ్బసంతెర. దిక్కుమాలినరోజు! డాక్టరు ప్రతిరోజూ వస్తాడు. అతడు మంచివాడే. ఇన్‌స్పెక్టర్ జనరల్ లాలేదు.

1976 ఆగస్టు 8:– రాత్రంతా తెరపిలేకుండా ఆయాసం. ఏదో ఒక నిర్ణయానికి వారు వస్తారని భగవంతుని కోరుతున్నాను.

1976 ఆగస్టు 9:– దగ్గు ఆగకుండా వస్తున్నది. మందులు వాడుతూనే ఉన్నాను. నిద్ర లేకపోవటం వల్ల దుర్భరంగా ఉంది.

1976 ఆగస్టు 10:– క్రితంరాత్రి దగ్గు ప్రారంభంఅయింది. మళ్ళీ నా శ్వాస నాళాల్లో క్రిములదోషం చేరింది. ఆందోళనగా ఉంది. కోపాల్కా, నంద, పట్టాభి నన్ను చూడటానికి వచ్చారు—సంతోషం—కాని వ్యాధి విషమ స్థితిలో ఉంది.

1976 ఆగస్టు 12:– క్రితంరాత్రి ఉబ్బసం తెర వచ్చింది. మామూలు మందులు పుచ్చుకున్నాను; ఇంకా కఫం పడుతూనే ఉన్నది.

1976 ఆగస్టు 13:– చెడ్డరాత్రి—తీవ్రమైన ఉబ్బసం తెర

సూపరింటెండెంట్‌తో కలిసి ఇన్‌స్పెక్టర్ జనరల్ వచ్చారు. "నేను దాదాపు మరణావస్థలో వుంటే మీరు యిప్పుడు వచ్చారు" అని అన్నాను. "కాదు కాదు నేను తీరిక లేకుండా వున్నాను" అని ఆయన అన్నాడు. "మీ సూపరింటెండెంట్ నా బాధలన్నిటికీ కారణం" అన్నానేను. ఐ. జి. అతన్ని బయటికి పంపివేశాడు.

1976 ఆగస్టు 14:– మానసిక వేదనతో తీవ్రమైన నిస్పృహలో వున్నాను–కనీసం ఇప్పుడైనా ఇన్‌స్పెక్టర్ జనరల్ నన్ను విడుదల చేయడానికి ఏదైనా చర్య తీసుకోవాలి. లేకపోతే ప్రభుత్వానికివిజ్ఞాపన చేసుకోవలసివుంది.

1976 ఆగస్టు 16:– నేను ఆనారోగ్యంగా వున్నాను. పాటిల్ వచ్చి నాకు పొంట్లో ఎట్లా వున్నదని అడిగాడు. కళ్యాణమ్మతోను, గడ్డంపున్న ఒక ముస్లిం పోలీసుతోను తరువాత సూపరింటెండెంట్ వచ్చాడు. నా వంక చూచి, నేనేమీ మాట్లాడకపోయేసరికి పంకా వంక చూస్తూ 'నీకెలావున్నది,' అని అడిగాడు.

"మిస్టర్ చటర్జీ! ఇన్‌స్పెక్టర్ జనరల్‌గాని, మీకంటే పై అధికారిగాని సమక్షంలో ఉంటేనే, మీరు నాతో దయచేసి మాట్లాడండి! లేకపోతే, నేను మర్యాద లేకుండా మాటాడానని మీరు ఆరోపిస్తారు" అని మర్యాదగా చెప్పాను. "అయితే నీవు నాతో మాట్లాడవద్దు. నేను నీతో మాట్లాడను" అని చటర్జీ అన్నాడు. అతడు నాతో మాట్లాడకపోతే నాకు వచ్చే నష్టం ఏమీలేదు. అతను ఎక్కువగా మాట్లాడడు–కాని వెన్ను చాటున చాలా ఘోరమైన కృత్యాలను చేస్తాడు. అతడు క్షేమసమాచారాలను దయాస్వభావంతో మర్యాదగాగాక, అహంకారంతో అడుగుతాడు. ఎంత చీదర మనిషి! ఐ. జి. ముందు సక్కగా వినయంతో ఉంటాడు. అతన్ని అసహ్యించుకొంటున్నాను. అతడొక పురుగుతో సమానం అని నా భావం.

1976 ఆగస్టు 19:– నేడు అందరికీ ప్రశాంతంగాఉన్నది. నాకు మాత్రం బాధ, ఆపేక్ష ఉన్నాయి–నా కుమారుని చూడాలని, అతనితో మాట్లాడాలని, అతను దేశం నుంచి వెళ్ళిపోయే ముందు కొన్ని రోజులు అతనితో గడపాలని వుంది.

నా కుమారుడు విదేశానికి వెళ్ళిపోతున్నాడు. అతడు తిరిగి వచ్చేటప్పటికి పెద్దవాడవుతాడు. అతనిలో బాల్యదశను అప్పుడు చూడలేను. నేనెప్పుడు అతన్ని చూస్తాను? ఇంత కాలం నాకీ బాధంతా ఎందుకు? ఎందుకు?

1976 ఆగస్టు 20:– 12 వతారీకున ఐ. జి. వచ్చి వెళ్ళిన తరువాత నన్ను చూడటానికి ఒక్కరూ రాలేదు. ఐ. జి. నాకు సాయపడతాడని ఆశించాను–కాని ఆయన ఇంత వరకు ఏమి చేయలేదు. "మీసా" అంటే ఏమిటో శ్రీ బి. రెడ్డి స్పష్టంగా వివరించారు. నేను, ఎం. ఎస్. మీసా చట్టం క్రిందకు రాము. మమ్మల్ను ఎందుకు ఇక్కడ ఉంచినట్లు? మా వాదం సరైనదని నిరూపించుకోవాలి. ప్రభుత్వం నుండి కనీసం సంజాయిషీ కావాలని కోరుకుంటున్నాను.

ఈ ప్రపంచంలో నా పట్ల ఎవరికీ దయలేదు (నా కుటుంబసభ్యులకు కూడా). కోణార్క్ వెళ్ళిపోతున్నాడు. కారణం లేకుండా అంతా నన్ను వెలిపేస్తున్నారు. సాయం త్రమంతా ఎదురు చూచాను. వారెందుకు రాలేదు? ఎందుకు? ఎందుకు?

1976 ఆగస్టు 23:– కోణార్క్, నంద, పట్టాభి, విద్య వచ్చి ఒక అర్ధగంట మాత్రం ఉండి వెళ్ళారు. జీవితాంతం ఉండవలసిన అనురాగాన్ని అర్ధగంటలో త్రుంచివేసుకోవలసిందేనా?

1976 ఆగస్టు 24:– నేడు నన్ను చూడటానికి డి.ఐ.జి నుండి ప్రత్యేక అనుమతిని వారు పొందారు. కాని వారు నా దగ్గిరకు రాలేకపోయారు. నా కుమారుని చూడలేకపోయాను. ఓ భగవంతుడా! ప్రపంచంలో ఉన్న ఘోరపాపకార్యాలన్నిటితో చబిలానీని శపించినా తప్పులేదు. అతడు దుర్మార్గుడు. నా జీవితంలో అంతకు ముందు ఏ వ్యక్తినీ చెడుగా భావించలేదు.

1976 ఆగస్టు 25:– ఈ రోజు ఉదయాన కోణార్క్ విదేశానికి వెళ్ళాడు. భగవంతుడు అతన్ని రక్షించుగాక!

1976 ఆగస్టు 26:– దురదృష్టం!

1976 ఆగస్టు 27:– ఎంత దురదృష్టం!

1976 ఆగస్టు 28:– ఐ.జి. వచ్చాడు. పానగొట్టే పప్పు, బఠాణీలు, ఉడికించిన కేబేజ్ దుంపలు— ఆహారం ఎలా ఉన్నా సరిపెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాను— కాని ఎంత కాలం!

* * *

స్నేహ ఆరోగ్యం క్రమక్రమేణా క్షీణించసాగింది. ఉబ్బసం తెరలు విడవకుండా వస్తూనేవున్నాయి. ఆంతరంగిక వైద్యుని సహాయం ఆమెకు అందనివ్వలేదు. ఉబ్బసానికి తాత్కాలిక ఉపశమనం కలిగించే ప్రహ్లాద భూయిష్టమైన కార్టిసోన్ ఇంజక్షన్‌లను ఆమెకు ఇస్తూవచ్చారు. క్రమక్రమేణా బలహీనత ఎక్కువ అవ్వతున్నదనీ, ఛాతీలో ఎడం ప్రక్క నొప్పివస్తున్నదని, అప్పుడప్పుడుస్పృహతప్పుతున్నదని ఆమె డైరీలో స్పష్టంగా వ్రాశారు. రెండుసార్లు ఆమెకు తీవ్రంగా నొప్పివచ్చింది. తరువాత జరిగిన దానినిబట్టి, ఆమె వ్రాసిన దానినిబట్టి, ఆమెకు ఆ రెండుసార్లు గుండెపోటు జైలులోనే వచ్చినట్లు విశదం అవ్వతున్నది.

ఆఖరుకు ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని అందరికీ సుస్పష్టం అయింది. మొట్టమొదట ఆమెను ఒక నర్సింగ్ హోంకు తరలించాలని జైలు అధికారులు భావించారు. ఆమె మరణించనున్నదని అవగతం అవగానే, వారు కొత్తగా మరొక నిర్ణయానికి వచ్చారు. పెరోల్‌మీద ఆమెను యింటి వద్దకు పంపించివేశారు.

ఆమెకోసం కుటుంబసభ్యులు వెళ్ళినప్పుడు, వారితో వెళ్ళడానికి ఆమె తిరస్కరించారు. పరిస్థితి ఏమిటో తెలియని అమాయకురాలైన స్నేహ, తనను పెరోల్ మీదగాక, పూర్తిగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కుటుంబసభ్యులు ఆమెను కష్టంమీద యింటికి వచ్చేలాగున ఎలాగో ఒప్పించారు.

ఇన్నాళ్ళు ఆమెను పెరోల్‌మీదగాని, పూర్తిగాగాని విడుదల చేయించి వైద్యసహాయం అందించాలని అధికారులపై కుటుంబసభ్యులు వత్తిడితెచ్చారు. ఇప్పుడు వారి ప్రయత్నాలు ఫలప్రదమైనాయని వారు విశ్వసించారు. స్నేహలత వ్యాధికి సంబంధించిన రికార్డును జైలు అధికారులు వెల్లడించకుండా దాచిపెంచారు. జైలులో ఆమె అనుభవించిన అనారోగ్య పరిస్థితిని గురించిగాని, ఆమె గుండె దెబ్బతిన్న విషయంగాని జైలు అధికారులు ఆమె కుటుంబసభ్యులకు తెలియజేయలేదు. స్నేహ తాను జైలులో పడిన బాధలను గురించి కొద్దిగా కూడా వెల్లడించేదికాదు.

ఇంటికి తిరిగి వచ్చిన మధురక్షణాలలో తాను జైలులో అనుభవించినపీడకలలవంటి నరకయాతనల పరుగును మరిచిపోవాలని ప్రయత్నించింది. ఒంటరిగా తాను జైలులోరాత్రిం బగళ్ళు అనుభవించిన తీవ్రమైన ఉబ్బసం తెరలను గురించి

గాని, తాను పొందిన మానసికక్షోభను గురించిగాని ఆమె మాట్లాడేదికాదు. జైలులో ఇంకా దుర్భరజీవితాన్ని అనుభవిస్తున్న స్త్రీ నిర్బంధితులను గురించి, ముఖ్యంగా వ్యభిచారిణుల దుస్థితిగురించి బాధపడేది. జైలులో వారికి ఆమె ఆటలు పాటలు నేర్పేది. ఆమె వారికి విశ్వాసపాత్రురాలై, వారి స్థితిగతులను మెరుగుపర్చడానికి జైలు అధికారులతో పోరాటం జరిపేది. ఆమె తన గురించి ఏమీ మాట్లాడకుండా, యింకా జైలులో క్రుగ్గిపోతున్న అభాగ్యులకు అందించవలసిన సహాయం గురించి ఆలోచించేది. ఆమె వ్యక్తిగతమైన బాధామయమైన దుస్వప్నం ఇంకా సమాప్తికాలేదు. ఇంట్లోవుండి మధురానుభూతులను, స్వేచ్ఛావాయువులను కొన్నిరోజులు ఆమె అనుభవించింది. ఆమె పెరోల్ ఒక నెలమాత్రమే వున్నది. రోజులు త్వరగా గడిచిపోవడం ప్రారంభమైంది. వారుచేసిన అభ్యర్థనలకు ప్రశ్నలకు ప్రత్యుత్తరం లేనేలేదు. జైలుకు తిరిగి వెళ్ళడానికి ఆమె సిద్ధపడుతుండగా, క్రమేణా ఆమెలో తిరిగి నిరాశానిస్పృహలు ఆవరించినాయి. ఆమె ముఖంలో తిరిగి విషాదం గూడుకట్టుకొన్నది. వేదన,ఆవేదన ఆమె కళ్ళల్లో ప్రతిబింబిస్తూనే వున్నాయి.

చివరిరోజున ఉత్తరువు వచ్చింది. ఆమెతోపాటు మీసా చట్టంక్రింద నిర్బంధితుడైన ఒక వ్యక్తిని ఆరోజే విడుదల చేశారు. ఆ వ్యక్తి వచ్చి ఆమెకు కూడ విడుదల లభించిందనే వార్త అందచేశాడు.

అనేక మాసముల తరువాత మొట్టమొదటిసారిగా స్నేహ స్వేచ్ఛావాయువులను పీల్చగలిగింది. తనకు స్వేచ్ఛ లభించిన ఆ నిముషంనుండి తనకు ప్రీతికరమైన పనులలో నిమగ్నమైంది. వెట్టి ఆనందంలో ఆమె తలమునకలై ఉండటాన్ని గమనించి ఆమె కుటుంబసభ్యులు ప్రేమతో నిట్టూర్చారు. స్నేహకు హృద్రోగం దాపురించిందనీ, ఆమెను అదుపులో ఉంచాలని వారెవ్వరికీ తెలియదు. విడుదలై ఐదురోజులు గడిచిందో లేదో ఆమెకు తీవ్రమైన గుండెపోటు వచ్చింది.

1977 జనవరి 20వ తేదీన స్నేహ భౌతికప్రపంచాన్ని శాశ్వతంగా వదలివెళ్ళింది.

ఏ అనుబంధం

పెరోల్‌మీద విడుదలైన తరువాత, జైలులో యింకా దుర్భరజీవితాన్ని గడుపుతున్న 'సి' తరగతి ఖైదీలను గురించి ఎప్పుడూ ఆందోళన వ్యక్తపరచేది. తనను కలుసుకొన్న వారందరితోను, తాను జైలులోపడ్డ కష్టాలను గురించి చాక, 'సి' తరగతి ఖైదీల బాధలను గురించి వివరించేది. ఈ అభాగ్యజీవులను గురించి స్నేహ కొన్నివిషయాలు ప్రచురించాలని తలపెట్టింది-కాని అది నెరవేరకముందే ఆమె మరణించింది. తనతోపాటు నిర్బంధింపబడిన ఖైదీలను గురించి ఆమె జైలులో వ్రాసింది సంక్షిప్తంగానే అయినా, సెంట్రల్‌జైలులోని వారి జీవితాన్ని మనకు కళ్ళకుకట్టినట్లు చిత్రించడం జరిగింది. ఈ దిగువపేర్కొన్న భాగాలు ఆమె వ్రాసిన దానినుండి గ్రహింపబడినాయి:-

1. తేదీ లేనిది:-

ఎం.ఎస్‌కు జరిగిన అన్యాయానికి నాకు విపరీతమైన ఆగ్రహం, బాధ కలిగాయి. కనికరించదగిన ఆ బాలికల బాధామయగాధలను నేను వినకుండా వుండాలని జైలు అధికారులు ప్రయత్నం చేసేవారు. వారిని ఉపయోగించుకొనే పురుషులే గాకుండా, పోలీసులు అధికారయంత్రాంగము కూడా ఆ బాలికలను బెదిరించి భయాన్ని కలుగజేస్తున్నారు. వారి బాధలను వినటం, సహించటం హృదయవిదారకమైన ఘోరమైన అనుభూతి.

2. తేదీ లేనిది:-

నూర్జహాన్ 21 సంవత్సరాల యువతి. ఆమెకు నాలుగేళ్ళ కూతురు ఉన్నది. తన కూతురుతోను, 12 ఏళ్ళ తమ్మునితోను ఆమె సినిమాకు వెళ్ళింది. ఆమెను స్టేషనుకు రమ్మని పోలీసులు ఆజ్ఞాపించారు. నేనెందుకు రావాలని ఆమె తిరస్కరించింది. విటులను ఆహ్వానిస్తుండగా మేము చూచామని ఆమెకు చెప్పారు. అది అబద్ధమని ఆమె చెప్పింది. ఆమెను పోలీసువాన్ దగ్గరకు తీసుకువెళ్ళి 150 రూపాయలు అడిగారు. తన దగ్గర 25 రూపాయలే ఉన్నాయని ఆమె అన్నది.

అయితే కోర్టులోనే జవాబు చెప్పుకుందువులే అని తీసుకొని వెళ్ళారు. ఒకసారి జైలుకువస్తే, ఇక వారిని దోషులుగానే జమకడతారు. తరువాత నడిచివెళ్తున్నా, సినిమాకు వెళ్ళినా, ఎక్కడైనాసరే పట్టుకొంటారు.

3. జులేకా అనే 24 సంవత్సరాల యువతి. ఆమెకు తల్లి ఉన్నది. తండ్రి మరొక వివాహం చేసుకొన్నాడు. జులేకాను ఆమె తండ్రి కొట్టి హింసించేవాడు. ఆమె సవతి తల్లి కూడ క్రూరమైనది. అందుచేత ఆమె బెంగుళూరు పారిపోయి వచ్చింది. ఒక్కడ తారసపడిన ఒకవ్యక్తి ఆమెను ఉంచుకొన్నాడు. బాధలు పడుతున్న ఆమె సొంతతల్లి ఆమె దగ్గిరకు వచ్చింది. ఆ తల్లికి అనారోగ్యం; పనేమీ చేయలేదు. అందుచేత గత ఏడేండ్లనుంచీ ఆమె తల్లి ఆమెతో ఉంటున్నది. ఆమె వ్యభిచారం చేస్తూ తనమీ తన తల్లినీ పోషించుకుంటున్నది. ఒక రోజున పోలీసులు ఆమెను పట్టుకొని రాజాజీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్ళి కొట్టి, హింసించి, డబ్బు ఇవ్వమని అడిగారు. ఆమె దగ్గిర డబ్బేమీ లేనందున జైలులో పెట్టారు. ఆమె ఇక్కడ ఒకనెల నుంచి ఉంటున్నది.

గమనిక:– ఈ నరకకూపంలో ఉన్న ఖైదీలలో అనేకమందితో స్నేహలత చనువు ఏర్పరచుకొన్నది. వ్యభిచారిణులు, హంతకురాళ్ళు, ఇతర దోషుల అంతులేని కథలను పనిమెప్పటికీ వినలేక పోయేవారము. జైలులో వారి దుర్భర పరిస్థితులను స్నేహ ఈ విధంగా వర్ణించారు:–

4. బెంగుళూరు సెంట్రల్ జైలులోని స్త్రీ ఖైదీలనుచాలా అమానుషంగా చూస్తున్నారు. పొరుగుదేశ రాజకీయ ఖైదీలను మెరుగ్గా చూస్తున్నారు. స్త్రీ నిర్బంధితులను విపక్షతతో చూస్తున్నారు.

ఎ) భోజన విరామ సమయాల్లో తప్ప రోజంతా స్త్రీ ఖైదీలతో రాగి, బియ్యం శుభ్రం చేయిస్తున్నారు. మిగిలిన సమయంలో గదులు కడిగించడం, ఊడ్పించడం, చేస్తున్నారు. వారికి క్షణం విశ్రాంతి లేదు.

బి) అనారోగ్యకరమైన ఆహారాన్ని, ఒరేపకమైన ఆహారాన్ని ఇస్తున్నారు. ఆ ఆహారంలో నూటికి నూరు శాతం పిండిపదార్థాలే–మాంసకృత్తులు, లవణాలు, పండ్లు, కూరగాయలు లేనేలేవు. టీపి, కాఫీ, టీ లాంటివి ఉండనే ఉండవని వేరే చెప్పక్కరలేదు. గంజి మాత్రం మంచిది ఇస్తారు; కాని అదంతా పిండిపదార్థమేగా!

సి) వారికి త్రాగడానికి, స్నానం చేయడానికి నీటిని కొన్నిగంటలు మాత్రమే సరఫరా చేస్తారు. జైలులో నీటి పంపులను ఎందుకు పెట్టరు? బెంగుళూరు నగరంలో పుంకి నీటికి కొరతలేదే? వారికి త్రాగడానికి, స్నానం చేయడానికి బానిసు మాత్రమే ఇస్తారు. దీని వలన నా పొంటికి దురద కూడా వచ్చింది.

డి) ఈ నరకకూపం నుంచి స్త్రీ ఖయిదీలను బయటకు రానివ్వరు. జైలు ఆవరణలో ఒకచెట్టుగాని, పచ్చిక బయలుగానిలేవు. జైలు ఆవరణలో కూడ వారిని ఎందుకు తిరగనివ్వరు? 20వ శతాబ్దంలో కూడ పురుషుల కంటే స్త్రీలను నీచాతినీచంగా చూడవలసిందేనా? స్త్రీలు కూడా మనుష్యులు కారా?

ఇ) ఇక్కడ విశ్రాంతి కోసం ఏలాంటి కార్యక్రమాలు లేవు. చలన చిత్రాల ప్రదర్శనగాని, సంగీత కార్యక్రమాలుగాని, వృత్తి పనులుగాని, ఇతర భాషలు నేర్పడంగాని ఏమీ లేవు. నిర్ణీత సమయాలలో లోపలకు బయటకు తోలబడే పశువుల మందవలె ఖయిదీలనుచూస్తున్నారు. "బయట"కు అంటే, వాళ్ళ గదుల ముందున్న 10 అడుగుల వైశాల్యమున్న ఇరుకైన సిమెంట్ కాంపౌండులోకే మాత్రమే!

ఒక స్త్రీ ఖైదీ జైలులోకి రాగానే, అందరి ముందు నగ్నంగా పరీక్ష చేస్తారు. ఒకస్త్రీగాని పురుషుడుగాని శిక్షింపబడితే, ఆ బాధే చాలు. ఆ వ్యక్తి శరీరాన్ని శల్యపరీక్ష చేసి అవమానించాలా? ఇటువంటి విపరీతమైన సాంప్రదాయాలకు కారకులెవరు? జైళ్ళు సూపరింటెండ్లు, ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు. ఈ దుర్భర పరిస్థితులను మెరుగు పరచవలసిన అవసరం లేదా? ఈ లోకంలో పుట్టిన, ప్రతి మానవుని లక్ష్యం ఏమిటి? ఏ దోషమూ లేని సంపూర్ణత్వం వైపుకు మానవజాతిని కొంతవరకు పురోగమింప జేయటమే

కదా ప్రతిమానవని లక్ష్యం: మానవని అనుభూతుల లోలో ఒనల ప్రమాణాను తనకు సాధ్యమైనంతవరకు పెంచవల సిన బాధ్యత ప్రతివ్యక్తి మీద, ఉన్నది

5. 1976 జూన్ 9వ తేదీ:—

ఇక్కడ నేను కనీసం కొంతైనా సాధించాను. స్త్రీ ఖైదీలను కొట్టి హింసించే ఘోరమైన పద్ధతికి స్వస్తి చెప్పించాను. వారికిచ్చే ఆహారంలో కూడా కొద్ది మెరుగుదల కనబడుతూంది. నీటి సరఫరా ఘోరంగా ఉన్నా, నీటి కొళాయిలు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు— ఫరవాలేదు. అన్నిటి కంటే ముఖ్యం స్త్రీ ఖైదీలలో భయాన్ని కొంతవరకు తగ్గించ గలిగాను.

వారు ఇప్పుడు బియ్యాన్ని, రాగిని, రోజల్లా కాకుండా పగం కాలంలోనే ఉడ్రపరుస్తున్నారు. వారిని ఆడుకోవల సిందిగా నేను ప్రోత్సహించాను: మధ్యాహ్నం విరామ సమ యాలలో వారు బాగానే ఆడుకొంటున్నారు. స్త్రీల ఖైదీలకు ఇచ్చే ఆహారం కొద్దిగా మెరుగయ్యే వరకు, నేను 9 రోజులు నిరాహారదీక్ష వహించాను.

* * *

గమనిక:—జైలులోని స్త్రీలకు స్నేహ చదవడమూ, వ్రాయ డమూ నేర్పింది. వారికోసం ఆమె నాటక పోటీలను కూడా నిర్వహించింది. ఆమె పోరాటం సలిపిన అనేక సమస్య లలో ఒకదాన్ని గురించి చెప్పవలసి ఉన్నది. ఆ ఖైదీలలో ఒక గర్భిణీ ఉన్నది. ఆమెను సకాలంలో ఆస్పత్రిలో చేర్చ వలసిందిగా స్నేహ అధికారులను కోరింది. కాని, ఆమెను ఆస్పత్రిలో చేర్చే సమయం ఆసన్నం కాలేదని అధికారులు చెప్తూ వచ్చారు. ఆమె జైలులోనే ప్రసవమంది. కష్టమైన కాన్పు కావటం వలన విపరీతమైన రక్తస్రావం వలన ఆమె పరిస్థితి ప్రమాదావస్థకు చేరుకున్నది. స్నేహ తిరిగి మరొక సారి అధికారులకు విజ్ఞప్తి చేసిన మీదట, ఆఖరుకు తల్లిని, బిడ్డను ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె ఆస్పత్రినుండి తిరిగి వచ్చాక, తల్లి బిడ్డను పేర్వేరు గదుల్లో ఉంచాలని స్నేహ మళ్ళీ పోరాడవలసి వచ్చింది. అంటురోగాలతో బాధ పడు తున్న స్త్రీలు ఉన్న గదిలోకే ఈ పసిబిడ్డను కూడా ఉంచితే ప్రమాదమని ఆమె వాదించింది. ఆమె తన డబ్బుతో పాల పొడి కొని ఆ పసిబిడ్డకు అందించింది. "అటువంటి వాళ్ళకు ఇవ్వదగిన పట్టింపు లేదు" అని ఆ పాలపొడిని జైలు ఉద్యో గిని లాక్కొని వెళ్ళింది: ఓ ఖైదీ తరఫున ఆమె వాదిస్తే ఆ ఖైదీని జైలు అధికారులు మరింత క్రూరంగా చూస్తున్నారని స్నేహ గ్రహించింది.

జైలు ఉద్యోగిని జైలు అంతటికీ రాణి అన్నట్లు ప్రవర్తిస్తుంది. తనకు అనుకూలంగా ఉండని స్త్రీ ఖైదీలను భయపెడుతుంది. ఆ ఉద్యోగిని ప్రవర్తనపట్ల విచారణ జరి పించవలసిందిగా పై అధికారులకు స్నేహలత విజ్ఞప్తి చేసింది. ఆమె ప్రయత్నాలు ఎంతవరకు పలించాయో ఆమె మాటల్లోనే గ్రహిద్దాము.

* * *

1976 సెప్టెంబర్ 7వ తేదీ:— సోఫియా (జైలు ప్రధాన ఉద్యోగిని) తిరిగి వచ్చింది. వింత మనిషి: ఇతర ఉద్యో గినులతో ఆమెకు ఎప్పుడూ సరిపడదు....

1976 సెప్టెంబర్ 8వ తేదీ:— సోఫియా వింతగా ప్రవర్తి స్తోంది.... హే భగవాన్! ఆమె: తి మీద ఎందుకు అలా అరుస్తోంది? గదిలోకి రావద్దని యువకులంగరిమీదా అరు స్తోంది. ఆమె మతి పోయిన్నా చలించిందా? ఇద్దరు యువతులు ఏడుస్తూ నా వద్దకు వచ్చారు. నేనేం చేయాలి? ఆమెతో మాట్లాడమని చెప్పాలని వ్రాస్తే మంచిదనుకొంటాను. ఆమె తన అసలు స్వభావాన్ని ఇప్పుడు బయటపెడుతోంది. ఆమె అన్యాయంగా, కక్ష తీర్చుకొనే విధంగా ఎందుకు ఉంటోంది?— చెప్పాయికి ఉత్తరం వ్రాశాను....

1976 సెప్టెంబరు 9:. ఉదయం నుండి సాయంత్రం దాకా ఆమె పిచ్చికేకలు వేస్తూనే ఉన్నది. ఏడిరిస్తూ ఉన్నది. ఒక యువతి తలను గోడకేసి బాదింది— ఇంకో యువతి తల మీద కర్రతో అనేకసార్లు కొట్టింది. వాళ్ళ తలలపై బొప్పులు కట్టినాయి. ఏమిటీ విపరీతం: తనకు అనుకూలంగా ఉండే వారిని మినహా అందరినీ ఏడిరిస్తుంది—అందరినీ శోధిస్తుంది.

1976 సెప్టెంబరు 10:– యువతులందరూ భయభ్రాంతులై ఉన్నారు. దేశాయ్‌కు చీమకుట్టినట్టయినా లేదే? ఇంకా అతడు రాలేదు. అతనికి నేను ఫిర్యాదు చేసి రెండు రోజు లయింది.

1976 సెప్టెంబరు 10:

శ్రీ దేశాయ్‌గారికి,

నిన్న మధ్యాహ్నం మీరు జైయిలుకు వచ్చారని నాకు తెలిసింది. మీరు ఎందుకు నా వద్దకు వచ్చి చూడలేదో నాకు ఆశ్చర్యంగా వున్నది....మీరు విచారణ జరపటానికే వచ్చా రని విశ్వసిస్తున్నాను. నేను పాత పద్ధతులను అనుసరించే వ్యక్తిని. పీడించే వ్యక్తి సమక్షంలో పీడితులను ప్రశ్నించి విచారణ జరిపే పద్ధతి నేనెప్పుడూ వినలేదు—ఈ విధంగా విచారణలు జరపకూడదని నేను అనుకొంటున్నాను. ఈ పద్ధ తులు చాలా కొత్తవిగా కనిపిస్తున్నాయి. ఢిల్లీనుండి ఇలాంటి పద్ధతులను మీరు ఇటీవల పొందిన శిక్షణ సందర్భంలో నేర్చుకొని వుంటారనుకొంటాను....నిన్న జరిగింది నిజమైన విచారణ గనక అయినట్లయితే, మీరు గొప్ప నటుడై వుండాలి. మీరు గొప్ప నటులని నా భర్తకు సిపార్సు చేయాలి. నిన్న జరిగింది "ఉత్తత్తి" విచారణ. యువతుల మనసుల నుండి భయాన్ని తొలగించడానికి వాళ్ళను విడి విడిగా ఎందుకు ప్రశ్నించకూడదు? ఇక్కడి పరిస్థితులేమిటో మీరు మొదట వచ్చినప్పుడు తెలుసుకొన్నారు. నిన్న తెలు సుకొన్నది యదార్థం కాదు. మీరు న్యాయం చేకూరుస్తారా? యువతులను ఘోరంగా బాదటం గురించి నేను ఫిర్యాదు చేశాను. వాటిని గురించి మీరు వెంటనే విచారణ జరపాలి. రెండు రోజుల తరువాత కాదు వెంటనే జరపాలి. ఆ పద్ధ తిలో విచారణ జరపవద్దు.

భవదీయురాలు,

స్నేహలతారెడ్డి.

2 వ అనుబంధం—చికిత్స లాగా జరిగింది.

అయ్యా,

ఫిబ్రవరి 5వ తేదీన ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో శ్రీ జయ చంద్రన్ వ్రాసిన లేఖ చూశాను. బెంగుళూరు సెంట్రల్ జైయిలో నిర్బంధింపబడిన స్నేహలతారెడ్డికి, యితర, మీసా డిటెన్యూలకు ఏర్పాటు చేసిన సౌకర్యములు, వైద్యసహా యము గురించి నేను వివరించదలచుకొన్నాను.

శ్రీమతి రెడ్డి 1976 మే 7వ తేదీ నుండి నిర్బంధంలో వున్నది. ఆమె బాల్యం నుండి ఉబ్బసంతో బాధ పడుతూ వుండేది. 1976 మే 18వ తేదీన మొదటిసారిగా ఆమెను విక్టోరియా ఆస్పత్రి ఫిజిషియన్ పరీక్షచేసి, అవసరమైన మందులను వ్రాసి ఇచ్చారు. తరువాత 1976 మే 20, 26 జూన్ 18తేదీలలో విక్టోరియా ఆస్పత్రికి చెందిన వైద్య నిపుణులు ఆమెకు చికిత్స చేశారు. ఆమె కోరిన విధంగా 1976 అక్టోబరు 8 వ తేదీ నుండి ఆమె కుటుంబ వైద్యుని వైద్యపర్యవేక్షణలో ఉన్నది. కుటుంబ వైద్యుడు వ్రాసి యిచ్చిన మందులను ఆమెకు ప్రభుత్వం అందజేసింది. 1976 డిసెంబరు 14 నుండి ఆమె పెరోల్ మీద విడుదల చేయ బడింది. 1977 జనవరి 13న ఆమెపై నిర్బంధం తొలగించ బడింది. 15×20 అడుగుల వైశాల్యం కలిగిన గదిలో ఆమె ఉంచబడింది. స్నానాదికములకు సౌకర్యములు కూడా ఆ గదిలో ఏర్పాటు చేయబడినాయి. నిర్బంధంలో ఉన్నంత కాలము ఆమెకు యింటి నుండి ఆహారం వచ్చేది. అదిగాక వైద్యాధికారుల సలహాలననుసరించి ఆమెకు జైయిలు అధి కారులు పాలు, రొట్టె, పంచదార, కోడిగ్రుడ్లు, కోడి మాంసములను సమకూర్చేవారు. ఆస్పత్రిలో చికిత్సగాక, ఆమెను ప్రతిరోజూ జైయిలు వైద్యసిబ్బంది, జిల్లాసర్జన్ పరీక్ష చేసేవారు.

మీసా డిటెన్యూలను నేరస్థులవలె చూచెడివారు కాదు. వారి ఆహారం, బట్టలు మొదలైన సౌకర్యాలను కలిగిస్తారు. వారు తమ ఆహారాన్ని తామే వండుకొనవచ్చు; లేదా యింటి దగ్గర నుండి తెప్పించుకోవచ్చును. నేరస్థులకు ఈసౌకర్యము లేదు. నేరస్థులచే పని చేయించడం జరుగుతుంది. డిటె న్యూలచే పని చేయించరు. ఈ యదార్థములు బహుశా ఆ లేఖ వ్రాసిన వారికి తెలియక పోవచ్చును.

ఆ లేఖలో ఆరోపించినట్లు మన రాష్ట్రంలోని జైళ్ళ పరిస్థితులు అమానుషంగా మాత్రం లేవని చెప్పగలను. ప్రతి జైలుకు ఒక అధికార పరిశీలకసంఘం వున్నది. ఆ సంఘ సభ్యులు జైలును దర్శించి, అచ్చటి కైదీల పరిస్థితి తృప్తికరంగా ఉన్నదీలేనిదీ పరిశీలిస్తారు. జైళ్ళకు సంబంధించిన రాష్ట్రసలహా సంఘం యిటీవల సమావేశమై, జైళ్ళయంత్రాంగమును గురించి తగుసూచనల నిచ్చింది. జైలునుండి విడుదలైన తరువాత ఖైదీలకు పునరావాసము కల్గించుటకు రాష్ట్ర ప్రొబేషన్ శాఖవారి తోడ్పాటుతో అనేక కార్యక్రమాలు చేపట్టటం జరుగుతున్నది.

సి. ఎస్. మల్లయ్య
జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్
బెంగుళూరు.

(1977 ఫిబ్రవరి 11వతేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించబడినలేఖ)

— o —

సరైన చికిత్స లేదు

అయ్యా,

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 11వతేదీ సంచికలో కీర్తిశేషురాలైన శ్రీమతి స్నేహలతారెడ్డిగారిని గురించి జెయిళ్ళయిన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మల్లయ్య వ్రాసినలేఖను చదివి, మేము కొన్నివిషయాలు తెలుపదలచుకొన్నాము.

శ్రీమతిరెడ్డి అనేకసార్లు వ్రాతమూలకంగాను, స్వయంగాను ఐ.జి.పి.కు విజ్ఞప్తులు చేసారని మాకు తెలిసింది. నిజానికి ఐ.జి.పి. అంచే శ్రీమతిరెడ్డికి సదభిప్రాయం ఉన్నది. ఆయనకు తెలియకుండా జెయిలుసిబ్బందిలో కొంతమంది వారిష్టం వచ్చినట్లు ప్రవర్తించడం జరిగింది. నిబంధనలను చట్టాలను ముక్కుసూటిగా పరిశీలించితే, శ్రీమల్లయ్య వ్రాసినది సరైనదేననిపిస్తుంది. కాని శ్రీమతిరెడ్డి మరియు యితర కైదీల విషయంలో ఆయన వ్రాసినవిషయాలు యదార్థానికి దూరంగా ఉన్నాయి.

శ్రీమతిరెడ్డికి అప్పుడప్పుడు ఉబ్బసం తెరలువచ్చే మాట నిజమే. కాని జైలులోవున్న పరిస్థితులవల్ల ఆమె ఉబ్బసం తెరపిలేకుండాను, అతి బాధాకరంగా తయారయింది. 15 × 20 అడుగుల గదిని ఆమెకు యిచ్చివుండవచ్చు; కాని ఆ గదిలో వాయుప్రసారము చాలా తక్కువగావున్నది. ప్రక్కనే వున్న మరుగుదొడ్డి మూలంగాను, చుట్టుప్రక్కల రాగి, బియ్యం శుభ్రపరుస్తుండటంవలన వచ్చే దుమ్ము వలన ఆ గదిలో గాలి కల్మషభూయిష్టమై వుంది. పై అధికారుల ఆదేశంవలనగాని జైలుసిబ్బంది నిర్లక్ష్యంవలనగాని, ఆమెను నిర్బంధకాల మంతటా 'సి' తరగతి కైదీలతోపాటు వుంచారు.

విక్టోరియా ఆస్పత్రికి తీసుకొని వెళ్ళినప్పుడు ఏడుగురు డాక్టర్లు ఆమెను పరీక్షించినట్లు ఆమె డైరీలో వ్రాసుకొనే వున్నది. కాని ఆమె ఉబ్బసవ్యాధి తీవ్రదశకు చేరుకొని బాధ పడుతుంటే, జైలు వైద్యుని సలహాను, ఆమె చేసుకొన్న విజ్ఞప్తులను అనుసరించి, ఆమెను ఆస్పత్రిలో చేర్చడం మాత్రం జరగలేదు. డాక్టర్లను రక్షించడానికి, లేదా వక్ర బుద్ధితో కూడిన సానుభూతితోగాని, అవసరమైనప్పుడు ఆమె స్వయంగా ఇంజక్షన్ చేసుకొనడానకి వీలుగా సిరెంజిని, ఇంజక్షన్లను ఆమెవద్ద వుంచారు. గుండెనుకూడా దెబ్బదీసే విధంగా అత్యంతప్రమాదమైన ఉబ్బసం తెర ఆమెకు జులై లో వచ్చింది. ఆ విషయం ఆమె శ్రీమల్లయ్యకు తెలియజేసింది కూడా. కుటుంబవైద్యునిచే ఆమెను ఒక్కసారే పరీక్షచేయనిచ్చారు. ఆమె వ్యాధి ప్రమాదదశకు చేరుకున్న మూడునెలలతరువాత మాత్రమే ఆయనను చూడనిచ్చారు. ఆ డాక్టరును ఆయన క్లినిక్‌లోను, తరువాత జైలుకొచ్చినప్పుడు మరొక అరగంటసేపు అనేక ప్రశ్నలతో విసిగించారు. అలావిసిగించిన తరువాతగాని, శ్రీమతిరెడ్డిని పరీక్ష చేయడానికి ఆయనకు అనుమతి లభించలేదు.

ఇంటిదగ్గిర నుండి ఆమెకు ఆహారం వచ్చిన మాట నిజమే కాని, నిర్బంధకాలంలో అన్ని రోజులు మాత్రం కాదు. ఆహారం యింటివద్ద నుండి తెప్పించుకొనడానికి జైలు అధికారుల అనుమతి కోసం ఆమె ఒకసారి నిరాహారదీక్ష పూన వలసి వచ్చింది. బాధతో బాగా నీరసించిపోయి, తన ఆహారాన్ని వండుకునే స్థితిలో లేని ఆమెకు రోజువారీగా కొన్ని సరుకులు యిచ్చి వూరుకోవటం సరిపోతుందా? రాజకీయ ఖైదీగా తన ఆహారం తానే వండుకోవడానికి అవకాశం, సౌకర్యం ఉన్నాయని ఐ. జి. చెప్పింది నిజమే. కానీ మృత్యువుతో పోరాడుతున్న దయనీయమైన స్థితిలో ఆమె వండుకుంటుందని ఆశించడం మానవత్వమేనా? జెయిలు సూపరెంట్‌ను గురించి ఐ. జి. కి ఫిర్యాదు చేసిన తరువాత ఆమె కుటుంబ సభ్యుల రాకపోకలపై ఆంక్ష విధించబడిన విషయం ఐ. జి. గారికి తెలుసా?

భవదీయులు

రెవరెండ్ కె. ఓ. అబ్రహాం

పి. లంకేష్

ఇండియన్ ఎక్స్‌ప్రెస్

1977 ఫిబ్రవరి 25.

3వ అనుబంధం

స్నేహలతారెడ్డి బొప్పాంజలి

—శ్రీ యు. ఆర్ అనంతమూర్తి

స్నేహలత మరణించిందంటే నమ్మశక్యం కావటంలేదు. వివిధ రంగాలలో ఉన్న ఆమె అసంఖ్యాక అభిమానులందరికీ ఆమె ఎప్పుడూ స్పష్టంగా జ్ఞాపకం ఉండగలదు. ఆమె అభిమానులలో సోషలిస్టు నాయకులు, మేధావులు, దేశీయ విదేశీయ రంగస్థల నటులు, రచయితలు, ముఖ్యంగా జీవితంలో ఒక అర్థం, పరమార్థం కోసం అన్వేషించే అనేకమంది యువతీ యువకులు ఉన్నారు. ఆమె వారిని తరచు తన తేజోవంతమైన, నిరాడంబరమైన డ్రాయింగ్ రూంలో కలుసుకుంటుండేవారు. ఎలాంటి అన్యాయాన్ని, అక్రమాన్నికూడా సహించలేని దేదీప్యమానమైన ప్రజ్వలిత వ్యక్తిత్వం ఆమెది. అటువంటి వ్యక్తిత్వం కాబట్టే, ఎటువంటి నేరారోపణలు లేకుండానే ఆమె జెయిలులో నిర్బంధింపబడింది. ఎనిమిది మాసాలపాటు ఒంటరిగా నిర్బంధంలో ఉండటంవలన క్షీణించిన ఆరోగ్యాన్ని గురించి తెలిసిన మా దృష్టిలో ఆమె మన తరానికి చెందిన మహత్యాగి, అమరజీవి. నిర్లక్ష్యంతోనూ, దుర్మార్గం పట్ల ఉదాసీనతతోను పాపపంకిలమైన ఒక విష వలయంలో బ్రతుకున్న మా బోటివారి ఆమె జీవితం, ఆమె మరణం కనువిప్పు కలిగించింది.

1976 డిసెంబరు 25న నేను ఆమెను చివరిసారిగా కలుసుకొన్నప్పుడు, ఆమె పెరోల్‌మీద ఉండటం వలన ఎంతో ఉల్లాసంగా ఉన్నట్లు కనబడింది. ఒంటరిగా ఆమె అనుభవించిన భయోద్వేగాలను గురించి, జెయిలులో వచ్చిన తీవ్రమైన ఉబ్బసం తెరలవలన ఆమె పడిన నరకయాతనలను గురించి తెలిసిన ఆమె సన్నిహితులు ఆమెను పెరోల్‌పై విడుదల చేయించడానికి ఎంతో కృషిచేశారు. జెయిలులో యింకా మగ్గుతున్న స్త్రీ ఖైదీల, ముఖ్యంగా వ్యభిచారిణుల విషాద జీవితం గురించి ఆమె ఎంతో బాధ పడింది. వారికి జెయిలులో ఆమె ఆటపాటలు నేర్పారు; వారి పరిస్థితులను మెరుగు పరచడానికి ఆమె జెయిలు అధికారులతో పోరాడారు. ఆమె తనను గురించి నన్ను మాట్లాడనీయలేదు. జెయిలులోఉన్న ఆభాగ్య స్త్రీలకు మనమేం చేయగలమని నన్ను అడిగేవారు. జెయిల్లో ఆమె అనుభవించిన తీవ్రమైన, అమానుషమైన బాధలవల్ల వికృతంగా తయారైన ఆమె సుందర వదనాన్ని చూడకుండా ఉండలేక పోయాను.

స్నేహ మరణించడానికి కారణమేమిటి? పురుష ఖైదీలను స్త్రీ ఖైదీ కలిసి మాట్లాడటం నిరోధించే మూర్ఖమైన చట్టానికి ఆమె బలి అయిందా? అదే జెయిలులో ఆమెకు సన్నిహితమైన రాజకీయ, మేధావి వర్గాలకు చెందిన స్నేహితులు మీసా చట్టం క్రింద నిర్బంధంలో ఉండటం జరిగింది.

ఎప్పుడు ముంచుకొస్తుందో తెలియని తీవ్రమైన ఉబ్బసం తెరలు భయాందోళనలను కల్గిస్తుంటే, తక్షణ సహాయం అందక పోవటంవల్ల ఆమె మరణించిందా? ఇతర స్త్రీ ఖయిదీలు అనుభవిస్తున్న నరక యాతనలను చూచి ద్రవించిన ఆమె సన్నిత హృదయం భగ్నమవటం వల్ల మరణించిందా? భారత దేశంలోని పురుషుల కాఠిన్యత ఉదాసీన వైఖరులకు ఆమె ఎప్పుడూ ఆందోళన చెందేది, ఈ విషయం మీదనే ఆమె "సీత" అనే సంచలనాత్మకమైన నాటకం వ్రాసింది.

మరల ఆమెను చూచినప్పుడు అంతా ఒకభ్రమగా తోచింది, ఆమె ముఖంలో సౌందర్యం, ప్రశాంతత తిరిగి తొణికిస లాడినాయి. ఆమె బాధలన్నీ మరణంతోనే సమాప్తమయి నాయి. అనేక మంది మిత్రులు- సోషలిస్టులు, కళాకారులు, రచయితలు,యువతీ యువకులు, శ్రామికులు, వారి నాయ కులు,- అందరూ అక్కడే ఉన్నారు. సోషలిస్టు రాజకీయ వాదులను, సృజనాత్మక కళాకారులను కలపాలని ఆమె ఎప్పుడూ ప్రయత్నించేది. వారిలో ఒక్కరు కూడా భోజనం చెయ్యకుండా, కనీసం ఒక కప్పు టీ త్రాగకుండా ఆ యింటి నుంచి బయటికి రావచ్చేవారు కాదు. ఆ రోజు కూడా మా అందరికీ అక్కడే భోజనం ఏర్పాటు చెయ్యబడింది. ఆమె కోర్కెకు అనుగుణంగా భోజనం చెయ్యవలసిందిగా స్నేహ భర్త శ్రీపట్టాభి పట్టుపట్టారు.

స్నేహ బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె ఇండియా లోను, స్పెయిన్‌లోను శిక్షణ పొందిన నాట్యకళాకోవిదు రాలు. నేను వ్రాసిన 'సంస్కార' నవల ఆధారంగా శ్రీపట్టాభి దర్శకత్వం వహించి నిర్మించిన 'సంస్కార' చిత్రం కన్నడ చలనచిత్ర పరిశ్రమలో ఒక సంచలనం సృష్టించింది. ఆ చిత్రంలో కథానాయిక పాత్రలో స్నేహ ప్రదర్శించిన నటన నాకు ఒక మరపురాని అనుభవం. స్నేహ, ప్రముఖ తెలుగుకవి అయిన తన భర్త పట్టాభితో కలసి, ఆ చిత్రాన్ని నిర్మించిన తరువాత అది నిషేధించ బడినప్పుడువారిరుషదులనిషేధంతొలగింపకోసం పోరాడారు. తుదకు ఆచిత్రానికి అత్యుత్తమ భారతీయ ఎవార్డు రాష్ట్రపతి స్వర్ణపతకం, యింకా అనేక అంతర్జాతీయ బహుమతులు లభించాయి.

మద్రాసులో రంగస్థలోద్యమానికి స్నేహ వెన్నెముకలా వుండేది. ఆమె కుటుంబం బెంగుళూరులో స్థిరపడిన తరు వాత, ఆ నగరంలోని సాంస్కృతిక రాజకీయకార్యకలాపా లలో ఆమె ప్రముఖ పాత్ర వహించింది. ఆమెచేపట్టిన ప్రతి పనిలోను-దర్శకత్వం వహించిన నాటకంలోగాని, ధరించిన పాత్రలోగాని, ఇంటిని తీర్చిదిద్దటంలోగాని, ప్రజలకు విని దాన్ని అందించటంలోగాని-తన భావనా చాతుర్యాన్ని ప్రద ర్శించేది. తన ప్రత్యర్థులకు బాధ కలిగించకుండానే, తన అభిప్రాయాలను మొగమాటం లేకుండాను, విమర్శనాత్మకము గాను వెలిబుచ్చేది. ఆమె జీవితంలో ప్రతిరోజూ చేసే అనేక పనులలో దయా, అనురాగం తొణికిసలాడేవి. రాజకీయ కళా రంగాలతో సమానంగా, యువతీ యువకుల వ్యక్తిగత సమ స్యలకు కూడా ప్రాధాన్యమిచ్చి, వాటికి పరిష్కారం చూపేది.

మన దేశంలోని గొప్ప సృజనాత్మక ఆలోచనాపరులలో ఒకరైన డా॥ రామమనోహర్ లోహియాకు స్నేహ సన్ని హిత మిత్రురాలిగాను, అనుచరురాలిగాను ఉండేది. ఆయన కోసం ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండే అభి మానులు కొంతమంది ఆయనకు ఉండేవారు. అయిను-స్నేహ కూడా ఆయనకు ప్రియమైన ఒక ఆశయసిద్ధికై ప్రాణాన్ని అర్పించింది. ఆమె కుమార్తె నందన మనోహరమైన వ్యక్తి, కళాకారిణి. ఆమె కుమారుడు కోణార్క్ మంచి భవిష్యత్తు కలిగిన సంగీతజ్ఞుడు. ఆమె భర్త శ్రీపట్టాభివంటి శాంత మైన స్వభావం కలిగిన వ్యక్తిని నేను చూడలేదు.

పీరితోపాటు అసంఖ్యాక మిత్రకోటిని ఆమె విడిచి వెళ్ళింది. ఆమె వదిలి వెళ్ళిన ఆశయం వారినందరినీ (కొంత మంది మిత్రులు యింకా జైల్లోనే వున్నారు) చైతన్య వంతులను చేస్తున్నది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్
1977 ఫిబ్రవరి 12

—*—

నివాళి సమర్పణలు

విజయకుమార్ సిన్హా : భగత్ సింగ్ సహచరుడైన గొప్పవిప్లవ కారుడు ప్రముఖ రచయిత. సోవియట్ భూమి నెహ్రూ అవార్డు గ్రహీత.

మధు దండావతే : భారత సోషలిస్టు ఉద్యమ ప్రముఖ నాయకులలో ఒకరు. భౌతికశాస్త్ర ఆచార్యులుగా బొంబాయి విశ్వవిద్యాలయంలో పనిచేసారు. ప్రస్తుతం కేంద్ర రైల్వేమంత్రి.

రబి రే : లోహియా అనుచరుడు. అఖిల భారత జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి.

ఎన్. ఆర్. తపస్వి : యువకవి. తపాలాశాఖలో ఉద్యోగం.

గండికోట వెంకటేశ్వర్లు : బెంగుళూరులో "ఆంధ్రప్రభ" దినపత్రిక ఉపసంపాదకులు.

జొన్నలగడ్డ రామలి గయ్య : స్వాతంత్ర్య సమరయోధుడు ప్రముఖసోషలిస్టు నాయకుడు.

రావెల అరుణ : వక్త. విప్లవ భావాలుగల యువతి, తెనాలి వి. యస్, ఆర్ కళాశాలలో లెక్చరర్ ఉద్యోగం.

నిఖిల్ : విప్లవకవి.

తుమ్మల చౌదరి : ప్రముఖ జనతాపార్టీ నాయకులు.

నార్ల వెంకటేశ్వరరావు : జగమెరిగిన జర్నలిస్టు.

వి. రమేష్ చౌదరి 'అరిగపూడి'గా వి ను తి కెక్కినప్రఖ్యాత హిందీ నవలా కారుడు.

కాళోజీ : అన్యాయం ఎక్కడున్నా దానితో గొడవ పడే కవి.

లైలా ఫెర్నాండస్ : ఎమర్జెన్సీ కాలంలో దమన కాండకు వ్యతిరేకంగా ప్రపంచ మంతటాశేఖాన్ని పూరించిన వీరనారి.

మధు లిమాయె : అఖిలభారత జనతా పార్టీ కార్యదర్శులలో ఒకరు. లోహియా సహచరుడు.

సి. జి. కె రెడ్డి బరోడా డైనమైట్ కేసులో ముద్దాయిగా ముద్ర వేయబడి నవాడు. జర్నలిస్టు,

ఆర్. ఏస్. అర్. ఉద్యోగం గుంటూరు జె కె. సీ కళాశాలలో. అడపాదడపా సాహితీ వ్యాసంగం.

రావెల సోమయ్య : లోహియా అనుచరుడు. స్నేహలతారెడ్డి కుటుంబానికి సన్నిహితుడు.

భారతవిప్లవపోరాటంలో— అజ్ఞాతవీరనారీమణులు

విజయ్‌కుమార్‌సిన్హా

లాహోరు కుట్రకేసులో సర్దార్ భగత్‌సింగ్ 'సన్నిహితు డు'గా 'అనుచరుడు'గా శ్రీ విజయకుమార్‌సిన్హాకు యావజ్జీవిత ద్వీపాంతరవాస శిక్ష పడింది. శిక్ష వేసిన న్యాయమూర్తి ఈయనను గురించి 'కుట్రకు నాయకుడ'ని, అఖిలభారత స్థాయిలో సంయుక్త విప్లవ వాదుల పార్టీని నిర్మించాడ'ని వ్యాఖ్యానించారు. శ్రీ సిన్హాగారు ప్రముఖ రచయిత. 'భారతీయ బాస్టీల్ అండమాన్సులో' అన్న ఆయన పుస్తకాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. 'సోవియట్ రష్యాలో నూతన మానవుడు' అన్న అతని మరొక గ్రంథానికి సోవియట్‌భూమి నెహ్రూ అవార్డు లభించింది!

* * *

క్రిందటి శతాబ్దపు చివరి భాగంలో ప్రారంభమై 1947 లో దేశం స్వతంత్రం అయ్యేవరకూ సాగిన భారతవిప్లవోద్యమం వరుసగా అనేకమంది విప్లవ వీరులను తయారు చేసింది. వారిలో ప్రముఖంగా చెప్పుకునేపేర్లు—చాపేకర్ సోదరులు, ఖుదీరామ్, కన్నయ్యలాల్, కర్తార్‌సింగ్, అష్ఫాకుల్లా, బిస్మిల్, సీతారామరాజు, భగత్‌సింగ్, చంద్రశేఖర్‌ఆజాద్, జతిందాస్, వినయ్, బాదల్. దినేశ్. సూర్యసేన్, సుభాస్ చంద్రబోస్ మొదలైనవి. మృత్యువును ఆలింగనం చేసు కొంటూ సుదీర్ఘంగా సాగిన ఈ పోరాటంలో విప్లవ వీరులు—స్వతంత్రంగా వుంచి తన భవిష్యత్తును తానేదిద్దుకోగల తమ దేశపు హక్కును గట్టిగా ఉద్ఘాటించారు.

భారతమాత పుత్రులు ఇలా ఆత్మాహుతులౌతున్నప్పుడు సీతా, సావిత్రి, ద్రౌపదీ—రాణ్యుల వీరవనితలూ, ఝాన్సీ రాణీల వంటి వీర వనితలను కన్న దేశపు తల్లులూ, కుమార్తెలూ ఇంటిదగ్గర చేతులు ముడుచుకొని ఎలా కూర్చో గలరు ? ప్రజా జీవితానికి దూరంగా—మౌనంగా విప్లవోద్యమ లక్ష్య సాధనకు వారూ తమ శక్తివంచన లేకుండా కృషి సలిపారు; రోజువారీ విప్లవ కార్యక్రమాలలో దృఢ సంకల్పంతో పాల్గొన్నారు. అనేక తీవ్ర ప్రమాదాలు ఉన్నప్పటికీ లెక్క చెయ్యకుండా వీరు ఆయుధాలూ—మందుగుండు సామగ్రి సరఫరా మార్గాలుగానూ, వార్తాహరులుగానూ సమాచార ప్రసారక విభాగాలుగానూ, పోలీసులనుండి కాపాడే సురక్షిత శిబిరాలుగానూ పనిచేశారు.

వీరిలో కొంతమంది ముందు వరుసల్లో నిలిచి పోరాటాలు కూడా సలిపారు. అమరులయ్యారు. తరుణ వయస్సులోని బాలికలకు విదేశీ ప్రభుత్వం దీర్ఘకాలిక శిక్షలను వేసింది. వారి జీవిత చరిత్రలు మన భారతదేశపు మహత్తరసంస్కృతి ప్రాభవాన్ని ఇనుమడింప చేశాయి.

బహిరంగ తిరుగుబాటు

కొన్ని ఎంపికైన ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘించి దేశవ్యాప్తంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించాలని 1930లో గాంధీజీ పిలుపు ఇచ్చారు. భారతీయ విప్లవకారులు తమ పోరాటాన్ని కూడా తీవ్రతరం చేశారు 1930 ఏప్రిల్ 18వ తేదీన చిట్టగాంగ్‌లో విప్లవవీరులు బహిరంగంగా బ్రిటిష్ ప్రభుత్వంమీద సాయుధ పోరాటాన్ని ప్రకటించి అక్కడ తాత్కాలికంగా స్వతంత్ర భారత ప్రభు

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. జలాలాబాద్ కొండల్లో బ్రిటిష్ సైన్యాలతో మొట్టమొదటి సంఘర్షణలో విప్లవశక్తులు విజయం సాధించాయి. ఈ సంఘర్షణలో 11 మంది అమరులయ్యారు. 13 పదకొండుమంది శరీరాలనూ మిషన్‌గన్ బుల్లెట్లు నిండుగా గాయపరిచాయి. శత్రుపక్షానికి కలిగిన నష్టం చాలా పెద్ద ఎత్తున సంభవించింది. దాదాపు 60మందికి పైగా వారు మరణించారు. అనేకమంది గాయపడ్డారు: అనేక హింసలకూ, అణచివేతలకూ గురి అవుతూ దాదాపు నాలుగు సంవత్సరాల పాటు నిరంతరంగా గెరిల్లా యోధులు పోరాటం సలిపారు,

చిటగాంగ్ కళాశాల విద్యార్థిని, తరుణ వయస్కురాలైన ప్రీతిలత- గెరిల్లాలలో ఒక్కర్తెగా ఉండేది. ఆమె తండ్రి గుమాస్తాగా ఉద్యోగం చేస్తూ నెలకు 50 రూపాయలు సంపాదించేవాడు. ఐదుగురు సంతానాన్ని పోషించాల్సిన బరువును మోస్తూ ఉండేవాడాయన. ఆయన ఆశలన్నీ తన ఈకూతురు పైనే పెట్టుకొన్నాడు. చదువు పూర్తిచేసి ఉద్యోగంలో చేరి తన బరువు భారాన్ని ఆమె తగ్గించగలదన్న ఆశలు పెట్టుకున్నాడు.

అయితే ప్రీతి వేరే మార్గాన్ని ఎంచుకున్నది. 1932 మే నెలలో ఒక కుగ్రామంలో విప్లవ శక్తుల చీఫ్‌కమాండర్ సూర్యసేన్ మరో ఇద్దరు నమ్మకస్తులైన లెఫ్టినెంట్లతోబాటు ఆమె ఉండగా గూర్ఖా సైన్యం కెప్టెన్ కేమెరో నాయకత్వాన దాడి జరిపింది. ఈ దాడిలో జరిగిన సంఘర్షణలో సూర్యసేన్ లెఫ్టినెంట్ లిద్దరూ నేలకూలారు. ప్రీతి-సూర్యసేన్-ఇద్దరూ పెనుతిమ్మరగుండా తప్పించుకొని పారిపోయారు.

ఆ తర్వాత సెప్టెంబరు 1932లో ప్రీతి మగవేషం ధరించి స్థానికంగా ఉన్న యూరోపియన్ల అస్సాం-బెంగాల్ క్లబ్ పైన-మరో తొమ్మండుగురు విప్లవవీరులకు నాయకత్వం వహించి మెరుపుదాడి జరిపింది. గెరిల్లాలు బాంబులు విసిరారు; తుపాకులు కాల్చారు. ఒక యూరోపియన్ మహిళ నేల కూలింది. మరో పదముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఒక్కరు మినహా-విప్లవవీరులంతా తప్పించుకొని పారిపోగలిగారు. తప్పించుకోజాలని ఆ ఒకే ఒకరు-విప్లవవీరవనిత- ప్రీతిలత ఆ తర్వాత ఆమె శవాన్ని స్వాధీనం చేసుకొన్న సైనికాధికారులకు-హిందూస్తాన్ రిపబ్లికన్ సైన్యం వారి కరపత్రం దొరికింది. బ్రిటిష్ పాలన అంతమయ్యేదాకా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం కొనసాగుతూ ఉండగలదన్న విస్పష్ట ప్రకటన ఆ కరపత్రంలో ఉన్నది.

కల్పనాదత్తు

కల్పనాదత్తు ప్రీతి స్నేహితురాలు. ఆమె కూడా విప్లవోద్యమంలో నిండుగా దిగింది. పోలీసు నిఘాను బాగా తీవ్రతరంచేసి, ప్రతిగ్రామంలో సైనిక శిబిరాలను నెలకొల్పిన సమయంలో-సూర్యసేన్‌కు సహకరించడానికి కల్పన సూర్యసేన్‌తోబాటు తిరుగుతుండేది. 1933 ఫిబ్రవరిలో గాజురాలా గ్రామంలోవీరినిపోలీసులు ముట్టడించారు. రెండుగంటలపాటు హోరాహోరీగాపోరాటంసాగిన తర్వాతసూర్యసేన్‌నిపట్టుకోగలిగారు. ఆపకుండా కాల్పులు కొనసాగిస్తూ-పోరాటం సాగించిన కల్పన-గ్రామంపైన కాల్పులు సాగిస్తూనే, తప్పించుకొని పారిపోగలిగింది.

పోలీసుల్తో రెండవసారి 1933 మేలో సాగిన ముఖాముఖి సంఘర్షణలో ఆమె పట్టుబడింది. ఈసారి కూడా మామూలు వరనే ఎదురు కాల్పులు సాగించారు. ముగ్గురు గెరిల్లా వీరులు ఈ సంఘర్షణలో మరణించారు. ఆమెతోబాటు తారకేశ్వర దస్తీదార్ కూడా అరెస్టయ్యారు. ఈ ఇద్దరి మీదా తర్వాత కోర్టులో కేసునడిచింది. దస్తీదార్‌కుమరణదండన, కల్పనకు యావజ్జీవ శిక్షపడ్డాయి. బాలికలను ఉరితీయడానికి ప్రభుత్వం భయపడేది. బ్రిటిష్ ప్రయోజనాలు భంగపడే విధంగా తీవ్రమైన దుష్పరిణామాలు రాగలవని ప్రభుత్వానికి తెలుసు.

ఆమె విడుదలయిన తరువాత రవీంద్రనాథ్‌టాగోరు ఆమెకు ప్రేమ పూర్వకమైన ఒక లేఖ రాశారు. మహాకవి రాసిన వాక్యాలు "చాలా కాలం తర్వాత మళ్ళీ స్వేచ్ఛను పొందావు....బాధలను సహించిన అనుభవం నీ జీవితాన్ని సంపూర్ణం చేయాలని కోరుతున్నాను నీకిదే నాఆశీస్సు" అని.

బెంగాలులోని ఇతర ప్రాంతాలలో కూడా బాలికలు చాలా పోరాటాలలో పాల్గొన్నారు. ప్రజలను చిత్రహింసలు పెట్టి కొమిల్లా జిల్లా మెజిస్ట్రేట్ స్టీవెన్స్ తీవ్రంగా అపఖ్యాతి పాలైన రోజులవి. అప్పటికే శాంతి-సునీతి అనే బాలిక లిద్దరూ పాఠశాలలను వదలి విప్లవపార్టీలో చేరిపోయారు. ఈ ఇద్దరి వయస్సూ 15 సంవత్సరాలకు మించదు. కార్యాచరణ భారం వారిపైన పడింది. 1931 డిసెంబరులో విజ్ఞాపన పత్రాలు సమర్పించదలచుకొన్నామన్న మిషతో ఈయిద్దరు బాలికలూ-గుండ్లు నింపుకున్న పిస్తోళ్ళను తమ దుస్తుల్లో దాచుకొని జిల్లా మెజిస్ట్రేటు బంగళాలోనికి ప్రవేశించారు. వాళ్ళను కలుసుకోవడానికని స్టీవెన్స్ బయటికి రాగానే ఈ బాలికలిద్దరూ పిస్తోలు కాల్పు కాల్చి అతన్ని నేలకూల్చారు. అయితే ఇద్దరు బాలికలనూ అక్కడేవున్న ఇతర అధికారులు పట్టుకొ నిర్దాక్షిణ్యంగా కొట్టారు. ఆ తర్వాత కోర్టుల్లో విచారణ జరుగడం వారికి యావజ్జీవ శిక్ష పడటం జరిగింది.

చిత్రహింసలు

జైల్లో అతి తక్కువరకం నేరస్థులను ఉంచే 'సి' తరగతి జైలులో సునీతిని పెట్టారు. బయట ఆమె తండ్రికి వచ్చే పింఛను మొత్తాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. ఆయన పింఛను మీద ఆధారపడి బతికేవాళ్ళు ఆ కుటుంబంలో చాలా మంది పిల్లలున్నారు. సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన బంధువులను పోలీసులు కష్టాలకు గురిచేశారు. సునీతి తమ్ముడు కుటుంబ పోషణకోసం డబ్బులు సంపాదించడానికి అహోరాత్రులూ కష్టపడి చివరికి టి.బి. వచ్చి మరణించాడు.

ఉజ్జాలామజుందార్ అనే బాలిక మరో విప్లవవనిత. డార్జిలింగ్‌లో రేసుకోర్సు మైదానంలో బెంగాల్ గవర్నరును మరికొందరితో కలిసి హత్య చేయడానికి ప్రయత్నించినదన్న ఆరోపణపై ఆమెకు యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష విధించారు.

1932లో మరో విప్లవవనిత, కలకత్తా క్రిస్టియన్ కాలేజీ పట్టభద్రురాలు దీనాదాస్- విశ్వవిద్యాలయం సెనెట్ హాలులో స్నాతకోత్సవం జరుగుతున్న సమయంలో గవర్నర్‌స్టాన్లీ జాక్సన్‌మీద గురిపెట్టి కాల్చినందుకు అరెస్టయి, పోలీసుల అమానుష చిత్రహింసలకు గురి అయినది. పార్టీ వ్యవస్థ నిర్మాణం గురించి ఆమెనుంచి సమాచారం రాబట్టాలని పోలీసులు ఆమెను అనేక చిత్రహింసలకు గురిచేసి ప్రయత్నించారు; కాని ఆమె లొంగలేదు. న్యాయస్థానంలో ఆమెకు 9 సంవత్సరాలపాటు కఠినకారాగారవాస శిక్షపడింది.

న్యాయస్థానంలో ఆమె మూడుపేజీల స్టేట్‌మెంట్ ఇచ్చింది. "అందులో" నా దేశంపట్ల నాకున్న అచంచలమైన ప్రేమాభిమానాల ఫలితంగా నేను గవర్నరును గురిపెట్టి కాల్చాను....అనేక తప్పిదాలమధ్య, విదేశీపాలనా క్రౌర్యం నీడన-అన్యాయాలూ అక్రమాలమధ్య ఈ దేశంలో బ్రతికి ఉండటం ఉచితమా? లేక ఈ వ్యవస్థను తీవ్రమైన నిరసన తెలపడానికి పూనుకోవడం ఉచితమా? అని-అంతకు ప్రాణాన్ని తెగించకూడదా అనీ చాలాకాలంగా నేను ఆలోచిస్తున్నాను. భారతమాత పుత్రిక ఒకామె ఆత్మాహుతి అయితే, ఆంగ్లమాత కొడుకొకడు ఆహుతి అయితే తప్ప చిరకాలదానిసత్వసహన నిద్రనుంచి భారతీయులు మేల్కొనరా? - తాము సాగిస్తున్న అన్యాయం, అక్రమం అసహనతలను ఆంగ్లేయులు గ్రహించరా? అని నేను భావించాను." చివరన తన స్టేట్‌మెంట్‌ను ముగిస్తూ-ఆమె 'నా మరణం ద్వారాగాని, బ్రతుకుద్వారాగాని భగవంతుడు అతనికి ఇష్టం వచ్చినదాన్ని సాధించనీ; హే భగవాన్-నా మరణం లేదా బ్రతుకు ఈ దేశభవితవ్యానికి ఉపకరించనీ' అని.

1942లో భారతప్రజలు దేశస్వాతంత్ర్య సాధనకై సాధ్యమైన సర్వమార్గాలనూ ప్రయోగించి పోరాడినప్పుడు అనేకమంది వీరవనితలు-మాతంగిని, మిడ్నాపూర్‌కు చెందిన హజరా, మొదలైన వారు పోలీసు బుల్లెట్ల నెదిరించి తమ ప్రాణాలను బలిపెట్టారు. ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన ఝాన్సీ రాణీ రెజిమెంటులోని జోసెఫిన్, స్టెల్లా బాలికిద్దరూ 1945లో అమరులైనారు — ఈ దళం అప్పుడు రంగూన్‌నుండి బాంకాక్ వెళ్తున్నది.

క్విట్ ఇండియా

1927-1932 మధ్యన పోరాటాలు నడిపించినటువంటి మా హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ సైన్యంలో మాతో బాటు మా సోదరీమణులు కూడా అనేక సాహసోపేత కార్యక్రమాలు సాగించారు-శ్రీమతి దుర్గాదౌహరా, శ్రీమతి సుశీలా మోహన్, వీరిని మేము మాపార్టీ మిత్రులం 'దుర్గాభాభీ' అని సుశీలా దీదీ' అని పిలిచేవాళ్ళం. వీరు సంవత్సరాల తరబడి అండర్‌గ్రౌండ్‌లో ఉండి, అనేకమైన సాహసోపేత చర్యలను జరిపారు.

1928లో లాహోరులో-లాలాలజపతిరాయ్‌ని హతమార్చిన పోలీసు అధికారి సౌండర్స్‌ని పట్టపగలు మేము హతమార్చినప్పుడు ఆ పనికోసం మేము మూడు దళాలుగా వివిధస్థానాలలో పొజిషన్స్ తీసుకున్నాం. ఒక్కొక్క దళంలో ఇద్దరిద్దరం ముందున్నాం. ఒకదళంలో భగత్‌సింగ్, రాయిగురు ఉన్నారు. వారి వెనకాల ఆజాద్ వున్నాడు. రెండోదళంలో సుఖదేవ్ నేనూ ఉన్నాం. భగవాన్‌దాసూ మరో మిత్రుడూ మూడవ దళంలో ఉన్నారు.

పనిని విజయవంతంగా పూర్తి చేసుకొని ఆ అర్ధరాత్రి విభిన్న రక్షణ శిబిరాలలో మేం కలుసుకున్నాం. అయితే ఆ తర్వాత కొద్దిరోజులకే పట్టణం శివార్లన్నిటిని దాడుల ద్వారా బంధం చేసి పోలీసులు ఇల్లిల్లూ గాలించటం ప్రారంభించారు. లాహోరి సి. ఐ. డి.లకు చిరపరిచితుడు కావడంతో సర్దార్ భగత్‌సింగ్ తప్పించుకోవడం అసాధ్యమైపోయింది.

సరిగ్గా ఈ తరుణంలో దుర్గాభాభీ-చంకలోపాపతో వచ్చి, సర్దార్‌కు భార్యగా నటిస్తో, సర్దార్‌కు యూరోపియన్ అధికారి వేషంవేసి, ఉత్తర ప్రదేశ్‌కి పుస వెళ్ళే ఒకరైలులో మొదటి తరగతిలో ప్రయాణం చేయించి లాహోరు పట్టణం నుంచి ఆయన్ను తప్పించగలిగింది. ఈ పని అత్యంత ప్రమాదభరితమైందని తెలుసు. అన్నిటికీ తెగించి పూనుకున్నాడు. బయటపడితే ఏపరిస్థితి ఎదురైనా పోరాడటానికి ఇద్దరూ సాయుధులై సిద్ధంగా ఉన్నారు.

తర్వాత ఆమె తన భర్తతో కలిసి, భగత్‌సింగ్‌ను జైలు నుంచి తప్పించడానికి ప్రయత్నించిన చర్యలో పాల్గొన్నారు. రావీ నది ఒడ్డున బాంబులను పరీక్షిస్తున్నప్పుడు ఆమె భర్త భగవతిచరణ్ దౌహరా, బాంబు బ్రద్దలై నందు వల్ల మరణించాడు. వితంతువు అయిపోయింది భాభీ. అయితే ధైర్యం చావలేదు. సర్దార్ భగత్‌సింగ్‌ను, మరో ఇద్దరు ఆయన సహచరులనూ ఉరితీసింతర్వాత బొంబాయిలో తిరిగి తీవ్రకార్యకలాపాలలో ఆమె పాల్గొన్నారు. ఉన్నత పోలీసు అధికారి కారును వెంటాడిన విప్లవవాదులకారులో ఆమె వున్నారు. ముందు కారులో పోలీసు అధికారి ఆమెమీద గురి పెట్టి కాల్చారు.

నా సోదరుడు కాకోర్ కుట్రకేసులో 1925లో పట్టుబడిన తర్వాత లాహోరు కుట్రకేసులో నేను 1929లో పట్టుబడిన తర్వాత నా తల్లి, నా సోదరీ కూడా పార్టీ కార్యక్రమాల్లో అధికాధికంగా పాల్గొని, కష్టాలమధ్యా, ఒత్తిడుల మధ్యా నా సోదరి నలిగిపోయిన సంగతి కూడా నాకు గుర్తుకు వస్తున్నది. ఈనాటికీ ఆమె భయకంపిత అయి మతిభ్రమణంలో ఉన్నది. బ్రిటిష్ దుష్టపాలన అంతమై భారతదేశం స్వతంత్రమైనదని ఆమెకు నచ్చచెప్పి నమ్మించటం సాధ్యపడటంలేదు.

గాంధీజీ ఉద్యమం

1930-33లో మధ్య, మొదట నేను లాహోరు జైలులో ఉండి, ఆ తర్వాత రాజమండ్రి-విశాఖపట్నాలలోని ఆంధ్ర ప్రాంతపు సెంట్రల్ జైళ్ళకు మార్చబడ్డాను. ఈ నిర్బంధపు రోజుల్లో వార్డర్లకు డబ్బులిచ్చి బయటి నుంచి పత్రికలు తెప్పించుకొని చదువుకోగలిగేవాణ్ణి. గాంధీజీ ఈ దేశపు సామాన్య ప్రజలకు ఇచ్చిన పిలుపునందుకొని, మన దేశంలోని మూలమూల ప్రాంతాల నుండి వేలాదిమంది స్త్రీలు ఎలా జైళ్ళను నింపింపే పత్రికల్లో అచ్చయినవార్తల ద్వారా నాకు ప్రతిరోజూ తెలుస్తూ ఉండేది.

1917లో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత రాజకీయ ఉద్యమాలలో స్త్రీలు పాల్గొనడం జారీయస్థాయిలో

బాగా తగ్గింది. రాజకీయాలు బూర్జువా పద్ధతి పార్లమెంటకీ కార్యకలాపాలకు పరిమితమైనాయి. ఇందులోనూ జనాభాలోని సగానికిపైగా ఉన్న మహిళకు శాసనసభల్లో లభించిన సీట్లసంఖ్య కన్నీరు తుడవడానికి బుజ్జగింపు కింద ఇచ్చిన దానధర్మాలుగా మిగిలింది. కనీసం పదిశాతం సీట్లయినా వారికి వుండాలని కొన్ని సమయాల్లో సూచనలు వచ్చాయి. వాస్తవాన్ని పరిశీలిస్తే ఈనాడు పార్లమెంటులో వారి సంఖ్య దిగజారిపోయి, నాలుగు శాతానికి పడిపోయింది.

అయినప్పటికీ మహిళల పోరాటశీలం, త్యాగనిరతీ తెలంగాణా పోరాటంలో మళ్ళీ దర్శనమిచ్చి-మహిళా జగత్తులో ఇది చావలేదని నిరూపించింది. తీవ్రవాదులు సాగించిన తెలంగాణా రైతాంగ పోరాటంలో చదువూసంధ్యలు లేని అనేకమంది గ్రామీణ మహిళలు-రైతు కుటుంబాలకు చెందిన వారు చేతుల్లో తుపాకులు పట్టుకొని పోరాటాలు సాగించారు. నైజాం నిరంకుశ పాలనను అంతమొందించిన తర్వాత పోరాటాన్ని విరమించుకున్న సమయానికి-స్త్రీలూ-పురుషులూ ఈ సమరంలో అమరులైనవారి సంఖ్య నాలుగు వేలదాకా ఉండినట్లు తేలింది.

నక్సలైటు పోరాటం వచ్చింది. కమ్యూనిస్టు పార్టీకి చెందిన అత్యంత తీవ్రవాదులు ప్రారంభించిన ఈ పోరాటానికి నక్సలైటు పోరాటం అన్నపేరు వచ్చింది. ఇది రహస్య ఉద్యమం అయినందువల్ల ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వారి పేర్లుగానీ, వారి కుటుంబ వివరాలూ, వర్గతత్వంగానీ, పార్టీలో వారు ఎంత కాలం సేవ చేసిందిగానీ, ఏ పరిస్తుల్లో వారు అమరులౌతున్నదిగానీ నిర్వివాదంగా చెప్పడం కష్టం. ఈ ఉద్యమ కార్య కలాపాలు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని గిరిజన ప్రాంతాలకూ, బెంగాలులోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. ప్రభుత్వ యంత్రాంగం తన సంపూర్ణశక్తితో ఎదుర్కొంటూ అణచి పెడుతున్న ఈ ఉద్యమంలో కూడా స్త్రీలు అతి సాహసోపేతంగా కార్యక్రమాలలో పాల్గొంటున్న సమాచారం తెలుస్తూనే వున్నది. ఈ జాబితాలో వచ్చే మహిళల్లో - ప్రముఖ నక్సలైటునాయకుడు తేజేశ్వరరావు గ్రాడ్యుయేట్ భార్య సంపూర్ణ, మరో ప్రముఖ నాయకుడు వెంపటాపు సత్యం-గిరిజన భార్య-పార్వతీపురం కుట్రకేసులో నిందితులుగా కనిపిస్తారు. సత్యం కుమార్తె భారతి పేరుకూడా నిందితుల్లో ఉన్నది. ఈ పోరాటంలో ఒక వర్గానికి నాయకుడుగా ఉన్న శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారి భార్య శ్రీమతి రాధ మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో తన స్వంత శక్తి హక్కుతో సభ్యురాలుగా ఉన్నారు. ప్రముఖ నక్సలైట్ నాయకుడు పంచాది కృష్ణమూర్తిని పోలీసులు పట్టుకొని ఘర్షణలో మరణించినట్లు రికార్డు సృష్టించి కాల్చివేసిం తర్వాత-నెల తిరిగే లోగానే ఆయన భార్య పంచాది నిర్మల-చొరవ తీసుకొని కార్యక్రమానికి ఉద్యమించి-పోలీసులకు చిక్కినా చిత్రహింసలకూ అవమానాలకూ గురై చివరికి పోలీసుల చేతుల్లో ఆహుతైంది. గుంటూరులో ఉపాధ్యాయినిగా ఉండిన స్నేహలత ఎం.ఎ,బి.ఇడి. పోలీసు ఘర్షణల్లో మరణించిన ఉదంతం యిటీవలే బయటపడింది. బెంగాలులో 18 సంవత్సరాల బాలిక 'మోలినా'కు మరణశిక్ష విధించాడు. ఇటీవలే పత్రికల్లో అచ్చయిన ఒక యింటర్వ్యూలో-ఆమె-మరణశిక్ష కోసం సంతోషంగా ఎదురుచూస్తున్నట్లు ఆమెను ఇంటర్వ్యూ చేసిన విలేఖరి పేర్కొన్నాడు. ప్రెసిడెన్సీ కళాశాలకు చెందిన పట్టభద్రురాలు శ్రీమతి జయశ్రీ రాధా ఉద్యమంలో తీవ్రంగా పనిచేస్తున్నారు. ఈమె సంతోష్ రాణా భార్య. మిడ్నాపూర్ జిల్లా గోపివల్లభాపురానికి చెందిన ప్రఖ్యాత తీవ్రవాద నాయకుడు శ్రీ సంతోష్‌రాణా మొన్నటి విధాన సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విధాన సభకు ఎన్నికైన సంగతి అందరికీ తెలిసిందే. ఒకరుడు అనుసరించినది అతి ప్రమాదభరితమైన దారి అని తెలిసికూడా అతనికి తల్లి ఆశీర్వచనాలున్నాయనే - కొడుకునూ - కోడలునూ దీవిస్తూ సంపూర్ణశక్తితో ఎదుర్కొంటూ అణచి పెడుతున్న ఈ ఉండటంతో బాటు అన్నివిధాలా వారికామె సహకరిస్తోందని ఉద్యమంలో కూడా స్త్రీలు అతి సాహసోపేతంగా కార్యక్రమాలు తెలిసింది.

ద్వితీయ స్వాతంత్ర్య పోరాటం

తెలంగాణా రైతాంగ పోరాటం అయితేనేమి–నక్సలైటు పోరాటమైతేనేమి–ఈ రెండూ చాలావరకు ప్రాంతీయమైనవే. 1975–76 మధ్య శ్రీమతి ఇందిరాగాంధి, దేశంలో అత్యవసర పరిస్థితి విధించి, తమ వంశ పారంపర్య పాలనను నిరాటంకంగా, కొనసాగించుకోవడానికని ఆమె–ఆమె కుమారుడూ జాతినంతటినీ గొంతు పిసికి, నియంతృత్వాన్ని స్థాపించుకొన్న సమయంలో జాతీయ స్థాయిలో తిరుగుబాటు కొనసాగింది. నియంతృత్వాన్ని ఎదిరించడానికి వేలాది మంది నడుం కట్టారు. చిన్న చిన్న గ్రూపులుగా ఏర్పడి రహస్యంగా తిరుగుబాటు ఉద్యమాన్ని నిర్మించారు. దీనికి ద్వితీయ స్వాతంత్ర్య సంగ్రామం అని నామకరణం చేయడం చాలా సబబుగా ఉన్నది. పైనుంచి ఆదేశాలు పొంది పోలీసు అధికారులు పోరాటం జరిపే ప్రజలపై అన్ని రకాలా అణచివేత చర్యలనూ, చిత్రహింసలనూ కొనసాగించారు. చట్ట సమ్మతం గాని పద్ధతులను అనుసరించి చిత్రహింసలు పెట్టటం అనే చాలా విరివిగా సాగింది, నిజానికి పోలీసుల చర్యలు అతి నీచాతినీచమైన నేరాలుగా దహనకాండగా రూపొందాయి.

ఎమర్జన్సీ ఎత్తి వేసింతర్వాత, ఎన్నికల్లో కాంగ్రెసు పార్టి చిత్తుగా ఓడిపోయింతర్వాత ఇప్పుడిప్పుడే ఈ చిత్ర హింసలకు సంబంధించిన వివరాలు బయటపడుతున్నాయి. ఆయితే ఈ వివరాలు– సమాచారం ఇప్పటికీ– సమగ్రంగా అందడం లేదు. అందిన కొద్ది సమాచారాన్ని బట్టి చూసినా– దేశవ్యాప్తంగా సాగిన ఈ తిరుగుబాటు ఉద్యమంలో స్త్రీలు కూడా తగుసంఖ్యలో పాల్గొన్నారనీ, కారాగారాలలోనూ, పోలీసుస్టేషన్లలోని చిత్రహింసా గదులలోనూ క్రూర హింసలకు గురి అయి అనేకమంది అసువులు బాశారనీ తేటతెల్లం అవుతున్నది.

ఢిల్లీ తుర్కమాన్ గేటు వద్ద అధికారులు ఇళ్ళపైనుంచి బుల్‌డోజర్లను నడిపినప్పుడు–పూరిపాకల్లోంచి ఆడవాళ్ళు–ముసలివాళ్ళూ–యువతులూ బాలికలూ బయటికి వచ్చి అధికారులను ఎదిరించారు. కొందరు నలిగిపోయారు; పాత ఇళ్ళ కప్పులు కూలి మట్టికుప్పల క్రింద అసువులు బాసినవారు, బుల్‌డోజర్ల క్రింద, కాల్పులకూ గురి అయి మరణించినవారూ ఉన్నారు.

అనేకమంది ఉన్నత విద్యావంతులైన మహిళలు–జీవిత విలువలకు ప్రాధాన్యత ఇచ్చేవారు చాలా మంది, తీవ్ర పరిణామాలను లెక్కచెయ్యక ఉద్యమంలో దూకారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బొంబాయి రాష్ట్రంలో ఒక రహస్యమైన చోటినుంచి స్వతంత్ర భారత రేడియోను డాక్టర్ రామమనోహర లోహియాతో కలిసి కొన్ని మాసాల దాకా విజయవంతంగా నిర్వహించి చివరకి పట్టుబడిన శ్రీమతి ఉషామెహతా – ఈసారి కూడా మళ్ళీ ఒక తిరుగుబాటు రేడియోను రహస్యంగా నెలకొల్పడానికి ప్రయత్నించారు గాని ఈసారి పాలకుల వద్ద–ఇలాంటి వాటిని కనుక్కోవడానికి ఉన్న ఆధునిక యంత్రసామాగ్రి అత్యంత శక్తివంతమైంది కావడంతో ప్రయత్నాలు ఫలించలేదు. ఇప్పుడామె బొంబాయి విశ్వవిద్యాలయంలో రాజకీయశాస్త్ర అధ్యాపకురాలిగా వున్నారు.

శ్రీలంకలోగాని, మరేదన్నా సరిహద్దు దేశంలోగానీ శక్తివంతమైన రేడియో ట్రాన్స్‌మీటర్‌ను నెలకొల్పడానికి ప్రయత్నించారని, బరోడా డైనమైట్ కేసులో జార్జి ఫెర్నాండెజ్ తదితరులపైన పెట్టిన ఆరోపణల్లో ఉన్నది. అన్ని రకాల సాధనాలనూ ఉపయోగించి కాంగ్రెసు పాలనను అంతమొందించడానికి కుట్ర పన్నారని వారిమీద ప్రధానమైన ఆరోపణ.

స్నేహలత

జైలులో పెట్టిన అనేక బాధలూ, క్షోభ ఫలితంగా తీవ్రమైన అనారోగ్యానికి గురి అయి, 'ఇక బతకదు' అని అధికారులు తృప్తిపడ్డాక విడుదలైన శ్రీమతి స్నేహలతారెడ్డి విడుదలైన కొద్ది రోజుల్లోనే మరణించిన సంగతి ఇప్పుడు

చాలా మందికి తెలిసింది. ఈ 'కుట్ర' లేదా పోరాటంలో ఆమె వహించిన పాత్ర మహత్తరమైంది. మొత్తం దక్షిణాది కంతటికీ-రహస్య పోరాటానికి ఆమె నాయకురాలు. స్నేహలతనూ-డాక్టర్ గిరిజనూ డైనమైట్ కేసు నిందితుల్లో ప్రభుత్వంవారు చేర్చకపోవడానికి కారణం బహుశా-ఈపోరాటంలో స్త్రీలుకూడా ఉన్నారని, ఒప్పుకోవడం. తద్వారా ఈ పోరాట గాఢను రసవత్తరం చేయడం ఇష్టం లేక అయి వుండవచ్చు.

ఉషామెహతా వంటి స్నేహలత కూడా డాక్టర్ లోహియా గారికి సన్నిహితురాలు. ఫలితంగా ఆమెకు మొదటినుంచే వున్న విప్లవభావాలు పదునెక్కాయి. మన దేశపు తీవ్ర వాద పోరాటాలలో డాక్టర్ లోహియా వ్యక్తిత్వం విశిష్ట మైనది. ఎమ్. ఎన్. రాయ్‌వంటి డాక్టర్ లోహియాగారు కూడా నూతన భావాలకూ ఒరిజినల్ సిద్ధాంతాలకూ నాంది పలికారు. అయితే మన దేశపు సంస్కృతీ విభవాలను ఆయన అవగాహన చేసుకొని ఉన్నంతగా మరెవరూ ఆవగాహన చేసుకొని వుండరు. అందుకే మార్క్స్. లెనిన్-గాంధీ-ఈ ముగ్గురి సిద్ధాంతాలనూ చిరకాలం ప్రభావం ప్రాధాన్యతా వుంటాయని ఆయన విశ్వాసం.

విప్లవ పోరాటంలో సాహసురాలైన సైనికురాలికన్నా స్నేహలత పాత్ర ఇంకా అధికమైంది. మేధావిగా ఆమె స్త్రీ సమస్య విషయంలో స్పష్టమైన-ఖచ్చితమైన అభిప్రాయాలు కలిగి వుండేది. ఆమె జైలులో ఉండగా మన మిత్రుడు రావెల సోమయ్య-తెగించి, ఆమెను కలుసుకొని - స్త్రీ స్వాతంత్ర్యం పై ఆమె చేత ఒక వ్యాసం రాయించుకోగలిగాడు. విషయికి ఆమె కలంనుంచి వచ్చిన వ్యాసాలలో చివరిదైంది. ఈ వ్యాసంలో ఆమె హృదయాన్ని అద్దంలో చూచినట్లు చూడవచ్చు. స్త్రీ సమస్యలపట్ల ఆమెకున్న ఆవేదన అర్థం చేసుకోనవచ్చు. ఒక విధంగా ఈ వ్యాసాన్ని ఆమె వీలునామాగా అభివర్ణించవచ్చు.


ఈ వ్యాసంలో ఆమె "స్త్రీ-పురుషులిద్దరూ-ప్రాథమికంగా మనుషులుగా వ్యవహరించాలిగాని, విభిన్న లైంగిక పద్ధాల సభ్యులుగా వ్యవహరించకూడదు. మన దేశంలో స్త్రీ అనుభవిస్తున్న అధిక బానిసత్వం భయంకరమైనది. కుటుంబభారం యావత్తునూ- బాధలనూ-చిరువునూ మోయాల్సిన దాస్యతను సమాజం ఒడదానిపైనే మోపడంతో పేదరికంలో ఉండే ఆడవాళ్ళు పడుతున్న బాధలు అనేకం-మన సాహిత్యంలో గాని సినిమాల్లోగానీ వీటికి చోటు లభించకపోవడం విచారకరం.

ఉత్తర భారత దేశంలో కాంగ్రెసును చిత్తుగా ఓడించిన లోక్‌సభ ఎన్నికల అనంతరం-ఢిల్లీలో స్వేచ్ఛాయుత వాతావరణం-ఎవర్జన్నీ కాలపు డిటెన్యూలైన మహిళలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి 40 మంది మహిళలు హాజరయ్యారు. తమ బాధలను ఏకరువు పెట్టుకొని-ఎవరికి సాధించిన విజయం పట్ల హర్షం వెలిబుచ్చారు. భావి ఎలా ఉండాలని తాము కలలు కంటున్నారో కూడా వారు వివరించారు. స్నేహలత తన చివరి వ్యాసంలో రాసినట్లు "ఉజ్వల భవిష్యత్తు కోసం స్త్రీ పురుషులందరూ కలిసికట్టుగా సాగించే పోరాటంతో-స్త్రీ స్వాతంత్ర్య ఉద్యమం కూడా ముడిపడి ఉన్నది. అన్యాయాన్ని క్రౌర్యాన్ని దోపిడీని అంతమొందించడానికి సాగే ప్రజా పోరాటాలలో స్త్రీ స్థానం పురుషునికి సమానంగా అతని ప్రక్కనే ఉండితీరాలి. నవ సమాజ నిర్మాణానికి సాగే పోరాటంలో స్త్రీ పురుషులిద్దరూ పాల్గొనాలి.

నిజమే-రేపు సాగవలసిన భారత విప్లవోద్యమాలలో స్త్రీ స్వాతంత్ర్య సాధనను ప్రధాన అంశంగా చేయవలసి ఉన్నది. విప్లవ కార్యక్రమాలను మన సోదరీమణులు-భార్యా-తల్లులతో కలసి కొనసాగించవలసి ఉన్నది.

—o—

అణగారిన జ్వాల



మధుదండావతే

ఎమర్జెన్సీ చీకటి చల్లారింది జాతి తిరిగి స్వేచ్ఛా గానానికి గొంతు సరిచేసుకుంది అయినా స్నేహలతా రెడ్డి వంటి మృతవీరుల మరణం జాతికి తీరని నష్టం.

తన అకాల మరణానికి ముందు, ఆ ఘోర కలికి ముందు, పది మాసాలపాటు బెంగుళూరు సెంట్రల్ జైలులో ఒంటరిగా బంధింపబడి తీరని వేదన అనుభవించింది.

బయట తోటలో విచ్చుకుంటున్న గులాబీలు ఆనందంతో పొంగి పొరలుతూంటే భరించలేని ఒంటరి తనంతో జైలు గదిలో స్నేహలత వేదనాభరిత హృదయం మౌనంగా కన్నీరు కార్చింది.

ఆమె భరిస్తున్న బాధను గూర్చి కాదు ఆమె ఆవేదనంతా- ఎమర్జెన్సీలో స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన కోట్లాది దేశప్రజల భవిష్యత్తును తలచుకుని ఆమె కన్నులు చెమ్మగిల్లేవి

జైలు గదిలో ఏ ఒక్క రాజకీయ ఖైదీ సాంత్వనమన్నా లభింపనివ్వక ఒంటరి తనపు బాధను తనపై బలవంతంగా రుద్దారు.

ఆమె ఖైదు కష్ట భూయిష్టం. ఒంటరిగా వేదన ననుభవించే బాధను మించిన బాధ మరొకటి ఉండదు.

స్నేహలత ఉబ్బసంతో బాధ పడేది. ఆ జబ్బు గుండెకు, ఊరట కోసం కొద్ది క్షణాల పాటయినా గది బయట ఉదయంపూట నాలుగడుగులు అటూ ఇటూ వేస్తూ కాస్త పరిశుభ్రమయిన గాలి పీల్చే వెసులు బాటయినా ఆమెకు ఉండాలి కదా.

అనారోగ్య కారణంగా నయినా ఆమెకు సంక్రమించ వలసిన కనీస వసతులు కూడ క్రూరంగా తిరస్కరింప బడ్డాయి. పది మాసాలపాటు స్నేహ లత లోని కళాతపస్విని కృంగి కృశించి పోయింది. జైలు నుండి విడుదయిన వెంటనే మిణుకు మిణుకు మంటున్న ఆ జీవన జ్వాల పూర్తిగా ఆరిపోయింది.

నేను విడుదలైన రోజున బెంగుళూరు సెంట్రల్ జైలు నుండి స్నేహలతగారింటికి వెళ్ళాను.

నేను ప్రచురింప తలపెట్టిన Marx And Gandhi గ్రంథ ప్రతిని పరిచయం చేయటంలో ఎంతో ఉత్సాహాన్ని కనబర్చింది.

అప్పుడు నేనామెతో ఇలా అన్నాను-"ఈ పుస్తకం ప్రచురించగానే మొదటి కాపీని నీకు పళ్ళెంలో పెట్టి సమర్పిస్తా."

నా పుస్తకం వెలుగు చూచింది. కాని ఏం లాభం? దానిని అందుకునేందుకు స్నేహలత మన మధ్య లేదు కదా!


ఈ చేజారిన అపూర్వాన్ని భద్రపరచుకునేందుకు. హృదయ స్పందన శాశ్వతంగా నిలిచి పోయిన స్నేహలత సజీవ స్మృతికి సంకేతంగా ఆ గ్రంథాన్ని అంకితమిచ్చాను.

స్నేహలత చితాభస్మం మీద పెరుగు పోతున్న కాలమనే భూతిని తలచుకున్నప్పుడు కాంబెల్ కవి యొక్క ఈ క్రింది కవితామయ పదజాలం జ్ఞప్తికి వస్తున్నది.

"హృదయం తన స్పందన నిలిపి కొయ్యబారిన
ఈ కట్టెలో గూడు కట్టుకున్నా
దానికి స్పందన నేర్పిన శక్తి నిరంతరం
స్వేచ్ఛగా విహరిస్తూనే ఉంటుంది."

["Cold is the dust in which this perished heart may lie but that which warmed it once shall never die."]

నేనెరిగిన స్నేహకులత



రచీకారెు

స్నేహలత నాకు 1957 నుండి తెలుసు. 1957లో మధ్యప్రదేశ్‌లోని సిహోరాలో అఖిల భారత సోషలిస్టు పార్టీ మహాసభ జరిగింది. డాక్టర్ లోహియా ఆమెను నాకు అక్కడ పరిచయం చేసారు. తొలి పరిచయంలోనే ఆమెలో ఒక గొప్పకళా కారిణి లక్షణాలు దాగి ఉన్నాయని భావించాను. ఆమెలోని సౌందర్యము, మధురిమ, స్వాభిమానము కొనియాడతగినవి. అన్నిటిని మించి ఆమె గొప్ప సంభాషణా చతురతను ప్రదర్శించేది. సోషలిస్టు ఉద్యమంలో రాజకీయ కార్య కర్తగా పోరాటం సాగించినా మానవతా వాదిగా భారతావని లోని ప్రజాసముదాయాన్ని పేదరికాన్నుండి విముక్తి చేయడం పట్ల ఆమె ఎక్కువ శ్రద్ధచూపే వారు

పతాభి, స్నేహలతల ఆదర్శ దాంపత్యం బహు దొడ్డది. ఆయనలోని ప్రశాంతత ఆమెలోని మధురమైన అవగాహనల మేలు కలయిక వారిని ఆనందమయ దాంపత్యం నెరపే అమోఘమైన జంటగా తీర్చి దిద్దాయి. మద్రాసులోని వారి లోగిలి సోషలిస్టు మిత్రుల, మానవతావాదుల, కళాకారుల సంగమం. డాక్టరు లోహియా మిత్రులకది కూడలి. జాతీయ కార్య వర్గ సమావేశం ఒక పర్యాయం మద్రాసులో వారింటనే జరిగింది. సోషలిజంలోని మానవతావాదం సమానత్వాలంటే ఆమె ప్రాణాలు విడిచేది, అందు వల్లనే హారిస్ ఊఫర్డ్ రచించిన 'Lohia And America Meet'అనే ప్రఖ్యాత గ్రంథాన్ని పునర్ముద్రించే అవకాశాన్ని డాక్టర్ లోహియా ఆమెకు కల్పించారు. హారిస్ ఊఫర్డ్ ఒకప్పుడు ప్రెసిడెంట్ కెన్నెడీ సలహాదారులలో ఒకరు. అమెరికాలో కొందరు డాక్టరు లోహియాను, ఆయన ఆదర్శాలను కొలిచేందుకు జీవితాలను అంకితం చేసుకున్న వారున్నారు. అలాంటి అభిమానుల కోవకు చెందినవాడు హారిస్ ఊఫర్డ్. డాక్టర్ లోహియా కావించిన అమెరికా ప్రథమ సందర్శనను హారిస్ ఊఫర్డ్ ఇతరులకనుకరణకు లొంగని తనదైన ఒక ప్రత్యేక మైన శైలిలో రచన కొన సాగించారు. శైలిలోని ఆ ప్రత్యేకతే ఆమె నంతగా ఆకట్టుకొని ఉండవచ్చు. అప్పటి సోషలిస్టు పార్టీకి ఫారిన్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ లోహియా కేపటలిజం కమ్యూనిజంల మేలు కలయిక ప్రాతిపదికగా ఆవిర్భవించనున్న వినూత్న నాగరికతను గూర్చి అనర్గళంగా ఉపన్యసించి అమెరికా వాసుల మానసాల్లపై గొప్ప సంచలనం రేకెత్తించారు. ఆ గ్రంథ యాత్రా విశేషాలతో కూడిన ఒక నవలా రూపు రేఖలు దిద్దుకున్న కారణంగా ఆ పుస్తకాన్ని ప్రచురించే బాధ్యత ప్రత్యేకించి డాక్టర్ సాహెబ్ ఆమెకు అప్పగించారు.

సమాజంలోని సనాతన దృక్పథాన్ని, అంటరాని తనాన్ని అంతమొందించే దుకు ఒక నూతన పంథాలో స్నేహలత పోరాటం కొన సాగించిందని ఇచ్చట ఉదహరించటం అవుసరమను కుంటాను. సమాజంలో మార్పు తెచ్చేందుకు సినిమాను ఒక మహోన్నత సాధనంగా ప్రయోగించ వచ్చనే సత్యాన్ని 'సంస్కార' అనే కన్నడ చిత్రంలో తన పాత్ర ద్వారా స్నేహలత బుజువు చేసిన విషయం తానున్న కాలంలో సంఘ సంస్కర్తలు పదే పదే గుర్తుంచుకొన వలసి ఉన్నది.

ఆమె ఇహలోక యాత్ర చాలించిందన్న వాస్తవం నమ్మ శక్యం కాకున్నా వాస్తవం వాస్తవం కాకుండా పోదుకదా. ఎమర్జెన్సీ రోజుల్లో బెంగుళూరు జైలులో బంధింపబడి శ్రీమతి గాంధి నియంతృత్వ పాలనలో చిత్ర హింస లకు గురి అయిన కారణంగా స్నేహలత మరణించింది. మానవ హక్కు-లను, ప్రజాస్వామ్యపు స్వేచ్ఛను పరిక్షించేందుకు ప్రాణాలొడ్డిన వీర వనితగా నేనామెను గుర్తిస్తాను.

"కొడి గట్టిన నిస్తేజపు జీవితం మనకొద్దు; మంటలా మండుదాం మనం." అన్న డాక్టరు లోహియా సూక్తికి అనుగుణంగా స్నేహలత జీవనజ్వాల ఉన్నంతకాలం అమోఘంగా ప్రజ్వలించింది.

యువతరానికి భవిష్యత్‌లో శాంతిని ప్రసాదించేందుకు తన ప్రాణాన్ని పణమొడ్డి కారాగార వాసాన్ని గడపిన తిరుగులేని కళాకారిణిగా ఆమెను సోషలిస్టులు, హ్యూమనిస్టులు పరిగణించ వలసి ఉన్నది.


విషాదిని

ఎన్. ఆర్. తపస్వి

అధికార సర్పాల విషదుష్ట్రిల్లో
అల్లాడిన శాంతి పావురానివి
అరాజకీయ పిశాచఘోషల్లో
అణగారిన కాంతిస్వరానివి
నీ పేరు స్నేహలత,
మారుపేర్లు మమత, మానవత.
శతాగగన పథంలో
తళతళలాడే చంద్రికవు
జైయిలు గోడల మధ్య
శిధిలమైన బాలికవు.
మంచితనాన్ని ప్రేమించి
మహాపరాధం చేశావు;
కుత్సితాన్ని ఎదిరించి
కొని తెచ్చుకున్నావు చావు;
నీవు నడిచిన దారినిండా
ముళ్ళు, రాళ్ళు, పల్లేళ్ళు-
నిన్ను జ్ఞాపకం చేస్తున్నాయి
లేళ్ళు, నెమళ్ళు, నెలవేళ్ళు-

నువ్వు చూపిన బాటలో
లక్ష నక్షత్రాలు వికసిస్తాయి
నువ్వు చెప్పిన మాటలో
కోటి పూర్ణిమలు విహసిస్తాయి.
నీ ఆకారమే ఒక కోహినూర్-
నీ సంస్కారమే ఒక తాజ్‌మహల్-
నీకు జరిగిన దురన్యాయానికి
నిఖిల జగం తల వంచుకుంటున్నది.
నీ మరణం
మరణానికే మరణం.
నీవు నిత్యం
జనతా హృదయ చంద్రశాలల్లో
ఖైదీవి;
నీవు సత్యం
కవితా లలిత కుసుమమాలల్లో
బందీవి;
నిన్ను స్మరిస్తే గుండెల్లో
కురుస్తుంది కన్నీరు
నీ సమాధిపై అదే నేను
విరజల్లే పన్నీరు;

స్నేహశీల స్నేహలతా రెడ్డి



గండికోట వెంకటేశ్వర్లు

ఆ రోజు జనవరి 10వ తేదీ సాయంకాలం 6 గంటలు దాటిన మీదట చెంగుచాపలో మహాత్మాగాంధీ రోడ్డువెంబడి చకచకా నడుస్తున్నాను. కొంచెం దూరం ముందుకు సాగిన మీదట హఠాత్తుగా ఒక ఆలోచన వచ్చింది. పతాభి ఇల్లు దగ్గర్లోనే ఉంది. కాబట్టి అక్కడికి పోయి పద్మావతినుంటున్నాను. రోడ్డు మలుపు తిరిగి సెయింట్ మార్క్స్ రోడ్డు పట్టాను.

నేను ఇంట్లో అడుగు పెట్టగానే ఎప్పటిలాగే పతాభి చిరునవ్వుతో పలకరించాడు. ఇద్దరు యూనివర్సిటీ విద్యార్థినులు కూడా అక్కడ కూచ్చుని ఉన్నారు. అవీ యివీ మాట్లాడుకొన్న మీదట నేను అప్పుడే చూచి వచ్చిన ఇంగ్లీషు పిక్చర్ గుర్తుకొచ్చింది. అసలు సంగతి.

"పురి—ఆమె యిప్పుడు ఎక్కడ ఉన్నారు? అని అడిగాను.

"పెరోలు మీద విడుదల చేశారు. 14 రోజుల పాటు" అన్నారు పతాభి.

అప్పటికి ఆమెను నేను చూచి దాదాపు సంవత్సరం కావస్తున్నది. ఇంతలోకి ఆమె మెల్లగా మేడ మెట్లన్న హాలు పచ్చారు. ఎప్పటిలాగే ఆమె చిరునవ్వుతో పలకరించారు. కాని, ఏదో భారంగా వున్నట్లు కనిపించారు.

"....అతిధిగా వున్నందుకు విప్లవాభివందనలు" అని ఎంతో సంతోషంతో బిగ్గరగా గ్రీటింగ్స్ చెప్పారు. మళ్ళీ ఆమె చిరునవ్వు నవ్వి ఏదో పనిమీద లోనికి వెళ్ళారు.

ఆమె పేరు శ్రీమతి స్నేహలతారెడ్డి 1955లో నను కొంటాను.—మొదటిసారి నేను మద్రాసులో పతాభి దంపతులను కలుసుకొన్నాను. నెల్లూరు పట్టణ సోషలిస్టు పార్టీ నిర్వహించిన యువజనోత్సవ సంఘాధ్యక్షుడి హోదాలో బహుమతి ప్రధానోత్సవ సభకు అధ్యక్షురాలుగా శ్రీమతి స్నేహలతారెడ్డిని, బహుమతులు పంచి పెట్టడం కొరకు సినీనటుడు శ్రీ కొంగర జగ్గయ్యను ఆహ్వానించేందుకై మద్రాసు వెళ్ళాను. అప్పటినుండి పతాభి కుటుంబంతో నా పరిచయం వృద్ధి చెజదుతూ వచ్చింది. స్వర్గీయ డాక్టర్ రామ మనోహర్ లోహియా ప్రధాన సంపాదకుడుగా కొన్నేండ్లు పాటు అంతర్జాతీయ లంగ్లా మాసపత్రికగా నిర్వహింపబడిన 'మాన్‌కైండ్' సంపాదక వర్గంలో శ్రీమతి స్నేహలతారెడ్డి, నేను కూడా సభ్యులుగా ఉంటూ వచ్చాము.

దాదాపు మూడు దశాబ్దాల క్రితమే 'దుడ్డుకర్ర'తో కవితా ప్రపంచంపై దాడి చేసిన తిరుగుబాటుదారు పతాభి. ఆ ఒక్క కవితా వ్యాసంగానికి మాత్రమే పరిమితమైనది కాదు. నిజ జీవితంలో దాదాపు అన్ని రంగాలలోను సంప్రదాయ శృంఖలాలను ఛేదింప బూనుకొన్న సామ్యవాది ఆయన. పతాభి ముఖంలో విచారం, దైన్యభావం ఎప్పుడైనా ఎవరైనా చూచిన సంగతి నాకు తెలియదు. ఎల్లప్పుడు ఆయన నిండు కుండవలే కనిపిస్తారు. అంతటి నిండు మనిషి స్థితప్రజ్ఞుడు మరొకరిని నేను ఎరుగనని డాక్టర్ లోహియా ఒక దఫా 'మాన్‌కైండ్'లో వ్రాశారు. పతాభి స్నేహలత కుమార్తె చిరంజీవి (ఇప్పుడు శ్రీమతి) నందన చిన్నతనంలోనే

అంగంలో కొన్ని పద్యాలు వ్రాసినప్పుడు వాటిని సమీక్ష చేస్తూ, డాక్టర్ లోహియాపేర్కొన్న సంగతి ఇది.

పతాభి సంస్కృతాభిలాష, తిరుగుబాటు ధోరణి లాయనను ఇంటికి, తల్లిదండ్రులకి దూరం చేసినవి. లాయన్ తండ్రి పది ఏ పరిస్థితిలో తండ్రులపై రాజీకి సిద్ధపడే వ్యక్తికాదు. శ్రీమతి స్నేహలత మతాంతర వివాహం చేసుకొనడానికి కూడా అదే కారణం. తన సలీమణి ప్రధాన నాయకగా పతాభి తీసిన కన్నడ చలన చిత్రం 'సంస్కార' జాతీయ, అంతర్జాతీయ బహుమానాలు అందుకొన్న సంచలనాత్మక చిత్రం 'సంస్కార్' నవలా రచయిత డాక్టర్ యు. ఆర్. ఆనందమూర్తి కూడా పతాభి కుటుంబానికి సన్నిహితులైన వారిలో ఒకరు. ఎందరో సమాజవాదులు, కళాకారులు, మేధావులు, పద్మాన నటీనటులు, రచయితలు జర్నలిస్టులు వారికి ఆప్తులు.

శ్రీమతి స్నేహలత స్వేచ్ఛమైన స్వాప్నికురాలు. మన దేశంలో లక్షలాది యువజనులను, మేధావులను ప్రభావితం చేసిన లోహియా పతాభి కుటుంబానికి ఆప్తుడు. భారత రాజకీయ రంగంలో మౌలికమైన ఆలోచనా సరళిని ఉద్దీపింప జేసినసోషలిస్టునాయకుడు. ఆయన అన్యాయాలకుఅక్రమాలకు కన్నెర్రబడని వ్యక్తి సానుభూతితో కన్నీటి బొట్టు రాల్చలేరన్నదిడాక్టర్ లోహియా సిద్ధాంతం.

ప్రొఫెసర్ హెరాల్డ్‌లాస్కీ వంటి పాశ్చాత్య సోషలిస్టు సిద్ధాంతకర్తలకన్నా డాక్టర్ లోహియా ప్రవచించిన సమతాధర్మం. శ్రీమతి స్నేహలతను బాగా ఆకర్షించింది. సహజంగా ఆమె సౌజన్యమూర్తి. భారతీయ, పాశ్చాత్య సంస్కృతులను మేళవించుకున్న ఆదర్శ గృహిణి. ఆమె రంగస్థల నటికూడా. ఒకసారి ఇంగ్లండ్‌నుండి వచ్చిన డ్రామా ట్రూపు కలసి శ్రీమతిస్నేహలత మద్రాసులో ఆంగ్ల నాటకప్రదర్శనలలో పాల్గొన్నారు.

1964లో ఎలిజబెత్‌రాణి భారతదేశాన్ని సందర్శించినప్పుడు మద్రాసు నగరంలో స్వాగతసంరంభాన్ని అభివర్ణించడానికి ఆకాశవాణికి ప్రత్యేక వ్యాఖ్యాతగా ఆమె సహాయపడ్డారు.

శ్రీమతి స్నేహలత నిస్వార్థత్యాగి, మానవ హక్కుల కోసం, స్త్రీ జనాభ్యుదయం కోసం నిరంతర కృషిసాగించిన ఆదర్శప్రాయురాలు. డిటెన్షణలో వున్నప్పటికీ, ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ లెక్కచేయకుండా తాను నమ్మిన ఆదర్శాల కోసం పోరాటం సాగించారు ఆమె.

ఇప్పటి కేంద్రమంత్రి శ్రీ జార్జిఫెర్నాండెజ్ పతాభి కుటుంబానికి ఇతరులు ఎంతరోపరే స్నేహితుడు. ఈ స్నేహమే శ్రీమతి స్నేహలత విషయంలో పెద్ద అపరాధంగా కనిపించింది. అలనాటి పాలకులకు.


కర్ణాటకలో ఏవో కొన్ని విధ్వంసకయత్నాలు జరిగినట్లు, వాటిలో ఆమెకు ప్రమేయం వున్నట్లు అనుమానించి అరెస్టు చేసిన ప్రభుత్వం అందుకు సాక్ష్యాధారాలు కనిపించకపోవడంతో శ్రీమతి స్నేహలతను 'మీసా' డిటెన్యూగా నిర్బంధంలో వుంచింది. సంగతి సందర్భాలు తెలుసుకొని మిషతో పోలీసు అధికారులు ఆమెను మానసికక్షోభకు గురిచేశారు. సకాలంలో సరైన వైద్యచికిత్స ఆమెకు లభ్యంకాలేదు. దీనివల్ల ఆమె ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది. చేతులు కాలిన మీదట ఆకులు పట్టుకొని లాభం ఏమిటన్న పరిస్థితిలో పాలకులు ఆమెను విడుదల చేశారు.

గడచిన ఫిబ్రవరి నెల ఒకటవతేదీన బెంగుళూరులో జరిగిన స్మారకసభలో పలువురు ప్రముఖులు శ్రీమతి స్నేహలత ఆకస్మికమృతికి దారితీసిన పరిస్థితులను గురించి విచారణ జరిపించాలని కోరడానికి ఇదే కారణం. ఆనాటి సభకు ప్రఖ్యాత కన్నడ కవి శ్రీ గోపాలకృష్ణ అడిగె అధ్యక్షత వహించారు. మార్చినెలలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన మీదట కేంద్రంలో అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఎమర్జెన్సీకాలంలో 'మీసా' డిటెన్యూలపట్ల అధికారులు వ్యవహరించిన తీరును గురించి దర్యాప్తు జరిపించాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఆ ప్రకారం శ్రీమతి స్నేహలతా రెడ్డి జైలు జీవితంలో అధికారుల అశ్రద్ధనుగురించిన ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం న్యాయమూర్తిని నియమించక తప్పలేదు. డిటెన్షన్‌లో ఉండగా, విడుదలమీదట దేశంలో మొత్తం 50 మంది డిటెన్యూలు మరణించినట్లు దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఇటీవల లోక్‌సభలో తెలియజేశారు. అలా మరణించిన ప్రముఖ మహిళ శ్రీమతి స్నేహలతారెడ్డి ఒక్కరేనేమో!

ఫిబ్రవరి 20వ తేదీన ఆమె హఠాత్తుగా గుండెపోటువల్ల మృతిచెందారు. అప్పుడు ఆమె భర్త పతాభి కాని, కుమార్తె శ్రీమతినందన కాని, కుమారుడు శ్రీకోణార్క్‌కానిదగ్గరలేరు.

ప్రపంచ మహిళా దశాబ్దికాలంలో ఒక ప్రముఖ మహిళ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తుండగా అభ్యుదయ భావాలకు, ఆదర్శవాదానికి పేరుగాంచిన శ్రీమతి స్నేహలతారెడ్డి వంటి మహిళ ఈ విధంగా మృతిచెందడం మాయనిమచ్చ. *

ధన్యజీవి



జొన్నలగడ్డ రామలింగయ్య

"నేను ఎందుకు బ్రతికి వున్నాను? వీదో సాధించటానికా?"
(స్నేహలత డైరీ, 27 జులై 1976)

సాధించకుండానే 5 నెలల తర్వాత ప్రాణాలు విడిచింది.

పై మాటలు అచ్చగా నాపట్ల యీనాడు సరిపోతాయి. మాట పోయింది. వ్రాస్తుంటే చేతులు వణుకుతున్నాయి. చేయూత లేకుండా నడుములు వంచలేను.

నేను ఎందుకు బ్రతికివున్నాను?

20 సంవత్సరాలు నాకంటే చిన్నది స్నేహలత ఇప్పుడు లేదు. కాని బ్రతికి సాధించలేనిది చనిపోయి సాధించింది. ఏమి సాధించగల్గినదీ సన్నిహిత కుటుంబమిత్రులు శ్రీ యం. ఆర్. అనంతమూర్తి చక్కగా చెప్పాడు.

"మనకాలంలో ఒకలక్ష్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవుల్లో ఆమె ఒకరు. అక్రమాలు జరుగుచున్నా పట్టీ పట్టకుండా వ్యవహరిస్తూ నిష్క్రియా స్వభావానికి అలవాటు పడటం ద్వారా ఒక విధమైన పాపకూపంలో జీవిస్తూన్న మనందరినీ తన జీవిత విధానంలో, మరణించిన తరుణంలో విముక్తుల నొనరించింది."

ఢిల్లీ గద్దెపైకెక్కిన నల్తానా రజియా, ఇందిరాగాంధీ-ఇరువురూ స్త్రీలే. చిన్నిలక్ష్మీదాయి, గవర్నరును హత్యచేసి యావజ్జీవ శిక్షకు గురైన ఫీణాదాసు, మరొక బ్రిటిష ఉద్యోగిని హత్య చేయుటకు ప్రయత్నించి ప్రభుత్వ ఆగ్రహానికి గురియైన విద్యార్థినులు సునీతిచౌదరి, శాంతిచౌదరి కూడా స్త్రీలే. నక్సలైటు నాయకురాళ్ళు రామక్క, కేరళ నిర్మల స్త్రీలే. బెంగాల్ నక్సలైటు నాయకుడు అపులేందుని ప్రేమించి ఇందిర ఆగ్రహానికి గురియై దేశాన్నించి తరిమి వేయబడ్డ బ్రిటీష యువతి కూడ ఒడదే. స్నేహలత కూడ మహిళయే.


కాని ఇందిర లక్ష్యంవేరు. తక్కిన వారి లక్ష్యంవేరు. మొగల్ సామ్రాట్టును కీలుబొమ్మనుచేసి ప్రజల క్షేమాన్ని మరచిన నూర్‌జహాను పరిపాలనకు తూట్లు పొడిచింది. నెహ్రూ వంశాన్ని ఢిల్లీ గద్దెపై స్థిరస్థాయి చేయుటకు స్వతంత్ర భారతంలో ఇందిర, అధ్యక్షుని, మంత్రివర్గాన్ని దిష్టిబొమ్మలు చేసి స్నేహలతలాంటి వారిని బలిచేసి ప్రజా స్వామ్య కట్టడానికి గండ్లుపెట్టింది. 1960లో నేను కూడ స్నేహలత ఔదార్యాన్ని పొందాను. తర్వాత కొద్ది కాలానికి తుళ్ళూరులో ఒకేవేదికపై ఆమె, మార్క్సిస్టన్నర్, నేను ఉపన్యాసం చేశాము.

సాహిత్యము, సంగీతము, నృత్యకళ, మానవత, అనుకూల దాంపత్యము, ఉన్నత విద్య, సంపద, వినయము, ఔదార్యము, రాజకీయ విజ్ఞానము, దేశభక్తి, ఆపూర్వ త్యాగము ఒక్కసారిగా ఒకేచోట కలిసి వున్నాయి అంటే అట్టిది పట్టాభి - స్నేహలతలాంటి సరసహృదయులకే సాధ్యము.

స్నేహలత అమరజీవి.

స్నేహలత ధన్యజీవి.

స్మృతి పథంలో



కొకెల అరుణ

జనవరి 25 తారీకు. ఉదయం పది గంటల సమయంలో కాలేజీ ఆవరణలో అడుగు పెడుతూనే ఒక విద్యార్థి నా దగ్గరకు వచ్చి "మీరు బెంగుళూరు ఎప్పుడు వెళుతున్నారని అడిగాడు. నేను ఆశ్చర్యంతో "ఎందుకు" అని ప్రశ్నించాను. "మీ స్నేహితురాలు శ్రీమతి స్నేహలతారెడ్డి మరణించారనే వార్త పేపర్లో వచ్చింది. మీరు చూడలేదా?" అని అడిగాడు. ఆ వార్తను పూర్తిగా అర్థం చేసుకోవటానికి రెండు మూడు నిమిషాలు పట్టింది. అర్థమయ్యాక మనసంతా చాలాశూన్యంగా అనిపించింది. ఆ రోజు శెలవు పెట్టి యింటికి వెళదామనుకున్నాను కానీ ధైర్యం చాలలేదు. ఈ విషాదవార్త మాత్రమే తోడుగా ఒంటరిగా యింట్లో వుండటం భయంకరం అనిపించి కాలేజీలోనే ఉండిపోయాను. ఆ రోజు విద్యార్థులకు నేను చెప్పవలసిన పాఠంకాక శ్రీమతి స్నేహలత గురించి, ఆమె ఏ విధంగా ఎమర్జెన్సీలో చిత్రహింసలకు గురై యిప్పుడు మరణించిందీ చెప్పాను. కేవలం చిత్రహింసలకు గురై మరణించటం మూలాన ఆమె గొప్పవ్యక్తికాలేదు. అంతకు ముందే "సంస్కార" చిత్ర కథానాయికగా భారతీయులకు సుపరిచితురాలు. గొప్ప కళాకారిణి, మేధా సంపన్నురాలు. పేరుకి తగినట్లు స్నేహానికి నిలయం ఆమె మనసు. అందుకే ఆ రోజు క్లాసులో విద్యార్థులకు ఆమె గురించి చెప్పి నా వేదన కొంత తగ్గించుకున్నాను.

స్నేహలతతో నా పరిచయం ఈ నాటిది కాదు. నేను వ్యక్తిగా ఎదగటంలో సహాయపడిన వారిలో ఆమె ఒకరు. 1961 సం॥ లో మొదటిసారిగా చూశాను. నాకు అప్పటికి మనుష్యుల వ్యక్తిత్వాన్ని అంచనా వేయగల పరిజ్ఞానంకానీ, వయస్సుకానీ లేదు. చూస్తున్నకొద్దీ చూడాలనిపించే అందం ఆమెది. ముఖంలో. మాటల్లో సంస్కారం ఉట్టిపడుతున్నది. ఆమె అందం చూస్తుంటే కావ్యాల్లో కవుల వర్ణనలు గుర్తొచ్చేవి. చాల రోజులవరకూ ఆమె రూపం నా మనసులో మెదులుతూ వుండేది.

ఆ తరువాత 1966 సం॥లో నేను మద్రాసు వెళ్ళాను. అపుడు మద్రాసులో సంయుక్త సోషలిస్టు పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి. ఆ సందర్భంలో స్నేహలత యింటికి వెళ్ళాను. నన్ను నేను పరిచయం చేసుకోగానే గుర్తుపట్టి "చాలా మారిపోయావు" అని ఎంతో ఆప్యాయంగా పలుకరించింది. మా యింటి వివరాలు, నా ఆరోగ్యం గురించి వివరాలు అడిగింది. ఆమె పలకరింపులో ఆప్యాయత, చూపులో స్నేహం, ప్రవర్తనలో హుందా, తన కుటుంబం పట్ల ఆమె శ్రద్ధాసక్తులు చూచి ఆశ్చర్యపోయాను. ఎందుకంటే ఆమెలో పాశ్చాత్య నాగరికత చిహ్నాలు ఎక్కువగా కన్పించేవి. కానీ పరిశీలించిన కొద్దీ పాశ్చాత్య భారతీయ మేలు కలయిక స్నేహలత అనిపించింది.

అతిథులను రిసీవ్ చేసుకోవటం ఒక కళ అని ఆమెను చూచిన తరువాత అనిపించింది. ఆమె యింటికి వచ్చిన వారెవరూ ఆ ఆతిథ్యాన్ని మరువలేరు. నాకు ఏం కావాలో కనుక్కొని "గుంటూరు జిల్లావాసి కారం ఎక్కువతింటారు" అంటూ కూరల్లో ఎప్పటికంటే కారం వేసేది. "అరుణా గోంగూర పచ్చడి ఎలా చేస్తారో నేర్పు. పతాభికి అదంటే ప్రాణం" అని అడిగేది. ఆమె వంట చేయటంలో చాలా నేర్పరి. ఏడేశాల వంటకాలు, మన దేశంలో వివిధ రాష్ట్రాలలోని ఒకరకాల వంటకాలు ఆమె స్వయంగా చేసేది.

ఒకరోజు నేను, స్నేహలత, పతాభి, రామమనోహర లోహియాగారిని కలుసుకోవటం కోసం ఎమ్. యన్. అప్పా రావుగారి యింటికి వెళ్ళాం. లోహియా గారితో అప్పటికి నాకున్న పరిచయం పరోక్షమైనదే. 'ది లయన్ రోర్స్ ఇన్ ది పార్లమెంట్' వంటి శీర్షికల క్రింద ఆయన ప్రసంగాలు చదివి ఉన్నాను. రోజుకు మూడు లక్షాలతో బ్రతుకుతున్న 60% ప్రజలగూర్చి ఆయన అప్పటి ప్రధాని నెహ్రూతో పడిన వివాదాలు పత్రికలలో చదివాను. ఆయనను

చూడాలనే కుతూహలం నాకెంతగానో ఉంది. అప్పారావు గారింటికి వెళ్ళాక స్నేహ నన్ను డాక్టర్ లోహియా దగ్గరకు తీసుకెళ్ళి "ఈ అమ్మాయి అరుణ రావెల నా "showpiece" అని పరిచయం చేసింది. ఆయన ఆశ్చర్యంగా "ఎందుకని నీ show piece అంటున్నా"వని అడిగారు. స్నేహ సమాధానం చెప్తూ "అరుణ నేను చూచినప్పుడు చిన్నపిల్ల, చాలా బిడియంగా వుండేది. ఆమె పెళ్ళి నా ఆధ్వర్యంలో జరిగింది. ఆ అరుణ ఎంతో మారింది. ఇప్పుడు మంచి వక్తగా చాలా బహుమతులు గెలుచుకుంది. వాళ్ళ కాలేజీలో సమ్మెలు కూడా చేయిస్తున్నదట. అది నాకు చాలా గర్వకారణం" అన్నది. ఆ మాటలు ఆమె హృదయంలోనుండి వచ్చినట్లుగా నేను గుర్తించాను. నా అభివృద్ధి తన సృష్టిగా ఆమె అక్కడివారికి నన్ను పరిచయం చేసింది.

నాకు డా. లోహియాతో మాట్లాడాలని కోరికైతే ఉన్నది గానీ, అంతమంది పెద్దల సమక్షంలో ఏం మాట్లాడాలో అని మధనపడుతున్నాను. అది గుర్తించిన స్నేహ నన్ను చనువుగా లోహియాగారి సోఫా దగ్గరకు తీసుకెళ్ళింది. లోహియాగారు కూడ నా సంశయాన్ని గమనించి తానే సంభాషణకు ఉపక్రమించారు. పత్రికా ముఖంగా లోహియా గారిలోని ఆవేశాన్ని, కోపాన్నిచూడగలిగిననేను ప్రత్యక్షంగా ఆయనలో మూర్తీభవించిన మానవతను చూశాను. మా కుటుంబవిషయాలన్నీ అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపటి లోనే ఆయనతో ఎలాంటి బెరుకూ లేకుండా మాట్లాడగలిగాను. మధ్యమధ్య స్నేహ తెలుగు పదాలు ఉచ్ఛరిస్తూ అందరినీ నవ్వించేది.

ఇంకోరోజు సాయంత్రం స్నేహ పతాభిగారితో "డాక్టర్‌ను అరుణను అలా పీచవైపు తీసికెళ్ళకూడదూ, అరుణ లోహియాగారితో మాట్లాడే అవకాశం ఉంటుంది. పైగా లోహియాకు సాయంత్రం వేళల్లో సముద్రతీరంలో చంద్రోదయాన్ని తిలకించటం చాలా ఇష్టం" అన్నది. అప్పుడు కారులో వెళుతుండగా లోహియా నాతో అన్నారు, "స్నేహ కుటుంబములోని వ్యక్తులందరూ నిజమైన సోషలిస్టులుగా నేను గుర్తిస్తాను. అందుకనే మద్రాసు ఎప్పుడు వచ్చినావారింట్లోనే బసచేస్తాను" అని. ఇంకా ఆయన దక్షిణ భారతదేశంలో ప్రత్యేకంగా ఆంధ్ర ప్రాంతంలోని స్థితుల గురించి ఎన్నో వివరాలు అడిగారు. డా. లోహియా కేవలం సిద్ధాంత రాజకీయాలేకాక దేశంలోని ప్రతిప్రాంతం యొక్క స్థితిగతుల గురించి క్షణంగా అధ్యయనం చేసేవారు. ఆ ప్రాంతం నుండి వచ్చినవారి దగ్గర నుండి సమాచారం సేకరించేవారు. ఆ సాయంత్రం స్నేహ లోహియాకు, యింకా యితరులకు విందు ఏర్పాటు చేసింది.

వారింట్లోవున్న పదిరోజులూ స్నేహ ఏదో ఒకచోటికి తీసుకువెళ్ళేది. నేడుప్రఖ్యాతనటుడూ దర్శకుడుగాపేరొందిన గిరీశ్‌కర్నాడ్‌లో కలిసి తను వేస్తున్న నాటకం రిహార్సల్స్‌కు తీసికెళ్ళింది. అప్పుడే 'సంస్కార' తీయాలనే కోరికను నాతో వెలిబుచ్చింది. మద్రాసు నుండి నేను గుంటూరు తిరిగి వచ్చే రోజునుంటాను అప్పారావుగారు లోహియా, రాజ్‌నారాయణ్, మృణాల్‌గోరే, మురహరి మొదలైన వారు ఒక హోటల్‌లో విందు ఏర్పాటు చేశారు. స్నేహతోపాటు నేనూ ఒక అతిథిని. అంతమందిలో భోజనం చేయటం నాకు చాలా బిడియంగా అనిపించింది. నాలోని బెరుకుతనం పోగొట్టడానికి స్నేహ, లోహియాగారు ఎన్నో జోక్స్‌వేసి నవ్వించారు.

గుంటూరు తిరిగి వచ్చేరోజు స్నేహ, పతాభి ఇచ్చిన వీడ్కోలు జీవితంలో మరువలేనిది. స్నేహలాంటి వ్యక్తిత్వం గల వ్యక్తిని యింకొకరిని చూడలేదు. తదనంతర 1971 నాటికి స్నేహ కుటుంబం బెంగుళూరు మారింది. అప్పటికి 'సంస్కార' విడుదలై అనేక అవార్డులు పొందింది. బెంగుళూరులో పదిరోజులుందుమ్మగాని రమ్మని స్నేహ ఆహ్వానిస్తే వెళ్ళాను. ఎప్పటిలాగ చిరునవ్వు, ఆప్యాయత, తరగని అందం. పతాభి నన్ను తీసుకురావటానికి రైలాక్కతోపాటు స్టేషన్‌కు వచ్చాడు. తన ఆరోగ్యం బాగా లేక రాలేదని సంజాయిషీ చెబుతూ "బావున్నావా" అని నా చెయ్యి పట్టుకుని లోపలకు తీసుకెళ్ళింది. వారింట్లో వున్న

పదిహేను రోజులూ ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. 'సంస్కార' నిర్మాణంలో వారు ఎదుర్కొన్న చిక్కులు, సినిమాకు సర్టిఫికెట్ యివ్వకపోవటం, సినిమా విడుదల కోసం పతాభి ఎంత శ్రమ పడింది వివరించింది. వారింట్లో స్నేహ తండ్రి కూడా వుండేవారు; ఆయనను అందరం 'పాప్పా' అని పిలిచేవాళ్ళం. స్నేహ తండ్రిని ఒక చిన్న పిల్లవాడిని చూచినట్లు చూచేది. స్నేహ విశ్రాంతి తీసుకునే సమయంలో 'పాప్పా' నాకు ఎన్నో కబుర్లు చెప్పేవారు. బ్రిటిష్ వారి పరిపాలనలో ఆయన సైన్యంలో మేజర్‌గా పనిచేశారట. రెండవ ప్రపంచ యుద్ధం, అప్పటి తన సాహస కృత్యాలు, యితర దేశాల్లో తను అనుభవాలు, కథలుగా చెప్పేవాడు.

స్నేహ ఎప్పుడూ ఉబ్బసంతో బాధ పడేది. ప్రతిరోజూ తనే యింజెక్షన్ తీసుకునేది. ఒకరోజు "క్రిస్మస్ ట్రీ" అనే సినిమాకు వెళ్ళగానే తనకు ఎటాక్ వచ్చింది. ఆమె బాధ చూడలేకపోయాను. తనంత బాధ పడుతూ కూడా నాకు యిబ్బందిగా ఉందేమోనని అడిగేది. మధ్యలో మాట్లాడుతూ "శత్రువులకు కూడా యిలాంటి బాధ కలగకూడదు అరుణా, తతిమ్మా జబ్బులు మనిషిని ఒకసారే చంపుతాయి, కాని ఉబ్బసం మనిషిని పీల్చి పిప్పి చేసి రోజూ చంపుతుంది" అన్నది.

పిల్ల ల మనస్తత్వం గురించి ఆమెకు పంచి అవగాహన ఉండేది. పిల్లలను కొట్టి శిక్షించటం చాలా అనాగరిక చర్యగా ఆమె భావించేది. పిల్లలకు ఎంత ప్రేమ లభ్యమైతే అంతగా మానసికంగా పెరుగుతారు అని చెప్పేది. అది నిరూపిస్తూ వ్రాసిన గ్రంధం నాకు బహూకరించింది. ఆమె తన పిల్లల పట్ల చూపే ప్రేమ, ఆప్యాయత అది ముజువు చేసింది. ఆడపిల్లలు తండ్రి స్పర్శకు, మగపిల్లలు తల్లి స్పర్శకు దూరం కాకూడదని చెప్పేది. భారతదేశంలో మగపిల్లలను, ఆడపిల్లలను ఒక వయసు రాగానే తల్లిదండ్రులు దగ్గరకు పిలవరు. అది మనస్తత్వ శాస్త్రరీత్యా అనేక దుష్పలితాలకు దారి తీస్తుందని స్నేహ దృఢాభిప్రాయం. ఈ విషయంలో సైపస్ డి బావరే వ్రాసిన "సెకండ్ సెక్స్"ను ప్రామాణికంగా తీసుకునేది. తన పిల్లలకు సంపూర్ణ స్వేచ్ఛను యిచ్చేది. వారిని గౌరవించేది. పిల్లల పెంపకం గురించి నా అనేక సలహాలిచ్చి "ఈ సారి నీవు వచ్చేటప్పటికి మేము పెద్ద యింట్లోకి మారకాం. నీవు, పిల్లలు, రావెల కలిసి రావాలి" అని చెప్పింది.

సినిమా గురించి, రంగస్థలం గురించి గంటల తరబడి సిద్ధాంత చర్చ చేయగల పరిజ్ఞానం ఆమెకుండేది. శిల్ప శాస్త్రాన్ని గురించి చాల వివరించేది. భారతీయ శిల్పాల్లో ఆమెకు కోణార్క్ శిల్పాలు చాలా యిష్టం. అందుకే తన కొడుకు పేరు 'కోనార్క్' అని పెట్టింది. అతను యిప్పుడు గిటార్ వాయించటంలో ప్రముఖుడు. వారింట్లో పనిచేసే వారిపట్ల ఎంతో సహృదయంతో ప్రవర్తించేది. ప్రతి ఆదివారం వారికి సెలవు. రోజుకు 8, 10 గంటలకు మించి పనిచేయించేది కాదు. అలక్ష్యపూరిత రోజు వారిని తన కారులో పంపేది. ఆమెలోని సోషలిస్టు భావాలు ఆచరణలో చూపేది. ప్రతిరోజూ వారింటికి ఎంతోమంది కళాకారులు, యువకులు, రాజకీయ నాయకులు వారింటికి వచ్చేవారు. ప్రతి ఒక్కరి దగ్గర ఆమె తన ప్రత్యేకత ముజువు చేసుకునేది. ఆమెలోని విభిన్న విశిష్ట వ్యక్తిత్వం నన్ను ముగ్ధురాలను చేసింది. ఇక స్నేహ పతాభిల దాంపత్యంగురించి చెప్పాలంటే, దంపతులు ఎలా ఉండాలి అనే దానికి వారు ఒక ఉదాహరణ. ఒకరి వ్యక్తిత్వాన్ని యింకొకరు పూర్తిగా గౌరవించేవారు.

1972లో నేను ఉద్యోగంలో చేరాక స్నేహ ఒక ఉత్తరం రాసింది. నందన తన అత్తగారి వూరైన హైద్రాబాదు వెళ్తున్నదనీ, తనకు ఆరోగ్యం సరి లేనందువల్ల నన్ను, మా వారిని, స్నేహ, పతాభిల తరుపున రిసెప్షన్‌లో పాల్గొనమని రాసింది. ఆ విధంగానే నందన విద్యాసాగర్ హైద్రాబాద్‌లో వున్న మూడు రోజులు మేము అక్కడే వున్నాం. ఆఖరుసారిగా ఆమెను హైద్రాబాద్‌లో ప్రకృతి చికిత్సాలయంలో చూచాను. అక్కడికి చికిత్సకోసం వచ్చింది. జీవితంలో ఎన్నో సాధించాలన్న తన లక్ష్యాన్ని మాకు చెప్పింది. ఆ గంటలోనే "అరుణా లెక్చరర్‌గా చేస్తున్నావు.

కదా, విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావటానికి, వారి ఆశయాలను ఆచరణలో పెట్టించి కార్యోన్ముఖులను చేయటానికి ఏమైనా ప్రయత్నిస్తున్నావా" అని అడిగింది. ఎమర్జన్సీ పెట్టాక రహస్యంగా పత్రాలు పంపిణీ చేసే విషయం మాట్లాడటానికి, తన కూతురు నందన ద్వారా మాకు ఉత్తరం రాయించింది. నందన అత్యవసర పరిస్థితి కాలంలో దాదాపు దక్షిణ భారత దేశమంతా స్నేహ పథకం ప్రకారం ప్రయాణం చేసింది. ఆ తరువాత కొద్ది నెలలకు స్నేహ అరెస్టు చేయబడింది. అరెస్టయ్యాక పతాభి ద్వారా మాకు ఎప్పటి కప్పుడు విషయాలు తెలుస్తుండేవి. జైలో వున్న స్నేహను చూడటానికి మా వారు వెళ్ళినప్పుడు నాకు తన శుభాకాంక్షలు పంపింది.

ఇంకా ఎన్నోసార్లు స్నేహ సహచర్యం లభిస్తుందనుకున్న నా ఆశ నిరాశ అయింది. స్నేహ లేని లోటు నాకే యిలాపుంటే, యిక వారి కుటుంబసభ్యులలా వుంటుందో ఊహించటానికే భయంకరంగా వుంది. స్నేహ మరణించాక సెప్టెంబరు 15న ఉత్తరం రాస్తూ పతాభి "స్నేహలేని లోటు ఎలా తీరుతుందో అర్థంకావటంలేదు. జీవితం అంతా శూన్యంగా వుంది. ఏ పనీ చేయలేకపోతున్నాను. మీకు ఉత్తరం రాద్దామని ఎన్నో రోజులనుండి ప్రయత్నించి విఫలమౌతున్నాను. అనుక్షణం స్నేహ పొందిన చిత్రహింసలు గుర్తుకొచ్చి నన్ను మరింత క్షోభ పెడుతున్నాయి." అని వ్రాశారు.

స్నేహతో స్నేహం నాకు ఒక మధుర స్మృతి. ముందు ముందు ప్రత్యక్షంగా ఆమెతో మాట్లాడే అవకాశం లేకపోయినా, ఆమెతో గడిపిన మధురక్షణాలు మరపురానివి.

—*—

అజ్ఞాతవాసం


—నిఖిల్

స్నేహ శైథిల్యంలో
మాటలు కరువై
వొరుసుకొని పారే జీవనస్రవంతి
ఉషోదయాన
నిశ్చలంగా—కాగితంలా
పరచుకున్న చీకటి కాసారం
వొంటరి దీపాల
శూన్య హృదయాల కొండలమాటున
రోజులను రగలించే సూర్యుడు
రాత్రి కొగిట్లో సొమ్మసిలినప్పుడు
నిదురించని నగరం నడిబొడ్డుపై
నరాలు నగారాలు మోగించినా
సగంరాత్రే ఉదయమై
దగుతూ ఆయాసంతో రొప్పుతున్నా
రిక్షకాళ్ళు రాత్రిసాంతం
నగరం నడుం లొక్కుతూ గోడలబయట.

స్వంత అధికారాన్ని రాజకీయంచేసిన స్వార్థానికి,
సభ్యసమాజపు గుండెలపై
భయాల తుపాకులను గురిపెట్టిన
నాటి పాలకులకు బలై
మతి భ్రమించి రాతిగోడల లోపల
ఊపిరి పీల్చిన "ఎమర్జెన్సీ" ఆత్మలు.
వింశతి సూత్రాలు పాముకోరలై
రేడియో మార్క్స్—సోషలిజపు విషజ్వాలల్ని
జన్మహక్కుల చెవుల్లోకి—కళ్ళల్లోకి విరజిమ్ముతూ
ఇరవై నెలలు నాజీలు రాజ్యంచేసిన రోజుల్లో
దేశం యావత్తు అజ్ఞాతవాసంలో
లాఠీదెబ్బలు తిన్నది—గుండె పగిలింది
రక్తంచిమ్మి ప్రజాహృదయ విహంగంలా
కూచుంది ఈనాడు
ఎరుపు స్నేహాల స్వేచ్ఛాలతలపై
("మిసా" విషజ్వాలలకు బలైన కళాకారిణి స్నేహలతా రెడ్డిసత్కృతిలో....)

(ప్రజాతంత్ర సౌజన్యంతో)

మరణించాక కూడా న్యాయంజరుగదా?



తుమ్మల

ఆత్యవసర పరిస్థితి కాలంలో భారతదేశపు కులీనులు, మేధావులూ ప్రవర్తించిన తీరు చాలా సిగ్గుచేటైనది. కవులుగానీ, రచయితలుగానీ, సంపాదకులుగానీ, ఆచార్యులుగానీ, లేదా కళాకారులుగానీ జరుగుతున్న తప్పును ఎత్తి చూపే సాహసం చేయలేకపోయారు. అతికొద్దిమంది ప్రేళ్ళ మీద లెక్కింపబడతగినంతమంది–మాత్రమే ఈ పరిస్థితులను ఎదిరించి ధైర్యంగా నిలబడ్డారు. అలాంటి అరుదైన ఒక మహావ్యక్తి శ్రీమతి స్నేహలతారెడ్డి.

స్నేహలత క్రైస్తవకుటుంబంలో జన్మించింది. చదువుకున్నది జబల్పూరు, మదరాసు మొదలైన చోట. పెరిగిన అంతా అధునాతన పరిసరాలలో, నాగరికతా శిఖరాలనంటిన పరిసరాలు, స్నేహాలు, వివాహం నెల్లూరు సీమ హిందూ–రెడ్డికుటుంబం నుంచీ వచ్చిన తెలుగుకవి పట్టాభితో. సంపన్నమైన యీ దంపతుల గృహం ఎల్లప్పుడూ కళాకారులకూ, మేధావులకూ స్వాగతం చెబుతూనే వుండేది. వారికి పరిచయమై, వారిని ప్రభావితుల్ని చేసిన వారిలో డాక్టర్ లోహియా ఒకరు:

సాధారణంగా భారతదేశపు మేధావివర్గంలోలోహియాఅభిమానులుచాలాఅరుదు. ఆంగ్లభాషపట్ల,పూడల్ అలవాట్లపట్లపాలకుల ఆలోచనా సరళిపట్ల లోహియా వైఖరి ఆ వర్గాల నుండి వచ్చినవారిని ఆయనకు చాలాదూరంగా వుంచడం జరుగుతూ వుంటుంది. ఆయన పార్టీలోచేరి, ఆయనకు దగ్గిర కావాలని తాపత్రయ పడినవాడు సైతం ఆయన ఆలోచనా సరళినీ, ఆయన తీసుకునే స్పష్టమైన నిర్ణయాలనూ, నిర్దేశించే కార్యక్రమాలను జీర్ణం చేసుకోలేక ఆయనకు దూరంగా పారిపోయారు. పారిపోతూ ఆయన మీద చేతనైనంత దుమ్ము జల్లుతూ పోయారు.

అలా కాకుండా ఆయనపట్ల, ఆయన భావాలపట్లా అభిమానంతో వుండటమేకాక, చివరంటా—కష్టదశలో గూడా–ఆయనతో ప్రయాణించగలిగిన బహుకొద్దిమంది ఉన్నత వర్గీయులలో పట్టాభి–స్నేహలత దంపతులున్నారు.

ఒక మహావ్యక్తి వలన ప్రభావితులై, ఆయనపట్ల భక్తి శ్రద్ధలు కలిగివుండేవారనేకులు ఆయన మరణానంతరం అదేవిధంగా కొనసాగలేకపోవడం చూస్తూ వుంటాం. ఆ మహావ్యక్తి మరణంతో వారు ఆ మహేంద్రజాలం నించీ దూరం కావడం జరగవచ్చు. లేదా ఆ వ్యక్తి యొక్క–భావాల కంటే ఆయన వ్యక్తిత్వం వల్లనే వ్యామోహితులై మరణానంతరం ఆ భావాలను విస్మరించి, వ్యక్త్యారాధనకు దిగజారవచ్చును. కాని డాక్టర్ లోహియా పట్ల పట్టాభి–స్నేహలత అలా చేయలేదు. లోహియా–భావాలకే వారు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. ఇది భారతదేశపు మేధావివర్గంలో ఒక అరుదైన లక్షణం.

శిక్షణా శిబిరాల నిర్వహణలోగానీ, పత్రికా వ్యాసంగంలోగానీ, కార్యకర్తలను ప్రోత్సాహపరచడంలోగానీ స్నేహలత ఎప్పుడూ ముందడుగు మీదనే వుండేవారు. ఆమెతో పరిచయం ఎంతోకొంతలేని సోషలిస్టు కార్యకర్త తమిళనాడు, ఆంధ్ర, కర్నాటక ప్రాంతాలలో లేదంటే అతిశయోక్తి కాదు.

కాని–ఆమెకు నిజమైన పరీక్ష అత్యవసర పరిస్థితిలోనే వచ్చింది. దేశంలో ప్రజాస్వామ్యానికి గోరీ సిద్ధం చేయ

చేయబడుతున్నప్పుడు, పత్రికల నోళ్ళు మూసివేయబడినప్పుడు, నాయకులంతా కారాగారాలలో నిర్బంధించబడినప్పుడు కార్యకర్తల మధ్య సాధారణ సంబంధాలు దుస్సాధ్యమై పోతున్నప్పుడు, రాజకీయ కార్యకలాపాలు దేశ (రాజ) ద్రోహంగా పరిగణింపబడుతున్నప్పుడు, దేశం ఫాసిస్టు నిరంకుశత్వానికి తలవంచిన సమయంలో ఆమె తన కర్తవ్యాన్ని నిర్ణయించుకోవాల్సి వచ్చింది.

కవులు తమ కలాలను ఒకరిని మించి ఒకరుగా నియంత నామ సంకీర్తనకై వినియోగిస్తున్నారు. కళాకారులు పోటీలు బడి నియంతను పొగిడి వ్యాపారం చేయ నారంభించారు. పత్రికలు "స్వచ్ఛందంగా" క్రమశిక్షణతో వ్యవహరించడానికి నిశ్చయించుకున్నాయి— నిషేధాలు తప్పించుకోవడానికీ, అడ్వర్టయిజుమెంట్ల కొరకు గూడా. న్యాయస్థానాలు మిడిగ్రుడ్లు వేసుకు చూస్తూ కూర్చున్నాయి. వారితోబాటు కోరస్ గొంతు కలపడమా ? అది ఆత్మాభిమానంగల యీ వీర దంపతుల వలన కాలేదు. తిరుగుబాటు చేయడానికే వీరు నిశ్చయించుకున్నారు. వీరితో బాటు వీరి పిల్లలుగూడా అదే నిశ్చయానికి వచ్చారు.

సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు, కార్మిక నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రభుత్వం విసిరిన పోలీసు వలయాన్ని తప్పించుకుని రహస్య జీవితం ప్రారంభించాడు. ఆశ్రయం యిచ్చాడు ఈ దంపతులు. ఆ పిదప వీరంతా కలిసి ఏమేమి ఆలోచనలు చేశారో, ఏ కార్యక్రమాలను చేపట్టారో రాయగలిగినది నేనుకాదు.

అత్యవసర పరిస్థితిలో మొదటి రోజునే అరెస్టు చేయబడిన నేను గుండెకు సంబంధించిన ఆపరేషను అవసరం కావడంతో ఆగష్టులో విడుదల చేయబడ్డాను. ఫిబ్రవరిలో వెల్లూరులో ఆపరేషను జరిగింది, మరల అర్జెంట్లో అరెస్టు చేయబడ్డాను. నేను ఆగష్టులో విడుదల చేయబడింది మొదలు ఏదో ఒక విధంగా నా పాత మిత్రులతో సంబంధాలు నెలకొల్పుకునే ప్రయత్నంలో వుండినాడు. ఆ సందర్భంగా నేను ఎం. ఎస్ ఆప్పారావు గారినీ, పట్టాభిగారినీ గూడా కలవడం జరిగింది. ఒక సమయంలో బెంగుళూరు వెళ్ళి స్నేహలత గారిని కలవాలని గూడా అనుకున్నాను. కాని ఆ కార్యక్రమం విరమించుకోవాల్సి వచ్చింది.

అడపా దడపా నా మిత్రులు ఆమెను, ఆమె పిల్లలనుగూడా కలుస్తూనే వుండేవారు. ఇంతకూ నేను స్పష్టం చేయదలచిందేమంటే—ఆమె కేవలం అహాయకంగా స్నేహకారణంగా ఫెర్నాండెజుకు ఆశ్రయమిచ్చి జైలు పాలయిందనే మాట నిజం కాదు. ఆమె రాజకీయాలు తెలియని అమాయికకాదు. సాహసం చేయజాలని అబలకాదు. దేశం ఫాసిజం పాల బడకుండా నిరోధించడానికి కంకణం కట్టుకుని, యిచ్ఛా పూర్వకంగా సాహసం చేసి, ఫలితంగా ప్రాణాలు కోల్పోయిన వీరనారి—స్నేహలత.

బరోడా డైనమైట్ కేసులో ఆమెను యిరికిస్తారని అంతా అనుకున్నారు. కాని అందుకు బదులుగా ఆమెసున్నితమైన ఆరోగ్యాన్ని చాకచక్యంతో మరింత పాడుచేసి; ఆమె ప్రాణాలు తీయడానికే నాటి ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లుంది. ఎంతోకాలంగా ఆమెను పట్టి పీడిస్తున్న ఉబ్బసం, కారాగారక్లేశం, అధికారుల నిర్దాక్షిణ్య ప్రవర్తన వలన క్షీణించిన ఆరోగ్యం ఆమెను పొట్టనబెట్టుకున్నాయి.

స్నేహలత జీవితం భారతదేశపు దివాళాకోరు కళాకారులకూ, వేషధారులకూ ఒక హెచ్చరిక. ఈనాడు నియంత స్థానంలో జనతా రాగానే నిన్నటి వరకూ ఆమెకు సలాములు చేసి, కీర్తించిన చేతులూ నోళ్ళూ జనతా భజనకు పూనుకుంటున్నాయి. ఇది యీ వర్గాల విజ్ఞతకు గాక, అవకాశవాదానికీ, దివాళాకోరుతనానికీ తార్కాణం. అలాంటివారికి స్నేహలత ఒక సవాలు, ఈ సాహసికురాలైన అమరమూర్తిని —ఎమర్జన్సీలో అహాయకంగా బలియైపోయిన ఒక నెటిజనిగా మాత్రమే చిత్రించాలనుకోవడం గూడా యీ సవాలును తట్టుకోలేక దొంగదాపులు వెతుకుతున్న నిక్షేపరాయుళ్ళ కుట్రలో ఒక భాగమే ననుకుంటాను.

ఆమె మరణించాక గూడా ఆమెపై న్యాయం జరగడం సాధ్యం కాదా ?

—o—

స్నేహలత మరణంపై దర్యాప్తుకు డిమాండ్

కీర్తిశేషులు శ్రీమతి స్నేహలతారెడ్డి గౌరవార్థం మంగళవారంనాడు యిక్కడ జరిగిన ఒక స్మారకసభలో ఆమె అకాల మరణానికి దారితీసిన పరిస్థితులను గురించి జైలు పరిసరాలను గురించి దర్యాప్తు జరిపించాలని కోరారు. సభకు అనేకమంది హాజరైనారు.

బెంగుళూరుకు చెందిన మేధావివర్గం ప్రముఖులు చాలామంది హాజరైన ఈ సమావేశానికి ప్రముఖ కవి శ్రీగోపాలకృష్ణ ఆడిగా అధ్యక్షతవహించారు.

కర్నాటక వాణిజ్యపరిశ్రమల సంఘాలసమాఖ్యవారి కాన్ఫరెన్సు హాలులో జరిగిన ఈ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. రాష్ట్రసాంస్కృతిక కుసుమం వికాసంలో శ్రీమతిరెడ్డి వహించిన అమూల్యమైన పాత్రను ఈ తీర్మానంలో ప్రశంసించారు. ఆమె పరిచయభాగ్యం ఎవరికి కలిగినా సరే వారు ఆమెనుండి ప్రోత్సాహాన్ని ప్రేరణనూ పొందగలిగారని, అలాంటి మహత్తర మహోదాత్త వ్యక్తిత్వం ఆమెకు ఉండేదనికూడా ఈ తీర్మానంలోప్రశంసించారు.

జైలులో ఉన్నప్పుడు శ్రీమతి రెడ్డిపట్ల జరిగిన అసహ్యకరప్రవర్తనపట్ల సమావేశం తీవ్రఅసమ్మతినీ, కోపాన్ని వ్యక్తం చేసింది.

మహిళాఖైదీలు పడుతున్న అసహ్యకరమైన బాధలపట్ల శ్రీమతి రెడ్డి ఆందోళన చెందారని ఆమె చివరిదినాల్లో వారి తరపున పోరాడారనీ తీర్మానంలో పేర్కొన్నారు. ఆమె ప్రారంభించిన ఈ పోరాటాన్ని చివరిదాకా కొనసాగించవలసిందిగా ప్రజానీకాన్ని, ముఖ్యంగా మహిళాసంఘాలనూ సమావేశం ప్రార్థించింది.

ఈ సమస్యమానవహక్కులకు సంబంధించిన సర్వసాధారణ సమస్య కనుక, ఇలాంటి భయంకరమైన సంఘటనలు తిరిగి జరక్కుండా దీర్ఘకాలికచర్యలను తీసుకోవాలని సమావేశం అభ్యర్థించింది. ఇలాంటి చర్యలలో వెంటనే తీసుకొనవలసిన ఒక చర్య జైలు సందర్శకుల కమిటీలను పునరుద్ధరించడం అనీ, ఇలాంటి కమిటీలలో ఖైదీల బాధలను గ్రహించి అవగాహన చేసుకోగల చిత్తశుద్ధిపరులనూ నిజాయితీకి పేరుపడ్డ వారినీ సభ్యులుగా ఉంచాలనీ సమావేశం సూచించింది.

ప్రముఖ రాజకీయ నాయకుడు శ్రీరామకృష్ణ హెగ్డేతో ప్రారంభించి, అనేకమంది వక్తలు శ్రీమతి రెడ్డిగారి అనురాగ ప్రేమాస్పద వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు. రాజకీయాలు, సాహిత్యం, రంగస్థలం, చిత్రసీమ ఇత్యాది అనేక రంగాలతో సన్నిహితసంబంధాలు పెట్టుకొని ఆమె భావవిప్లవ రంగంలో వహించిన అమోఘమైన పాత్రను విపులీకరించారు. జైలులో శ్రీమతిరెడ్డిపట్ల జరిగిన ప్రవర్తనను వక్తలందరూ ముక్తకంఠంతో విమర్శించారు.

శ్రీమతిస్నేహలతారెడ్డిని ఆమె మిత్రులందరూ ముద్దుగా 'స్నేహ' అని పిలుస్తారని, మైత్రికి మరోరూపం సమగ్ర మైత్రి మూర్తీభవించిన వ్యక్తిత్వంకల ఆమెకు ఆ పేరు సార్థకమైనదని శ్రీహెగ్డేగారన్నారు. ఆమె ముఖారవిందపు వెలుగులనూ, అనంత మందస్మితమైన ఆమె పెదాల చిరువెలుగులనూ, మనస్సునిండా నింపుకున్న ఆమె మంచితనాన్నీ – ఆదరణనూ ఎవరూ ఏక్షణానా కూడా విస్మరింపజాలరని శ్రీహెగ్డే అన్నారు. ఆలోచించే ప్రతిపౌరుడూ ఈ దేశం కోసం చేయవలసివున్న త్యాగానికి ప్రతీకగా ఆమె మరణించిందని శ్రీహెగ్డే అన్నారు.


శ్రీ ఆడిగా ప్రసంగిస్తూ ప్రతివారి ప్రేమాదరాలను చూరగొన్న సుందరవ్యక్తిత్వం ఆమెదని అన్నారు. ప్రజాజీవితపు అత్యున్నత ప్రమాణాలను కాపాడిన మహామహిళ ఆమె అని ఆయన ప్రశంసించారు.

ఆమెకు శ్రద్ధాంజలి ఘటించడానికి అత్యుత్తమమార్గం ఇకనుంచి, న్యాయస్థానపు ఉత్తరువులేకుండా ఎవరూ నిర్బంధానికి గురికావలసిన పరిస్థితికుండా చూడటమేనని శ్రీఆడిగా అన్నారు.

శ్రీమతిస్నేహలతారెడ్డి కుమారుడుప్రజ్ఞాశాలి శ్రీకోణార్క్ – ఆమెకు అత్యంత ప్రీతిపాత్రమైన ఒక పాటపాడి, సభికుల హృదయాలను కదిలించివేసిం తర్వాత సమావేశం ముగిసింది.

-*-

మనవిధి




నార్ల వెంకటేశ్వరరావు

శ్రీమతి స్నేహలతారెడ్డి వ్యక్తిత్వం ఉత్తమమైనది, ఉదాత్తమైనది, విశిష్టమైనది, వైభవోపేతమైనది. ఆమెను పోలినవారు లక్షకు ఒకరైనా—పదిలక్షలకు ఒకరైనా—కానరారు.


ఆమెను సంస్మరించడానికి, సభలను పెట్టవలసిందే, సమావేశాలను జరపవలసిందే. కాని, అంతమాత్రమేచాలదు. తన జీవితకాలంలో చేసి చూపించినట్టు, మత వైషమ్యాలను కులవిరోధాలను మనం అధిగమించాలి; భాషావిభేదాలను, ప్రాంతీయదురభిమానాలను మన దరిదాపులకైనా చేరనీయ రాదు.

ఆమె స్మృతికి జోహారు లర్పించడానికి స్మారకసంచికలను ప్రచురించవలసిందే, గీతాలను, గేయాలను, అన్య రచనలను చేయవలసిందే. కాని, అంతమాత్రమే చాలదు. ఆమె తన జీవితకాలంలో చేసి చూపించినట్టు, ఏ కంటివెంట కన్నీటి చుక్కరాలినా, దాన్ని తుడవడానికి ఆరాటపడాలి; స్వార్థాలతో, నైచ్యాలతో నిత్యసంక్షోభాలకు లోనౌతున్న ఈ ప్రపంచంలో శాంతి సౌభ్రాత్రాల శక్తులకు ప్రోదిచేయడానికి అవిరళకృషి కొనసాగించాలి.

ఆమె ప్రియనామధేయాన్ని మన చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖించవలసిందే. కాని, అంతమాత్రమే చాలదు. ఆమె నిండు ప్రాణాలను బలిగొన్న దుష్టగ్రహాలు, నిరంకుశ శక్తులు తిరిగి మనమధ్య ఎన్నటికీ తల ఎత్తకుండా మనం చేయగల సమస్తాన్నీ చేయాలి.



స్నేహతో నా స్నేహం



ఏ. రవేష్‌చౌదరి "అరిగపూడి"

ఏమిటీ స్నేహ మన మధ్య లేదా ఏలిన వారి భటుల చిత్రహింసలకు గురై, గుండె గాయమై మరణించిందా ఏమో నమ్మలేం. పరులకు ఇబ్బంది కలుగకుండా చూసే స్నేహ, ప్రక్కన తనను ఓదార్చే వాళ్ళయినా లేకుండా ఎంతో అసౌఖ్యంగా తన తనువు చాలించవలసివచ్చిందా ఆ సంఘజీవికి మరణ ఘడియలలో ఒంటరి తనమా ఏమిటో అంతా క్షణాలలో జరిగిపోయింది. అందుకే ఆమె ఇంకా జీవించి ఉన్నట్లుగా భ్రమ

జ్ఞాపకాల సుడులు....ఎన్నో, ఎన్నెన్నో రూపాలు ఒక ఒకదాని వెంట ఒకటి నా మనోఫలకం మీద చోటు చేసుకుంటున్నాయి.

అదుగో వాళ్ళ బంగళా ముందు పార్క్. పార్క్ అంచున ఒక పెద్ద చింతచెట్టు. చెట్టు క్రింద కారు. కారు ప్రక్కన ఆమె. పార్టీకి వెళ్ళేందుకు ముస్తాబయినట్లుంది. ముదురువన్నె పట్టుచీర: చెవులకు అందమైన జూకాలు; విశాలమైన నేత్రాలు, మనోహరమైన, ఆకర్షణీయమైన ఆ చిరునగవు....అబ్బ! బంగారు వన్నె జింక కంటి అందం! కొందరుంటారు. చాలా అందమైన వాళ్ళే కావచ్చు. తామెంతో అందమైన వాళ్ళమని భావించుకుంటూ ఆ భావాన్ని ముఖం మీద పులుముకుంటారు. అంతే .... వెలాతెలాబోతారు. సహజసౌంచర్యాన్ని వరప్రసాదంలా కాపాడుకొనేందుకు వినయసంపద కావాలి. హృదయం ఆప్యాయతతో లొటికిస్ లాడాలి. స్నేహకు తెలుసు సౌందర్యాభరణాన్ని ఎలా ధరించాలో. అందువల్లనే ఆమెలో అంత ఆకర్షణ. ఆమెలోని అందం యితరులను పిచ్చివాళ్ళను చేసేది కాదు. సంయమ సంపదతో అలరారుతూ (ఒకబాలునిలా) ఆమె సౌభాగ్య మకరందాన్ని చిందించేది.

నా కనుల ముందు మరో దృశ్యం....మద్రాసు, రెడ్ హిల్స్ మధ్య ఆమె ప్రయాణం.... రాజకీయ శిబిర నిర్వహణ నిమిత్తం అవీ ఇవీ కొని కారులో వేసికొని తీసుకు రావటం....ఆ విధంగా భర్త పట్టాభితో వర్తమాన సోషలిస్టుల కోసం శిబిర నిర్వహణలో భాగస్వామిని కావటం....డాక్టరు లోహియా స్వయంగా అక్కడే ఉన్నారు. ఇతరులు ఆమె వలన ప్రభావితులైతే ఆమె డాక్టరులోహియావలన ప్రభావితురాలయ్యింది. అంతటి అందాలరాశి. సమాజంలోని ఉన్నత వర్గానికి చెందిన జీవన సరళికి అలవాటు పడిన ఆమె సమాజవాది శిబిరాన్ని నడుపబోతూందంటే నాకు నమ్మకం కుదరలేదు. కాని ఆమె శిబిరం నడపటమే కాదు తుదిశ్వాస వరకు పార్టీ కార్యకర్తగా పని చేస్తూనే ఉంది.

అసలీ సమాజ వాదమే ఒక చిత్రమైన ఆకర్షణ కేంద్రం. ఏ వర్గమైతే కొద్దిరోజుల్లోనే సమాజవాద ప్రభావంవల్ల తుడిచి పెట్టుకుపోబోతోందో అలాంటి వర్గాల నుండి సైతం దానికి సహకారం లభిస్తుంది. స్నేహ కలవారింటి కోడలు. సమాజవాదానికి ధనికవర్గానికి చుక్కెదురు. శాంతియుత పంథాలో నడిచే సమాజ వాదమయినా ధనికులపట్ల కనికరం చూపదు. మరి ఆమె సోషలిస్టు పార్టీలో ఎందుకు చేరినట్లు? కొందరు తమ పేపు పత్రికలో పడాలనే ఆరాటంతో అదొక ఫాషన్‌గా సమాజవాదాన్ని సమర్థింప జూస్తారు. ఈమె అలాగేనా లేక బీదలపట్ల నిజమైన శ్రద్ధ ఉందా?

స్నేహది దయార్ద్ర హృదయం. క్రైస్తవుల ఇంటి బిడ్డ కావటం మూలంగా సకల మానవాళి తన ఇరుగు పొరుగే ననే భావాన్ని పెంపొందించుకునే అవకాశం లభించింది. బీదలు తమ బీదరికాన్ని స్వభావ సిద్ధంగా అంగీకరించటం మూలంగా ఉన్నవారిని ధనికులుగా మార్చటమే గాకుండా వాళ్ళు ఎప్పటికీ ధనికులుగానే నిలిచిపోయే అవకాశం ఏర్ప

డింది. ఈ సామాజిక అన్యాయం సునిశిత, సున్నిత హృదయంగల స్నేహలో మానసిక ఆవేదన కలిగించి బీదల పట్ల సానుభూతిని పెంపొందించయినా ఉండవచ్చు.

స్వభావసిద్ధంగా ఆమె చాలా సహాయకారి. ఎల్లప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా క్షణం తీరికలేనట్లుగా ఉంటుంది. ఎవరికైతే సహాయం అవుసరమో వాళ్ళను ఆదుకోవటమే తన ధర్మంగా ఆమె భావించటం వల్ల తన సహజసిద్ధ ప్రేమమయ స్వభావానికి అనుగుణంగా సమాజవాదం ఆమెకు సిద్ధాంత పరమైన భూమిక నిచ్చింది.

సమాజవాదం ఎవరిది బడితే వాళ్ళ సిద్ధాంతమైకూర్చుంది. భాగ్యవంతులకు నొప్పి లేనంతకాలం దాన్ని అంటిపెట్టుకుని ఉంటారు. కొంచెం ఇబ్బంది అన్పించగానే మరో సిద్ధాంతానికి కప్పదాటు వేస్తారు. స్నేహ సమాజవాదాన్ని నమ్మింది. ఎండయినా, వానయినా, వడగండ్లు పడినా, పెను తుపానయినా దాన్ని అంటిపెట్టుకునే ఉంది.

ధనికులు సహజంగా వాళ్ళ విశ్వాసాలకంటే (అవి అసలు ఉండి ఉంటే) అభిరుచులకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. అందుకే వాళ్ళలో చిత్తశుద్ధి అంతగా కన్పించదు. త్యాగాలుగా చిత్రింపబడే వాళ్ళ కార్యకలాపాలలో రాజనైతిక మూలధనాన్ని సమీకరింపజూస్తారు. వాళ్ళకు హోదా;పలుకుబడి లాంటివి లభించకపోతే ఎందరు ఒడిదుడుకులతో కూడిన ఆ రాజకీయరంగాన్ని అంటిపెట్టుకుని ఉంటారనేది సందేహమే.

స్నేహ చిత్తశుద్ధి కలది. తనకు ప్రగాఢమైన వ్యక్తిగత అభిమానాలున్నాయి. ఏదో చిన్న సంఘజీవిగా బయట కొచ్చిన ఆమె శ్రద్ధాసక్తులు గల కార్యకర్తగా సమాజసేవకు అంకితమైపోయింది. ఆనందమయిగా అడుగిడిన ఆమె మృత వీధుల సరసకు చేరుకుంది.

ఇదేమిటి....నేనెటో వెళ్ళిపోతున్నాను. అదిగో మనో ఫలకంమీద మరో చిత్రం. ఆసారి ఆమె తన పత్రిక 'షోకస్' కార్యాలయంలో (అది ఎన్నాళ్ళో నడవలేదు.) ముంగురులు కుచ్చుల్లా వ్రేలాడుతున్నాయి. బల్లమీద కూచ్చుని పత్రికకేదో గిలుకుతూంది.

మరో దృశ్యం. గ్రీన్‌రూమ్‌లో ఆమెను చూస్తున్నా. హడావిడిగా వుంది. ప్రేక్షకుల ముందుకు ధైర్యంగా వేదిక మీదకు వెళ్ళేందుకు కళాకారులకు సలహాలనిస్తుంది. స్నేహకు బోలెడన్ని లభిదుచులు. ఆమె ఎనేక రంగాలలో సృజనశీల. ఒకేసారి అన్ని పనులు చక చకా చేసుకుపోతుంటే ఆమెకు ఆశక్తి ఎలా వచ్చిందా అని ఎవరయినా ఆశ్చర్యపోతారు. తను సినీతార, రంగస్థలనటి దర్శకత్వం వహిస్తుంది. పాత్రోచితమైన దుస్తులు తయారు చేస్తుంది. స్వరకర్త.... ఇలా కళలన్నీ కలిసి ఆమెలో మూర్తీభవించాయి.

ఆమె ఆరోగ్యము అంత బాగా ఉండేది కాదు. ఉబ్బసంతో బాధపడుతూ ఉండేది. అయినా చాలా సభలకు హాజరవుతూ ఉండేది. ఇక్కడొక జన్మదిన వేడుకలో ఉండేది. అక్కడో వివాహ మహోత్సవానికి హాజరయ్యేది. మధ్య కాలాన్ని వృధా చెయ్యకుండా స్నేహితులను కలుసుకునేది. ఆమె త్వరగా స్నేహం చేయటమే గాకుండా దాన్ని పదిలంగా నిలబెట్టుకునేది. ఒక్కసారి ఆమె స్నేహం చేస్తే ఇక ఎప్పటికీ వాళ్ళు స్నేహితులే.

ఆమె ధైర్యంగా తనదైన మార్గంలోనే జీవనయానాన్ని సాగించింది. తనకు సరిగా కాన్పించే పేరుకలను రూపొందించుకుంది. దేశంలో ఉన్న అర్థంపర్థం లేని రీతి రివాజులను, కర్మకాండలను ఆమె ఈసడించింది. తన కుమార్తె నందన వివాహం జరిపినతీరు ఇతరులెంతో మార్గదర్శకం. మత ప్రమేయంలేని రాజ్యంకొఱకు కలలుగంటున్న మనం తప్పక ఆ మార్గాన్ని అనుసరించవలసి ఉంది.

ఆమెకు వేదికపై ఉపన్యసించే అలవాటు లేదు. కాని, సభలను, సమావేశాలను ఏర్పాటు చేయటంలో ఆమె అందె వేసిన చెయ్యి. తెరవెనుక తారగా ఉంటూ చాతుర్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తూండేది. పొంగిపొరలే ఉత్సాహంతో ముందుకు సాగే ఆమెలో తమాషాగా ఒక విభిన్న విషయం చోటు చేసుకుంది.

నా జీవిత కాలంలో సగభాగానికి పైగా నాకామె తెలుసు. ఆమె కార్యకలాపాలన్నింటినీ గమనిస్తూండేవాణ్ణి. ఎన్నో జ్ఞాపకాలు మనసులో మురుపుసుంచున్నాయి. నాకు ఎనలేని ఆవేదన కలుగుతున్నది. అయినా నా హృదయంలో భద్రంగా దాచుకున్న ఈ ఒక్క అనుభూతిని కూడ మీకు పంచుతాను.

ఆమె అరెస్టుకు ముందు వారింట నేను అతిథిని. ఎముకలనే విజృంభణం ముమ్మరంగా ఉన్న దినాలవి. ఆమె మిత్రులు చాలా మంది అజ్ఞాతంగా తిరుగుతున్నారు. కొందరు జైళ్ళలోకి నెట్టబడ్డారు. అయినా ఆమె అణుమాత్రం చలించక పార్టీ కార్యకలాపాలను చురుగ్గానే నడిపించింది.

అంతటి గందరగోళ పరిస్థితుల్లో కూడ గృహిణిగా తన అతిథిమర్యాదలలో ఏలోటూ రానిచ్చేదికాదు. అన్ని రంగా

కుల చెందిన వ్యక్తులు....పిన్నలు, పెద్దలు; కళాకారులు, రాజకీయవేత్తలు....వారింటికి ఏ వేళలలో వచ్చినా సాదరంగా చిరునగవ్వతో ఆహ్వానించేది. తన అనురాగభరిత హృదయసాగరం మిత్రులకు, అతిథులకు నిరంతరం ఆహ్లాదాన్ని ప్రసాదిస్తూనే ఉండేది.

ఆమె లేదు. అది తీరనిలోటు. పతాభికి మరీను. తనను ప్రేమించేందుకు తనతో జీవించేందుకు ఇన్నాళ్లూ ఒక తోడు దొరికింది. ఆ తోడు లేకుండా పతాభి ఎలా మనగలదో.

ఏమిటో నా దృష్టికి అంతా అలికినట్లుంది. కన్నులు మూసుకుంటున్నాను. ఇంక నా మనోఫలకం మీద మరే చిత్రమూ వద్దు. అన్ని దృశ్యాలూ మేళవించిన ఒక మనోహరమైన నై రూప్యచిత్రంలాగా స్నేహ జ్ఞాపకాలను నా హృదయాంతరాళంలో పదిలపరుచుకుంటాను. *

స్నేహలత


కాళోజి

అదుపులేని అధికారం
చేజిక్కిన మదంతోడ
రేగిన కామునిభూతం
రేపిన పెనుపంటల్లో
వాడిపోయె స్నేహలత
బూది ఆయె స్నేహలత
పోదిఆ యె స్నేహలత
ఫాసీజం పల్లకెక్కి
మోజుగ వూరేగుతుంటె
మోసే బోయీల కాళ్ళ
పడి నలిగెను స్నేహలత.
విప్లవాల తలపు పూలు
పూయుచున్న స్నేహలత
సంస్కారం పరిమళాల
వసతియైన స్నేహలత
'పిడేలు (అను)రాగాల'కు
పాత్రయైన స్నేహలత
కంటకాల తాకిళ్ళకు
తల్లడిలిన స్నేహలత
రక్కసి అధికృతహింసకు
వలిగె విసిగె స్నేహలత
వాడిపోయె స్నేహలత
మాడిపోయె స్నేహలత
బూది ఆయె స్నేహలత
పోది ఆయె స్నేహలత
చెలిమి చెలమ మర్యాద
చిందించిన స్నేహలత
చెమ్మగిలిన మన కన్ను

కమ్మదనము స్నేహలత
ఎదపదనుల మార్దవాల
ఎదిగినట్టి స్నేహలత
లేదు యిపుడు స్నేహలత
బూది యిపుడు స్నేహలత
కీలకీల నవ్వుల పువ్వుల
మొలిపించిన స్నేహలత
కసిబూనిన దౌర్జన్యపు
పాలనాధికారానికి
'ఒకేదేశ మొకేజట్టు
ఒకే నేత' పధతానికి
'కుర్సి' కాపాడుకునే
కుచ్చితాల వ్యూహానికి
'కామ'ని భూతం లచ్చిమి
ఇంద్రజాల హోమానికి
దేవరాజ కామనల
వంకర చూపుల వేడికి
గురి అయినది స్నేహలత
బలి అయినది స్నేహలత
ఫాసీజం పల్లకెక్కి
మోజుగ వూరేగుతుంటె
మోసేబోయీల కాళ్ళ
స్నేహలతలు పడి నలిగెడి
పరిస్థితి మళ్ళొచ్చెదు
రాగూడదు రాగూడదు

— * —

వెలుగు నీడలు



లైలా ఫెర్నాండెస్

1975 జూన్ 26న ఎమర్జెన్సీ పిడుగు ఫెళఫెళారావంతో దేశాన్ని దద్దరిల్లజేసినప్పుడు అది ఎంతగా అటు భరతజాతినీ ఇటు నా కుటుంబాన్నీ నష్టపరచబోతోందో గుర్తించలేకపోయాను. ఏదో అదృష్టం కొద్దీ ఆనాడు ఒరిస్సాలో గోపాల్‌పూర్ అనే జాలరుల గ్రామంలో జార్జి మాతో ఉండటం జరిగింది. మేమంతా బెరహంపూర్ స్టేషన్‌కు ఆ సాయంత్రం చేరి అచ్చట నుండి కలకత్తాకు ప్రయాణం కట్టవలసి ఉంది. అధికారులు జార్జిని ఆ జాలరుల గ్రామంలో కాకుండా బెరహంపూర్ స్టేషన్‌లో అరెస్టు చేయాలని సంకల్పించటంతో దాన్ని అవకాశంగా తీసుకొని ప్రజాస్వామ్యపు స్వేచ్ఛను తన జాతికి తిరిగి అందించాలనే తపనతో ఆ మధ్యాహ్నమే జార్జి తన అజ్ఞాత యాత్రకు నాంది పలకటం జరిగింది.

నా బిడ్డకూ నాకూ కూడ మా జీవిత చరిత్రలో ఇది ఒక నూతనాధ్యాయమే. పసిబిడ్డతో నేను జూన్ 30 సాయంత్రానికి ఢిల్లీ చేరాను. భయంకంపిస్తున్న ఒక యువకుడు మా గుమ్మం ముందు తాజావార్తలతో నా రాకకై ఎదురు చూస్తున్నాడు, 'ప్రతిపక్ష' అనే మా హిందీ వారపత్రిక కార్యాలయం రెండు రోజుల క్రితం సీలు వేయబడిందట. సంపాదకుణ్ణి అరెస్టు చేసారట. ప్రచురణ కర్తనై నా నన్ను వెంటనే అరెస్టు చేసే అవకాశం ఉన్నదనీ కనుక నన్ను వెంటనే ఇల్లు విడిచి వెళ్ళమనీ ఆ యువకుడు ప్రాధేయపడటం మొదలు పెట్టాడు. అరచేతుల్లో పసిబిడ్డను పెట్టుకుని అలా నిల్చున్న నేను అతని సలహానెలా పాటించాలి? లేకుంటే మరో మార్గమేముంది??

ఢిల్లీ అంతా అల్లకల్లోలంగా ఉంది. నగరమంతటా గుసగుసలు, ప్రకార్లు, భయం, ఆందోళన. మిత్రులయిన వాళ్ళు మెల్లంగా జారుకుంటున్నారు. అప్పను, మరి వాళ్ళ ఇళ్ళపై నిఘా ఉన్నప్పుడు, వాళ్ళ ఫోనుపై అధికారులు ఒకకన్నువేసి ఉంచినప్పుడు వాళ్ళు మాత్రం ఏం చేస్తారు? ఒకరోజు జార్జికోసం ఇంటికి పోలీసులు వచ్చారు. అంతవరకు అయిన జాడ పోలీసులకు దొరకనందుకు నాకు కొంత ఊరట కల్గింది. ఆ దశలో ఎన్నాళ్ళ నుండో నమ్మకంగా ఉంటున్న నౌకరు కూడ పలాయనం చిత్తగించాడు. 'మీసా' బెదిరింపులో; జార్జినెప్పుడు చూడగలుగుతానో తెలియని దశలో; రకరకాలైన వత్తిడులతో కూడుకున్న వాతావరణంలో ఊపిరాడక ఊగిసలాటలో చిక్కుకున్న నేను ఢిల్లీని వదలి వెళ్ళేందుకు నిశ్చయించుకున్నాను.

ఇలా నా జీవితంలో మరో అధ్యాయం ఆరంభమైంది. ఆ పద్దెనిమిది మాసాల కాలం విదేశాలలోఉన్న నేను భారత దేశంలో జరుగుతున్నదంతా కలా' నిజమా అని కళ్ళు నులుముకుని మరీ చూచేదాన్ని. అదంతా నాకు వింతగాను, అవాస్తవికంగాను ఉండేది నాకు. ఇన్నాళ్ళు నియంతృత్వాన్ని గూర్చిన జ్ఞానం కేవలం గ్రంథాల్లోనే లభించేది. ఫాసిజం ప్రభావం, హిట్లర్ నాజీయిజం, రష్యాలోని అసలు బేరియనిజం మొదలైన వాటినిగూర్చి పుస్తకాల్లో చదువుతూ ఉండేదాన్ని. కానిఇప్పుడో.... భారతావనిలో మానవస్వేచ్ఛ, పౌరహక్కులు అనబడే పవిత్రమైన విషయాలు విషవలయంలో చిక్కుకొన్నందువల్ల ఎమర్జెన్సీ కాలంలో క్రూరత్వం రాజ్యం చేసింది.

రోజులు, నెలలు దొర్లిపోతున్నాయి. ఇంటినుండి వార్తలు అంతగా అందటంలేదు. సంబంధాలు తెగిపోయిన అంతరిక్షనౌకలో ఉన్నట్లుంది నా పని. అయితే మన దేశములోలాగా సెన్సార్ కత్తెరకు గురికాకుండా పాశ్చాత్య పత్రికలు ప్రకటించే వార్తలను చూసే అవకాశం నాకు లభించింది.

జూన్ 76లో జార్జి అరెస్టుతో నాలో ఆందోళన చెలరేగింది. ఆయన భద్రతను గూర్చి భయం పట్టుకుంది. ఇంతలో మా బావగారిని నానా హింసలకు గురిచేస్తున్నట్లు మా అత్తగారు వ్రాసింది. చాలా రోజులు జార్జి ఎక్కడ ఉన్నదీ, ఎలా ఉన్నదీ తెలియలేదు. అప్పుడప్పుడూ ఆయనను గూర్చి భయానకమైన వార్తలు చేరేవి. అలాంటి మానసికావస్థలో 1976లో ఐరోపాలో రెండుమాసాలపాటు తీవ్రమైన ప్రచారం కొనసాగించాను. పత్రికలు, రేడియో, టెలివిజను గొప్పగా సహకరించాయి. రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల మహానాయకులు నాకూ, నా కుటుంబానికీ స్వాగతం పలికారు. ఆందోళనతో, భయంతో వెర్రెత్తినట్లుగా ఐరోపా అంతటా పర్యటించాను. లండన్, వియన్నా, జెనీవా, బాన్, పారిస్, ఆమ్స్టర్డమ్, బ్రసెల్స్, స్టాక్హామ్, లిస్బన్ మొదలైనవి నా పర్యటనలోని కొన్ని మజిలీలు. అయితే భారతరాయబార కార్యాలయాలు మా ప్రయత్నాలను పమ్మ చేయటానికి తమ న్యూస్బులిటెన్స్తో కాచుకుని కూర్చునే ఉన్నాయి.

అయితే ఇందిరపాలనలోని కొన్ని అవకతవకలు నా ఉద్యమానికి కొన్ని సందర్భాలలో బలాన్ని చేకూర్చిపెట్టాయి. ఉదాహరణకు జార్జి చేతులకు సంకెళ్ళు వేసినంతకు ప్రపంచమంతా కన్నెర్రజేసి చూసింది. 'మీసా' క్రింద వేలకొలది ప్రజలు జైళ్ళలో మ్రగ్గుతూ ఉంటే జార్జి మరి కొందరి విషయంలో చూపిన ప్రత్యేకత మూలంగా మన దేశంలోని ఆనాటి న్యాయము, చట్టము తీవ్రవిమర్శలకు గురయినాయి.


మానవాళి గౌరవస్వేచ్ఛల బావుటాల నెగురవేసే సంఘాలతో కలసి విదేశాలలో అజ్ఞాతంగా ఉద్యమాన్ని నడపటం నాకెంతో ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కల్గించాయి. "ఇండియన్స్ ఫర్ డెమోక్రసీ" అనే సంఘంతో నేనెక్కువ కలసిమెలసి పనిచేసాను; కెనడాలోని 'ఇండియన్ పీపుల్స్ అసోసియేషన్ ఫర్ నార్త్ అమెరికా,' ఇంగ్లండులోని "కాంపైన్ ఫర్ ది రిలీజ్ ఆఫ్ ఇండియన్ పొలిటికల్ ప్రిజనర్స్; ఎలయన్స్ ఎగెన్స్ ఫాసిస్ట్ డిక్టేటర్ షిప్ ఇన్ ఇండియా, ది ఫ్రీ జె. పీ. కమిటీ మొదలైనవి నాకెంతోసహకారాన్ని అందించాయి. ది ఫ్రీ జె. పీ. కమిటీ అనేది తరువాత జార్జి ఫెర్నాండజ్ డిఫెన్స్ కమిటీగా రూపాంతరం చెందింది.

భారతావనిలో ఎన్నికలు అనే ప్రకటన వెలువడగానే అందరూ శంకించారు. నిదానంగా ఎన్నికల కోలాహలం బలం పుంజుకుంది. యావత్ప్రపంచానికి దిగ్భ్రాంతిని కలిగించిన అద్భుతమైన ఎన్నికల ఫలితాలతో అది పతాకస్థాయిని చేరుకుంది. రెండురోజులపాటు అమెరికా రేడియో గంట గంటకూ ప్రసారంచేసే వార్తలలో భారతదేశ వార్తలకే అగ్రతాంబూలం.

అలాంటి ఆనందమయ ఘడియల్లో ఈ విపరీతం చూడండి. ఆ సమయంలోనే నాకు ఆలశ్యంగా స్నేహలత మరణవార్త అందింది. వెంటనే దిగ్భ్రమచెందాను. దుఃఖంతో కుమిలిపోయాను. ఎన్నికల ఫలితాల మూలంగా పొందిన ఆనందం దూరమయ్యింది. కోపం తిరిగి నాలో భగ్గుమంది.

జీవితం, స్వేచ్ఛ అనేవి ఎంత క్షణికమైనవో; అవి ఎంత పవిత్రమైనవో; మనం ఎలాంటి దుర్భర, అసాధారణ పరిస్థితులలో జీవనయాత్ర కొనసాగించామో, ముందు ముందు మనం ఏం చేయవలసిఉన్నదో—నిరంతరం గుర్తుచేస్తూనే ఉంటుంది స్నేహలత త్యాగం. *

స్నేహలతా రెడ్డికి శ్రద్ధాంజలి



మధులిమాయె

1950వ సంవత్సరంలో సోషలిస్టు పార్టీ సదస్సు మద్రాసులో జరిగింది. ఆ సందర్భంగా నేను మద్రాసులో రెండు వారాలపాటు ఉండటం సంభవించింది. అప్పుడే స్నేహలతా రెడ్డితో నా తొలి పరిచయం. తొలి పరిచయంలోనే చాలా ప్రభావితుడనయ్యాను. నాటినుండి మా మధ్య గాఢమైన ఆత్మీయతాబంధం.

స్నేహలతారెడ్డి కళాకారిణి, సులలిత హృదయ. పేదరికము, ఆకలి వంటి బాధలు తనకుతాను అనుభవించే అవకాశం లేకపోయినా అవి ఎంత దారుణమైనవో ఆమె సహృదయతతో ఊహించగల్గింది. అందువల్లనే ఓదసాదలతో తాను సారూప్యత పెంచుకుంది. ఈ న్యాయ విరుద్ధమైన అసమానతలతో నిండిన సమాజంలో వాళ్ళు పడే మానసిక వేదనను పూర్తిగా అర్థం చేసుకుంది. పరిస్థితిని మెరుగు పరచాలనే ఆకాంక్ష ఆమెలో నిరంతర జ్వాలగా వెలిగింది. ఆ ఆకాంక్ష లోహియాతోను తదితర అనుచరులతోను ఆమె మైత్రికి ప్రాతిపదికగా నిలిచింది. స్త్రీ పురుష సమానతల పట్ల ఆమెకు ఎనలేని గౌరవం. జన్మతః వచ్చే తారతమ్యాలను ఆమె ఖండించేది. ఈ కుల వ్యవస్థలోని అసమానతలను చూసి ఆమెకు వళ్ళు మండేది. లోహియాగారి సిద్ధాంతాల ప్రభావం ఆమెపై ఎంతగానో ప్రసరించింది.

స్నేహలత సహజంగా కళాలోకానికి చెందిన వ్యక్తి. నాటకం,సినిమా, నాట్యం, సంగీతం,సాహిత్యం.... ఒకటేమిటి అన్నిటా తన ప్రత్యేకతను నిలుపుకుంది. ఆమె బుద్ధి సునిశితము. చర్చావేదికలు,గోష్ఠులు ఇష్టం.యువలోకం వైపు ఆమె కొంచెం మొగ్గు చూపేది. అందుకే ఆ లోకపు ప్రతినిధులంతా ఆమె చుట్టూ చేరేవారు. వాళ్ళకు కొండంత ధైర్యాన్ని పంచేది. వాళ్ళెవరైనా దిగాలు పడటము చూస్తే సాంత్వన మూట విప్పి వాళ్ళముందు పెట్టేది. ఆమె తత్వానికి సంఘర్షణలు సరిపడవు. రాజకీయ వివాదాలు ముఖ్యంగా తన సోషలిస్టు సహచరులపై ప్రత్యర్థులు కురిపించిన విషజ్వాలలు ఆమెను క్రుంగదీసాయి.

నిత్య నూతనత్వం ఆమె ప్రత్యేకత. ఆమె నవనవోన్మేషశాలిని. మానసికంగా తాను దినదినాభివృద్ధి చెందుతుండేది. ఒక వైపున ఉబ్బసం, దారుణంగా తనను పీడిస్తున్నా ఎంతో ఉల్లాసంగా ఉంటూ తుది శ్వాస వరకు చిరునగవులు చిందిస్తూనే వుండేది. ఆ జబ్బు నన్నూ తినేస్తున్నది కనుక ఆమె ఎంతగా బాధ పడిందో నేను అంచనా వేయగలను. కాని ఆమె ఆరోగ్యం విషయంలో అలక్ష్యం చేసేది. జబ్బును అదుపులో పెట్టేందుకు తీసుకొనవలసిన చర్యలను క్రమంగా పాటించేది కాదు. ఆమె పెద్ద మోతాదులలో తీసుకున్న 'కోటిజాన్' ఆమెను కబళించి వేసింది.

1975 జూన్ 26న నన్ను మధ్యప్రదేశ్‌లోని భత్తిస్ ఘర్ ప్రాంతంలో అరెస్టు చేశారు. రాయపూర్ సెంట్రల్ జైలుకు పంపారు. వెంటనే నేను సుప్రీంకోర్టుకు హెబియస్ కార్పస్ పిటిషన్ సుప్రీం కోర్టుకు దాఖలు చేశాను. శ్రీమతికి లేఖ వ్రాశాను. అదే సమయంలో స్నేహలతారెడ్డికి జాబు పంపుతూ అందులో ఇలా వ్రాశాను:– చీకట్లు ముసురుకుంటున్నాయి. రాత్రి సుదీర్ఘమైనది కాబోతున్నది. మన పోరాటాన్ని పునం నిరాటంకంగా కొనసాగించవలసిందే. తిరిగి ఉషోదయం కావలసిందే.

కొన్ని వారాల తరువాత ఆమెనుండి ప్రత్యుత్తరం లభించింది. అస్తమానం ఆమె మా గురించే ఆందోళన చెందేది. కొన్నాళ్ళ తరువాత ఆమెనుండి జాబులు రావటం గాని ఆమెను గూర్చిన సమాచారం మరెవరైనా అందించటం గాని జరగలేదు. 1976 నవంబరులో ఒక వదంతి విన్నాను–

ఆమె మే 76 ప్రాంతంలో అరెస్టు చేయబడినట్లు ఇంకా విడుదల చేయబడనట్లు. ఆమె ఆరోగ్య పరిస్థితి నేనెరిగినదే గనుక చాల ఆందోళన చెందాను. కాని రూఢి అయిన వార్త లేమీ అందలేదు. నవంబరు మధ్యకాలంలో నేను భోపాల్ వెళ్ళాను. నరసింగ్‌గఢ్‌లో వుండగా రహస్య తపాలా సౌకర్యమును గడిపాము. భోపాల్‌లో ఇతరులతో ఎలాంటి సంబంధం లేకుండా నన్ను విడిగా వుంచటంతో కొంతకాలం పాటు నాకు బాహ్య ప్రపంచపు కబుర్లు తెలిసే అవకాశం లేకుండా పోయింది. 1977 జనవరి మొదటి వారంలో నాలో తీరని అశాంతి చెలరేగింది. తరచు స్నేహలతను గురించిన ఆలోచనలే మనస్సులోకి వచ్చేవి. ఆమెను గూర్చి ఎంతగా ఆందోళన చెందేవాడినో చెప్పలేను. జనవరి 5వ తేదీనో 6వ తేదీనో రాత్రి నిద్రలో ఒక పీడకల. కొందరు మొరటువాళ్ళు స్నేహలత గొంతు నులిమే ప్రయత్నంలో ఉన్నట్లు కల. తృళ్ళిపడి లేచాను. అప్పటికప్పుడే ఆమెకు జాబు వ్రాసాను. ఆమె బెంగుళూరు జైలులో ఉందని అచ్చటికే నేను మరుసటి దినం ఆ జాబు పంపాను. అది ఆమెకు చేరనే లేదు! భోపాల్‌లో చాలా గట్టి కట్టుదిట్టాలున్నాయి. నాకు వచ్చేవి, నేను వ్రాసేవి జాబులన్నీ జిల్లా మేజిస్ట్రేటుకు పంపబడేవి. నా భార్య జాబులు తప్ప మిగతావన్నీ అచ్చటే నిలిపివేయబడేవి. డిసెంబరులో నేను పీలూ మోడీకి, పదవీచ్యుతురాలయినప్పుడు నందినీ శతపథికి జాబులు వ్రాశాను. క్రిస్టమస్ పర్వదినాన జార్జి ఫెర్నాండజ్‌కు వ్రాశాను. ఆయన అప్పుడు తీహార్ సెంట్రల్ జైల్లో ప్రుగ్గుతున్నాడు. జె. పి.కి కూడా వ్రాసాను. ఈ ఉత్తరాలలో ఏ ఒక్కటీ గమ్యాన్ని చేరలేదు. అయితే నేను ప్రతి ఉత్తరానికీ కాపీలు ఉంచాను. నా విడుదల తర్వాత ఆ కాపీలను ఎవరిచి వారికి అందజేశాను. దురదృష్టవశాత్తు స్నేహలకు వ్రాసిన జాబు కాపీ నా వద్ద లేదు. ఆ జాబు కోసం గాలించమని నా భార్య మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. ఇంతవరకు వారినుండి ఏ సమాధానమూ రాలేదు. జనవరి చివరి వారంలో సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ స్నేహలతారెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ చేసిన సంతాప తీర్మానాన్ని చూశాను. నిలువునా కంపించిపోయాను. ఆ వార్తను నేను నమ్మలేకపోయాను. జైలు అధికారుల దురుసుతనం ఒకవైపు; క్రుంగదీసే ఆమె జ్ఞాపకాలు మరోవైపు ఆమెను పూర్తిగా కబళించివేసి ఉంటాయి.ఎన్నికలు కాగానే బెంగుళూరు వెళ్ళి నా మిత్రురాలి భర్తను, తనయనూ, తనయణ్ణీ చూసి రావాలనే దృఢ నిశ్చయానికి వచ్చాను. స్నేహలతారెడ్డికి శ్రద్ధాంజలి ఘటించదలచిన కారణంగా అప్పటి నా బెంగుళూరు ప్రయాణం ఒక పవిత్ర తీర్థయాత్ర. బెంగుళూరులో తెలియవచ్చింది దారుణమైన ఆమె జైలు జీవితాన్ని గురించి ఆమె అనుభవించవలసి వచ్చిన చిత్రహింసల గురించి.

బెంగుళూరులో నాకు చెప్పారు–స్నేహలత మొదట భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షను 120, 120ఎ క్రింద అరెస్టు చేయబడిందట. పోలీసుల నేరారోపణలకు రవంతైనా సాక్ష్యం లభించక పోవటంతో 'మీసా'ను అడ్డం పెట్టుకొని కథ నడిపించారట. ఆమె చేసిన నేరమల్లా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా,నియంతృత్వానికి వ్యతిరేకంగా ఆందోళనజరుపుతున్న నాయకులతో మైత్రిని పెంచుకోవటమే. అవును అది చాలదా మరి?! 1976లో సుప్రీంకోర్టులో మన ఎడిషనల్ సొలిసిటర్ జనరల్ వి.పి. రామన్‌గారి వాదన వినలేదూ?– ఒక వ్యక్తి పూర్తి నిర్దోషి అయినా, పౌరపాటునగాని, అన్యాయంగా గాని నిర్బంధించబడినా, ఇతరులు అందించిన తప్పుడు సమాచారం ఆధారంగా గాని లేదా కారణాలేమీ లేకుండాగాని నిర్బంధించబడినప్పుడు అతనికి రాజ్యాంగ పరంగాగాని, న్యాయపరంగాగాని ఎట్టి రక్షణలు ఉండవట. ఎమర్జెన్సీకాలంలో! అటార్నీ జనరల్ నిరేన్‌డేగారు గూడ సుప్రీమ్ కోర్టులో వాదించారుకదా– ఒక అధికారి పొరపాటుతో ఘర్షణ పడవలసి వచ్చినప్పుడు అది ఆ పౌరుని మానప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లజేసినా ఎమర్జెన్సీ ఉన్నంత కాలం ఆ పౌరుడు చేయగలిగిందేమీ లేదట!

అదుగో ఎమర్జెన్సీ సమకూర్చిన ఆ ముసుగులోనే స్నేహలతారెడ్డి వంటి పౌరులపై అత్యాచారాలు జరిగాయి. జైలులో ఉండగా స్నేహ దినచర్య వ్రాసుకుంది. అది ఒక హృదయ

విదారక గాధను మనకు అందిస్తుంది. జెయిలు అధికారుల రాక్షస ప్రవృత్తి మూలంగా లలిత మనస్కులైనవారి జీవితాలు మృత్యుముఖాన్ని ఎలా చేరుకుంటాయో అది విశదీకరిస్తుంది. ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు హాస్పిటల్‌కు పంపలేదు సరికదా జెయిలులోనయినా సరిఅయిన చికిత్సకు ఏర్పాట్లు చేయలేదు. కారాగార వైద్యులు అలక్ష్యంగాఇచ్చిన 'కార్టిజోన్' చికిత్స మూలంగా గుండె, ఎముకలు, కండరాలు సమస్తం దెబ్బతిన్నాయి. అలాంటి చికిత్స చాలాకాలం కొన సాగింది. ప్రభుత్వం కూడ తన మొండివైఖరిని విడనాడ లేదు. ఆమెను కనీసం 'పెరోల్' మీదయినా విడుదల చేయ లేదు. చివరకు మృత్యువు ముంగిలిలోకి వచ్చి తలుపు తడు తున్నప్పుడు ఒక మాసంపాటు ఆమెను 'పెరోల్' మీద విడుదల చేసారు. కాని అప్పటికే ఒంటరి జెయిలు జీవితం, నిరంతర క్షోభ ఆమెను మృత్యువు దరికి చేర్చాయి. బహుశా జీవించాలనే కోర్కె కూడ నశించిందేమో. తిరిగి జైలుకు వెళ్ళవలసిన సమయం దగ్గరపడింది. అంతలో తెలిసింది ఆమె తిరిగి జెయిలుకు వెళ్ళనవుసరంలేదని, ఆమె 'పెరోల్' మీదగాక పూర్తిగా విడుదల అయ్యిందని. కాని ప్రయోజన మేముంది? ఆమె అలా విడుదల కాబడిన ఐదవ రోజునే (జనవరి 20న) ఈ లోకాన్ని శాశ్వతంగా విడిచివెళ్ళింది. ఇప్పుడర్థమవుతా వుంది. జనవరి మొదటివారంలో నేనెందు కంత అశాంతితో, ఆందోళనతో కొట్టుమిట్టాడానో.

స్వేచ్ఛా స్వాతంత్రాలకొఅకు ప్రాణత్యాగం చేసిన అమర దీపం స్నేహలతారెడ్డి. ఎమర్జెన్సీ శకంలో దమనకాండ ఆమె విషయంలో పరాకాష్ఠ నందుకుంది. లెండి. చైతన్యం పొందండి. బీదసాదల, దళిత వర్గాల అభ్యున్నతికి ఆమె వలె పాటు పడేందుకు ప్రతిన పూనుదాం.

—o—

చలం ఆలోచనలు

స్త్రీకి కూడా శరీరం వుంది; దానికి వ్యాయామము యివ్వాలి. ఆమెకి మెదడు వుంది; దానికీ జ్ఞానం యివ్వాలి, ఆమెకి హృదయం వుంది; దానికి అనుభవం యివ్వాలి–అనే సంగతి గుర్తించని యీ దేశానికి, నేను రాసే యీ సంగతులు అర్థమవుతాయా?

....

స్వతంత్ర దేవత కలకత్తా కాళికన్నా భయంకరమైనది. నిరంతరమూ సుఖ నైవేద్యాన్నీ అశ్రు అభిషేకాన్ని కోరుతుంది. ఆమెని చివరిదాకా ఆరాధించగల జవసత్వాలున్నవాళ్ళు అరుదు. చాలా మంది తమ ప్రత్యేక కష్టంలోంచి తప్పించుకునే స్వతంత్రాన్నేగాని, జీవితంలో ఆ దేవతని భరించలేరు.

....


స్త్రీ పురుషానుభవం అమూల్యమని శృంగారపు విలవల్లో నమ్మి తమ జీవితాన్నే గాక తక్కిన తమ సంబంధమైన జీవితాల్ని సుఖప్రదం చెయ్యాలనే దీక్ష వున్నవారికోసమే ప్రశాంతి "స్త్రీ". ఈ నా స్వేచ్ఛాబోధని అర్థం చేసుకోని, తప్పు అర్థం చేసుకునే ప్రజలకి వివాహ సంబంధం చాలా అవసరం; సంఘ నియమాల్ని నీతి నిబంధనల్ని చాటుగా, స్వార్థంగా, గిల్టీగా Apologetic గా కాక, సంఘంమీది అభిమానం వల్ల, మనుషులమీద ప్రేమవల్ల ఎదిరించగల ధీరులు అవసరం, నా ప్రశాంతిలో, సంఘంమీద ద్వేషమంతా సంఘం చూపే అజ్ఞానంలో, క్రౌర్యంలో నలిగే మనుషులమీద ప్రేమ.

.... —

అమలులో వున్న కట్టుబాట్లకి యెదురు తిరగగల అవసరమూ, సామర్థ్యమూ వున్న మనుషులు ఏ కాలంలోనైనా కొద్దిమంది వుంటారు. తన తిరుగుబాటువల్ల తనకిగాని, ఇతరులకిగాని మేలు జరుగాలంటే తను కోరే స్వేచ్ఛని అందరికీ అంగీకరించాలి. తన స్వంతవారిమీద తనే అధికారాన్ని వొదులుకోవాలి. తన తిరుగుబాటువల్ల వచ్చే కష్టాల్ని గర్వంతో యెదుర్కోవాలి.

....

స్నేహలతా రెడ్డికి నివాళి



సి. జి. కె. రెడ్డి.

స్నేహలత పతాభి దంపతులు నాకు 30 సంవత్సరాలుగా తెలుసు. వారివలె ఒకేవిధమైన అభిరుచులు, ఆదర్శాలతో అలరారే మరోజంట ఉంటుందని నేననుకోను. కాని వ్యక్తి త్వాల విషయానికొస్తే వారిలోని భిన్నత్వం కూడ మరేజంట లోనూ కన్పించదు. పతాభి నిండుకుండ. నిశ్చలంగా, నిర్మలంగా కన్పిస్తాడు. తన భావాలను బయటకు నిక్కచూడ నివ్వడు. మరి స్నేహ!.... ఆమె సెలయేరు వంటిది. కడలి కెరటం వంటిది. ఆమెలోని అనురాగం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. వారిరువురూ కలిసి ఒక విశ్రాంతి మందిరాన్ని నెలకొల్పారు. సృజనశీలురైన పిన్నలు, పెద్దలు, విభిన్న రాజకీయ దృక్పథాలు కలవారు ఎందరు బాటసారులో అచ్చట సేద తీర్చుకున్నవారు! నిజానికి వందలాది ప్రజలకు సానుభూతినీ, మైత్రినీ అచ్చట పంచింది స్నేహలత మాత్రమే.


స్నేహ అందరికీ అందుబాటులో లేని అనేక కళలలో సిద్ధహస్తురాలు. చిత్రలేఖనం, కవిత్వం, నాటకరంగం–ఒకటేమిటి ఆమె సకలకళాసమన్వితం. పేరెన్నికగన్న గొప్ప నర్తకి. నాటక సినీరంగాలలో కీర్తి నార్జించుకున్న నటీమణి. పాకశాస్త్రంలో కూడ ప్రవీణురాలే. ఆమె చేతి వంట రుచి చూచిన వాళ్ళందరికీ (అతిథులు ఎప్పుడూ ఎవరో ఒకరు ఉంటూండేవారు) ఆ విషయం క్షుణంగా తెలుసు.

మగువలతో సన్నిహితంగా మెలగటం మగవాళ్ళకు కష్టమే. అయితే ఒక్కో స్త్రీ సాంగత్యంలో స్నేహానికి, గౌరవానికి తప్ప వేరొక ఆలోచనకు తావుండదు. నేనెరిగిన అట్టి బహుకొద్దిమంది స్త్రీల కోవకు చెందినదే స్నేహలత. ఆమె నిలువెల్ల స్త్రీనే. అయినా ఆ గుండెలో ప్రవహించేది నిర్మలమైన సహోదరానురాగ స్రవంతే. ఆమె అలా అర మరికలు లేకుండా పురుషులతో కలిసి మెలిసి తిరగటం ఉబుసుపోక రాయుళ్ళకు ఆమెను అపార్థం చేసుకునే అవకాశాన్నిచ్చేది. అలాంటి సందర్భాలలో వాళ్ళనుగాని, వాళ్ళ అభిప్రాయాలనుగాని ఆమె ఖాతరుచేసేదికాదు. ఆమెలోని నిర్మలమైన, అపారమైన అనంతమైన అనురాగ సంపత్తిని ఎవరు లెక్కకట్టగలరు? పలురంగాలలోని వ్యక్తులు అలా త్రొక్కిసలాడుకుంటూ ఆమెనుండి సానుభూతినీ, కృపారసాన్నీ ఎంతగా ఆస్వాదించినప్పటికీ ఆ సంపదఅక్షయము.

ఏ రాజకీయపార్టీలోనూ ఆమె క్రియాశీలక కార్యకర్త కాదు. కాని ఆమె ముమ్మాటికీ సోషలిస్టే. లోహియా సిద్ధాంతాలపై ఆమెకు ఎనలేని సమ్మకం. అందుకే ఆయనంటే అంత అభిమానం. మానవాళిపట్ల డాక్టర్ లోహియాకు ఎంత శ్రద్ధ ఉండేదో అంతటిశ్రద్ధ ఆమెకూడ కనబర్చేది. కొడ్డిపాటి అన్యాయానికి కూడ ఆమె తల్లడిల్లిపోయేది. లోహియా ఆశయాలకు కట్టుబడిన ఆయన బహుకొద్దిమంది అనుచరులలో ఆమె ఒకరు. ఆమెలో నైతికవిశ్వాసాలెంత బలీయమైనవో వ్యక్తిగత అభిమానాలు అంత ప్రబలమైనవే. ఎవరైనా తన మిత్రులను ఒక చిన్నమాటన్నా కలతచెందేది. మిత్రులలో తానెప్పుడూ దోషాలు వెతికేదికాదు; ఎవరినీ ద్వేషెత్తి చూపనిచ్చేదికాదు. అదీ స్నేహంతో స్నేహమంటే.

స్నేహను పోలిన స్నేహమయిని మనమెక్కడయినా చూడగలమా? ఎప్పుడు? అసలు సంభవమేనా? *

అంతిమం



ఆర్.ఎస్.ఆర్

ఏదీ?
కనపడదేం??
ఇక్కడెక్కడో
ఒక లత ఉండాలే....?
చుట్టూ మొక్కలతో
చుట్టరికం కలిపేదే!
మనమంతా
ఒకటేనని
ముందు ముందు
సాగేదే!!
ఏమయ్యిందబ్బా?!
మదంతో
ఏ మహిషరాజమన్నా
గిట్టల క్రింద
నొక్కి వేసిందేమో....?
ఏ పశువన్నా
నమిలి మ్రింగి
తన ఆకలినంతా
తీర్చుకుందేమో....?
ఆ!
అన్నట్లు....
లత
తన ఇష్టం వచ్చినట్టు
పెరిగి పోతోందని
స్వేచ్ఛగా అటు ఇటు
అల్లుకు పోతోందని
అదుపులో
పెడదామని
దడి కట్టాడట
మోసకారి
తోటమాలి!
ఇంకేముంది
బంధించానని
చంకలేగరేశాడు!

ఏడ్చాడు
వాడి ముఖం
వాడేం బంధిస్తాడు? —
బంధనలకు
దూరంగా
లత
సాగిపోయిందిగా....!
ఎంత దూరం
వెళుక్కున్నా
ఏం ప్రయోజనం? —
చుట్టూ ఉన్న
మొక్కలన్నీ
ఎందుకలా
కన్నీళ్ళు కార్చటం?
మానులన్నీ
ఎందుకలా
నిట్టూర్పు లిడవటం?
ఆ మైత్రీ కుసుమాలిక
వికసించేది లేదనా?
ఆ స్నేహ ఫలాలింక
ఫలించేది లేదనా?
అయినా
ఒక జ్ఞాపకం....
తటిల్లతలా
అంధకారంలో
స్నేహలత
ఓ మెఱుపుదాడి
చేసిందని!
అయ్యబాబోయ్!
అదేం ఉఱుము!—
నా గుండెలో
కోటి ఫిరంగులు
ఒకేసారి పేల్చినట్లు....

చలం ఆలోచనలు

"సెక్సు" అంటే జీవితప్ర సూత్రం. పిల్లల దగ్గర్నుంచి ముసలివాళ్ళయిందాకా. అందర్నీ వాళ్ళకి, తెలిసినా, తెలియక పోయినా ప్రోత్సహించి పాలిస్తోంది. తమలో ఆ ప్రోద్బలం లేదనీ, అక్కర్లేదనీ, ఎంత వంచన చేసుకునీ లాభం లేదు– జీవితం లేదు. మేము బతకటమే లేదు. బతుకు ముఖ్యంలేదు. అనుకుంటే ఎంత లాభమో Sex ప్రోద్బలం లేదనుకుంటే అంతే అర్థం. ఈ ఆకర్షణ వ్యందని నిష్కపటంగా అంగీకరించి, దానినుంచి సౌఖ్యాన్ని సాధించిన వాళ్ళు ధన్యులు. అంత వున్నతమైన సాధన అపూర్వానందం. ఇంక ఏమీ లేదు. దొంగనీతులకూ, కీర్తులకుపోయి ఆత్మవంచకులైనంత మాత్రాన ఆసక్తి వొదిలేది కాదు. నిర్భాగ్యుల్నీ నిస్సారుల్నీ నిర్దయకుల్నీ చేసి మరీ వొదులుతుంది.

* * *

నాగరికత హెచ్చినకొద్దీ, పనులూ, ధ్యాసలూ ఆశలూ యెక్కువైనకొద్దీ మనుషుల్ని మనుషులుగా గుర్తించుకోడం తగ్గిపోయింది. "ఇది నా స్త్రీ అనే భావంపోయి, పక్కలో సుఖాన్నిచ్చే శరీరంగా కూడాదృష్టిపోయి, ఉత్తజ్ఞ్వ, ఒక ఐడియా, యింకే దిక్కులేని ఒక జీవం అయిపోతోంది స్త్రీ. స్త్రీకి పురుషుడూ అంతే. తనకి తిండినీ, నగలను, మర్యాదనూ యిచ్చే ఒక సాధనం– అంతే.

* * *

స్త్రీగా భార్యకి పురుషుడూ, పురుషుడుగా భర్తకి స్త్రీ ఏమీ ఇవ్వలేకపోతున్నారు. ఒకరి శరీరం మీదనైనా రెండోవారికి ధ్యాసేపోయింది. ఉత్త సిగ్గూ అసహ్యం. ఆ విధంగా తలచుకుంటే ముఖ్యంగా విద్యా, మతమూ తెచ్చిపెట్టాయి యిట్లాంటి దౌర్భాగ్యస్థితిని. సౌఖ్యమివ్వడానికి ధనమూ ఆస్తీ ముఖ్య మనుకున్నంత కాలమూ యింక ఏ విలువలకి స్థలముండదు మనుషుల మనస్సుల్లో, తనను సృష్టించిన మన్నుతోటీ, తన కన్ను తెరచిన కాంతితోటీ సంబంధానికి క్రమంగా దూరమౌతున్నాడు మానవుడు. ధనం లేనివాడు ఎందుకూ కొరగాని వాడు, సుఖమనుభవించే వాడు పాపాత్ముడు దొతున్నాడు ప్రజల దృష్టిలో.

* * *

తిరుగుబాటు ఆదర్శం తిరుగుబాటు అవసరం లేకపోవడం. టాగూరు అన్నట్టు తుఫాను ఆదర్శం శాంతి. ఈనాడు నేను సంపాదించుకున్న కొత్తజ్ఞానంతో (అజ్ఞానంతో అనండి; ఇబ్బందిలేదు. మనం జ్ఞానమనుకునే దానికన్న అజ్ఞానం ఎక్కువ జ్ఞానం) నవీన యువతీ యువకుల ఆశయాల్నీ, వాళ్ళ జీవిత పద్ధతుల్నీ చూస్తున్నకొద్దీ, తిరుగుబాట్ల ఫలితాన్ని గమనించిన కొద్దీ నేనీనాడు తెలుసుకున్నదేమిటంటే, తిరుగుబాటు పర్యవసానం ఇంకో తిరుగుబాటు అవసరం కావడమేనని.

* * *

ప్రత్యేకమైన హక్కుల కోసం తిరుగుబాటు చెయ్యడం. వల్ల హక్కులు రావొచ్చుకాని, ఆ హక్కులు పొందడం వల్ల సౌఖ్యం రాదు. అధికారులవల్ల కలుగుతున్న ఇరుకులోంచి ఆత్మవికాసం కోసం అభివృద్ధి కోసం తిరుగుబాటు చెయ్యడం ఒక్కటే హర్షణీయం. అప్పుడు స్వతంత్రత కోసం తను చేసే త్యాగాలు కూడా పుష్పాలుగా మారతాయి.

* * *

తనకి రావలసిన హక్కులకన్నా, తను నెరవేర్చవలసిన బాధ్యతలపై న దృష్టి నిలపాలి స్త్రీ. బైటవున్న పరిస్థితుల కన్న, తన చుట్టూవున్న వాతావరణంనించికన్న స్వతంత్రమూ, శాంతిహృదయం లోపల పలికినప్పుడే స్థిరంగా నిలుస్తాయి. అవి ఉత్త అధికారం నించి, భర్త అధీనం నుంచి తప్పించుకుంటున్న నవీన స్త్రీ శోకులకీ, సంఘ గౌరవానికీ, Fashions కీ, బానిస ఔతోంది. ఒక పురుషుడి నీడ కింద నించుని (ఆ పురుషుడికీబానిస ఐతేనేంగాక) లోకాన్ని ధిక్కరించగలిగే యిల్లాలు ఈనాడు సంఘగౌరవం పేర, విద్యపేర, ఉద్యోగం పేర Fashion పేర వెయ్యిమందికి దాస్యం చేస్తోంది. నవీన స్త్రీకి తన చుట్టూ స్త్రీలందరూ అత్తలైనారు.

తిరుగుబాటువల్ల పిడకల్నీ, అధికారాన్ని తప్పించుకోవచ్చు. అట్లాతప్పించుకున్నవారు ఆ స్వతంత్రాన్ని యితరుల స్వతంత్రానికి అడ్డుపడి అధికారాన్ని చలాయించడానికో, లేక తమ దేహాన్ని latest fashions ప్రకారం అలంకరించుకోవడానికేగాని, సూర్యోదయాన్ని చూచి హర్షించడానికి వినియోగించడంలేదు. ఇదివరకు అరుగుమీద కూచుని కూరలూ పచ్చళ్లూ మాట్లాడే ఇల్లాళ్ళు ఈనాడు latest cenema scandals చర్చించడానికీ, తమ మిత్రుల శీలాన్ని పరీక్షించడానికీ సంభాషిస్తున్నారు.

* * *

సూర్యోదయాన్ని చూసి ఆనందించడం నేర్చుకోలేదుగాని, పిల్లలనించి, ప్రపంచాలనించి, ఆశల్నించి, అతిథుల్నించి ముద్దులనించీ, ఇతరుల ఆకలి తీర్చడంనించీ వచ్చే శాంతినీ, ఉత్సాహాన్నీ పోగొట్టుకున్నారు.

* * *

ఈస్త్రీ పురుష సంబంధం ఎంతముఖ్యమైనా, ప్రపంచంలో ఉన్న అనేక సంబంధాలలో సమస్యలలో యిది వొకటి. ఏ వొక్క సమస్య పూర్తిగా తీరినా తక్కినవన్నీ తీరినట్టే. ఎందుకంటే సమస్య అనేది బైటగాక, మనిషి మనసులో వుంది గనక. ఇట్లా అనడంవల్ల, నే నీ పుస్తకంలో రాసిన ఏ వొక్కమాటా మార్చవలసిన పనిలేదు. అవన్నీ స్త్రీ నేర్చుకోవలసిన విషయాలే. కానీ ఆ స్వేచ్ఛాయత్నంలో అసలు సంస్కారం ఎక్కడ జరగాలో అది మరచిపోకూడదు. నేను వ్రాసిన పుస్తకంలో తమకీ ఉపయోగ పడే వాక్యాలనే సంపూర్ణ సత్యమని ఏరుకునే పొరబాటు చెయ్యకూడదు.

* * *

దేశ స్వాంతంత్ర్యంతోబాటు అనేక సంస్కారాలు జరిగాయి. తత్ఫలితంగా స్త్రీల చేతుల్లోకి అధికారాలు కూడా దిగాయి. ఈనాడు కాగితాలపైన వున్న సంస్కారాలూ, విద్యాధికుల మనుకునే స్త్రీలు చలాయిస్తున్న స్వతంత్రాలూ చూస్తే ఈ పుస్తకం old fashoined గా కనపడుతోంది. ఈ పుస్తంలో వాంఛించిన స్వేచ్ఛకి చాలా బాధ్యతలూ నియమాలున్నాలు. ఏ బాధ్యతలూ, నియమాలూలేని స్వతంత్ర్యాన్ని దోచుకుంటోంది పురోగమించిన స్త్రీ.

* * *

స్వేచ్ఛ రెండు విధాలు: లోపలిది, బైటది.


లోపలి స్వేచ్ఛ వున్నవాడికి బైటి స్వేచ్ఛతో పనిలేదు. అతనికి అంతా స్వేచ్ఛ. బైట స్వేచ్ఛ కావాలంటే ముఖ్యమైన అవసరాల్లో ఒకటి డబ్బు. లోపలి స్వేచ్ఛ లేకండా, తన ఆశలతో, చీకట్లతో కోర్కెలతో గొలుసులు కట్టుకున్న మనిషిని బైట స్వతంత్రం యింకా బానిసని చేస్తుంది. అట్లాగే యీనాటి స్త్రీ. పూర్వకాలపు స్త్రీ యెంత యిరుకైనా ఓ నీతికీ, తనమనుకున్న ధర్మానికీ, భర్తా బంధువులూ, సంఘం—వీటికి బానిస. ఈనాటి స్త్రీ తనకి తనే బానిస. అంటే ప్రతిదానికీ బానిసే. ఆమెకి వచ్చిన స్వతంత్రం మళ్ళా తన కాపరం నించే ఆ గుంటలోంచి లేచి "నేను" అనే అహంకారాన్ని పెంచుకుని, individuality నిలబెట్టుకునేందుకు అవినీతికీ, successకీ, డబ్బుకీ; అధికారాలకీ, అన్నిటికన్న fashion, మర్యాద అనే రూపాల సంఘానికీ భరించలేని బానిస అయింది.

o o o

fashion and good name రెండే పరిపాలిస్తున్నాయి సంఘాన్ని. నీతి అనేది ఏ కోశానా influence చెయ్యటం లేదు ఏదో ఓలాగు ఓ పురుషుడ్ని పెళ్ళి అంటో చేసుకుని ప్రతిష్ట అనే ఆయుధంతో అతన్ని పరిపాలనలో వుంచుకుంటోంది స్త్రీ.

o o o

జ్ఞాపకాలు



– రావెల సోమయ్య

మనం రెండు విధాలుగా ప్రభావితులమవుతుంటాం–ఒకటి మనకు వ్యక్తిగతంగా తెలియని చరిత్రలోని మహత్ముల వలన, రెండు–మనకు నిత్యజీవితంలో తటస్థపడే లాదర్శ మూర్తుల వలన. నా జీవితంలో నాకు వ్యక్తిగత పరిచయ మున్న ప్రధానమైన ఆదర్శమూర్తులు డాక్టర్ లోహియా, స్నేహలతారెడ్డి, సంజీవదేవ్. ఏన్ను అమితంగా ఆకర్షించి నది వారిలో మూర్తిభవించిన మానవత.

స్నేహలతారెడ్డితో నా తొలిపరిచయం 1960లో మిత్రుడు లక్ష్మిపతిరావు ఆహ్వానంపై మద్రాసు వెళ్ళాను. అతను నన్ను స్నేహలత వాళ్ళింటికి తీసుకువెళ్ళాడు. దానికి కారణం డాక్టర్ లోహియాను అభిమానించటంలో, ఆయన సిద్ధాంతాలపట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించటంలో ఆమె, నేనూ ఒకేకోవకు చెందిన వాళ్ళమని భావించి వుంటా డేమో. మేము వెళ్ళేటప్పటికి ఇంట్లో ఎవ్వరూ లేరు. కొంచెంసేపు ఎదురు చూశాం. అంతలో దంపతులిరువురూ కారులో తిరిగి వచ్చారు. మమ్ము సాదరంగా ఆహ్వానించారు; నేను చదివిన పార్టీ సాహిత్యాన్ని గురించి, 'లోహియా అండ్ అమెరికా మీట్' అనే గ్రంథాన్ని గురించి, వివాహాన్ని గురించి ప్రశ్నలు వేసింది. నా వివాహం విషయంలో కట్నకానుకలకు విలువనివ్వకుండా తగిన భాగస్వామిని ఎన్నుకోమంది. నా తొలిపరిచయంలోనే ఎందుకో స్నేహలత పట్టాభి దంపతులను చూసి దంపతులంటే ఇలాఉండాలి అని నాలో నేనే అనుకున్నా.

1961లో అరుణ, నేనూ మావివాహానికి ఆహ్వానించాము. మా వివాహానికి ముందు రోజే వేటపాలెంలో రాష్ట్రపార్టీ మహాసభలు జరిగాయి. స్నేహలత, మార్గోస్కిన్నర్ అనే అమెరికన్ సోషలిస్టు రచయిత్రితో ఆ సభలలో పాల్గొంది. అచ్చట నుండి నా వివాహానికి హాజరయ్యేందుకు తుళ్ళూరు చేరారు. ఆ రోజు మా గ్రామంలో సోషలిస్టు మిత్రులు ఒక బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఆ సభకు స్నేహలతారెడ్డి అధ్యక్షత వహించింది. మార్గోస్కిన్నర్ నాటి సభలో ప్రధానవక్త. గ్రామపౌరుల తరపున ఆ సభలో 1116–రూపాయల విరాళం 'మాన్‌కైండ్' పత్రికకు, సోషలిస్టు విద్యాపీఠానికిగాను మార్గోస్కిన్నర్‌కు సమర్పించబడింది. మార్గోస్కిన్నర్ అప్పట్లో లోహియా నెలకొల్పిన మాన్ కైండ్ పత్రికకు సంపాదకత్వం వహిస్తూంది. తరువాత మా వివాహసభ. ఆచార్యత్వముజొన్నలగడ్డ రామలింగయ్యగారిది. స్నేహలత ఆశీర్వాదాలనందుకున్నాం మా దంపతులం. మార్గోస్కిన్నర్ వాళ్ళ సాంప్రదాయానికి అనుగుణంగానో ఏమో వధువు బుగ్గన చిన్న ముద్దు పెట్టటంతో కళ్యాణ వేదికవద్ద అంతా వింతగా చూడటం నాకింకా గుర్తు. మా వివాహ సందర్భంగా ధోరో వ్రాసిన 'వాల్డెన్' అనే గ్రంథాన్ని స్నేహలత మాకు బహూకరించింది.

వివాహమైనరెండుసంవత్సరాలకు నేను మద్రాసు వెళ్ళాను. అరుణ లేకుండా వచ్చారేం అని ప్రశ్నించేవరకు నేనా విషయాన్నే ఆలోచించలా. తరువాత వారి కుటుంబ సభ్యులతో, కొందరు మిత్రులతో కలిసి మహాబలిపురం విహారయాత్రకు వెళ్ళాం. పట్టాభి నేనూ మాట్లాడుకుంటున్నాం. ఇంతలో స్నేహలత పూ వద్దకు హడావిడిగా వచ్చింది. మాతోవచ్చిన వారిలో ముగ్గురు సముద్రంలో స్నానం చేయటానికి దిగి

అపాయంలో చిక్కుకున్నారు. వాళ్ళను ఎలాగైనా అపాయాన్నుండి తప్పించాలనే సంకల్పంతో ఉంది. పతాభిని వెళ్ళి వాళ్ళను ఒడ్డుకు తీసుకురమ్మంది. పతాభి నిరుత్తరుడయ్యాడు. మాతృప్రేమతో నిండిన ఆమె హృదయం అమితమైన క్షోభకు గురవ్వతూ ఉంది. కన్నబిడ్డలు మునుగుతున్నా కొందరు అంతటి ఆందోళనను వ్యక్తం చేయగలరని నేనను కోను. కొంత దూరంలో జాలరులు ఉంటే వాళ్ళను బ్రతిమాలాడి పంపింది. ఎలాగైతేనేం వాళ్ళు మా మిత్రుల్ని ఒడ్డుకి చేర్చారు. వాళ్ళు ఒడ్డుకు చేరిన తరువాత ఆమె ప్రధమ చికిత్స విషయంలో ఎంతటిశ్రద్ధను చూపిందని? ఎంతటి సేవా తత్పరతను ప్రకటించిందని? శిక్షణ పొందిన నర్సులుకూడ ఆమెకు సాటిరాలేరనిపించింది. సంపన్న కుటుంబంలోని స్త్రీ అటువంటి స్పందనామయ హృదయాన్ని కలిగిఉండటం నాకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎలాగైతేనేం మా విహారయాత్ర సుఖాంతమయ్యింది.

ఇంటికి తిరిగి వెళ్ళిన తరువాత స్పానిష్ నాటికలు, చిత్ర లేఖనం, సంగీతం మొదలైన వాటిపై మా సంభాషణలు కొనసాగాయి. ఆమె వంట చాలా బాగా చేస్తుంది. అతిధి మర్యాదలలో ఆమెకు ఆమే సాటి. ఆంధ్రుడిని వచ్చానని ఎక్కడినుండో ఆవకాయ తెప్పించి వడ్డించింది.

పిల్లల పెంపకం విషయంలో ఆమెకు కొన్ని నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. పిల్లల్ని కొట్టటం, తిట్టటంమూలంగా వాళ్ళ అభివృద్ధికి అడ్డుపడిన వాళ్ళమవుతామని విశ్వసించేది. ఆమె పిల్లల్ని కొట్టినట్లుగాని తిట్టినట్లుగానీ నేనెన్నడూ చూడలేదు.

నేను వాళ్ళింట ఉన్నప్పుడు అమెరికా ప్రెసిడెంట్ కెనడీ హత్య జరిగింది. ఆ వార్త వినగానే ఆమె అన్నది— భర్త హత్య గావించబడినప్పుడు భార్య ప్రక్కన ఉండట మంత వేదనామయ సంఘటన మరొకటి ఉండదని.

నేను తిరిగి వచ్చేప్పుడు లిన్‌యుటాంగ్ వ్రాసిన ది ఇంపార్టెన్స్ ఆఫ్ లివింగ్ అనే గ్రంధాన్ని బహూకరించింది.

అప్పటినుండి మా మధ్య తరచు ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచేవి. రాముడు సీతను అగ్ని ప్రవేశం చెయ్యమంటే ఎందుకు అని అడుగుతుందట. రాముడు ప్రజావాక్యపాలన అంటాడట. అడవులకు పితృవాక్య పరిపాలనని, అగ్ని ప్రవేశానికి ప్రజావాక్యపాలనమనిఅనటమేగాని స్వతంత్రించి ఆలోచించే అవసరం లేదా అని సీత రాముడికి ఉద్బోధించినట్లుగా ఒక ఇతివృత్తాన్ని స్వీకరించి దాని ఆధారంగా 'సీత' అనే ఆంగ్ల నాటికను రూపొందించింది. దానిని తెనుగులోకి అనువదింపజేసి ప్రచురించమని నన్ను కోరింది. తరువాత ఆమె 'లోహియా లండ్ అమెరికా ఓట్' ప్రతులను కొన్నింటిని నాకు పంపింది.

1971లో బెంగుళూరు వెళ్ళాను. వాళ్ళు రూపొందించిన 'సంస్కార' చిత్రాన్ని చూసాను. అంతకు పూర్వం పతాభి గుంటూరు వస్తే రవి కాలేజీలో సంస్కారవంటి ఉత్తమ చిత్రాన్ని అందించినందుకు ఆయనను అభినందిస్తూ ఒక సభ ఏర్పాటు చేసాం. స్నేహలతకు సత్యజిత్‌రేతో దీటుగా ఆదర్శమైన పద్ధతిలో చిత్రాలను రూపొందించాలనే ఉబలాటం ఉండేది. ఆమె తన మిత్రుల ఆస్తిపాస్తుల వివరాలు అడిగినట్లు ఎన్నడూ నేను గమనించలేదు. అవి గుప్తు పెట్టుకుంటే తన మిత్రత్వంలోకి ఆ తారతమ్యాలు ఎక్కడ చోటు చేసుకుంటాయోననే భయంతో ఆమె బహుశా ఆ ప్రస్తావనే తెచ్చేది కాదేమో!

1973లో ననుకుంటా నందన వివాహానికి బెంగుళూరు వెళ్ళాను. తరువాత 1974లో ఆమెను హైదరాబాద్‌లో ప్రకృతి చికిత్సాలయంలో చూసాను. ఈసారి అరుణా, నేనూ ఇరువురం కలిసివెళ్ళాం. ఇంతలో ఎమర్జెన్సీప్రకటించబడింది. నేనూ రహస్య జీవితం గడపటం ఆరంభించాను. నందననన్ను హైదరాబాద్ రమ్మని వ్రాసింది.వెళ్ళాను. నన్ను అరెస్టు కాకుండా కార్యకలాపాలను జాగ్రత్తగా కొనసాగించవలసిందిగా జాగ్రత్త కోరినట్లు తెలియజేసింది. అంత చిన్న వయస్సులో నందనలోని రాజకీయమైన శ్రద్ధ నన్ను ముగ్ధుణ్ణి చేసింది. తల్లికి తగిన తనయ అనుకున్నాను.

తరువాత రహస్యంగా జీవితం గడిపే నేను బొంబాయి వెళ్ళాను. జె. పీ.ని కలుసుకున్నాను. రహస్యంగా జరిగిన సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికీ ప్రతినిధిగా హాజరయ్యాను. తరువాత తెలిసింది. M. S. అప్పారావు గారూ, స్నేహలత అరెస్టు అయినట్టు. వెంటనే మద్రాసు ప్రయాణమయ్యాను. అచ్చటినుండి బెంగుళూరు వెళ్ళాను. విమలా అప్పారావుగారు సాహసం కూడదని వారిస్తున్నా వినకుండా వారి బంధువుగా అప్పారావుగారిని చూసేందుకు సెంట్రల్ జైయిలుకు వెళ్ళాను. దండావతే, అద్వాని, వెంకట్రామ్ మొదలైన వారంతా అచ్చటనే ఉన్నారు. జె. పీ. విషయాలు: సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశపు సంగతులు అన్నీ విపులంగా ఒక గంటకు పైగా మాట్లాడుకున్నాం. మాపై అప్పుడు నిఘా లేదు. తిరిగి సాయంత్రం పరాభి వాళ్ళతో కలిసి స్నేహలతను చూసేందుకు మరలా జైయిలుకు వెళ్ళాను. ఆమె 'సెల్'కు తీసుకువెళ్ళారు మమ్మల్ని. ఈ సారి జైయిలు ఉద్యోగి మా మధ్య తిష్టవేశాడు. ఆమెను చూసేందుకు విజిటర్స్ ఎవరు వెళ్ళినా అంతేనట-జైయిలు అధికారులు ఆ గదిలోనే ఉంటారట. మరి ఇకమేం మాట్లాడుకునే దేముంటుంది. నేనింకా అరెస్టు కాకుండా కార్యకలాపాలను కొనసాగిస్తున్నందుకు కళ్ళతోనే తన సంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రభుత్వ దమనకాండకు నిరసన; స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు నోచుకోని దేశప్రజలపట్ల జాలి ఆ ముఖంలో కొట్టొచ్చినట్లు కన్పించాయి. ఆనాటి భయంకర రాజకీయ వాతావరణంలో నాకెక్కడ ముప్పు వాటిల్లుతుందోనని కనీసం నా పేరయినా ఉచ్చరించకుండా చాల జాగ్రత్త పడింది.

అంతర్జాతీయ మహిళా సంవత్సర సంబరాలన్నీ నేతి బీరకాయ ఫక్కీలో నడుస్తున్నాయి. రహస్యమయ జీవితం గడుపుతున్న నాకు అంతర్జాలీయ మహిళా సంవత్సరంలో స్త్రీ సమస్యలపట్ల అవగాహన, శ్రద్ధ ఉన్నవాళ్ళు రచించిన వ్యాసాలతో కూడిన సంపుటిని వెలువరించాలనే కోరిక కలిగింది. జైయిలులో ఆనాడు స్నేహలతను ఒక వ్యాసం ఇవ్వమని కోరాను. ఆమె పంపింది. ఆమె పంపిన ఆ వ్యాసం ఆమె సంస్మరణ గ్రంథంలో చోటు చేసుకుంటుందని నేనా నాడు అనుకోలేదు! మహిళా సమస్యలపట్ల పలువురు వ్రాసిన వ్యాసాల సంపుటిని గౌరవపురస్సరంగా స్మృతి చిహ్నంగా ఆమెకు అంకితమిస్తున్నాం.

పాపిరెడ్డి విడుదల తర్వాత, పాపిరెడ్డీ నేనూ కలిసి హైదరాబాద్ వెళ్తున్నా. రైలులో పేపరు కొని చూస్తుంటే అందులో స్నేహలత మరణవార్త కన్పించింది. దుఃఖం ఆగలేదు. ఆ మానవతామూర్తి జ్ఞాపకాలతో గుండె నీరయ్యింది. ఎంత అదుపులో పెడదామన్నా కన్నీరు ఆగలేదు.

—o—

ORIENTAL SHELL FOODS LTD.

Regd. Office : 3-6-,275, Himayatnagar HYDERABAD-29

Phones : Office : 30272, Res : 220602

Factory ; **KARIMNAGAR**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిసంస్థ త్వరలో గున్లపాడి ప్రాజెక్ట్ సహాయంతో నెలకొల్పబడును.

స్నేహలతా రెడ్డి

శుభాకాంక్షలు

WITH BEST COMPLI ENTS OF

Phone · 2314

Nagireddy Sambireddy

K. C. P. CEMENT DEALERS

AMARAVATI ROAD GUNTUR-2

అన్నిరకాల నాపరాళ్ళు అమ్మబడును.

37

స్నేహలతారెడ్డి కి

జోహార్లు

M/s TARAKA FEEDS

ARUNDEL PET, GUNTUR

స్నేహలతారెడ్డికి జోహార్లు

VENKATESWARA POULTRY FARM

Prop : K Rambabu

AMARAVATI ROAD, GUNTUR

With best compliments of :

Grams : ASIATIC

Mg. Partner : 77560
Office : 76365

ASIATIC TRADERS (Regd.)

Pharmaceutical Distributors

P. B. No. 324, Congress Office Road, VIJAYAWADA - 2

Distributors :

Abbot Laboratories (I) Pvt. Ltd., Bombay
Dolphin Laboratories Pvt. Ltd., Calcutta
Indian Schering Limited, Bombay
MIT Laboratories, Bangalore
Biddle Sawyer Pvt. Ltd, Bombay

Cables :

'SARADHI' Tangutur

Phones : { OFF : 89
RES : 88


Vijaya Saradhi Tobacco Company

TOBACCO GROWERS & EXPORTERS

TANGUTUR

PRAKASAM Dt.

స్నేహలతా రెడ్డికి



జోహార్లు

Garms : Lady

Phone :

Radhika Enterprises

TOBACCO MERCHANTS

Directar : KOLLURU SUBBARAO

G. T. ROAD, GUNTUR-4 (S. INDIA)

స్నేహలతారెడ్డి కి

((()))
()

జోహార్లు

NATIONAL LITHO PRINTERS

Photo Offset Printers.

POST BOX NO. 544

GANDHINAGAR, VIJAYAWADA—3

Grams :
PRINTERS

Phones :
Office : 73598
Press : 75666

స్నేహాలతా రెడ్డి



నివాళులు

EAST INDIA TOBACCO COMPANY LTD.

LEAF TOBACCO EXPORTERS

Phone : 20224

Post Box No. 16

GUNTUR-522001


(S. India)

Cable : Eastind



స్నేహలతారెడ్డి కి

శుభాకాంక్షలు



డా మెస్టో ప్రయివేట్ లిమిటెడ్ వారి

నెమ్ లెక్ట్

ఈగలు, దోమలు

వ్రాలనివ్వక పశువులగాయ

ములు, పుండ్లుత్వరగా

మాన్పును

పశు టోన్

పశువుల ఆరోగ్యమునకు

టాబ్ యాస్ట్రిప్

పశువుల ఆహారము

లో ఖనిజలవణములు

లోపించినప్పుడు, త్వరగా

ఎదకు వచ్చుటకు

సోల్ డిస్ట్రిబ్యూటర్స్

సిటిఫార్మా డిస్ట్రిబ్యూటర్స్

ఫ వన్నారాయణవీధి

విజయవాడ -1

43

Viswabharat Agro Products Private Ltd,

Mangalagiri Road Post BoxNo.47, GUNTUR

INDIAN TOBACCO PACKERS & EXPORTERS

GRAMS : VISVBHARAT

Tel. Phones : 213333 & 23655
Res : 21370

స్నేహాలతో రెడ్డి &



నివాళులు

Phone : 735

Navabharat Tobacco Company,

THROVAGUNTA, (Via) ONGOLE PRAKASAM (Dist)

Phone No. 549

నవభారత పిక్చర్ ప్యాలస్

ఒంగోలు

దేశ శ్రేయస్సుకు, ప్రగతికి తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా
పరిత్యజించిన అమరవీరులకు యివే మా జోహారులు.

Phone : 34

Messrs M. M. KRISHNAIAH

Tobacco Dealers

SEETHARAMAPURAM Maddipadu (P. O.) Prakasam Dt.

స్నేహలతారెడ్డి కి

జోహార్లు

GRANDHI PITCHAIAH

Tobacco Dealer

THROVAGUNTA (Ongole Tq, Prakasam Dt., A. P.)

Phone : 745

NAVAYUGA TOBACCO COMPANY

TOBACCO DEALERS

THROVAGUNTA (P. O.) Prakasam A. P.

స్నేహలతారెడ్డి కి

జోహార్లు

CABLES : 'R A V I' TANGUTUR

PHONE : 28


Guduri Kotaiah Company

LEAE TOBACCO MERHCANTS & EXPORTERS

TANGUTUR

PRAKASAM DT.

స్నేహలతా రెడ్డికి



జోహార్లు

M/s. ACME MEDICALS

Thatakulavari ; St.. VIJAYAWADA-1

Phone No. 75148

Distributors :

1. BURROUGHS WELLCOME & Co. (INDIA) PVT. LTD., BOMBAY
2. ETHNOR LTD, BOMBAY
3. SURGICHEM, RAJKOT

Stockists :

1. MARTIN & HARRIS (PVT) LTD, VIJAYAWADA

స్నేహలతారెడ్డి



నివాళులు

స్నేహలతా రెడ్డి కి

జోహార్లు

SHAW JAYANTILAL HIMMATLAL COMPANY

DUGGIRALA. GUNTUR Dt.

లోహియా విజ్ఞాన సమితికి

శుభాకాంక్షలు

Shaw Jamnadass Ameer Chand

DUGGIRALA, GUNTUR Dt.

లోహియా విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

Krishna & Company

DUGGIRALA, GUNTUR Dt.

లోహియా విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

JAIGOPAL JAIRAM & CO.

DUGGIRALA, GUNTUR DT.

Andhra Trade Development Corporatian Private Limited

EXPORTERS & IMPORTERS

P. o Box NO. 113

GUNTUR-522 001 S. INDIA

Phones : 20314, 21684 Res. 20399 & 22270 Telex : 080 254

స్నేహలతా రెడ్డి కి

(((())))

()

జో హా ర్లు

స్నేహలతా రెడ్డికి శోహార్లు

A. V. NARAYANA REDDI

EGG BANK

GUNTUR

లోహియా సిజ్ఞానస మిత్ర శుభాకాంక్షలు

KRISHNA KUMAR Co

P. B. No. 44

Duggirala. Guntur Dt.

WITH BEST COMPLIMENTS OF :

JAYALAKSHMI COTTON AND OIL PRODUCTS PVT. LTD.,

Grams : 'OILPRODUCT' **Phone : Office & Factory: 22233, 22604**
Telex : 'OIL — GT 080 — 239

Registered Office & Factory
PERECHARLA, GUNTUR DIST. ANDHRA PRADSEH

Maaufacturers of :

Cotton Lint, Cotton Linters, Cotton seed
Washed and Refined Oils, Rice Bran Oil

Bye Products :

Decorticated Cotton Seed Extractions,
Rice Bran Extractions, Cotton seed Hulls, Soap Stock.

Importers of :

Edible Palm Oil, Palm Olien, Sunflower Seed Oil and Rape Seed Oil etc.,

---

WITH BEST COMPLIMENTS FROM :

GRAMS : POWERLITE PHONES { OFFICE : 77756, 75020 / WORKS : 84–29

M/s. Sakti Engineering Company

MANUFACTURERS OF :

A C S R & A A CONDUCTORS & LINE MATERIALS

Works :

ENIKEPADU (P. O.)

VIJAYAWADA TALUK

Office :

Sri Srinivasa Maruthi Nilayam
26 36-37, Museum Rd , Governorpet,
VIJAYAWADA-520002


50

TIRUMALA SEEDS

PERECHARLA

GUNTUR Dt.

స్నేహలతా రెడ్డికి



జోహార్లు

WITH BEST COMPLIMENTS OF

The Tobacco Small Packers' And Dealers' Association of India

GUNTUR

NEAR LEELA MAHAL

Phone . 24071

పొగాకు విదేశీ ఎగుమతులు దళలవారీ జాతీయం చేయూతి

లోహియా విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

M/S KRISHNA & Co

Genaral Merchants & Commissoin Agents Chaparala uari St.

GUNTUR

స్నేహలతారెడ్డి కి

బోహ్మ

Grams :

'ALOORICO'

Phones :

Office : 20725
Factory . 23148

VIJAYABHASKAR COTTON & GINNING MILSS

Mg. Partner : Aloori Bhaskara Rao

Offce :

Durga Road 1
GUNTUR-4

Factory

Amaravati Road
GUNTUR-2

లోహియా విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

Crams : ALOORICO

Phone : 20725

Aloori Kotaiah & Co

Mg. Partner : Aloori Bhaskara Rao

TOBACCO GROWERS & EXPORTERS

GUNTUR-4

లోహియా విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

Grams : 'KALPANA'

Phone : 74518

KALPANA PRINTS

Krishna Lanka, VIJAYAWADA-2 (A. P.)

PHONE : 2213

PATURI VENKATESWARA RAO

RLY, CONTRACTORS

RAJAHMUNDRY



స్నేహలతా రెడ్డి కి

జో హా ర్లు

WITH BEST COMPLIMENTS OF

Sri Lakshmi Tobacco Company

Packers, Redriers & Exporters

Mangalagiri Road, GUNTUR-522 001 (S. INDIA)

P. O. Box. No. 9

JAYA CHEMICALS.

Patnam Bazar, GUNTUR.

PROMISES

1. Bumpr Harvest with, CIBA-GEIGY Agrochemicals.

PROTECT YOURCROPS WITH,

CIBA-GEIGY'S, DIMECRON, NUVACRON, NUVAN - EC, CUMAN-L

D· D. T. CIBA 50 WP

లోహియా విజ్ఞాన సమితికి

శుభాకాంక్షలు

54

With the Compliments of

Golden Tobacco Company Ltd.

TOBACCO PURCHASE DIVISION,
GRAND TRUNK ROAD, POST BOX 64,
GUNTUR. (ANDHRA PRADESH)

లోహిత విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

SRI VENKATARAMANA TOBACCO COMPANY

Prop. KOLASANI KUTUMBA RAO

Mangalagiri Road, GUNTUR

స్నేహాలతా రెడ్డికి జోహార్లు

With best compliments of :

Grams : ANJANEYA

Phones : TGT 67
ONG 724
S. KONDA 60

Anjaneya Tobbacco Company

GROWERS & EXPORTERS

H. O. TANGUTUR — 523274


SB

Phone: 20725

THE S. T. C TOBACCO PACKERS ASSOCIATION

GUNTUR

స్నేహలతా రెడ్డికి



జోహార్లు

56

NAVABHARAT ENTERPRISES (PRIVATE) LTD.

GRAMS : NAVENTRE

PHONE { 21935 / 21536 / 22821

MANGALAGIRI ROAD, GUNTUR-1

స్నేహాలతో రెడ్డి కి



నివాళులు

The Vijaya Durga Cotton Trading Ltd.

Manufacturers of :

Cottonseed and Ricebran Oils & Extractions

GUNTUR A. P.

SALES & ADMV. OFFICES :

P. B. NO. 185, BYPASS ROAD,

GUNTUR - 522 003

Phones : Office : 22545
22518
Res. : 22546
(Manager)

Grams : VIDCO **Telex :** 080—214

పై హలతా రెడ్డి కి

జో హా ర్లు

SRI JAYALAKSHMI TOBACCO COMPANY PRIVATE LIMITED

Growers, Redriers & Exporters

REGD. OFFICE : TOBACCO COLONY. P. B No. 6

G U N T U R 522001 (S. India)

TELEX 080-247 **GRAMS : GOGINENI**

PHONES

Office	Resi.
21924	22590
	21566
24380	22237

BRANCHES

Chilakaluripet, Tadikonda, Raghudevpuram, Tadipudi, Medarametla.

లోహియా విజ్ఞాన సమితికి శుభాకాంక్షలు

58

Phone : 38

South Indian Leaf Tobacco Company

TOBACCO DEALERS & EXPORTERS

SEETARAMAPURAM

Maddipadu, Prakasam Dist. A. P.

పేపాలతారెడ్డి కి

(((())))

()

జోహార్లు

Founded : 1920

Bommidala Brothers Limited

GROWERS, REDRYERS & LEAF TOBACCO EXPORTERS

POST BOX NO 101

GUNTUR, S. INDIA

Phones :

Office : 21857, 22405
Residence : 20945, 21208
Guest House : 22666, 2 333
Code : BENTLY'S 2nd

Cables : 'WILLING' GUNTUR
Telex ; 030—204
A B Code : TABAC Gt - 204

లోహియా విజ్ఞాన సమితికి

పుష్పాంజలులు

59

ఫోన్ నం. 74377

ప్రకాష్ ట్రాన్స్ పోర్టు

మేనేజింగ్ పార్టనర్ : కలగర వెంకటేశ్వరరావు

కాంగ్రెసు ఆఫీసు రోడ్డు : : విజయవాడ-2

స్నేహలతారెడ్డి కి

బోనాలు

WITH BEST COMPLMIENTS OF

AGRIMMCOR PRIVATE LIMITED

TOBACCO EXPORTERS

GUNTUR : : MADRAS

60

ఆంధ్రప్రదేశ్
స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

పరుగు పందెంలో మేము ముందుంటాం!

పగలనక రేయనక నిరంతరం కృషిచేస్తూంటాం - కాలాన్ని, దూరాన్ని, జనాన్ని జతచేస్తూ పురోగమిస్తూంటాం. 4900 బస్సులు, 22. 280 మంది ఉద్యోగులతో 20 లక్షలమంది ప్రయాణీకులకు (అందులో 66, 300 మంది పాస్‌లున్నవారు) నిత్యం రవాణా సౌకర్యాలు కల్పిస్తాం.

రవాణా ప్రాముఖ్యం మాకు తెలుసు. రవాణా లేనిదే ప్రగతి లేదు. ప్రగతిలేనిదే జాతికి జీవంలేదు. అందుకే ప్రజోపయోగానికి అనుకూలంగా మానవ సముదాయాన్ని అతి సులువుగా ఒక చోటునుండి మరోచోటుకు చేర్చుతుంటాం. అందుకే ప్రజలకు ప్రాంతాలకు మేమెంతో దగ్గర. సదా మీ వలో ఉంటాం.


1973

Check List

Book Number	NPROLG3990	Date	14/04/2023
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	14, 100, 50		
Missing Pages	NO		
Prepared By	Yameema	Cutting By	Yameema
Scanned By	D. Mounika	Pages	457
Quality Checking	chayi		